# ద్రవ్యం బాంకింగ్

(సిద్ధాంతమూ ఆచరణా)

ఖండాలు : V– IX

DR. B.R. AMBEDKAR OPEN UNIVERSITY
EDUCATION AT YOUR DOORSTEP

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
CM0353

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
1993

# రచయితల బృందం

సంపాదకులు

ఆచార్య యం.గంగాధరరావు

సహ సంపాదకులు

ఆచార్య వి.నాగరాజ నాయుడు
జి.మల్లారెడ్డి

రచయితలు

శ్రీ యం.మధుసూదనరావు
శ్రీ వి.ఎస్.ఆర్.మూర్తి
డా. పి.సుబ్బారావు
డా. సి.సూర్యనారాయణ
ఆచార్య వి.వెంకయ్య

ముఖచిత్రం
చంద్ర

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. No. CM - 0353
Date 31-3-97
Call No 380

CM-0353
31-3-97

BRAOU

డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు

ప్రథమ ప్రచురణ 1985
పరిష్కృత ముద్రణ 1990 **Reprint - 1993**

© 1985 డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించదలచుకుంటే, విశ్వవిద్యాలయం అనుమతిపొందాలి.

ఈ పాఠాలు డా॥ బి.ఆర్. సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళికలో ఒక భాగం

పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు: డైరెక్టర్ (అకడమిక్), బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం హైదరాబాదు (ఆం.ప్ర).

ముద్రణ: పవన్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ శాంతినగర్, నార్త్ లాలాగూడ, సికింద్రాబాదు - 500 017.

# పీఠిక

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, బి.కాం, ద్వితీయ సంవత్సరానికి అందిస్తున్న ద్రవ్యం-బాంకింగ్ అనే ఈ పుస్తకమునందు, ఆచరణ పరంగా, సిద్ధాంతపరంగా ఉండే విషయాలను చేర్చడం జరిగింది. మూడు సంవత్సరాలు అధ్యయనం చేయవలసి ఉన్న బి.కాం. నందు, ద్వితీయ సంవత్సరంలో, ద్రవ్యం-బాంకింగ్‌కు సంబంధించి ఇందులో చేర్చిన భాగాలు ద్రవ్యం-బాంకింగ్ వ్యవస్థల సారాన్ని తెలియజేస్తాయి. సౌకర్యంగా ఉండటానికి, ఈ పుస్తక పాఠ్య ప్రణాళికను ఖండాలుగా విభజించి, ఒక్కొక్క ఖండంలో మరలా అనేక భాగాలను ఇవ్వడమైనది. ప్రతి ఖండంలో ఒక నిర్దిష్ట విషయాన్ని గురించి చర్చించడమైనది. విద్యార్థి చదివి అర్థంచేసుకొనే విధంగా, ఒక క్రమ పద్ధతిలో నిపుణులచేత ఈ భాగాలు లిఖించబడినాయి. ప్రతి భాగం మొదట విషయ క్రమంతో ప్రారంభమై, తరువాత ఉద్దేశాలను, చివరలో విద్యార్థుల అవగాహనను పరీక్షించుటకై రూపొందించిన మాదిరి పరీక్షా ప్రశ్నలను కల్గియుంటుంది. ప్రతి భాగం చివర సాధారణంగా వాడుకలో లేనటువంటి పదాలను 'పదకోశం' అనే శీర్షిక క్రింద ఇచ్చినాము.

మనందరికి తెలిసిన విధంగా, ద్రవ్యం ఆర్థిక రంగంలో ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తుంది. ఉత్పత్తి, వర్తకం, ప్రభుత్వ విత్తం మొదలైన ఆర్థిక కార్యకలాపాలకు తోడ్పడుతుంది. ఇంకో విధంగా చెప్పాలంటే, ద్రవ్యం లేనట్లయితే, ఆర్థిక వ్యవస్థలు అభివృద్ధి చెందియుండేవి కావు.

ఈనాడు, ఏదేశ ఆర్థిక వ్యవస్థను చూసినా, బాంకులు ఒక ఉన్నతమైన స్థానాన్ని ఆక్రమించుకొని ఉన్నాయి. డిపాజిట్లను సేకరించి వాటిని పారిశ్రామిక రంగానికి ఋణంగా ఇవ్వడం ద్వారా వర్తక-వాణిజ్యాభివృద్ధికి ఎనలేని సేవచేస్తున్నాయి. ఆధునిక వ్యాపార ప్రపంచానికి బాంకుల పురోగమనము ఎంతైనా అవసరం. ఇవి వ్యాపారస్థులకు, సాధారణ ప్రజానీకానికి ఎన్నో విశిష్టమైన సేవలను అందిస్తున్నాయి. ఈ కారణం వల్లనే బి.కాం.లో దీనిని ఒక ముఖ్యమైన విషయంగా ఏర్పరచినాము.

ఈ పుస్తకాన్ని మూడు విభాగాలుగా విభజించినాము. మొదటి విభాగంలో ద్రవ్యం, ద్రవ్య విధులు, ద్రవ్య సిద్ధాంతాలను గురించి వ్యవహరించినాము. రెండవ విభాగంలో బాంకింగ్‌కు సంబంధించి అనేక విషయాలను వివరించాము. ఈ విభాగం వాణిజ్య బాంకులు, కేంద్ర బాంకులు, భారతీయ బాంకులు, రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా మొదలైన వాటిని గురించి చర్చిస్తుంది. చివరి విభాగం ముఖ్యంగా బాంకింగ్ చట్టం, ఆచరణ విధానాన్ని వివరిస్తుంది. అంతేగాక, బాంకరు-ఖాతాదారు సంబంధాన్ని, ఖాతాలలో రకాలను, అన్యాక్రాంతయోగ్య పత్రాలను ప్రస్తుత ప్రవృత్తులను దృష్టియందుంచుకొని తెలియజేయుట జరిగింది.

ఈ పుస్తకం ద్రవ్యం-బాంకింగ్‌లకు సంబంధించిన అన్ని ముఖ్యమైన అంశాలను తెలియజేస్తుందని మా విశ్వవిద్యాలయం ఆశిస్తున్నది.

BRAOU

BRAOU

# విషయసూచిక

## విభాగం-బి: బాంకింగ్ (సిద్ధాంతం)


| | పేజీ నెం. |
|---|---|
| **ఖండం-V: భారతీయ బాంకింగ్** | |
| భాగం-16: భారతీయ ద్రవ్య మార్కెట్ | 1 |
| భాగం-17: భారతదేశంలో ఆధునిక బాంకింగ్ స్వరూపం-వృద్ధి | 12 |
| భాగం-18: బాంకుల జాతీయీకరణ | 22 |
| భాగం-19: స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా | 30 |
| భాగం-20: భారతదేశంలో వినిమయ బాంకులు | 40 |
| భాగం-21: సహకార బాంకులు | 49 |
| భాగం-22: ప్రాంతీయ గ్రామీణ బాంకులు | 61 |
| భాగం-23: లీడ్ బాంకు, ఇతర అనుబంధ పథకాలు | 72 |
| **ఖండం-VI: భారతీయ రిజర్వు బాంకు** | |
| భాగం-24: భారతీయ రిజర్వు బాంకు ఏర్పాటు, విధులు | 79 |
| భాగం-25: ద్రవ్య విధానం | 91 |


## విభాగం-సి: బాంకింగ్ (ఆచరణ)


| | |
|---|---|
| **ఖండం-VII: బాంకరు ఖాతాదారు** | |
| భాగం-26: బాంకరు-ఖాతాదారు మధ్య సంబంధం | 106 |
| భాగం-27: బాంకరు హక్కులు, బాధ్యతలు | 113 |
| **ఖండం-VIII: ఖాతాలు, ఖాతాదార్లలో రకాలు** | |
| భాగం-28: ఖాతాలలో రకాలు | 126 |
| భాగం-29: ప్రత్యేక రకమైన ఖాతాదార్లు | 136 |
| **ఖండం-IX: నెగోషియబుల్ పత్రాలు** | |
| భాగం-30: నెగోషియబుల్ పత్రాలు-రకాలు; ముఖ్యాంశాలు | 148 |
| భాగం-31: చెక్కుల క్రాసింగ్, ఎండార్స్‌మెంట్ | 165 |
| భాగం-32: చెక్కుల చెల్లింపు | 176 |
| భాగం-33: చెక్కుల వసూలు | 190 |
| **పాఠ్యప్రణాళిక** | 198 |
| **అసైన్‌మెంట్ 1** | 200 |
| **అసైన్‌మెంట్ 2** | 203 |
| **అసైన్‌మెంట్ 3** | 205 |
| **మాదిరి పరీక్ష ప్రశ్న పత్రం** | 207 |


BRAOU

# ఖండం-V: భారతీయ బ్యాంకింగ్

## భాగం – 16: భారతీయ ద్రవ్య మార్కెట్

విషయక్రమం

16.0 ఉద్దేశాలు
16.1 పరిచయం
16.2 భారతీయ ద్రవ్య మార్కెట్
16.3 భారతీయ ద్రవ్య మార్కెట్ లక్షణాలు
16.4 భారతీయ రిజర్వు బ్యాంకు - భారతీయ ద్రవ్య మార్కెట్
16.5 దేశీయ బ్యాంకర్లు
16.6 దేశీ బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలు
16.7 దేశీయ బ్యాంకర్లు-భారతీయ రిజర్వు బ్యాంకు
16.8 దేశీయ బ్యాంకర్లు-బ్యాంకింగ్ కమిషన్
16.9 సారాంశం
16.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
16.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు
16.12 సిఫారసు చేసిన పుస్తకాలు
16.13 పదకోశం

### 16.0 ఉద్దేశాలు

ఈ భాగం భారతీయ ద్రవ్య మార్కెట్‌ను మీకు పరిచయం చేసి, దాని లక్షణాలను వివరిస్తుంది. ఈ భాగాన్ని పూర్తిగా చదివిన తర్వాత, మీరు:

- భారతీయ ద్రవ్య మార్కెట్‌ను వర్ణించగలగాలి;
- భారతీయ ద్రవ్య మార్కెట్ లక్షణాలను వివరించగలగాలి;
- భారతీయ ద్రవ్యమార్కెట్‌లోని లోపాలను తొలగించడంలో రిజర్వుబ్యాంకు పాత్రను చర్చించగలగాలి;
- దేశీయ బ్యాంకర్లను, వారి అప్పులిచ్చే పద్ధతులను వివరించగలగాలి;
- దేశీయ బ్యాంకర్ల లోపాలను పేర్కొనగలగాలి;
- రిజర్వు బ్యాంకు ప్రభావంలోకి దేశీయ బ్యాంకర్లను తీసుకొని రావడానికి తీసుకొన్న చర్యలను వివరించగలగాలి.

### 16.1 పరిచయం

గత భాగంలో ద్రవ్య మార్కెట్ల లక్షణాలను, ద్రవ్య మార్కెట్లలో కేంద్ర బ్యాంకు పాత్రను గూర్చి తెలుసుకొన్నాం. ఈ భాగంలో భారతీయ ద్రవ్య మార్కెట్, భారతీయ ద్రవ్య మార్కెట్‌లో దేశీయ బ్యాంకర్లను గురించి వివరించడం జరిగింది. చివరగా దేశీయ బ్యాంకర్లను సమైక్య పరచడానికి తీసుకొన్న చర్యలను వర్ణించడమైనది.

BRAOU

## 16.2 భారతీయ ద్రవ్య మార్కెట్

భారతీయ ద్రవ్య మార్కెట్ మొత్తం ఒకే సజాతీయమైన తత్వమున్న వ్యవస్థ కాదు. వడ్డీ రేట్ల స్వరూపంలోని వ్యత్యాసాన్ని బట్టి దీన్ని స్థూలంగా వ్యవస్థీకృతమైన, వ్యవస్థీకృతం కాని విభాగాలుగా విభజించడం జరిగింది. వ్యవస్థీకృతమైన విభాగంలో రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా, స్టేట్ బాంక్ అఫ్ ఇండియా, ప్రభుత్వ రంగ వాణిజ్య బాంకులు, వినిమయ బాంకులు, కేంద్ర, రాష్ట్ర పారిశ్రామిక కార్పొరేషన్‌లు, రాష్ట్ర సహకార బాంకులు ఉంటాయి.

వ్యవస్థీకృతం కాని విభాగంలో, దేశీయ బాంకర్లు, వడ్డీ వ్యాపారులు మొదలైనవారు ఉంటారు. రిజర్వు బాంక్ అఫ్ ఇండియాకు, ద్రవ్య మార్కెట్‌తో సన్నిహిత సంబంధం ఉంటుంది. ద్రవ్య మార్కెట్‌లో ఇది ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నది. ద్రవ్య మార్కెట్‌లోని కరెన్సీ, పరపతి ప్రవాహాలను నియంత్రిస్తున్నది.

భారతీయ ద్రవ్య మార్కెట్ నిర్వహణను మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి (i) పిలుపు ద్రవ్య మార్కెట్, (ii) అనుషంగిక ఋణ మార్కెట్, (iii) బిల్లు మార్కెట్.

### i) పిలుపు ద్రవ్య మార్కెట్

భారతదేశంలో పిలుపు ద్రవ్య మార్కెట్, భారతీయ వాణిజ్య బాంకులు పరస్పరం అత్యల్ప కాలం కోసం ద్రవ్యాన్ని ఇచ్చిపుచ్చుకోవడాన్ని సూచిస్తున్నది. పిలుపు ద్రవ్య మార్కెట్‌లో ద్రవ్యాన్ని తీసుకోవడానికి అదనపు సెక్యూరిటీలు అవసరం లేదు. భారతీయ పిలుపు ద్రవ్య మార్కెట్ కార్యకలాపాలు ప్రధానంగా బొంబాయి, కలకత్తా, కొంత వరకు మద్రాసు వంటి నగరాలకు పరిమితమైనాయి. ఇచ్చిపుచ్చుకొనే మొత్తం నిధులు రోజు రోజుకూ మారుతూ ఉంటాయి. అయితే ఇవి రూ. 70 కోట్లకు మించవు. భారతీయ వాణిజ్య బాంకులు, కొన్ని వినిమయ బాంకులు భారతదేశంలోని పిలుపు ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన ప్రధాన నిర్వాహకులు. పిలుపు ద్రవ్య మార్కెట్ కార్యకలాపాలలో స్టేట్ బాంక్ అఫ్ ఇండియా పాల్గొనదు. 'గ్రిండ్‌లేస్ బాంకు' న్యూయార్క్‌కు చెందిన 'ఫస్టు నేషనల్ సిటీ బాంకు' వంటి వినిమయ బాంకులు ఈ మార్కెట్‌లో ప్రధానంగా పాల్గొనే సంస్థలు. భారతదేశంలో పిలుపు ద్రవ్య మార్కెట్ అభివృద్ధి చెందలేదు. బొంబాయి, కలకత్తా మార్కెట్లలో వసూలు చేసే వడ్డీ రేట్లలో ఎంతో వ్యత్యాసముంది. భారతీయ పిలుపు ద్రవ్య మార్కెట్‌కు రెండు కాలాలుంటాయి. అవి 1 మందకొడికాలం (మే-అక్టోబర్) 2. పని ఒత్తిడి కాలం (నవంబర్-ఏప్రిల్)

### ii) అనుషంగిక ఋణ మార్కెట్

భారతీయ ద్రవ్య మార్కెట్‌లోని మరొక ప్రముఖమైన భాగం అనుషంగిక ఋణ మార్కెట్. ఈ మార్కెట్‌లో ఋణాలను మూడు రూపాలలో ఇవ్వడం జరుగుతుంది. 1. ఋణం 2. ఓవర్‌డ్రాఫ్టు 3. నగదు పరపతి. ప్రభుత్వ బాండ్లు, ప్రథమ తరగతి కంపెనీల వాటాలు, సులభంగా అమ్ముడుబోయే, ధరలో ఎక్కువ వ్యత్యాసం లేని వ్యావసాయిక, యంత్ర నిర్మిత వస్తువులు వంటి అదనపు సెక్యూరిటీల మీద ఋణాలనిస్తారు. షెడ్యూల్డ్ వాణిజ్య బాంకులకు సంబంధించిన ఆస్తులలో ఎక్కువ భాగం ఈ అనుషంగిక ఋణాల రూపంలో ఉంటాయి.

### iii) బిల్లు మార్కెట్

బిల్లు మార్కెట్ భారతదేశంలో 1952లో స్థాపితమైంది. భారతీయ వాణిజ్య బాంకులు, విదేశీ బాంకులు వినిమయ బిల్లులనూ ఆమోదిత పార్టీల అర్హమైన వాణిజ్య పత్రాలనూ డిస్కౌంటు చేస్తాయి. దేశీయ విదేశీ బిల్లులను 90 రోజుల వ్యవధి గల స్వల్పకాలిక ప్రభుత్వ సెక్యూరిటీలను బిల్లు మార్కెట్ స్వీకరిస్తుంది. బిల్లు మార్కెట్లు భారతదేశంలో చాల తక్కువ సంఖ్యలో ఉన్నాయి. రిజర్వు బాంకు అఫ్ ఇండియా, బిల్లు మార్కెట్లను ప్రోత్సహించడానికి ప్రత్యేక సౌకర్యాలను ప్రకటించినప్పటికీ అవి అభివృద్ధిని సాధించలేదు. దేశానికి సంబంధించిన అంతర్గత వర్తకంలో ఎక్కువ భాగం ప్రధానంగా వ్యావసాయిక వస్తువులకు సంబంధించి

B R A O U

ఉన్నందువల్ల అంతర్గత బిల్లుల కొరత ఉన్నది. అందుచేత భారతదేశంలోని బిల్లు మార్కెట్ విదేశ వర్తకం చేసే వస్తువులు, స్వల్పకాలిక ప్రభుత్వ సెక్యూరిటీల కోసమే మనుగడ సాగిస్తున్నది. మనదేశంలో కూడా మంచి బిల్లుమార్కెట్‌ను అభివృద్ధి చేయడానికి ద్రవ్య అధికారులు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారు.

## 16.3 భారతీయ ద్రవ్య మార్కెట్ లక్షణాలు

### i) సమైక్యత లేకపోవడం

భారతీయ ద్రవ్య మార్కెట్ లోపాలలో, ఒకదానితో ఒకటి అనుసంధించని విభిన్న భాగాలలోకి మార్కెటు విభజితం కావడమనేది ప్రధానమైన లోపం. గతంలో ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన వివిధ సభ్యుల మధ్య సంబంధాలు సద్భావపూర్వకంగా ఉండేవి కావు. అయితే 1935లో రిజర్వు బాంకు అఫ్ ఇండియాను స్థాపించడంతోను, 1949లో బాంకింగ్ రెగ్యులేషన్ చట్టాన్ని ఆమోదించడంతోను పరిస్థితులు చాలావరకు మెరుగుపడినాయి. లైసెన్స్ ఇవ్వడం, శాఖలను ప్రారంభించడం, వాటా మూలధనం, ఇవ్వవలసిన ఋణాలు, అడ్వాన్సుల రకాలు మొదలైనటువంటి విషయాలలో ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన అన్ని విభాగాలను రిజర్వు బాంకు అఫ్ ఇండియా సమానంగా పరిగణిస్తున్నది. ద్రవ్య మార్కెట్‌కు చెందిన వ్యవస్థీకృత విభాగంలో రిజర్వు బాంకు అఫ్ ఇండియా సార్థకమైనది. రిజర్వు బాంకు అఫ్ ఇండియా సమకూర్చిన రీ డిస్కౌంటింగ్, ఋణగ్రహణ సౌకర్యాల మీద వాణిజ్య బాంకులు, సహకార బాంకులు రెండూ కూడా అధికంగా ఆధారపడి ఉన్నాయి.

### ii) దేశీయ బాంకర్ల ఉనికి

దేశీయ బాంకర్లు ఉండడమనేది భారతీయ ద్రవ్య మార్కెట్‌కు చెందిన మరొక ముఖ్యమైన బలహీనత. దేశీయ బాంకర్లు బాంకింగ్ చేయడంలోను, ఆర్థిక సహాయమందించడంలోను తమ సొంత నియమాలనే అనుసరిస్తారు. రిజర్వు బాంకు అఫ్ ఇండియా నియంత్రణకు లోబడి ఉండరు. దేశీయ బాంకర్లను తన నియంత్రణలోకి తీసుకొని రావాలని రిజర్వు బాంకు అఫ్ ఇండియా చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. ఏమైనప్పటికీ, దేశీయ బాంకులలో ఎక్కువ భాగం వ్యవస్థీకృత ద్రవ్య మార్కెట్ నుంచి రీ డిస్కౌంటింగ్ సౌకర్యాన్ని పొందడం ద్వారా, వ్యవస్థీకృత ద్రవ్య మార్కెటు కిందికే వస్తాయి.

### iii) ద్రవ్య వడ్డీ రేట్లలో తేడాలు

భారతీయ ద్రవ్య మార్కెట్‌లో మరొక ముఖ్యమైన లోపం, వైవిధ్యంతో కూడిన వడ్డీ రేట్లు ఉంచడం. ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన ఒక విభాగం నుంచి మరొక విభాగానికి నిధులు ప్రవహించకుండా నిశ్చలంగా ఉండడమే వడ్డీ రేట్ల వైవిధ్యానికి మూలకారణం. అయితే ప్రస్తుతం ఈ లోపాన్ని అంతో ఇంతో తొలగించడం జరిగింది. ప్రస్తుతం విభిన్నమైన ద్రవ్య వడ్డీరేట్లు, స్వక్రమంగా వాటంతటవే బాంకు రేట్లలోని మార్పులకు సర్దుబాటు కావడం జరిగింది.

### iv) భిన్న కేంద్రాలలో వడ్డీ రేట్లలో తేడాలు

విభిన్న ప్రాంతాలలో - బొంబాయి, కలకత్తాలతో సహా, ద్రవ్య వడ్డీ రేట్లలో అసమానత ఉండడం భారతీయ ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన మరొక ముఖ్యమైన లోపం. భిన్న కేంద్రాలలో విభిన్నమైన వడ్డీ రేట్లు ఉండడం, సెక్యూరిటీల ధరలలో హెచ్చుతగ్గులకు దారి తీస్తుంది. రిజర్వు బాంకు ఉన్నప్పటికీ ఈ భేదాలు ఈ రోజు వరకు కూడా నిలకడగా కొనసాగుతున్నాయి. ఏమైనప్పటికీ, రిజర్వు బాంకు, దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య నిధుల పంపకపు వ్యవస్థను సుసంబద్ధం చేసి మార్పు చేసింది. ఆ విధంగా దేశం మొత్తం మీద ద్రవ్య వడ్డీ రేట్లను సమానం చేయడానికి మార్గమేర్పరిచింది.

### v) ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన కాలిక ఒత్తిడులు

పంట లేదా పని ఒత్తిడి కాలం (నవంబర్)లో భారతీయ ద్రవ్య మార్కెట్ కాలిక ద్రవ్య ఒత్తిడులను ఎదుర్కొంటుంది. ఈ కాలంలో ద్రవ్య మార్కెట్‌లో నిధుల కోసం అధిక డిమాండ్ ఉంటుంది. తత్ఫలితంగా



BRAOU

మార్కెట్ నిధుల కొరతను ఎదుర్కొంటుంది. అయితే దానికి విరుద్ధంగా మందకొడి కాలం (జులై-అక్టోబర్)లో నిధులు నిరుపయోగంగా పడి ఉంటాయి. ఈ పరిస్థితి ద్రవ్య రేట్లలో అధికమైన వైవిధ్యాలకు దారి తీస్తుంది. ఇట్లాంటప్పుడు రేట్లు మందకొడి కాలంలో 1 శాతం నుంచి పని ఒత్తిడి కాలంలో 15 శాతం వరకు మారుతూ ఉంటాయి.

### vi) బాగా అభివృద్ధి చెందిన బిల్లు మార్కెట్ లేకపోవడం

భారతీయ ద్రవ్య మార్కెట్‌లో స్వల్పకాలిక బిల్లుల కొనుగోలు, అమ్మకాలు జరిపే బాగా అభివృద్ధి చెందిన బిల్లు మార్కెటు లేదు. పరపతి వ్యవస్థ మృదువుగా పని చేయడానికి బాగా వ్యవస్థీకృతమైన బిల్లు మార్కెటు అవసరం. దేశంలోని వివిధ పరపతి ఏజెన్సీలను కేంద్ర బాంకుకు అనుసంధించడానికి కూడా బిల్లు మార్కెటు అవసరమే. లండన్ బిల్లు మార్కెటులో వినిమయ బిల్లులను డిస్కౌంటు చేయడానికి లేదా కాలపరిపక్వత వచ్చే వరకు బిల్లులను అట్టిపెట్టుకోవడానికి విదేశీ వినిమయ బాంకులు విదేశ వర్తకంలో పెట్టుబడి పెట్టడానికి సంబంధించిన ఆచరణ, బిల్లు మార్కెటు లేకపోవడానికి గల ముఖ్యమైన కారణాలలో ఒకటి. రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా 1952లో బిల్లు మార్కెటు పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం వాస్తవంగా బిల్లుల మార్కెటు కాదు. అయితే ఇది రిజర్వు బాంకు నుంచి వాణిజ్య బాంకులు అప్పు తీసుకోవడానికి యోగ్యమైన వ్యవస్థ. అయితే 1970లో రిజర్వు బాంకు పేపర్ బిల్లు మార్కెటును ప్రవేశపెట్టింది. ఇందులో స్వల్పకాలిక వర్తకపు బిల్లుల అమ్మకం, కొనుగోళ్లు జరుగుతాయి. ఇది కొత్త బిల్లు మార్కెటుగా ప్రసిద్ధి పొందింది. భారతదేశంలో బాగా అభివృద్ధి చెందిన ద్రవ్య మార్కెటును స్థాపించడానికి, సముచితమైన ద్రవ్య విధానం ద్వారా ద్రవ్య మార్కెటుకు సంబంధించిన వివిధ భాగాలను సమైక్యపరచాల్సిన అవసరం ఉంది. రిజర్వు బాంకు బిల్లు మార్కెటును అభివృద్ధి పరచి, డిస్కౌంటు గృహాలను ప్రారంభించాలి.

## 16.4 భారతీయ రిజర్వు బాంకు - భారతీయ ద్రవ్య మార్కెటు

BRAOU

ఇంతకు ముందు చేసిన చర్చ, భారతీయ ద్రవ్యమార్కెటుకు సంబంధించిన కొన్ని లోపాలను తొలగించడంలో రిజర్వు బాంకు నిర్వహించిన పాత్రను తెలియజేసింది. భారతీయ ద్రవ్య మార్కెటుకు చెందిన భిన్న విభాగాల మధ్య భేదాలను తొలగించడానికి రిజర్వు బాంకు సమర్థవంతమైంది. భారతీయ, విదేశీ జాయింటు స్టాక్ బాంకుల మధ్య భేదాన్ని తుడిచిపెట్టడం జరిగింది. విభిన్న ప్రాంతాలలోనూ, భిన్న కాలాల్లోనూ అమల్లో ఉన్నటువంటి వడ్డీ రేట్లలోని వైవిధ్యాలను ఉపశమింపచేయడం జరిగింది. ఓపెన్ మార్కెటు కార్యకలాపాలు, బిల్లు మార్కెటు పథకాల ద్వారా ద్రవ్య ఒత్తిడులలో పరిగణించదగిన తగ్గింపును తీసుకొని రావడం జరిగింది.

ఏమైనప్పటికీ, రిజర్వు బాంకు పరిష్కరించకుండా నిలిచిపోయిన లోపాలు చాలా ఉన్నాయి. బిల్లు మార్కెటు లేకపోవడమనే లోపం, బిల్లులను డిస్కౌంటు చేయడం ద్వారా ద్రవ్యమార్కెటు నుంచి మిగులును ఉపసంహరించే రిజర్వు బాంకు సామర్థ్యాన్ని పరిమితం చేస్తున్నది. బాంకులు తమ నగదు రిజర్వులు, డిపాజిట్ల మధ్య నిర్ణీత నిష్పత్తులలో నగదును ఉంచుకోవు కాబట్టి, అసమగ్రమైన ద్రవ్య మార్కెటు అభివృద్ధి, కొన్ని బాంకులకు క్లిష్టమైన సమస్యలను కల్పిస్తున్నది. దేశీయ బాంకర్లు ఇప్పటికే ద్రవ్యమార్కెటులో ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నారు. ఆ బాంకర్లు ఇంకా మిగిలిన ద్రవ్యమార్కెటుతో సంఘటితం కావలసి ఉంది.

## 16.5 దేశీయ బాంకర్లు

దేశీయ బాంకింగ్ వ్యవస్థ చాలా పురాతనమైంది. భారతీయ ఆర్థిక వ్యవస్థలో దేశీయ బాంకర్లు చాలా ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించినారు. వాళ్ళను షరాబులు, షావుకారులు, మహాజనులు, చెట్టియార్లు, కొత్వాళ్ళు, సరావులు మొదలైన పేర్లతో పిలుస్తారు. వీళ్ళలో చిన్న వడ్డీ వ్యాపారుల నుంచి కొన్నిసార్లు షెడ్యూల్డ్ బాంకుల వ్యాపారాన్ని సైతం అధిగమించే వ్యాపారం గల పెద్ద పెద్ద షరాబుల వరకు భిన్న పరిమాణాల్లో ఉన్నారు. దేశీయ బాంకర్లు హుండీల ద్వారా దేశంలోని అంతర్గత వర్తకానికి పెట్టుబడులను సమకూరుస్తారు.

4 దేశీయ బాంకర్లను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. 1. బాంకింగ్ వ్యాపారాన్ని మాత్రమే చేసేవారు.

2. వర్తకాన్ని, బాంకింగ్ వ్యాపారాన్ని చేసేవారు. 3. ప్రధానంగా వర్తకులుగా ఉండి, తమ మిగులు నిధులను బాంకింగ్ వ్యాపారంలో కూడా ఉపయోగించేవారు. దేశీయ బాంకర్లలో ఎక్కువ భాగం పైన పేర్కొన్న రెండోవర్గానికి చెందినవారే ఉన్నారు.

భారతీయ కేంద్ర బాంకింగ్ విచారణ కమిటీ, దేశీయ బాంకర్ లేదా బాంకును "డిపాజిట్లను స్వీకరిస్తూ హుండీలతో వ్యవహరిస్తున్న లేదా ద్రవ్యాన్ని అప్పు ఇస్తున్న వ్యక్తి లేదా ప్రయివేటు సంస్థ" అని నిర్వచించింది. ఈ కమిటీ ప్రకారం దేశీయ బాంకరుకు వడ్డీ వ్యాపారికి భేదమున్నది. వడ్డీ వ్యాపారి ప్రధాన కార్యకలాపం అప్పు ఇవ్వడమే. బాంకింగు వ్యాపారాన్ని చేపట్టడం అతని విధి కాదు. ఎవ్వరినైనా దేశీయ బాంకరుగా పిలవడానికి అవసరమైన నియమం, డిపాజిట్లను అంగీకరించడం అనే అభిప్రాయాన్ని ఈ కమిటీ వ్యక్తం చేసింది. అయితే ఆచరణలో చాలామంది దేశీయ బాంకర్లు డిపాజిట్లను అంగీకరించరు. కాబట్టి ఒక వ్యక్తిని దేశీయ బాంకరుగా పిలవడానికి అవసరమైన పూర్వ అపేక్షితంగా ఈ నియమాన్ని పరిగణించకూడదు.

దేశీయ బాంకింగ్ ప్రధానంగా జైన్‌లు, మార్వారీలు, చెట్టియార్లు కలిసి ఉన్న వైశ్యకులం వంటి కొన్ని కులాలకే పరిమితమై ఉంది. దేశం మొత్తంమీద వైశ్యులు, జైన్‌లు విస్తరించి ఉన్నారు. మార్వారీలు రాజస్థాన్, బొంబాయి, కలకత్తాలలో ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. చెట్టియార్ల కార్యకలాపం ప్రధానంగా మద్రాసుకే పరిమితమైంది. దేశంలోని వివిధ ప్రాంతాలలోను, బొంబాయి, కలకత్తా, మద్రాసు వంటి వర్తక కేంద్రాలలోను ఈ దేశీయ బాంకర్లలో చాలా మందికి కార్యాలయాలు, శాఖలు ఉన్నాయి.

దేశీయ బాంకర్లు సాధారణంగా ఎవరికి వారు స్వతంత్రంగా వ్యవహరిస్తారు. అయితే వాళ్లలో కొంతమంది వృత్తి సంఘాలుగా సంఘటితమవుతారు. ఈ వృత్తి సంఘాలు దేశీయ బాంకర్ల సాధారణ ఆసక్తులకు సంబంధించిన విషయాలను చర్చిస్తాయి. ఆ సంఘంలోని సభ్యుల మధ్య గల వివాదాలను పరిష్కరిస్తాయి. దివాలా విషయాలకు సంబంధించి న్యాయస్థానాలుగా పని చేస్తాయి. ఇటీవలి కాలాల్లో దేశీయ బాంకర్లు, బొంబాయిలోని షరాబు (Shroffs)ల అసోసియేషన్, మార్వారీ ఛేంబర్ ఆఫ్ కామర్స్, ఢిల్లీలోని బాంకర్స్ అసోసియేషన్ మొదలైనటువంటి సంఘాలుగా ఏర్పడుతున్నారు. ఈ సంఘాలు, సాధారణంగా దేశంలోని భిన్న ప్రాంతాల్లో ఉన్నటువంటి దేశీయ బాంకర్లను ఒక చోటికి తీసుకొని రావడానికి కృషి చేస్తున్నాయి. ఏమైనప్పటికీ, వాళ్ళలో చాలా మంది ఇప్పటికీ సంఘటితం కాకుండా ఉన్నారు.

దేశీయ బాంకర్లకు నియమితమైన క్రమబద్ధమైన బాంకింగ్ పరిజ్ఞానం ఉండదు. వాళ్ళు తమ సొంతశైలి, తీరులోనే ఆచరణాత్మక శిక్షణ పొందుతారు. క్రమంగా అనుభవాన్ని సంపాదిస్తారు. వాళ్ల వ్యవస్థాపనలు చిన్నవిగా ఉంటాయి. పొదుపుగా ఉంటాయి. వాళ్ళ ఖాతాలు సాధారణంగాను, కచ్చితంగాను ఉంటాయి. వాళ్లు బాంకింగ్‌కు, వర్తకానికి ప్రత్యేక ఖాతాలను నిర్వహించరు. అప్పు తీసుకొనే వ్యక్తుల కుటుంబ చరిత్ర వాళ్ళకు బాగా తెలుసు కాబట్టి, ఏ విధమైన సెక్యూరిటీ కోసం వాళ్లు పట్టుపట్టరు. అప్పు తీసుకొనే వ్యక్తుల పరపతి పాత్రత గురించి వాళ్ళకు ఒక అభిప్రాయం కూడా ఉంటుంది. దేశీయ బాంకర్ల వ్యాపార పద్ధతులు చాలా సౌలభ్యంగా ఉంటాయి. గ్రామీణ ప్రజలకు ఆమోదయోగ్యంగాను, సిద్ధంగా లభ్యమయ్యే విధంగాను ఉంటాయి.

ఈ బాంకర్లు తమ సొంత ద్రవ్యంతోనే బాంకింగ్ వ్యాపారాన్ని నడుపుతారు. అయితే వాళ్ళు ప్రజల నుంచి కూడా డిపాజిట్లను స్వీకరించి, వడ్డీ చెల్లిస్తారు. అసలు మొత్తం, డిపాజిటు కాల వ్యవధి, మార్కెటు పరిస్థితులు, వ్యక్తిగత సంబంధాలు మొదలైనటువంటి అంశాల మీద వడ్డీ రేటు ఆధారపడి ఉంటుంది. కాని సహకార బాంకులు, జాయింటు స్టాక్ బాంకుల నుంచి పోటీ పెరిగిన కారణంగా ఇటీవలి సంవత్సరాలలో దేశీయ బాంకర్లు స్వీకరించిన డిపాజిట్ల పరిమాణం పడిపోతూ ఉన్నది. సాధారణంగా దేశీయ బాంకర్లు నగదులో తప్ప చెక్కు రూపంలో ఉపసంహరణలను అనుమతించరు. ఇతరుల నుంచి అప్పు తీసుకోవడం ద్వారా వనరులను సేకరిస్తారు. నగరాలలో స్టేటు బాంక్, జాయింట్ స్టాక్ బాంకుల నుంచి, ఆమోదిత బాంకర్లు రాసిన ప్రామిసరీ నోట్లు లేదా వాళ్ళు ఎండార్సు చేసిన డిస్కౌంటింగ్ హుండీల డిమాండ్ మీద వీరు ఆర్థిక వసతిని పొందుతారు. వీళ్లు సాధారణంగా వ్యవసాయదారులు, చిన్న తరహా వ్యాపారస్తులతో వ్యవహరిస్తారు. ఏమైనప్పటికీ వీళ్లకు వ్యవసాయదారులతో ప్రత్యక్ష సంబంధం ఉండదు. వాళ్లు తాము సంబంధాలు నెలకొల్పుకొని ఉన్న స్థానిక వడ్డీ వ్యాపారులు, వ్యాపారస్తుల ద్వారా వ్యవసాయదారులకు ఆర్థిక సహాయాన్నందిస్తారు.

BRAOU

## అప్పులిచ్చే పద్ధతులు

దేశీయ బాంకర్లు వ్యాపారం చేసే పద్ధతులు కాలగతిలో పాతవైనప్పటికీ, వర్తకానికి, పరిశ్రమకు ఆర్థిక సహాయాన్నందిస్తున్న వివిధ ఆర్థిక సంస్థలలో దేశీయ బాంకర్లు చాలా ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించారు. అప్పులిచ్చే వాళ్ల పద్ధతుల్లో రాతపూర్వకమైన డిమాండ్ ప్రామిసరీ నోట్ల పద్ధతి ఒకటి. పెద్ద పెద్ద ఋణాల సందర్భంలో వాళ్లు సెక్యూరిటీలను కోరతారు. ఋణాన్ని ధ్రువపరుస్తూ, వడ్డీ రేటును పేర్కొంటూ అప్పు తీసుకొనే వ్యక్తి సంతకం చేసిన రసీదు డిమాండ్‌కు అప్పు ఇవ్వడం రెండో పద్ధతి. ఋణ సంబంధమైన వడ్డీ రేటుతో సహా అన్ని షరతులను తెలిపే స్టాంపులు గల చట్టబద్ధమైన ఫారాల మీద రాసిన బాండ్ల మీద అప్పు ఇవ్వడం మూడో పద్ధతి. బాంకర్‌కు సంబంధించిన పుస్తకంలో అతికించిన స్టాంపులపైన అప్పు తీసుకొనే వ్యక్తి సంతకాన్ని తీసుకొని అప్పివ్వడం నాలుగో పద్ధతి. ఈ పద్ధతిలో ఋణ షరతులు మౌఖికంగా నిర్ణయమవుతాయి. భూమి, ఇల్లు లేదా ఏదో ఒక ఇతర ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పివ్వడం ఐదో పద్ధతి. దేశీయ బాంకర్లు, హుండీలను గ్రహించడం ద్వారా, డిస్కౌంటు చేయడం ద్వారా తమ ఖతాదారులకు ఆర్థిక సహాయాన్నందించడం చివరి పద్ధతి.

హుండీలను దేశీయ వినిమయ బిల్లులని అంటారు. అవి రెండు రకాలు. 1. దర్శని 2. ముద్దతి. ఇవి డిమాండ్ యూజెన్స్ (Usance) వినిమయ బిల్లులవంటివి. నిధులను ఒక చోటు నుంచి మరొకచోటికి పంపడానికి 'దర్శని' హుండీలను వాడతారు. వ్యాపారస్తులు పరస్పరం ఆర్థిక సహాయాన్నందించు కోవడానికి 'ముద్దతి' హుండీలను ఉపయోగిస్తారు.

## దేశీయ బాంకర్లు జాయింట్ స్టాక్ బాంకుల మధ్య సంబంధం

దేశీయ బాంకర్లు ప్రధానంగా తమ సొంత నిధులమీదనే ఆధారపడతారు. ద్రవ్యమార్కెట్‌కు సంబంధించిన వ్యవస్థీకృత విభాగంతో వీరికి తక్కువ సంబంధం ఉంటుంది. ఏమైనప్పటికీ పని ఒత్తిడి కాలాల్లో ద్రవ్యం ఎక్కువగా అవసరమైనప్పుడు, వాళ్లు తమ హుండీలను జాయింటు, స్టాక్ బాంకుల దగ్గర రీ డిస్కౌంట్ చేస్తారు. ఒకరు లేదా ఇద్దరు బాంకర్లు ఒక వ్యాపారి సంతకం చేసిన డిమాండ్ ప్రామిసరీ నోట్ల మీద జాయింటు స్టాక్ బాంకులు, స్టేటు బాంకు దగ్గర కూడా దేశీయ బాంకర్లు అప్పు తీసుకొంటారు. ఏమైనప్పటికీ, జాయింటు స్టాక్ బాంకులు, స్టేటు బాంకు ఒక ప్రత్యేక పరిమితి వరకే వీరికి అప్పులిస్తాయి. అంతేకాక అవి, తమ ఆమోదిత జాబితాల్లో ఉన్న దేశీయ బాంకర్లకు మాత్రమే అప్పులిస్తాయి.

దేశీయ బాంకర్లు, జాయింటు స్టాక్ బాంకులు వ్యాపారస్తుల మధ్య అనుసంధానంగా వ్యవహరించడానికి తయారైనారు. వాళ్లు వ్యాపారస్తులకు అప్పులిచ్చి వాళ్ల మీద హుండీలు రాస్తారు. ఈ హుండీల మీద దేశీయ బాంకరు సంతకం ఉంటుంది కాబట్టి, వీటిని జాయింట్ స్టాక్ బాంకులు సులభంగా రీ డిస్కౌంట్ చేస్తాయి. స్టేట్ బాంకులు ఆ హుండీలను రీడిస్కౌంట్ చేయక ముందే అట్లాంటి ఎండార్స్‌మెంట్ అవసరం. ఎందుకంటే, ఏ హుండీ అయినా ఇద్దరు స్వతంత్ర వ్యక్తులు ఎండార్స్ చేస్తే గానీ డిస్కౌంట్ చేయకూడదని స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా చట్టం పేర్కొంటున్నది.

## 16.6 దేశీయ బాంకింగ్ వ్యవస్థ లోని లోపాలు

దేశీయ బాంకర్లు సక్రమంగా వ్యవస్థీకృతం కాలేదు. వాళ్ళు సంప్రదాయ బద్ధులు. అంతేగాక పరస్పరం ఈర్ష్యాపరులు. వాళ్ళ మధ్య సమన్వయం లేదు. చేరవలేదు. వాళ్ళు పూర్వకాలిక వ్యాపార పద్ధతులను అవలంబిస్తారు. వ్యవస్థీకృత బాంకింగ్ ప్రాథమిక లక్షణమైనటువంటి పెద్ద తరహా డిపాజిట్ల వ్యాపారాన్ని వాళ్ళు చేపట్టరు. తత్ఫలితంగా గ్రామీణ ప్రజల చిన్న మొత్తాల పొదుపులను సేకరించలేరు. కర్దీ గర్బో హుండీలతో వ్యవహరిస్తారు. నగదుతో గ్రామీణ ప్రజలకు ఆర్థిక సహాయాన్నందిస్తారు. అధిక వడ్డీ రేట్లను వసూలు చేస్తారు. వాళ్ళు వసూలు చేసే వడ్డీ రేటు 25 నుంచి 100 శాతం వరకు ఉంటుందని కొంత మంది నిపుణులు గమనించినారు.

దేశీయ బాంకర్ల నిర్వహణ పద్ధతిలో కొన్ని లోపాలున్నాయి. వాళ్లు ప్రయివేట్ వర్తక కార్యకలాపాలతో బాంకింగ్ వ్యాపాన్ని ముడి పెట్టినారు. అంతేగాక ఈ రెండు రకాల కార్యకలాపాలకు ప్రత్యేకమైన ఖాతాలను



BRAOU

తెరవరు. తమ అకౌంట్సును ప్రకటించడం గానీ, ఆడిట్ చేయించడం గాని చేయరు. తమ కార్యకలాపాలను స్వతంత్ర యూనిట్లుగానే నిర్వహిస్తారు. రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా నియంత్రణలోకి రావడానికి ఇష్టపడరు. భారతదేశంలో పూర్తిగా వ్యవస్థీకృతమైన ద్రవ్య మార్కెట్ అభివృద్ధి అవరోధానికి కొంతవరకు వీరి బాధ్యత వుంది.

భూమి అభివృద్ధి పనుల కోసం దేశీయ బాంకర్లు ఇచ్చిన ఋణం చాలా తక్కువ. ఋణంలో ఎక్కువ భాగాన్ని వడ్డీ చెల్లింపు కోసం, లేదా పాత బాకీల పరిసమాప్తి కోసం ఇచ్చినారు. కాబట్టి వాళ్లు అనుసరిస్తున్న అప్పులిచ్చే కార్యకలాపం అప్పు తీసుకొనే వ్యక్తులకు హానికరమని పరిగణించడం జరిగింది. దేశీయ బాంకర్లు క్రమానుసారంగా వడ్డీని రాబట్టుకొనేంత కాలం అసలు మొత్తం చెల్లింపు పట్ల శ్రద్ధ చూపెట్టరు. ఈ పద్ధతి వల్ల అప్పు తీసుకొన్న వ్యక్తుల మీద వాళ్లకు శాశ్వతంగా పట్టు ఉంటుంది.

పైన పేర్కొన్న లోపాలున్నప్పటికీ దేశంలోని ద్రవ్య మార్కెట్‌లో దేశీయ బాంకర్లు ఎంతో ప్రముఖమైన పాత్ర నిర్వహిస్తున్నారని అంగీకరించక తప్పదు. మొత్తం అంతర్గత వర్తకంలో దాదాపు 75 నుంచి 90 శాతం వరకు దేశీయ బాంకర్లు ఆర్థిక సహాయాన్నందించినారని షరాబు (Shroff) కమిటీ అంచనా వేసింది.

దేశీయ బాంకర్లకు వ్యతిరేకంగా వెలిబుచ్చిన విమర్శల్లో అధిక భాగం సరిగా నిరూపించలేనివని కొందరి అభిప్రాయం. దేశీయ బాంకర్లు ఋణాన్ని స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణంగా ప్రత్యేకించినారని వారి అభిప్రాయం. ఆస్తి పూచీ మీద తప్ప, దీర్ఘకాలిక ప్రయోజనాలకు వాళ్లు ద్రవ్యాన్ని అప్పివ్వరు.

దేశీయ బాంకర్లు అందించిన పరపతి వల్లనే వ్యవసాయం, వర్తకం, వాణిజ్యం, చేతి పనులు, కుటీర పరిశ్రమలు మొదలైన వాటికి అస్తిత్వం ఏర్పడి కొనసాగడం సాధ్యమైంది. జాయింట్ స్టాక్ బాంకులు అధిక సంఖ్యలో నిర్వహింపబడుతున్నప్పటికీ, వ్యవసాయం, వర్తకం, చిన్న తరహా పరిశ్రమలకు, ఆర్థిక సహాయాన్నందించడంలో దేశీయ బాంకర్లు ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తూనే ఉన్నారు.

ఏమైనప్పటికీ, దేశీయ బాంకర్లు కఠినమైన నియమ నిబంధనలకు బద్ధులు కారు. జాయింట్ స్టాక్ బాంకుల దగ్గర కంటె దేశీయ బాంకర్ల నుంచి వర్తకులు సులభంగా ఋణాలను పొందగలరు.

---

అవగాహన ప్రశ్న-1:

---

భారతదేశంలో దేశీయ బాంకర్లలోని లోపాలను పేర్కొనండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 16.7 దేశీయ బాంకర్లు - భారతీయ రిజర్వు బాంకు

అతి పురాతన కాలం నుంచి దేశంలో దేశీయ బాంకులు ప్రధానమైన పాత్రను నిర్వహిస్తున్నప్పటికీ, వ్యవస్థీకృతమైన బాంకింగ్ వ్యవస్థ నియంత్రణకు దూరంగా నిలిచిపోయినాయి. సెంట్రల్ బాంకింగ్ ఎంక్వైరీ కమిటీ 1931, భారతీయ ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన రెండు రంగాలను కలిపే అవసరాన్ని నొక్కి చెప్పింది. రిజర్వు బాంకు ఆఫ్ ఇండియాతో ప్రత్యక్ష సంబంధాలలోకి దేశీయ బాంకర్లను తీసుకొని రావాలని ఈ కమిటీ సూచించింది. ప్రస్తుతం బాంకు లేని ప్రాంతాలకు, జాయింట్ స్టాక్ బాంకులు లేదా సహకార బాంకులు ప్రజల అవసరాలను సాధారణంగా తీర్చలేని అలాంటి బాంకింగ్ సౌకర్యాన్ని సమకూర్చడానికి దేశీయ



BRAOU

బాంకర్లను ప్రోత్సహించాలని ఈ కమిటీ భావించింది. 1935లో రిజర్వు బాంకును స్థాపించిన నాటి నుంచి కూడా దేశీయ బాంకర్లను ఆ బాంకు నియంత్రణలోకి తీసుకొని రావాలనే ప్రయత్నాలు, అప్పుడప్పుడూ జరుగుతూనే ఉన్నాయి. దేశీయ బాంకర్ల ప్రత్యక్ష అనుసంధానం కోసం 1937లో రిజర్వు బాంకు ఒక డ్రాఫ్టు పథకాన్ని తయారు చేసింది. ఈ పథకానికి చెందిన ప్రత్యేక లక్షణాలను కింద పేర్కొనడం జరిగింది.

i) దేశీయ బాంకర్లు, తమకు తాము స్వక్రమమైన బాంకింగ్ వ్యాపారానికి పరిమితం కావాలి. సముచితమైన కాలం లోపల వాళ్లు తమ ట్రేడింగ్, కమీషన్ వ్యాపారాన్ని వదిలిపెట్టాలి.

ii) దేశీయ బాంకర్లు స్వక్రమమైన ఖాతా పుస్తకాలను గుర్తింపు పొందిన పద్ధతిలో నిర్వహించాలి. వాటిని అర్హత పొందిన ఆడిటర్లచేత ఆడిట్ చేయించాలి.

iii) పశ్చిమ దేశాల విధానమైన అకౌంటింగ్ బాంకింగ్ విధానాలకే అనువుగా వాళ్లు మారాలి.

iv) దేశీయ బాంకర్లు తమ ఖాతాలను, కార్యకలాపాలను నియతకాలికంగా రిజర్వు బాంకుకు సమర్పించాలి.

v) బాంకింగ్ కార్యకలాపానికి చెందిన డిపాజిట్ పక్షాన్ని వాళ్లు అభివృద్ధి చేయాలి.

vi) వాళ్ల దగ్గర కనిష్ఠ నిర్వహణ మూలధనం ఉండాలి.

vii) అస్పష్టమైన హుండీ వ్యవస్థను విడవాడాలి. ఇది నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్‌గా తయారవ్వాలి.

viii) దేశీయ బాంకర్లు, లండన్‌లోలాగా డిస్కౌంట్ హౌస్‌కు సంబంధించిన పాత్రను నిర్వహించాలి.

ix) వాళ్ళు తమకు తాము రిజర్వు బాంకు పర్యవేక్షణ, నియంత్రణలకు లోబడి ఉండాలి. దేశీయ బాంకర్ల వ్యాపారాన్ని బాంకింగ్ మార్గాల్లో క్రమబద్ధం చేయడానికి రిజర్వు బాంకుకు హక్కు ఉండాలి. ప్రతిఫలంగా రిజర్వు బాంకు, షెడ్యూల్డు బాంకులకు ఇస్తున్న సౌకర్యాలను దేశీయ బాంకర్లకు కూడా విస్తరింపజేయాలి.

దేశీయ బాంకర్లు పైన పేర్కొన్న నియమాలను అంగీకరించడానికి తిరస్కరించినారు. బాంకింగ్ వ్యాపారాన్ని ఇతర వ్యాపార కార్యకాలాపాల నుంచి వేరు చేయడానికి వాళ్ళు ఇష్టపడడం లేదు. డిపాజిట్ల అంగీకర సూచనలతో వాళ్ళు ఒప్పు కోవడం లేదు. బాంకింగ్ వ్యాపారంలో వాళ్ళకొచ్చే నష్టాన్ని పూడ్చటానికి రిజర్వు బాంకు సమకూర్చే సౌకర్యం చాలదని వాళ్ళు వాదించినారు. 1954లో షరాబు కమిటీ, దేశీయ బాంకర్లను రిజర్వు బాంకుతో అనుసంధించడానికి సంబంధించిన సమస్యలను పరిశీలించింది. ఈ కమిటీ కూడా దేశీయ హుండీలను రిజర్వు బాంకు ప్రోత్సహించాలని సిఫారసు చేసింది. 1961లో భారతీయ షరాబు కమిటీ, రిజర్వు బాంకు దేశీయ బాంకర్ల మధ్య ప్రత్యక్ష సంబంధం కోసం అభ్యర్థించింది.

BRAOU

## 16.8 దేశీయ బాంకర్లు - బాంకింగ్ కమిషన్

బాంకింగ్ కమిషన్, 1972, దేశీయ బాంకింగ్ వ్యవస్థ ప్రయోజనానికి చెందిన మూల్యాంకనం చేయడానికి ప్రయత్నించింది. గణనీయంగా బాంకింగ్ కార్యకలాపాలతో ఉన్న నగర ప్రాంతాలకు, వ్యవస్థీకృతమైన ద్రవ్య మార్కెట్‌కు సన్నిహితంగా ఉన్నటువంటి దేశీయ బాంకర్లకు కమీషన్ పరిశీలనను పరిమితం చేసుకొన్నది. కమిషన్ ప్రకారం, దేశీయ బాంకర్లు చిన్న, మధ్య తరహా వర్తకాలు, పరిశ్రమలలో పాల్గొంటున్న అసంఖ్యాకమైన ఋణాపేక్షితుల అవసరాలకు ఏర్పాటు చేస్తున్నారు. దేశీయ బాంకర్లు, లాంఛనాలు లేకపోవడం వల్ల, సత్వరత వల్ల ప్రజలకు సన్నిహితులైనారు. దేశీయ బాంకర్లకు చెందిన కొన్ని ముఖ్యమైన రంగాలు, ఉపయోగకరమైన ద్రవ్య మార్కెట్ పత్రాలను (ఉదా: హుండీ) వాణిజ్య బాంకులకు సమకూరుస్తాయి. ఈ హుండీలకు అధిక ద్రవ్యత్వం ఉంటుంది. ఇవి మంచి ఫలితాలనిస్తాయి. ఏమైనప్పటికీ, దేశీయ బాంకింగ్ వ్యవస్థను దుర్వినియోగపరచవచ్చునని కమిషన్ భావించింది. దేశీయ బాంకర్ల నిర్వహణను సంస్థాగతం చేయడానికి సంబంధించిన పరిధిని పరిశీలించింది. ఆర్థిక, సామాజిక అంశాలకు సంబంధించి దేశీయ బాంకర్ల కార్యకాలాపాలను క్రమబద్ధం చేసే దృష్టితో కమిషన్ కొన్ని సిఫారసులను కూడా చేసింది. దేశయ బాంకర్లను

వాణిజ్య బాంకుల ద్వారా నియంత్రించవచ్చునని కమిషన్ భావించింది. వాణిజ్య బాంకులు దేశీయ బాంకులతో వ్యవహరించడానికి రిజర్వు బాంకు కొన్ని మార్గదర్శక సూత్రాలను ఏర్పరచడం ద్వారా దాని ప్రభావం వాణిజ్య బాంకుల ద్వారా దేశీయ బాంకుల మీద కొంత పరోక్షంగా ఉండాలి. వాణిజ్య బాంకులతో డిస్కౌంటింగ్ సౌకర్యం కోసం అర్హత పొందడానికి దేశీయ బాంకర్లు కోరుకొంటే వాళ్లు కింది సిఫారసులను పాటించాలని కమిషన్ పేర్కొన్నది.

i) వాళ్లు ఏ విధమైన వర్తక కార్యకలాపంలో పాల్గొనకూడదు.

ii) లక్ష రూపాయలకు తక్కువ లేకుండా సొంత మూలధనాన్ని పెట్టాలి. డిస్కౌంట్ చేసే సౌకర్యం సొంత నిధులకు నిర్ణీత గుణకంగా నిర్ణయమై ఉంటుంది.

iii) క్రమబద్ధమైన ఖాతా పుస్తకాలను నిర్వహించాలి. వాటిని సాంవత్సరికంగా ఆడిట్ చేయించాలి.

iv) ప్రతి సంవత్సరం నియమిత ఫారంలో నివేదికను తయారు చేసి రిజర్వు బాంకుకు సమర్పించాలి.

v) ఒక బాంకు కంటె ఎక్కువ బాంకుల నుంచి అప్పులు తీసుకోకూడదు.

vi) సంఘం (అసోసియేషన్)లో సభ్యులుగా ఉండాలి.

రిజర్వు బాంకుతో అనుసంధానాన్ని యేర్పాటు చేయడానికి దేశీయ బాంకర్లు చేసిన అనేక ప్రయత్నాలు గతంలో విఫలమైనాయనే వాస్తవాన్ని కమిషన్ గుర్తించింది. ప్రత్యక్ష అనుసంధానం అవసరం లేదనీ, ఆచరణయోగ్యం కాదనీ కమిషన్ భావించింది. కాబట్టి వాణిజ్య బాంకుల ద్వారా పరోక్ష నియంత్రణను అది సూచించింది. దేశీయ బాంకర్లను దేశానికి ఎక్కువ ఉపయోగకరంగా తయారు చేయడానికి కమిషన్ కొన్ని సిఫారసులు చేసింది. అవి:

i) డిస్కౌంట్ చేయడానికి యోగ్యమైన హుండీల రకాన్ని, దేశీయ బాంకరు వ్యాపార వ్యవహారాలలో అనుమతించాల్సిన హుండీల పరిమాణాన్ని రిజర్వు బాంకు సూచించాలి.

ii) వాణిజ్య బాంకులు, దేశీయ బాంకర్లనుంచి క్రమబద్ధమైన రిటర్న్సు (Returns) తెప్పించుకోవాలి. వాళ్ల ఆర్థిక నివేదికల వ్యవస్థీకృత విశ్లేషణను చేపట్టాలి.

iii) వాణిజ్య బాంకులు, తమ దేశీయ బాంకర్లకు మంజూరు చేసిన పరపతిని సక్రమ వినియోగాన్ని గురించి కనీసం యాదృచ్ఛికంగా అయినా సంతృప్తి పడడానికి ప్రయత్నించాలి.

iv) దేశీయ బాంకర్లు తమ ఖాతాదారుల నుంచి వసూలు చేసే వడ్డీ రేట్ల స్థాయికి సంబంధించి వాణిజ్య బాంకులు, దేశీయ బాంకర్ల మధ్య కొంత అవగాహన ఉండాలి.

v) దేశీయ బాంకర్లు తమంత తామే వ్యవస్థీకృతమైన రంగంలో కలిసి పోయేటట్లుగా ప్రోత్సహించాలి. వాళ్ల నిర్వహణకు సంబంధించి ప్రవర్తనా నియమావళిని రూపొందించాలి. అనుచిత పద్ధతులను అనుసరిస్తున్న బాంకర్లను, తదుపరి ఏ విధమైన బాంకింగ్ వసతికి అనుమతించగూడదు.

vi) హుండీల వంటి అన్ని దేశీయ నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్లకు సంబంధించిన ఆచరణలను, వాడకాలను క్రోడీకరించడం అవసరం. అట్లాంటి పత్రాలను క్రోడీకరించిన సూత్రాల కార్య వ్యవస్థలోకి తీసుకొని రావాలి.

vii) ప్రజల నుంచి డిపాజిట్లను అంగీకరించనటువంటి వడ్డీ వ్యాపారుల వర్గం కిందికి వచ్చే కొంత మంది దేశీయ బాంకర్లను కేంద్ర శాసన నిర్మాణం ద్వారా క్రమబద్ధం చేయాలి.

1935 నుంచి ఇస్తున్నటువంటి అన్ని సలహాలను బాంకింగ్ కమిషన్ తిరిగి చెప్పిందని గ్రహించాల్సి ఉంది. సక్రమమైన సమైక్యం కోసం రిజర్వు బాంకు ప్రతిపాదించిన షరతులను దేశీయ బాంకర్లు తిరస్కరించి ఉన్నారనే విషయాన్ని బుద్ధిపూర్వకంగా కమిషన్ విస్మరించినట్లుగా కనిపిస్తుంది. కాలం గడిచిపోవడంతో పాటు దేశీయ బాంకర్లు తమ మనసులను మార్చుకొని ఉంటారనే ఉద్దేశంతో కమిషన్ ఈ సిఫారసులను చేసిందని



BRAOU

తెలుస్తున్నది.

ఆ విధంగా రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపన తరవాత నియమించినటువంటి అన్ని కమిషన్‌లు దేశ భవిష్యత్ పురోగతిలో దేశీయ బాంకర్లు ఎంతో ఉపయోగకరమైన పాత్రను నిర్వహిస్తున్నాయని గుర్తించినాయి. ఆ బాంకర్లను రిజర్వు బాంకుతో అనుసంధానం చేస్తే దేశంలోని మొత్తం ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేయవచ్చు. కొంత మంది సమర్థులైన దేశీయ బాంకర్లు లండన్‌లో ఉన్నటువంటి స్వీకృతి గృహాలు లేదా డిస్కౌంట్ సంస్థలలాగా సార్థకంగా పని చేయవచ్చుననీ, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలను తీర్చగలరని కమిషన్ సరిగ్గా పేర్కొన్నది.

## 16.9 సారాంశం

భారతీయ ద్రవ్య మార్కెట్‌ను స్థూలంగా వ్యవస్థీకృతమైన, వ్యవస్థీకృతం కాని విభాగాలుగా విభజించవచ్చు. వ్యవస్థీకృతమైన విభాగంలో భారతీయ రిజర్వు బాంకు, వాణిజ్య బాంకులు, వినిమయ బాంకులు మొదలైనవి చేరి యుంటాయి. వ్యవస్థీకృతం కాని విభాగంలో దేశీయ బాంకర్లు, వడ్డీ వ్యాపారులు మొదలైన వారు ఉంటారు. భారతీయ ద్రవ్య మార్కెటు అభివృద్ధి చెందని ద్రవ్య మార్కెట్ లక్షణాలను కల్గి యున్నది. అవి: వివిధ భాగాల మధ్య సమైక్యత లేకపోవడం, దేశీయ బాంకర్ల ఉనికి, వడ్డీ రేట్లలో తేడాలు, కాలిక నిధుల కొరత, అభివృద్ధి చెందిన బిల్లు మార్కెట్ లేకపోవడం, మొదలైనవి. భారతీయ రిజర్వు బాంకు ఎన్నో చర్యలను తీసుకొన్నప్పటికీ కూడా భారతీయ ద్రవ్య మార్కెట్‌లో ఎన్నో లోపాలున్నవి.

భారతీయ ద్రవ్య మార్కెట్‌లోని ముఖ్యమైన లోపం ఏమిటంటే దేశీయ బాంకర్ల ఉనికి ఉండడం. దేశీయ బాంకర్లు స్వదేశీ వర్తకానికి హుండీల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తారు. వీరిలో చాలా మంది వర్తకం, బాంకింగ్ వ్యాపారం రెండింటినీ కొనసాగిస్తారు. వీరు తమ సొంత ద్రవ్యంతోనే వ్యాపారాన్ని సాగిస్తారు. వీళ్ళు సాధారణంగా వ్యవసాయదార్లు, చిన్న తరహా వ్యాపారస్తులతో వ్యవహరిస్తారు.

వీరు అప్పులివ్వడానికి సులభ పద్ధతులను అనుసరిస్తారు. అవి: డిమాండ్ ప్రామిసరీ నోట్ల మీద అప్పులివ్వడం, స్టాంపులు గల చట్టబద్ధమైన ఫారాల మీద రాసిన బాండ్ల మీద అప్పులివ్వడం, ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పులివ్వడం, మొదలైనవి. పని వత్తిడి కాలంలో జాయింట్ స్టాక్ కంపెనీలను సమీపించి తమ హుండీలను రీ డిస్కౌంట్ చేసుకోవడం ద్వారా అప్పు తీసుకొంటారు.

దేశీయ బాంకర్లలో కూడా అనేక లోపాలున్నవి. అవి: i) గ్రామీణ ప్రజల చిన్న మొత్తాల పొదుపులను సేకరించలేకపోవడం, అధిక వడ్డీ రేట్లను విధించడం, ప్రయివేట్ వర్తక కార్యకలాపాలతో బాంకింగ్ వ్యాపారాన్ని ముడిపెట్టడం మొదలైనవి. మొత్తంమీద దేశీయ బాంకర్లు ఆర్థికవ్యవస్థలో ఎంతో ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నప్పటికీ, వారు వ్యవస్థీకృతమైన బాంకింగ్ వ్యవస్థ నియంత్రణకు దూరంగా ఉండిపోయినారు. భారతీయ రిజర్వు బాంకు తన నియంత్రణలోనికి దేశీయ బాంకర్లను తీసుకొని రావడానికి ఎన్నో ప్రయత్నాలను చేసింది. దీనికోసం ఒక పథకాన్ని కూడా తయారు చేసింది. అయితే దేశీయ బాంకర్లు ఈ పథకానికి అంగీకరించక, తమ బాంకింగ్ వ్యాపారాన్ని ఇతర వ్యాపార కార్యకలాపాల నుంచి వేరు చేయడానికి ఇష్టపడడం లేదు. బాంకింగ్ కమిషన్ దేశీయ బాంకర్లను పరోక్షంగా వాణిజ్య బాంకుల ద్వారా భారతీయ రిజర్వు బాంకు నియంత్రణలోనికి తీసుకొని రావాలని భావించింది.

## 16.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. దేశీయ బాంకర్లలోని లోపాలు :
   - i) వారి మధ్య సమన్వయం లేకపోవడం
   - ii) గ్రామీణ ప్రజల చిన్న పొదుపు మొత్తాలను సేకరించలేకపోవడం
   - iii) అప్పులపైన అధిక వడ్డీ రేట్లను విధించడం
   - iv) బాంకింగ్ వ్యాపారాన్ని తమ ప్రయివేట్ వర్తక వ్యాపారాలతో ముడిపెట్టడం
   - v) అనుత్పాదక కారణాలకు అప్పులను మంజూరు చేయడం, మొదలైనవి.

## 16.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ. వ్యాస ప్రశ్నలు

**కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:**

1. భారతీయ ద్రవ్య మార్కెట్ లక్షణాలను వర్ణించండి.
2. భారతీయర ద్రవ్య మార్కెట్‌లోని లోపాలను పరిశీలించి, దానిని అభివృద్ధి చెందిన దానిగా మార్చడానికి మీరు సూచించే చర్యలేమిటి?
3. భారతీయ ద్రవ్య మార్కెట్‌లో దేశీయ బాంకర్ల పాత్రను చర్చించండి. వీటిని ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన సంఘటిత రంగంతో అనుసంధించడానికి కొన్ని చర్యలను ప్రతిపాదించండి.
4. దేశీయ బాంకింగ్ వ్యవస్థలోని లోపాలేమిటి? వాటిని నీవు ఎట్లా సవరిస్తావు?
5. దేశీయ బాంకర్లను రిజర్వు బాంకు ప్రభావంలోనికి తీసుకొని రావడానికి తీసుకొన్న చర్యలను క్లుప్తంగా వివరించండి.

### బి. చిన్న ప్రశ్నలు

**కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:**

1. భారతీయ ద్రవ్య మార్కెట్‌లోని భాగాలను వర్ణించండి.
2. ద్రవ్య మార్కెట్ నిర్వహణలో భారతీయ రిజర్వు బాంకు పాత్రను చర్చించండి.
3. భారతీయ ద్రవ్య మార్కెట్ లక్షణాలను పేర్కొనండి.
4. భారతదేశంలో దేశీయ బాంకింగ్‌ను అభివృద్ధి చేయడానికి బాంకింగ్ కమిషన్ సూచించిన సలహాలను చర్చించండి.

6 దేశీయ బాంకర్ల లోపాలను పేర్కొనండి.

## 16.12 సిఫారసు చేసిన పుస్తకాలు


1. Muranjan S.K. : Modern Banking in India
2. Panandikar G.S. : Banking in India
3. Sayers R.S. : Modern Banking
4. Sundaram K.P.M. : Money, Banking and International Trade
5. Vaish M.C. : Money, Banking and International Trade


## 16.3 పదకోశం

| | | |
|---|---|---|
| బిల్ మార్కెట్ | : | స్వల్పకాలిక బిల్లుల కొనుగోళ్ళు, అమ్మకాలు జరిగే మార్కెట్. |
| పిలుపు ద్రవ్య మార్కెట్ | : | అతి స్వల్పకాలిక ఋణాల కోసం ఉద్దేశించిన మార్కెట్. |

BRAOU

# భాగం-17: భారతదేశంలో ఆధునిక బాంకింగ్ స్వరూపం - వృద్ధి

విషయక్రమం


17.0 ఉద్దేశాలు
17.1 పరిచయం
17.2 వాణిజ్య బాంకుల వర్గీకరణ
17.3 భారత దేశంలో బాంకింగ్ వృద్ధి
17.4 బాంకింగ్ కమిషన్
17.5 ప్రభుత్వరంగ బాంకుల ఆవిర్భావం
17.6 లీడ్ బాంకు పథకం
17.7 డిపాజిట్ భీమా-పరపతి గ్యారంటీ కార్పొరేషన్
17.8 సారాంశం
17.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
17.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
17.11 సిఫారసు చేసిన పుస్తకాలు
17.12 పదకోశం


## 17.0 ఉద్దేశాలు

ఈ భాగం భారతదేశంలోని వివిధ రకాల బాంకులను, వాటి స్వభావాన్ని, కార్యపర సంబంధాన్ని గురించి చర్చిస్తుంది. అంతేకాకుండా శాసనాత్మక నిబంధనల మీద, నిపుణుల అధ్యయన బృందాల సిఫారసుల మీద ప్రత్యేక దృష్టితో భారతదేశంలో మార్పు చెందుతున్న బాంకింగ్ దృశ్యాన్ని కూడా ఈ భాగం విశ్లేషిస్తుంది.

ఈ భాగాన్ని పూర్తి చేసిన తర్వాత, మీరు:

- వాణిజ్య బాంకులను వర్గీకరించి, వాటి స్వభావాన్ని వివరించగలగాలి;
- భారతదేశంలో బాంకింగ్ వృద్ధిని విశ్లేషించగలగాలి;
- భారతదేశంలో ప్రభుత్వ రంగ బాంకుల ఆవిర్భావాన్ని వర్ణించగలగాలి;
- లీడ్ బాంకు పథకాన్ని వర్ణించగలగాలి;
- డిపాజిట్ భీమా, క్రెడిట్ గ్యారంటీ పథకాలను గురించి వివరించగలగాలి.

## 17.1 పరిచయం

ఈనాడు భారతీయ బాంకింగ్ జాతీయ లక్ష్యాలతో సమాంతరంగా వృద్ధి పొందింది. స్వాతంత్ర్యం వచ్చే వరకు మన బాంకింగ్ వ్యవస్థ వలస స్వభావంతో ఉండేది. వాణిజ్య, ఎగుమతి గృహాలకు మాత్రమే ఈ వ్యవస్థ పరపతి కార్యకలాపం పరిమితమై ఉండేది. స్వాతంత్ర్యం తరవాత ఇది పునర్వ్యవస్థీకృతమైంది. తయారీ పరిశ్రమల ఆర్థిక అవసరాలను తీర్చడానికి కూడా ప్రారంభించింది. అభివృద్ధి చెందిన వ్యవస్థకు సంబంధించిన అన్ని అపేక్షితాలూ దీనికి ఉన్నాయి. అయితే దీని పరిమాణం, వేగం తక్కువ. డిస్కౌంట్ గృహాలు, జారీ గృహాలు, సేవింగ్స్ బాంకులు, పెట్టుబడి ట్రస్టులు, పెట్టుబడి బాంకుల వంటి కొన్ని సహాయక సంస్థలు దీనికి లేవనేది వాస్తవమైన విషయం.



BRAOU

అయితే, ఈ భాగం భారతదేశంలోని వివిధ రకాల బ్యాంకుల స్వభావాన్ని గురించి, భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థలో వచ్చిన మార్పులను గురించి వివరిస్తుంది.

## 17.2 వాణిజ్య బ్యాంకుల వర్గీకరణ

ప్రస్తుతం వాణిజ్య బ్యాంకులను కింది విధంగా వర్గీకరించవచ్చు. i) షెడ్యూల్డ్ బ్యాంకులు ii) నాన్-షెడ్యూల్డ్ బ్యాంకులు, iii) లైసెన్స్ పొందిన, లైసెన్స్ పొందని బ్యాంకులు, (iv) విదేశీ బ్యాంకులు, (v) వ్యాపారి బ్యాంకులు లేదా డిపాజిట్ల బ్యాంకులు.

### I) షెడ్యూల్డు బ్యాంకులు

సెక్షన్ 42 (B) ప్రకారం, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టం 1934, రెండో షెడ్యూల్‌లో చేరిన బ్యాంకును షెడ్యూల్డ్ బ్యాంకు అంటారు. అట్లా రెండో షెడ్యూల్‌లో చేరాలని అపేక్షిస్తున్న వాణిజ్య బ్యాంకుకు ఆర్థిక సౌష్ఠవం ఉండాలి. అట్లాంటి బ్యాంకు కింది నియమాలను పాటించాల్సి ఉంటుంది.

#### ఎ) మూలధనం, రిజర్వులు

రెండో షెడ్యూల్‌లో చేరాలని అపేక్షిస్తున్న బ్యాంకుకు, చెల్లించిన మూలధనం, రిజర్వుల సమిష్టి విలువ రూ. 5 లక్షలకు తక్కువ గాకుండా ఉండాలి. ఇక్కడి 'విలువ' అంటే వాస్తవమైన లేదా మారకం చేయదగిన విలువ. అంతేగాని సంబంధిత బ్యాంకు పుస్తకాల్లో చూపించే నామమాత్రపు విలువ కాదు. మామూలు భాషలో దీన్ని 'నికర మూల్యము'ని అంటారు. అంటే-బయటి ఋణాలను తీసేస్తే మిగిలే పరిష్కరించదగిన కనిపించే, కనిపించని ఆస్తులని అర్థం. బ్యాంకుకు సంబంధించిన వివిధ ఆస్తులు, అప్పుల విలువ మదింపులో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు, సంబంధిత బ్యాంకు అధికారులకు భేదాభిప్రాయాలు ఏర్పడినప్పుడు రిజర్వు బ్యాంకు అధికారుల మదింపే అమలవుతుందని చట్టం పేర్కొంటున్నది.

#### బి) బ్యాంకు కార్యకలాపాలు డిపాజిట్‌దారులకు హానికరం కాకూడదు

బ్యాంకు, తన ప్రస్తుత డిపాజిట్‌దారులకు లేదా భవిష్యత్తులో ఏర్పడే డిపాజిట్‌దారులకు హానికరమైన పద్ధతిలో వ్యవహారాలను నిర్వహించడంగానీ నిర్వహించబడేటట్లుగా గానీ ఉండకూడదు. మేనేజ్‌మెంట్ నిజాయితీని విస్మరించి ప్రవర్తించినప్పుడు లేదా సౌష్ఠవమైన బ్యాంకింగ్ సూత్రాలు లేదా ఆచరణలతో నిమిత్తం లేకుండా ఏ పనైనా చేస్తున్నప్పుడు, ఆ బ్యాంకు డిపాజిట్‌దారుల ఆసక్తులకు వ్యతిరేకంగా పని చేస్తున్నట్లు చెప్పవచ్చు.

#### సి) కంపెనీ లేదా ప్రకటిత సంస్థ

కంపెనీల చట్టం, 1956 సెక్షన్ 3 లో నిర్వచించినట్లు బ్యాంకు ఒక కంపెనీగా ఉండాలి లేదా దాని తరఫున కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంస్థగా ఉండాలి లేదా భారత దేశానికి వెలుపల ఏ ప్రాంతాల్లోనైనా అమల్లో ఉన్న ఏ శాసనం కింద అయినా నమోదైన కార్పొరేషన్ లేదా కంపెనీగా ఉండాలి. ఆ విధంగా, ఒక వ్యాపారి లేదా భాగస్వామ్య సంస్థ, బ్యాంకింగ్ వ్యాపారం చేయడాన్ని బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం నిరోధిస్తున్నది. పైన పేర్కొన్నటువంటి షరతులు సంతృప్తికరంగా ఉన్నాయా లేదో బ్యాంకు పుస్తకాలను, ఖాతాలను తనిఖీ చేసిన తరవాత నిశ్చయించాల్సి ఉంటుంది. ఈ షరతులను పూర్తి చేసినప్పుడు మాత్రమే బ్యాంకును రెండో షెడ్యూల్‌లో కలపడానికి రిజర్వు బ్యాంకు ఆదేశించవచ్చు. షెడ్యూల్‌లో చేరిన తరవాత పైన పేర్కొన్న షరతులలో ఏ ఒక్క షరతునైనా అనుపాలించడంలో బ్యాంకు విఫలమైతే లేదా అది పరిసమాప్తి చెందితే ఆ బ్యాంకు బ్యాంకింగ్ వ్యాపారం చేయదు.

### షెడ్యూల్డు సహకార బ్యాంకులు

బ్యాంకింగ్ కంపెనీల చట్టానికి సంబంధించిన నిబంధనలు కొన్ని 1965లో మొట్టమొదటిసారిగా సహకార సంఘాలకు కూడా విస్తరించినాయి. తదనుసారంగా, ఒక లక్ష రూపాయలకు తక్కువగాకుండా చెల్లించిన మూలధనం, రిజర్వులు ఉన్నటువంటి రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులు, ప్రాథమిక



BRAOU

వ్యవసాయేతర పరపతి సంఘాలు అన్నీ కూడా రిజర్వు బ్యాంకు నియంత్రణ, నిబంధనల పరిధిలోకి వచ్చాయి. పర్యవసానంగా 'బ్యాంకింగ్ కంపెనీల చట్టం' పేరు 'బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం'గా మారింది.

భారతదేశంలోని షెడ్యూల్డ్ బ్యాంకులు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ఫెడరల్ రిజర్వు వ్యవస్థకు సంబంధించిన మెంబర్ బ్యాంకుల వంటివి. ఈ కిందివి భారతదేశంలోని షెడ్యూల్డ్ బ్యాంకులు. 1) జాతీయం చేసిన 14 బ్యాంకులు. 2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాని సంబంధిత బ్యాంకులు ఏడు. 3) అన్ని విదేశీ బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు. 4) 74 ఇతర భారతీయ బ్యాంకులు. ఈ బ్యాంకులన్నీ కొన్ని సౌకర్యాలు పొందడానికి అర్హమైనవి. ఇవి కొన్ని బాధ్యతలకు లోబడి ఉంటాయి. ఈ బ్యాంకులకున్న ప్రత్యేక హక్కులను కింద వివరించడం జరిగింది.

ఎ) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా దాని ఏజెన్సీల కార్యాలయాల ద్వారా బ్యాంక్ డ్రాఫ్టు మెయిల్ లేదా టెలిగ్రాఫిక్ బదిలీల రూపంలో డబ్బు పంపే సదుపాయాలు ఈ బ్యాంకులకు ఉంటాయి. ఈ సదుపాయాలను ఉచితంగా లేదా కనిష్ఠ రుసుం ఒక రూపాయగా ఉండి 1/64 శాతం లేదా 1/32 శాతంగాగల రాయితీ రేట్లతో పొందవచ్చు.

బి) రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టం, సెక్షన్ 17కు సంబంధించిన వివిధ సబ్-సెక్షన్లకు లోబడి అడ్వాన్సులను, సెక్షన్ 18 కింద అత్యవసర అడ్వాన్సును ఈ బ్యాంకులు పొందవచ్చు. ఈ సౌకర్యం పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదిక మీద అనుమతించబడుతుంది. ఎందుకంటే దీన్ని ఉపయోగించుకోవాల్సిన గరిష్ఠ కాల పరిమితి 90 రోజులు కాబట్టి. ఈ అడ్వాన్సులను దాదాపు సాధారణ బ్యాంకింగ్ ప్రయోజనాల కోసం తీసుకోవడం జరుగుతుంది. సెక్షన్ 18, షెడ్యూల్డ్ బ్యాంకుల అసాధారణ అవసరాలను తీర్చడానికి కొన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నది. అట్లాంటి అడ్వాన్సులు లేకుండా షెడ్యూల్డ్ బ్యాంకుకు వర్తక, వాణిజ్య పరిశ్రమలకు సంబంధించి తీవ్రమైన అస్తవ్యస్తం ఏర్పడుతుందని రిజర్వు బ్యాంకు భావిస్తున్నప్పుడు ఈ అడ్వాన్సులను స్థిరాస్తుల తనఖా, ఉప తనఖా, వస్తువుల తాకట్టు, జాయింట్ స్టాక్ కంపెనీ మొదలైన కంపెనీల వాటాల కుదువ, ఉపకుదువ, మొదలైనటువంటి విభిన్న సెక్యూరిటీల మీద మంజూరు చేయవచ్చు. ఈ ప్రత్యేక సౌకర్యాలతో బాటు షెడ్యూల్డ్ బ్యాంకులు కింది బాధ్యతలను కూడా భరించాల్సి ఉంటుంది.

i) ఈ బ్యాంకులు, రిజర్వు బ్యాంకుతో నగదు రోజువారీ నిల్వను నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నిల్వ మొదలైన డిమాండ్, టైం లయబిలిటీలలో 5 శాతం కంటే తక్కువగా ఉండకూడదు.

ii) రిజర్వు బ్యాంకు చట్టం సెక్షన్ 42 (2), బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 10, 18, 20, 23, 24, 25, 26, 27 మొదలైన సెక్షన్ల ప్రకారం షెడ్యూల్డ్ బ్యాంకులు నియతకాలిక వివరణ పత్రాలను సమర్పించాలి.

## ii) నాన్ షెడ్యూల్డు బ్యాంకులు

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం రెండో షెడ్యూల్‌లో చేర్చని బ్యాంకులు నాన్' షెడ్యూల్డ్ బ్యాంకులు. రెండో షెడ్యూల్‌లో చేర్చని దానికి రెండు కారణాలను చూపవచ్చు. 1. వాటి చెల్లించిన మూలధనం, రిజర్వుల మొత్తం రూ. 5 లక్షలు ఉండకపోవడం లేదా 2. అవి నిర్వహిస్తున్న వ్యవహారాలు డిపాజిటర్ల ఆసక్తులకు ప్రతికూలంగా ఉండడం. సాధారణంగా నాన్-షెడ్యూల్డ్ బ్యాంకులు పరిమాణంలో చిన్న సంస్థలు. వాటి కార్యకలాపాలు స్థానిక ప్రదేశాలకు పరిమితమై ఉంటాయి.

షెడ్యూల్డ్ బ్యాంకులకు గల ప్రత్యేక సౌకర్యాలన్నిటినీ పొందడానికి నాన్-షెడ్యూల్డ్ బ్యాంకులు యోగ్యమైనవి కావు. అయినప్పటికీ రోజువారీ నగదు రిజర్వులకు సంబంధించినంత వరకు ఈ బ్యాంకులకు ఎట్లాంటి మినహాయింపు లేదు. నగదు నిల్వలను తమతోనే ఉంచుకోవడానికి వాటికి అనుమతి ఉంది. అయితే కొన్ని నాన్-షెడ్యూల్డ్ బ్యాంకులు మాత్రం తమ నగదు నిల్వలను ఐచ్ఛికంగా రిజర్వు బ్యాంకు దగ్గర ఉంచుతాయి. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా పథకంలోని 'ఆమోదిత జాబితా'లో చేరి ఉన్న నాన్-షెడ్యూల్డ్ బ్యాంకులకు రాయితీతో కూడిన డబ్బు పంపకపు సదుపాయాలకు అర్హత ఉంటుంది. నాన్-షెడ్యూల్డ్ బ్యాంకు, ఆమోదిత జాబితాలో చేరాలంటే ఆ బ్యాంకు తప్పనిసరిగా భారతదేశంలో బ్యాంకింగ్ వ్యాపారాన్ని చేస్తూ ఉండాలి. రిజర్వు బ్యాంకు పరపతి సౌకర్యాన్ని పొందే హక్కు నాన్-షెడ్యూల్డ్ బ్యాంకుకు ఉండదు.

BRAOU

**iii) లైసెన్సు పొందిన, లైసెన్సు పొందని బ్యాంకులు**

బ్యాంకింగ్ వ్యాపారం చేయడానికి పొందిన లైసెన్సుల ప్రాతిపదిక మీద కూడా దేశంలోని వాణిజ్య బ్యాంకులను విభజించడం జరిగింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, సెక్షన్ 22 లో లైసెన్సు పొందడానికి గల నిబంధనలను పొందుపరచడం జరిగింది. సౌష్ఠవమైన పద్ధతుల్లో నడిపేటట్లుగా, బ్యాంకింగ్ కంపెనీల అమలు, వృద్ధిని కట్టుదిట్టం చేయడానికి నిబంధనలను రూపొందించడం జరిగింది. అసౌష్ఠవమైన నిర్వహణ గల బ్యాంకులను తప్పనిసరిగా ఏరిపారవేయాలి. వివక్షణా రహితమైన కొత్త బ్యాంకింగ్ కంపెనీల స్థాపనను నిరుత్సాహపరచాలి. ఏమైనప్పటికీ లైసెన్స్ ఇచ్చే నిబంధనను కేవలం అంక్షాపరమైన పద్ధతిగా కాకుండా వైయక్తిక బ్యాంకుల పని తీరును అభివృద్ధి చేసే పద్ధతిగా రిజర్వు బ్యాంకు ఉపయోగిస్తున్నది. బ్యాంకింగ్ వ్యాపారం చేసే నిమిత్తం లైసెన్స్ పొందడానికి యోగ్యమైన కంపెనీగా తయారు కావడానికి ముందు పాటించాల్సిన నిబంధనలను చట్టం సెక్షన్ 22కు సంబంధించిన సబ్ సెక్షన్ (3)లో పొందుపరచడం జరిగింది. ఈ నిబంధనలను కింద పేర్కొనడం జరిగింది.

ఎ) డిపాజిట్‌దార్లకు చెల్లించడానికి అవసరమైన సామర్థ్యం

ప్రస్తుత, భవిష్యత్తు డిపాజిట్‌దార్లకు చెల్లించడానికి బ్యాంకుకు ఉన్న సామర్థ్యం లైసెన్స్ మంజూరు చేయడానికి ప్రాథమిక నిబంధన. అందుకోసం బ్యాంకింగ్ కంపెనీ ద్రవ్యత్వ ఆస్తులను, పరిష్కరించదగిన ఆస్తులను బ్యాంకులలో నిర్వహించడానికి అపేక్షిస్తుంది. ఈ ఆస్తుల మీదే రిజర్వు బ్యాంకు అధికారులు ఆ బ్యాంకు అప్పు తీర్చే సామర్థ్యాన్ని గురించి ఒక అభిప్రాయం ఏర్పరచుకొంటారు. అంతే గాకుండా ప్రస్తుతమున్న, భవిష్యత్తులోని డిపాజిట్‌దారుల ఆసక్తులకు హానికరమైన పద్ధతిలో కంపెనీ వ్యవహారాలు నిర్వహించ బడకూడదు.

బి) విదేశీ వివక్షణ ఉండకూడదు

ఒకవేళ బ్యాంకింగ్ కంపెనీ భారతదేశానికి వెలుపల ఏర్పడితే, అట్లాంటి కంపెనీలకు వ్యతిరేకంగా ఆ దేశపు ప్రభుత్వం లేదా చట్టం ఏ విధమైన వివక్షణ చూపకూడదు. అంతేగాకుండా అట్లాంటి విదేశీ బ్యాంకింగ్ కంపెనీ భారతదేశంలోని చట్టపరమైన అన్ని నిబంధనలను పాటిస్తూ ఉండాలి. ఒక కంపెనీ ఏదైనా ఒక సమయంలో పైన పేర్కొన్న నిబంధనలను పాటించడంలో విఫలమైతే, ఆ కంపెనీ భారతదేశంలో బ్యాంకింగ్ వ్యాపారం చేయడాన్ని విరమింపజేయాలి. అట్లాంటి బ్యాంకింగ్ కంపెనీకి మంజూరు చేసిన లైసెన్సును రిజర్వు బ్యాంకు రద్దు చేయవచ్చు.

**iv) విదేశీ బ్యాంకులు**

వాణిజ్య బ్యాంకులను ఇంకా భారతీయ, విదేశీ బ్యాంకులుగా విభజించడం జరిగింది. బ్యాంకులు భారతదేశంలోని కంపెనీల చట్టం కింద ఏర్పాటైనాయా లేదా బయటి దేశాల చట్టం కింద ఏర్పడినాయా అనే వాస్తవంమీద ఈ విభజన ఆధారపడి ఉన్నది. విదేశంలో సమైక్యమై ఉన్న బ్యాంకులను ప్రస్తుతం విదేశీ బ్యాంకులుగా సూచించడం జరుగుతున్నది. ఆ బ్యాంకులు ఈ దేశపు దిగుమతులు, ఎగుమతుల ఫైనాన్సింగ్ వ్యాపారాన్ని మాత్రమే నడుపుతున్నందు వల్ల 1950 వరకు వాటిని విదేశీ వినిమయ బ్యాంకులు అని అనేవారు.

**v) వ్యాపారి బ్యాంకులు లేదా డిపాజిట్ల బ్యాంకులు**

కొత్త పరిశ్రమల స్థాపనలలో వ్యవస్థాపకులకు సలహా, సహాయ, సేవలనందియ్యడం, జారీ గృహాలుగా పని చేయడం, ఆర్థిక సహాయాన్ని వ్యవస్థీకరించడం, విస్తరింపజేయడం మొదలైన కార్యకలాపాలను నిర్వహించడం వ్యాపారి బ్యాంకు వ్యాపారం. ఈ బ్యాంకు ప్రజల్లోని ఏ సభ్యుడి పేరా ఖాతా తెరవదు. తన ఖాతాదార్లకు సాధారణంగా చెక్కు పుస్తకాలను జారీ చెయ్యదు. బ్రిటన్, ఇతర పాశ్చాత్య దేశాల్లో గడిచిన 100 సంవత్సరాల నుంచి వ్యాపారి బ్యాంకులు పని చేస్తున్నాయి. భారతదేశంలో ప్రత్యేకంగా వ్యాపారి బ్యాంకులేదు. అయినప్పటికీ, కొంతకాలం నుంచి ప్రత్యేక విభాగాల ద్వారా విదేశీ బ్యాంకులు ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ విషయంలో నేషనల్ అండ్ గ్రిండ్‌లేస్ బ్యాంకు మార్గదర్శకమైంది. తరవాత విదేశీ బ్యాంకులు, భారతీయ బ్యాంకులు తమ వ్యాపారి బ్యాంకింగ్ వ్యాపార శాఖలను ఏర్పాటు చేసినాయి.



Dr. BRAOU LIBRARY
Acc. No: EM-0353
Class No: 380
ద్రవ్యం బ్యాం

అవగాహన ప్రశ్న-1:

వివిధ రకాల బాంకులను పేర్కొనండి.

## 17.3 భారతదేశంలో బాంకింగ్ అభివృద్ధి

ఏ దేశంలో అయినా ఆర్థిక అవస్థాపనకు ప్రముఖమైన భాగాన్ని బాంకులు సంఘటితం చేస్తాయి. ఆర్థికాభివృద్ధి, ఆర్థిక అవస్థాపనవృద్ధి రెండూ పరస్పర సన్నిహితాలని చాలా దేశాల ఆర్థిక చరిత్ర వెల్లడి చేస్తున్నది. ఆర్థిక అవస్థాపనా వృద్ధిలేని చోట అభివృద్ధి ఉండదు. భారతదేశంతో కూడా కలుపుకొని ఎక్కువ భాగం దేశాల్లో, పారిశ్రామికీకరణ, బాంకింగ్ అభివృద్ధి రెండు ఏకకాలికంగానే ఉంటున్నాయి. అయితే భారతదేశంలోని బాంకింగ్ అభివృద్ధిలో ఒక విశిష్ట లక్షణం కనిపిస్తుంది. అదేమిటంటే ఇక్కడ బాంకింగ్ వ్యాపార సంస్థలచే ప్రారంభించబడి, ఆ సంస్థలతో సన్నిహితంగా కలిసి ఉంది. ఉదాహరణకు భారతదేశంలోని సెంట్రల్ బాంకుకు టాటా వ్యవస్థతోను, యునైటెడ్ కమర్షియల్ బాంకుకు బిర్లా వ్యవస్థతోను, ఇండియన్ బాంకుకు చెట్టినాడ్ రాజాలతోను, పంజాబ్ నేషనల్ బాంకుకు జైనులతోను సహసంబంధాలున్నాయి. ఇట్లాంటి సంబంధాలను విడదీయడం జాతీయాకరణకు సంబంధించిన కారణాలలో ఒకటి. భారతదేశంలోని బాంకులు సమాజ పొదుపు మొత్తాల డిపాజిటర్లుగాను, ఆ పొదుపు మొత్తాలను కొన్ని ప్రమాణాల ప్రకారం తమకు అంగీకారయోగ్యమైన, అవసరంలో ఉన్నటువంటి పెట్టుబడిదార్లకు అప్పు ఇవ్వడానికి మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ బాంకులు గరిష్ఠ లాభార్జన లక్ష్యంతోనే ప్రధానంగా పనిచేస్తున్నాయి. ఈ వ్యాపార సంస్థలు తమ బాంకులను అభివద్ధి చెందిన ప్రాంతాలలోను, అభివృద్ధి చెందిన రంగాలలోను స్థాపించినాయి. మారుమూల ప్రాంతాలకు బాంకింగ్ వ్యవస్థను తీసుకొని పోవడంలో చాలా తక్కువ శ్రద్ధ చూపినాయి. అంతేగాకుండా పెట్టుబడి ఉత్పత్తులకు సంబంధించిన నూతన మార్గాల్లో బాంకింగ్‌ను అభివృద్ధి చేయడంలో తక్కువ కృషిచేశాయి.

స్వాతంత్ర్యం తరువాత వెంటనే భారతదేశం ఆర్థిక ప్రణాళికను చేపట్టినప్పుడు సేవింగ్స్ పెట్టుబడివిధానాలలో మార్పు తీసుకొని రాకుండా జాతీయాదాయ అభివృద్ధి రేటును గరిష్ఠ స్థాయిలో సాధించడం, ఆ ఆదాయాన్ని న్యాయోచితంగా పంపిణీ చేయడం సాధ్యంకాదని భావించి ఆర్థిక వ్యవస్థ పట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకోవలసి వచ్చింది. ఆర్థిక వ్యవస్థల నిర్వహణను ప్రణాళికా రచయితలు క్రమ పద్ధతిలో అధ్యయనం చేశారు. ఆ అధ్యయనం వెల్లడిస్తున్న ముఖ్య లక్షణాలను కింద వివరించడం జరిగింది.

ఎ) దేశంలో ఒక శతాబ్దంపైగా బాంకింగ్ వ్యవస్త పనిచేస్తున్నప్పటికీ దాని వ్యాపారక్రియ రేఖ పట్టణాలకు, నగర కేంద్రాలకు మాత్రమే పరిమితమైపోయింది. దేశంలోని గ్రామీణ, మారుమూల ప్రాంతాలు ఆచరణాత్మకంగా అలక్ష్యానికి గురైనాయి. అట్లాంటి వ్యవహారాల పరిస్థితి, గ్రామీణ ప్రాంతాలనుంచి నగర ప్రాంతాలకు, అభివృద్ధి చెందని రాష్ట్రాల నుంచి తులనాత్మకంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు అవాంఛనీయమైన నిధుల ప్రవాహానికి అవకాశాన్నిచ్చింది.

బి) బాంకులు ఎక్కువగా టోకు వర్తకులకు, పెద్ద, మధ్య తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్నందించాయి. భారతీయ ఆర్థిక వ్యవస్థలో అతి ముఖ్యరంగాలైన వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు, చిల్లర వర్తకం మొదలైన రంగాలను బాంకులు విస్మరించినాయి. జాతీయాదాయంలో 3/5 భాగం పైగా

BRAOU

ఆదాయాన్ని ఈ రంగాలే సమకూరుస్తున్నాయి.

సి) బ్యాంకు పరపతి ప్రధానంగా సెక్యూరిటీ ప్రధానమైంది. అధికంగా అప్పుతీసుకొనే ఖాతాలమీద పర్యవేక్షణలేదు. అప్పుతీసుకొనే వ్యక్తుల వాస్తవ ప్రయోజనం పట్ల లేదా ద్రవ్యానికి సంబంధించిన వాస్తవ ఉపయోగంపట్ల బ్యాంకులు శ్రద్ధ చూపలేదు. పర్యవసానంగా స్థిరత్వం, సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధిని బ్యాంకులు సాధించలేక పోయినాయి. చాలినంత సెక్యూరిటీ ఇవ్వలేని సన్నకారురైతు, చిల్లర వర్తకులు, చిన్న పారిశ్రామిక వేత్తలుమొదలైన వారిని బ్యాంకింగ్ రంగం ఉపేక్షించింది.

డి) బ్యాంకులు ఎక్కువగా గొప్ప గొప్ప పారిశ్రామిక వ్యవస్థల చేతుల్లో ఉన్నాయి. పరపతిలో గణనీయమైన భాగాన్ని అధిమాన్య షరతుల మీద గొప్ప పారిశ్రామిక వేత్తల నియంత్రణలో ఉన్న యూనిట్లకే ఇవ్వడం జరిగింది. ఆర్థికాధికారం కేంద్రీకృతం కావడానికి ఈ పరిస్థితి దారితీసింది.

ఇ) బ్యాంకు పరపతి పంపిణీలో ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి.

ఎఫ్) పెద్ద మొత్తాల్లో అప్పు తీసుకొన్న ఖాతాల మీద సన్నిహిత పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడానికి వాణిజ్య బ్యాంకుల్లో, సరైన యంత్రాంగంలేదు. దాచి ఉంచడం, స్పెక్యులేషన్, వీటికోసం బ్యాంకు పరపతి దుర్వినియోగమైంది. కొన్ని సందర్భాల్లో పరపతిని ఇతర విషయాలకు మళ్లించడం జరిగింది. వనరుల సమీకరణ విషయంలో భారతీయ బ్యాంకులు సాధించిన మందకొడి అయిన అభివృద్ధిని గురించిన కొన్ని సూచనలు ఒక అభిప్రాయాన్ని ఇస్తాయి. వాణిజ్య బ్యాంకుల నాయకుడుగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సమయ సమయానికి పరపతి నియంత్రణలు, తనిఖీ, లైసెన్సు విధానం మొదలైనటువంటి వాటి ద్వారా కొంత క్రమశిక్షణను విధించడానికి ప్రయత్నించింది. బ్యాంకులు లేని కేంద్రాల్లో శాఖలు తెరవడం, వర్తకం నుంచి పరిశ్రమకు పరపతిని మళ్లించడం, చిన్న పరిశ్రమలకు ఆర్థిక సదుపాయాన్నందించే సదుపాయం, ఎగుమతుల పరపతికి అధిమాన్య షరతులు మొదలైన వాటికి సంబంధించిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంతేగాకుండా పైన చర్చించిన కొన్ని లోపాలను అధిగమించడానికి వివిధ ఇతర పద్ధతులను అవలంబించడం జరిగింది. సామాజిక ప్రయోజనం, ప్రయివేట్ లాభాల మధ్య వైరుధ్యం కారణంగా ఈ చర్యలు ఆశించిన ఫలితాలనివ్వలేదు. ఫలితంగా 1967లో ప్రభుత్వం 'బ్యాంకులపై సామాజిక నియంత్రణ' పథకాన్ని ప్రవేశపెట్టింది. తరువాత 1968లో చేసిన బ్యాంకింగ్ చట్టాల సవరణలో దానికి న్యాయబద్ధమైన నిర్మాణం ఇవ్వడం జరిగింది.

### బ్యాంకులపై సామాజిక నియంత్రణ

కొన్ని ఆశించిన ఉద్దేశాలను సాధించడం కోసం విధాన చర్యలతో గాని శాసనమండలి శాసనాలతోగానీ నిబంధన స్థాయిని సామాజిక నియంత్రణ సూచిస్తుంది. ప్రధానంగా బ్యాంకుల ఆస్తి వడ్డీ ప్రభావాన్ని తగ్గించడానికి, వృత్తిరీత్యా బ్యాంకింగ్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధి పరచడానికి సామాజిక నియంత్రణ ఉద్దేశించబడింది.

ఈ పథకానికి సంబంధించిన ప్రధాన లక్షణాలివి. 1) బ్యాంకులు అప్పులిచ్చే విధానంలో అవసరమైన మార్పును తీసుకొని రావడానికి 'జాతీయ పరపతి కౌన్సిల్'ను ఏర్పాటు చేయడం. 2) రూ. 25 కోట్లు అంతకు మించి డిపాజిట్లున్న అన్ని బ్యాంకులకూ రిజర్వు బ్యాంకు పూర్వానుమతితో పూర్తికాల చైర్మన్‌లుగా పారిశ్రామిక వేత్తలు కాని వారిని నియమించడం. 3) బ్యాంకర్లు తమకిష్టమైన డైరెక్టర్లకు, వినియోగదార్లకు ఇచ్చే అడ్వాన్సులు, గారంటీలను నిషేధించడం. 4). బ్యాంకు నిర్వాహకుల సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడానికి, బ్యాంకింగ్ వృత్తిలోకి స్వేచ్ఛ, పనైక్యతల దృష్టిని ఏర్పరచడానికి అత్యంత ఉన్నత స్థాయిలో ఒక శిక్షణ సంస్థను ఏర్పాటుచేయడం.

## 17.4 బ్యాంకింగ్ కమిషన్

భారత ప్రభుత్వం 1969 ఫిబ్రవరిలో శ్రీ ఆర్.జి. సరయ్యు అధ్యక్షతన బ్యాంకింగ్ కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ విచారణాంశాలివి. (1). వాణిజ్య బ్యాంకుల స్వరూపాభివృద్ధి, (2) వాణిజ్య బ్యాంకుల భౌగోళిక వాణిజ్య విస్తృతి, (3) కార్యవర పద్ధతుల అభివృద్ధి, ఆధునీకరణ, (4) నిర్వహణ విధానాలు, (5. వ్యయ, మూల ధనస్వరూపం, (6) సిబ్బంది నియామకం, (7). అమలులో ఉన్న శాసనాల పునఃపరిశీలన. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకొన్న సిఫారసులు కింది విధంగా ఉన్నాయి.

i) బాంకుల నిర్వహణ పద్ధతులు, విధానాలు: అన్ని బ్యాంకులకూ బ్యాంకింగ్ వ్యవస్థకూ ఒకే తనిఖీ ఏజెన్సీ ఏర్పాటుకు సంబంధించిన రెండు సిఫారసులను భారత ప్రభుత్వం అంగీకరించలేదు. అయితే నిర్వహణ పద్ధతులకు, విధానాలకు సంబంధించిన అన్ని సిఫారసులను అంగీకరించడం జరిగింది.

ii) ప్రత్యేకించిన సంస్థలు: ప్రత్యేక వ్యాపార బ్యాంకింగ్ సంస్థ ఏర్పాటు సిఫారసును ప్రభుత్వం అంగీకరించలేదు. వినియోగదారు పరపతి కోసం ప్రత్యేకించిన సంస్థ ఏర్పాటు సిఫారసును కూడా ప్రభుత్వం అంగీకరించలేదు. ప్రత్యేకించిన సేవింగ్స్ బాంకు లేదా ప్రత్యేకించిన డిస్కౌంట్ హౌస్ అవసరం లేదనే కమిషన్ అభిప్రాయాలను ప్రభుత్వం అంగీకరించింది.

కమిషన్ సిఫారసుల ప్రాతిపదికగా ప్రభుత్వం కొన్ని సంస్కరణలను అంగీకరించింది. ఉదాహరణకు, బాంకులలో కరెంట్, సేవింగ్స్ లేదా ఫిక్సెడ్ డిపాజిట్లను, వస్తువులను సురక్షితంగా ఉంచుకొనే లాకర్లను నిర్వహిస్తున్న వ్యక్తులందరికీ రక్షణగా న్యాయ నిబంధనను ఏర్పాటు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. పై సిఫారసులను అమలుపరచడంకోసం బాంకింగ్‌రెగ్యులేషన్ చట్టానికి అవసరమైన సవరణలు చేయడం జరిగింది.

## 17.5 ప్రభుత్వ రంగ బాంకుల ఆవిర్భావం

బాంకింగ్‌లో ప్రభుత్వం రంగం అనే భావన భారత దేశానికి కొత్త కాదు. అట్లాంటి బాంకులు మైసూర్, ట్రవాన్కూర్, సౌరాష్ట్ర, నిజాం మొదలైన రాజ్యప్రముఖ రాజ్యాలలో అసంఖ్యాకంగా ప్రారంభమైనాయి. అయితే స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1955కు సంబంధించిన శాసనంతో వీటికి వాస్తవ ప్రారంభం జరిగింది. ఈ శాసనం ద్వారా ఇంపీరియల్ బాంకు వ్యాపారాన్ని, సిబ్బందిని స్టేట్ బాంకు ఆఫ్ ఇండియాకు బదిలీ చేయడం జరిగింది. 1955 జూలైలో చట్టం అమల్లోకి వచ్చినప్పుడు మొత్తం బాంకింగ్ డిపాజిట్లలో దాదాపు 1/3 భాగం, మొత్తం బాంకు కార్యాలయాల్లో 1/3 భాగం స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బాంకులతో ఉండేవి. ప్రధానమైన 14 బాంకుల జాతీయాకరణతో డిపాజిట్ల రూపంలోను, బాంకు కార్యాలయాల రూపంలోను భారతీయ బాంకింగ్ దాదాపు 85 శాతం ప్రభుత్వ రంగం పరిధిలోకి వచ్చింది. తరువాత ఏప్రిల్ 15, 1980లో ఆరు బాంకులను జాతీయం చేయడం జరిగింది. ప్రస్తుతం స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా, దాని అనుబంధం బాంకులతో పాటు 20 ప్రభుత్వ రంగ బాంకులున్నాయి. ఈ బాంకులు భారతదేశంలోని మొత్తం బాంకింగ్ వ్యాపారంలో దాదాపు 90 శాతం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయి. 1969లో బాంకుల జాతీయాకరణకు ఆధారం, బాంకుల డిపాజిట్లు రూ.50 కోట్లకు మించి ఉండడమే. 1980లో రూ. 200 కోట్ల డిపాజిట్లున్న బ్యాంకులను జాతీయం చేయడానికి ఎన్నుకోవడం జరిగింది. మొత్తం బాంకింగ్ పరపతిలో ప్రాధాన్యంగల రంగానికి అడ్వాన్సుల వాటాను పెంచడం ద్వారాను, బాంకింగ్ వ్యవస్థలోని పరపతి విధానానికి సంబంధించిన అమలుమీద సార్థకమైన నియంత్రణను ఏర్పరచడం ద్వారాను, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాల అమలును త్వరితం చేయడమనేది రెండో దశలో బాంకుల జాతీయాకరణల ప్రధాన ఆశయం.

## 17.6 లీడ్ బాంకు పథకం

మొట్టమొదట నేషనల్ క్రెడిట్ కౌన్సిల్‌కు చెందిన గాడ్గిల్ అధ్యయన బృందం, క్షేత్ర అభివృద్ధి వాదం ఆధారంగా దేశంలోని పరపతి, బాంకింగ్ అభివృద్ధికి కొన్ని సూచనలు చేసింది. వాళ్ల కార్యక్షేత్రం, ప్రాంతం మీద దీని ప్రధానమైన ఉద్దేశం ఆధారపడి ఉంటుంది. ప్రతి వాణిజ్య బాంకుకూ ఒక ప్రత్యేకమైన ప్రాంతాన్ని అప్పగించాలి. ఆ ప్రాంతంలో పరపతిని, బాంకింగ్ సౌకర్యాన్ని సమకూర్చడంలో ఆ బాంకులు మార్గదర్శకాలుగా పనిచేయాలి. ఈ ప్రయోజనం కోసం దత్తం చేసుకొనే ప్రాంతం యూనిట్ ఒక జిల్లాగా ఉండాలని ఈ బృందం సూచించింది. మెట్రోపాలిటన్, కేంద్రపాలిత ప్రాంతాలలోని జిల్లాలను తప్ప దేశంలోని అన్ని జిల్లాలను అభివృద్ధికోసం ప్రభుత్వరంగ, ప్రైవేటు రంగ బాంకులకు కేటాయించాలి. తనకు కేటాయించిన జిల్లాలో శాఖల విస్తరణకూ, పరపతి సౌకర్యాల వైవిధ్యానికీ వనరులను, స్థోమతను లీడ్ బాంకు సమీకరించు చేయాలి. ఇతర బాంకుల సహకారాన్ని ఆకర్షించడానికి సహాయక సంఘ నాయకుడుగా లీడ్ బాంకు పనిచేస్తుంది. ఈ బాంకు, ఇతర అభివృద్ధి ఏజెన్సీలతో ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వంతో సన్నిహిత సంబంధంతో ఉంటి

BRAOU

ఆమోదించాన్ని పొందాలి. అందువల్ల బ్యాంకులో చేయదగిన పథకాలను ఏర్పరచవచ్చు, ప్రత్యేక జిల్లా ఆర్థిక అభివృద్ధి పథకాల నిర్వహణకోసం ఆర్థిక సహాయాన్ని పొందడానికి వాణిజ్య బ్యాంకులను కోరవచ్చు.

## 17.7 డిపాజిట్ బీమా - పరపతి గారంటీ కార్పొరేషన్

బ్యాంకు వైఫల్యాలవల్ల ఏర్పడే రాబడు మొత్తాల నష్టాలనుంచి డిపాజిట్ దారులకు ప్రత్యేకంగా చిన్న డిపాజిట్ దారులకు రక్షణనందించే దృష్టితో ఈ డిపాజిట్ బీమా పథకం ప్రారంభమైంది. ప్రజల మనసుల్లో బ్యాంకుల పట్ల విశ్వాసాన్ని పెంచటానికి, బ్యాంకింగ్ అలవాటును పెంపొందించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థ అభివృద్ధికి ఈ పథకం ఉద్దేశించబడింది. ఈ ఉద్దేశంకోసమే 1962లో పార్లమెంట్ చట్టం ద్వారా డిపాజిట్ బీమా కార్పొరేషన్ స్థాపితమైంది. 1968లో మొదలు పెట్టిన సామాజిక నియంత్రణ కార్యక్రమంలో భాగంగాను, పర్యవసానంగా ఏర్పడిన బ్యాంకుల జాతీయీకరణ కారణంగాను వ్యవస్థీకృతమైన పరపతిని తీసుకోవడం కష్టంగా భావిస్తున్న చిన్న చిన్న ఋణాలను కోరేవారికి పరపతి ప్రవాహాన్ని బ్యాంకులు అభివృద్ధి చేస్తాయని అపేక్షించడం జరిగింది. డిపాజిట్ బీమా పథకం, భారతదేశంలోని అన్ని వాణిజ్య బ్యాంకుల డిపాజిట్లకు కూడా బీమారక్షణను ఏర్పరుస్తుంది. అదే విధమైన రక్షణను కొన్ని రాష్ట్రాల్లోని సహకార బ్యాంకుల డిపాజిట్లకుకూడా విస్తరింపడం జరిగింది. తొలుత ఈ రక్షణ డిపాజిటర్ ఒక్కొంటికి, బ్యాంకు ఒక్కొంటికి రూ. 1500 గా ఉండేది. క్రమంగా దీన్ని రూ. 30,0000లకు పెంచడం జరిగింది. ఇంతవరకు మొత్తం డిపాజిట్ దారులలో 75 శాతానికి, ఖాతాలలో 99 శాతానికి ఈ పథకాన్ని వర్తింపజేయడం జరిగింది.

చిన్న చిన్న ఋణాలను కోరే వారికి ఉదారంగా పరపతి ఇవ్వడానికి వాణిజ్య బ్యాంకులను ప్రోత్సహించే దృష్ట్యా, ఆయా బ్యాంకులిచ్చిన బ్యాంకు ఋణాలకు రక్షణ కల్పించడం కోసం 'పరపతి గారంటీ పథకం' అవసరమని భావించడం జరిగింది. అందుకోసం జనవరి 14, 1971లో క్రెడిట్ గారంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను స్థాపించడం జరిగింది. ఇది అవసరంలో ఉన్న చిన్న చిన్న అప్పు తీసుకునే వ్యక్తులకు పరపతి సంస్థలు మంజూరు చేసిన ఋణాలు సాధారణమైనప్పటికీ విస్తృతమైన గారంటీ వ్యవస్థను సమకూరుస్తున్న ఏజెన్సీ.

**అవగాహన ప్రశ్న - 2:**

భారతీయ బ్యాంకింగ్ రంగంలో ప్రారంభించిన వివిధ పథకాలను పేర్కొనండి.

## 17.8 సారాంశం

వాణిజ్య బ్యాంకులను అనేక రకాలుగా వర్గీకరించవచ్చును. అవి: షెడ్యూల్డ్ బ్యాంకులు, నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు, విదేశీ బ్యాంకులు మొదలైనవి. భారతీయ రిజర్వు బ్యాంకు చట్టం, 1934లోని రెండవ షెడ్యూల్‌లో చేర్చిన బ్యాంకును షెడ్యూల్డ్ బ్యాంకు అంటారు. ఈ షెడ్యూల్‌లో చేర్చబడాలంటే బ్యాంకులు కొన్ని షరతులను తృప్తిపరచాల్సి ఉంటుంది. ఈ బ్యాంకులు రిజర్వు బ్యాంకు అందించే కొన్ని సౌకర్యాలకు యోగ్యతను కల్గియుంటాయి. అయితే ఇవి కొన్ని నిబంధనలను కూడా పాటించాల్సి ఉంటుంది. రిజర్వు బ్యాంకు చట్టంలోని రెండవ షెడ్యూలులో చేర్చని బ్యాంకులను నాన్- షెడ్యూల్డ్ బ్యాంకులని అంటారు. బ్యాంకింగ్ వ్యాపారం చేయడానికి పొందిన లైసెన్సుల ప్రాతిపదికపైన బ్యాంకులను లైసెన్సు పొందిన, లైసెన్సు పొందని బ్యాంకులుగా విభజించవచ్చు.

B R A O U

వాటి సమోదు ప్రకారం బ్యాంకులను విదేశీ బ్యాంకులని, భారతీయ బ్యాంకులని కూడా విభజించవచ్చు. వ్యవస్థాపకులకు సహాయ సలహాలను అందించే వాణిజ్య, ఆర్థిక గృహాలుగా పనిచేసే బ్యాంకులను వ్యాపారి బ్యాంకులు అని కూడా అంటారు.

భారతదేశంలో బ్యాంకింగ్ అనేది మొదట లాభాల గరిష్ఠీకరణకోసం వ్యాపార సంస్థలతో ప్రారంభించబడింది. ప్రయివేట్ వ్యక్తులు నిర్వహించడంవల్ల ఈ బ్యాంకులలో అనేక లోపాలు ఉండి, సమాజ న్యాయంతో కూడిన ఆర్థికాభివృద్ధికోసం పాటుపడలేక పోయినాయి. భారతీయ రిజర్వు బ్యాంకు ఎన్నో చర్యలు తీసుకొన్నప్పటికీ, ఈ లోపాలు తొలగిపోలేదు. ఫలితంగా 1967లో భారత ప్రభుత్వం 'బ్యాంకులపై సామాజిక నియంత్రణ' పథకాన్ని ప్రవేశ పెట్టింది. 1969లో నియమించబడిన బ్యాంకింగ్ కమిషన్ కూడా బ్యాంకుల నిర్వహణ పద్ధతులు, విధానాలు మొదలైన అంశాలపై సిఫార్సులు చేసింది. వీటిలో కొన్ని సిఫారసులను బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టంలో చేర్చడం జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1955కు సంబంధించిన శాసనంలో భారత దేశంలో ప్రభుత్వరంగ బ్యాంకింగ్ ఆవిర్భవించింది. ఆ తర్వాత 1969లో 14 బ్యాంకులను, 1980లో ఆరు బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది.

గాడ్గిల్ అధ్యయన బృందం సలహాల మేరకు 'లీడ్ బ్యాంక్ పథకాన్ని' ప్రారంభించటం జరిగింది. ఈ పథకం కింద ప్రతి బ్యాంకుకు బ్యాంకింగ్ సౌకర్యాన్ని సమకూర్చడంలో మార్గదర్శకంగా పనిచేయడానికి ఒక ప్రత్యేక ప్రాంతాన్ని అప్పగిస్తారు. డిపాజిట్ దార్లకు రక్షణను అందించే ఉద్దేశంతో 1962లో డిపాజిట్ భీమా పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఆ తర్వాత 1971లో చిన్న చిన్న ఋణగ్రస్థులకు బ్యాంకులిచ్చే ఋణాలకు రక్షణ కల్పించడానికి 'పరపతి గ్యారంటీ' పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ విధంగా భారతీయ బ్యాంకింగ్ అభివృద్ధికోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టబడినాయి.

## 17.9 అవగాహన ప్రశ్నలకుమాదిరి జవాబులు

1 i) షెడ్యూల్డ్ బ్యాంకులు, నాన్-షెడ్యూల్డ్ బ్యాంకులు

ii) లైసెన్సు పొందిన, లైసెన్సు పొందని బ్యాంకులు

iii) భారతీయ, విదేశీ బ్యాంకులు

iv) వ్యాపారి బ్యాంకులు

2. భారతీయ బ్యాంకింగ్ రంగంలో ప్రారంభించిన వివిధ పథకాలు:

i) బ్యాంకులపై సామాజిక నియంత్రణ పథకం

ii) లీడ్ బ్యాంక్ పథకం

iii) డిపాజిట్ భీమా పథకం

iv) పరపతి గ్యారంటీ పథకం

BRAOU

## 17.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**ఎ) వ్యాసప్రశ్నలు**

**కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:**

1. ఇటీవలి సంవత్సరాల్లో భారతీయ బ్యాంకింగ్‌లో తీసుకొచ్చిన నిర్మాణగతమైన మార్పులేమిటి? అట్లాంటి మార్పులు వర్తకం, వాణిజ్యం, పరిశ్రమలకు ఉపయోగకరమని మీరు భావిస్తున్నారా?
2. పరపతి గారంటీ పథకం, డిపాజిట్ బీమా పథకం - వీటి గుణాలను చర్చించండి.
3. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారతదేశంలోని బ్యాంకింగ్ వృద్ధిని సంక్షిప్తంగా విశ్లేషించండి.
4. వాణిజ్య బ్యాంకుల వర్గీకరణను వివరించండి.

**బి) చిన్న ప్రశ్నలు**

**కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:**

1. భారతదేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ ఆవిర్భావాన్ని పరిశీలించండి.
2. కింది వాటిని గురించి రాయండి
   - i) డిపాజిట్ బీమా పథకం,
   - ii) క్రెడిట్ గ్యారంటీ పథకం
3. షెడ్యూల్డ్ బ్యాంకులంటే ఏమిటో వివరించండి.
4. [illegible] బ్యాంకు విధులేవి?
5. బ్యాంకింగ్ కమిషన్ పరిశీలనాంశాలేవి? ప్రభుత్వం అంగీకరించని బ్యాంకింగ్ కమిషన్ చేసిన రెండు సిఫారసులను తెలపండి.

## 17.11 సిఫారసు చేసిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| Jhoshi N.C. | - | Indian Banking |
| Muranjan S.K. | - | Modern Banking in India |
| Panandikar S.G. | - | Banking in India |
| Reserve Bnak of India | - | Report on Currency and Banking |
| Sundaram K.P.M. | - | Money, Banking, Trade and Industry. |

## 17.12 పదకోశం

| | | |
|---|---|---|
| లీడ్ బ్యాంక్ పథకం | : | ఈ పథకం క్రింద లీడ్ బ్యాంకులు వాటికి కేటాయించిన జిల్లాలలోని బ్యాంకులకు, ఆర్థిక సంస్థలకు ఆర్థిక నాయకత్వం వహిస్తాయి. |
| నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు | : | రిజర్వుబ్యాంకు చట్టంలోని రెండవ షెడ్యూల్‌లో చేర్చని బ్యాంకులు. ఈ బ్యాంకులు చిన్నవిగా ఉండి, పరిమిత ప్రాంతంలో కార్యకలాపాలు సాగిస్తాయి. |
| షెడ్యూల్డ్ బ్యాంకులు | : | రిజర్వు బ్యాంకు చట్టంలోని రెండవ షెడ్యూల్‌లో చేర్చిన బ్యాంకులు. |

BRAOU

# భాగం–18 బ్యాంకుల: జాతీయీకరణ

విషయక్రమం

18.0 ఉద్దేశాలు
18.1 పరిచయం
18.2 భారతదేశంలో బ్యాంకులమీద సామాజిక నియంత్రణ
18.3 భారతదేశంలో వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ
18.4 జాతీయీకరణ తర్వాత వాణిజ్య బ్యాంకుల ప్రగతి
18.5 సారాంశం
18.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
18.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు
18.8 సిఫారసు చేసిన పుస్తకాలు
18.9 పదకోశం

## 18.0 ఉద్దేశాలు

భారతదేశంలో బ్యాంకుల జాతీయీకరణను వివరించి, జాతీయీకరణ తర్వాత బ్యాంకులు సాధించిన ప్రగతిని వర్ణించడం ఈ భాగం ఉద్దేశాలు.

ఈ భాగాన్ని చదివిన తర్వాత, మీరు:

- బ్యాంకులమీద సామాజిక నియంత్రణను వివరించగలగాలి;
- బ్యాంకుల జాతీయీకరణకు కారణాలను వర్ణించగలగాలి;
- జాతీయీకరణ తర్వాత బ్యాంకులు సాధించిన ప్రగతిని వివరించగలగాలి.

## 18.1 పరిచయం

కేంద్ర బ్యాంకులకు సంబంధించినంత వరకు జాతీయీకరణకు అనుకూలంగా అభిప్రాయం స్పష్టమైంది. అయితే వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ విషయంలో అభిప్రాయ భేదాలున్నాయి. జాతీయం చేసిన వాణిజ్య బ్యాంకులు, ప్రయివేట్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నప్పటి కంటే ఎక్కువ సార్థకంగా తమ విధులను నిర్వహిస్తాయని వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణకు అనుకూలంగా వాదించేవారు. అయితే జాతీయీకరణను విమర్శించేవారు, ప్రభుత్వ శాఖల్లో ఉన్నటువంటి దుష్టశక్తులు వాణిజ్య బ్యాంకుల్లోకి కూడాచేరుకుంటాయని వాదిస్తారు. ఈ దుష్టశక్తులను సాధారణంగా జాప్యం, ఉద్యోగి బృందపాలనలుగా వివరించడం జరిగింది.

అట్లాగాకుండా కేంద్ర బ్యాంకు, వాణిజ్య బ్యాంకులు రెండింటినీ ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకొని వచ్చినప్పుడు మాత్రమే వాటి మధ్య ఉన్నతస్థాయి సహకార, సమన్వయాలు సాధ్యమని వాదించడం జరిగింది. జాతీయీకరణను విమర్శించేవారు, వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ ఈ ప్రయోజనానికి చివరి చర్య అవుతుందిగానీ మొదటి చర్యగాదని పేర్కొంటారు.

చట్టబద్ధ ద్రవ్యం, బ్యాంకు ద్రవ్యం, 'రాజ్యం' నియంత్రణలో ఉండాలని వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణను సమర్థించే వాళ్లు వాదించినారు. అంతేగాకుండా, వాణిజ్య బ్యాంకులతో పాటు అన్ని ఉత్పత్తి రంగాలను దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన వాంఛనీయమైన రూపంగా సామ్యవాదాన్ని అంగీకరించి నటువంటి దేశం నియంత్రణలోకి తీసుకొని రావాలని వాళ్లు వాదించారు.

అయితే ఈ భాగం భారతదేశంలో బ్యాంకుల జాతీయీకరణను, ఆ తర్వాత బ్యాంకులు సాధించిన

## 18.2 భారతదేశంలో బ్యాంకులమీద సామాజిక నియంత్రణ

భారతదేశంలో వాణిజ్య బ్యాంకుల వినియోగంకోసం తీవ్రవాద వర్గాలనుంచి చాలా కాలంగా ఒక డిమాండ్ ఉన్నది. వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమ, ఎగుమతులు, సమాజంలోని బలహీన వర్గాల అవసరాలను భారతీయ వాణిజ్య బ్యాంకులు ఉపేక్షించాయని విమర్శ జరిగింది. ఈ బ్యాంకులు ప్రధానంగా వ్యాపారం, వాణిజ్య రంగాలకు, పారిశ్రామిక సంస్థలకు మాత్రమే ఆర్థిక సహాయాన్నందించాయి. మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలో పరిశ్రమలకు బ్యాంకు పరపతి బాగా పెరిగిపోయింది. అది మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలోని 14 శాతం నుంచి మూడో పంచవర్ష ప్రణాళికా కాలానికి 79.2 శాతానికి పెరిగిపోయింది. మార్చి 1967లో మొత్తం బ్యాంకు పరపతిలో పరిశ్రమలకు 64.3 శాతం, వాణిజ్యానికి 19.4 శాతం పరపతి ఉండగా, వ్యవసాయ రంగానికి కేవలం 2.1 శాతం పరపతి మాత్రమే ఉంది. ఈ విధంగా వాణిజ్య బ్యాంకులు వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చలేక పోయాయని స్పష్టమైంది. నాలుగో పంచవర్ష ప్రణాళిక వ్యవసాయ ప్రధానమైంది. వ్యావసాయిక రంగం పెద్ద ఎత్తున జాతీయ వనరులను అపేక్షించింది. ఈ సందర్భంలో వ్యావసాయిక విత్తాన్ని సమకూర్చే బాధ్యతగల సహకార బ్యాంకులు వాటి బాధ్యతలను నిర్వహించటంలో విఫలమైనాయి. ఈ పరిస్థితుల దృష్టితో ప్రభుత్వం భారతీయ వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసే విషయాన్ని గురించి ఆలోచించింది.

డిసెంబర్ 14, 1967న లోక్‌సభలో అప్పటి ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ బ్యాంకులమీద సామాజిక నియంత్రణను ప్రకటించారు. సామాజిక నియంత్రణ లక్ష్యాలు కింది విధంగా ఉన్నాయి.

1). గుత్తాధిపత్యపు ధోరణిని అరికట్టడం, 2) ఆర్థికశక్తి కేంద్రీకరణను అరికట్టడం, 3) వనరులను తప్పుదారి పట్టించటాన్ని అరికట్టడం, 4) మన సామాజిక, ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలకు బ్యాంకింగ్ వ్యవస్థ తోడ్పడేటట్లు చేయడం. ఈ విధంగా సామాజిక నియంత్రణ విధించటంలోని మౌలిక ధ్యేయం కింది విధంగా ఉంది. బ్యాంకులను ప్రభుత్వ యాజమాన్యంలోకి స్వాధీనం చేసుకోకుండా జాతీయాకరణ చేకూర్చే సామాజిక లక్ష్యాలను సాధించటం.

దీని పర్యవసానంగా, లభ్యమవుతున్న పరపతి వనరులను నియత కాలికంగా మదింపు చేయడానికి, జాతీయ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వివిధ రంగాల మధ్య న్యాయ సమ్మతంగానూ ఉపయోగ కరంగానూ పరపతిని పంపిణీ చేయడానికి 22-12-1967న 'జాతీయ పరపతి సమితి' ఏర్పాటైంది. ఈ సమితి, బ్యాంకు పరపతికోసం డిమాండ్‌ను మదింపు చేసింది. ఋణాల మంజూరుకు ప్రాధాన్యాన్ని నిర్ణయించింది. వాణిజ్య, సహకార బ్యాంకులు అప్పులిచ్చే విధానాలను, పెట్టుబడి విధానాలను సమన్వయం చేసింది.

బ్యాంకింగ్ శాస్త్రాల (సవరణ) చట్టం 1968కి సంబంధించిన శాసనం ఈ మార్గంలోని మరొక చర్య. పారిశ్రామిక వేత్తలు కాని వ్యక్తులు, వ్యవసాయం, సహకార సంస్థలు, ఆర్థిక వేత్తలు, అకౌంటెంట్లు, న్యాయవాదులు మొదలైన వారి నుంచి ఎక్కువ ప్రాతినిధ్యంగల డైరెక్టర్ల బోర్డు పునర్నిర్మాణాన్ని ఈ చట్టం ఏర్పాటు చేస్తున్నది.

## 18.3 భారతదేశంలో వాణిజ్య బ్యాంకుల జాతీయాకరణ

సామాజిక నియంత్రణ పనితీరు స్వల్పకాలంలో, దాని లక్ష్యాల సాధనకు ఎక్కువగా కృషిచేయలేదు. అప్పులిచ్చే విధానాలలో వివిధమైన చెప్పుకోదగిన మార్పులను చూపలేదు. ప్రణాళికా సంక్షోభం మరీ తీవ్రతరమైంది. సమర్థవంతంగా సహజ వనరులను సమీకరించటానికి, అభివృద్ధికి, జాతీయ ప్రణాళికల ప్రాధాన్యాలను అనుసరించి ఉత్పాదక ప్రయోజనాలలో సహజ వనరుల వినియోగానికి బ్యాంకులకు సంబంధించిన ప్రభుత్వ యాజమాన్యం మాత్రమే ఎక్కువగా కృషిచేస్తుందని ప్రధాన మంత్రి భావించినారు. అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాటకీయ పద్ధతిలో ఆర్థిక మంత్రిత్వ శాఖను స్వీకరించిన తరువాత జూలై 19, 1969న 14 ప్రధాన షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల జాతీయాకరణను ప్రకటించింది. ఒక్కొక్క బ్యాంకు రూ. 50 కోట్లు, అంతకు మించి డిపాజిట్లుగల 14 ప్రధాన షెడ్యూల్డ్ బ్యాంకులను జాతీయం చేస్తూ జూలై 19వ తేదీ రాత్రి

ఒక ఆర్డినెన్స్ జారీ అయింది. పర్యవసానంగా, బ్యాంకింగ్ కంపెనీల (ఆర్జనబద్ధ సంస్థల స్వాధీనం, బదిలీ) చట్టం 1970 ఆమోదించబడింది. జాతీయమైన 14 బ్యాంకులను కింద పేర్కొనడం జరిగింది. 1. అలహాబాద్ బ్యాంకు, 2. బ్యాంక్ ఆఫ్ బరోడా, 3. బ్యాంక్ ఆఫ్ ఇండియా, 4. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, 5. కెనరా బ్యాంకు, 6. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 7. దేనాబ్యాంకు, 8. ఇండియన్ బ్యాంకు, 9. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, 10. పంజాబ్ నేషనల్ బ్యాంకు, 11. సిండికేట్ బ్యాంకు, 12. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 13. యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు, 14. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

సామాజిక నియంత్రణ లక్ష్యాలను సాధించడానికి జాతీయీకరణ అవసరమని భావించడమైనది. ఆ లక్ష్యాలు: (1) కొద్ది మంది చేతుల్లో ఉన్న నియంత్రణను తొలగించడం, (2) వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, ఎగుమతులకు చాలినంత పరపతిని ఏర్పాటు చేయడం, (3) బ్యాంకు మేనేజ్‌మెంట్‌కు వృత్తిపరమైన ఆసక్తి కలిగించడం, (4) కొత్త ఉద్యమదారుల వర్గాలను ప్రోత్సహించడం, (5) బ్యాంకు సిబ్బందికి యుక్తమైన సర్వీస్ షరతులతో పాటు సరైన శిక్షణను ఏర్పాటు చేయడం, మొదలైనవి.

14 ప్రధాన బ్యాంకుల జాతీయీకరణ తరువాత, ఏప్రిల్ 15, 1980న ప్రభుత్వం ఇంకో ఆరు వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసింది. ఆ బ్యాంకులు ఇవి: 1. ఆంధ్రాబ్యాంకు, 2. కార్పొరేషన్ బ్యాంకు, 3. న్యూబ్యాంక్ ఆఫ్ ఇండియా, 4. ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, 5. పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు, 6. విజయాబ్యాంకు.

---

సగాహన ప్రశ్న -1:

---

భారత దేశంలో వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణకు కారణాలను పేర్కొనండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 18.4 జాతీయీకరణ తరువాత వాణిజ్య బ్యాంకుల ప్రగతి

1969లోని బ్యాంకుల జాతీయీకరణ, భారతదేశంలోని వాణిజ్య బ్యాంకింగ్ సంక్లిష్టతను, పరిమాణాలను మార్చివేసింది. భౌగోళిక, నిర్వాహక వైవిధ్యాన్ని వేగవంతం చేయడానికి సహాయపడింది. కొత్త పరిమాణాలు వాణిజ్య బ్యాంకుల మీద వివిధ బాధ్యతలను ఉంచినాయి. అవి: 1). బ్యాంకు సౌకర్యాలు లేని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున శాఖలను విస్తరించడం, 2). ఎగుమతి రంగం, వ్యావసాయిక రంగం, చిన్న తరహా పరిశ్రమ రంగం, కుటీర, గ్రామీణ పరిశ్రమ రంగం మొదలైన రంగాల పరపతి అవసరాలను తీర్చడం. స్వయం ఉపాధిని ఏర్పరచుకోవాలనుకొనే వ్యక్తులు, చేతి పనివాళ్ళు, సమాజంలోని బలహీన వర్గాలు, చిన్న వర్తకులు, స్వల్ప వనరులు గల ఇతర వ్యక్తులు మొదలైన వారి పరపతి అవసరాలను తీర్చడం.

### I) శాఖల విస్తరణ

సామాజిక - ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ప్రత్యేకించి దేశంలోని వివిధ భాగాల సంతులిత అభివృద్ధిని సాధించడానికి వాణిజ్య బ్యాంకుల శాఖల విస్తరణ కార్యక్రమం చాలా ప్రధానమైనది. శాఖల సముదాయాన్ని అభివృద్ధి పరచడంలోను, వైవిధ్యంతో కూడిన వాటి కార్యకలాపాలలోను వాణిజ్య బ్యాంకులు సాధించిన ఆకర్షణీయమైన ప్రగతి, దేశంలో బ్యాంకింగ్ సౌకర్యాలకు విస్తృతమైన ప్రత్యేకమైన, కార్యపర వ్యాప్తిని



BRAOU

కల్పించింది. బాగా కేంద్రాలలోను, పట్టణాల్లోని బ్యాంకుల శాఖల ప్రవాహానికి కేంద్రీకరణ జాతీయీకరణ తరువాత చిన్న పట్టణ గ్రామీణ ప్రాంతాలకు ఇంతకు ముందు బ్యాంకు సౌకర్యాలు లేని ప్రాంతాల్లో శాఖల వ్యాప్తికి అనుకూలంగా మారింది.

జాతీయమైన బ్యాంకులు పెద్ద ఎత్తున శాఖల విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టినాయి. ఏ దేశంలో కూడా అంత పెద్ద ఎత్తున శాఖల విస్తరణ జరుగలేదు. బ్యాంకు శాఖల పెరుగుదల వివరాలను కింది పట్టికలో చూడవచ్చు.

| | జూన్ 1969 | | జూన్ 1983 | |
|---|---|---|---|---|
| | బ్యాంకు శాఖల సంఖ్య | మొత్తానికి శాతం | బ్యాంకు శాఖల సంఖ్య | మొత్తానికి శాతం |
| గ్రామీణ ప్రాంతాలు | 1,832 | 22.2 | 22,618 | 53.8 |
| చిన్న పట్టణ ప్రాంతాలు | 3,322 | 40.2 | 9,036 | 21.5 |
| నగర ప్రాంతాలు | 1,447 | 17.5 | 5,575 | 13.3 |
| మెట్రోపాలిటన్ ప్రాంతాలు | 1,6661 | 20.1 | 4,787 | 11.4 |
| మొత్తం: | 8,262 | 100.0 | 42,016 | 100.0 |

జాతీయీకరణ జరిగిన 14 సంవత్సరాలలో (జూన్, 1983 వరకు) బ్యాంకులు రికార్డు సంఖ్యలో 33,754 శాఖలను తెరిచినాయి. ఈ శాఖల్లో 21,117 శాఖలను గ్రామీణ ప్రాంతాల్లో తెరవడం జరిగింది. జూన్ 1969 చివరికి బ్యాంకు కార్యాలయం ఒక్కింటికి దేశం మొత్తంమీద సగటు 65,000 ఉండేది. జూన్ 1982 నాటికి అది 17,500కు తగ్గిపోయింది. ఏమైనప్పటికీ గ్రామీణ, బ్యాంకు సౌకర్యాలులేని ప్రాంతాల్లో అధిక సంఖ్యలో శాఖలను తెరవటం ద్వారా ఈ మార్గంలో ఇంకా ఎంతో కృషిచేయవలసి ఉంది.

### ii) డిపాజిట్ల సమీకరణ

డిపాజిట్ల సమీకరణను త్వరితం చేయడం బ్యాంకుల ప్రగతికి సంబంధించిన మరొక రంగం. భౌగోళిక విస్తరణతో పాటు కార్యకలాప వైవిధ్యం చేకూర్చుకొన్నది. జూన్ 1969 నాటికి బ్యాంకు డిపాజిట్లు రూ. 4,646 కోట్లు ఉండేవి. బ్యాంకులు పెద్ద ఎత్తున చేసిన ప్రయత్నాల ఫలితంగా జూన్, 1983 నాటికి ఈ డిపాజిట్లు రూ. 33,566 కోట్లకు చేరుకొన్నాయి. బ్యాంకుల డిపాజిట్ల సమీకరణ ప్రయత్నాలు ప్రస్తుత ఆర్థిక వాతావరణ అవసరాలకు సంబంధించి ఇంకా కొరతగానే ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థలోని విభిన్న వర్గాల నుంచి ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల నుంచి డిపాజిట్లను సమీకరించే అవకాశం విస్తృతంగా ఉంది. నగర డిపాజిట్‌దారు సౌకర్యం కోసమే బ్యాంకుల పథకాలు రూపొందించబడ్డాయి. స్తోమత ఉన్న గ్రామీణ డిపాజిట్‌దారులను విస్మరించడం జరిగింది. గ్రామీణ డిపాజిట్‌దారు అవసరాలకు సరిపోయేటట్లుగాను, స్పృశించని గ్రామీణ పొదుపు మొత్తాలను ఆకర్షించేటట్లుగాను బ్యాంకులు పథకాలను రూపొందించుకోవాలి. దీంతోపాటు మన దేశంవంటి పెద్ద దేశంలో విభిన్న ప్రాంతాల్లోని వివిధ వర్గాల ప్రజల అవసరాలు నియతకాలిక మార్పులకు, అభిమానాలకు లోనవుతూ ఉంటాయి. అవిర్భవిస్తున్న ప్రతి పరిస్థితి వెలుగులో బ్యాంకులు తమ పథకాలను తిరిగి రూపొందించుకోవాలి.

ఏ డిపాజిట్ల సమీకరణ పథకం విజయమైనా, గ్రామీణ శాఖల సిబ్బంది వ్యక్తిగత సేవపైన ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. బ్యాంకు సిబ్బంది, గ్రామీణ ప్రజలతో సన్నిహితంగా ఉంటూ స్థానిక కార్యకలాపాలలో పాల్గొనడం, వ్యక్తిగత సంబంధాలను అభివృద్ధి పరచుకోవడం వల్ల బ్యాంకు పొదుపు మొత్తాలను సేకరించగలుగుతుంది. అయితే ప్రస్తుతమున్న బ్యాంకు సిబ్బంది, నగర సంస్కృతితో గ్రామీణ ప్రాంతాలను గురించిన అల్పజ్ఞానంతో ఖాతాదారులతో న్యాయంగా వ్యవహరించలేక పోతున్నారు. బ్యాంకులు తమ సిబ్బంది నియామకం విధానంలో గ్రామీణ ఉన్ముఖతకు ప్రాముఖ్యమివ్వాలి. 26

### iii) వ్యావసాయిక విత్తం

వాణిజ్య బ్యాంకులు, వ్యావసాయిక విత్తానికి సంబంధించి అనేక వినూత్నమైన పథకాలు చేపట్టిన పరిస్థితుల్లో 1967-68 నుంచి వ్యావసాయిక విత్తాన్ని సమకూర్చడం పట్ల ఆసక్తి చూపడం ప్రారంభించినాయి. అయితే దేశంలోని వాణిజ్య బాంకుల జాతీయీకరణ తరువాత మాత్రమే వ్యావసాయిక విత్తం విషయంలో విశేష ప్రాముఖ్యం ఇవ్వడం జరిగింది. వ్యావసాయిక రంగంలోని పరపతి లోపాన్ని తగ్గించడానికి వివిధ చర్యలను అమలుపరచడం జరిగింది. అవి: 1) లీడ్ బాంకు పథకం, 2) క్షేత్రవాదం, 3) [illegible] పథకం, 4) గ్రామ దత్త పథకం, 5) సహకార సంస్థల ద్వారా ఆర్థిక సహాయాన్నందించడం, 6) సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ, 7) మధ్యతరహా రైతులు, వ్యవసాయ కూలీల ఏజెన్సీ, 8) రైతుల సేవా సమాజాలను ఏర్పాటుచేయడం, 9) వ్యావసాయిక ఫైనాన్స్ కార్పొరేషన్ను ఏర్పాటు చేయడం, 10) ప్రాంతీయ గ్రామీణ బాంకులను ప్రవేశపెట్టడం మొదలైనవి. వీటన్నింటి ఫలితంగా 1969 జూన్ చివరికి వాణిజ్య బాంకులు వ్యవసాయ రంగానికి మంజూరు చేసిన ఋణం రూ. 162.33 కోట్లుగా ఉండగా, అది 1983 మార్చి చివరికి రూ. 5,269 కోట్లకు పెరగింది. ప్రాధాన్య రంగాలకు బాంకు ఋణాల పెరుగుదల కింది విధంగా ఉన్నది.

| | జూన్, 1969 | జూన్, 1981 | మార్చి, 1983 |
|---|---|---|---|
| 1. వ్యవసాయం | 162 | 4,041 | 5,269 |
| 2. చిన్న తరహా పరిశ్రమలు | 251 | 3,515 | 4,480 |
| 3. రోడ్డు, నీటిరవాణా నిర్వాహకులు | 5.5 | 820 | -- |
| 4. చిల్లర వర్తకం, చిన్న వ్యాపారం | 19 | 752 | -- |
| 5. వృత్తిపరమైన, స్వయం ఉపాధి | 2 | 220 | -- |
| 6. విద్య | 0.8 | 12.6 | -- |

అయితే పరపతి లక్ష్యాలను చేరుకోవడానికి, అలవాటు పడిన అతిక్రమణదారుల (habitual defaulters)కు ఆర్థిక సహాయాన్నందించడం జరిగింది. చిన్న, మధ్య తరహా రైతుల అవసరాలను తీర్చడం [illegible] స్థితిమంతులైన రైతులకు అప్పులిచ్చే సులభమైన పద్ధతి పట్ల వాణిజ్య బాంకులు ఎక్కువ ఆసక్తి చూపినాయి. ఆ విధంగా వాణిజ్య బాంకులు జాతీయకరణ లక్ష్యానికి వ్యతిరేక ఫలితాలన్నిచ్చేటట్లు పనిచేశాయి. గ్రామీణ ప్రాంతాలకు శాఖలను విస్తరింపజేసినంత మాత్రాన సరిపోదు. వ్యవసాయదారుల పట్ల బాంకుల ధోరణిలో మార్పు రావాలి. వ్యావసాయిక సమస్యలను అధిగమించడంలో సహాయపడే క్రొత్త [illegible] వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థలో బాంకుల ప్రమేయం అవసరమైంది.

సేవాగుణాన్ని అభివృద్ధి పరచడం, వ్యవసాయదారులను తమ పరిధిలోకి తెచ్చి పరపతి వినియోగంలో చిన్న, మధ్య తరహా రైతులకు మార్గదర్శకంగా ఉండడం ఇక్కడ ప్రధానమైన విషయం. వ్యావసాయిక విత్తానికి సంబంధించి పైన పేర్కొన్న అంశాలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో వాణిజ్య బాంకు శాఖల సిబ్బంది క్షేత్ర కృషి పట్ల ఆసక్తి చూపకపోవడం కూడా ఒక సమస్య. వ్యవసాయ పట్టభద్రులు కూడా పట్టణాల్లోను, పట్టణ కేంద్రాల్లోను ఉద్యోగం చేయడానికి ఇష్టపడుతున్నారు.

### iv) చిన్న తరహా పరిశ్రమ

వివిధ ప్రాంతాల సంతులిత అభివృద్ధికి చిన్నతరహా పరిశ్రమలు విశేషంగా కృషి చేస్తున్నందున అవి మన ఆర్థిక వ్యవస్థలో క్రమబద్ధమైన పాత్రను నిర్వహిస్తున్నాయి. రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శక సూత్రాల ఆధారంగా వాణిజ్య బాంకులు చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్నందిస్తున్నాయి. రిజర్వు బాంకు, చిన్న తరహా పరిశ్రమలను మూడు వర్గాలుగా విభజిస్తున్నది. అవి: 1. [illegible] గ్రామీణ కుటీర పరిశ్రమలు, 2. స్వల్పమైన రంగంలో చిన్న తరహా పరిశ్రమలు, 3. [illegible] ఉన్న చిన్న తరహా పరిశ్రమలు. చిన్న తరహా పరిశ్రమలకు వాణిజ్య బాంకుల ఆర్థిక సహాయం జూన్, 1969లో రూ. 251.10 కోట్లు. ఇది మార్చి 1983 నాటికి రూ. 4,430 కోట్లకు పెరిగింది.

చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని పెంచడంలో, అంగీకార యోగ్యమైన అకౌంటింగ్

విధానం లేకపోవడం, అసంపూర్ణ సంభావ్య నివేదికలు ఉండడం మొదలైన సమస్యలు ఎన్నో ఉన్నాయి. బ్యాంకుల జాతీయాకరణ ఉద్దేశంలోని సామాజిక లక్ష్యాలను సాధించే నిర్మాణాత్మక ధోరణిని బ్యాంకరు అవలంబించేటంత వరకు ఈ సమస్యలలో అధిక భాగాన్ని పరిష్కరించడం జరుగదు. కాబట్టి బ్యాంకర్లు, సెక్యూరిటీ, విధాన సంబంధమైన లాంఛనాల మీద పట్టుబట్టడం కంటే ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక సౌష్ఠవం, వాణిజ్య సంభావ్యత, ఆర్థిక లాభదాయకత, నిర్వాహక యోగ్యత, సామాజిక-ఆర్థిక స్వయంభరణ శక్తి మొదలగు వాటిని లెక్కలోకి తీసుకోవాలి. ఆర్థిక సహాయం కోసం అధారంగా చూపుతున్న పరిశ్రమలకు సంబంధించిన సాంకేతిక విషయాలు, సాంకేతిక పరిజ్ఞానంతో బ్యాంకర్లకు పరిచయం లేకపోవడం మరొక సమస్య. చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్నందించడంలో బ్యాంకర్లు సాంకేతిక నిపుణులను నియుక్తం చేసుకోవడంతో పాటు వివిధ సాంకేతిక ఏజెన్సీల మీద అధారపడవలసి రావచ్చు.

వాణిజ్య బ్యాంకులు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి పల్లె ప్రాంతాల్లోని గ్రామీణ, కుటీర పారిశ్రామికవేత్తల పట్ల స్పృహ, విశ్వాసం లేకపోవడం. ఆ పారిశ్రామిక వేత్తల అవ్యవస్థీకృతమైన స్వభావం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అంతేగాకుండా, ముడి పదార్థాలు నిరంతరంగా సప్లయ్‌కాకపోవడం, సౌష్ఠవమైన మార్కెట్ సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలను గ్రామీణ పారిశ్రామిక వేత్తలు ఎదుర్కొంటున్నారు. కాబట్టి పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన షరతులు, నియమాలమీద సరైన కాలంలో ఆశించిన ఆర్థిక సహాయమందించడంతో పాటు బ్యాంకులు, యూనిట్లను ఏర్పాటు చేయడం, ముడి పదార్థాలను సేకరించడం, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడంలో వారికి సహాయపడవలసి ఉంది.

చిన్న పారిశ్రామిక యూనిట్ల పెరుగుదల రుగ్మత వాటికి ఆర్థిక సహాయాన్నందించడంలోని దీర్ఘకాలిక సమస్య. పర్యవసానంగా గడువు మీరిన బాకీలు ఎక్కువగావడం, వసూళ్ళు తక్కువవడం వంటి సమస్యలను బ్యాంకరు ఎదుర్కొంటున్నాడు. ఈ మార్గంలో బ్యాంకర్లు చేసిన ప్రయత్నాలు ఫలప్రదం కాలేదు. రుగ్మత ఆరంభమయ్యే దశలో అడ్డుకోవడానికి సత్వర చర్యను తీసుకోవడానికి బ్యాంకర్లు అకౌంట్ల పర్యవేక్షణకు సంబంధించిన వ్యవస్థను రూపొందించాల్సిన అవసరమేర్పడింది. యూనిట్ల నిర్వహణను పునర్వ్యవస్థీకరించడం, వడ్డీ రేటు తగ్గించడం, మార్జిన్‌లో తగ్గుదల, ఋణాల తిరిగి చెల్లింపును రీ షెడ్యూల్ చేయడం వంటి ఇతర రాయితీలను ఇవ్వడం వంటి చర్యలను కూడా బ్యాంకర్లు అవలంబించవచ్చు.

## v) స్వయం ఉపాధి

బ్యాంకులు తమ ప్రాధాన్య రంగాలకు ఋణాలను అందివ్వడంలో భాగంగా స్వయం ఉపాధి కోరుకొన్న వ్యక్తులకు కూడా సహాయపడుతూ ఉన్నాయి. జూన్, 1969 నాటికి స్వయం ఉపాధికి బ్యాంకు ఋణాలు రూ. 2 కోట్లు మాత్రమే. ఈ ఋణం జూన్, 1981 నాటికి రూ. 220 కోట్లకు పెరిగింది. స్వయం ఉపాధికి లేదా వ్యవస్థాపకుడికి సహాయపడే విధానంలో చిన్న వ్యవస్థాపకులతో పరిచయం ఏర్పరచుకోవడం, వారి ఆర్థిక అవసరాలను మదింపు వేయడం వంటి ప్రయత్నాలలో బ్యాంకర్లు తమ కార్యాలయాలకు వెలుపల కూడా కొంత ఎక్కువ సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఈ ఉద్యమం వేగాన్ని పెంచుతుంది. జీవితంలోని అన్ని రంగాలలోని ప్రజలకు సహాయం చేస్తుంది. వ్యవస్థాపకుల ప్రాజెక్టు నిర్వహణతో పాటు వారి ఆర్థిక, ఆర్థికేతర అవసరాల తీరువట్ల జాగ్రత్త చూపుతుంది. అయితే నిరుద్యోగ యువకులు ఈ పథకం కింద కొన్ని రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆశాభంగం చెందిన నిరుద్యోగ యువకులకు సహాయం చేయడానికి బ్యాంకర్లు కాలహరణమయ్యే తమ కార్యపద్ధతి లాంఛనాలను వదిలిపెట్టాలి. వాస్తవికమైన, ఆచరణాత్మకమైన పద్ధతితో వారి సమస్యలను సానుభూతితో పరిష్కరించడంతో పాటు షరతులను, నిబంధనలను సరళం చేయాలి. ప్రాజెక్టును సంరక్షించే నిపుణుల సలహా వంటి ఆర్థికేతర సేవలతో పాటు సముచిత కాలంలో సముచితమైన మొత్తాన్ని కూడా బ్యాంకర్లు సమకూర్చాలి.

## vi) ప్రాంత ప్రాధాన్య రంగాలకు సహాయం

### ఎ) రవాణా నిర్వాహకులు

ఈ పథకం కింద, ఒక వ్యక్తికి లేదా ఒక సంఘానికి (ఆరుగురు వ్యక్తులకంటే మించని) సాధారణంగా



BR AOU

అతడు లేదా వారు నిర్వహిస్తున్న బాడుగ కోసం వస్తువులను లేదా ప్రయాణీకులను తీసుకొనిపోయే రవాణా వాహనాన్ని కలిగి ఉన్నప్పుడు ఋణాన్ని ఇవ్వవచ్చు. రవాణా వాహనం నిర్వచనంలో రిక్షాలు, బండ్లు, పడవలు, స్టీమర్లు, లాంచీలు కూడా చేరతాయి. మరమ్మతులు, పన్నులు, పూర్తి మరమ్మతుల (overhaul)కు సంబంధించిన ఖర్చులను తీర్చుకోవడం కోసం ఒక లక్ష వరకు ఋణాన్ని మంజూరు చేయవచ్చు. రోడ్డు, నీటి రవాణా నిర్వాహకులకు జూన్, 1969 నాటికి బాంకు అడ్వాన్సులు రూ. 55 కోట్లు. ఇవి జూన్, 1981 నాటికి రూ. 820 కోట్లకు పెరిగాయి.

బి) చిల్లర వర్తకం, చిన్న తరహా వ్యాపారం

ఒక లక్ష రూపాయలకు మించని సాంవత్సరిక టర్నోవర్‌తో ప్రధానంగా రసాయనిక ఎరువులు కాని వర్తక కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులు, సంస్థలు సహకార సమాజాలు ఈ పథకం కింద ఋణాలు పొందడానికి అర్హమైనవి. ఈ పథకం కింద బాంకు మంజూరు చేసిన ఋణాలు జూన్, 1969న రూ. 19 కోట్లు ఉండగా జూన్, 1981 నాటికి రూ. 752 కోట్లకు పెరిగాయి.

సి) విద్యకు సహాయం

బాంకులు, ప్రాధాన్య ప్రాతిపదిక మీద విద్యావ్యాప్తికి తమ ఆర్థిక సహాయాన్నందిస్తున్నాయి. జూన్ 1969లో విద్యకు బాంకుల ఆర్థిక సహాయం రూ. 0.8 కోట్లు. ఇది జూన్, 1981 నాటికి రూ. 12.6 కోట్లకు పెరిగింది.

ఏ లక్ష్యాలను సాధించడం కోసం వాణిజ్య బాంకులు జాతీయమైనాయో, ఆ లక్ష్యాల సాధన కోసం వాణిజ్య బాంకులు సంపూర్ణమైన నిజాయితీతో ఇంకా గట్టిగా ప్రయత్నించాల్సి ఉంది.

## 18.5 సారాంశం

భారతీయ బాంకింగ్ వ్యవస్థ దేశ ప్రణాళికాభివృద్ధిలో సరియైన పాత్ర నిర్వహించలేదు. చిన్న తరహా పారిశ్రామిక, వ్యాపార సంస్థలు అలక్ష్యం చేయబడినాయి. వ్యవసాయ రంగానికి బాంకులు తగినంతగా ఆర్థిక సహాయం చేయలేకపోయాయి. ఈ పరిస్థితిని అధిగమించడానికి బాంకులపై సామాజిక నియంత్రణ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం దాని లక్ష్యాలను సాధించలేకపోవడంతో ప్రభుత్వం బాంకుల జాతీయాకరణను చేపట్టడం జరిగింది. ఇంతవరకు 20 బాంకులు (1969లో 14, 1980లో 6) జాతీయం చేయబడ్డాయి. ఈ జాతీయాకరణలోని ముఖ్య ఉద్దేశం బాంకులు ఆర్థిక వనరులను సేకరించి, ప్రణాళికా ప్రాధాన్యతలననుసరించి ఉత్పాదక ప్రయోజనాలలో పెట్టుబడి పెట్టడం, జాతీయాకరణ తర్వాత బాంకులు, శాఖల విస్తరణ, వనరుల సమీకరణ, ప్రాధాన్యతా రంగాలకు, వ్యవసాయ రంగాలకు విత్తాన్ని అందజేయడం లాంటి ఎన్నో విషయాలలో ప్రగతిని సాధించాయి.

BRAOU

## 18.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. i) కొద్ది మంది చేతుల్లో ఉన్న బాంకుల నియంత్రణను తొలగించడం.
   ii) వనరుల సమీకరణ.
   iii) వ్యవసాయ రంగానికి, చిన్న తరహా పరిశ్రమలకు సరిపోయే పరపతిని సమకూర్చడం.
   iv) బాంకుల నిర్వహణలో వృత్తిపరమైన ఆసక్తని కల్గజేయడం.
   v) పంచవర్ష ప్రణాళికలలో ఉద్దేశించిన సమాజ ప్రయోజనాలలో వనరులను ఉపయోగించడం.
   vi) బాంకుల సిబ్బందికి యుక్తమైన ఉద్యోగ పరతులను ఏర్పరచడం.

## 18.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. భారతదేశంలో జాతీయమైన తర్వాత వాణిజ్య బాంకులు సాధించిన ప్రగతిని తెల్పండి.
2. భారతదేశంలో వాణిజ్య బాంకుల జాతీయాకరణకు కారణాలేమిటి?

### బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:

3. బాంకుల మీద సామాజిక నియంత్రణ ఉద్దేశాలేవి?
4. వాణిజ్య బాంకులు శాఖల విస్తరణలో సాధించిన ప్రగతిని వివరించండి.
5. చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అందించడంలో వాణిజ్య బాంకులు ఎదుర్కొన్న సమస్యలను వివరించండి.
6. బాంకుల జాతీయాకరణకు అనుకూలమైన వాదనలేవి?
7. ప్రాధాన్యతా రంగాలకు వాణిజ్య బాంకుల సహాయాన్ని వివరించండి.

## 18.8 సిఫారసు చేసిన పుస్తకాలు


| | | |
|---|---|---|
| 1. తెలుగు అకాడమి | : | కరెన్సీ, బాంకింగ్, అంతర్జాతీయ వర్తకం |
| 2. Joshi N.C. | : | Indian Banking |
| 3. Panandekar S.G. | : | Banking in India |
| 4. Sundaram K.P.M. | : | Money, Banking, Trade and Finance |


## 18.9 పదకోశం

**జాతీయాకరణ** : ప్రయివేట్ రంగంలో ఉండే సంస్థల నియంత్రణ, యాజమాన్యాలను ప్రభుత్వం చేపట్టే ప్రక్రియ.

BRAOU

# భాగం–19 : స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా

విషయక్రమం

19.0 ఉద్దేశాలు
19.1 పరిచయం
19.2 స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా స్థాపన
19.3 లక్ష్యాలు, విధులు
19.4 బాంకు ప్రగతి
19.5 సారాంశం
19.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
19.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు
19.8 సిఫారసు చేసిన పుస్తకాలు
19.9 పదకోశం

## 19.0 ఉద్దేశాలు

ఈ భాగం స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా స్థాపనను, లక్ష్యాలు, విధులను, ప్రగతిని వివరించడానికి ఉద్దేశించబడినది.

ఈ భాగంను పూర్తి చేసిన తర్వాత, మీరు :

- స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా స్థాపనను వివరించగలగాలి;
- బాంకు లక్ష్యాలను, విధులను తెల్పగలగాలి;
- వివిధ రంగాలలో బాంకు సాధించిన ప్రగతిని విశ్లేషించగలగాలి.

## 19.1 పరిచయం

భారతదేశంలో ప్రభుత్వ రంగ బాంకింగ్ స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా స్థాపనతో ఆవిర్భవించింది. భారతీయ ఇంపీరియల్ బాంక్‌ను జాతీయం చేయడం ద్వారా దీనిని స్థాపించడం జరిగింది. మన దేశ ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిలో ఈ బాంకు, దాని అనుబంధ బాంకులతో కలిసి ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. ఈ బాంకుకు సంబంధించిన స్థాపన, విధులు, సాధించిన ప్రగతి మొదలైన అంశాలను ఇందులో చర్చించడం జరిగింది.

## 19.2 స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా స్థాపన

బొంబాయి, కలకత్తా, మద్రాసులకు చెందిన మూడు ప్రెసిడెన్సీ బాంకులను విలీనం చేయడం ద్వారా 1921లో ఇంపీరియల్ బాంకు వ్యవస్థాపితమైంది. ఈ బాంకు ఇంపీరియల్ బాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1920కి లోబడి ఉండేది. 1934లో ఈ చట్టాన్ని సవరించినారు. అధిక వనరులు, వ్యాపారం, శాఖలను బట్టి ఈ బాంకు బాంకింగ్ పరిశ్రమలో ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించింది. 1954 చివరికి అన్ని షెడ్యూల్డ్ బాంకులకు సంబంధించిన మొత్తం డిపాజిట్లలో ఇంపీరియల్ బాంకు డిపాజిట్లు 24.5 శాతం ఉండేవి.

రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా స్థాపనకు ముందు ఇంపీరియల్ బాంకు, ప్రభుత్వానికి బాంకరుగా, ప్రభుత్వ నిధులకు సంరక్షణ కర్తగా, బాంకర్లకు బాంకుగా, క్లియరింగ్ హౌస్‌గా వ్యవహరించింది. 1935లో



BRAOU

రిజర్వు బ్యాంకును స్థాపించిన తరువాత ఇంపీరియల్ బ్యాంకు హోదాలోనూ పని తీరులోనూ మార్పు వచ్చినప్పటికీ, రిజర్వు బ్యాంకుకు శాఖలు లేనందున దాని ప్రతినిధిగా వ్యవహరించే ప్రతిష్ఠను కోల్పోలేదు.

ఇంపీరియల్ బ్యాంకును జాతీయం చేయాలని ప్రభుత్వం 1947 లోనే ఆలోచించింది. గ్రామీణ బ్యాంకింగ్ విచారణ కమిటీ ఇంపీరియల్ బ్యాంకును జాతీయం చేయడానికి వ్యతిరేకతను వ్యక్తం చేసింది. బ్యాంకు మీద నియంత్రణకు సంబంధించి కొన్ని చర్యలను ప్రతిపాదించింది. అయితే డిసెంబర్ 20, 1954న ప్రభుత్వం ఇంపీరియల్ బ్యాంకును జాతీయ చేయాలనే చారిత్రకమైన నిర్ణయాన్ని తీసుకొన్నది. అఖిల భారత గ్రామీణ పరపతి సర్వేకి సంబంధించి రిజర్వు బ్యాంకు నియమించిన కమిటీ సిఫార్సు ప్రాతిపదికగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. కమిటీ చేసిన సిఫార్సులలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు ముఖ్యమైన సిఫార్సు. ఈ స్టేట్ బ్యాంకు ఎట్లా ఉండాలనే విషయానికి సంబంధించి కూడా కమిటీ కొన్ని సూచనలు చేసింది. సహకార బ్యాంకులు, ఇంకా ఇతర బ్యాంకులకు సొమ్ము పంపకపు సదుపాయాలను విస్తృతంగా విస్తరించడం ద్వారా బ్యాంకింగ్ అభివృద్ధిని ప్రోత్సహించడానికి దేశం మొత్తంమీద శాఖల వ్యాప్తికి సంబంధించిన సార్థకమైన యంత్రాంగంతో స్టేట్ బ్యాంకు ఉండాలి. సౌష్ఠవమైన వ్యాపార సూత్రం నుంచి వేరు పడకుండా ప్రభుత్వం అవలంబిస్తున్న జాతీయ విధానాలతో సార్థకమైన పొందిక విధానాన్ని అనుసరిస్తున్న దృఢమైన, సమైక్యమైన ప్రభుత్వ భాగస్వామ్యం గల వాణిజ్య బ్యాంకింగ్ సంస్థగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. కమిటీ చేసిన ఈ సిఫార్సును ప్రభుత్వం అంగీకరించింది. ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను జాతీయ చేయడం ద్వారా జూలై 1, 1955న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్థాపించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (అనుబంధ బ్యాంకుల) చట్టం సెప్టెంబర్ 1959లో ఆమోదించబడింది. కాలక్రమంలో 8 ప్రధాన స్టేట్ అసోసియేటెడ్ బ్యాంకులు, ప్రధాన బ్యాంకు లేదా దాని అనుబంధ బ్యాంకులతో విలీనమైనాయి. అవి: బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర, బ్యాంక్ ఆఫ్ పాటియాలా, బ్యాంక్ ఆఫ్ బికనీర్, బ్యాంక్ ఆఫ్ జైపూర్, బ్యాంక్ ఆఫ్ రాజస్థాన్, బ్యాంక్ ఆఫ్ ఇండోర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ మైసూర్, హైదరాబాద్ స్టేట్ బ్యాంకు, ట్రివాన్కూర్ బ్యాంకు.

## 19.3 లక్ష్యాలు, విధులు

భారతీయ స్టేట్ బ్యాంకు ముఖ్యమైన లక్ష్యాలను, విధులను కింద వివరించడమైనది.

### లక్ష్యాలు

దేశం మొత్తం మీద శాఖలను విస్తృతంగా స్థాపించడం ద్వారా బ్యాంకింగ్ సౌకర్యాలను వ్యాపింపజేయడం అనేది ఇంపీరియల్ బ్యాంకు జాతీయాకరణలో ప్రధాన లక్ష్యం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్ట ప్రకారం, బ్యాంకు ప్రారంభించిన నాటి నుంచి మొదటి ఐదు సంవత్సరాల కాలంలో గానీ బ్యాంకు అనుమతితో దానికి మించిన కాలంలో గానీ బ్యాంకు సౌకర్యాలు లేని ప్రాంతాలలో 400 కొత్త శాఖలను తెరవడం బ్యాంకుకు శాసనబద్ధ బాధ్యత. ఈ విస్తరణ వెనక ఉన్న ఉద్దేశం ఏమంటే దేశంలో బ్యాంకు సౌకర్యాలు లేని ప్రాంతాలకు సేవ చేయడమే. ఈ సందర్భంలో బ్యాంకు ఒక ప్రత్యేక నిధిని సృష్టించింది. దీన్ని "సంఘటిత అభివృద్ధి నిధి" అని అంటారు. రిజర్వు బ్యాంకుకు బాకీ ఉన్న డివిడెండ్లతోను, రిజర్వు బ్యాంకు కేంద్ర ప్రభుత్వ విరాళాలతోను ఈ నిధిని సృష్టించడం జరిగింది. రిజర్వు బ్యాంకుతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వ అనుమతికి లోబడి, కొత్త కొత్త శాఖలను తెరవడంలో ఎదురయ్యే నష్టాలను భరించడానికి ఈ నిధి నుంచి ద్రవ్యాన్ని ఉపయోగించవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కార్యకలాపాలను, బోర్డుతోను ప్రభుత్వ ఆర్థిక విధానాలతోను అనుబద్ధంగా నిర్వహించాలని అపేక్షించడం జరిగింది. వ్యవసాయిక విత్తాన్ని పెంచడం, వ్యావసాయిక విత్తానికి సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతి వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడం బ్యాంకుకు చెందిన మరొక ముఖ్యమైన లక్ష్యం. అంతేగాకుండా బ్యాంకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడంలోను, వారికి సహకారసూత్రాలకు సంబంధించి విజ్ఞానాన్ని కలిగించడంలోను ప్రత్యేక సౌకర్యాలను సమకూర్చడానికి బ్యాంకు ఉద్దేశింపబడింది.

రిజర్వుబాంకు పరపతి విధానాలలోను, ద్రవ్యమార్కెట్‌లో పెరిగే ద్రవ్య అసమతౌల్యాన్ని అరికట్టడంలోను స్టేట్‌బాంకు సహాయాన్ని అపేక్షించడం జరిగింది.

విధులు

బాంకుచట్టం, సెక్షన్ 33లో బాంకు విధులను నిర్దేశించడం జరిగింది. బాంకు విధుల్లో ముఖ్యమైన విధులు:

i) స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా రిజర్వు బాంకుకు ఏజెంటుగా వ్యవహరిస్తుంది. భారత ప్రభుత్వం తరఫున చెల్లింపులు, వసూళ్ళు, బులియన్, సెక్యూరిటీల వ్యవహారాలను చూడడానికి కాలానుగుణంగా రిజర్వు బాంకు అప్పగించే ఇతర వ్యాపారాన్ని నిర్వహించడం. రిజర్వు బాంకు బాంకింగ్ విభాగపు శాఖ లేకుండా స్టేట్ బాంకు శాఖ ఉన్న భారతదేశంలోని అన్ని ప్రదేశాల్లో ఇది రిజర్వు బాంకుకు ఏజెంటుగా వ్యవహరిస్తుంది.

ii) ద్రవ్యాన్ని అడ్వాన్సులు, ఋణాలు ఇవ్వడం, స్టాకులు, వస్తువులు, వాటాలు, డిబెంచర్ల సెక్యూరిటీ మీద నగదు పరపతులను తెరవడం.

iii) అడ్వాన్సులు, ఋణాలకు లేదా పరపతులకు సెక్యూరిటీగా స్టేట్ బాంకు దగ్గర డిపాజిట్ చేసిన, కుదువబెట్టిన, తాకట్టు పెట్టిన, బాంకుకు అప్పగించిన ప్రామిసరీ నోట్లు, డిబెంచర్లు, స్టాక్ రసీదులు, బాండ్లు, స్టాకులు, వాటాలు, వస్తువుల సెక్యూరిటీలు, ఆస్తి దస్తావేజులు లేదా స్టేట్ బాంకు దగ్గర నిలచిపోయినవి లేదా అడ్వాన్సు పరపతి, బాంకు పరపతి క్లెయిమ్‌ల సందర్భంలో బాంకుకు హక్కు సంక్రమించిన వాటిని, సరైన సమయంలో విమోచనం చేయని ఆస్తులను అమ్మడం, అమ్మకపు మొత్తాలను వసూలు చేయడం.

iv) వినిమయ బిల్లులను, ఇతర నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్లను వ్రాయడం, అంగీకరించడం, డిస్కౌంట్ చేయడం, కొనడం, అమ్మడం.

v) స్టేట్ బాంకు నిధులను సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం. అవసరమేర్పడినప్పుడు వాటిని ద్రవ్యంలోకి మార్చడం.

vi) తన సొంత కార్యాలయాల్లో చెల్లించదగిన డిమాండ్ డ్రాఫ్టులను జారీ చేయడం, టెలిగ్రాఫిక్ బదిలీలు ఇతర రకాల సొమ్ము పంపకాలను అంగీకరించడం. డ్రాఫ్టులను, టెలిగ్రాఫిక్ బదిలీలను, ఇతర రకాల సొమ్ము పంపకాలను కొనడం. బేరర్ డిమాండ్ మీద పరపతి పత్రాలను తయారు చేయడం, జారీ చేయడం, చలామణీ చేయడం.

vii) వెండి, బంగారాలను కొనడం, అమ్మడం.

viii) డిపాజిట్లను స్వీకరించడం, నగదు ఖాతాలను ఉంచడం.

ix) డిపాజిట్ల మీద లేదా సంరక్షణకు అన్ని రకాల బాండ్లను, పత్రాలను, ఆస్తి హక్కులను లేదా విలువైన వస్తువులను స్వీకరించడం.

x) స్టేట్ బాంకు క్లెయిమ్‌లను సంతృప్తి పరచడంలో దాని ఆధీనంలోకి వచ్చిన స్థిర, చరాస్తులలో దేనినైనా అమ్మడం, వసూలు చేయడం, ఏదైనా ఒక ఋణం లేదా అడ్వాన్సుకు స్టేట్ బాంకుకు సెక్యూరిటీగా వున్న ఏ ఆస్తి పట్ల అయినా హక్కు లేదా ఆసక్తి ఉండడం.

xi) అమల్లో ఉన్న ఏదైనా చట్టంకింద నమోదైన ఏదైనా ఒక సహకార బాంకు ఏజెంటుగా పని చేయడం.

xii) పైన పేర్కొన్న క్లాజు (5) ప్రకారం స్టేట్ బాంకుకు పెట్టుబడి పెట్టడానికి అధికారం ఉన్న స్టాకులు, వాటాలు, డిబెంచర్లు లేదా ఇతర సెక్యూరిటీల జారీలలో చందా పూచీ ఉండడం

xiii) కమీషన్ మీద ధన ఏజెన్సీ వ్యాపారాన్ని వ్యవహరించడం.

xiv) ఏదైనా ఒక ప్రయోజనం కోసం నిర్వహణకర్త, ట్రస్టీ లేదా ఇంకో విధంగా ఇతరులతో కలిసి ఉమ్మడిగా గానీ ఒంటరిగా గానీ వ్యవహరించడం



BRAOU

xv) భారతదేశం వెలుపల చెల్లించదగిన వరపతి సహాయ పత్రాలను, వినిమయ బిల్లులను రాయడం.

xvi) ఋతుమూలిక వ్యవసాయిక కార్యకలాపాలకు ఆర్థిక సహాయాన్నందించడానికి సంబంధించిన బిల్లుల విషయంలో 15 నెలలకు మించని లేదా ఇతర సందర్భాల్లో 6 నెలలకు మించని ఏదైనా గడువులో భారతదేశం వెలుపల చెల్లించదగిన వినిమయ బిల్లులను కొనడం.

xvii) స్టేట్ బ్యాంకు వ్యాపారం నిమిత్తం ద్రవ్యాన్ని అప్పుగా తీసుకోవడం. ద్రవ్యానికి సెక్యూరిటీ ఇవ్వడం, ఆస్తుల రూపంలో లేదా ఇతర రూపంలో తాకట్టు పెట్టిన అప్పు తీసుకోవడం.

xviii) రూపాయి వాటా మూలధనం ఉన్న ఏదైనా ఒక కంపెనీకి లేదా అమల్లో ఉన్న చట్టం కింద నమోదైన ఏదైనా సహకార సంఘానికి, కంపెనీ లేదా సంఘం పరిసమాప్తిని నివారించడానికి లేదా అట్లాంటి కంపెనీ లేదా సంఘం పరిసమాప్తి చెందినప్పుడు అట్లాంటి పరిసమాప్తిని సులభతరం చేయడానికి అట్లాంటి కంపెనీ లేదా సంఘం ఆస్తుల సెక్యూరిటీ మీద ఏ కాలానికైనా ద్రవ్యాన్ని అప్పుగా ఇవ్వడం లేదా దానికి అనుకూలంగా నగదు వరపతిని తెరవడం.

xix) రిజర్వు బ్యాంకు అనుమతితో ఏ బ్యాంకింగ్ కంపెనీలోని వాటాలకైనా చందా కట్టడం, వాటిని కొనడం, స్వాధీనం చేసుకోవడం, అట్టి పెట్టుకోవడం, అమ్మడం, అట్లాంటి బ్యాంకింగ్ వ్యవస్థలను స్టేట్ బ్యాంకు సహాయుక్త సంస్థలుగా గానీ ఇంకో పద్ధతిలో గానీ ఏర్పరచడం, నిర్వహించడం.

xx) అవసరమైతే సెక్షన్ (8)లో సూచించిన పెన్షన్ నిధులకు కాలానుగుణంగా నిబ్బడి సౌకర్యం కల్పించడం.

xxi) రిజర్వు బ్యాంకుతో సంప్రదించి, కేంద్ర బోర్డు సిఫార్సుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వంతో ఏ రకమైన వ్యాపారం చేయడానికైనా అధికారం ఉండడం.

xxii) ఈ చట్టం లేదా అప్పటికి అమల్లో ఉన్న ఏ ఇతర శాసనం ద్వారా అయినా స్టేట్ బ్యాంకుకు అప్పగించిన లేదా ఆపేక్షించిన విధులను నిర్వహించడం.

xxiii) సాధారణంగా విదేశీ వినిమయ వ్యాపారాన్ని కూడా కలుపుకొని వివిధ రకాల వ్యాపార వ్యవహారాలకు యాదృచ్ఛికమైన లేదా సహాయకమైన అన్ని విషయాలను ఇందులో పేర్కొన్నట్లు చేయడం.

**అవగాహన ప్రశ్న – 1:**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యాలను పేర్కొనండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 19.4 బ్యాంకు ప్రగతి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపన సందర్భంలో దానిపై రెండు బాధ్యతలను ఉంచడం జరిగింది. మొదటిది, లాభార్జన ధ్యేయంగాగల వాణిజ్య బ్యాంకు నుంచి దేశ ప్రయోజనాలకు సేవ చేసే వాస్తవమైన జాతీయ సంస్థగా రూపొందడానికి స్టేట్ బ్యాంకు కృషి చేయాలి. రెండోది, సాధారణంగా వాణిజ్య బ్యాంకుల



BRAOU

వ్యాపారంలో లేనటువంటి అభివృద్ధిపరమైన కార్యకలాపాలను చేపట్టాలి. స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా, దాని స్థాపన నాటి నుంచి 29 సంవత్సరాల కాలంలో ఆర్థిక వ్యవస్థలోని విభిన్న రంగాల్లో ప్రశంసనీయమైన ప్రగతిని సాధించింది. మొత్తంమీద దేశం పట్ల బాంకు ధోరణిలోను, దృక్పథంలోను చెప్పుకోదగిన మార్పు ఏర్పడింది. మొత్తం బాంకింగ్ పరిశ్రమలో ఇది అగ్రగామి అయింది. దేశ సామాజిక, ఆర్థిక ధ్యేయాల సాధనకు కృషి చేయడంలో దేశంలోని ఇతర వాణిజ్య బాంకులన్నిటికీ నమూనా బాంకుగా కూడా ఈ బాంకు అభివృద్ధి చెందింది. స్టేట్ బాంకు ప్రధానమైన కార్య సాధనలను శాఖల విస్తరణ, డిపాజిట్ సమీకరణలలోను, వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు మొదలైన ప్రాధాన్య రంగాలలోను, ఎగుమతి విత్తం, వ్యాపారి బాంకింగ్ విభాగం స్థాపన, వినూత్న బాంకింగ్ మొదలైన వాటిలో సంక్షిప్తంగా వివరించడం జరిగింది.

### i) శాఖల విస్తరణ

బాంకు స్థాపన రోజుల్లో, స్థాపన జరిగిన 5 సంవత్సరాలలోపల 400 శాఖలను తెరవడమనేది ముఖ్య లక్ష్యం. బాంకు సకాలంలో ఈ లక్ష్యాన్ని సాధించింది. అప్పటి నుంచి ఇది గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణ, బాంకులు అభివృద్ధి చెందని ప్రాంతాల్లో తన కార్యాలయాలను ప్రారంభిస్తూ వచ్చింది. 1955 జూన్ చివరికి భారతదేశంలో ఈ బాంకు శాఖలు 466 ఉండేవి. 1974 నాటికి ఈ సంఖ్య 3,072కు పెరిగింది. 1983 జూన్ చివరికి ఈ సంఖ్య ఇంకా పెరిగి 6,434కు చేరింది. అనుబంధ బాంకులకు చెందిన మొత్తం శాఖల సంఖ్య 1983 జూన్ చివరికి 3,057.

### ii) డిపాజిట్ సమీకరణ

స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా సమీకరణకు సంబంధించిన వివిధ వినూత్న పథకాలను రూపొందించింది. అంతేగాకుండా బాంకుకు సంబంధించిన విస్తృతమైన శాఖల సముదాయం, బాంకు డిపాజిట్ సమీకరణను వేగవంతం చేయడానికి సమీకృత ప్రయోజనాన్ని సమకూర్చింది. 1955 జూన్‌లో బాంకు సమిష్టి డిపాజిట్లు రూ. 188 కోట్లుగా ఉండేవి. ఈ మొత్తం 1973 చివరికి రూ. 2,237 కోట్లకు వృద్ధి చెందింది. ఈ డిపాజిట్లలో ప్రధానమైన మొత్తాన్ని గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాల నుంచి సమీకరించడం జరిగింది. ఈ డిపాజిట్లు ఇంకా పెరిగి 1983 అక్టోబర్ చివరికి రూ. 13,541 కోట్లకు చేరుకొన్నాయి. ఈ మొత్తంలో కాల పరిమితి డిపాజిట్ల మొత్తం రూ. 10,799 కోట్లు. దీన్ని బట్టి బాంకు మొత్తం డిపాజిట్లలో కాల పరిమితి డిపాజిట్లు (TermDeposits) ప్రధానంగా రూపొందినాయని స్పష్టమవుతున్నది. 1983 అక్టోబర్ చివరికి అనుబంధ బాంకుల సమిష్టి డిపాజిట్లు రూ. 3,452 కోట్ల దగ్గర ఉన్నాయి.

BRAOU

### iii) అడ్వాన్సులు

1955 చివరికి బాంకు మొత్తం అడ్వాన్సులు రూ. 99 కోట్లుగా ఉండేవి. 1973 డిసెంబర్ చివరికి ఈ అడ్వాన్సులు రూ. 1,582 కోట్లకు వృద్ధి పొందినాయి. షెడ్యూల్డ్ వాణిజ్య బాంకులన్నింటి పరపతి మొత్తంలో బాంకు వాటా 1973 చివరికి 23 శాతంగా ఉంది. 1983 నవంబర్ చివరికి మొత్తం అడ్వాన్సులు (ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడిని వదిలి) రూ. 11,825 కోట్లకు పెరిగినాయి. 1983 నవంబర్ చివరికి అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బాంకుల మొత్తం అడ్వాన్సులలో, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బాంకులకు సంబంధించిన అడ్వాన్సుల వాటా 31.84 శాతంగా ఉంది.

వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు, మధ్య తరహా, భారీ పరిశ్రమలు, సమాజంలోని బలహీన వర్గాలు మొదలైన వాటికి స్వల్పకాలిక, మధ్యకాలిక ఆర్థిక సహాయాన్ని ప్రధానమైన ఆర్థిక సంస్థగా బాంకు ఉంటున్నది. సాధారణంగా వాణిజ్య బాంకులు మధ్యకాలిక పెట్టుబడులను అందించవు. అయితే స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా పరిశ్రమలకు మధ్యకాలిక విత్తాన్ని సమకూర్చడానికి అనుమతించబడింది. బాంకు ఆర్థిక సహాయం చేసిన పరిశ్రమలలో ఇనుము, ఉక్కు, ఇంజనీరింగ్, రసాయనిక ఎరువులు, రసాయనాలు వంటి కొన్ని పరిశ్రమలకు పెద్ద మొత్తంలో పరపతిని మంజూరు చేయడం జరిగింది.

యుక్తమైన షరతులతో విభజన మీద ఋణాలు మంజూరయ్యాయి. 1983 జూన్ చివరికి ఈ పథకం కింద లాభం పొందిన మొత్తం వ్యక్తుల సంఖ్య [illegible] లక్షలు.

### iii) వ్యాపారి బ్యాంకింగ్ విభాగం

స్టేట్ బ్యాంకు 1972లో వ్యాపారి బ్యాంకింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి, అదే సంవత్సరం జూన్‌లో ఈ విభాగాన్ని సక్రమంగా క్రమబద్ధం చేసింది. ఈ విభాగం వ్యాపారులకు సేవ చేయడంతో పాటు మొట్టమొదటిసారి పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయాలనుకొంటున్న, మూలధన మార్కెట్లో ప్రవేశించాలనుకొంటున్న చిన్న, మధ్య తరహా వ్యవస్థాపకులకు సహాయపడుతుంది. ఆర్థిక ప్రణాళిక, మూలధన నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం ప్రభుత్వ జారీ మొదలైన వాటికి సంబంధించి ఎట్లా ఏర్పాటు చేసుకోవాలో [illegible] సాంకేతిక నిపుణులకు కొత్త కొత్త వ్యవస్థాపకులకు ఈ విభాగం సహాయపడుతుంది.

### iv) వినూత్న బ్యాంకింగ్

బ్యాంకులు ఇతర సంస్థలలాగే మారుతున్న సమాజ అవసరాలకు ప్రభావాన్వితంగా ప్రతిస్పందించడానికి గట్టిగా ప్రయత్నించాలి. ఇటీవలి సంవత్సరాలలో స్టేట్ బ్యాంకు సామాజిక ప్రతిస్పందన కోసం వ్యవస్థ లోపల సక్రమమైన వాతావరణాన్ని సృష్టించడానికి చర్యలను ప్రవేశపెట్టింది. ఈ చర్యల ఉద్దేశాలివి. (i) బ్యాంకు ఉద్యోగులలో సమాజం పట్ల తగిన సానుభూతి అవగాహనలను పెంపొందించడం, (ii) స్థానిక వ్యవస్థలలో నిర్వాహక యూనిట్లను అభివృద్ధి పరచడానికి సిబ్బందిని ప్రోత్సహించడం, (iii) సమాజ వ్యవహారాలలో అధికంగా రాజకీయ ప్రమేయాన్ని కల్పించడం కోసం ఉద్యోగులను ప్రోద్బలం చేయడం, సమర్థించడం.

ఈ విధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నో వినూత్న పథకాలను చేపట్టింది. దేశంలోని సభ్యుల సామాజిక ఆర్థిక శ్రేయస్సు దృష్టితో ఈ కృషిని కొనసాగిస్తూ ఉన్నది.

BRAOU

## 10.5 సారాంశం

భారతీయ ఇంపీరియల్ బ్యాంకును జాతీయం చేసి 1955వ సంవత్సరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్థాపించారు. ఇది భారతీయ రిజర్వు బ్యాంకుకు ఏజెంటుగా పని చేస్తూ ఇతర వాణిజ్య బ్యాంకింగ్ విధులను కూడా నిర్వహిస్తుంది. ఈ సాధారణ విధులే కాకుండా, ఇది వాటాలు, డిబెంచర్లు లేదా ఇతర సెక్యూరిటీల జారీకి చందాపూచీనివ్వడం, భారతీయ రిజర్వు బ్యాంకు అనుమతితో ఏదైనా బ్యాంకింగ్ కంపెనీల వాటాలకు చందా కట్టడం, పొందడం, అమ్మడం చేస్తుంది. ఈ విధంగా ఇది ఎన్నో రకాల విధులను నిర్వర్తిస్తుంది. ఈ బ్యాంకు స్థాపనలోని ముఖ్య ఉద్దేశాలు దేశంలో శాఖలను విస్తృతంగా స్థాపించి బ్యాంకింగ్ సౌకర్యాలను దేశ నలుమూలల వ్యాపింపజేయడం, ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికలకనుగుణంగా కార్యక్రమాలను కొనసాగించడం.

ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ఈ బ్యాంకు గణనీయమైన ప్రగతిని సాధించింది. బ్యాంకు సాధించిన విజయాలలో అనేక అంశాలు చేరియున్నవి. అవి: శాఖల విస్తరణ, డిపాజిట్‌ల సమీకరణ, వ్యవసాయ, చిన్న తరహా పరిశ్రమలు, ఎగుమతులు, మొదలైన ప్రాధాన్యతా రంగాలకు విత్త సహాయం, మొదలైనవి. అంతేకాకుండా వ్యాపారి బ్యాంకింగ్‌ను చేపట్టడం, బ్యాంకింగ్ రంగంలో నవకల్పన పథకాలను ప్రవేశపెట్టడం లాంటి పనులను కూడా చేపట్టింది.

## 10.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్య లక్ష్యాలు:

i) దేశంలోని బ్యాంకు సౌకర్యాలు లేని ప్రాంతాల్లో శాఖల విస్తరణ ద్వారా ఆ సౌకర్యాలను వ్యాపింపజేయడం.

ii) ప్రభుత్వ ఆర్థిక విధానాలకు అనుగుణంగా కార్యకలాపాలను నిర్వహించడం

### ix) గ్రామీణ దత్తత పథకం

గ్రామీణ దత్తత పథకాన్ని స్టేట్ బాంకు రూపొందించింది. ఈ పథకాన్ని ప్రధానంగా గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాలలో అమలు చేసినారు. ఈ పథకం ప్రకారం ఒక శాఖ కొన్ని గ్రామాలను దత్తత తీసుకొంటుంది. ఆ గ్రామాల్లోని రైతుల వివిధ ఋణావసరాలను తీర్చడానికి రైతులకు సంబంధించిన సాంద్ర, సమైక్య ఫైనాన్సింగ్ కోసం ఈ దత్తత జరుగుతుంది. దత్తత అయిన గ్రామాల్లోని అన్ని గ్రామాలు, వాటి పరిమాణం, అపేక్షిస్తున్న ఋణస్వభావం, ఋణం పరిమాణం వీటితో సంబంధం లేకుండా ఆర్థిక సహాయం పొందాలని భావించడం జరుగుతుంది. స్వయంభరణ శక్తి లేని వ్యవసాయదారుల విషయంలో గ్రూప్ గారంటీ పథకాన్ని నెలకొల్పడం జరిగింది. సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచడం కోసం అనుబంధ కార్యకలాపాలకు కూడా బాంకు ఆర్థిక సహాయాన్నందిస్తూ ఉన్నది.

### x) ప్రాథమిక వ్యావసాయిక పరపతి సంఘాల ఆర్థిక సహాయం

బాంకు వ్యవసాయదారులకు ప్రత్యక్షంగా ఆర్థిక సహాయాన్నందించడంతో పాటు ప్రాథమిక పరపతి సంఘాల ద్వారా పరోక్షంగా కూడా ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తుంది.

### xi) భూమి తనఖా బాంకులకు ఆర్థిక సహాయం

భూమి తనఖా బాంకులకు బాంకు ఆర్థిక సహాయం మూడు రకాలుగా ఉంటుంది. 1. కేంద్ర భూమి తనఖా బాంకులు జారీ చేసిన డిబెంచర్లకు చందా కట్టడం. 2. అట్లాంటి డిబెంచర్ల సెక్యూరిటీ మీద అడ్వాన్సులు మంజూరు చేయడం. 3. ప్రభుత్వ గారంటీల మీద కేంద్ర భూమి తనఖా బాంకులకు తాత్కాలిక ఆర్థిక వసతిని ఏర్పాటు చేయడం.

### xii) లఘు వ్యాపార విత్తం

పంపిణీ, రవాణా మొదలైనటువంటి ఇతర ఆర్థిక కార్యకలాపాల్లో పాలొగంటున్న చిన్న చిన్న వ్యక్తుల పరపతి అవసరాలను తీర్చడానికి బాంకు కొన్ని విధానాలను రూపొందించింది. 1973 చివరికి చిన్న తరహా వ్యాపారస్తులకు బాంకు సముదాయం అందించిన ఆర్థిక సహాయం రూ. 32 కోట్లు. ఈ మొత్తం 1983 జూన్ చివరికి రూ. 630 కోట్లకు వృద్ధి పొందింది.

### xiii) ఉపాధి ప్రధానమైన ఋణం

ఉపాధి కల్పన దృష్ట్యా ఋణ పథకాన్ని రూపొందించడంలో బాంకు మొట్టమొదటిది. సాంకేతికంగా అర్హత ఉన్న వ్యక్తులు లేదా అనుభవం ఉన్న వ్యక్తులు చిన్న తరహా పరిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక సహాయాన్నందించడం ఈ పథకం లక్ష్యం. ఇదే విధమైన పథకాన్ని వ్యవసాయ పట్టభద్రులకు కూడా వర్తింపజేయడం జరిగింది. ఉపాధి అవకాశాలను సృష్టించే దృష్టిలో 1971లో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. డాక్టర్లకు, దంత వైద్యులకు, ఇంజనీర్లు, పట్టభద్రులకు కొత్త పథకాలను కల్పించడంతో పాటు వ్యవస్థాపక పథకం, వ్యవసాయ పట్టభద్రుల పథకం, ఆగ్రో-సర్వీస్ కేంద్రాలకు సంబంధించిన పథకం వంటి పథకాలను అమలు పరచడం జరిగింది. ప్రాథమికంగా స్వయం ఉపాధి మీద ప్రత్యేక దృష్టిని ఉంచడం జరిగింది. కాల్రక్రమంగా పాక్షిక, అల్ప ఉపాధి విస్తరణ, తొలగింపుల కారణాల వల్ల స్వయం ఉపాధి, అదనపు ఉపాధిని కల్పించడానికి విధానాన్ని సవరించడం జరిగింది.

### xiv) భేదాత్మక వడ్డీ రేటు పథకం

ఈ పథకాన్ని 1972 ఆగస్టులో ప్రారంభించడం జరిగింది. ఈ పథకం కింద బాంకు అడ్వాన్సులు 1973 డిసెంబర్ చివరికి రూ. 3.9 కోట్లు ఉండగా, ఈ మొత్తం 1983 జూన్‌కు రూ. 124 కోట్లకు పెరిగింది. లాభకరమైన ఆర్థిక కార్యకలాపాలను సృష్టించడంలో ఈ పథకం మంచి ఫలితాలనిచ్చింది. ఈ పథకం కింద

iii) వ్యవసాయిక విత్తాన్ని [illegible]

iv) రిజర్వు బ్యాంకు తన పరపతి విధానాలను అమలు చేయడంలో సహాయం చేయడం.

## 19.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్థాపించిన నాటి నుంచి అది సాధించిన ప్రగతిని వివరించండి.
2. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్యమైన లక్ష్యాలను, విధులను వివరించండి.

### బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:

1. ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయాకరణకు సంబంధించిన కారణాలను వివరించండి.
2. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనను వివరించండి.
3. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యాలను వివరించండి.
4. వ్యవసాయిక విత్తంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సాధించిన ప్రగతిని వివరించండి.
5. గ్రామీణ దత్తత పథకం అంటే ఏమిటి?
6. చిన్న తరహా పరిశ్రమలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సహాయాన్ని తెల్పండి.

## 19.8 సిఫారసు చేసిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. Joshi N.C. | : | Modern Banking |
| 2. Panandekar S.G. | : | Banking of India |
| 3. R.B.I. | : | Report of Currency and Banking |
| 4. State Bank of India | : | Annual Reports |

## 19.9 పదకోశం

| | | |
|---|---|---|
| లీడ్ బ్యాంకు పథకం | : | ఈ పథకం ప్రకారం ప్రతిబ్యాంకు దానికి కేటాయించిన జిల్లాలో ఉండే ఇతర బ్యాంకులకు, ఆర్థిక సంస్థలకు ఆర్థిక నాయకత్వం వహించాల్సి ఉంటుంది. |
| గ్రామీణ దత్తత పథకం | : | ఈ పథకం కింద ఒక బ్యాంకు శాఖ రైతులకు సంబంధించిన సాంద్ర సమైక్య ఫైనాన్సింగ్ కోసం కొన్ని గ్రామాలను దత్తత తీసుకుంటుంది. |

BRAOU

# భాగం–20: భారత దేశంలో వినిమయ బాంకులు

విషయక్రమం


20.0 ఉద్దేశాలు
20.1 పరిచయం
20.2 వినిమయ బాంకుల విధులు
20.3 వినిమయ బాంకుల మీద ఫిర్యాదులు
20.4 అభివృద్ధికి సూచనలు
20.5 భారతీయ ఎగుమతి-దిగుమతి బాంకు
20.6 సారాంశం
20.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
20.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
20.9 సిఫారసు చేసిన- పుస్తకాలు
20.10 పదకోశం


## 20.0 ఉద్దేశాలు

భారత దేశంలో వినిమయ బాంకుల పనితీరు, వాటిని మెరుగు పరచడానికి చేసిన సూచనలను వివరించడం ఈ భాగం ఉద్దేశం.

దీనిని పూర్తి చేసిన తర్వాత, మీరు:

- వినిమయ బాంకుల విధులను వివరించగలగాలి;
- వినిమయ బాంకుల మీద ఉన్న విమర్శను చర్చించగలగాలి;
- వినిమయ బాంకుల పని తీరును మెరుగుపరచడానికి చేసిన సూచనలను పేర్కొనగలగాలి;
- భారతీయ ఎగుమతి-దిగుమతి బాంకును గూర్చి వివరించగలగాలి.

BRAOU

## 20.1 పరిచయం

వినిమయ బాంకులు విదేశీ వర్తకానికి ఆర్థిక సహాయం అందించే బాంకులు. ఈ బాంకుల ప్రధాన కార్యాలయాలు భారతదేశానికి వెలుపల, అంటే విదేశాల్లో స్థాపితమై ఉంటాయి. భారతీయ ద్రవ్య మార్కెట్‌లో ఈ బాంకులకు ప్రముఖమైన స్థానమున్నది. 1980 చివరి వరకు భారతదేశంలో 13 వినిమయ బాంకులున్నాయి. అవి: అల్గెమెనె బాంకు అఫ్ నెదర్లాండ్, బాంక్ ఆఫ్ అమెరికా, బాంక్ ఆఫ్ టోక్యో, బాంక్ అఫ్ నేషనల్ డి పారిస్, బ్రిటిష్ బాంక్ ఆఫ్ ది మిడిల్ ఈస్ట్, చార్టర్డు బాంకు, ఫస్ట్ సిటీ నేషనల్ బాంకు, గ్రిండ్‌లేస్ బాంకు, హాంకాంగ్ బాంకు, మిట్‌సూయ్ బాంకు, సోనాలి బాంకు, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ ఇంటర్నేషనల్ బాంకింగ్ కార్పొరేషన్, ది ఎమిరేట్స్ కమర్షియల్ బాంకు. ఈ బాంకులకు భారతదేశంలో 130 శాఖలున్నాయి. 1976 చివరికి భారతదేశంలో ఈ బాంకుల డిపాజిట్లు రూ. 900 కోట్ల వరకు ఉన్నాయి. ఈ బాంకులు అడ్వాన్సు చేసిన పరపతి రూ. 750 కోట్ల మేరకు ఉన్నది. దీన్ని బట్టి మన విదేశీ వర్తకంలో ఎక్కువ భాగం ఈ విదేశీ బాంకుల మీద ఎక్కువగా ఆధారపడి ఉన్నదనే విషయం స్పష్టమవుతున్నది. రిజర్వు బాంకు సర్వే ప్రకారం, దాదాపు 80 శాతం విదేశీ వర్తకానికి వినిమయ బాంకులు ఆర్థిక సహాయం అందించినట్లు తెలుస్తున్నది.

### భారతీయ బాంకులు – విదేశీ వినిమయ వ్యాపారం

భారతదేశ విదేశ వర్తకంలో భారతీయ వాణిజ్య బాంకులు పెద్ద ఎత్తున పాల్గొనలేక పోయినాయి

అవి పరిమితంగా పాల్గొనడానికి గల కారణాలను కేంద్ర బ్యాంకింగ్ ఎంక్వైరీ కమిటీ కింది విధంగా పేర్కొన్నది.

i) విదేశాలలో స్థాపించిన, పెద్ద ఎత్తున మూలధన వనరులు కలిగి ఉన్నటువంటి పెద్ద విదేశీ బ్యాంకుల నుంచి ఎదుర్కొనే తీవ్రమైన పోటీ.

ii) లండన్‌లో, అట్లాంటి ఇతర ప్రధాన ఆర్థిక కేంద్రాలలో భారతీయ జాయింట్ స్టాక్ బ్యాంకుల శాఖలు సరిపోయినంత సంఖ్యలో లేకపోవడం.

iii) భారతీయ బ్యాంకులకు సమర్థవంతమైన సిబ్బంది లభించకపోవడం.

iv) భారతీయ ఆర్థిక వ్యవస్థకు ద్రవ్యత్వపు వనరుల కొరత, తగిన ద్రవ్య పరిస్థితులు లేకపోవడం.

ఈ భాగం భారతదేశంలో వినిమయ బ్యాంకుల విధులను, వాటి పని తీరు మీద ఉన్న విమర్శను, వాటి పరిస్థితిని మెరుగుపరచడానికి సూచనలను వివరిస్తుంది. చివరగా, భారతీయ ఎగుమతి-దిగుమతి బ్యాంకును గురించి కూడా వర్ణించడమైంది.

## 20.2 వినిమయ బ్యాంకుల విధులు

ఎగుమతి-దిగుమతి వ్యాపార లావాదేవీలకు సంబంధించి ఆర్థిక సహాయాన్ని అందజేయడం వినిమయ బ్యాంకుల ముఖ్య విధి. దీన్ని కింద వివరించడమైంది.

### i) ఎగుమతి లావాదేవీలు

భారతీయుడు, విదేశస్థుడికి (ఉదా: బ్రిటిష్ వ్యాపారికి) వస్తువులను అమ్మినప్పుడు సాధారణంగా భారతీయ ఎగుమతిదారు లండన్ బ్యాంకు ద్వారా తన ఖాతా తెరవాలని విదేశీ దిగుమతిదారు కోరతాడు. ఖాతా తెరిచినప్పుడు, ఏర్పాటు చేసిన లండన్ బ్యాంకుకు సంబంధించిన ఇండియా శాఖ లేదా కరస్పాండెంట్ బ్యాంకు భారతీయ ఎగుమతిదారుకు సూచిస్తుంది. అప్పుడు ఎగుమతిదారు వినిమయ బిల్లును రాస్తాడు. సాధారణంగా ఈ బిల్లును (దర్శనం తరువాత) 90 రోజులకు రాసి భారతదేశంలోని తన బ్యాంకర్ల దగ్గర దాన్ని బదలాయిస్తాడు. బదలాయింపు జరిగిన బ్యాంకు ఖాతా స్థాపించిన (తెరిచిన) బ్యాంకుకు పంపుతుంది. బిల్లు అంగీకారం కోసం సమర్పించబడుతుంది. సాధారణంగా అట్లాంటి బిల్లును కాల పరిపక్వత వచ్చే వరకు వినిమయ బ్యాంకు ఉంచుకోదు. సంబంధిత వినిమయ బ్యాంకుకు ఎండార్స్‌మెంటుతో లండన్ ద్రవ్య మార్కెట్‌లో ఆ బిల్లు డిస్కౌంట్ అవుతుంది.

### ii) దిగుమతి లావాదేవీలు

ఒక భారతీయుడు, విదేశం నుంచి వస్తువులను దిగుమతి చేసుకొన్నప్పుడు, బదలాయింపు చేస్తున్న బ్యాంకు D/A బిల్లు సందర్భంలో అంగీకారం కోసం లేదా D/P బిల్లు సందర్భంలో చెల్లింపుకు దిగుమతిదారుకు సమర్పించడం కోసం భారతదేశంలోని తన కార్యాలయానికి పంపుతుంది. D/A బిల్లుల విషయంలో, బిల్లులతో జతపరచి ఉన్న పత్రాలు అంగీకారం మీద అప్పగించబడతాయి. D/P బిల్లుల సందర్భంలో బిల్లు మొత్తాన్ని వెంటనే చెల్లిస్తే తప్ప పత్రాలను అప్పగించడం జరగదు. సాధారణంగా భారతదేశ ఎగుమతి వర్తకానికి D/A షరతుల మీద, దిగుమతి వర్తకానికి D/P షరతుల మీద వినిమయ బ్యాంకులు ఆర్థిక సహాయాన్నందిస్తున్నాయి.

### iii) విదేశ వర్తకానికి సంబంధించిన ఇతర ఆర్థిక కార్యకలాపాలు

ఎ) భారతీయ ఓడ రేవుల నుంచి విదేశీ ఓడ రేవులకు, విదేశీ ఓడ రేవుల నుంచి భారతీయ ఓడ రేవులకు వస్తువులను రవాణా చేయడానికి పెట్టుబడి పెట్టడం ద్వారా కూడా వినిమయ బ్యాంకులు విదేశ వర్తకానికి ఆర్థిక సహాయాన్నందిస్తాయి.

బి) ఓడ రేవుల నుంచి మారుమూల పట్టణాలకు, మారుమూల పట్టణాల నుంచి ఓడ రేవులకు వస్తువులను తరలించడానికి కూడా ఈ బ్యాంకులు ఆర్థిక సహాయాన్నందిస్తాయి.

**iv) వినిమయ బ్యాంకులు నిర్వహించే వాణిజ్య బ్యాంకింగ్ విధులు**

ఎ) అంతర్గత వర్తకం చేయడానికి వ్యాపారస్తులకు ఋణాలు, అడ్వాన్సులు ఇస్తాయి.

బి) తమ వ్యాపారస్తులకు వర్తక సమాచారాన్ని సమకూరుస్తాయి. రిఫరీలుగా కూడా వ్యవహరిస్తాయి.

సి) వినిమయ బ్యాంకులు, తమ వ్యాపారస్థులకు సంబంధించిన అన్ని రకాల హుండీలను, బిల్లులను డిస్కౌంటు చేస్తాయి.

డి) వ్యాపారస్థులకు ఏజెంట్లుగా వ్యవహరిస్తాయి.

ఇ) వినిమయ బ్యాంకు ఒక వాణిజ్య బ్యాంకుగా ప్రజల నుండి డిపాజిట్లను అంగీకరిస్తుంది.

ఎఫ్) వినిమయ బ్యాంకులు పారిశ్రామిక విత్తాన్ని కూడా సమకూరుస్తాయి.

---

**అవగాహన ప్రశ్న –1:**

---

వినిమయ బ్యాంకుల విధులను పేర్కొనండి.

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

## 20.3 వినిమయ బ్యాంకుల మీద ఫిర్యాదులు

దేశంలో వినిమయ బ్యాంకుల పని తీరును తీవ్రంగా విమర్శించడం జరిగింది. ఈ బ్యాంకుల మీద వచ్చిన ఫిర్యాదులను స్థూలంగా రెండు శీర్షికల కింద విభజించవచ్చు. 1. భారతీయ జాయింట్ స్టాక్ బ్యాంకులు చేసిన ఫిర్యాదులు 2. ఈ బ్యాంకులకు సంబంధించిన భారతీయ వ్యాపారులు చేసిన ఫిర్యాదులు.

1. భారతీయ జాయింట్ స్టాక్ బాంకుల ప్రకారం, విదేశీ ఆసక్తుల వల్ల నియంత్రింపబడుతున్న ఈ వినిమయ బాంకులు విదేశీ వర్తకాన్ని గుత్తాధిపత్యం చేయడం ద్వారా వాటితో అక్రమ పోటీలోకి ప్రవేశిస్తున్నాయి.

2. వినిమయ బాంకులు దేశంలోని ప్రముఖమైన పారిశ్రామిక కేంద్రాలలో శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా అంతర్గత వర్తక రంగంలోకి తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి.

3. భారతీయ బాంకులు చేసిన ఫిర్యాదులతో పాటుగా భారతీయ వ్యాపారులు లేవదీసిన ఫిర్యాదులు ఎన్నో ఉన్నాయి. వాళ్ళు చేస్తున్న విమర్శలలో కొన్నింటిని కింద పేర్కొనడం జరిగింది.

i) భారతీయ ఎగుమతి వర్తకాన్ని D/A బిల్లుల ద్వారాను, దిగుమతి వర్తకాన్ని D/P బిల్లుల ద్వారాను ఆర్థిక సహాయాన్నందించే భేదాత్మక ఆదరణ.

ii) భారతీయ సంస్థలు, విదేశీ సంస్థల మధ్య విదేశీ బాంకుల విచక్షణాత్మకమైన ఆదరణ. ఉదాహరణకు భారతీయ సంస్థలు, విదేశీ సంస్థల మధ్య ఆ బాంకులు విభిన్న మార్జిన్ రేట్లను, వడ్డీ రేట్లను అనుసరిస్తాయి.

4. భారతీయ సంస్థకు సదుపాయం కలిగించడానికి ముందు విదేశీ షిప్పింగ్ కంపెనీలకు, బీమా కంపెనీలకు వ్యాపారాన్ని ఇవ్వడానికి వినిమయ బాంకులు తరచుగా పట్టుబడతాయి.

5. వినిమయ బ్యాంకులు భారతదేశంలోని విదేశీ కంపెనీలకు విదేశీ వర్తక సమాచారాన్ని సమకూరుస్తాయి. భారతీయ యాజమాన్యంగల కంపెనీలకు అట్లాంటి సమాచారాన్ని సమకూర్చవు.

6. సిబ్బంది ఎంపికలో భారతీయులకు ప్రాముఖ్య[illegible]

7. విదేశీ వినిమయ బ్యాంకులు నష్టాలలో పడి[illegible] బ్యాంకుల ఆస్తుల మీద భారతీయ డిపాజిట్‌దారులకు క్లెయిమ్ ఉండదు.

8. వినిమయ బ్యాంకులు భారతీయుల మీద అధిక సంఖ్యలో ఆంక్షలు విధిస్తాయి. ఇట్లాంటి ఆంక్షలు విదేశస్థులపై విధించవు.

## 20.4 అభివృద్ధికి సూచనలు

వినిమయ బ్యాంకుల పని తీరు వల్ల కలిగిన విమర్శలు ఏమైనప్పటికీ భారతదేశ విదేశీ వర్తకాభివృద్ధికి అవి చేసిన ప్రత్యేక కృషిని మనం మర్చిపోకూడదు. ఈ దృష్టితో, వినిమయ బ్యాంకుల స్థాయిని పెంచడం కోసం కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఇందుకోసం రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కొన్ని ఆంక్షలను కూడా విధించింది.

1. భారతదేశ ఎగుమతి వర్తకాన్ని D/A బిల్లులతోను, దిగుమతి వర్తకాన్ని D/P బిల్లులతోను ఆర్థిక సహాయన్నందించే భేదాత్మక ఆదరణను తొలగించాలి.

2. స్థిరీకృతమైన పరపతి పత్రాన్ని తెరవడానికి భారతీయ సంస్థల నుంచి వినిమయ బ్యాంకులు అపేక్షిస్తున్న 10 నుంచి 15 శాతం (ఇది విదేశీ సంస్థలకు వర్తించదు) మార్జిన్ అవసరాన్ని ఎత్తివేయాలి.

3. అదే విధంగా, విదేశీ సంస్థలతో సమానంగా తక్కువ వడ్డీ రేటు సౌకర్యాన్ని భారతీయ సంస్థలకు కూడా వర్తింపజేయాలి.

4. భారతీయ కంపెనీలకు పరపతి ఇవ్వడానికి ముందు విదేశీ షిప్పింగ్ కార్పొరేషన్ మొదలైన వాటికి వ్యాపారాన్ని ఇవ్వాలని వినిమయ బ్యాంకులు పట్టు పట్టకూడదు.

5. వినిమయ బ్యాంకుల మీద రిజర్వు బ్యాంకు సార్థకమైన నియంత్రణ ఎక్కువగా ఉండాలి.

6. వినిమయ బ్యాంకులు దేశంలో తమ కార్యకలాపాలను నిర్వహించడానికి కొత్త శాఖలను తెరవడానికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి లైసెన్సులు పొందాలి.

7. రిజర్వు బ్యాంకు వినిమయ బ్యాంకులను కాలానుసారంగా తనిఖీ చేయాలి.

8. వినిమయ బ్యాంకులకు లైసెన్స్ ఇచ్చేటప్పుడు, అవి ప్రభుత్వానికి, దేశ శాసన (చట్టా)నికి సంబంధించి అనుగుణంగా ఉన్నాయో, లేదో రిజర్వు బ్యాంకు పరిశీలించాలి.

9. వినిమయ బ్యాంకు భారతదేశం వెలుపల స్థాపితమైనప్పుడు, దానికి, చెల్లించిన మూలధనం, రిజర్వుల సమిష్టి మొత్తం కనీసం రూ. 15 లక్షలుండాలని అపేక్షించడం జరిగింది.

10. వినిమయ బ్యాంకు, నగదు రూపంలో గాని ఋణాధిభారం లేని సెక్యూరిటీల రూపంలో గాని రూ. 20 లక్షలకు తక్కువ గాకుండా డిపాజిట్లను రిజర్వు బ్యాంకు దగ్గర ఉంచాలి.

11. ఏ భారతీయ బ్యాంకు మీద అయినా వినిమయ బ్యాంకులు నియంత్రణ శక్తిని పొందడానికి అనుమతించకూడదు. ఈ ఆసక్తి అంతర్జాతీయ వర్తకంలో వినిమయ బ్యాంకుల అతిక్రమణకు దారి తీస్తుంది.

12. వినిమయ బ్యాంకులు తమ వ్యాపారంలో గడించిన లాభాలలో 20 శాతాన్ని రిజర్వు బ్యాంకు దగ్గర డిపాజిట్ చేయాలని అపేక్షించడం జరిగింది.

13. వినిమయ బ్యాంకులు భారతదేశంలో ప్రత్యేక వ్యాపారం చేపట్టడాన్ని నిషేధించాలి.

BRAOU

14. వినిమయ బ్యాంకులు సమీకరించే, ఉపయోగించే సమిష్టి డిపాజిట్ల పరిమాణం మీద ఆంక్షలు విధించాలి.

15. వినిమయ బ్యాంకులు రూపాయి మూలధనంతో నమోదయ్యేటట్లు నిర్బంధించాలి. అట్లా చేసినందువల్ల భారతీయులు వినిమయ బ్యాంకుల్లో వాటాలను పొంది, విదేశీ వినిమయ వ్యాపారంలో తమ సహ భాగితను వృద్ధి చేసుకొంటారు.

16. రిజర్వు బ్యాంకు దగ్గర డిపాజిట్ చేసిన మొత్తం మీద మొదటి బాధ్యత ఆ బ్యాంకుకు సంబంధించిన భారతీయ డిపాజిట్‌దారులు, ఋణదాతలకు సంబంధించినదై ఉండాలి.

17. వాణిజ్యపరమైన ప్రత్యేక హక్కులను మంజూరు చేయడం, పరస్పరం జరిగించడమనే సూత్రం మీద ఆధారపడి ఉండాలి.

18. భారతీయ జాయింట్ స్టాక్ బ్యాంకుల సహకారంతో విదేశీ వర్తక వ్యాపారాన్ని నిర్వహించడానికి ఒక స్వచ్ఛమైన భారతీయ వినిమయ బ్యాంకును ప్రభుత్వ ప్రోత్సాహంతో స్థాపించాలి.

### విదేశీ వినిమయ బ్యాంకులు – జాతీయీకరణ

1969 జూలైలో 14 ప్రధాన వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసిన సందర్భంలో విదేశీ వినిమయ బ్యాంకుల జాతీయకరణకు కూడా డిమాండ్ చేయడం జరిగింది. అయినప్పటికీ వాటిని జాతీయం చేయలేదు. దానికి ప్రభుత్వం చూపిన కారణాలు కింది విధంగా ఉన్నాయి.

i) చట్టబద్ధమైన ఆంక్షలు ఉండడం.

ii) విదేశాల పట్ల వ్యతిరేకత.

iii) విదేశీ వినిమయ బ్యాంకుల కార్యకలాపాలు, సేవల ప్రత్యేక స్వభావం ఆ బ్యాంకులు ఎక్కువగా విదేశ వర్తకానికి పరిమితమై ఉండడం.

### విదేశీ వినిమయ వ్యాపారం - భారతీయ బ్యాంకులు

విదేశీ వినిమయ బ్యాంకుల విధుల తాలూకు సమస్యల దృష్ట్యా, విదేశీ మారకపు సౌకర్యాల ఏర్పాటుకు భారతదేశం విదేశీ వినిమయ బ్యాంకులమీద ఆధారపడి కొనసాగడం వాంఛనీయం కాదు. ఈ దృష్టి ప్రాతిపదికగా ఎగుమతి అభివృద్ధి కోసం కింది చర్యలు తీసుకోవడం జరిగింది.

1. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లోని పారిశ్రామిక సంస్థలకు కాల పరిమితి ఋణాలనివ్వడంలోను, గారంటీ సౌకర్యాలను కల్పించడంలోను భారతదేశ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు పాల్గొంటుంది.
2. ఎగుమతి లావాదేవీలకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రత్యేక ధన సహాయక సౌకర్యాన్ని సమకూర్చింది.
3. 1951లో రిస్క్ బీమా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడమైంది.
4. 1964 నుంచి ఎగుమతి పరపతి గారంటీ కార్పొరేషన్ ఏర్పడింది.
5. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'అంతర్జాతీయ విభాగాన్ని' ఏర్పాటు చేసింది.
6. ఎగుమతి-దిగుమతి బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపన చాలా ముఖ్యమైన చర్య.

## 20.5 భారతీయ ఎగుమతి-దిగుమతి బ్యాంకు

వర్తకం, పరిశ్రమలకు సంబంధించిన ప్రతినిధుల దీర్ఘకాలిక డిమాండ్లలో భారత దేశానికి ఒక "ఎగుమతి-దిగుమతి బ్యాంకు" ఉండాలనేది చాలా ప్రధానమైన డిమాండ్. ఇటీవలి, సంవత్సరాలలో, విదేశ వర్తక అవసరాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడానికి ఒకే ఒక, ప్రత్యేకించిన సంస్థ అవసరం మీద ఎంతో చర్చ

BRAOU

జరిగింది. వివిధ అధికారిక కమిటీలు, వర్తక వ్యవస్థలు అటువంటి సంస్థ ఏర్పాటుకు అనుకూలతను వ్యక్తపరిచాయి.

ఎగుమతి పరపతి, విత్తం మీద వేసిన జోషి కమిటీ (1967) విదేశ వర్తకం కోసం అవసరమైన సేవలనందించే, చివరికి ఎగుమతి-దిగుమతి బాంకులోకి పరిణామం చెందే సంస్థ ఏర్పాటుకు అనుకూలమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తరువాత "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్" వివరణాత్మకమైన అధ్యయనం తరువాత, అమెరికా, జపాన్ దేశాలలోని ఎగుమతి-దిగుమతి బాంకుల పద్ధతుల్లో భారతదేశ ఎగుమతి-దిగుమతి బాంకు ఏర్పాటుకు సంబంధించిన సంభవనీయత, అపేక్షణీయత, శక్యతల మీద ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ఎగుమతులు, ప్రత్యేకంగా ఉత్పాదక వస్తువుల ఎగుమతి అభివృద్ధిలో పరపతి సౌకర్యాల ఏర్పాటు ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తున్నది. ప్రస్తుతవు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ సామర్థ్యం ప్రధానంగా చెల్లింపుల నియమ నిబంధనల మీద ముఖ్యంగా ఆధారపడి ఉన్నది. భారతీయ ఆర్థిక సంస్థల అధీనంలో ఉన్న ఆర్థిక వనరులు ఎగుమతి పరపతిని సమకూర్చడానికి సరిపోవు. 1969కి ముందు వాణిజ్య బాంకులు, ప్రాధాన్యం ప్రాతిపదికగా రాయితీ రేట్లలో ఎగుమతిదారులకు ఋణాలు ఇచ్చాయి. 1969లో జాతీయకరణ జరిగినప్పటి నుంచి దేశ సామాజిక-ఆర్థికాభివృద్ధిలో అవి ప్రధానంగా నిమగ్నమైనాయి. ఇట్లాంటి తరుణంలో, పెద్ద తరహాలో ఎగుమతి రంగానికి పరపతిని సమకూర్చమని వాటిని కోరడం అత్యాశ అవుతుంది.

ఆర్థికావసరాలతో పాటు, భీమా, గారంటీ, మార్కెట్ సమాచారం, స్వీకృతి మొదలైనటువంటి ఇతర సేవలను కూడా ఎగుమతిదారులు అపేక్షిస్తారు. వీటిని ఎగుమతి పరపతి, గారంటీ కార్పొరేషన్, పారిశ్రామిక అభివృద్ధి బాంకులు తీర్చవి. పర్యవసానంగా, ఎగుమతిదారు అనేక ఏజెన్సీలను కలవాల్సి ఉంటుంది. ఒకే ఒక వ్యవహారాన్ని పూర్తి చేయడానికి కాలహరణమయ్యే ప్రక్రియ, అనవసరమైన పేపర్ వర్క్‌కు దారి తీస్తుంది. వీటన్నింటితో పాటు అమల్లో ఉన్న సంస్థల పూర్వ నిమగ్నతల కారణంగా అవి భారతీయ ఎగుమతిదారుని అవసరాలన్నింటినీ తీర్చలేవు.

విదేశీ వర్తక ఋణ సహాయానికి సంబంధించి అప్పుడు అమల్లో ఉన్న వ్యవస్థ లోపాలను దృష్టిలో ఉంచుకొని, అనేక కమిటీలు, భారతదేశ విదేశ వర్తకావసరాలను తీర్చడానికి అవసరమైన బాంకింగ్, బాంకింగేతర సేవలను సమకూర్చడం కోసం ఎగుమతి-దిగుమతి బాంకుగా పిలువబడే ఒకే ఒక ప్రత్యేక ఎగుమతి ఫైనాన్సింగ్ ఏజెన్సీకి అనుకూలమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినాయి.

వివిధ స్థాయిల నిర్వాహక ఏర్పాటుతో ఉన్న వివిధ సంస్థల మధ్య సమన్వయం కొరవడడం ఉన్నత ఎగుమతి లక్ష్యాలను చేరుకోవడానికి అవరోధంగా ఉంటూ వచ్చింది. ఎగుమతిదారుల విత్త సమస్యను విభజించిన పద్ధతిలో నిర్వహించలేదు. వారి అవసరాలను సమన్వయపరచిన, సమగ్రమైన ప్రణాళికతో నిర్వహించలేదు. అందువల్ల ఎగుమతిదారులకు కాలనుగుణంగా ఏర్పడే అవసరాలను సార్థకమైన పద్ధతిలో తీర్చడానికి దృఢమైన, వనరులతో కూడిన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సరైన సమయంగా 1981లో ప్రభుత్వం భావించింది.

పైన పేర్కొన్న ప్రభుత్వ భావన ఫలితంగా, జనవరి 1, 1982లో సంపూర్ణంగా కేంద్ర ప్రభుత్వ యాజమాన్యం గల శాసనబద్ధ కార్పొరేషన్‌గా ఎగుమతి-దిగుమతి బాంకు ఆఫ్ ఇండియాను స్థాపించడం జరిగింది.

**లక్ష్యాలు**

ఎగుమతి- దిగుమతి బాంకు ప్రధాన లక్ష్యాలను కింద పేర్కొనడం జరిగింది.

i) ఎగుమతి దారుల సమస్యలను పరిష్కరించడానికి సంఘటితమైన, సమన్వయమైన పద్ధతిని ఏర్పరచడం, ఉత్పాదక వస్తువులు, ప్రాజెక్టు ఎగుమతులు, ఉమ్మడి వ్యాపారాలు, సాంకేతిక సేవల ఎగుమతి, అంతర్జాతీయ వ్యాపార బాంకింగ్ విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపించడం.

ii) కొనుగోలుదారుల పరపతిని, పరపతి మార్గాలను విస్తృతపరచడం.

iii) ఎగుమతుల రంగంలో అభివృద్ధికరమైన విత్త కార్యకలాపాలను చేపట్టడానికి వనరుల కోసం

BRAOU

దేశీయ, విదేశీయ మార్కెట్లను వినియోగించుకోవడం.

### అభివృద్ధి కార్యకలాపాలు

బ్యాంకు అభివృద్ధి కార్యకలాపాలు కింది విధంగా ఉన్నాయి.

i) ఎగుమతి, దిగుమతులను ప్రణాళికాబద్ధం చేయడం, అభివృద్ధిపరచడం.

ii) ఎగుమతుల అభివృద్ధి, నిర్వహణ, విస్తరణలకు సాంకేతిక, పరిపాలన, నిర్వాహక సహాయాలను సమకూర్చడం.

iii) వస్తు, సేవల ఎగుమతుల అభివృద్ధికి సంబంధించిన మార్కెట్, పెట్టుబడి సర్వేలను సాంకేతిక-ఆర్థిక అధ్యయనాలను చేపట్టడం.

### ఎగుమతి ప్రోత్సాహక పథకాలు

బ్యాంకు ప్రధానంగా, విలంబిత పరతులమీద వస్తు, సేవల ఎగుమతికి కాల పరిమితి సహపాయి ఇస్తుంది. బ్యాంకు, ఋణాలనిచ్చే కార్యకలాపాలను మార్చి 1, 1982 నుంచి ప్రారంభించింది. ఇంజనీరింగ్/ఉత్పాదక వస్తువులు, సాంకేతిక విజ్ఞానం, సంప్రదింపు సేవల ఎగుమతులను ప్రోత్సహించడానికి వివిధ రకాల పథకాలను ప్రవేశపెట్టింది. అంతర్జాతీయ మార్కెట్లతో పోటీ చేయడానికి అనువుగా భారతీయ ఎగుమతిదారులకు సరళమైన, పరస్పరానుకూలమైన పరపతి షరతుల మీద బ్యాంకు ఆర్థిక సహాయాన్నందిస్తుంది. విదేశాలలో కొనుగోళ్ళు చేసే వాళ్ళకు ఇంజనీరింగ్ వస్తువులను కొనడానికి ఆర్థిక సహాయాన్నందించడం కోసం కూడా ఈ బ్యాంకు పథకాలను నిర్వహిస్తుంది. భారతీయ ప్రవర్తకులకు, విదేశ ఉమ్మడి వ్యాపారంలో ఈక్విటీ కంట్రిబ్యూషన్‌కు కూడా ఈ బ్యాంకు ఆర్థిక సహాయాన్నందిస్తుంది.

### వనరులు

బ్యాంకు అధీకృత మూలధనం రూ. 200 కోట్లు. ఈ మొత్తాన్ని రూ. 500 కోట్లకు పెంచవచ్చు. బ్యాంకు చెల్లించిన మూలధనం రూ. 75 కోట్లు. భారత ప్రభుత్వం రూ. 20 కోట్లు దీర్ఘకాలిక ఋణాన్ని ఇచ్చింది. భారత ప్రభుత్వం నుంచి, రిజర్వు బ్యాంకు నుంచి అప్పు తీసుకొనే అధికారం బ్యాంకుకు కల్పించబడింది. అంతేగాక దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో వనరులను సమీకరించే అధికారం కూడా బ్యాంకుకు ఉంది.

### కార్యకలాపాలు

మార్చి 1, 1982లో కార్యకలాపాలను ప్రారంభించినప్పటి నుంచి జూన్ 30, 1982 వరకు రూ. 133 కోట్లు మొత్తానికి బ్యాంకు ఆర్థిక సహాయాన్నందించింది. వివరాలు కింది విధంగా ఉన్నాయి. మధ్య దీర్ఘకాలిక ఋణాలు రూ. 24 కోట్లు. గారంటీలు రూ. 32 కోట్లు. ఎగుమతి బిల్లుల రీడిస్కౌంటింగ్ రూ. 77 కోట్లు. అదే కాలంలో నిర్మాణ కాంట్రాక్టులు, టర్న్ కీ ప్రాజెక్టులు బ్యాంకుకు మొత్తం రూ. 852 కోట్లు ప్రమేయమున్న సప్లయ్‌ల విషయంలో రూ. 3700 కోట్లకు మించిన విలువగల 99 వ్యవహారాలను పూర్తి చేసింది.

---

## 20.6 సారాంశం

---

విదేశీ వ్యాపారానికి ఆర్థిక సహాయం అందజేయడంలో ప్రత్యేకీకరణ పొందిన బ్యాంకులు వినిమయ బ్యాంకులు. విదేశీ వ్యాపార లావాదేవీలకు ఆర్థిక సహాయం అందజేయడం ఈ బంకుల ముఖ్య విధి. దీనికి అదనుగా ఈ బ్యాంకులు డిపాజిట్లను అంగీకరించడం, అప్పులు, ఋయావాలు మంజూరు చేయడం లాంటి వాణిజ్య బ్యాంకుల విధులను కూడా చేపడతాయి.

భారతదేశంలో ఈ బ్యాంకుల పని తీరు మీద ఎంతో విమర్శ ఉంది. భారతీయ జాయింట్ స్టాక్ బ్యాంకుల ప్రకారం, వినిమయ బ్యాంకులు భారతదేశ విదేశీ వర్తకానికి ఆర్థిక సహాయం చేయడంలో గుత్తాధిపత్యాన్ని వహించాయి. అంతర్జాతీయ వర్తకానికి ఆర్థిక సహాయం చేయడంలో అవి భారతీయ బ్యాంకులతో పోటీ కూడా

పడుతున్నాయి. ఈ [illegible] ఆర్థిక సహాయాన్ని అందించడంలో భారతీయ సంస్థలు, విదేశీ సంస్థల మధ్య వివక్షాత్మకమైన ఆదరణను చూపిస్తున్నాయి. వినిమయ బ్యాంకుల పరిస్థితిని మెరుగుపరచడానికి కొన్ని సూచనలు చేయడమైంది. అవి: విదేశీ వర్తకానికి ఆర్థిక సహాయాన్ని అందించడంలో భేదాత్మక ఆదరణను వదిలిపెట్టాలి, విదేశీ షిప్పింగ్ కంపెనీలకు వ్యాపారాన్ని ఇవ్వాలని వినిమయ బ్యాంకులు పట్టు పట్టరాదు, వినిమయ బ్యాంకుల మీద రిజర్వు బ్యాంకు సార్థకమైన నియంత్రణను కల్గి యుండాలి, మొదలైనవి.

భారతదేశంలో వివిధ కమిటీలు విదేశీ వ్యాపారానికి ఆర్థిక సహాయం అందజేయడంలో ఉన్న లోపాలను తొలగించడానికి, విదేశీ వర్తక అవసరాలకు ప్రత్యేకంగా ఒక సంస్థను ఏర్పాటు చేయాలని భావించాయి. తదనుగుణంగా భారతదేశ విదేశీ వర్తకానికి బ్యాంకింగ్, బ్యాంకింగ్‌యేతర సేవలనందించడానికి ప్రభుత్వం 1982లో భారతీయ ఎగుమతి-దిగుమతి బ్యాంకును స్థాపించింది. విదేశీ వర్తకం అభివృద్ధికి ఈ బ్యాంకు అనేక చర్యలను తీసుకొంటుంది. మన దేశ ఎగుమతులను పెంచడానికి ఈ బ్యాంకు ఎన్నో పథకాలను కూడా ప్రవేశపెట్టింది.

## 20.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. వినిమయ బ్యాంకుల విధులు:

i) ఎగుమతి వర్తకానికి సహాయం చేయడం.

ii) దిగుమతి వర్తకానికి సహాయం చేయడం.

iii) విదేశీ వర్తకానికి సంబంధించి ఇతర కార్యకలాపాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం.

iv) డిపాజిట్లను అంగీకరించడం, అప్పులు, అడ్వాన్సులను మంజూరు చేయడం లాంటి వాణిజ్య బ్యాంకింగ్ విధులను నిర్వహించడం.

## 20.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. భారతదేశంలోని వినిమయ బ్యాంకుల పనితీరు మీద వచ్చిన విమర్శలేవి? వాటిని మెరుగుపరిచే చర్యలను సూచించండి.
2. భారతీయ ఎగుమతి-దిగుమతి బ్యాంకు లక్ష్యాలను, ప్రాధాన్యతను వివరించండి.

బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. భారతీయ ఎగుమతి-దిగుమతి బ్యాంకు ఎగుమతి ప్రోత్సాహక పథకాలను వివరించండి.
2. వినిమయ బ్యాంకులు నిర్వహిస్తున్న వాణిజ్య బ్యాంకింగ్ విధులేవి?
3. విదేశీ వర్తకానికి సంబంధించి వినిమయ బ్యాంకులందించే ఆర్థిక విధులేవి?
4. వినిమయ బ్యాంకులంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు?
5. 1982కు ముందు భారతీయ దిగుమతిదార్లు ఏ విధంగా ఆర్థిక సహాయం పొందారు?
6. భారతదేశంలో ఎగుమతుల అభివృద్ధికి తీసుకొన్న చర్యలేవి?
7. విదేశీ వర్తకంలో భారతీయ వాణిజ్య బ్యాంకులు పరిమితంగా పాల్గొనడానికి కారణాలేవి?

BRAOU

## 20.9 సిఫారసు చేసిన పుస్తకాలు

1. Joshi N.C. : Indian Banking
2. Panandekar S.G. : Banking in India
3. RBI : Report on Currency and Banking
4. Sundaram K.P.M. : Money, Banking, Trade and Finance.

## 20.10 పదకోశం

| | |
|---|---|
| వినిమయ బాంకులు | విదేశీ వర్తకానికి ఆర్థిక సహాయం చేయడంలో ప్రత్యేకీకరణ పొందిన బాంకులు. అవి విదేశాలలో నమోదు అయినందున వాటిని భారతదేశంలో విదేశీమారక బాంకులు అని అంటారు. |

BRAOU

# భాగం – 21: సహకార బాంకులు

విషయక్రమం


21.0 ఉద్దేశాలు
21.1 పరిచయం
21.2 భారతదేశంలో సహకారోద్యమం పుట్టుక, ప్రగతి
21.3 సహకార పరపతి స్వరూపం
  21.3.1 ప్రాథమిక పరపతి సంఘాలు
  21.3.2 కేంద్ర సహకార బాంకులు
  21.3.3 రాష్ట్రసహకార బాంకులు
21.4 సహకార బాంకులు - రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా
21.5 సహకార బాంకుల భవిష్యత్తు
21.6 భూమి అభివృద్ధి బాంకులు
  21.6.1 భూమి అభివృద్ధి బాంకుల స్వరూపం
  21.6.3 భూమి అభివృద్ధి బాంకుల విత్త వనరులు
  21.6.3 భూమి అభివృద్ధి బాంకుల పనితీరు
  21.6.4 భూమి అభివృద్ధి బాంకులమీద విమర్శ
21.7 భూమి అభివృద్ధి బాంకులు - రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా
21.8 సారాంశం
21.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
21.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
21.11 సిఫారసు చేసిన పుస్తకాలు
21.12 పదకోశం


## 21.0 ఉద్దేశాలు

సహకార బాంకులు, భూమి అభివృద్ధి బాంకులు, వాటి పనితీరు గురించి వివరించడం ఈ భాగం ఉద్దేశాలు.

ఈ భాగాన్ని పూర్తి చేసిన తర్వాత, మీరు:

- సహకార పరపతి స్వరూపాన్ని వర్ణించగలగాలి;
- సహకార బాంకుల విధులను వివరించగలగాలి;
- సహకార బాంకుల భవిష్యత్తు గురించి తెల్పగలగాలి;
- భూమి అభివృద్ధి బాంకులు, వాటి స్వరూపాన్ని వర్ణించగలగాలి;
- భూమి అభివృద్ధి బాంకుల పనితీరును పరిశీలించగలగాలి.

## 21.1 పరిచయం

భారతీయ వ్యవసాయం మందకొడిగా ఉండటానికి కారణాలు అనేకం. తగినంతగా ఆర్థిక వనరులు లేకపోవడం ఈ మందకొడి పరిస్థితికి ప్రధాన కారణం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ గ్రామీణ రంగానికి

BRAOU

అవసరమైన పరపతి సౌకర్యాలను అభివృద్ధి పరచడం కోసం కొన్ని [illegible] తొలగించడానికి అనేక చర్యలను తీసుకోవడం జరిగింది. గ్రామీణ రంగాన్ని పునర్నిర్మించే ప్రక్రియలో సహకార సంఘాలకు ప్రత్యేక స్థానాన్ని అప్పగించడం జరిగింది. రిజర్వు బాంకు, స్టేట్ బాంకులకు ఈ రంగం నిర్వహణలో ప్రత్యేక పాత్రను అప్పగించడం జరిగింది. 1969 నుంచి జాతీయమైన బాంకులు కూడా పెద్ద ఎత్తున గ్రామీణ పరపతి రంగంలోకి ప్రవేశించినాయి. గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చడం కోసం 1963 జూలైలో వ్యవసాయ పరోక్ష ధనసహాయ అభివృద్ధి కార్పొరేషన్ స్థాపించడం జరిగింది.

ఏ దేశంలోని క్రమబద్ధమైన బాంకింగ్ స్వరూపానికైనా వాణిజ్య బాంకులు, సహకార బాంకులు రెండు రెక్కలవంటివి. వాణిజ్య బాంకుల కార్యకలాపాలు ప్రధానంగా వ్యవస్థీకృతమైన పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు పరిమితమై ఉంటాయి. సహకార బాంకులు, వ్యవసాయ రంగానికి పరపతి సౌకర్యాలను అందించడంలో నిమగ్నమై ఉంటాయి .

రాష్ట్ర, కేంద్ర సహకార బాంకులు, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా వ్యవసాయానికి ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తాయి. సహకార పట్టణ బాంకులు చేతి పనివాళ్ల, చిన్న వర్తకుల, వ్యాపారస్తుల అవసరాలను తీరుస్తాయి. ఈ సంస్థలన్నీ కలిసి 'సహకార బాంకింగ్ వ్యవస్థ'గా ఏర్పడతాయి. ఈ వ్యవస్థతోపాటు వ్యవసాయానికి దీర్ఘకాలిక పరపతిని సమకూర్చే భూమి అభివృద్ధి బాంకులు కూడా ఉన్నాయి. వాస్తవానికి భూమి అభివృద్ధి బాంకులు, బాంకింగ్‌కు సంబంధించిన చట్టబద్ధమైన నిర్వచన పరిధిలోకి కచ్చితంగా ఇమడవు. ఏమైనప్పటికీ, వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాల అభివృద్ధిలో ప్రధానమైన పాత్రను నిర్వహిస్తున్నందువల్ల అవి సహకార బాంకింగ్ వ్యవస్థ సంఘటిత భాగంగా వ్యవస్థీకృతమైనాయి. ఈ భాగం వీటి పని తీరు గురించి విపులంగా తెలియజేస్తుంది.

## 21.2 భారతదేశంలో సహకారోద్యమం పుట్టుక, ప్రగతి

సహకార బాంకుల విధులను గురించి చర్చించడానికి ముందు భారతదేశంలో సహకార ఉద్యమానికి సంబంధించిన దాని మూలం, అభివృద్ధులను గురించి సంక్షిప్తంగా తెలుసుకోవడం అవసరం. భారతదేశంలో సహకార ఈ ఉద్యమ క్రమ పరిణామం ఈ శతాబ్ది ప్రారంభంలోనే ఉన్నట్లు చెప్పవచ్చు. వ్యవసాయదారులకు తక్కువ వడ్డీ రేట్లతో అప్పులివ్వడం, ఆ విధంగా వాళ్లను గ్రామీణ వడ్డీవ్యాపారుల కబంధ హస్తాల నుంచి విడిపించే లక్ష్యంతో ఈ ఉద్యమం ప్రారంభమైంది. సహకార సంఘాల చట్టం 1904, సహకార పరపతి సంఘాల ఏర్పాటుకు వీలు కల్పిస్తున్నది. చట్టం కింద దేశంలోని వివిధ భాగాల్లో అసంఖ్యాకమైన చిన్న ప్రాథమిక పరపతి సంఘాలు ప్రారంభమైనాయి. అయితే అవి, ఋణాలకోసం సభ్యుల డిమాండ్ పెరుగుదలతో సమానంగా వనరులను సమీకరించలేక పోయాయి. పర్యవసానంగా, సహకార సంఘాల చట్టం 1912 పేరుతో కొత్త చట్టాన్ని ఆమోదించడం జరిగింది. ఇది, పట్టణ కేంద్రాలలోని ముఖ్య కేంద్రాలలో కేంద్ర సహకార బాంకుల స్థాపనకు వీలుకల్పించింది. ప్రాథమిక పరపతి సంఘాలు, వ్యక్తులు, పారిశ్రామిక యూనిట్లు కలయికవల్ల సహకార కేంద్ర బాంకులు ఏర్పడినాయి. ఈ బాంకుల ప్రధాన విధులను కింద పేర్కొనడం జరిగింది.

i) సభ్య సంఘాల్లో మిగులు వనరులు ఉంటే వాటిని ఒకటిగా చేర్చడం.

ii) ప్రజల నుంచి డిపాజిట్లను సమీకరించడం.

iii) సంఘాలకు సంబంధించి పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి ఆ సంఘాలకు అప్పులివ్వడంకోసం వనరులను వినియోగించడం.

iv) బాంకింగ్ వ్యాపార నిర్వహణలో అవసరమైన నిర్వాహక నైపుణ్యాలను సమకూర్చడం.

v) అనుబంధ సంఘాలను పర్యవేక్షించడం, వాటికి మార్గదర్శకంగా ఉండటం.

1914లో ప్రభుత్వం, భారతదేశంలోని సహకార ఉద్యమంలో ప్రగతిని పరిశీలించడానికి, దాని ప్రగతికి అవసరమైన, సరైన సిఫార్సులను తయారు చేయడానికి సహకార పరపతి మీద, మెక్‌లగాన్ (Maclagon) కమిటీని నియమించింది. ఈ కమిటీ, రాష్ట్ర సహకార బాంకులని పిలిచే కేంద్ర సహకార బాంకుల రాష్ట్రస్థాయి

BRAOU

[illegible] 1951-52లో [illegible] లక్షల మంది సభ్యులుండగా 1980-81 [illegible] 2929 లక్షలకు పెరిగింది. అంటే దాదాపు మూడు దశాబ్దాల కాలంలో 10 రెట్లకంటే ఎక్కువగా [illegible] పెరిగింది. సభ్యుల నుంచి రావలసిన రుణాలలో కూడా చెప్పుకోదగిన పెరుగుదల కనిపిస్తుంది. 1951-52 నుంచి 1980-81 వరకు గల మధ్యకాలంలో సభ్యుల నుంచి రావలసిన రుణాల మొత్తం రూ. 34 కోట్ల నుంచి 2912 కోట్లకు పెరిగింది. ఈ విధంగా ఆకర్షణీయమైన ప్రగతి ఉన్నప్పటికీ ప్రాథమిక సంఘాలు, సహకార బాంకింగ్ నిర్మాణంలో అత్యంత బలహీనమైన అంగంగా కొనసాగుతూ ఉన్నాయి. దీనికి కింది కారణాలను పేర్కొంటున్నారు.

i) అది రైతులకు చాలినంత ఆర్థిక సహాయాన్ని అందివ్వడం లేదు. ఈ [illegible] రుణాలకోసం రైతులు వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడేటట్లు చేసింది.

ii) ఈ సంఘాల వనరులు చాలా తక్కువ కాబట్టి, సభ్యుల ప్రాథమిక అవసరాలను కూడా [illegible] తీర్చలేకపోతున్నాయి.

iii) సభ్యుల బకాయిల రేటులో ప్రమాదకరమైన పెరుగుదల ఏర్పడింది. సహకార [illegible] బకాయిలమీద అధ్యయన బృందం, ప్రాథమిక సంఘాల సభ్యుల బకాయిలు [illegible] ఒకటిగా చేరిస్తే వచ్చే మొత్తాన్ని అధిగమించాయని కనుక్కొన్నది. ఈ సంఘాల బకాయిలు 1981 జూన్ చివరికి రూ. 972 కోట్లు. ఇది చెల్లించవలసిన ఖాతాల మొత్తంలో 44 శాతంగా ఉంది.

## 21.3.2 కేంద్ర సహకార బాంకులు

ఒక నిర్దిష్ట ప్రాంతంలోని, సాధారణంగా ఒక జిల్లాలోని ప్రాథమిక పరపతి సంఘాల సమాఖ్యలే కేంద్ర సహకార బాంకులు. వాటిని సాధారణంగా జిల్లా ప్రధాన కేంద్రాలలో లేదా జిల్లాలో ప్రధానమైన పట్టణంలో నెలకొల్పుతారు. కొంతమంది ప్రయివేట్ వ్యక్తులను కూడా ఈ బాంకులు సభ్యులుగా ఉంచుకొన్నప్పుడు [illegible] బాంకులను మిశ్రమ రకం కేంద్ర బాంకులంటారు. సహకార వ్యవస్థకు [illegible] పరిమితమై ఉన్న బాంకులను స్వచ్ఛమైన కేంద్ర బాంకులంటారు. స్వచ్ఛమైన కేంద్ర [illegible] సూత్రాల మీద కచ్చితంగా ఆధారపడగా మిశ్రమరకం బాంకులు అటువంటి సూత్రాలకు కచ్చితంగా [illegible]. ఏమైనప్పటికీ మిశ్రమ రకం బాంకులకు ప్రయివేట్ వ్యక్తుల నుంచి కూడా నిధులను పొందే అవకాశం ఉంటుంది. అయితే ప్రయివేట్ వ్యక్తులు, తమ వ్యాపార ప్రయోజనం కోసం నిధులను వాడుకోవడం, దాని వల్ల వ్యవసాయ పరపతి రుణంగా ఉంటున్న రుణోద్దేశాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ బాంకులు, వాటా మూలధనం, రిజర్వులు, ప్రజల డిపాజిట్లు, రాష్ట్ర సహకార బాంకుల నుంచి ఋణాలు వంటి వనరుల [illegible] తమ నిధులను సేకరిస్తాయి. అవి రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా, వాణిజ్య బాంకుల [illegible] అప్పులు తీసుకొంటాయి. వీటితోపాటు ప్రాథమిక పరపతి సంఘాల డిపాజిట్లు కేంద్ర బాంకులకు మరొక [illegible] వనరుగా రూపొందినాయి.

ప్రాథమిక పరపతి సంఘాలకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యక్తులకు ఆర్థిక సహాయం చేయడంలో ఆ సంఘాలకు తోడ్పడడం కేంద్ర బాంకుల ప్రధానమైన విధి. సాధారణ ప్రజల నుంచి నిధులను ఆకర్షించడంలోను, వాటిని వ్యవసాయ ప్రయోజనాలకు ఉపయోగించడంలోను ఈ బాంకులు ఎంతో ప్రయోజనకరమైన పాత్రను నిర్వహిస్తున్నాయి. ఇవి ప్రాథమిక సంఘాలనుంచి మిగులు నిధులను రాబట్టి, వాటిని అవసరమైన సంఘాలకు లభ్యమయ్యేటట్లు కూడా చేస్తాయి. ఈ విధులతో పాటు డిపాజిట్ల సేకరణ, ప్రథమశ్రేణి శ్రేష్ఠమైన సెక్యూరిటీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారు వస్తువుల దస్తావేజుల [illegible] సెక్యూరిటీల మీద ఋణాలు, అడ్వాన్సులు ఇవ్వడం, ఖాతాదారుల బిల్లులు, చెక్కులు, [illegible] జమచేయడం, ఖాతాదారుల విలువైన వస్తువులను సురక్షిత అధీనంలోకి తీసుకోవడం [illegible] వంటి వాణిజ్య కార్యకలాపాలను కూడా కేంద్ర సహకార బాంకులు నిర్వహిస్తున్నాయి.

1950-51 నుంచి 1980-81 వరకు మొత్తం కేంద్ర సహకార బాంకుల సంఖ్య [illegible] 337కు పడిపోయింది. బలహీనమైన బాంకులను దృఢమైన బాంకులతో విలీనం చేయడం [illegible] తగ్గింది.

[illegible]

## 21.3 [illegible]

భారతదేశంలో సహకార [illegible] [illegible] [illegible] [illegible] ఉంటాయి. ఇవి చిన్న చిన్న [illegible] గ్రామీణ [illegible]

ప్రాథమిక పరపతి సంఘాలు [illegible] కేంద్ర సహకార [illegible] ప్రాథమిక సహకార సంఘాల [illegible] సహకార బ్యాంకుల [illegible] [illegible] భారతదేశంలో అవసరమైన [illegible] [illegible]

### 21.3.1 ప్రాథమిక పరపతి సంఘాలు

ఒక ప్రత్యేక ప్రాంతంలో [illegible] ప్రాథమిక [illegible] గ్రామానికి చెందిన 10 మంది లేదా [illegible] లేదా గ్రామంలో నివసిస్తున్న [illegible]

[illegible] సంఘం [illegible] కొంత మొత్తం [illegible] రైతులు కూడా సభ్యుడు కావ[illegible] [illegible] అంటే సంఘం విఫలమైన సంఘటనలో [illegible] ప్రతి సభ్యుని [illegible] అనాహ్వాన [illegible] ప్రతి [illegible] సంఘం నుంచి [illegible]

[illegible] సంఘం [illegible] రుణాల [illegible] కేంద్ర [illegible] [illegible]

[illegible] సహకార [illegible] కేంద్ర సహకార [illegible]

అయితే వాటామూలధనం, రుణాలు క్రమంగా వృద్ధి పొందినాయి. 1980-81లో అన్ని కేంద్ర సహకార బాంకులకు కలిపి రూ. 591 కోట్ల వాటా మూలధనం, రిజర్వులు, రూ. 1968 కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. రూ. 3020 కోట్లు జారీ చేసిన మొత్తం రుణాలు ఉన్నాయి. రావలసిన రుణాలు 1950-51లో రూ. 36 కోట్లు ఉండగా 1980-81లో రూ. 2591 కోట్లు ఉన్నాయి

### 21.3.3 రాష్ట్ర సహకార బాంకులు

రాష్ట్ర సహకార బాంకులు అపెక్స్ బాంకులుగా కూడా ప్రసిద్ధమైనాయి. మొత్తం సహకార పరపతి స్వరూపంలో ఈ బాంకులు అత్యంత ఉన్నత ఆర్థిక వ్యవస్థగా రూపొందినాయి. రాష్ట్ర సహకార బాంకు స్వచ్ఛమైన బాంకుగా ఉండవచ్చు లేదా మిశ్రమ బాంకుగా ఉండవచ్చు. ఇది కేంద్ర సహకార బాంకుల సమాఖ్యగా ఉన్నట్లయితే దీన్ని స్వచ్ఛమైన బాంకుగా చెప్పవచ్చు. కేంద్ర సహకార బాంకు, వైయక్తిక వాటాదారులు రెండింటితో కూడి ఉన్నప్పుడు ఈ బాంకు మిశ్రమ బాంకు అవుతుంది. కేంద్ర బాంకులకు రాష్ట్ర సహకార బాంకులు ఆర్థిక సహాయాన్నందిస్తాయి. వాటిని సమన్వయ పరుస్తాయి. వాటి పని తీరును నియంత్రిస్తాయి. అవి ఒకవైపు రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా, సాధారణ ద్రవ్య మార్కెట్‌ల మధ్య, మరొకవైపు కేంద్ర సహకార బాంకులు, ప్రాథమిక సహకార సంఘాల మధ్య అనుసంధానంగా పనిచేస్తాయి.

అఖిల భారత స్థాయిలో సహకార బాంకులేదు. అయితే, భారతీయ సహకార బాంకుల అసోసియేషన్ ఉంది. ఇది వివిధ రాష్ట్ర సహకార బాంకుల కార్యకలాపాలను సమన్వయ పరుస్తుంది. అన్ని సభ్య బాంకులకు కొన్ని రకాల సేవలనందిస్తుంది. రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా వ్యవసాయ పరపతి విభాగం, రాష్ట్ర సహకార బాంకులతో సన్నిహిత సంబంధాన్ని కొనసాగిస్తుంది. ఈ విభాగం, భారతదేశంలోని సహకార ఉద్యమానికి సంబంధించి ఎంతో ప్రయోజనకరమైన సమాచారాన్ని సేకరించి ప్రచురిస్తుంది.

రాష్ట్ర సహకార బాంకు తన నిధులను వాటా మూలధనం, డిపాజిట్ల నుంచి వ్యుత్పన్నం చేసుకొంటుంది. ఇది సభ్యులతో పాటు సాధారణ ప్రజలు, స్థానిక బోర్డులు, పురపాలక సంఘాలు మొదలైన వాటి నుంచి కరెంట్, ఫిక్సెడ్ డిపాజిట్లను స్వీకరిస్తుంది. వాణిజ్య బాంకుల నుంచి, రిజర్వు బాంకు నుంచి ఇది రుణాలు పొందుతుంది. దీని వాటా మూలధనంలో కొంత భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది.

రాష్ట్ర సహకార బాంకు, రాష్ట్రంలోని వివిధ కేంద్ర బాంకుల మధ్య సమతులన కేంద్రంగా వ్యవహరిస్తుంది. కేంద్ర బాంకులు ఒక దానితో ఒకటి ప్రత్యక్షంగా వ్యవహరించడాన్ని నిషేధించడం జరిగింది. కేంద్ర బాంకుల అదనపు నిధులను రాష్ట్ర సహకార బాంకు ద్వారా ఇతర అవసరార్థి కేంద్ర బాంకులకు మళ్ళించడమైంది. రాష్ట్ర సహకార బాంకుకు ప్రాథమిక పరపతి సంఘాలతో సంబంధం ఉండదు. రాష్ట్ర సహకార బాంకు, ప్రాథమిక పరపతి సంఘాల మధ్య కేంద్ర బాంకు మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది.

కింది పట్టిక భారతదేశంలో 1951-52 నుంచి 1980-81 వరకు రాష్ట్ర సహకార బాంకుల ప్రగతిని చూపిస్తుంది.

| | 1951-52 | 1980-81 |
|---|---|---|
| సంఖ్య | 16 | 26 |
| సొంత నిధులు (రూపాయలు కోట్లలో) | 7.65 | 290 |
| డిపాజిట్లు (రూపాయలు కోట్లలో) | 21 | 1140 |
| ఋణాలు, ఓవర్ డ్రాఫ్టులు (రూపాయలు కోట్లలో) | 20 | 1791 |

దేశంలో రాష్ట్ర సహకార బాంకుల విషయంలో గుర్తించదగిన ప్రగతి ఉన్నట్లు పైపట్టిక వ్యక్తం చేస్తుంది. పైన పేర్కొన్న సమయంలో బాంకు సొంత నిధులు ప్రముఖంగా వృద్ధి పొందినాయి. అదే విధంగా మొత్తం డిపాజిట్లు 1951-52లో రూ. 21 కోట్ల నుంచి 1980-81లో రూ. 1140 కోట్లకు పెరిగినాయి.

BRAOU

**అవగాహన ప్రశ్న – 1:**

కేంద్ర సహకార బ్యాంకుల ఆర్థిక వనరులను పేర్కొనండి.

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

**అవగాహన ప్రశ్న – 2:**

భారత దేశంలోని సహకార బ్యాంకింగ్‌లో ఉన్న మూడు అంచెలను పేర్కొనండి.

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

## 21.4 సహకార బ్యాంకులు - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

BRAOU

సహకార బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకుల మధ్య సంబంధం ఇటీవలి సంవత్సరాలలో పటిష్ఠమైంది. సహకార బ్యాంకులు, వ్యవసాయ, ఇంకా ఇతర అర్హమైన బిల్లులను రాయితీ వడ్డీ రేట్లతో రిజర్వ్ బ్యాంక్ దగ్గర డిస్కౌంట్ చేయడం ద్వారా రిజర్వ్ బ్యాంక్ నుంచి ప్రత్యక్ష ఆర్థిక సహాయాన్ని పొందవచ్చు. బ్యాంకింగ్ రుణాల (సహకార సంఘాలకు అనువర్తింపు) చట్టం 1965 ద్వారా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా క్రమబద్ధ చేసే అధికారాలు సహకార బ్యాంకులకు కూడా విస్తరించినాయి. అంతేకాకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949 వీటికి సంబంధించిన కొన్ని నిబంధనలు రాష్ట్ర, కేంద్ర, ప్రాథమిక సహకార బ్యాంకులకు విస్తృతమైనాయి. వాటిని రిజర్వ్ బ్యాంకు ప్రత్యక్ష నియంత్రణలోకి తీసుకొని రావడానికి ఈ చట్టాలు తోడ్పడినాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టం సవరణ పర్యవసానంగా రాష్ట్ర సహకార బ్యాంకులు షెడ్యూల్డ్ బ్యాంకుల హోదాను పొందినాయి. రాష్ట్ర సహకార బ్యాంకులు డిపాజిట్ భీమా సౌకర్యాన్ని పొందడానికి రిజర్వ్ బ్యాంకు నియంత్రణ, విస్తరణ తోడ్పడింది. రాష్ట్ర సహకార బ్యాంకులు, సహకార రంగం పరిధిలో స్వల్పకాలిక, మధ్యకాలిక వ్యవసాయ అవసరాలు, చిన్న తరహా, కుటీర పరిశ్రమలకోసం రిజర్వ్ బ్యాంకు నుంచి పరోక్ష ధన సహాయం పొందినాయి. రాయితీ వడ్డీరేట్లతో స్వల్పకాలిక, మధ్యకాలిక రుణాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమకూర్చింది. 1980-81 సంవత్సరం చివరి వరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, స్వల్పకాలిక వ్యవసాయ కార్యకలాపాల కోసం రూ. 798 కోట్ల మేరకు పరపతి సౌకర్యాన్ని మంజూరు చేసింది.

వ్యవసాయ రంగానికి అందించే పరపతి ఒక ప్రత్యేక జాతీయ స్థాయి బ్యాంకు కిందకు తెచ్చే ఉద్దేశంతో, జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకును (National Bank for Agriculture and Rural Development) 1982లో స్థాపించారు. వ్యవసాయ పరపతికి సంబంధించి ఈ బ్యాంకు ఉన్నత స్థాయిని కల్గియుంది, రిజర్వ్ బ్యాంకు స్థానంలో రీఫైనాన్స్ విధిని నిర్వహిస్తుంది.

## 21.5 సహకార బ్యాంకుల భవిష్యత్తు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1961-62లో నిర్వహించిన గ్రామీణ రుణం, పెట్టుబడి సర్వే ప్రకారం సహకార సంస్థలు 15 శాతం వ్యవసాయ పరపతిని సమకూర్చినాయని కనుక్కోవడం జరిగింది. 1980-81 చివరికి, సహకార సంస్థలు సమకూర్చిన వ్యవసాయ పరపతి, వ్యవసాయ రంగం అవసరాలలో 1/3గా అంచనా వేయడమైంది. ఆ విధంగా వ్యవసాయ రంగానికి ఆర్థిక సహాయాన్నందించడంలో అత్యంత పెద్ద ఏకైక వ్యవస్థాపరమైన ఏజెన్సీగా సహకార సంస్థలు రూపొందినాయి.

ఇటీవలి సంవత్సరాలలో సహకార సంస్థలు, వ్యవసాయ రంగంలో మారుతున్న పరిస్థితులకు తగినట్లుగా తమ విధానాలను మార్చుకొన్నాయి. వ్యవసాయ యంత్రాంగం, అధిక దిగుబడినిచ్చే విత్తనాల రకాలు, సాంద్ర నీటి పారుదల సౌకర్యాలు, బహువిధ పంటలు మొదలైనటువంటి ఆధునికీకరణ పద్ధతులు వ్యవసాయ ప్రయోజనం కోసం పరపతి అవసరాన్ని ఎక్కువ చేసినాయి. మారిన వాతావరణంలో చిన్న, మధ్య తరహా రైతుల పరపతి అవసరాలను తీర్చడంలో సహకార సంస్థలు ప్రముఖమైన పాత్రను నిర్వహించాల్సి వచ్చింది. ఈ సందర్భంలో, రైతుల అవసరాలను తీర్చడానికి ప్రస్తుతం అమల్లో ఉన్న మూడు అంతస్తుల సహకార పరపతి నిర్మాణం సరిపోతుందా? లేదా నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టాలా? అనే విషయాన్ని పరిశీలించాల్సి ఉంది. ప్రాథమిక పరపతి సంఘాలకు రైతులతో ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. కాబట్టి అట్లాంటి సంఘాలను దృఢతరం చేయడం అవసరం. రైతులకు ఉత్పాదకాల సప్లయి, ప్రవర్తన, సాంకేతిక మార్గదర్శనం, మొదలైన సేవలతో పరపతిని సంఘటితం చేయాలని గుర్తించడమైంది.

రైతు సేవా సంఘం భావన, నేషనల్ కమిషన్ ఆఫ్ అగ్రికల్చర్ సిఫార్సుల ప్రాతిపదికమీద రూపొందింది. ప్రాథమిక సంఘాల విధుల స్వభావం, పరిధులు విస్తృతమైనప్పుడు, అవి స్వయం భరణశక్తి ఉన్న యూనిట్లుగా ఉండడం, వాటిని అర్హతగల సమర్థమైన వ్యక్తులు నిర్వహించడం సముచితం. అవి ఈ విధులనన్నింటినీ సమర్థవంతంగా నిర్వహించేటట్లు వాటిల్లో కొన్ని యూనిట్లను విలీనం చేయడం ఈ మార్గంలో ఒక చర్య కావచ్చు.

మూడు స్థాయిల్లో సహకార పరపతి సంస్థ పద్ధతి, పరపతిని ఏర్పాటు చేసుకొనే వ్యయం ఎక్కువని, ఎన్నో తొలగించదగిన కార్యపర ఆలస్యాలు ఉన్నాయనే ప్రాతిపదికమీద విమర్శకు లోనైంది. ప్రాథమిక సంఘాలకు రైతులతో సన్నిహిత సౌహార్ద్ర, స్థాపన ఉన్న కారణంగా వాటిని విరమింపజేయకూడదు. ద్రవ్యమార్కెట్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలతో ప్రవేశ సౌలభ్యానికి అపెక్స్ వ్యవస్థ అవసరమైంది. ఈ దృష్టితో, రాష్ట్ర సహకార బ్యాంకుల శాఖలతో ప్రతి స్థాపితం చేయదగిన వ్యవస్థ కేంద్ర సహకార బ్యాంకుల వ్యవస్థ మాత్రమే. కేంద్ర బ్యాంకుల తొలగింపు అవసరం మీద నివేదికను తయారు చేయడానికి 1973లో రిజర్వ్ బ్యాంకు ఒక అధ్యయన బృందాన్ని కేరళరాష్ట్రానికి నియమించింది. అధ్యయన బృందం, కొంత నిర్వహణల స్థాయిని కేంద్ర బ్యాంకులు పొందలేదు. కాబట్టి 5 సంవత్సరాల కాలంలోపల వాటిని రాష్ట్ర సహకార బ్యాంకులతో విలీనం చేయవచ్చునని నివేదిక అందజేసింది. ఇతర రాష్ట్రాలలోని కేంద్ర సహకార బ్యాంకులకు కూడా ఈ ఆచరణను అమలు చేయవచ్చు.

## 21.6 భూమి అభివృద్ధి బ్యాంకులు

వ్యవసాయ దారులు వ్యవసాయ కార్యకలాపాలను నిర్వహించడానికి స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలతో పాటు తమ భూములలో శాశ్వత అభివృద్ధులను ఏర్పాటు చేసుకోవడానికి అధిక వ్యయంతో కూడిన వ్యవసాయ యంత్రాంగం మొదలైన వాటిని కొనడం కోసం వారికి దీర్ఘ కాలిక ఋణాలు అవసరమైనాయి. ప్రాథమిక పరపతి సంఘాలు స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలను మాత్రమే సమకూరుస్తాయి. వ్యవసాయదారుల దీర్ఘకాలిక పరపతి అవసరాలను తీర్చే క్రమంలో ఒక ప్రత్యేక సంస్థ ఏర్పాటు అవసరమైంది. వ్యవసాయ దారులకు దీర్ఘకాలిక రుణాలను సమకూర్చే ఉద్దేశంతో భూమి అభివృద్ధి బ్యాంకులను (లేదా భూమి తనఖా బ్యాంకులు) పునర్వ్యవస్థీకరించడం జరిగింది. మొట్టమొదటి భూమి అభివృద్ధి బ్యాంకు 1920 లో పంజాబులో ప్రారంభమైంది. దీని తరువాత తమిళనాడులో 1925లో ఈ బ్యాంకు ప్రారంభమైంది. పంజాబు, తమిళనాడు

రాష్ట్రాలలో ఈ బాంకులు సంపాదించిన అనుభవాన్ని పురస్కరించుకొని ఇతర రాష్ట్రాలు భూమి అభివృద్ధి బాంకులను ఏర్పాటు చేసినాయి. అయితే ఈ బాంకుల ప్రగతి చాలా అసంతృప్తికరంగా ఉండడం గమనించదగ్గినది. రెండో పంచవర్ష ప్రణాళికా కాలంలో దీర్ఘకాలిక పరపతిని సమకూర్చడం ద్వారా ఈ బాంకులు ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించినాయి. రెండో పంచవర్ష ప్రణాళికా కాలంలో భూమి అభివృద్ధి బాంకు వేగాన్ని అందుకొన్నది. రెండో పంచవర్ష ప్రణాళిక చివరికి దేశంలోని అన్ని రాష్ట్రాలు భూమి అభివృద్ధి బాంకులను ఏర్పాటు చేసినాయి.

### 21.6.1 భూమి అభివృద్ధి బాంకుల స్వరూపం

అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ బాంకులను ఏకగవాక్ష ఋణ వితరణ పద్ధతి కింద సహకార బాంకులలో విలీనం చేయడమైంది. ఈ పద్ధతి కింద రైతులకు కావలసిన అన్ని రకాల ఋణాలను (స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక) ప్రాథమిక పరపతి సంఘాలే అందించడం జరుగుతుంది.

భూమి అభివృద్ధి బాంకులు వాటి స్వరూపంలో ఫెడరల్ లేదా యూనిటరీగా ఉండవచ్చు. ఫెడరల్ రకం, కేంద్ర భూమి అభివృద్ధి బాంకు, అనేకమైన ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులతో కలిసి ఉంటుంది. యూనిటరీ రకం, విభిన్న ప్రాంతాలలో విస్తరించి ఉన్న శాఖలతో కూడిన అనేక కేంద్ర భూమి అభివృద్ధి బాంకులతో కలిసి ఉంటుంది. ఫెడరల్ వ్యవస్థ కింద కేంద్ర భూమి అభివృద్ధి బాంకులు డిబెంచర్లను జారీచేయడం ద్వారా నిధులను సేకరిస్తాయి. ఈ నిధులను ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులకు పంపుతాయి. ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులు వ్యవసాయదారులకు, ద్రవ్య సహాయాన్నందిస్తాయి. కేంద్ర సంస్థకు ఖాతాదారులతో ప్రత్యక్ష సంబంధం ఉండదు.

సహకార మార్గాల్లో వ్యవస్థీకృతమైన భూమి అభివృద్ధి బాంకులకు లాభార్జన దృష్టి ఉండదు. రైతులకు తక్కువ వడ్డీరేట్లతో ద్రవ్యాన్ని అప్పుగా ఇవ్వడమే వాటి ప్రధాన లక్ష్యం.

కొన్ని రాష్ట్రాలలో వైయక్తిక సభ్యులకు ఆర్థిక సహాయాన్నందించడానికి కేంద్ర భూమి అభివృద్ధి బాంకుల ఏజెంట్లుగా వ్యవహరించే కేంద్ర భూమి అభివృద్ధి బాంకుల లేదా కేంద్ర సహకార బాంకుల శాఖలున్నాయి. మధ్యప్రదేశ్‌లో రాష్ట్ర సహకార బాంకు, కేంద్ర భూమి అభివృద్ధి బాంకుగా పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలలో ఒకటి కంటే ఎక్కువ కేంద్ర భూమి అభివృద్ధి బాంకులున్నాయి. మొత్తం రాష్ట్రానికి ఏకీకృత బాంకుగా వాటిని సంఘటిత పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కేంద్ర భూమి అభివృద్ధి బాంకుల నిర్వహం మధ్యప్రదేశ్‌లో మినహాయించి దేశం మొత్తం మీద ఒకె తీరులో ఉన్నది. మధ్యప్రదేశ్‌లో మిగిలిన రాష్ట్రాల స్థాయికి తక్కువగా ఈ బాంకు నిర్వహణలో చెప్పుకోదగిన వైవిధ్యం ఉన్నది. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలలో ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులు తాలూకా స్థాయి నిర్వహణ యూనిట్లు, కేంద్ర భూమి అభివృద్ధి బాంకు సమకూర్చిన నిధులనుంచి అవి వైయక్తిక వ్యవసాయదారులకు ఋణాలనిస్తాయి. ఈ ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులు కేంద్ర భూమి అభివృద్ధి బాంకులకు అనుబంధంగా ఉంటాయి.

### 21.6.2 భూమి అభివృద్ధి బాంకుల విత్తవనరులు

భూమి అభివృద్ధి బాంకులు, వాటా మూలధనం, రిజర్వులు, డిబెంచర్ల నుంచి నిధులను వ్యుత్పన్నం చేస్తాయి. వీటిల్లో డిబెంచర్లు చాలా ముఖ్యమైన వనరు. డిబెంచర్లను కేంద్ర భూమి అభివృద్ధి బాంకు జారీ చేస్తుంది. వీటికి నిర్ణీతమైన వడ్డీరేటు ఉంటుంది. డిబెంచర్ల కాలపరిమితి 20-25 సంవత్సరాల మధ్య ఉంటుంది.

బాంకులు రెండు రకాల డిబెంచర్లను జారీచేస్తాయి. 1. సాధారణ డిబెంచర్లు, 2. గ్రామీణ డిబెంచర్లు. గ్రామీణ డిబెంచర్ల విషయంలో డిబెంచర్ల కాలపరిమితి 7-15 సంవత్సరాల మధ్య మారుతూ ఉంటుంది. డిబెంచర్లను తిరిగి చెల్లించడానికి బాంకులు క్రమమైన నిక్షేప నిధిని సృష్టిస్తాయి. వడ్డీ, అసలు చెల్లింపుకు సంబంధించి సాధారణంగా డిబెంచర్లకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది. ఈ డిబెంచర్లకు ప్రజలు, సహకార బాంకులు, జీవిత బీమా సంస్థ చందా చెల్లించడం జరుగుతుంది.

## 21.6.3 భూమి అభివృద్ధి బాంకుల పనితీరు

భూమి అభివృద్ధి బాంకులు, వ్యవసాయ ఆస్తి సెక్యూరిటీమీద రుణాలను మంజూరు చేస్తాయి. రుణాల కాలం 20 నుంచి 30 సంవత్సరాలుంటుంది. కాబట్టి సెక్యూరిటీకి సంబంధించిన నియమాలు చాలా కఠినంగా ఉంటాయి. వ్యవసాయ ఆస్తి మొదటి తనఖా మీద ఋణాలు మంజూరవుతాయి. సాధారణంగా తనఖా ఉంచిన ఆస్తి విలువలో 50 శాతం మేరకు ఋణం ఇవ్వడం జరుగుతుంది. ఏమైనప్పటికీ ఒక వ్యక్తికి ఇచ్చే ఋణం గరిష్ఠ మొత్తం రూ. 10,000 నుంచి రూ. 15,000 వరకు పరిమితమై ఉంటుంది. బాంకులు ఋణాన్ని మంజూరు చేసేటప్పుడు, సెక్యూరిటీల విలువను మాత్రమే గాకుండా అప్పు తీసుకొనే వ్యక్తి న్యాయబుద్ధిని, అతనికున్న తిరిగి చెల్లింపు సామర్థ్యాన్ని కూడా లెక్కలోకి తీసుకొంటారు.

భూమిని అభివృద్ధి చేసుకోవడం, పూర్వపు అప్పులను తీర్చడం, యంత్రాలను కొనుక్కోవడం, బావుల తవ్వకం, పంపుసెట్లను ఏర్పాటు చేసుకోవడం మొదలైన వివిధ కారణాల కోసం భూమి అభివృద్ధి బాంకులు రైతులకు ఋణాలను మంజూరు చేస్తాయి. ఇటీవలి కాలం వరకు పూర్వపు ఋణాలను చెల్లించడం కోసం భూమి అభివృద్ధి బాంకుల నుంచి రైతులు ఋణం తీసుకొనే వారు. అయితే ప్రస్తుతం మార్పు వచ్చినట్లుగా గమనించడమైంది. రైతులు తీసుకొన్న ఋణం ఉత్పాదక ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నట్లు తెలుస్తున్నది. రిజర్వు బాంకు కూడా ఉత్పాదక ప్రయోజనాలకు మాత్రమే ఋణాలు మంజూరు చేయాలని పట్టుబట్టుతున్నది. ఏమైనప్పటికీ ఈ రోజుల్లో రైతులు ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడే ఎన్నో అనుషంగిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. మారుతున్న ధోరణులను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం భూమి అభివృద్ధి బాంకులు, పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం, పందుల పెంపకం, గొర్రెల పెంపకం, పట్టు ఉత్పత్తి, గోబర్ గాస్ ప్లాంట్లు, గ్రామీణ గోదాములు, గిడ్డంగులు, మార్కెట్ ఆవరణలు మొదలైనటువంటి సాంప్రదాయకం కాని కార్యకలాపాలకు కూడా ఋణాలను సమకూరుస్తున్నాయి.

## 21.6.4 భూమి అభివృద్ధి బాంకుల మీద విమర్శ

భూమి అభివృద్ధి బాంకులు వసూలు చేసే వడ్డీరేటు సాధారణంగా చాలా ఎక్కువగా ఉంటుందని, ఒక్కొక్కమారు 10 శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఉంటుందని విమర్శించడం జరిగింది. ఈ బాంకులు విధించే వడ్డీరేటు ఇతర ఏజెన్సీల నుంచి నిధులను సేకరించే వ్యయం మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఇది సముచితమైన వాదం కాదు.

బాంకులు ఋణాలను మంజూరు చేయడానికి అసాధారణమైన ఆలస్యం చేస్తాయని, ఒక్కొక్కమారు సంవత్సరం కంటే ఎక్కువ పడుతుందని పేర్కొనడం జరిగింది. ఈ విధమైన ఆలస్యం పాక్షికంగా రైతుల లోపాలు, వ్యవసాయదారుని నిరక్షరాస్యతల కారణంగా ఉంటుంది. అసంపూర్ణమైన దరఖాస్తులు, సరైన చేతుసాహీలు తెలపకపోవడం మొదలైనవి కూడా ఋణాలను మంజూరు చేయడంలో ఆలస్యానికి కారణాలుగా చెప్పవచ్చు.

బాంకుల ఇబ్బందికరమైన విధానం, అతి కఠినమైన నియమాలు తరచూ రైతులను అపదకు లోనుచేస్తున్నాయి. అంతేగాక ఆర్థిక సహాయం కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడాన్ని వారిని ప్రోత్సహిస్తున్నాయి. వ్యవసాయదారులను విద్యావంతులుగా చేయడం ద్వారానూ బాంకుల కష్టాలను వారు పూర్తిగా అర్థం చేసుకొనే వాతావరణాన్ని సృష్టించడం ద్వారానూ ఈ లోపాన్ని అధిగమించవచ్చు.

ఋణగ్రస్తుల తిరిగి చెల్లింపు సామర్థ్యానికి సంబంధం లేకుండా వాయిదాలు నిర్ణయమై ఉంటాయని పేర్కొనడం జరిగింది. కరవులు, వరదలు మొదలైన వాటివల్ల తలెత్తే వాస్తవమైన బకాయిల విషయాలలో సైతం ఋణాలను రీషెడ్యూలు చేయడం జరగదు.

భూమి విలువను సక్రమంగా అంచనా వేయడానికి, ఋణాలను మంజూరు చేయడంలో ప్రమేయమున్న సాంకేతిక పద్ధతులను పరిశీలించడానికి నిపుణులైన, సమర్థులైన సాంకేతిక సిబ్బంది బాంకుకు లేదు. బాంకులలో విశాలాక, వ్యవస్థాపరమైన, విధానపరమైన అభివృద్ధులను సత్వరంగా చేపట్టాలని

అంగీకరించడం జరిగింది.

బకాయిల దృష్టితో చూసినప్పుడు భూమి అభివృద్ధి బ్యాంకుల నిర్వహణ చాలా నిరాశాజనకంగా ఉందని నిర్ణయించడమైనది. గతించిపోయిన కొద్ది సంవత్సరాలలో బకాయిలు పెరిగిపోతూ ఉన్నాయి. సార్థకమైన పర్యవేక్షణ, ప్రాజెక్టు వ్యయాన్ని అప్రీతంగా అంచనా వేయడంలో బ్యాంకు అశక్తత మొదలైనవి అధికమైన బకాయిలకు మూలకారణాలుగా ఆరోపించడం జరిగింది.

**అవగాహన ప్రశ్న–3:**

భూమి అభివృద్ధి బ్యాంకుల లక్ష్యాన్ని పేర్కొని, వాటి స్వరూపాన్ని తెల్పండి.

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

## 21.7 భూమి అభివృద్ధి బ్యాంకులు-రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా

భూమి అభివృద్ధి బ్యాంకుల డిబెంచర్లను కొనుగోలు చేయడం ద్వారా రిజర్వు బ్యాంకు వ్యవసాయానికి దీర్ఘకాలిక పరపతిని సమకూరుస్తున్నది. వడ్డీ అసలుల తిరిగిచెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గ్యారంటీ ఇచ్చిన భూమి అభివృద్ధి బ్యాంకుల డిబెంచర్లను రిజర్వు బ్యాంకు గుర్తించింది. ఈ బ్యాంకులు జారీ చేసిన 12-15 సంవత్సరాల దీర్ఘకాల డిబెంచర్లను రిజర్వు బ్యాంకు స్వీకరించింది. భూమి అభివృద్ధి బ్యాంకులు జారీ చేసిన డిబెంచర్ల పూర్తి మొత్తంలో రిజర్వు బ్యాంకు వాటా 8-15 శాతం ఉంది. ఈ డిబెంచర్లను రిజర్వు బ్యాంకు తక్కువ వడ్డీరేట్లతో కొనుగోలు చేస్తుంది. తత్సమానమైన తక్కువ వడ్డీరేట్లతో గ్రామీణ పెట్టుబడి దారులకు ఋణాన్ని ఇవ్వడానికి భూమి అభివృద్ధి బ్యాంకులకు శక్తి కలిగించే ఉద్దేశంతో ఈ పని చేస్తుంది. భూమి అభివృద్ధి బ్యాంకులు ఆరంభించిన సాధారణ, గ్రామీణ డిబెంచర్లలో రిజర్వు బ్యాంకు మొత్తం పెట్టుబడి జూన్ 30, 1981 నాటికి వరసగా రూ. 6.90 కోట్లు, రూ. 6.04 కోట్లుగా ఉన్నది.

ఆరో ప్రణాళికా కాలంలో (1980-85) భూమి అభివృద్ధి బ్యాంకులు, వ్యవసాయ దారులకు ఇచ్చే ఋణాల లక్ష్యం రూ. 2,300 కోట్లకు చేరుకోవాలని ఊహించడం జరిగింది. ఈ ఏర్పాటుకు సంబంధించిన అతి ముఖ్యమైన ఏకైక ప్రయోజనం చిన్న తరహా నీటిపారుదలను అభివృద్ధి చేయడమే. దీనితోపాటు సమాన ప్రాముఖ్యం గల ఇతర ప్రయోజనాల కోసం వీటిల్లో కొన్ని వ్యవసాయానికి అనుషంగికమైన ప్రయోజనాల కోసం బ్యాంకులు వైవిధ్యమైన ఋణాన్ని చేపట్టడం గూడా సమీకృత గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల ఆరంభంతో, ఉత్పత్తి పెరుగుదల మీద మాత్రమే కాకుండా ఇతర అనుషంగిక వృత్తులను చేపట్టడం ద్వారా రైతులు తమ ఆదాయాన్ని పెంచు కోవడంలో వారికి సహాయ పడడానికి కూడా ప్రాముఖ్య మివ్వడం జరిగింది.

## 21.8 సారాంశం

భారతదేశంలో రైతులను వడ్డీ వ్యాపారుల హస్తాల నుండి తప్పించి, వారికి తక్కువ వడ్డీ రేటుతో ఆర్థిక సహాయం చేసే ఉద్దేశంతో సహకారోద్యమాన్ని ప్రారంభించారు. స్వల్పకాలిక, మధ్యకాలిక వ్యవసాయ పరపతిని అందజేసే సహకార బ్యాంకింగ్‌లో మూడు అంచెల పద్ధతి అమలులో ఉంది. ఈ పద్ధతిలో ప్రాథమిక సహకార సంఘాలు గ్రామ స్థాయిలో, కేంద్ర సహకార బ్యాంకులు జిల్లా స్థాయిలో, రాష్ట్ర సహకార బ్యాంకులు రాష్ట్ర స్థాయిలో పనిచేస్తాయి. ప్రాథమిక సంఘాలు కేంద్ర సహకార బ్యాంకుల నుండి నిధులను పొంది వాటి

BRAOU

సభ్యులకు ఋణాలను అందజేస్తాయి. కేంద్ర సహకార బాంకులు ప్రాథమిక సంఘాల సమాఖ్యలుగా ఉండి, ప్రాథమిక సంఘాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం ప్రధాన విధిగా నిర్వహిస్తాయి. ఈ బాంకుల నిధులు ముఖ్యంగా రాష్ట్ర సహకార బాంకుల నుండి ఋణాల రూపంగా, మూలధనం, డిపాజిట్ల రూపంగా సమకూరుతాయి. రాష్ట్రసహకార బాంకులు అపెక్స్ బాంకులుగా ఉండి కేంద్ర సహకార బాంకులకు ఆర్థిక సహాయం చేయడం, వాటి పనితీరును సమన్వయ పరచడం, నియంత్రించడం చేస్తాయి. ఈ బాంకులు ముఖ్యంగా మూలధనం, డిపాజిట్లు, రిజర్వ్ బాంకు నుండి ఋణాలు మొదలైన వనరుల నుండి నిధులను సమకూర్చుకొంటాయి. రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా సహకార బాంకుల మీద క్రమబద్ధం చేసే అధికారంను కలిగియున్నది.

రైతుల దీర్ఘకాలిక ఋణ అవసరాలను తీర్చడానికి భూమి అభివృద్ధి బాంకులను స్థాపించడం జరిగింది. ఈ బాంకులు మూలధనం, రిజర్వులు, డిబెంచర్లు మొదలైన వనరుల ద్వారా నిధులను పొంది రైతులకు వివిధ కారణాలకు దీర్ఘకాలిక ఋణాలను అందజేస్తాయి. ఆ కారణాలలో ముఖ్యమైనవి భూమిని అభివృద్ధి చేయడం, బావులను తవ్వడం, పంపుసెట్లను ఏర్పాటు చేసుకోవడం. రిజర్వ్ బాంకు వీటి డిబెంచర్లను కొనడం ద్వారా వీటికి దీర్ఘకాలిక పరపతిని అందజేస్తుంది. ఈ బాంకుల మీద కొంత విమర్శ లేకపోలేదు. ఋణ మంజూరులో ఆలస్యం, అనుభవం ఉన్న సాంకేతిక సిబ్బంది లేకపోవడం, మితిమీరిన గడువు మీరిన బకాయిలు, మొదలైన విషయాలపై ఈ బాంకుల మీద విమర్శ ఉంది.

## 21.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. కేంద్ర సహకార బాంకుల నిధుల వనరులు:

మూలధనం, రిజర్వులు, ప్రజలనుండి డిపాజిట్లు, ప్రాథమిక సంఘాల నుండి డిపాజిట్లు, రాష్ట్ర సహకార బాంకుల నుండి అప్పులు, రిజర్వుబాంకు, వాణిజ్య బాంకుల నుండి ఋణాలు.

2. భారతదేశంలో ఉన్న మూడు అంచెల సహకార బాంకింగ్ కింది విధంగా ఉంటుంది.

i) రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సహకార బాంకులు (అపెక్స్ స్థాయి)

ii) జిల్లా స్థాయిలో కేంద్ర సహకార బాంకులు (మధ్యస్థ స్థాయి)

iii) గ్రామస్థాయిలో ప్రాథమిక సహకార సంఘాలు (కింది స్థాయి)

3. భూమి అభివృద్ధి బాంకుల ప్రధాన ఉద్దేశం రైతులకు తక్కువ వడ్డీ రేటుతో దీర్ఘకాలిక ఋణాలను అందజేయడం. వాటి స్వరూపం ఫెడరల్ లేదా యూనిటరీగా ఉండవచ్చు. ఫెడరల్ పద్ధతిలో ఒక కేంద్ర భూమి అభివృద్ధి బాంకు, అనేక ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులు ఉంటాయి. అయితే, యూనిటరీ రకంలో విభిన్న ప్రాంతాలలో విస్తరించి ఉన్న శాఖలతో కూడి ఉన్న అనేక కేంద్ర భూమి అభివృద్ధి బాంకులు ఉంటాయి.

BRAOU

## 21.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. ప్రస్తుతం అమలులో వున్న సహకార పరపతి స్వరూపాన్ని చర్చించండి. దాన్ని అధిక సార్థకంగా చేయడానికి సూచనలు చేయండి.
2. వ్యవసాయదారులకు దీర్ఘకాలిక పరపతిని సమకూర్చడంలో భూమి అభివృద్ధి బాంకుల పాత్రనువివరించండి. వాటిపై వచ్చిన విమర్శ ఆధారంగా వాటి పని తీరును మెరుగుపరచడానికి కొన్ని సూచనలివ్వండి.
3. వ్యవసాయ అభివృద్ధిలో సహకార పరపతి ప్రాధాన్యాన్ని తెలపండి. సహకార పరపతి వ్యవస్థను ధృడతరం చేయడానికి రిజర్వు బాంకు తీసుకొన్న చర్యలేమిటి?

### బి) చిన్న ప్రశ్నలు

కిందివాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:

4. 'సహకార పరపతి స్వరూపంలో ప్రాథమిక పరపతి సంఘాలు కీలక కేంద్రాలు' వివరించండి.
5. భారత దేశంలో సహకార సంస్థల భవిష్యత్తును వివరించండి.
6. వ్యవసాయదార్లకు పరపతి సమకూర్చడంలో భూమి అభివృద్ధి బాంకులకు రిజర్వు బాంకు ఎట్లా సహాయపడుతుంది.
7. భూమి అభివృద్ధి బాంకుల స్వరూపాన్ని వివరించండి.
8. మూడు అంతస్తులపద్ధతిలో కేంద్ర సహకార బాంకులు అనవసర అనుసంధానంగా రూపొందాయని భావిస్తారా? మీ అభిప్రాయాన్ని వివరించండి.

## 21.11 సిఫారసు చేసిన పుస్తకాలు


| | | |
|---|---|---|
| 1. తెలుగు అకాడమీ | : | సహకార సూత్రాలు |
| 2. Choubey B.N | : | Principles and Practice of Co-operative Banking in India. |
| 3. Laud G.M | : | Co-operative Banking in India |
| 4. Nakkiran S. | : | Co-operative Banking in India |


## 21.12 పదకోశం

| | |
|---|---|
| భూమి అభివృద్ధి బాంకులు: | రైతులకు దీర్ఘకాలిక పరపతి అందించే బాంకులు. |
| ప్రాథమిక సహకార సంఘం: | సహకార పరపతి స్వరూపంలో కింది స్థాయిలో ఉండే సహకార సంస్థ. ఇది రైతులకు స్వల్పకాలిక, మధ్యకాలిక పరపతిని అందిస్తుంది. |
| ఏకగవాక్ష ఋణ వితరణ పద్ధతి: (Single Window Co-operative Credit Delivery System): | ఈ పద్ధతిలో ప్రాథమిక సహకార సంస్థలు తమ సభ్యులకు కావలసిన అన్ని రకాల (స్వల్పకాలిక, మధ్యకాలిక దీర్ఘకాలిక) ఋణాలను, ఇతర సేవలను అందిస్తాయి. |

B R A O U

# భాగం – 22: ప్రాంతీయ గ్రామీణ బాంకులు

విషయక్రమం

22.0 ఉద్దేశాలు
22.1 పరిచయం
22.2 ప్రాంతీయ గ్రామీణ బాంకుల స్థాపన
22.3 మూలధన స్వరూపం
22.4 లక్ష్యాలు
22.5 స్థాపన కేంద్రం
22.6 లక్షణాలు
22.7 రాయితీలు
22.8 పరపతి విధానం
22.9 పనితీరు మూల్యాంకనం
22.10 సమస్యలు
22.11 సారాంశం
22.12 అభ్యాస ప్రశ్నలకు మాదిరి జవాబులు
22.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు
22.14 సిఫారసు చేసిన పుస్తకాలు
22.15 పదకోశం

## 22.0 ఉద్దేశాలు

ప్రాంతీయ గ్రామీణ బాంకుల స్థాపన, వాటి లక్ష్యాలు, పరపతి విధానం, సమస్యలు మొదలైన విషయాలను గురించి వివరించడం ఈ భాగం ఉద్దేశాలు.

ఈ భాగాన్ని పూర్తిచేసిన తర్వాత, మీరు:

- ప్రాంతీయ గ్రామీణ బాంకుల స్థాపనను వర్ణించగలగాలి;
- ప్రాంతీయ గ్రామీణ బాంకుల మూలధన స్వరూపాన్ని వివరించగలగాలి;
- ప్రాంతీయ గ్రామీణ బాంకుల లక్ష్యాలను, లక్షణాలను పేర్కొనగలగాలి;
- ప్రాంతీయ గ్రామీణ బాంకుల పరపతి విధానాన్ని వర్ణించగలగాలి;
- ప్రాంతీయ గ్రామీణ బాంకుల పనితీరును మూల్యాంకనం చేయగలగాలి;
- ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఎదుర్కొనే సమస్యలను గురించి చర్చించగలగాలి.

## 22.1 పరిచయం

మన జనాభాలో దాదాపు 70 శాతం మంది గ్రామాల్లో నివసిస్తున్నందువల్ల గ్రామీణ రంగం మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని చెప్పవచ్చు. ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వ్యుత్పన్నమయ్యే గ్రామీణ ఆదాయం, జాతీయాదాయంలో ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తుంది. వ్యవసాయాభివృద్ధికి, ఆధునికీకరణలకు అత్యధిక ఆర్థిక వనరులు అవసరమవుతాయి. భారత ప్రభుత్వ ప్రణాళికా విధానం గ్రామాలు

BRAOU

అభివృద్ధి చేయడానికి, వాటిని పునర్నిర్మించడానికి ఉద్దేశించబడింది. అయితే గ్రామీణ పునర్నిర్మాణానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలలో 'పరపతి కొరత' ఒకటి.

సహకార పరపతి సంఘాల నిర్వహణతో గ్రామీణ భారతదేశంలో సంస్థాగతమైన పరపతి నిర్మాణానికి పునాది వేయడం జరిగింది. వ్యవసాయ పరపతి డిమాండ్ పెరిగినందువల్ల సంస్థాగతమైన పరపతి పెరిగింది. కాని ఈ పెరుగుదలతో సమానంగా సహకార పరపతి స్వరూపంలో మార్పురాలేదు. అందుచేత 1968లో ' బాంకులమీద సామాజిక నియంత్రణ' విధానం కింద వాణిజ్య బాంకులు వ్యవసాయ పరపతి రంగంలోకి ప్రవేశించినాయి. 1969లో 14 ప్రధాన వాణిజ్య బాంకులు వ్యవసాయ పరపతి రంగంలోకి ప్రవేశించినాయి. 1969లో 14 ప్రధాన వాణిజ్య బాంకుల జాతీయీకరణ తరువాత ఈ విధానం వేగవంతమైంది. జాతీయీకరణ తరువాత వాణిజ్య బాంకులకు సంబంధించిన గ్రామీణ శాఖలు చాలావేగంగా విస్తరించినాయి. జూన్, 1969లో గ్రామీణ ప్రాంతాల్లో 1,833 శాఖలుండగా, మార్చి, 1975లో 6,697 శాఖలున్నాయి. వాణిజ్య బాంకులు వ్యవసాయ రంగానికి ప్రత్యక్షంగా చేసిన ఋణ సహాయం, జూన్, 1969లో రూ. 54 కోట్లు. ఈ మొత్తం డిసెంబర్ 1974 నాటికి రూ. 540 కోట్లకు పెరిగింది. వాణిజ్య బాంకులు వ్యవసాయ రంగానికి చేసిన ప్రత్యక్ష ఋణ సహాయంలో పెరుగుదల ప్రశంసనీయమైంది. అయినప్పటికీ ఇంకా చేయవలసింది ఎంతో ఉంది. పూరించవలసిన లోటు కూడా ఎంతోఉంది. గ్రామీణ అభివృద్ధి కోసం పరపతిని సమకూర్చడానికి మరొక ఏజెన్సీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భావించడమైనది. ఈ భాగంలో మొదట ప్రాంతీయ గ్రామీణ బాంకుల స్థాపనను, మూలధన స్వరూపాన్ని లక్ష్యాలను, లక్షణాలను, పరపతి విధానాన్ని వివరించడం జరిగింది. తర్వాత వాటి పని తీరును, సమస్యలను గురించి కూడా చర్చించడమైంది.

## 22.2 ప్రాంతీయ గ్రామీణ బాంకుల స్థాపన

గ్రామీణ ప్రాంతాలలో పరపతిని అందజేయడానికి, ఒక కొత్త ఏజెన్సీని స్థాపించే విషయంలో భారత ప్రభుత్వం శ్రీ ఎం. నరసింహం అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

గ్రామీణ జనాభాకు సేవచేయడంలో వాణిజ్య బాంకులకు రెండు ప్రధానమైన కష్టాలున్నాయని కమిటీ గమనించింది. i. గ్రామీణ ప్రాంతాల నిర్వహణలో అధిక వ్యయ స్వరూపం ఉండడం, ii. వైఖరీగతమైన వాటి లక్షణం. అందుచేత, స్థానిక విజ్ఞానం, గ్రామీణ సమస్యలను అవగాహన చేసుకొనే పరిచయం, సహకార సంస్థల అధికారం, వ్యాపార వ్యవస్థ స్థాయి, డిపాజిట్లను సమీకరించే సామర్థ్యం, ద్రవ్యమార్కెట్లతో పరిచయం, వాణిజ్య బాంకుల ఆధునీకరణ దృక్పథం, మొదలైన లక్షణాలు ఉన్నటువంటి ఒక సంస్థ అవసరం ఏర్పడింది. అమల్లో ఉన్న సంస్థాగతమైన పరపతి ఏజెన్సీలు, వాటిని నిర్మించినట్లుగా సరైన కాలంలో గ్రామీణ పరపతి సంస్థాగతమైన పరపతివద్ధతిలోని ప్రాంతీయ, కార్యపర లోపాలను పూరించడానికి శక్తిగలవిగా ఉండేవికావని భావించినట్లుగా అనుకూలానుసరణ, గుర్తింపు, పునర్నిర్మాణాలతోకూడా అవి పైన పేర్కొన్న పనిని నిర్వహించలేవని కమిటీ అభిప్రాయపడింది. పైఅంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యాజమాన్యంలోగల, ప్రాంతీయంగా ఆధారపడిన, గ్రామీణ పరంగా ఉన్ముఖమైన బాంకుల స్థాపనను కమిటీ సూచించింది. ఈ బాంకులు అమల్లో ఉన్న సంస్థాగతమైన పరపతి ఏజెన్సీలకు అనుబంధంగా ఉండాలని, వాటిని కూలదోసేటట్లు ఉండకూడదని కమిటీ సూచించింది.

1. సహకార బాంకులు గానీ వాణిజ్య బాంకులు గానీ ఎక్కువ ప్రభావం చూపని ప్రాంతాలు, 2. డిపాజిట్ల సేకరణకు చెప్పుకోదగినంత అవకాశమున్న ప్రాంతాలు, 3. అర్థవంతమైన గ్రామీణ అభివృద్ధిని కలిగించే ప్రాంతాల వంటి కొన్ని ఎంపిక చేసుకొన్న ప్రాంతాలలో ప్రాథమికంగా కొన్ని గ్రామీణ బాంకులను ఏర్పాటు చేయవచ్చునని కమిటీ సూచించింది. ప్రాంతీయ గ్రామీణ బాంకుల వ్యాపారంలో దాదాపు 50 శాతం చిన్న చిన్న ఋణాలుండాలని కమిటీ భావించింది. అంతేగాక ఆ బాంకులు గ్రామీణ పరిశ్రమ, వర్తకాలకు ఋణ సహాయాన్ని విస్తరించాలని భావించింది.

గ్రామీణ బాంకుల ముఖ్యమైన లక్ష్యాల నెన్నింటినో కమిటీ ప్రతిపాదించింది. వాటిల్లో చిన్నకారు, ఉపాంత రైతులు, భూమిలేని కూలీలు, గ్రామీణ చేతి పనివాళ్లు మొదలైన వారి అవసరాలను సార్థకంగా

భర్తీచేసే ప్రయత్నం చేయడం ఒకటి. ఈ బాంకుల నిర్వహణను ప్రాథమికంగా పైన పేర్కొన్న వర్గాలకు సంబంధించి అప్పు తీసుకొనే వ్యక్తుల అర్థవంతమైన ఉత్పాదక కార్యకలాపాన్ని చేపట్టడంలోను, వారి ఋణాలను వసూలు చేసుకోవడంలోను సాధించిన విజయంవల్ల నిర్ణయించవలసి ఉంటుంది గాని అవి ఆర్జించే లాభం మీద కాదని కమిటీ సిఫార్సు చేసింది.

నరసింహం కమిటీ చేసిన సిఫార్సులను భారత ప్రభుత్వం అంగీకరించింది. ఆ ప్రకారంగా సెప్టెంబర్ 26, 1975న ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఆర్డినెన్స్ 1975ను భారత రాష్ట్రపతి జారీ చేసినారు. ఈ ఆర్డినెన్స్ స్థానంలో తరువాత ఫిబ్రవరి 9, 1976 తేదీ నాడు ప్రాంతీయ గ్రామీణ బాంకుల చట్టం 1976ను ఆమోదించడం జరిగింది. పర్యవసానంగా అక్టోబర్ 2, 1975 నుంచి ప్రభుత్వం ప్రాంతీయ గ్రామీణ బాంకులను స్థాపించింది.

ఈ చట్టం ప్రకారం 'గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయం, వర్తకం, వాణిజ్యం, పరిశ్రమ, ఇంకా ఇతర ఉత్పాదక కార్యకలాపాల అభివృద్ధి ఉద్దేశంకోసం, ప్రత్యేకంగా సన్నకారు, ఉపాంత రైతులకు, వ్యవసాయ కూలీలు, చేతిపనివాళ్లకు, చిన్న చిన్న వ్యవస్థాపకులకు పరపతి, ఇంకా ఇతర సౌకర్యాలను సమకూర్చడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చెయడం, వాటన్నింటికి సంబంధించిన విషయాలను చూసే దృష్టితో వాణిజ్య బాంకులు ప్రధానంగా ఏర్పాటైనాయి.

## 22.3 మూలధన స్వరూపం

ప్రతి ప్రాంతీయ గ్రామీణ బాంకు అధీకృత మూలధనం ఒక కోటి రూపాయలుండాలి. రిజర్వు బాంకు, ప్రాధికార బాంకులతో సంప్రదించి దీన్ని కనిష్ట మొత్తం రూ. 25 లక్షలకు లోబడి కేంద్ర ప్రభుత్వం తగ్గించనూవచ్చు, పెంచనూవచ్చు. ప్రతి ప్రాంతీయ గ్రామీణ బాంకు జారీచేసిన మూలధనం రూ. 25 లక్షలుంటుంది. ఈ మొత్తంలో 50 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం చందాగా ఇస్తుంది. మిగిలిన 50 శాతంలో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం 15 శాతాన్ని, ప్రాధికార బాంకు 35 శాతాన్ని చందాగా ఇస్తాయి. రిజర్వు బాంకు, ప్రాధికార బాంకులతో సంప్రదించి, కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్వామోదం సంపాదించి ప్రాంతీయ గ్రామీణ బాంకు డైరెక్టర్ల బోర్డు బాంకు జారీ చేసిన మూలధనాన్ని పెంచుకొనే అవకాశం ఉంది. ప్రాంతీయ గ్రామీణ బాంకు వాటాలను భారతీయ ట్రస్టుల చట్టం 1882 సెక్షన్ 20 ప్రయోజనం నిమిత్తం ట్రస్టీ సెక్యూరిటీలుగా పరిగణిస్తారు. బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949 ప్రయోజనం నిమిత్తం వాటిని ఆమోదిత సెక్యూరిటీలుగా కూడా పరిగణిస్తారు.

## 22.4 లక్ష్యాలు

ప్రాంతీయ గ్రామీణ బాంకుల ప్రధాన లక్ష్యాలను కింద పేర్కొనడం జరిగింది.

i) గ్రామీణ ప్రజలకు ప్రత్యేకించి చిన్న తరహా, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి పనివాళ్లు, చిన్న చిన్న వ్యవస్థాపకులకు సకాలంలో, న్యాయమైన షరతులలో పరపతి, ఇంకా ఇతర సౌకర్యాలను సమకూర్చడంద్వారా వ్యవసాయ రంగం, ఇతర గ్రామీణ కార్యకలాపాల అభివృద్ధికి తోడ్పడడం.

ii) గ్రామీణ బీద ప్రజలను వడ్డీ వ్యాపారుల పట్టునుంచి విడిపించడానికి పరపతి ప్రత్యామ్నాయ వనరులను సమకూర్చడం.

iii) గ్రామీణ బీద ప్రజల, సమాజంలో వెనుకబడిన తరగతి ప్రజల పెరుగుతున్న అవసరాలను తీర్చడం.

iv) ఉద్యోగ అవకాశాలను సమకూర్చడం, వ్యవస్థాపకతను అభివృద్ధి చేయడం.

v) గ్రామీణ ప్రాంతాల వ్యాపార ధ్యేయాలను సామాజిక బాధ్యతలతో కలపడం.

## అవగాహన ప్రశ్న – 1

ప్రాంతీయ గ్రామీణ బాంకుల ముఖ్యమైన లక్ష్యాలను పేర్కొనండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 22.5 స్థాపన కేంద్రం

ప్రాంతీయ గ్రామీణ బాంకులకు స్థాపన కేంద్రాన్ని నిర్ణయించడంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇందుకోసం కొన్ని ప్రమాణాలను ఏర్పరచడం జరిగింది.

i) సాపేక్షికంగా వెనుకబడిన ప్రాంతం లేదా గిరిజన ప్రాంతం అయి ఉండాలి.

ii) సహకార బాంకులు చురుగ్గా పాల్గొనని ప్రాంతాలలో కొత్త బాంకును స్థాపించవలసి ఉంటుంది.

iii) ఆ ప్రాంతంలో వాణిజ్య బాంకు శాఖ ఉండకూడదు.

iv) అభివృద్ధిని సాధించడానికి ఆ ప్రాంతానికి వాస్తవమైన స్థోమత ఉండాలి.

## 22.6 లక్షణాలు

ప్రాంతీయ గ్రామీణ బాంకుల ప్రధాన లక్షణాలను కింద పేర్కొనడం జరిగింది:

i) ప్రాంతీయ గ్రామీణ బాంకులు తమ నిర్వహణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రత్యేకంగా చిన్నతరహా, సన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు, గ్రామీణ చేతివృత్తివాళ్ళకు, చిన్నతరహా వ్యవస్థాపకులకు ఋణాలు, అడ్వాన్సులు మంజూరు చేస్తాయి. అంతేగాక వర్తక వ్యాపారాలలోను, ఇంకా ఇతర ఉత్పాదక కార్యకలాపాలలోను నిమగ్నమై ఉన్న, తక్కువ ఉత్పత్తి సాధనాలుగల వ్యక్తులకు ఈ బాంకులు ఋణాలు, అడ్వాన్సులను మంజూరు చేస్తాయి.

ii) వీటి పరిధి నిర్దిష్టమైన భౌగోళిక ప్రాంతానికి వర్తిస్తుంది.

iii) ఈ బాంకులు ఋణాలపై విధించే వడ్డీ ఆ ప్రాంతంలోని సహకార సంఘాలలో లభ్యమవుతున్న వడ్డీ రేట్లకంటే తక్కువగా ఉంటుంది. అంతేగాకుండా ఇవి డిపాజిట్ల మీద మిగిలిన సంస్థలకంటే 0.5 శాతం ఎక్కువగా వడ్డీని చెల్లిస్తాయి.

iv) ఈ బాంకుల వేతన స్వరూపం, వాణిజ్య బాంకుల ఉద్యోగుల వేతన స్వరూపం కంటే తక్కువగా ఉంటుంది. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన స్వరూపంతో సమానంగా ఉంటుంది.

v) ఈ బాంకులు రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా నుంచి సహాయం పొందుతాయి.

vi) ప్రాంతీయ గ్రామీణ బాంకులకు సంబంధించిన ప్రతి రూ. 15 లక్షల సొంత డిపాజిట్ల మీద రూ. 1 కోటి రుణాన్ని మంజూరు చేయడానికి వాటికి అనుమతి ఉంటుంది.

BRAOU

## 22.7 రాయితీలు

పెద్యూల్లు వాణిజ్య బ్యాంకులతో పోలిస్తే ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు రిజర్వు బ్యాంకు కొన్ని రాయితీలను, మినహాయింపులను ఇస్తూ ఉన్నది. అవి: 1. నగదు రిజర్వు నిష్పత్తిని 6 శాతం నుంచి 3 శాతానికి తగ్గించడం, 2. అదనంగా వచ్చే డిమాండ్, టైమ్ లయబిలిటీలకు సంబంధించిన 10 శాతం డిపాజిట్‌ను మినహాయించడం.

రిజర్వు బ్యాంకు అక్టోబర్ 1, 1976న ప్రారంభించిన పరోక్ష ధన సహాయక పథకం కింద ఇస్తున్న పరోక్ష ధనసహాయక సౌకర్యాన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు వినియోగించుకుంటున్నాయి. 1980-81 సంవత్సరంలో 52 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు మంజూరు చేసిన పరోక్ష ధనసహాయక పరిమితుల మొత్తం రూ. 119.64 కోట్లు. ఈ పరిమితుల మీద నిలిచి ఉన్న బాకీల మొత్తం జూన్ 1981 చివరికి రూ. 111.4 కోట్లు. 1981-82 సంవత్సరానికి 66 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు మంజూరైన పరిమితుల మొత్తం రూ. 135.92 కోట్లు. రిజర్వు బ్యాంకు అదే విధమైన పరోక్ష ధనసహాయక సౌకర్యాన్ని కొనసాగించడం, 1981 మార్చి చివరికి 5 కోట్లకంటే ఎక్కువ డిపాజిట్లున్న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు సమాజంలోని బలహీన వర్గాల పరపతి సహాయాన్ని విస్తృతం చేయాలనే ప్రధాన లక్ష్య సాధనకు మాత్రమే గాకుండా తమ డిపాజిట్ వనరులను వినియోగించడంలో ఉన్నత మార్జిన్ పద్ధతిలో ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించడానికి కూడా తోడ్పడింది.

## 22.8 పరపతి విధానం

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పరపతి విధానాన్ని అంటే షరతులు, నియమాలు, సెక్యూరిటీ అపేక్షితాలు, చట్టబద్ధమైన లాంఛనాలు మొదలైన వాటిని సరళం చేయడం జరిగింది. ఆస్తిని తాకట్టు పెట్టడానికి లేదా హక్కు దస్తావేజులను డిపాజిట్ చేయడానికి ఏ విధమైన అపేక్షితం అవసరం లేదు. అప్పు తీసుకొనే వ్యక్తి నో ఎన్‌కంబరెన్స్ ధ్రువపత్రాన్ని సమర్పించాల్సిన లేదా న్యాయపరమైన అభిప్రాయాన్ని పొందాల్సిన అవసరం లేదు. ముగ్గురు ఋణగ్రస్తులతో కూడిన గ్రూప్ గ్యారంటీ మీదనే బ్యాంకు పట్టుబట్టుతుంది. అప్పు తీసుకొనే వ్యక్తికి స్టాంపు శుల్కం నుంచి మినహాయింపు కూడా ఉంటుంది.

బ్యాంకు చిన్న తరహా ప్రజల సహాయం కోసం ఉద్దేశించింది కాబట్టి, కాలహరణమయ్యే లాంఛనాలనన్నింటినీ తొలగించింది. అప్పు తీసుకొనే వ్యక్తి ఋణం మంజూరు కోసం ఒకే ఒక్కమారు బ్యాంకుకు వచ్చేటట్లుగా బ్యాంకు ఏర్పాటు చేసింది. అప్పు తీసుకొనే వ్యక్తిని బ్యాంకరు గ్రామంలోనే ఎన్నుకొంటాడు. (వాణిజ్య బ్యాంకులు సహకార బ్యాంకుల విషయంలో అప్పు తీసుకునే వ్యక్తి ఎన్నోమార్లు బ్యాంకుకు వెళ్లాల్సి వుంటుంది). ఋణాలు తీసుకొన్న వ్యక్తులే మళ్లీ ఋణాలు తీసుకోవడాన్ని నివారించడానికి ఇతర ప్రభుత్వ రంగ సంస్థల నుండి 'బకాయిలు లేని' ధ్రువపత్రాన్ని సమర్పించిన వ్యక్తులకు మాత్రమే బ్యాంకు ఋణాన్ని మంజూరు చేస్తుంది.

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మార్చి 1, 1979 నుంచి ప్రాథమిక సంఘాలకు, వ్యవసాయదారుల సేవా సంఘాలకు మంజూరు చేసిన ప్రత్యేక ఋణాలమీద 9 శాతం వడ్డీ రేటును విధించాలని నిర్దేశించడం జరిగింది. అదే నెలలో చిన్న తరహా నీటి పారుదల, భూమి అభివృద్ధి, చిన్న తరహా రైతుల వివిధ ప్రయోజనాల విషయాలలో వడ్డీ రేటును 8 శాతానికి తగ్గించడం జరిగింది.

## 22.9 పనితీరు మూల్యాంకనం

గ్రామీణ బ్యాంకుల పని తీరు మూల్యాంకనాన్ని కింది శీర్షికల కింద వివరించడమైంది:

బ్యాంకుల సంఖ్య

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏర్పాటు పథకం, అక్టోబర్, 1975లో 5 బ్యాంకులతో మాత్రమే ప్రారంభమైంది. అయితే మార్చి 12, 1976 నాటికి ఈ సంఖ్య 11కు పెరిగింది. తరవాత సంవత్సర కాలంలో

BRAOU

(జూన్ 1977 వరకు) 48 బాంకులు ఏర్పడినాయి. భారత ప్రభుత్వం కొత్త ఆర్థిక విధానాన్ని అనుసరించడం వల్ల, ప్రాంతీయ గ్రామీణ బాంకుల పథకాన్ని పునర్వ్యవస్థీకరించాల్సి వచ్చింది. 1980-81 సంవత్సరంలో 29 ప్రాంతీయ గ్రామీణ బాంకులను ఏర్పాటు చేయడం జరిగింది. 1981 జూన్ చివరికి ఏర్పాటైన ప్రాంతీయ గ్రామీణ బాంకుల మొత్తం సంఖ్య 102. ఈ బాంకులు 18 రాష్ట్రాలలో 172 జిల్లాలకు విస్తరించినాయి. 1983 చివరికి గ్రామీణ బాంకుల సంఖ్య 142కు పెరిగి 247 జిల్లాలకు విస్తరించినాయి. 1985 మార్చి నాటికి దాదాపు 270 జిల్లాలకు విస్తరిస్తూ ప్రాంతీయ గ్రామీణ బాంకుల సంఖ్యను 170కి పెంచాలనే కార్యక్రమాన్ని ఆరో పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభించడం జరిగింది. దేశంలోని ఇతర ఆర్థిక ఏజెన్సీలతో సరిపోల్చినప్పుడు అనేక ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఏర్పాటుకు సంబంధించిన పథకం నిర్వహణ ప్రముఖమైనదని చెప్పవచ్చు.

### డిపాజిట్లు

ప్రాంతీయ గ్రామీణ బాంకు సరాసరి డిపాజిట్లు 1975లో రూ. 3.32 లక్షలుగా ఉండేవి. ఇవి 1978లో రూ. 88.74 లక్షలకు ప్రముఖంగా పెరిగినాయి. 1979 నాటికి ఈ డిపాజిట్లు ఇంకా పెరిగి రూ. 172.38 లక్షలకు చేరుకొన్నాయి.

మొత్తంమీద ప్రాంతీయ గ్రామీణ బాంకులన్నింటి డిపాజిట్లు 1975లోని రూ. 20 లక్షల నుంచి 1976లో రూ. 756 లక్షలకు పెరిగినాయి. ఆ డిపాజిట్లు క్రమంగా పెరిగి 1979లో రూ. 9,826 లక్షలకు వృద్ధి పొందినాయి. అంతేకాకుండా 1982 జూన్ చివరికి 114 గ్రామీణ బాంకుల మొత్తం డిపాజిట్లు రూ. 381 కోట్లుగా ఉండేవి. ఇవి 1983 జూన్ చివరికి 132 ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో రూ. 518 కోట్లుగా వృద్ధి పొందినాయని తెలుస్తున్నది.

### అడ్వాన్సులు

1975 నుంచి అన్ని ప్రాంతీయ గ్రామీణ బాంకులు మంజూరు చేసిన అడ్వాన్సులు ప్రముఖంగా పెరుగుతూ వచ్చినాయి. 1975లో ఈ బాంకులు మంజూరు చేసిన అడ్వాన్సులు 10 లక్షలు. బాంకుల సంఖ్య వాటి శాఖలలో వచ్చిన ప్రముఖమైన పెరుగుదల కారణంగా 1976లో ఈ అడ్వాన్సుల మొత్తం రూ. 747 లక్షలకు పెరిగింది. ఈ అడ్వాన్సులు ఇంకా క్రమంగా పెరిగి 1979 నాటికి రూ. 17,306 లక్షలకు చేరుకున్నాయి. పర్యవసానంగా 1975లో 50.00 శాతంగా ఉన్న పరపతి డిపాజిట్ నిష్పత్తి 1979లో 176.12 శాతానికి పెరిగింది. వాణిజ్య బాంకులతో సరిపోల్చినప్పుడు ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఈ పరపతి డిపాజిట్ నిష్పత్తి ఎంతో ఎక్కువని చెప్పవచ్చు. 1982 జూన్ చివరికి అప్పటి 114 ప్రాంతీయ గ్రామీణ బాంకుల మొత్తం అడ్వాన్సులు రూ. 466 కోట్లయితే 1983 జూన్ చివరికి ఉన్నటువంటి 132 ప్రాంతీయ గ్రామీణ బాంకుల మొత్తం అడ్వాన్సుల మొత్తం రూ. 624 కోట్లు.

BRAOU

ప్రాంతీయ గ్రామీణ బాంకులు మంజూరు చేసిన మొత్తం అడ్వాన్సులలో ప్రధానమైన భాగాన్ని చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు వినియోగించుకొన్నారు. ఈ వర్గాలు వినియోగించుకొన్న వాటా, మొత్తం అడ్వాన్సులలో 61 శాతం నుంచి 65 శాతం మధ్య ఉన్నది. మొత్తం అడ్వాన్సులలో గ్రామీణ చేతి పని వాళ్ళు ఇతరులు వినియోగించుకొన్న వాటా 32 శాతం నుంచి 35 శాతం మధ్య మారుతూ ఉన్నది. మొత్తం అడ్వాన్సులలో పరోక్ష అడ్వాన్సుల వాటా 1977-79 సంవత్సరాలలో 3 శాతం నుంచి 6 శాతం మధ్య మారుతూ ఉన్నది. 1982 జూన్ చివరికి మొత్తం పరపతిలో బలహీన వర్గాల వాటా దాదాపు 91 శాతం ఉన్నది.

### 20 సూత్రాల కార్యక్రమం అమలు

20 సూత్రాల కార్యక్రమం కింద ప్రధానంగా లాభం పొందే వ్యక్తులుగా ఏర్పడే బలహీన వర్గాల పరపతి అవసరాలను తీర్చడానికి ప్రాంతీయ గ్రామీణ బాంకులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్దేశించిన ప్రయోజనాల కోసమే ఋణాలను అందించడం జరిగింది. అయినప్పటికీ ఈ కార్యక్రమం కింద ఉన్న వివిధ పథకాల అమలులో ఎంతో ఉత్సాహంగా పాల్గొనవలసిందని వాళ్ళను ప్రత్యేకంగా కోరడం జరిగింది.

### ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు పరోక్ష ధన సహాయక పథకం

అక్టోబర్ 1, 1976 నుంచి అమలులోకి వచ్చిన పథకం కింద, ఋణాలు, అడ్వాన్సుల సౌకర్యానికి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు హక్కు ఉన్నది. ప్రతి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుకు పరోక్ష ధన సహాయక పరిమితి మొత్తం, ప్రతి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు అప్పులిచ్చే సమిష్టి కార్యక్రమంలో, వరసగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు డిపాజిట్లు, రిజర్వు బ్యాంకు పరోక్ష ధనసహాయం, ప్రాధికార బ్యాంకు అడ్వాన్సుల నిష్పత్తిని సూచించే 15:50:35 నిర్ణీత సూత్రం ప్రాతిపదికగా నిర్ణయమై ఉంటుంది. పరోక్ష ధన సహాయాన్ని బ్యాంకు రేటు కంటే 2 శాతం తక్కువగా అంటే ప్రస్తుతం సంవత్సరానికి 8 శాతం వడ్డీ మీద సమకూరుస్తారు.

### సారథ్య సంఘం

జాతీయ స్థాయిలో, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల కార్యక్రమాల వివరాలను క్షుణ్ణంగా అంచనా వేయడానికి, వాటి ప్రగతిని పర్యవేక్షించడానికి భారత ప్రభుత్వం ఒక సారథ్య సంఘాన్ని ఏర్పాటు చేసింది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల సమస్యలను చర్చించడానికి వాటికి సరియైన మార్గదర్శక సూత్రాలను సమకూర్చడానికి సారథ్య సంఘం సమావేశాలు నియత కాలికంగా జరిగినాయి.

---

## 22.1 సమస్యలు

---

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఎదుర్కొనే సమస్యలను కింద చర్చించడమైంది.

i) గడువుమీరిన రుణాలు: గడువు మీరిన ఋణాల పెరుగుదల ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ప్రధాన సమస్య. అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విషయంలో, పెరిగిన డిమాండ్లకు సంబంధించి, గడువుమీరిన ఋణాల పరిస్థితి వివరాలు తెలియడం లేదు. 1982 డిసెంబర్ చివరికి అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల గడువు మించిన ఋణాలు రూ. 128 కోట్లకు పెరిగినాయి. ఈ మొత్తం, ఆ బ్యాంకుల మొత్తం నిలిచి ఉన్న బాకీలు (outstanding) రూ. 577 కోట్లలో 22.2 శాతంగా రూపొందింది. అంతకంటె ఎక్కువ ఆరు సంవత్సరాలు పూర్తి చేసిన 40 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విషయంలో గడువు మీరిన ఋణాల శాతం 24 గా స్పష్టంగా తేలింది. పెరిగిన డిమాండ్, నిలిచిఉన్న బాకీ ఋణాల మొత్తంలో సగంగా ఉంటుందనే పూర్వ భావన మీద వసూలు శాతం 50 నుంచి 55 శాతం వరకు మాత్రమేనని తెల్పవచ్చు. రాబోయే సంవత్సరాలలో ఈ బ్యాంకుల పరిస్థితి మరింత దిగజారిపోయే అవకాశముంది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు గడువుమీరిన ఋణాలను తగ్గించడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం అవసరం.

BRAOU

ii) పెరుగుతున్న నష్టాలు: 1981 సంవత్సరంలో 107 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో 42 బ్యాంకులు నష్టాలపాలైనాయి. 1981 చివరికి 5, అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పూర్తి చేసిన 11 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు కూడా నష్టాలను చూపిస్తూ ఉండడం అధికంగా గందరగోళ పరిచే విషయం. కొన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విషయంలో నష్టాల మొత్తం, వాటి చెల్లించిన మూలధనం మొత్తాన్ని మించిపోయింది. అట్లాంటి బ్యాంకులు ఆ పరిస్థితి నుంచి బయటపడడం అత్యంత కష్టమైన విషయమని భావించడమైంది. 1982వ సంవత్సరంలో అధిక సంఖ్యలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు నష్టాల పాలైనాయని సేకరించడమైంది.

ఈ పరిస్థితి మరింత దిగజారిపోవడానికి అవకాశమున్న కొన్ని కారణాలను కింద పేర్కొనడం జరిగింది. ఎ) సిబ్బంది వేతనాలు, భత్యాల సవరణ, పర్యవసానంగా వ్యవస్థాగతమైన వ్యయాలలో పెరుగుదల, బి) అక్టోబర్ 21, 1982 నుంచి డిపాజిట్ల మీద వడ్డీ రేట్ల హెచ్చింపు సవరణ, ఏప్రిల్ 1, 1983 నుంచి ఋణాలనిచ్చే రేట్లలో తగ్గింపుల కారణంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు లభించే మార్జిన్‌లో తగ్గింపు. సి) ముందుగా స్థాపితమైన ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, ఋణాలనిచ్చే కార్యక్రమాల కోసం తమ సొంత నిధుల నుంచి ఎక్కువ మొత్తాన్ని సమకూర్చాలనే రిజర్వు బ్యాంకు పరోక్ష ధన సహాయక పథకం సవరణ. డి) సాధారణ గ్యారంటీ ఫీజు చెల్లించడం మొదలైన వాటికి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు నాలుగు అంతకంటే ఎక్కువ సంవత్సరాలకు పూర్వం ఏర్పడి ఉండాలనే డిపాజిట్ భీమా, పరపతి గ్యారంటీ కార్పొరేషన్ పథకం సవరణ. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్వయంభరణ శక్తి గలవిగా చేయడానికి సంబంధిత శాఖలన్నీ సత్వర చర్యలను తీసుకోవడానికి ఇది సరైన సమయం.

iii) సుదీర్ఘ ఫలనకాలం: లభ్యమవుతున్న దత్తాంశ విశ్లేషణ ఆధారంగా, 1978 జూలై తరువాత ఏర్పరచిన ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో ఫలనకాలం, అంతకు మునుపు ఏర్పరచిన బాంకులతో పోల్చినపుడు సుదీర్ఘమని గమనించడం జరిగింది. 1977 జూన్ వరకు ఏర్పరచిన ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో వాటి స్థాపనకు రెండు సంవత్సరాల తరువాత సరాసరి మీద సమోదైన నిల్చి ఉన్న బాకీ ఋణాలు దాదాపు రూ. 1.5 కోట్లు. 1978లోను ఆ తరువాత ఏర్పరచిన బాంకుల విషయంలో వాటి స్థాపన తరవాత రెండు సంవత్సరాల తరవాత వాటి నిల్చి ఉన్న బాకీ ఋణాలు కోటి రూపాయిల కంటే తక్కువ ఇది కింది అంశాల ప్రభావ ఫలితమని తెలుస్తున్నది. 1) తగినంత స్తోమత లేని ప్రాంతాలను ఎంపిక చేయడం, 2) ఇటీవలి కాలంలో ఏర్పడిన ప్రాంతీయ గ్రామీణ బాంకులకు మార్గదర్శకం, ప్రోత్సాహాలనివ్వడంలో సంబంధిత ఏజెన్సీలలో ఉత్సాహం లోపించడం.

iv) పరిమితమైన పెట్టుబడి మార్గాలు: వాణిజ్య బాంకులతో పోల్చినప్పుడు ప్రాంతీయ గ్రామీణ బాంకుల పెట్టుబడి మార్గాలు చాలా పరిమితమైనవి. ప్రాథమికంగా ఈ బాంకుల ఋణం బలహీనవర్గాలకు మాత్రమే పరిమితమైంది. ఈ ఋణాలమీద అవి 10 శాతం నుంచి 11.5 శాతం వరకు వడ్డీ ఆర్జిస్తాయి. ప్రాధికార బాంకులలో కరెంట్ ఖాతాలలో డిపాజిట్ చేసిన మిగులు నిధుల మీద ఆ బాంకులు సంవత్సరానికి 9 శాతం వడ్డీ ఆర్జిస్తాయి. అయితే 60 రోజులకు మించిన పిలువు డిపాజిట్ల మీద అవి 11.5 శాతం వడ్డీని పొందుతాయి. అట్లా గాకుండా, ఐదు సంవత్సరాలు అంతకంటే ఎక్కువ కాలం తరవాత పరిపక్వమయ్యే కాల పరిమితి డిపాజిట్ల మీద అవి 11 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఆ విధంగా, అట్లాంటి డిపాజిట్ల మీద వ్యవస్థాగతమైన వ్యయాలకు సమకూర్చిన తరవాత ఎక్కువగా నష్టపోతున్నాయి. ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఋణాలనందించే కార్యక్రమాల పరిధిని విస్తృతం చేయడాన్ని అధికారులు పరిశీలించవచ్చు (ఇట్లా ఇచ్చే ఋణ పథకాలు నిర్దేశిత సమూహాలకు రక్షణ కల్పించేవిగా-నిర్దేశిత సమూహాలైన ట్రాక్టర్లు, చిన్నతరహా నీటిపారుదల పథకాలకిచ్చే ఋణాలు, చిన్న తరహా, సన్నకారు రైతులు కాని వారికిచ్చే ఋణాలు ముఖ్యంగా ఈ వర్గాల వారికి ఋణ సహాయాన్నందించే ప్రాంతాల్లోని నిర్దేశిత వర్గాలకే పరిమితమై ఉండాలి).

v) నియంత్రణ-పర్యవేక్షణ: ప్రాంతీయ గ్రామీణ బాంకుల వ్యవహార, వ్యాపారాల సాధారణ అధివీక్షణ, నిర్దేశం, నిర్వహణలు భారత ప్రభుత్వం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రాధికార బాంకులు నామనిర్దేశం చేసిన డైరెక్టర్లతో కూడిన డైరెక్టర్ల బోర్డు మీద ఆధారపడి ఉంటాయి. వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి జాతీయ బాంకు, ప్రాంతీయ గ్రామీణ బాంకులను పర్యవేక్షిస్తుంది. ఆ బాంకులను క్రమబద్ధం చేసే విధులను రిజర్వు బాంకు పరిశీలిస్తుంది. వ్యవస్థాపరమైన విషయాలకు సంబంధించిన విస్తృత విధానాలు, ఋణాలనిచ్చే విధానాలు మొదలైన వాటి మీద నిర్ణయాలను, ప్రాంతీయ గ్రామీణ బాంకులకు సంబంధించిన సారథ్య సంఘం చాలా సందర్భాల్లో భారత ప్రభుత్వంతో సంప్రదించి తీసుకొంటుంది. రాష్ట్ర స్థాయిలో, వివిధ ప్రాంతీయ గ్రామీణ బాంకుల దృక్పథంలో ఏకరూపత ఉండడానికి రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీలను కూడా రూపొందించడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీల సూచనల మీద భారత ప్రభుత్వం సిబ్బంది విషయాలలో నిర్ణయాలు తీసుకొంటుంది. ప్రాథమిక సిబ్బంది శిక్షణా సౌకర్యాలు, నిర్ణీతమైన మేరకు పరోక్ష ధనసహాయం వంటి విషయాలలో ప్రాంతీయ గ్రామీణ బాంకులు ప్రాధికార బాంకు మీద ఆధారపడతాయి. ప్రాంతీయ గ్రామీణ బాంకుల అభివృద్ధిలో ప్రాధికార బాంకుల పాత్రను బాధ్యతను ఇంతవరకు పేర్కొనలేదు. అయితే సాధారణంగా ఆ బాంకులు తమ ప్రాంతీయ గ్రామీణ బాంకులకు సాధారణ సలహాలను, ప్రోత్సాహాలను సమకూర్చాలని, ఆశించిన లక్ష్యాలను సాధించే పరిస్థితిలో అవి ఉండేటట్లుగా వాటి కార్యకలాపాలను పర్యవేక్షించాలని ఆశించడం జరిగింది. ప్రాంతీయ గ్రామీణ బాంకులు వివిధ ఏజెన్సీల నియంత్రణలో ఉన్నందువల్ల, ప్రధాన విషయాలమీద నిర్ణయాలు తీసుకోవడంలో ఎక్కువ కాలం పడుతున్నదనే ఒక అభిప్రాయం ఆ బాంకుల మధ్య ఉన్నది. అన్ని సంబంధిత ఏజెన్సీల పాత్రలను స్పష్టంగా నిర్వచించడం అవసరం. ప్రాంతీయ గ్రామీణ బాంకుల సంఖ్యలో పెరుగుదల, ఆ బాంకులు ఎదుర్కొంటున్న సమస్యల స్వభావాన్ని చూసినప్పుడు, వాటికి సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించడానికి ఒక కేంద్ర ఏజెన్సీ అవసరముంది.

vi) సిబ్బంది వనరులు: ప్రాంతీయ గ్రామీణ బాంకులకు ప్రాధికార బాంకు సమకూరుస్తున్న సిబ్బంది పరిధి, నాణ్యత ప్రత్యేకించి ప్రాథమిక దశలలో చాలదని గమనించడమైంది. ప్రాధికార బాంకు

BRAOU

ఉపనియుక్తం చేసిన అధికారులలో చాలా మంది ప్రాంతీయ గ్రామీణ బాంకులలో పరిపాలనాధికారాలతో ఉండటానికి అన్ని సమయాల్లో ఉత్తమ అధికారులు కారు. ప్రాంతీయ గ్రామీణ బాంకులు భర్తీ చేసిన సిబ్బంది సాధారణంగా అనుభవహీనులై ఉంటారు. వారికి ఇచ్చే శిక్షణ ప్రత్యేకించి ఉద్యోగ శిక్షణ, స్వతంత్రంగా నిర్వహణ బాధ్యతలను స్వీకరించడానికి వారిని సంసిద్ధులను చేయడానికి సరిపోవడం లేదు. ప్రాంతీయ గ్రామీణ బాంకు అధ్యక్షుడు హాజరవ్వడానికి పని స్వభావం దృష్ట్యా ప్రస్తుత ఉద్యోగులు ప్రత్యేకించి మిడిల్ మేనేజ్‌మెంట్ గ్రేడ్‌కు సంబంధించిన ఉద్యోగులు తమపై ఉంచిన బాధ్యతను నిర్వహించడానికి సమర్థులు కారు. ప్రాంతీయ గ్రామీణ బాంకును నిర్వహించడానికి కావలసిన అనుభవం, పరిపక్వత వాళ్లకు కొరవడింది. ప్రాంతీయ గ్రామీణ బాంకుల వ్యవహారాలను సక్రమంగా నిర్వహించడానికి ఆ బాంకులను అనుభవజ్ఞులైన, సమర్థులైన అధికారులు నిర్వహించడం అవసరం.

చాలా రాష్ట్రాలలో ప్రాంతీయ గ్రామీణ బాంకుల సిబ్బంది టర్నోవర్ చాలా ఎక్కువగా ఉన్నది. ఆ సిబ్బంది ఇతర సర్వీసులకు మొదటి మెట్టుగా లేదా ఇంకో చోట ఉద్యోగం రానంత వరకూ తాత్కాలిక ఏర్పాటుగా ప్రాంతీయ గ్రామీణ బాంకులను పరిగణిస్తారు. ప్రాంతీయ గ్రామీణ బాంకులలో, అధికారులకు ఏ విధమైన పదోన్నతి విధానం లేనప్పుడు, తమ పరిపాలన కార్యాలయాలలో విధులకు, నియంత్రణకు లేదా పెద్ద పెద్ద శాఖలను నిర్వహించడానికి యుక్తమైన తమ సొంత కేడర్‌ను ఆ బాంకులు నిర్మించలేదు. ఈ మధ్య కాలంలో ప్రాంతీయ గ్రామీణ బాంకులలోని యూనియన్లు, వేతనాలు, భత్యాలలోను, ఇతర ద్రవ్య లాభాలలోను వాణిజ్య బాంకులతో సమానం కోసం డిమాండ్లను లేవనెత్తాయి. ప్రాంతీయ గ్రామీణ బాంకు యూనియన్లతో సక్రమమైన సంభాషణలు లేనప్పుడు, ఆ బాంకు సిబ్బందిలో ఆగ్రహం, అసంతృప్తులు పెరుగుతాయి. భారత ప్రభుత్వం లేదా వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి జాతీయబాంకు యూనియన్లతో వారి కోర్కెలను గురించి చర్చించి, ప్రాంతీయ గ్రామీణ బాంకుల విశాలమైన చట్రంలో సాధ్యమైన వాటిని పరిశీలించవచ్చు. ఏమైనప్పటికీ, వాణిజ్య బాంకులతో సమానంగా తమ ఉద్యోగులకు వేతనాలు, భత్యాలు చెల్లించడం ప్రాంతీయ గ్రామీణ బాంకులకు సాధ్యం కాదు. అట్లా చెల్లించినట్లయితే ఈ బాంకుల స్వయంభరణ శక్తి ప్రమాదకరమైన స్థితిలో పడుతుంది.

vii) ఇతర సమస్యలు: ప్రాంతీయ గ్రామీణ బంకులు, తాము ఎక్కువ వడ్డీ రేటు ఇస్తున్నటువంటి డిపాజిట్ల సమీకరణలో కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నాయి. సమర్థవంతమైన డిపాజిట్‌దారుల నుంచి ప్రధానంగా ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుల నుంచి కొన్ని ఇబ్బందికరమైన ప్రశ్నలను బాంకులు ఎదుర్కొంటున్నాయి.

నియమాలను, షరతులను సరళం చేయడం వల్ల గ్రామీణ ప్రజలు అధికంగా ఋణాలను కోరుతున్నారు. వివిధ ప్రయోజనాలతో ఋణాల కోసం వేల కొద్దీ గ్రామీణ ప్రజలు బ్రాంచి కార్యాలయాల వద్ద కాచుకొని ఉన్నారు. మర్యాదపూర్వకంగా 'లేదు' అని ఎట్లా చెప్పడమనేది ప్రస్తుతం శాఖలు ఎదుర్కొంటున్న సమస్య.

గ్రామీణ ప్రాంతాలలో సరిపోయినంత అవస్థాపన సౌకర్యాలు లేకపోవడం మరొక సమస్య.

---

అవగాహన ప్రశ్న -2

---

ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఎదుర్కొంటున్న సమస్యలను పేర్కొనండి.

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

BRAOU

## 22.11 సారాంశం

సహకార సంస్థలు, వాణిజ్య బ్యాంకులు గ్రామీణ ప్రాంతాలలో పెరుగుతున్న సంస్థాపూర్వక పరపతి అవసరాలను తీర్చలేకపోయాయి. ఈ అవసరాన్ని తీర్చడానికి, నరసింహం కమిటీ సిఫారసుల మేరకు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించడం జరిగింది. ఈ బ్యాంకుల మూలధనంలో 50 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం 15 శాతాన్ని, ప్రాధికార బ్యాంకు 35 శాతాన్ని చందాగా ఇస్తాయి.

గ్రామీణ ప్రజలకు ప్రత్యేకంగా చిన్న తరహా, సన్నకారు వ్యవసాయ దారులు, వ్యవసాయ కూలీలు, చిన్న చిన్న వ్యవస్థాపకులకు పరపతి, ఇంకా ఇతర సౌకర్యాలను అందించడం ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ప్రధాన లక్ష్యం. ఈ బ్యాంకులు సాధారణంగా వెనుకబడిన ప్రాంతంలో స్థాపించబడుతాయి. ఇవి రిజర్వు బ్యాంకు నుండి ఆర్థిక సహాయాన్ని పొంది, సహకార సంస్థలకంటె తక్కువ వడ్డీ రేట్లకు ఋణాలను అందజేస్తాయి. ఈ బ్యాంకులు రిజర్వు బ్యాంకు అందించే కొన్ని రాయితీలను కూడా పొందుతాయి. ఈ బ్యాంకులు సరళమైన ఋణ విధానం ప్రకారం అప్పులను మంజూరు చేస్తాయి. అప్పు తీసుకొనే వ్యక్తి ఆస్తిని తాకట్టు పెట్టే లేదా హక్కు దస్తావేజులను డిపాజిట్ చేయాల్సిన అవసరం లేదు.

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు శాఖలను విస్తరించడంలో, డిపాజిట్లను సేకరించడంలో, అప్పులను మంజూరు చేయడంలో, నాబార్డ్ నుండి ఆర్థిక సహాయం పొందడంలోను మంచి అభివృద్ధిని సాధించాయి. అయినప్పటికీ, ఈ బ్యాంకులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వాటిలో ముఖ్యమైనవి పెరుగుతున్న గడువు మీరిన ఋణాలు, పరిమితమైన పెట్టుబడి మార్గాలు, అనుభవం లేని సిబ్బంది.

## 22.12 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. i) ప్రత్యేకంగా చిన్న తరహా, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి పనివారు, చిన్న చిన్న వ్యవస్థాపకులకు పరపతి, ఇతర సౌకర్యాలను అందించడం ద్వారా వ్యవసాయ రంగం, ఇతర గ్రామీణ కార్యకలాపాల అభివృద్ధికి తోడ్పడడం.
   ii) గ్రామీణ పేద, సమాజంలో వెనుకబడ్డ ప్రజల పెరుగుతున్న అవసరాలను తీర్చడం.
   iii) ఉద్యోగ అవకాశాలను సమకూర్చడం, వ్యవస్థాపకతను అభివృద్ధి చేయడం.
2. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలు
   i) పెరుగుతున్న గడువు మీరిన బకాయిలు
   ii) సంచితమవుతున్న నష్టాలు
   iii) పరిమితమైన పెట్టుబడి మార్గాలు
   iv) అనేక ఏజెన్సీల నియంత్రణ
   v) అనుభవం ఉన్న సిబ్బంది లేకపోవడం

## 22.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల స్థాపనను, ప్రగతిని వర్ణించండి.
2. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించి, వాటిని తగ్గించడానికి చర్యలు సూచించండి.

### బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:

1. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పరపతి విధానాన్ని ఎట్లా సరళం చేయడం జరిగింది?

BRAOU

2. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల మూలధన స్వరూపాన్ని వివరించండి.

3. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల లక్ష్యాలను వివరించండి.

4. నరసింహం కమిటీ చేసిన సిఫారసు లేవి?

5. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల లక్షణాలను పేర్కొనండి.

6. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు శాఖ స్థాన నిర్ధేశాన్ని ప్రభావితం చేసే అంశాలను వివరించండి.

## 22.14 సిఫారసు చేసిన పుస్తకాలు


1. Desai S.M. : Rural Banking in India
2. Panandekar S.G. : Banking in India
3. Joshi N.C. : Indian Banking


## 22.15 పదకోశం

ప్రాంతీయ గ్రామీణ బాంకులు : ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలలో చిన్న తరహా, సన్నకారు రైతులకు పరపతి, ఇతర సౌకర్యాలను సమకూర్చడానికి స్థాపించిన బాంకులు.

ప్రాధికార బాంకు : ప్రాంతీయ గ్రామీణ బాంకును ప్రారంభించే ప్రభుత్వ రంగ బాంకు.

BRAOU

# భాగం–23: లీడ్ బాంకు, ఇతర అనుబంధ పథకాలు

విషయక్రమం

23.0 ఉద్దేశాలు
23.1 పరిచయం
23.2 లీడ్ బాంకు పథకం
23.3 సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ
23.4 ఉపాంత రైతులు, వ్యవసాయ కార్మికుల ఏజన్సీలు
23.5 రైతు సేవా సంఘాలు
23.6 భేదాత్మక వడ్డీరేట్ల పథకం
23.7 సారాంశం
23.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
23.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
23.10 సిఫారసు చేసిన పుస్తకాలు
23.11 పదకోశం

## 23.0 ఉద్దేశాలు

లీడ్ బాంకు భావన, విధులు, లీడ్‌బాంకు పథకం సాధించిన ప్రగతి, ఇతర అనుబంధ పథకాలను వివరించడం ఈ భాగం ఉద్దేశాలు.

దీనిని పూర్తి చేసిన తర్వాత, మీరు:

- లీడ్ బాంక్ పథకాన్ని వివరించగలగాలి;
- లీడ్ బాంక్ విధులను గుర్తించగలగాలి;
- లీడ్ బాంక్ పథకం ప్రగతిని వర్ణించగలగాలి;
- సన్నకారు రైతుల అభివృద్ధి ఏజన్సీని వివరించగలగాలి;
- ఉపాంత రైతుల-వ్యవసాయ కూలీల ఏజన్సీ, రైతు సేవా సంఘాల లక్ష్యాలను పేర్కొనగలగాలి;
- భేదాత్మక వడ్డీరేట్ల పథకాన్ని వర్ణించగలగాలి.

## 23.1 పరిచయం

గ్రామీణ ప్రాంతాలకు బాంకింగ్ సౌకర్యాలను విస్తరించే ఉద్దేశంతో లీడ్ బాంక్ పథక ప్రవేశ పెట్టబడింది. సన్నకారు రైతులు, సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేసే ఉద్దేశంతో వివిధ ఇతర పథకాలను కూడా రూపొందించడం జరిగింది. ఈ భాగంలో వీటిని గురించి తెలుసుకొందాం.

## 23.2 లీడ్ బాంకు పథకం

"సామాజిక లక్ష్యాల అమలుకు వ్యవస్థాపర అంశాల కార్యచట్రం (frame work) రూప కల్పనకు 'జాతీయపరపతి సమితి', ఆచార్య డి.ఆర్ గాడ్గిల్ అధ్యక్షతన ఒక అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేసింది. 'బాంకింగ్, పరపతి స్వరూపాల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు' కార్యక్రమాల తయారీలో క్షేత్రవాదపద్ధతి (Area Approach Method)ని ఈ అధ్యయన బృందం సిఫార్సు చేసింది. క్షేత్రవాద పద్ధతి ప్రకారం భారత

రిజర్వు బాంకు 1967 డిసెంబరులో లీడ్‌బాంకు పథకాన్ని ప్రవేశపెట్టింది. అధ్యయన బృందం, ప్రధానమైన ప్రాదేశిక, కార్యపర లోపాల (gaps) ను కొన్నింటిని గుర్తించింది. వివిధ రాష్ట్రాలు, ముఖ్యంగా నగర ప్రాధాన్యత దృష్ట్యా అసమానంగా వ్యాపించిన బాంకింగ్ కార్యాలయాలను, బాంకింగ్ వ్యాపారాన్ని అధ్యయన బృందం గుర్తించింది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు, జనాభా తక్కువగా గల కేంద్రాల నుంచి జనాభా ఎక్కువ గల కేంద్రాలకు వనరులు ప్రవహించడాన్ని కూడా అధ్యయన బృందం గమనించింది. ఆర్థిక వ్యవస్థలో విభిన్న వర్గాల మధ్య నెలకొన్న అసమాన పరపతి పంపిణీని ఋణ పరపతి సౌకర్యం కొన్ని వర్గాలకు సరిగా లభ్యంకాక పోవడాన్ని అధ్యయన బృందం ఉదహరించగలిగింది. పరపతి, బాంకింగ్ సౌకర్యాల విస్తరణలో ప్రణాళికలను తయారు చేసేటప్పుడు స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. చివరికి బాంకింగ్ స్వరూపాభివృద్ధి కోసం ఉద్దేశించిన ప్రణాళికలు, కార్యక్రమాల రూపకల్పనలో 'క్షేత్ర వాద పద్ధతి' ఎంపికను సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులతో పాటు నిర్దిష్ట జిల్లాలను బాంకులకు అప్పగించాలని, బాంకులు సమైక్య బాంకింగ్ సౌకర్యాల నందించడంలో మార్గదర్శకంగా పనిచేయవలసి ఉంటుందని కూడా ఈ అధ్యయన బృందం భావించింది.

భారతీయ రిజర్వు బాంకు 1969 ఆగస్టులో 'నారిమన్' అధ్యక్షతన ఒక బాంకర్ల కమిటీని నియమించింది. దేశంలో బాంకింగ్ సౌకర్యాలు లేని జిల్లాల్లో ఒక ఉపయుక్త సమన్వయ కార్యక్రమాన్ని రూపొందించాల్సిన బాధ్యతను కమిటీకి అప్పగించింది. బాంకులకు కొన్ని జిల్లాలను కేటాయించాలని, ఆ జిల్లాల్లో బాంకు శాఖలను విస్తరించడంలోనూ, పరపతి సౌకర్యాలను విస్తృత పరచడం లోనూ బాంకింగ్ అభివృద్ధి సంభావ్యతను సర్వే చేయడంలోనూ నాయకత్వం వహిస్తాయని నారిమన్ కమిటీ సిఫార్సు చేసింది. ఈ సూత్రాల ప్రాతిపదికగా భారతీయ రిజర్వుబాంకు లీడ్ బాంకు పథకాన్ని రూపొందించింది. ఈ సందర్భంగా దేశంలోని అన్ని జిల్లాలను స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బాంకులకు, జాతీయం చేయబడ్డ 14 వాణిజ్య బాంకులకు, మరో మూడు ప్రయివేటు బాంకులకు కేటాయించడం జరిగింది. బొంబాయి మహానగరం, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, చండీఘర్, గోవా ప్రాంతాలు ఈ పథకం కింద చేర్చలేదు. మరో విధంగా చెప్పాలంటే ఈ నగరాలలోని బాంకులు తప్ప దాదాపు భారత దేశమంతా లీడ్ బాంకు పథకం పరిధిలోకి వచ్చింది.

లీడ్ బాంకు విధులు

1. సంబంధిత జిల్లాలో వనరులను, బాంకింగ్ అభివృద్ధి విషయంలో అవకాశాన్ని సర్వే చేయడం

2. బాంకింగ్ ఖాతాలు లేని ప్రాంతాల్ని, ముఖ్యంగా వడ్డీ వ్యాపారుల పైన ఆధారపడ్డ పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాలను, ఇతర వ్యవస్థాపనలను, వ్యవసాయ క్షేత్రాలను సర్వే చేయడం.

3. వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పాదనల మార్కెటింగ్, నిల్వ, గిడ్డంగి సదుపాయాల వంటి సౌకర్యాలను పరిశీలించడం, జిల్లాలోని మార్కెటింగ్ అవకాశాలతో పరపతిని అనుసంధానం చేసే సౌకర్యాలను పరిశీలించడం

4. రసాయనిక ఎరువులను, ఇతర వ్యవసాయ ఉత్పత్తి వస్తువుల నిల్వకు సంబంధించి సౌకర్యాలను, సాధన సామగ్రి మరమ్మతులను, సర్వీసింగ్ సౌకర్యాలను అధ్యయనం చేయడం.

5. చిన్న చిన్న మొత్తాలలో అప్పు తీసుకునే వ్యక్తులకు, సన్నకారు రైతులకు సలహాలివ్వడానికి, అనుక్రమాన్ని, ఋణాల అంతిమ ప్రయోజనాన్ని తనిఖీ చేయడానికి సిబ్బందిని నియమించడం, శిక్షణ ఇవ్వడం.

6. ఇతర ఋణ ప్రధాన సంస్థలకు సహాయపడడం

7. ప్రభుత్వ, క్వాజీ ప్రభుత్వ ఏజన్సీలతో సంబంధాలకు వారధిగా నిలబడడం

8. జిల్లాలో నిర్వహణలో వున్న ఇతర బాంకులకు కన్సార్టియమ్ నాయకుడిగా వ్యవహరించడం, డిపాజిట్ల సమీకరణ, వాస్తవ, సంభావ్య పరపతి అవసరాలను నిర్దేశించి, వాటిని తీర్చడంలో ఆ బాంకుల సహకారాన్ని పొందడం.

BRAOU

## లీడ్ బాంకు పథకం–ప్రగతి

బాంకు కార్యకలాపాలు, కొత్త శాఖలను తెరవడానికి అవకాశమున్న కేంద్రాల ఏర్పాటుకు సర్వేలను పూర్తి చేయడం ఈ కార్యక్రమంలోని మొదటిదశ. దాదాపు అన్ని జిల్లల్లోనూ సర్వేలు పూర్తయినాయి.

రెండో దశలో ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలు పరచవలసి ఉంటుంది. ఇంత వరకు 377 జిల్లాలకు జిల్లా పరపతి ప్రణాళికలను రూపొందించాయి. దాదాపు 359 జిల్లాల ప్రణాళికలను జూన్ 30, 1978 నాటికి అరంభించడం జరిగింది. మిగిలిన ఐదు జిల్లాల పరపతి ప్రణాళికల తయారీ 1978 మార్చి చివరికల్లా పూర్తవు తుందని ఆశించడం జరిగింది.

భారతీయ రిజర్వు బాంకు డిసెంబరు 20, 1979 నాటికి అమలులో ఉన్న పరపతి ప్రణాళికలను నిలుపు చేసి 1980 సంవత్సరం వార్షిక ప్రణాళికతో పాటు, జనవరి 1980, డిసెంబరు 1982 సంవత్సరాల కాలానికి కొత్తగా ప్రణాళికలను తయారు చేయమని లీడ్ బాంకులకు సలహాలిచ్చింగి. రెండోదశలో పరపతి ప్రణాళికల ఏకరూపతను సాధించడానికి భారతీయ రిజర్వు బాంకు అన్ని లీడ్ బాంకులకు మార్గదర్శక సూత్రాలను జారీ చేసింది. 397 జిల్లాలలో 357 జిల్లాలకు 1980 జూన్ కల్లా జిల్లా పరపతి ప్రణాళికలను తయారు చేయడం జరిగింది. లీడ్ బాంకులు అందించిన సమాచారం ప్రకారం 1983-85 కాలంలో అన్ని జిల్లాలలో జిల్లా పరపతి ప్రణాళికలు ప్రారంభింపబడ్డాయి.

## లీడ్ బాంకుపథకం పనితీరు సమీక్షాబృందం

లీడ్ బాంక్ పథకం పనితీరును సమీక్షించడానికి నవంబరు 1981న ఒక నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ బృందం పరిధిలోకి వచ్చే కొన్ని ముఖ్యమైన అంశాలను కింద పొందుపరచడం జరిగింది.

i) జిల్లా పరపతి ప్రణాళికల తయారీ అమలు సమీక్షించడం, ఈ ప్రణాళికలలో పాల్గొంటున్న వివిధ వ్యవస్థల కార్యకలాపాల విషయంలో క్రమమైన, సార్థకమైన సమన్వయాన్ని సాధించడానికి సూచనలివ్వడం.

ii) లీడ్ బాంకుల పాత్రను సమీక్షించడం, ఆ బాంకులు ఇంకా సమర్థ వంతంగా పనిచేయడానికి తీసుకోవలసిన చర్యలను సూచించడం. జిల్లా స్థాయిలోనూ ఇతర స్థాయిలలోనూ లీడ్ బాంకుల, లీడ్ బాంకులు కాని వాటికి సంబంధించి వ్యవస్థాపరమైన ఏర్పాటు అభివృద్ధికి చర్యలను సూచించడం.

iii) జిల్లా సంప్రదింపు మండలి స్థాయీ సంఘాల పాత్రను పరిశీలించడం, అవి సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన సూచనలివ్వడం.

నిర్వహణ బృందం సిఫార్సులను భారతీయ రిజర్వు బాంకు స్వల్ప సవరణలతో ఆమోదించింది. నిర్వహణ బృందం చేసిన సిఫార్సులను కొన్నింటిని కింద ఇస్తున్నాం.

i) జిల్లా సంప్రదింపు మండలి స్థాయీ సంఘాలకు సార్థకమైన రూపాల నివ్వడానికి వీలుగా పునర్నిర్మించడం.

ii) జిల్లా స్థాయి సమీక్షా సంఘాన్ని ఏర్పాటు చేయడం.

iii) లీడ్ బాంకులు లేని జిల్లాల్లో జిల్లా ప్రత్యేక సమన్వయాధికారులను నియమించడం.

---

**అవగాహన ప్రశ్న –1**

---

లీడ్ బాంకు ముఖ్యమైన విధులను పేర్కొనండి.

..............................................................................................................................

..............................................................................................................................

BRAOU

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 23.3 సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ

అఖిల భారత గ్రామీణ పరపతి సమీక్షా మండలి (1969) సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ స్థాపనకు సిఫార్సు చేసింది. చిన్న కమతాలైనప్పటికీ ఆర్థికంగా స్వయంభరణ శక్తిగల కమతాలున్న వ్యవసాయదారులకు సహాయపడడమే సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ స్థాపన ప్రధాన లక్ష్యం. వ్యవస్థీకృత, వ్యవస్థీకృతం కాని బ్యాంకింగ్ రంగాలు సన్నకారు రైతులను ఉపేక్షిస్తూ వచ్చాయి. కాబట్టి గ్రామీణ ఆర్థికత విషయంలో సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీల ప్రారంభం అభివృద్ధికి ఒక గుర్తుగా చెప్పవచ్చు. భారత ఆర్థిక వ్యవస్థలో గ్రామీణ రంగానికి ఈ ఏజెన్సీ ద్వారా ద్రవ్యం ప్రవహిస్తుంది. వ్యవస్థీకృతమైన ఆర్థిక సంస్థల గొలుసు కట్టులో ఈ ఏజెన్సీ ముఖ్యమైన అనుసంధానంగా రూపొందుతుంది.

మార్గదర్శక ప్రాతిపదిక (pilot basis) పైన ఎంపిక చేసుకొన్న 46 జిల్లాలలో సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీలను స్థాపించడం జరిగింది. ఈ ఏజెన్సీలు చేయవలసిందల్లా (i) తమ ప్రాంతాలలో సన్నకారు రైతులైనప్పటికీ స్వయంభరణ శక్తి గల రైతులను గుర్తించాలి, (ii) రైతుల సమస్యలను గుర్తించగలగాలి, (iii) ఈ కోవకు చెందిన రైతులకు సంస్థాపరమైన పరపతి ఉత్పాదకాలను సమకూర్చాలి. ఉత్పత్తి సామర్థ్యానికి పెంపుదల విషయంలో సహాయ పడగలగాలి.

సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీలు తమ ప్రాంతాల్లో ఉంటున్న సంభావ్యంగా స్వయం భరణ శక్తి గల రైతులకు మూడు నాలుగు సంవత్సరాలలో వారికి ఆ శక్తి గలిగే విధంగా సహాయ పడతాయి, ఈ సంస్థల పథకాలు ఎక్కువ ఉత్పత్తి పరపతి దిశగా పయనిస్తాయి. సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీలు సాధారణంగా నీటిపారుదల, భూమిని చదును చేయడం, భూసార రక్షణ, నిల్వ, మార్కెటింగ్, ఖాతాదారుల సర్వీస్, సౌకర్యాలు మొదలైన వాటి విషయంలో సహాయపడతాయి. దాదాపు 50,000 సంభావ్యంగా స్వయం భరణ శక్తి గల రైతులకు సహాయ పడాలని ఈ సందర్భంగా భావించడం జరిగింది. ఈ పథకం కింద లభించే సహాయంలో 25 శాతం సబ్సిడీ రూపంలో ఉంటుంది. మిగిలిన మొత్తం ఋణంగా లభిస్తుంది. సహాయాన్ని సహకార పరపతి సంస్థల ద్వారా అందించడం జరుగుతుంది.

## 23.4 ఉపాంత రైతులు, వ్యవసాయ కార్మికుల ఏజెన్సీలు

ఉపాంత రైతులకు, వ్యవసాయ కార్మికులకు సహాయం చేయడానికి "ఉపాంత రైతులు- వ్యవసాయ కార్మికుల ఏజెన్సీలను, ప్రారంభించారు. హెక్టారు మేర కమతాలు గల ఉపాంత రైతులు, ఆదాయంలో 50 శాతం కంటే ఎక్కువ ఆదాయాన్ని వ్యవసాయం మంచి సంపాదించుకునే వ్యవసాయ కార్మికులు ఈ పథకం కింద లాభాన్ని పొందుతారు. వ్యవసాయం, దాని సహాయక వృత్తులకు సబ్సిడీ పరపతి సహాయాన్ని పొందుతారు. ముఖ్యంగా పాడి, మత్స్యశాఖ, కోళ్లు, చేపలు, తోటల పెంపకం వంటి వాటికి సబ్సిడీతో కూడిన పరపతి సహాయాన్నందించడం జరుగుతుంది. ఉద్యోగిత సహాయక వృత్తులకు ఈ పథకాలు సామర్థ్యాలంగా ఉంటాయి.

## 23.5 రైతు సేవా సహకారాలు

జాతీయ వ్యవసాయిక కమిషన్ 1971లో సమర్పించిన తాత్కాలిక నివేదికలో ప్రాథమికంగా వివిధ వ్యవసాయ ఉత్పాదకాలు, సేవలలో పరపతిని సమకూర్చడానికి స్థానిక పరపతి సమస్యలు చేపట్టాలన్న ఈ ఉద్దేశాన్ని వాస్తవిక ఆచరణలోనికి తేవడానికి జాతీయ వ్యవసాయిక కమిషన్ ప్రతిపాదించిన అంశాల్ని కొన్నింటిని ఈ క్రింద ఇస్తున్నాం.

i) సన్నకారు, ఉపాంత రైతులకు, వ్యవసాయ కార్మికులకు సమీకృత పరపతి సేవ లభించాలి.

Dr. BRAOU LIBRARY
Acc. No: ౭౧ - ౦౩౫౩
Class No: ౩౩౦

ii) వ్యవసాయ కార్యకలాపాల సంపూర్ణ పరిధిని కాకుండా సహాయక వృత్తులకు, చేతివని వాళ్లను కూడా వ్యవస్థ తన పరిధిలోకి తీసుకోగలగాలి. వ్యవసాయ రంగానికి వివిధ రకాల సేవలను అందించాలి.

కమిషన్ సూచనల ప్రకారం వాణిజ్య బాంకులు 1973-74 నుంచి సన్నకారు రైతుల అభివృద్ధి ఏజన్సీలు, ఉపాంత రైతులు-వ్యవసాయ కార్మికుల ఏజన్సీలు కొన్ని ప్రాంతాలలో రైతు సేవా సంఘాలను నిర్వహిస్తున్నాయి.

సన్నకారు రైతులకు కేవలం పరపతికి బదులుగా సేవలను, సాంకేతిక మార్గదర్శకాన్ని సంపూర్ణంగా అందివ్వడమే రైతు సేవా సంఘాల పథకం ప్రాథమిక లక్ష్యం. 1976 జూన్ చివరికి 311 రైతు సేవా సంఘాలున్నాయి. 1977 మార్చి నాటికి ఈ సంఖ్య 396 కు పెరిగింది. మొత్తం 311 రైతు సేవా సంఘాలలో 181 సంఘాలను వాణిజ్య బాంకులు ప్రవేశపెట్టాయి. మిగిలిన 130 సంఘాలను సహకార సంస్థలు ప్రారంభించాయి.

## 23.6 భేదాత్మక వడ్డీరేట్ల పథకం

ఆర్థిక వ్యవస్థలో కొన్ని రంగాలకు ఆర్థిక సహాయం అవసరం. అయితే బాంకుల అధిక వడ్డీ రేట్ల కారణంగా కావల్సిన ఆర్థిక సహాయాన్ని అవి పొందలేక పోతున్నాయి. అటువంటి రంగాలలో తక్కువ వడ్డీ రేట్లు వసూలు చేయాలనే అభిప్రాయం చాలా కాలం నుంచి ఉంటూ వచ్చింది. భారతీయ రిజర్వు బాంకు డా. ఆర్.కె. హజారీ అధ్యక్షతన భేదాత్మక వడ్డీరేటు సమస్యను పరిశీలించడానికి ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యయన పరిధిలోకి వచ్చే అంశాలను కింద పేర్కొనడం జరిగింది.

i) ప్రతి రంగంలో ఋణగ్రస్తుల నుంచి ప్రస్తుతం అమలులో ఉన్న భేదాత్మకమైన వడ్డీరేట్ల పరిధి వ్యాప్తిని సమీక్షించడం.

ii) ప్రతి రంగంలో తక్కువ వడ్డీరేట్ల సదుపాయం ఋణాపేక్షితుల గుర్తింపు నిర్ణయ ప్రమాణాలను నిర్ధారించడం.

iii) ప్రతి రంగంలో అనుమతించదగిన భేదాత్మకమైన వడ్డీరేట్ల పరిధిని సూచించడం.

iv) తక్కువ వడ్డీ రేట్లకు ప్రత్యామ్నాయాన్ని దానితోపాటు మంజూరు చేయాల్సిన ఇతర రాయితీ లేవయినా ఉంటే పరిశీలించడం.

ఈ కమిటీ నివేదికను 1971 మేలో సమర్పించింది. కమిటీ సిఫార్సుల మేరకు అల్పాదాయ వర్గాల ప్రజల విషయంలో 4 శాతం వడ్డీ రేటును విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 1972 మార్చిలో ప్రకటించింది. ఈ పథకం కింద భేదాత్మక వడ్డీ రేట్లలో ఋణాలను పొందే అర్హతకు సంబంధించి కొన్ని నిర్ణయ ప్రమాణాలను రిజర్వు బాంకు నిర్దేశించింది. ఋణాలు పొందడానికి అర్హత కలిగిన రంగాలను కింద పేర్కొనడం జరిగింది. వ్యవసాయంలోను, అనుబంధ చిన్న తరహా కార్యకాలాపాలలోను నిమగ్నమైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు; ఇతర వ్యక్తులు, అటవీ ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్ వృత్తిగాగల వర్గాలు కష్టతర ప్రాంతాల నుంచి పశుగ్రాసాన్ని సేకరించి రైతులకు, వర్తకులకు అమ్మే ప్రజలు; గ్రామీణ, కుటీర పరిశ్రమలలోను, వృత్తులలోను భౌతికంగా నిమగ్నమైన ప్రజలు, ఉన్నత విద్య కోరుకునే ప్రతిభావంతులైన విద్యార్థులు; లాభ వృత్తిని చేపట్టే అంగ వికలురైన వ్యక్తులు; అమ్మకానికి వస్తూత్పత్తిని చేపట్టిన ఆర్థిక పెనులుబాటు లేని అనాథ శరణాలయాలు; స్త్రీ సంక్షేమ గృహాలు. వ్యక్తిగతంగా ఈ పథకం కింద ఋణం తీసుకోవడానికి అర్హతలు కొన్ని ఉన్నాయి. పట్టణ ప్రాంతాలలో నివసించే వ్యక్తుల విషయంలో సంవత్సరానికి రూ.3000లకు మించిన కుటుంబ ఆదాయం ఉండకూడదు. ఒకవేళ ఆ వ్యక్తి గ్రామీణ ప్రాంతంలో నివసించే పక్షంలో అతని కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.2000లకు మించి ఉండకూడదు. దీంతోపాటు ఆ వ్యక్తికి భూమి ఉంటే, అది నీటిపారుదల భూమైతే ఎకరానికంటె ఎక్కువా, నీటి పారుదల లేని భూమైతే 2.5 ఎకరాలకంటే ఎక్కువ ఉండకూడదు.

B R A O U

ఋణాపేక్షితుని నిర్దిష్ట అవసరాల గురించి కాలపరిమితి ఋణం, నిర్వహణ మూలధనాలను మంజూరు చేయడం జరుగుతుంది. ఋణాపేక్షితునికిచ్చే నిర్వహణ మూలధన ఋణానికి సంబంధించిన గరిష్ఠ పరిమితిని 1973లో రూ. 500 నుంచి రూ. 1500లకు పెంచడం జరిగింది. కాల పరిమితి ఋణాలను రూ. 2,500 నుంచి రూ. 5,000లకు పెంచడం జరిగింది. ఋణంతో కొనుగోలు చేసిన ఆస్తులను బాంకుకు తాకట్టు పెట్టాల్సి ఉంటుంది. ఋణాపేక్షితుల సజాతీయ సముదాయాలకు ఋణాలనిచ్చే సందర్భంలో గ్రూపు గ్యారంటీని కూడా స్వీకరించవచ్చు. ప్రతి ఋణం పరపతి గ్యారంటీ పథకానికి లోబడి ఉంటుంది. మార్చి 1981 వరకు గ్యారంటీ ఫీజును బాంకులే భరించేవి. భేదాత్మకమైన వడ్డీ రేట్ల పథకం కింద జూన్, 1981 చివరి నాటికి రుణాల్ని పొందిన ఖాతాల సంఖ్య 26.29 లక్షలు. ఋణాల మొత్తం 225 కోట్ల రూపాయలు.

## 23.7 సారాంశం

భారతీయ రిజర్వు బాంకు 1969వ సంవత్సరంలో లీడ్ బాంకు పథకాన్ని రూపొందించింది. కొన్ని నగరాలను మినహాయించి దేశంలోని అన్ని జిల్లాలలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. లీడ్ బాంకులు వాటికి సంబంధించిన జిల్లాలో నాయకత్వపు పాత్రను నిర్వహిస్తాయి. లీడ్ బాంకులు కొన్ని ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి. అవి: బాంకింగ్ అభివృద్ధికి సంబంధిత జిల్లాల్లో వనరులను సర్వే చేయడం; వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పాదనల మార్కెటింగ్ సదుపాయాలను పరిశీలించడం, ప్రభుత్వ ఏజెన్సీలతో సారధిగా పని చేయడం.

సన్నకారు రైతులు, సమాజంలోని వెనుకబడ్డ వారికి సహాయం చేసే ఉద్దేశంతో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ, ఉపాంత రైతులు-వ్యవసాయ కూలీల ఏజెన్సీ, రైతు సేవా సంఘాలు, భేదాత్మక వడ్డీ రేట్ల పథకం మొదలైన వాటిని రూపొందించడం జరిగింది.

## 23.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. లీడ్ బాంకు నిర్వహించే ముఖ్యమైన విధులు.

i) బాంకింగ్ అభివృద్ధికి వనరులను సర్వే చేయడం;

ii) వడ్డీ వ్యాపారులపైన ఆధారపడ్డ వాటికి సంబంధించి సర్వే చేయడం;

iii) వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పాదనల మార్కెటింగ్ సౌకర్యాలను పరిశీలించడం;

iv) రసాయనిక ఎరువులు, ఇతర వ్యవసాయ ఉత్పత్తి వస్తువుల విక్రయకు సంబంధించి సౌకర్యాలను అధ్యయనం చేయడం;

v) ప్రభుత్వ ఏజెన్సీలతో వారధిగా ఉండడం;

vi) జిల్లాలో ఉన్న ఇతర ఆర్థిక సంస్థలకు వివిధ విషయాలలో నాయకత్వం వహించడం.

## 23.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులతో జవాబు రాయండి:

1) సన్నకారు రైతులు, బలహీన వర్గాలకు సార్థకంగా సహాయపడే ధ్యేయంతో రూపొందించిన వివిధ పథకాలను వివరించండి.

2) లీడ్ బాంకు విధులను వివరించి, ఆ పథకం సాధించిన ప్రగతిని వర్ణించండి.

బి) చిన్న ప్రశ్నలు

BRAOU

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 15 వంక్తులలో జవాబు రాయండి:

1. లీడ్ బ్యాంకు విధులేవి?
2. సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీని గురించి వివరించండి.
3. వేదాత్మక వద్దీ రేట్ల వథకాన్ని వివరించండి.
4. కింది వాటిని గురించి రాయండి.
   - i) ఉపాంత రైతుల-వ్యవసాయ కార్మికుల ఏజెన్సీలు
   - ii) రైతు సేవా సంఘాలు.
5. లీడ్ బ్యాంకు వథకాన్ని వివరించండి.

## 23.10 సిఫారసు చేసిన పుస్తకాలు


1. Joshi N.C. : Indian Banking
2. Muranjan S.K. : Modern Banking in India
3. Reserve Bank of India : Reports on Currency and Banking


## 23.11 పదకోశం

లీడ్ బ్యాంకు : లీడ్ బ్యాంకు వథకం కింద, దానికి కేటాయించిన జిల్లాలో ఉండే ఇతర బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆర్థిక నాయకత్వాన్ని వహించాల్సిన బ్యాంకు.

BRAOU

# ఖండం – VI: భారతీయ రిజర్వు బాంకు

## భాగం – 24: భారతీయ రిజర్వు బాంకు ఏర్పాటు, విధులు

**విషయక్రమము**


24.0 ఉద్దేశాలు
24.1 పరిచయం
24.2 స్థాపన అవసరం
24.3 విధులు
    24.3.1 నోట్లను జారీ చేయడం
    24.3.2 ప్రభుత్వానికి బాంకర్‌గా పని చేయడం
    24.3.3 పరపతి నియంత్రణ
    24.3.4 బాంకర్ల బాంకు-అంతిమ ఋణదాత
    24.3.5 విదేశీ మారకపు రిజర్వుల పరిరక్షణ
    24.3.6 వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సహాయం
24.4 సారాంశం
24.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
24.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు
24.7 చదవదగిన పుస్తకాలు
24.8 పదకోశం


### 24.0 ఉద్దేశాలు

ఈ భాగం భారతీయ రిజర్వు బాంకు స్థాపన, విధులను వివరిస్తుంది.

దీనిని చదివిన తర్వాత, మీరు:

- భారతీయ రిజర్వు బాంకు స్థాపనను వివరించగలగాలి.
- భారతీయ రిజర్వు బాంకు విధులను గురించి చర్చించగలగాలి.

BRAOU

### 24.1 పరిచయం

ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడానికి 1921 లో బొంబాయి, బెంగాల్, మద్రాసులలోని మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులను విలీనం చేయడం జరిగింది. భారత దేశంలో కేంద్ర బ్యాంకింగ్ క్రమ పరిణామంలో ఒక ప్రధానమైన ఘట్టంగా దీన్ని చెప్పవచ్చు. ఈ బ్యాంకు ప్రధాన బ్యాంకింగ్ విధులు రెండు. (i) ప్రభుత్వానికి బ్యాంకర్‌గా ఉండటం, (ii) కొంత వరకు బాంకర్లకు బాంకుగా పని చేస్తున్నప్పటికీ ఇది కేంద్ర బాంకు కాదు. కేంద్ర బ్యాంకింగ్ విధులను కొన్నింటిని ప్రభుత్వమే నిర్వహించేది. ఈ రకమైన అసంతృప్తికర ఏర్పాటు ఫలితంగా సంపూర్ణ స్థాయిలో కేంద్ర బాంకు అవసరం ఏర్పడింది. 1927 లో బ్రిటిష్ ఇండియాకు సంబంధించి సువర్ణ ప్రమాణ కరెన్సీని ఏర్పాటు చేయడానికి భారతీయ రిజర్వు బాంకు ఏర్పాటుకు భారతీయ శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టారు. తరవాత సంపూర్ణ కేంద్రబాంకు స్థాపన విషయంలో ఒక కచ్చితమైన స్వరూపానికి అవకాశం లభించింది. భారతదేశంలో రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా, అనే పేరుతో ఒక కేంద్ర బాంకును స్థాపించాలని, ఇంపీరియల్ బాంక్ నిర్వహిస్తున్న కేంద్ర బాంకింగ్ విధులను రిజర్వు

బాంక్ చేపట్టాలని 'హిల్టన్ యంగ్ కమిషన్' సిఫారసు చేసింది. దీన్ననుసరించే బిల్లు రూపొందించడం జరిగింది. ప్రభుత్వం, అసెంబ్లీల మధ్య ఏక ఒప్పందం కుదరని కారణంగా ప్రవేశ పెట్టిన బిల్లును వదులుకోవలసి వచ్చింది. తిరిగి 1931లో భారతదేశంలో బాంకింగ్ సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ఆర్థికాభివృద్ధిని శీఘ్రగతిని తీసుకొని రావడానికి "సెంట్రల్ బాంకింగ్ ఎంక్వైరీ కమిటీ" రిజర్వు బాంకు స్థాపనకు సిఫార్సు చేసింది. భారతీయ రాజ్యాంగ సవరణల శ్వేతపత్రం, రాజకీయ ప్రభావం లేని రిజర్వు బాంకు ప్రాముఖ్యాన్ని పునరుద్ఘాటించింది. 1933 లో లెజిస్లేటివ్ అసెంబ్లీలో మళ్ళీ కొత్తగా బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. అసెంబ్లీ ఆమోదించింది. మార్చి 6, 1934 న బిల్లు చట్టం (Act) గా రూపొందింది. భారతీయ రిజర్వు బాంక్ ఏప్రిల్ 1, 1935 నుంచి తన కార్యకలాపాలను ప్రారంభించింది.

ఈ భాగం భారతీయ రిజర్వు బాంకు స్థాపన ఉద్దేశాలను, అది నిర్వహించే విధులను విపులంగా వివరిస్తుంది.

## 24.2 స్థాపన అవసరం

భారతీయ రిజర్వు బాంకు చట్టానికి సంబంధించిన ప్రస్తావన, "బాంకు నోట్ల జారీని క్రమబద్ధం చేయడం, బ్రిటీష్ ఇండియాలో ద్రవ్య సుస్థిరతను సాధించే దృష్టితో రిజర్వును ఉంచడం, దేశ ప్రయోజనాల కోసం దేశీయ కరెన్సీ పరపతి వ్యవస్థను నిర్వహించడం" రిజర్వు బాంకు స్థాపనోద్దేశంగా పేర్కొంటున్నది. రిజర్వు బాంకు స్థాపనకు ముందు కరెన్సీ నియంత్రణ ప్రభుత్వం చేతుల్లోను, పరపతి నియంత్రణ ఇంపీరియల్ బాంకు చేతుల్లోను ఉండేది. ఈ ద్వంద్వ నియంత్రణ కారణంగా భారతదేశపు ఆర్థిక వ్యవస్థ ఏమాత్రం ఎదగలేదు. దేశ ఆర్థికాభివృద్ధి దృష్ట్యా కరెన్సీ పరపతి, నియంత్రణలను వేరువరచడం లోపభూయిష్ఠంగా భావించడం జరిగింది. "భిన్న విధానాలుగల రెండు ప్రత్యేక అధికారాల చేతుల్లో, కరెన్సీ, పరపతి నియంత్రణలున్న వ్యవస్థలో, కరెన్సీ బాంకింగ్ సేవలను ప్రత్యేకంగా రెండు సంస్థలు దేనికది నియంత్రిస్తూ, నిర్వహిస్తూ ఉన్న వ్యవస్థ" అంతర్నిర్మితంగా వున్న బలహీనతను "హిల్టన్ యంగ్ కమిషన్" విశదపర్చింది. ఈ పరిస్థితుల్లో రెండు విధుల్ని నిర్వహించడానికి కేంద్ర బాంకు స్థాపన అవసరమని భావించడం జరిగింది. కరెన్సీ నోట్లను జారీ చేసే హక్కు, దేశానికి సరిపోయే పరపతి విధానాన్ని అనుసరించే అధికారం కేంద్ర బాంకుకు ఉంటుంది. కాబట్టి, దేశ, విదేశీయ ద్రవ్య సుస్థిరతను సాధించడానికి కూడా కేంద్ర బాంకు అవసరమని గుర్తించడం జరిగింది.

రెండు : భారత రాజ్యాంగ సంస్కరణల శ్వేత పత్రంలో కేంద్రంలో బాధ్యత బ్రిటీష్ పాలకుల నుంచి భారతీయులకు బదిలీ అయితేనే రిజర్వు బాంక్‌ను స్థాపించాలనే ఒక షరతును రూపొందించింది. దీనికి బలాన్నిస్తూ "భారతదేశంలోను, విదేశంలోను తన ఆర్థిక స్థిరత్వాన్ని పరపతిని నిర్వహించడంలో భారతదేశ సామర్థ్యానికి సంబంధించిన అనుమానాలకు ఆస్కారం లేదని పేర్కొనడం జరిగింది.

మూడు : ఇంపీరియల్ బాంక్ మీద ఇతర జాయింట్ స్టాక్ బాంకులకు విశ్వాసం లేక పోవడం కారణంగా ద్రవ్య మార్కెట్‌ను నియంత్రించడంలో ఇంపీరియల్ బాంకు అసమర్థత స్పష్టపడింది. కేంద్ర బాంకింగ్ సంస్థ విజయం, సభ్య బాంకులకు దాని పట్ల గల విశ్వాసం, ఇక్కడ ప్రధాన అంశాలు. కేంద్ర బాంకుగా వ్యవహరిస్తున్న ఇంపీరియల్ బాంక్ అన్ని ఆచరణాత్మక ప్రయోజనాల విషయంలో ఇతర జాయింట్ స్టాక్ బాంకులతో పోటీ పడుతున్న వాణిజ్య బాంకుగా ఉండేది. కాబట్టి, ఈ బాంకులు ఇంపీరియల్ బాంకు నుంచి సహాయాన్ని అభ్యర్థించడానికి అయిష్టత వ్యక్తపరిచేవి. ఈ పరిస్థితుల్లో భారతీయ కేంద్ర బాంకింగ్ రంగంలో నూతనత్వాన్ని నింపడం అనే ధ్యేయంతో రిజర్వు బాంకును స్థాపించాలని నిర్ణయించడం జరిగింది.

నాలుగోది : బాంకింగ్ వ్యవస్థకు సంబంధించిన నిర్మాణాత్మక అస్థిరత్వాన్ని తొలగించడానికి కేంద్ర బాంకు అవసరమని భావించడం, కేంద్ర బాంకు లేనప్పుడు ప్రతి వాణిజ్య బాంకు తన సొంత ద్రవ్యత్వపు స్థితిని కట్టుదిట్టం చేసుకోవడానికి చాలినన్ని నగదు రిజర్వులను నిర్వహించాలి. ప్రతి బాంకు పెద్ద ఎత్తున నగదు రిజర్వులను ఏర్పరచుకునే ఈ బహుళ రిజర్వు వ్యవస్థను, ఒకే రిజర్వు వ్యవస్థతో సరిపోల్చినప్పుడు అది చాలా అనుకూలమైనది. కేంద్రీకృతం చేసిన రిజర్వులను ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్న ప్రత్యేకమైన

BRAOU

బ్యాంకుకు సహాయపడడానికి ఉపయోగపడవచ్చు. ఒకేసారి అన్ని బ్యాంకుల నుంచి డిపాజిట్లను ఉపసంహరించుకోవడమనేది మామూలుగా జరగని విషయం. నిశ్చయంగా ఒకే రిజర్వు పద్ధతి చాలా సమర్థవంతమైనది, పొదుపైనది, గమనశీలమైనది. వ్యాకోచత్వం గలది. కేంద్ర బ్యాంకును స్థాపించడం ద్వారానే బహుళ రిజర్వు పద్ధతి స్థానంలో ఒకే రిజర్వు పద్ధతిని సమర్థవంతంగా ప్రవేశపెట్టవచ్చు.

చివరగా, సముచిత పరపతి విధానాన్ని అనుసరించడానికి కేంద్ర బ్యాంకు ఒకటి అవసరమని భావించడం జరిగింది. నోట్లను జారీ చేసే ఏకైక అధికారం కేంద్ర బ్యాంకుకు ఉంటుంది. కాబట్టి, అది పరపతి సృష్టి ప్రాతిపదిక మీద నియంత్రణను అమలుపరచగలదు. బ్యాంకర్ల బ్యాంకుగా వాణిజ్య బ్యాంకుల నగదు రిజర్వుల మీద కేంద్ర బ్యాంకుకు నియంత్రణ ఉంటుంది. కాబట్టి, పరపతి సృష్టి విషయంలో వాటి అధికారాన్ని ప్రభావితం చేయగలదు. అదీకాక కేంద్ర బ్యాంకు వివిధ రకాల పరపతి నియంత్రణ సాధనాలతో ఉంటుంది. కాబట్టి, అది దేశంలోని పరపతి పరిస్థితిని నియంత్రించవచ్చుగలదు. ఈ అంశాలన్నీ భారతీయ రిజర్వు బ్యాంకు స్థాపనకు దారి తీశాయి.

## 24.3 విధులు

కేంద్ర బ్యాంకుకు సంబంధించిన అన్ని విధులను రిజర్వు బ్యాంకు నిర్వహిస్తుంది. దేశానికి సంబంధించిన కరెన్సీ, బ్యాంకింగ్, పరపతి వ్యవస్థలతో కూడిన ద్రవ్య యంత్రాంగాన్ని క్రమబద్ధం చేయడం రిజర్వు బ్యాంకు ప్రధానమైన విధి. నోట్ల జారీలో రిజర్వు బ్యాంకుకు సంపూర్ణమైన గుత్తాధిపత్యాన్ని ఇవ్వడం జరిగింది. రిజర్వు బ్యాంకుకు, ఇతర వాణిజ్య బ్యాంకులపైన విస్తృతాధికారాలున్నాయి. ప్రభుత్వ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించవలసినది ప్రధానమైన రిజర్వు బ్యాంకు విధులలో ఒకటి. రూపాయి విదేశీ విలువను నిర్వహించే బాధ్యత కూడా ఉంది. సాంప్రదాయిక కేంద్ర బ్యాంకింగ్ విధులతో పాటు దేశ ఆర్థికాభివృద్ధిలో చురుగ్గా పాల్గొనవలసి ఉంటుందని భావించడం జరిగింది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సంస్థాగతమైన ఆర్థిక సహాయం, అభివృద్ధి విషయాలలో బ్యాంకు ప్రముఖ పాత్రను నిర్వహిస్తోంది. రిజర్వు బ్యాంకు నిర్వర్తిస్తున్న వివిధ విధులను వివరణాత్మకంగా పరిశీలిద్దాం.

### 24.3.1 నోట్లను జారీ చేయడం

మన దేశంలో నోట్ల జారీ విషయంలో గుత్తాధిపత్యపు హక్కు రిజర్వు బ్యాంకుకున్నది. భారతీయ రిజర్వు బ్యాంకు చట్టంలో సెక్షన్ 22 ప్రకారం ఈ హక్కు లభించింది. రెండు, అంతకు మించిన విలువ కల్గిన రూపాయల బ్యాంకు నోట్లను తన సొంత అకౌంట్ మీద జారీ చేస్తుంది. ఒక రూపాయి నోట్లను, నాణేలను, ఇతర సహాయక నాణేలను కేంద్ర ప్రభుత్వం పక్షాన రిజర్వు బ్యాంకు జారీ చేస్తుంది. రిజర్వు బ్యాంకు జారీ చేసిన నోట్లను బ్యాంకు నోట్లని పిలుస్తారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఒక రూపాయి నోట్లను "కరెన్సీ, నోట్ల"ని పిలుస్తారు.

బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ మాదిరిగానే రిజర్వు బ్యాంకు కూడా రెండు విభాగాలను నిర్వహిస్తున్నది. (i) జారీ విభాగం. (ii) బ్యాంకింగ్ విభాగం. జారీ విభాగం నోట్ల జారీ విధిని నిర్వహిస్తుంది. బ్యాంకింగ్ విభాగం సాధారణ బ్యాంకింగ్ వ్యాపారాన్ని నిర్వహిస్తుంది. నోట్ల జారీకి బలం చేకూర్చే జారీ విభాగపు ఆస్తులను బ్యాంకింగ్ విభాగపు ఆస్తుల నుంచి వేరుగా ఉంచడం జరుగుతుంది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టం సెక్షన్ 33 ప్రకారం, జారీ విభాగపు ఆస్తులలో నోట్లను జారీ చేయడానికి మూలమైన బంగారు నాణెం, బులియన్, విదేశీ సెక్యూరిటీలు, రూపాయి నాణెం, భారత ప్రభుత్వ సెక్యూరిటీలు, భారతదేశంలో చెల్లించదగినవట్టి, బ్యాంకు కొనడానికి యోగ్యమైనట్టి వినిమయ బిల్లులు, ప్రామిసరీ నోట్లు వుంటాయి. 1934 ప్రారంభ చట్టం, నోట్ల జారీకి ప్రతిగా బంగారు విదేశీ సెక్యూరిటీల నైష్పత్తిక రిజర్వులను ఏర్పాటు చేసింది. చట్టం ప్రకారం మొత్తం నోట్ల జారీలో 2/5 భాగానికి తక్కువ కాకుండా బంగారు నాణెం, బంగారు బులియన్, విదేశీ సెక్యూరిటీలు భర్తీ చేయవలసి వుంటుంది. బంగారు నాణెం, బంగారు బులియన్ల విలువ రూ. 40 కోట్లకు తక్కువగా పడిపోకూడదనే మరో నిబంధన కూడా వుంది. అయితే రెండో పంచవర్ష ప్రణాళికకు అవసరాన్ని సమకూర్చడం కోసం 1956 రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా [illegible]

BRAOU

తీసుకొని రావడం జరిగింది. ద్రవ్య వ్యవస్థలో రెండు మార్పుల కోసం ఈ సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. (i) రిజర్వు బ్యాంక్ ఉంచుకొన్న బంగారు రిజర్వులను అసలు ధర తులం ఒక్కంటికి రూ. 21.24 నుంచి అంతర్జాతీయ ద్రవ్యనిధి అంగీకరించిన రూపాయలలో రూ. 62.50 ల మధ్య పునర్మూల్యాంకనం చేయడం. (ii) కరెన్సీ జారీకి సంబంధించి నైష్పత్తిక రిజర్వు పద్ధతి నుంచి కనిష్ఠ రిజర్వు పద్ధతికి మార్చడం.

బంగారు పునర్మూల్యాంకనంతో పాటు, బంగారు రూపంలో ఉంచాల్సిన కనిష్ఠ రిజర్వును రూ. 40 కోట్ల నుంచి రూ. 115 కోట్లుగా మార్చడం జరిగింది. రెండో మార్పు ప్రకారం, రిజర్వు బ్యాంకు జారీ చేసే కరెన్సీ పరిమాణానికి పరిమితి లేదు. అయితే అది కనిష్ఠం రూ. 115 కోట్ల విలువ గల బంగారాన్ని, రూ. 400 కోట్ల విదేశీ మారకాన్ని నిర్వహించవలసి ఉంటుంది. అయితే 1956 సవరణ చట్టం ప్రకారం నిర్ణీత పరిస్థితుల్లో భారత ప్రభుత్వ పూర్వపు అనుమతితో విదేశీ మారక ద్రవ్యాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 300 కోట్ల పరిమితి వరకు తగ్గడానికి అనుమతించడం జరిగింది.

కనిష్ఠ రిజర్వును మళ్ళీ తగ్గించడం జరిగింది. ఈసారి సవరించిన చట్టం ప్రకారం, బ్యాంకు జారీ విభాగంలో ఉంచిన బంగారు నాణాలు, బంగారు బులియన్, విదేశీ సెక్యూరిటీ ల సమిష్టి విలువ ఏ సమయంలోనూ రూ. 200 కోట్లకు తగ్గకూడదు. బంగారు నాణాలు, బంగారు బులియన్‌ల విలువ ఎప్పుడూ కూడా రూ. 115 కోట్లకు తగ్గకూడదు. మిగిలిన రూ. 85 కోట్లు విదేశీ సెక్యూరిటీల రూపంలో ఉండవచ్చు. సవరణకు సంబంధించిన స్థూల ప్రభావం ఇట్లా ఉంది. బంగారు రిజర్వులకు సంబంధించిన నిబంధనలో మార్పులేదు. విదేశీ సెక్యూరిటీల సార్థకమైన కనిష్ఠ పరిమితి భవిష్యత్తులో రూ. 85 కోట్లుగా ఉంటుంది. ఊహించరాని ఆగంతుకాలను తీర్చడానికి ఉద్దేశించిన విదేశీ మారకపు రిజర్వులకు సంబంధించిన తొలగింపుకు ఇతర దేశాల్లో వలె నిబంధనను కూడా రూపొందించడం జరిగింది. రిజర్వు బ్యాంకు (రెండో సవరణ) చట్టం, 1957, కేంద్ర ప్రభుత్వపు మంజూరుతో మొత్తం విదేశీ సెక్యూరిటీలను ఉంచుకోవడాన్ని వర్తించకుండా చేయడానికి రిజర్వు బ్యాంకుకు అధికారమిచ్చింది. ఈ సవరణలు విదేశీ మారకపు రిజర్వులకు సంబంధించి వర్తమాన భావనకు అనుగుణంగా ఉన్నాయి. చెల్లింపుల శేషంలో ఏర్పడిన ప్రతికూలతను అధిగమించే సామర్థ్యాన్ని దేశానికి కలిగించడమే విదేశీ మారకపు రిజర్వుల ప్రధాన ప్రయోజనమనీ, కరెన్సీ బలం దేశంలోని బంగారు విలువ, విదేశీ మారకపు రిజర్వుల మీద గాక ప్రభుత్వ సౌష్ఠవం మీద ఎక్కువగా ఆధారపడి ఉంటుందనీ ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా అంగీకరిస్తున్నారు. చాలా దేశాల్లోని కేంద్ర బ్యాంకింగ్ శాసన నిర్మాణానికి సంబంధించిన సాధారణ ధోరణి విదేశీ రిజర్వులను నోట్ల జారీ నుంచి వేరు చేయడంగా ఉంటూ ఉన్నది. ఆ విధంగా, రిజర్వుల తగ్గింపుకు లేదా పూర్తిగా తొలగింపుకు సంబంధించిన సవరణ మన దేశ సౌష్ఠవానికి సంబంధించి ఏ విధమైన సంశయానికి అవకాశమివ్వడం లేదు.

### 24.3.2 ప్రభుత్వానికి బ్యాంకర్‌గా పని చేయడం

దేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రిజర్వు బ్యాంకు బ్యాంకర్‌గా వ్యవహరిస్తున్నది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం సెక్షన్లు 20, 21, 21Aల కింద రిజర్వు బ్యాంకు ప్రభుత్వానికి బ్యాంకర్‌గా వ్యవహరించే విధిని నిర్వర్తించవలసి ఉంటుంది. భారత ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యాపారాన్ని ఖర్చు లేకుండా దీనికి అప్పగించడం జరిగింది. వర్తమానంగా ఈ బ్యాంకు కేంద్ర ప్రభుత్వం తరపున ద్రవ్యాన్ని స్వీకరిస్తుంది. చెల్లింపులు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ మారకపు చెల్లింపులను ప్రభుత్వ ఋణానికి సంబంధించిన నిర్వహణ, కొత్త ఋణాలను జారీ చేయడం, ట్రెజరీ బిల్లులు మొదలైన వాటితో కూడిన ఇతర బ్యాంకింగ్ కార్యకలాపాలను రిజర్వు బ్యాంకు అమలు జరుపుతుంది. సెక్షన్ 21A ప్రకారం రిజర్వు బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వాలతో చేసుకొన్న ఒప్పందాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాల తరపున కూడా కేంద్ర ప్రభుత్వం తరపున నిర్వహించే విధులను నిర్వహిస్తుంది.

### i) కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బ్యాంకర్‌గా వ్యవహరించడంలో ఈ విధులను కొంతవరకు ప్రభుత్వాలతో బ్యాంకు చేసుకొన్న ప్రత్యేక ఒప్పందాల ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుంది. ఒప్పందం ప్రకారం బ్యాంకు కేంద్ర ప్రభుత్వపు సాధారణ బ్యాంకింగ్ వ్యాపారాన్ని నడుపుతుంది. ఈ ప్రయోజనాల కోసం బ్యాంకు ప్రభుత్వం కోరినట్లుగా ఖాతా పుస్తకాలను నిర్వహిస్తుంది. ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపాల నిమిత్తం

BRAOU

ఏ విధమైన పారితోషికానికి బ్యాంకుకు హక్కు ఉండదు. ప్రభుత్వపు నగదు నిల్వలను వడ్డీ లేకుండా తన దగ్గర ఉంచుకునే లాభం బ్యాంకుకు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రభుత్వ ఋణాన్ని కొత్త ఋణాల జారీని ట్రెజరీ బిల్లులను బ్యాంకు నిర్వహిస్తుంది. ప్రభుత్వ ఋణాన్ని నిర్వహించడం కోసం, అర్ధ సంవత్సరం ముగిసే రోజున ఉన్న ప్రభుత్వ ఋణం మొత్తం మీద సంవత్సరానికి కోటి రూపాయిలకు రూ. 2,000 చొప్పున అర్ధ సంవత్సరానికొకసారి కమీషన్ పొందే హక్కు బ్యాంకుకు ఉంటుంది. రిజర్వు బ్యాంకు శాఖ గానీ, కార్యాలయం గానీ, లేని స్థలాల్లో ప్రభుత్వ వ్యాపారాన్ని నిర్వహించడానికి రిజర్వు బ్యాంకు ఏజెంట్లను నియమిస్తుంది. భారతీయ రిజర్వు బ్యాంకు చట్టం ప్రకారం స్టేట్ బ్యాంకు శాఖ ఉండి, రిజర్వు బ్యాంకు శాఖ గానీ, కార్యాలయం గానీ, లేని స్థలాల్లో రిజర్వు బ్యాంకు తన ఏకైక ప్రతినిధిగా భారతీయ స్టేట్ బ్యాంకును విధిగా నియమించాలి.

బ్యాంకు తన జారీ విభాగపు కరెన్సీ నిధులను (chests) ప్రభుత్వం నిర్ణయించిన ప్రదేశాల్లో నిర్వహించాలనీ, ఈ నిధులను (chests) చాలినన్ని నోట్లు, నాణేలతో ఉంచాలని కూడా చట్టం నిర్ణయిస్తుంది. అట్లాంటి నిధి ఉంచిన ప్రదేశంలోని ట్రెజరీకి, ఏజెన్సీకి తన నిల్వలకు మించిన చెల్లింపులు జరిపిన రోజు ఆ నిధి నుంచి నిధులను తీసుకోవడానికి అనుమతించడం జరుగుతుంది. మిగులు నిధులుంటే ఆ నిధులను నిధి (chest)లోకి డిపాజిట్ చేయడం జరుగుతుంది. కరెన్సీ నిధులను నిర్వహిస్తున్న ప్రదేశాల్లో ప్రజలకు ఉపయుక్తమైన పంపకపు సౌకర్యాలను బ్యాంకు సమకూర్చుతూ వుంటుంది.

ఒప్పందం కింద భారతదేశం, లండన్‌ల మధ్య ప్రభుత్వ ఖాతా మీద చెల్లింపు జరపడానికి కూడా బ్యాంకు అంగీకరిస్తుంది. అట్లాంటి ఖాతాల టెలిగ్రాఫిక్ బదిలీకి అమలులో వున్న మార్కెట్ రేటు ప్రకారం ఆయా సమయాల్లో అపేక్షించిన విధంగా వుండాలి.

### ii) రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందం

1937 లో ప్రాంతీయ స్వపరిపాలనాధికారం ప్రారంభమైనప్పటి నుంచీ రిజర్వు బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రత్యేక ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల బ్యాంకింగ్ వ్యాపారాన్ని చేపట్టడం, ప్రభుత్వ ఋణాల్ని నిర్వహించడం, కొత్త ఋణాలను జారీ చేయడం మొదలైన వాటికి నియమ నిబంధనలను రూపొందించుకొన్నది. ప్రస్తుతం రిజర్వు బ్యాంకు భారతదేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు బ్యాంకర్‌గా వ్యవహరిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్టంగా కనీస నిల్వలను రిజర్వు బ్యాంకు దగ్గర ఉంచాలని కోరడం జరిగింది. చాలా సందర్భాల్లో ఈ కనీస నిల్వలను పునరీక్షణ చేయడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రాల ప్రాముఖ్యాన్ని బట్టి వివిధ రాష్ట్రాలకు రూ. 5 లక్షల నుంచి రూ. 85 లక్షల వరకు కనీస నిల్వలున్నాయి. కేంద్ర ప్రభుత్వం విషయంలో అది నిర్వహించవలసిన కనిష్ఠ నిల్వను గూర్చి ఒప్పందంలో ఏ విధమైన నిబంధన లేకపోయినప్పటికీ కనిష్ఠ నిల్వలు సాధారణంగా రూ. 50 కోట్లకు తక్కువ గాకుండా ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత ట్రెజరీ బిల్లులను జారీ చేయడం ద్వారా గానీ, బ్యాంకు నుంచి అర్థనోపాయ అడ్వాన్సులను పొందడం ద్వారా గానీ తమ కనిష్ఠ నిల్వలలో ఏర్పడిన తాత్కాలిక లోట్లను భర్తీ చేయాల్సి వస్తుంది.

### iii) ఋణాలను, ట్రెజరీ బిల్లులను జారీ చేయడం

రిజర్వు బ్యాంకు ప్రభుత్వ ఋణాల్ని నిర్వహిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున ఋణాల జారీకి బాధ్యత వహిస్తుంది. రిజర్వు బ్యాంకుకు ద్రవ్య మార్కెట్లతో సన్నిహిత సంబంధం, అవగాహన ఉండడం వల్ల కొత్త ఋణాల పరిమాణం, సమయం, షరతుల మీద ప్రభుత్వాలకు సలహానివ్వగలుగుతుంది. ప్రభుత్వ సెక్యూరిటీల మార్కెట్ మీద ఋణాల వ్యవహారాలను అమలు పరచడానికి, సంబంధిత ప్రభుత్వానికి సాధ్యమైనంత ఉత్తమ షరతులను సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పు తీసుకొనే కార్యక్రమాలను బ్యాంకు సమన్వయ పరుస్తుంది. దేశంలోని వివిధ ప్రభుత్వాల మధ్య అనారోగ్యకర పోటీని నివారిస్తుంది.

రిజర్వు బ్యాంకు, అవసరమైనప్పుడు కేంద్ర బ్యాంకు తరఫున ట్రెజరీ బిల్లులను అమ్ముతుంది. ఈ బిల్లులను వేలం ద్వారా వారం వారం అమ్మడం జరుగుతుంది. ఈ బిల్లులకు 91 రోజుల కరెన్సీ ఉంటుంది.

BRAOU

అట్లాంటి బిల్లుల అమ్మకం, ప్రభుత్వానికి స్వల్పకాలిక ఆర్థిక సహాయాన్ని సమకూర్చడంతో పాటు ద్రవ్య మార్కెట్‌లోని అధిక ద్రవ్యత్వాన్ని లీనం చేయడానికి దోహదం చేస్తుంది. ట్రెజరీ బిల్లుల జారీ విధానాన్ని ఇవ్వజూపిన బిల్లుల మొత్తాన్ని టెండర్ చెల్లింపులు జరిపే తేదీలను బ్యాంకు అధికారికంగా పత్రికా ప్రకటన చేస్తుంది. ప్రజలు ఎవరైనా ఈ బిల్లులను కొనే అవకాశమున్నా సాధారణంగా బ్యాంకులు మాత్రమే ఈ బిల్లులను కొనడానికి టెండర్లను ఇస్తాయి. కనిష్ఠ మొత్తం రూ. 25,000 లు, దాని గుణిజాల కొనమే ట్రెజరీ బిల్లులకు దరఖాస్తులు పెట్టవలసి ఉంటుంది. అత్యల్పమైన డిస్కౌంట్ రేటును పేర్కొన్న టెండర్లను అంగీకరిస్తారు. ఒకవేళ ఇంకా ఏదైనా నిల్వ ఉంటే, ఆ తరవాతి రేటును పేర్కొన్న వారికి కేటాయిస్తారు. వేలం ఫలితాలను తరవాత వారం వేలం ప్రకటనతో పాటు అధికారికంగా కూడా పత్రికలో ప్రకటిసాతారు. అధికారిక పత్రికా ప్రకటన వెలువడ్డ తరువాత మూడో రోజున చెల్లింపులు జరపాల్సి ఉంటుంది. బిల్లులు పరిపక్వతకు రాగానే వీటిని జారీ చేసిన కార్యాలయం, శాఖ తిరిగి చెల్లింపును చేస్తుంది.

టెండర్ మీద బిల్లులను అమ్మడంతో పాటు, రిజర్వు బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వాలకు, సెమి ప్రభుత్వ విభాగాలకు, విదేశీ కేంద్ర బ్యాంకులకు తాత్కాలిక ట్రెజరీ బిల్లులను జారీ చేస్తుంది. ఈ బిల్లులకు కూడా 91 రోజుల కరెన్సీ ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ అవసరాలను తీర్చుకోవడానికి-వారం వారం వేలాలు జరిగినా జరగకపోయినా-అవసరమైన నిధులను పొందడానికి ఈ విధానం అవకాశం కల్పించేది. వారం వారం వేలాల్లో పరిమితమైన ట్రెజరీ బిల్లుల సప్లయ్ కోసం, బ్యాంకులు, భీమా కంపెనీలు వంటి మామూలుగా పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులతో రాష్ట్ర ప్రభుత్వాలు అవాంఛనీయమైన పోటీని కూడా ఈ విధానం నివారించేది. ప్రస్తుతం బహిరంగ వేలాలు లేవు. నిర్దిష్టమైన మొత్తాల కోసం ప్రతి వారం టెండర్లను పిలవడానికి బదులుగా, ఆయా సమయాల్లో ప్రటించిన రేట్లతో ప్రస్తుతం ట్రెజరీ బిల్లులు వారం మొత్తం లభ్యమవుతున్నాయి. వాణిజ్య బ్యాంకులు తమ వనరుల వృద్ధికి పెట్టుబడి పెట్టడానికి వీలుగా 1965 లో ఈ మార్పును తీసుకొని రావడం జరిగింది.

**iv) అర్థనోపాయ అడ్వాన్సులు**

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టం 17(5) ననుసరించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అర్థనోపాయ అడ్వాన్సులనిచ్చే అధికారం రిజర్వు బ్యాంకుకు లభించింది. ఈ అడ్వాన్సులను ఇచ్చిన తేదీ నుంచి మూడు నెలలకు మించని కాలంలో తిరిగి చెల్లించాలి. ఈ అడ్వాన్సులపై విధించదగిన వడ్డీ రేటును, అడ్వాన్సు గరిష్ఠ మొత్తాన్ని చట్టం నిర్దిష్ట పరచలేదు. బ్యాంకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగే ఆయా ఒప్పందాల ఆధారంగా ఈ అంశాలు క్రమబద్ధమవుతాయి.

దాదాపు 1954-55 నుంచీ కేంద్ర ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల కింద అభివృద్ధి వ్యయానికి ఆర్థిక వనరుల్ని సముపార్జించుకోవాల్సి వస్తోంది. అవసరాలను అదుకోవడానికి వీలుగా ఎన్నోసార్లు రిజర్వు బ్యాంకును ఆశ్రయించింది. ఇటీవలి కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు స్వల్పకాలిక ఋణాల కోసం రిజర్వు బ్యాంకును ఆశ్రయించడం రెండు విధాలుగా కనిపిస్తుంది. (i) అర్థనోపాయ అడ్వాన్సుల కింద ఋణాలు తీసుకోవడం: అదనపు సెక్యూరిటీలు లేకుండా ఈ అడ్వాన్సులనివ్వడం జరుగుతుంది. బ్యాంకు నిర్ణయించిన కొన్ని పరిమితుల మేరకే ఇవి పరిమితమై ఉంటాయి. ప్రస్తుతం ఈ అడ్వాన్సుల పరిమితులను, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వు బ్యాంకు దగ్గర ఉంచవలసిన కనిష్ఠ నిల్వలకు మూడు రెట్లుగా నిర్ణయించడం జరిగింది. అటువంటి అడ్వాన్సులను సాధారణ అర్థనోపాయ ఋణాలని పిలుస్తారు. (ii) ప్రత్యేక అర్థనోపాయ అడ్వాన్సులు: కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీల కుదువపైన ఈ అడ్వాన్సులను ఇవ్వడం జరుగుతుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఈ పరిమితుల్ని దాటి కూడా బ్యాంకు అదనపు అడ్వాన్సులను మంజూరు చేస్తుంది. సాధారణ, ప్రత్యేక అర్థనోపాయ అడ్వాన్సులు రెండూ బ్యాంకు రేటు కంటే ఒక శాతం తక్కువ రేటుతో మంజూరవుతాయి.

**v) ప్రభుత్వానికి సలహాదారు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ ఆర్థిక, విత్తపరమైన సలహాలను రిజర్వు బ్యాంకు నుంచి తీసుకోవడం జరుగుతుంది. దేశ పంచవర్ష ప్రణాళికల రూపకల్పనలో కొన్ని సందర్భాలలో బ్యాంకు సలహాను

తీసుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు, ఫైనాన్సింగ్ నమూనా, వనరుల సమీకరణ, బ్యాంకింగ్, పరపతి విషయాలకు సంబంధించిన సంస్థాగత ఏర్పాట్లు మొదలైన వాటిని గురించి బ్యాంకు సలహాలను పొందడం జరుగుతుంది. అంతర్జాతీయ విత్తానికి సంబంధించిన విషయాల మీద కూడా బ్యాంకు సలహాలందిస్తూ ఉంటుంది. బ్యాంకుకు అధీనంలో శోధన, గణాంక విభాగం ఉన్నది. ఈ సంస్థద్వారా బ్యాంకుకు దేశ విదేశాల్లోని వర్తమాన ఆర్థికాభివృద్ధి విత్తపరమైన అభివృద్ధులతో సన్నిహిత సంబంధం ఏర్పడుతుంది. బ్యాంకు విత్తపరమైన మార్కెట్లలోని మెలుకువలను కాలానుగుణంగా ప్రభుత్వానికి తెలుపుతూ ఉంటుంది.

### 24.3.3 పరపతి నియంత్రణ

ధరల స్థిరత్వం, మారకపు సమతౌల్యం దెబ్బ తినకుండా మన దేశంలో ఆర్థిక విస్తరణను సాధించాలంటే ద్రవ్యోల్బణ ఒత్తిడిలకు ప్రధానంగా బాధ్యత వహిస్తున్న బ్యాంకు పరపతి మీద సరైన నియంత్రణ అమలు జరువవలసి ఉంటుంది. రిజర్వు బ్యాంకు, పరపతి నియంత్రణకు కేంద్ర బ్యాంకులకు లభిస్తున్న సాధారణ అధికారాలతో కూడుకొని ఉంది. బ్యాంకు రేటు, ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు, రిజర్వులలో మార్పులు, కొన్ని ఎంపిక చేసిన పరపతి నియంత్రణలతో ఈ అధికారాలు ఉంటాయి. రిజర్వు బ్యాంకు ఇటీవలి ద్రవ్య విధానం, పెరుగుతున్న ధరల స్థాయిని తీవ్ర దృష్టితో పరిశీలించినట్లుగాను, విధాన ముఖ్యాంశం సాధారణ ఎంపిక చేసిన పరపతి నియంత్రణలను అమలుపరచేదిగాను ఉన్నట్లు తెలుస్తుంది. భారతీయ రిజర్వు బ్యాంకు పరపతి నియంత్రణకు ఉపయోగించిన వివిధ సాధనాలను ఇక్కడ క్లుప్తంగా ఒకసారి పరిశీలిద్దాం. భారతీయ రిజర్వు బ్యాంకు ద్రవ్య విధానం కింద ఈ విషయాలను వివరణాత్మకంగా పరిశీలిద్దాం.

#### 1) బ్యాంకు రేటు

భారతీయ రిజర్వు బ్యాంకు రీ డిస్కౌంట్ చేసే కొన్ని నిర్దిష్టమైన బిల్లులకు సంబంధించిన రేటే బ్యాంకు రేటు. బ్యాంకు రేటును అభినంధానపరచడం ద్వారా రిజర్వు బ్యాంకు, బ్యాంకు పరపతిని క్రమబద్ధం చేస్తుంది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రణ చేస్తుంది. బ్యాంకు పరపతి మొత్తం సప్లయితో పాటు అప్పుతీసుకొనే వ్యయానికి గురి చేయడం ద్వారా సమిష్టి బ్యాంకు పరపతిని క్రమబద్ధం చేయడానికి బ్యాంకు రేటు అభినంధానం రిజర్వు బ్యాంకుకు వీలు కల్పిస్తున్నది. వాణిజ్య బ్యాంకులు మంజూరు చేసిన పరపతిని క్రమబద్ధం చేయడానికి రిజర్వు బ్యాంకు ఎన్నోసార్లు బ్యాంకు రేటును మారుస్తూ వచ్చింది. ఆ వివరాలను కింది పట్టికలో గమనించవచ్చు.

BRAOU

బ్యాంకు రేటులో మార్పులు

| అమలులోకి వచ్చిన తేదీ | బ్యాంకు రేటు (శాతం) |
|---|---|
| నవంబరు 1, 1935 | 3.0 |
| నవంబరు 15, 1951 | 3.5 |
| మే 16, 1957 | 4.0 |
| జనవరి 3, 1963 | 4.5 |
| సెప్టెంబరు 6, 1964 | 5.0 |
| ఫిబ్రవరి 17, 1965 | 6.0 |
| మార్చి 2, 1968 | 5.0 |
| జనవరి 9, 1971 | 6.0 |
| మే 30, 1973 | 7.0 |
| జులై 23, 1974 | 9.0 |
| జులై 17, 1981 | 10.0 |

భారతీయ రిజర్వు బ్యాంకు స్థాపించినప్పటి నుంచి వాణిజ్య బ్యాంకులు పరపతి విస్తరణ ద్వారా సృష్టించిన ద్రవ్యోల్బణ ఒత్తిడులను అణచివేయడానికి బ్యాంకు రేటు క్రమంగా పెరుగుతూ వచ్చిందని అర్థం చేసుకోవలసి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో వ్యవస్థీకృతం చెందని ద్రవ్య మార్కెట్ స్వభావం చేరి ఉండటం వల్లే ఒక విధంగా బ్యాంకు రేటు విజయాన్ని సాధించలేకపోయిందని గ్రహించాల్సి ఉంటుంది.

### ii) ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు

చలామణిలో ఉన్నద్రవ్య పరిమాణంలో మార్పు తీసుకొని రావడానికి రిజర్వు బ్యాంకు ఓపెన్ మార్కెట్‌లో అర్హమైన సెక్యూరిటీలను అమ్మడం, కొనడంలో ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు కలిసి ఉంటాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు బ్యాంకుల ఓపెన్ మార్కెట్‌వ్యవహారాల పరిమాణం ఉపేక్షించదగిందిగా ఉండేది. యుద్ధానంతర కాలంలో పరపతి వేగాన్ని పెంచడానికి బ్యాంకింగ్ వ్యవస్థకు నిధులను సమకూర్చే దృష్టితో బ్యాంకు సెక్యూరిటీలను కొనుగోలు చేసింది. 1948-49, 1950-51 సంవత్సరాలలో ప్రత్యేకించి బ్యాంకు కొనుగోళ్లు అత్యధికంగా ఉన్నాయి. ప్రత్యేకంగా 1964-65 నుంచి 1968-69 సంవత్సరాల వరకు సెక్యూరిటీల అమ్మకం అధికంగా కనిపిస్తుంది. స్థూలంగా చెప్పాలంటే ప్రాథమికంగా ప్రభుత్వ ఋణాలకు సౌకర్యం కలిగించడానికి, ఓపెన్ మార్కెట్ వ్యవహారాలను పరపతి నియంత్రణ సాధనాలుగా ఉపయోగించడం లేదు.

### iii) వాణిజ్య బ్యాంకుల రిజర్వు నిష్పత్తుల మార్పు:

మన బ్యాంకింగ్ వ్యవస్థకు సంబంధించి సంస్థాగతమైన, నిర్మాణాత్మకమైన కార్యచట్రం లోని ప్రత్యేకతల కారణంగా భారతదేశంలో బ్యాంకు రేటు విధానం ఓపెన్ మార్కెట్ వ్యవహారాలకు పరిమిత ప్రయోజనం మాత్రమే ఉంది. వాణిజ్యబ్యాంకులు రిజర్వు బ్యాంకు దగ్గర ఉంచవలసిన కనిష్ఠ రిజర్వులను మార్చడం ద్వారా పరపతిని సార్థకమైన తీరులో నియంత్రించడం సాధ్యపడుతుంది. 1962 లో. భారతీయ రిజర్వు బ్యాంకు సవరణ చట్టం ప్రకారం, వాణిజ్య బ్యాంకులు తమ మొత్తం డిమాండ్, టైం లయబిలిటీలలో 3 శాతాన్ని రిజర్వుబ్యాంకు దగ్గర తప్పనిసరిగా ఉంచాల్సి ఉంటుంది. ఈ శాతాన్ని రిజర్వుబ్యాంకు 15 శాతం వరకు పెంచవచ్చు. ఈ సాధనాన్ని మొట్టమొదట 1960లో ఉపయోగించడం జరిగింది. జూన్ 19, 1973 నుంచి నగదు రిజర్వు నిష్పత్తిని 3 నుంచి 5 శాతానికి పెంచారు. మరికొంత కాలానికి అనుభవాల దృష్ట్యా జూన్ 11, 1982 నుంచి తిరిగి ఈ నిష్పత్తిని 7 శాతంగా నిర్ణయించడం జరిగింది.

### v) ఎంపిక చేసిన పరపతి నియంత్రణలు

బ్యాంకు పరిపతిని ఎక్కువగా విస్తరించడం ద్వారా చలామణి లోని మొత్తం ద్రవ్యంలో ఏర్పడిన పెరుగుదల కారణంగా కన్పిస్తున్న ద్రవ్యోల్బణ ధోరణులను నియంత్రించే ఉద్దేశంతో ఎంపిక చేసిన పరపతి నియంత్రణలను స్థూలంగా వినియోగిస్తారు. భారతదేశంలో ఆహార ధాన్యాలు మొదలైనటువంటి కీలకమైన వస్తువుల స్టాకుల స్పెక్యులేటివ్, దాచివేతతో కూడుకొన్న సమాజ వ్యతిరేకంగా పరపతిని ఉపయోగించడాన్ని అరికట్టడానికి ఈ చర్యలు ఉద్దేశింప బడినాయి. రిజర్వు బ్యాంకు ఉపయోగించే ఎంపిక చేసిన పరపతి నియంత్రణలు సాధారణంగా కింది విధంగా ఉంటాయి. (i) నిర్దిష్టమైన సెక్యూరిటీల మీద తీసుకునే ఋణాలకు కనిష్ఠ మార్జిన్ లను నిర్ణయించడం. (ii) కొన్ని రకాల అడ్వాన్సుల మీద విచక్షణాత్మక వడ్డీరేట్లను నిర్ణయించడం. (iii) కొన్ని ప్రయోజనాలకు ఉద్దేశించిన పరపతి మొత్తం మీద గరిష్ఠ పరిమితులను నిర్ణయించడం.

ఇటువంటి పరపతి నియంత్రణలతో పాటు రిజర్వు బ్యాంకు పరపతి నియంత్రణ కోసం నైతికోద్బోధాన్ని కూడా ఉపయోగిస్తుంది. వాణిజ్య బ్యాంకులు కొన్ని విధాన పద్ధతులను అనుసరించేటట్లు ప్రోద్బలం ఇవ్వడం, నైతికోద్బోధంలో భాగం. సమావేశాలు ఏర్పర్చడం ద్వారా గానీ, సర్క్యులర్ పత్రాలను పంపడం ద్వారా గానీ, ఒక ప్రత్యేక చర్యను బ్యాంకులు అనుసరించేటట్లు రిజర్వు బ్యాంకు గవర్నరు ప్రోద్బలాన్నిస్తారు. నిర్బంధం ఏదీ ఇక్కడ వుండదు. కాబట్టి ఈ విధానానికి సంబంధించిన విజయం వాణిజ్య బ్యాంకులు చూపించే ఉత్సుకతపైన, సహకారంపైన ఆధారపడి వుంటుంది.

BRAOU

### 24.3.4 బ్యాంకర్ల బ్యాంకు-అంతిమ ఋణదాత

బ్యాంకులు అంటే షెడ్యూల్డ్ బ్యాంకులు, నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు అని అర్థం. భారతీయ రిజర్వు బ్యాంకు చట్టం రెండో షెడ్యూల్‌లో నమోదైన బ్యాంకు షెడ్యూల్డ్ బ్యాంకు. ప్రతి షెడ్యూల్డ్ బ్యాంకు, తన మొత్తం డిమాండ్, టైం లయబిలిటీలలో 3 శాతానికి తక్కువ కాకుండా నగదు నిల్వను రిజర్వు బ్యాంకు దగ్గర తప్పని సరిగా వుంచాలి. డిమాండ్, టైం లయబిలిటీలలో 15 శాతం వరకు నగదు రిజర్వులను పెంచే అధికారం రిజర్వు బ్యాంకుకు ఉంటుంది. డిపాజిట్‌దారుల నిధులకు రక్షణ కల్పించే దృష్టితో గాకుండా వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి మీద నియంత్రణను అమలుజరపడానికనువుగా రిజర్వు బ్యాంకు ఈ నిల్వను వుంచుకొంటుంది. ఏమైనప్పటికీ, బ్యాంకుల మొత్తం వనరులతో పోల్చినప్పుడు శాసనాత్మక నగదు రిజర్వులు చాలా స్వల్పమైన కారణంగా ఈ ప్రయోజనాన్ని పూర్తిగా సాధించడం లేదని అంగీకరించక తప్పదు.

ప్రతి షెడ్యూల్డ్ బ్యాంకు, ప్రతి శుక్రవారం ఒక నివేదికను రిజర్వు బ్యాంకుకు సమర్పించవలసి వుంటుంది. ఆ నివేదికలో కింది వివరణలు తప్పని సరిగా ఉండాలి. i) తన డిమాండ్, టైం లయబిలిటీల మొత్తం భారత దేశంలోని బ్యాంకుల నుంచి తీసుకొన్న ఋణాలు, ii) భారత దేశంలో ఆ బ్యాంకు వుంచుకున్న న్యాయోచితమైన నోట్లు, నాణేల మొత్తం, iii) రిజర్వు బ్యాంకు దగ్గర వుంచిన నిల్వ iv) ఇతర బ్యాంకుల దగ్గర కరెంట్ ఖాతాలలో వుంచిన నిల్వలు, పిలుపు ద్రవ్యం, స్వల్పకాలిక నోటీసు ద్రవ్యం, v) ట్రెజరీ బిల్లులు, ట్రెజరీ డిపాజిట్ రశీదులతో కలుపుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సెక్యూరిటీలలో పెట్టిన పెట్టుబడి vi) భారతదేశంలోని అడ్వాన్సుల మొత్తం, vii) భారత దేశంలో కొనుగోలు చేసిన, డిస్కౌంట్ చేసిన బిల్లులు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949 కింద వాణిజ్య బ్యాంకులను నిర్దేశించే హక్కు రిజర్వు బ్యాంకుకు ఉన్నది. రిజర్వు బ్యాంకు నిర్దేశాలను పాటించాల్సి ఉంటుంది.

అర్హమైన బిల్లులను రీ డిస్కౌంట్ చేయడంద్వారా గానీ అర్హమైన సెక్యూరిటీల మీద ఋణాలు, అడ్వాన్సులను పొందే రూపంలో గాని ఒక షెడ్యూల్డ్ బ్యాంకు రిజర్వు బ్యాంకు నుంచి ఆర్థిక సహాయాన్ని పొందవచ్చు. రీ డిస్కౌంట్ చేయడానికి అంగీకరించే బిల్లుల రకాలను, ఋణాల మంజూరు కోసం అంగీకరించే సెక్యూరిటీల రకాలను చట్టంలో ప్రత్యేకంగా పేర్కొనడం జరిగిందది. వాణిజ్య బ్యాంకులు మామూలు విషయంగా రిజర్వు బ్యాంకు నుంచి ఆర్థిక వసతిని పొందలేవు. రిజర్వు బ్యాంకు ఆర్థిక సహాయాన్నందించే ముందు సెక్యూరిటీ స్వభావంతో పాటు అనేకమైన ఇతర విషయాలను కూడా పరిశీలిస్తుంది. ద్రవ్య మార్కెట్‌లోని ఇతర ఆర్థిక వసతి వనరులన్నింటిని ఉపయోగించుకున్నదా? అతి వ్యాపారం, స్పెక్యులేటివ్ ప్రయోజనాల కోసం అది పరపతిని విస్తరిస్తున్నదా? ఏమైనా అవాంఛనీయ పరిధికి రక్షణ లేని వ్యాపారంలో నిమగ్నమైనదా? అని పరిశీలిస్తుంది. రిజర్వు బ్యాంకు సమకూర్చే నిధులు దుర్వినియోగం కావడం లేదని ఖచ్చితంగా తెలుసుకోవడానికి ఆ బ్యాంకు, సంబంధిత బ్యాంకుల నుంచి ఏ సమాచారాన్నయినా కోరవచ్చు. దానికి అవసరమనిపిస్తే ఎట్లాంటి నిబంధననైనా విధించవచ్చు. ఏవిధమైన కారణం చూపకుండానే ఆశించిన సహాయాన్ని తిరస్కరించే విచక్షణాధికారం రిజర్వు బ్యాంకుకు వుంటుంది. సాధారణంగా, తన వ్యవహారాలను సక్రమంగా నడుపుకొంటున్న, అవసరమైన సెక్యూరిటీలను ఇవ్వగల షెడ్యూల్డ్ బ్యాంకు, అత్యవసరమైన సమయంలో ఆర్థిక సహాయం కోసం రిజర్వు బ్యాంకు మీద ఆధారపడుతుంది. కాబట్టి రిజర్వు బ్యాంకును బ్యాంకర్ల బ్యాంకని మాత్రమే గాకుండా 'అంతిమ ఋణదాత' అని కూడా పిలుస్తారు.

షెడ్యూల్డ్ బ్యాంకులకు, రాష్ట్ర సహకార బ్యాంకులకు, రాష్ట్ర ద్రవ్య సహాయ సంస్థలకు ఋణాలు, అడ్వాన్సులు ఇచ్చే అధికారం రిజర్వు బ్యాంకుకు ఉంది. ఈ ఋణాలు, అడ్వాన్సులు అడిగిన వెంటనే లేదా 90 రోజులకు మించని నిర్ణీత కాలపరిమితి గడిచిన తరువాత తిరిగి చెల్లించ దగినవిగా ఉంటాయి. (i) స్టాకులు, నిధులు, సెక్యూరిటీలు (స్థిరాస్తి కానివి), (ii) వెండి, బంగారాలకు సంబంధించిన వెండి, బంగారపు హక్కు పత్రాలు, (iii) రిజర్వు బ్యాంకు కొనడానికి గాని, రీ డిస్కౌంట్ చేయడానికి గాని అర్హమైన లేదా రాష్ట్ర ప్రభుత్వం అసలు మొత్తం తిరిగి చెల్లింపుకు వడ్డీ చెల్లింపుకు పూర్తిగా గ్యారంటీ ఇచ్చిన వినిమయ బిల్లులు, ప్రామిసరీ నోట్లు, (iv) వస్తువుల హక్కు పత్రాల మద్దతు గల ఏదైనా షెడ్యూల్డు బ్యాంకు లేదా రాష్ట్ర సహకార బ్యాంకు ప్రామిసరీ నోట్లు. ఈ హక్కు పత్రాలు సదుద్దేశ పూర్వకమైన వాణిజ్య వర్తకపు లావాదేవీల కోసం,

BRAOU

కాలిక వ్యవసాయ కార్యకలాపాలకు, ఆర్థిక సహాయం కోసం మార్కెటింగ్ పంటలకు తీసుకొన్న ఋణాలు, అడ్వాన్సులకు హామీగా బాంకుకు బదిలీ అయిన, అప్పగించిన కుదువ పెట్టినవిగా కూడా ఉండవచ్చు. భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే వస్తువులకు సంబంధించిన ఋణాలను, అడ్వాన్సులను ఇస్తున్నప్పుడే వాటి పరిపక్వత కాలం 180 రోజుల వరకు పొడిగించడం జరిగింది. ప్రత్యేకమైన సందర్భం ఏర్పడిందని రిజర్వు బాంకు భావిస్తే సెక్యూరిటీలకు సాధారణ అర్హత నియమాలను అది వదులు కోవచ్చు. రిజర్వు బాంకు బాంకర్ల బాంకుగా, అంతిమ ఋణదాతగా మరింత సమర్థవంతంగా తన విధులను నిర్వహించడానికి ఈ అర్హత నియమావళి సడలింపు సహాయపడుతుంది.

మిగులు నిధులను తన దగ్గర పుంచిన వాణిజ్య బాంకుల మధ్య నిల్వల పరిష్కారానికి రిజర్వు బాంకు క్లియరింగ్ హౌస్‌గా వ్యవహరిస్తుంది. ఈ సౌకర్యం లేకపోయినట్లయితే ప్రతి వాణిజ్య బాంకు, ఇతర బాంకులతో వ్యక్తిగతంగా ఒక ప్రత్యేక క్లియరెన్స్, పరిష్కార వ్యవహారాలలోకి ప్రవేశించవలసి పుంటుంది. రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా పుస్తకాలలో బాంకుల మధ్య జరిగే పరిష్కార విధానం తులనాత్మకంగా చాలా సామాన్యమైన వ్యవహారం. అందువల్ల ద్రవ్యాన్ని, కాలాన్ని ఆదా చేయడానికి సాధ్యమవుతుంది. ఆ విధంగా భారతీయ రిజర్వు బాంకు నిర్వహిస్తున్న విధి దేశపు బాంకింగ్ వ్యవస్థను శక్తిమంతం చేస్తున్నది.

### 24.3.5 విదేశీ మారకపు రిజర్వుల సంరక్షణ

అధికారిక మారకపు రేటును నిర్వహించే బాధ్యత రిజర్వు బాంకుకు ఉన్నది. రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా చట్టం, (1964) ప్రకారం రూ. 10,000 లకు తక్కువ గాని లాట్లలో ఎంత మొత్తమైనా నిర్ణీత. రేట్లలో స్టెర్లింగ్‌ను కొనడం, అమ్మడం బాంకు చేయవలసి ఉంది. భారతదేశం అంతర్జాతీయ ద్రవ్యనిధిలో సభ్యత్వం తీసుకొన్న తరవాత ఇతర అంత ర్జాతీయ ద్రవ్యనిధి సభ్య దేశాలతో నిర్ణీత మారకపు రేట్లను నిర్వహించే బాధ్యత రిజర్వుబాంకుకు ఏర్పడింది. ప్రభుత్వం నిర్ణయించిన మారకపు రేట్లలో అధికారిక వ్యక్తుల నుంచి రిజర్వు బాంకు విదేశీ మారకాన్ని కొంటుంది, అమ్ముతుంది. ఉదాహరణకు, రిజర్వు బాంకు స్టెర్లింగ్‌ను రూ. 100కు పౌండ్లు 5.8880 ల చొప్పున స్టెర్లింగ్‌ను కొంటుంది. రూపాయి మారకపు రేటును నిర్వహించడంతో పాటు, అంతర్జాతీయ కరెన్సీల భారతదేశపు రిజర్వులను రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా ఉంచుకొంటుంది. చివరగా రిజర్వు బాంకు దేశంలోని మారకపు నియంత్రణలను నిర్వహిస్తుంది.

### 24.3.6 వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సహాయం

మన దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ఆర్థిక సహాయాన్నందించడంలో రిజర్వు బాంకు నిర్వహిస్తున్న పాత్రను పేర్కొనాలి. దేశం వ్యావసాయికంగా వెనుకబడి పోవడానికి వ్యవసాయదారులకు చాలినన్ని పరపతి సౌకర్యాలు లభ్యం కాకపోవడమే కారణమని చెప్పవచ్చు. వ్యవసాయదారుడు అప్పులోనే పుడతాడు. అప్పులోనే జీవిస్తాడు. అప్పులోనే మరణిస్తాడని చెప్పడం జరిగింది. రిజర్వు బాంకు దాని స్థాపన నాటినుంచి వ్యవసాయానికి ఆర్థిక సహాయాన్నందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వచ్చింది. వ్యవసాయ రంగానికి పరపతి సౌకర్యాల విస్తరణ, సమన్వయాల అవసరాన్ని రిజర్వు బాంకు గుర్తించింది. భారతీయ రిజర్వు బాంకు చట్టం కింద రిజర్వు బాంకు తన వనరులను కొన్ని పరిమితులకు లోబడి వ్యవసాయ రంగానికి లభ్యమయ్యేటట్లు చేసే బాధ్యతను అప్పగించడం జరిగింది. ఈ విధిని పర్యవేక్షించడానికి రిజర్వు బాంకు వ్యవసాయిక పరపతి విభాగాన్ని నిర్వహిస్తున్నది. దేశంలోని ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికాభివృద్ధి అవసరాన్ని కూడా రిజర్వు బాంకు గుర్తించింది. పరిశ్రమలకు దీర్ఘకాలిక ఆర్థిక సహాయాన్ని సమకూర్చడానికి రిజర్వు బాంకుతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని సంస్థలను స్థాపించడం జరిగింది.

ఈ విషయాల అధ్యయనాన్ని బట్టి రిజర్వు బాంకు సాంప్రదాయిక కేంద్ర బాంకింగ్ విధులతోపాటు భారతదేశంలో సౌష్ఠవమైన బాంకింగ్‌వంటి కొన్ని ద్రవ్యేతర విధులను కూడా నిర్వహిస్తుందని స్పష్టమవుతుంది. పరపతి నియంత్రణ, నోట్లజారీ మొదలైనటువంటి ద్రవ్యపరమైన విధులు దేశంలోని ద్రవ్య పరిమాణాన్ని, పరపతిని క్రమబద్ధం చేస్తున్నందువల్ల ఆర్థికంగా వెనుకబడ్డ భారతదేశంలో రిజర్వు బాంకు ప్రముఖమైన ద్రవ్యేతర విధులు కూడా నిర్వహించవలసి వస్తున్నది.

BRAOU

### అవగాహన ప్రశ్న – 1:

ప్రభుత్వ బాంకరుగా భారతీయ రిజర్వుబాంకు నిర్వహించే విధులను పేర్కొనండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 24.4 సారాంశం

భారతదేశంలో కేంద్ర బాంకింగ్ విధులను నిర్వహించడానికి భారతీయ రిజర్వు బాంకును 1935 వ సంవత్సరంలో స్థాపించారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని సాధించడానికి బాంకు నోట్ల జారీని క్రమబద్ధం చేయడానికి ఈ బాంకును స్థాపించారు. ఇంతకు ముందు 12వ భాగంలో వివరించిన కేంద్ర బాంకు విధులనన్నింటినీ ఈ బాంకు నిర్వహిస్తుంది. అవి: కరెన్సీ నోట్లను జారీ చేయడం, వాణిజ్య బాంకుల పరపతి సృష్టిని నియంత్రించడం, బాంకర్ల బాంకరుగా పనిచేయడం, విదేశీ మారకపు రిజర్వులను సంరక్షించడం, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సహాయం చేయడం.

BRAOU

## 24.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. ప్రభుత్వానికి బాంకరుగా రిజర్వు బాంకు కొన్ని విధులను నిర్వ హిస్తుంది. అవి:
   - i) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాంకింగ్ వ్యాపారాన్ని నిర్వహించడం
   - ii) ప్రభుత్వం తరుపున అప్పులను జారీచేయడం
   - iii) కేంద్ర ప్రభుత్వం తరుపున ట్రేజరీ బిల్లులను అమ్మడం.
   - iv) ప్రభుత్వాలకు అర్థసోపాయ అడ్వాన్సులను ఇవ్వడం
   - v) వివిధ ఆర్థిక, విత్తపరమైన అంశాల మీద ప్రభుత్వాలకు సలహా ఇవ్వడం.

## 24.6. మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. భారతీయ రిజర్వు బాంకు నిర్వహిస్తున్న వివిధ విధులను గురించి చర్చించండి.
2. ప్రభుత్వానికి బాంకరుగా రిజర్వు బాంకు పాత్రను విశదీకరించండి.
3. బాంకర్ల బాంకుగా, అంతిమ ఋణదాతగా రిజర్వు బాంకును భావించడాన్ని నీవు ఎట్లా సమర్థిస్తావు?
4. నోట్ల జారీకి రిజర్వు బాంకు అనుసరించే విధానాన్ని వివరించండి.
5. భారతీయ రిజర్వు బాంకు అవలంభించిన వివిధ పరపతి నియంత్రణ పద్ధతులేమిటి?

బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:

1. భారతీయ రిజర్వు బాంకు స్థాపన అవసరాన్ని వివరించండి.
2. రిజర్వు బాంకు అనుసరించే నోట్ల జారీ పద్ధతి ఏమిటి?
3. "అంతిమ ఋణదాత" అనే దాన్ని మీరు ఎలా అర్థం చేసుకొన్నారు?
4. వీటిని గురించి రాయండి:
   i) అర్థోపాయ అడ్వాన్సులు;
   ii) నోట్ల జారీ గుత్తాధిపత్యం;
   iii) కరెన్సీ నిధులు;
5. ఎంపిక చేసిన పరపతి నియంత్రణ పద్ధతులేవి?
6. వీటిని గురించి రాయండి:
   i) బాంకర్ల బాంకు;
   ii) బాంకురేటు;
7. 'విదేశీ మారకపు రిజర్వుల సంరక్షణ'ను వివరించండి.

## 24.7 సిఫారసు చేసినపుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. తెలుగు అకాడమి | : | కరెన్సీ, బాంకింగ్, అంతర్జాతీయ వర్తకం |
| 2. Joshi N.C | : | Indian Banking |
| 3. The Reserve Bank of India | : | History of Reserve Bank of India |
| 4. The Reserve Bank of India | : | Functions and Working |

B R A O U

## 24.8 పదకోశం

| | | |
|---|---|---|
| బాంకు రేటు | : | వాణిజ్య బాంకులచే డిస్కౌంట్ చేయబడిన బిల్లులను లేదా కొనడానికి యోగ్యమైన వాణిజ్య పత్రాలను, రిజర్వు బాంకు కొనడానికి లేదా రీ డిస్కౌంట్ చేసుకోవడానికి సంసిద్ధతను వ్యక్తం చేసిన రేటు. |
| సువర్ణ ప్రమాణం | : | దేశంలో ఉన్న ప్రతి ద్రవ్య యూనిట్ విలువను, బంగారంలో దాని విలువను నిర్ణయించే ద్రవ్య విధానం. |
| పబ్లిక్ ఋణాలు | : | వీటిలో జాతీయ ఋణం, స్థానిక ప్రభుత్వ సంస్థలకు ఇచ్చిన ఋణాలు, పబ్లిక్ కార్పొరేషన్లకు ఇచ్చిన ఋణాలు చేరి ఉంటాయి. |
| ట్రెజరీ బిల్లులు | : | ద్రవ్యాన్ని సేకరించడానికి ఒక సాధనంగా ప్రభుత్వం అమ్మే స్వల్పకాలిక సెక్యూరిటీలు. |
| అర్థోపాయ అడ్వాన్సులు | : | రిజర్వు బాంకు నుండి ప్రభుత్వాలు తీసుకునే తాత్కాలిక అప్పులు. |

# భాగం–25: ద్రవ్య విధానం

విషయ క్రమం


25.0 ఉద్దేశాలు

25.1 పరిచయం

25.2 ద్రవ్య విధానం లక్ష్యాలు

25.3 భారతీయ రిజర్వు బాంకు ద్రవ్య విధానం

  25.3.1 పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులు

  25.3.2 గుణాత్మక లేదా ఎంపిక చేసిన పరపతి నియంత్రణ పద్ధతులు

25.4 భారతీయ రిజర్వు బాంకు ద్రవ్య విధాన మూల్యాంకనం

25.5 సారాంశం

25.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

25.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

25.8 సేకరించిన పుస్తకాలు

25.9 పదకోశం


## 25.0 ఉద్దేశాలు

ద్రవ్య విధానం, దాని లక్ష్యాలు, ప్రత్యేకించి రిజర్వు బాంకు ఉపయోగించే విధానాన్ని వర్ణించడం ఈ భాగం ఉద్దేశాలు.

ఈ భాగాన్ని పూర్తి చేసిన తర్వాత, మీరు:

- ద్రవ్య విధానం అర్థాన్ని వివరించగలగాలి;
- ద్రవ్య విధానం లక్ష్యాలను పేర్కొనగలగాలి;
- రిజర్వు బాంకు ఉపయోగించే పరపతి నియంత్రణ పద్ధతులను వర్ణించగలగాలి;
- రిజర్వు బాంకు ఉపయోగించే ద్రవ్య విధాన మూల్యాంకనాన్ని పరిశీలించగలగాలి.

BRAOU

## 25.1 పరిచయం

ప్రతి దేశంలోనూ వాణిజ్య బాంకుల పరపతి సృష్టిని ఆ దేశపు కేంద్ర బాంకు నియంత్రిస్తుంది. పరపతిని నియంత్రించడానికి కేంద్ర బాంకు అనుసరించే విధానమే ద్రవ్య విధానం. దేశ ఆర్థిక విధానంలో ద్రవ్య విధానం ఒక భాగంగా రూపొందింది. కేంద్ర బాంకు పరపతిని నియంత్రించడానికి ఉపయోగించే పద్ధతులను ఇది సూచిస్తుంది. సంపూర్ణోద్యోగిత వంటి నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించడంలో స్పష్టమైన ప్రయోజనం కోసం చలామణిలో ఉన్న ద్రవ్య పరిమాణానికి సంబంధించి విస్తరణ, కుదింపుల నిర్వహణగా ద్రవ్య విధానాన్ని నిర్వచించవచ్చు. ఈ భాగం ద్రవ్య విధానం లక్ష్యాలను వివరించి, భారతీయ రిజర్వు బాంకు ఉపయోగించే వివిధ ద్రవ్య సాధనాలను వివరించి, రిజర్వు బాంకు ద్రవ్య విధాన మూల్యాంకనాన్ని పరిశీలిస్తుంది.

## 25.2 ద్రవ్య విధానం లక్ష్యాలు

ధరల వినిమయ స్థిరత్వ నిర్వహణగా ద్రవ్య విధాన సాంప్రదాయక లక్ష్యాలను పరిగణించడం జరుగుతోంది. సువర్ణ ప్రమాణ సంబంధమైన సంస్థాగత ఏర్పాటు ద్వారా లక్ష్యాలను గుర్తించడం జరుగుతుంది. దేశ వర్తమాన ఆర్థిక పరిస్థితుల మీద ఆధారపడి ద్రవ్య విధాన లక్ష్యాలు మారుతూ వస్తున్నాయి. అభివృద్ధి

పెరుగుతున్న దేశాలలో ద్రవ్య విధాన లక్ష్యాలు విస్తృతమైన, అత్యవసరమైన తదుపరి ఆర్థికాభివృద్ధి అంశాలలో ఇమిడిపోతాయి.

అనుసరణలో అనేక లక్ష్యాలున్నాయి. కొన్ని ప్రధాన లక్ష్యాలను కింద పొందుపరచడం జరిగింది.

ఎ) స్థిర మారకపు రేట్ల నిర్వహణ

బి) ధరల స్థాయి నిర్వహణ-వ్యాపార చక్రాల నియంత్రణ

సి) తటస్థ ద్రవ్యం

డి) సంపూర్ణ ఉద్యోగిత నిర్వహణ

ఇ) చెల్లింపుల శేష సమతౌల్య నిర్వహణ

ఎఫ్) ఆర్థికాభివృద్ధి సహాయం

ఎ) స్థిర మారకపు రేట్ల నిర్వహణ: సువర్ణ ప్రమాణాలలో ఇది ద్రవ్యవిధాన సాంప్రదాయిక లక్ష్యం. మారకపు రేట్ల స్థిరత్వ లక్ష్య సాధనకు అనుకరణకు గల కారణాలను కింద పేర్కొనడం జరిగింది.

(i) సరళ అంతర్జాతీయ వర్తకాభివృద్ధికి స్థిర మారకపు రేటు అవసరంగా నియమంగా భావించడం జరిగింది. (ii) మారకపు రేట్ల విషయంలోని హెచ్చుతగ్గులు ఒక ప్రత్యేక కరెన్సీ పట్ల విశ్వాస రాహిత్యానికి దారితీయవచ్చు. (iii) విదేశీ మారకపు రేటులో మార్పులు విదేశీ వినిమయ మార్కెట్‌లో స్పెక్యులేషన్‌కు అస్కారాన్ని ఇవ్వవచ్చు.

ద్రవ్య విధాన లక్ష్యంగా విదేశీ మారకపు రేట్ల స్థిరీకరణ విమర్శలకు లోనైంది. మారకపు స్థిరత్వానికి వెలుగా ధరల స్థిరత్వాన్ని త్యాగం చేయడం జరుగుతుందని ఈ లక్ష్యాన్ని విమర్శించడం కనిపిస్తుంది.

## బి) ధరల స్థాయి నిర్వహణ – వ్యాపార చక్రాల నియంత్రణ

సువర్ణ ప్రమాణం అమల్లో ఉన్నంత కాలం ద్రవ్య విధాన లక్ష్యంగా స్థిర మారకపు రేట్ల నిర్వహణ నిలకడగా ఉన్నది. సువర్ణం ప్రమాణాన్ని తొలగించిన తరవాతే ధరల స్థాయిని, వ్యాపార చక్రాలను స్థిరీకరించే లక్ష్యంపట్ల దృష్టి మరలింది. ధరల హెచ్చు తగ్గుల స్థాయిలననుసరించే వ్యాపార కార్యకలాపాల స్థాయిలలో కూడా హెచ్చు తగ్గులుంటాయని గమనించడం జరిగింది.

ధరల అస్థిరత, వ్యాపార కార్యకలాపాలలో హెచ్చు తగ్గులు అననుకూలమైనవి. ధరల అస్థిరత్వం ఉత్పత్తి పంపిణీలో కొన్ని సమస్యలను తెచ్చిపెట్టగలదు. ధరల స్థాయిలో పెరుగుదల ఉత్పత్తికి ప్రేరణ కలిగించినా ఆర్థిక సౌష్ఠవాన్ని నాశనం చేయగలదు. ద్రవ్యోల్బణాన్ని పెంచనూ కలదు. ధనిక వర్గాలకు అనుకూలంగా సంపదను అందుబాటులో ఉండేలా చేసే అవకాశం లేకపోలేదు. అయితే ధరల స్థాయిలో తగ్గుదల వ్యాపార వైఫల్యాలకు, నిరుద్యోగితకు, ఉత్పత్తి తరుగుదలకు దారి తీయవచ్చు. ఈ దుష్ప్రభావాలను అధిగమించాలి. పంపిణీ పైన తటస్థ ప్రభావంతో ధరల స్థిరత్వం స్థిర సౌష్ఠతకు హామీనిస్తుంది.

ఈ లక్ష్యం విమర్శలకు లోనవడానికి కింది కారణాలను కూడా చెప్పారు.

(i) ధరలస్థాయి స్థిరభావన అస్పష్టమైంది. గతిశీల ప్రపంచంలో ధరల విషయంలో సంతృప్తికర స్థాయిని నిర్ధారించడం కష్టమైన విషయం, (ii) పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారస్తులకు పెరుగుతున్న ధరల రూపంలో లభించే ప్రోత్సాహాన్ని ఇది తొలగిస్తుంది. ఉత్పత్తిలో పురోగమనం కుంటుపడుతుంది. (iii) వ్యాపార పరిస్థితుల స్థిరత్వానికి హామీ ఇవ్వదు.

సి) తటస్థ ద్రవ్యం: తటస్థ ద్రవ్య భావన ధరలపైన ద్రవ్య పరిమాణం మార్పులలో గందరగోళ ప్రభావాలను తొలగించడానికి ఉద్దేశించబడింది. ద్రవ్యం మారకపు సౌకర్యానికి దోహదపడుతూ తటస్థ, క్రియారహిత అంశంగా ఉండాలి. ద్రవ్య వ్యవస్థ కార్యకలాపాల హెచ్చు తగ్గులకు ద్రవ్య సప్లయ్‌లోని మార్పులే బాధ్యత వహిస్తాయి-అనే భావనను తటస్థ ద్రవ్య విధానం అనుసరిస్తుంది. ద్రవ్యం సప్లయిలో తటస్థత వీలైనంతగా

[illegible] శక్తి [illegible] మార్పులు, వర్తమానంగా వస్తు సరఫరాలో ఎక్కువ మార్పులు ధరల స్థాయిమీద ప్రభావాన్ని [illegible] తగ్గుదల ధరల స్థాయిలో పెరుగుదలను కల్పిస్తుంది.

తటస్థ ద్రవ్య లక్ష్యం కూడా విమర్శలకు లోనైంది. అవి: (i) స్వయం పరిమితులెన్నో ఉన్న ద్రవ్యరాశి [illegible] (ii) స్థిరమైన ధరలకు హామీ ఇవ్వదు, (iii) మాంద్య కాలంలో, తటస్థ ద్రవ్య [illegible] తటస్థ ప్రభావ సూత్రాలు సత్ఫలితాల నివ్వదు.

డి) సంపూర్ణోద్యోగిత నిర్వహణ: ప్రస్తుత ఉద్యోగావకాశాలకు అనుగుణంగా గరిష్ఠ స్థాయికి ఉద్యోగాలను [illegible] సంపూర్ణ ఉద్యోగిత లక్ష్యం ఉద్దేశిస్తుంది. ద్రవ్యోల్బణ పరిమితికి దూరంగా [illegible] సార్థక డిమాండ్‌ను పెంచడం ద్వారా దీన్ని సాధించవచ్చు. సంపూర్ణోద్యోగిత, వర్తమాన సామాన్య ఉపయోగాన్ని సానుకూలం చేసే ప్రయత్నం చేస్తుంది. ద్రవ్య అధికారులు డిమాండ్ లోటును సరిదిద్దాలని, లభించే సప్లయికి భిన్నంగా అధిక డిమాండ్‌ను అడ్డుకోవాలని ఈ లక్ష్యం ద్వారా ఆశించడం జరిగింది.

ఉద్యోగిత పరిమాణంలో వాస్తవమైన పెరుగుదల గుణకం, పరిమాణం- అంటే పెట్టుబడి వ్యయంతో నిర్ణీత పెరుగుదలకు సంబంధించి ఆదాయం ఎన్ని రెట్లు పెరుగుతుందో దానిపైన ఆధారపడి ఉంటుంది. అందువల్ల ద్రవ్య సప్లయి పెరుగుదల ద్రవ్య విధానం పెరుగుతున్న ఆదాయం, ఉత్పత్తి, ఉద్యోగిత లక్ష్యం విషయంలో విజయవంతం అయినట్లు కన్పించదు.

ఇ) చెల్లింపుల శేష సమతౌల్య నిర్వహణ: దేశ విదేశీ చెల్లింపుల స్థితిలో నిల్వను సాధించడమనేది ద్రవ్య విధానంలో మరొక ముఖ్యమైన లక్ష్యం. ఇందుకోసం బ్యాంకు రేటును ఒక ఆయుధంగా వాడడం జరుగుతుంది. దేశం ప్రతికూల చెల్లింపుల శేషం స్థితిని ఎదుర్కొంటున్నప్పుడు, బ్యాంకు రేటులో పెరుగుదల ద్వారా [illegible] స్వల్పకాలిక వడ్డీరేట్లను పెంచడం జరుగుతుంది. దీని కారణంగా ఒక వైపు బయటికి ప్రవహించే బంగారు, విదేశీ మారకపు రిజర్వుల తగ్గింపు స్తంభిస్తుంది. మరొకవైపు లోపలికి వచ్చే నిరక ప్రవాహం ఆకర్షితమవుతుంది. దాంతోపాటు పొదుపును పెంచుతుంది. వ్యయాన్ని తగ్గిస్తుంది. ధరలు పతన దిశగా నడుస్తాయి. ధరల పతనం ఎగుమతులను ఎక్కువ చేస్తుంది. దిగుమతులను తగ్గిస్తుంది. దేశ చెల్లింపుల స్థితిని అనుకూలంగా మారుస్తుంది. బ్యాంకు రేటు విజయం, దేశంలోకి స్వల్పకాలిక నిధులను ఆకర్షించడం, [illegible] దేశ కరెన్సీలో విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం వంటి విషయాల మీద ఆధారపడి ఉంటుంది.

ఎఫ్) ఆర్థికాభివృద్ధికి సహాయం: అభివృద్ధి చెందుతున్న దేశాలు అందుబాటులో ఉన్న సాధన సామగ్రిని, మానవశక్తిని పూర్తిగా వినియోగించుకోవాలని చూస్తాయి. శీఘ్ర ఆర్థికాభివృద్ధిని సాధించే ధ్యేయంతో ఉంటాయి. ఈ దేశాలకిది చాలా అసమంజసమైన లక్ష్యం. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక ప్రగతికి [illegible] ఒక ప్రధాన అవరోధం. కాబట్టి, ద్రవ్య విధాన లక్ష్యం పొదుపులను పెంచేదిగానూ, విదేశీ మారకపు [illegible] అనుకూలమైన పరిస్థితులను సృష్టించేదిగానూ ఉండాలి. ద్రవ్య విధానం, పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నానికి వీలు కల్పించేదిగానే కాకుండా, తలెత్తే అత్యధిక ధరల స్థితిని అరికట్టేదిగా కూడా ఉండాలి. అప్పుడే స్థిరత్వంతో అభివృద్ధిని పెంచడానికి సాధ్యపడుతుంది. ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాలను అనుసరించి అవాంఛనీయమైన రంగాలకు ద్రవ్య సప్లయి ప్రవాహాన్ని కూడా ద్రవ్య విధానం నియంత్రిస్తుంది.

BRAOU

---

**అవగాహన ప్రశ్న – 1:**

---

ద్రవ్య విధాన ముఖ్య లక్ష్యాలను పేర్కొనండి.

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

## 25.3 భారతీయ రిజర్వ్ బ్యాంకు ద్రవ్య విధానం

భారతీయ రిజర్వు బ్యాంకు సులభద్రవ్య విధానాన్ని ప్రవేశపెట్టింది. బ్యాంకు రేటును 3 శాతంగా నిర్ణయించింది. దీన్ని నవంబర్ 1951లో 3.5 శాతానికి పెంచడం జరిగింది. ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి నమూనాకు సరిపోయేటట్లు ద్రవ్య విధానంలోతగిన సర్దుబాటు చేయడం ప్రణాళిక ప్రారంభంలో అవసరమని భావించింది. 1951 నుంచి రిజర్వు బ్యాంకు అనుసరించిన ద్రవ్య విధానాన్ని స్థూలంగా 'నియంత్రిత విస్తరణ'గా పిలవవచ్చు. అంటే 'ఆర్థిక వృద్ధికి చాలినంత ఆర్థిక సహాయాన్నందిస్తూ అదే సమయంలో ధరల స్థిరత్వాన్ని చేకూర్చే విధానం' అని భావించవచ్చు. భారత ఆర్థిక వ్యవస్థ, ప్రత్యేకించి 1972 నుంచి చెప్పుకోదగిన ద్రవ్యోల్బణ సంభావ్యతను ఎదుర్కొంటున్నది. ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగాల ప్రగతి కుంటుపడకుండా పరపతిని నియంత్రించగలిగిందే తగిన ద్రవ్య-విధానం అని చెప్పవచ్చు.

వాణిజ్య బ్యాంకుల సృష్టించే పరపతిని నియంత్రించడానికి బ్యాంకింగ్ రెగ్యులేషన్ (1949) చట్టం, భారతీయ రిజర్వు బ్యాంకు (1934) చట్టంలో నిబంధనల ద్వారా రిజర్వు బ్యాంకుకు విస్తృతాధికారాలను అప్పగించడం జరిగింది. శాసనాత్మక అధికారాలను అమలు పరచడం, పరపతి నియంత్రణ అవసర విషయంలో బ్యాంకులను ప్రభావితం చేయడం, నైతికోద్బోధనలాంటి లాంఛన ప్రాయంకాని పద్ధతులను కూడా బ్యాంకు అవలంబిస్తుంది.

ప్రభుత్వం లోటు బడ్జెటింగ్ విధానం ద్రవ్య సప్లయి విస్తరణతో పాటు బ్యాంకు డిపాజిట్ల పరిమాణాన్ని పెంచింది. బ్యాంకుల పరపతి సృష్టి సామర్థ్యం చెప్పుకోదగినంతగా పెరిగింది. పంచవర్ష ప్రణాళికలలో అభివృద్ధిపరమైన పెట్టుబడి, ద్రవ్యోల్బణ ప్రభావాన్ని సృష్టించడానికి పెరుగుతూ వచ్చింది. ఈ పరిస్థితులలో పరపతిని నియంత్రించడానికి, ఆ విధంగా ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి అత్యధికమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడిందని రిజర్వు బ్యాంకు భావించింది.

### పరపతి నియంత్రణ పద్ధతులు

భారతీయ రిజర్వు బ్యాంకు వినియోగించిన పరపతి నియంత్రణ పద్ధతులను స్థూలంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. (ఎ) పరిమాణాత్మక పద్ధతులు, (బి) గుణాత్మక పద్ధతులు లేదా ఎంపిక చేసిన పద్ధతులు. పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతుల్లో బ్యాంకు రేటు విధానం, బహిరంగ మార్కెట్ వ్యవహారాలు, నగదు రిజర్వుల మార్పులు ఉంటాయి. గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతుల్లో ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కొన్ని నిర్దిష్ట రంగాలకు పరపతి మంజూరును పరిమితం చేస్తూ భారతీయ రిజర్వు బ్యాంకు జారీచేసిన నిర్దేశాలు కొన్ని ఉన్నాయి.

పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతుల మధ్య కన్పించే తేడాను కింది విధంగా చెప్పవచ్చు. పరిమాణాత్మక పరపతి విధానం మొత్తం బ్యాంకు పరపతి పరిమాణాన్ని ప్రభావితం చేస్తుంది. రెండోది ఆర్థిక వ్యవస్థలోని నిర్దిష్ట రంగాలకు మాత్రమే పరపతి ప్రవాహాన్ని ప్రభావితం చేస్తుంది.

B R A O U

[illegible]

i) బ్యాంకు రేటు విధానం

రిజర్వు బ్యాంకు ఈ చట్టం కింద కొనుగోలుకు అర్హమైన వినిమయ బిల్లులను, ఇతర వాణిజ్య పత్రాలను కొనడానికి రీ డిస్కౌంట్ చేయడానికి సిద్ధపడే ప్రామాణిక రేటు బ్యాంకు రేటు. వినిమయ బిల్లుల కొనుగోలు, బిల్లుల రీ డిస్కౌంట్‌లో ఏర్పడిన మందకొడితనం కారణంగా, బ్యాంకులకు ఇచ్చిన అడ్వాన్సుల మీద రిజర్వు బ్యాంకు విధించే వడ్డీ రేటును బ్యాంకు రేటుగా పరిగణించడం జరిగింది.

1952 వరకు, ఆర్థిక పునరుజ్జీవనం కేంద్ర బ్యాంకుకు అవసరానికి సాంప్రదాయక అయ్యింది కారణంగా ఆ కాలం మొత్తంలో అమల్లో ఉన్న సులభ ద్రవ్య పరిస్థితుల కారణంగా కూడా వాణిజ్య బ్యాంకులు తమ పరపతి అవసరాల కోసం చాలా అరుదుగా రిజర్వు బ్యాంకును కోరేవి. కాబట్టి ఈ కాలంలో బ్యాంకు రేటు [illegible] ప్రభావవంతంగా పనిచేయలేకపోయింది. 1952 నుంచి వాణిజ్య బ్యాంకుల త్వరిత ఆర్థికాభివృద్ధి [illegible] పెరుగుతున్న బ్యాంకు పరపతి డిమాండ్‌ను తీర్చడానికి అదనపు నిధుల కోసం రిజర్వు బ్యాంకును ఆశ్రయించడం ప్రారంభించాయి.

బ్యాంకు రేటు పెరగడం గానీ తరగడం గానీ జరిగితే అది రిజర్వు బ్యాంకు నుంచి వాణిజ్య బ్యాంకులకు లభ్యమయ్యే పరపతి వ్యయాన్ని ప్రభావితం చేస్తుంది. బ్యాంకు రేటులో పెరుగుదల వాణిజ్య బ్యాంకులకు వ్యయభరితమవుతుంది. అప్పు తీసుకొనే వ్యక్తులకు రేట్లను పెంచవలసి వస్తుంది. ఇది అప్పు తీసుకొనే వ్యక్తులను నిరుత్సాహపరుస్తుంది. అంతేకాదు బ్యాంకు పరపతి కుదించుకుపోతుంది. బ్యాంకు రేటును తగ్గిస్తే దీనికి విరుద్ధంగా ఫలితాలుంటాయి. ఈ విధంగా ద్రవ్య మార్కెట్‌లో ఇతర వడ్డీ రేట్లన్నింటికీ బ్యాంకు రేటు మార్గదర్శకం. బ్యాంకు రేటు పయనించే మార్గంలోనే అవి కూడా పయనిస్తాయని గుర్తుంచుకోవాలి.

కొరియన్ యుద్ధం కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణ పరిస్థితిని అదుపులో పెట్టడానికి 1951 నవంబర్‌లో బ్యాంకు రేటును 3 శాతం నుంచి 3.5 శాతానికి మొదటిసారి పెంచడం జరిగింది.

రెండో పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నుంచి రిజర్వు బ్యాంకు ఈ సాధనాన్ని ఎక్కువ తరచుగా ఉపయోగించింది. 1968 దాకా బ్యాంకు రేటును ఐదుసార్లు పెంచింది. (i) 1951 నవంబర్‌లో 3 నుంచి 3.5 శాతానికి, (ii) 1957 మేలో 4 శాతానికి, (iii) 1963 జనవరిలో 4.5 శాతానికి, (iv) 1964 సెప్టెంబర్‌లో 5 శాతానికి, (v) 1965 ఫిబ్రవరిలో 6 శాతానికి పెంచడం జరిగింది. అయితే 1968 మార్చిలో ఆర్థిక వ్యవస్థలోని మాంద్య ధోరణులను అరికట్టడానికి బ్యాంకు రేటును 6 శాతం నుంచి 5 శాతానికి తొలిసారిగా తగ్గించడం జరిగింది. తిరిగి దీన్ని 1971 జనవరిలో 6 శాతానికి పెంచారు.

వివిధ రంగాలలో, ప్రత్యేకించి వ్యవసాయ రంగంలో ఉత్పత్తి నష్టాలు, కొనసాగుతున్న అభివృద్ధిక [illegible] ధరల స్థాయి పెరుగుదలకు కారణాలని రిజర్వు బ్యాంకు భావిస్తోంది. బ్యాంకుల ద్రవ్యత్వంలోని పెరుగుదలతో [illegible] వనరులు సరళించబడతాయి. అప్పు తీసుకొనే వ్యక్తులు బ్యాంకు పరపతిని అభివృద్ధికంగా వినియోగించు కోవడానికి ప్రత్యేకించి నూతన కల్పనలను చేపట్టడానికి ప్రోత్సాహం లభిస్తుంది. పరపతి విస్తరణ ప్రధానంగా ధరలలో ప్రత్యేకించి ముడిపదార్థాల ధరల పెరుగుదలను, చక్కెరలాంటి కొన్ని పరిశ్రమల ఉత్పత్తిలో చెప్పుకోదగిన పెరుగుదలను కలిగిస్తుంది. కేవలం ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావాన్ని కలిగించడానికి భారతీయ రిజర్వు బ్యాంకు తీసుకొనే ద్రవ్యపరమైన చర్యలు మాత్రమే సరిపోవు. బ్యాంకు చర్యలను ప్రభుత్వ విధాన చర్యలు కూడా అనుసరిస్తే తప్ప ఈ పని సాధ్యం కాదు. ప్రభుత్వ విధాన చర్యల అవసరాన్ని గుర్తించిన రిజర్వు బ్యాంకు ప్రభుత్వ వ్యయం మీద అధిక నియంత్రణను ప్రభుత్వానికి సూచించింది. బ్యాంకు రేటు పెరుగుదల వ్యవస్థీకృత మార్కెట్ అంతటిలో వడ్డీరేట్ల స్వరూపాన్ని పెంచుతుందని గ్రహించాల్సి ఉంటుంది. వివిధ కొరతల సందర్భాలలో ఆర్థిక వ్యవస్థలో ఇన్వెంటరీ నిల్వల రూపంలో ఒత్తిడులను ఉత్పన్నం చేస్తున్నట్లు చెప్పొచ్చు. ద్రవ్యేతర వనరుల డిమాండ్‌ను తగ్గించడం దీని ఉద్దేశంగా చెప్పొచ్చు. వడ్డీరేట్ల పెరుగుదల కంటే వేగంగా ధరలు పెరుగుతున్నప్పుడు ఇన్వెంటరీలను చేపట్టే వ్యాపారస్తులకు వ్యయం భారం కాదు. అందువల్ల సాధారణ ధరల స్థాయిని అదుపులో పెట్టడానికి రిజర్వు బ్యాంకు పెంచిన బ్యాంకు రేటు అదే మార్గంలో విజయాన్ని

BRAOU

సాధించ లేకపోవచ్చు. ఉత్పత్తి నష్టాలు ప్రత్యేకించి వ్యవసాయ రంగం విస్తరణ అవరోధాల విషయంలో రిజర్వు బాంకు తీసుకొన్న చర్యలు నిష్ప్రయోజనమైనవి.

ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యల్ని ప్రవేశపెట్టింది. ఈ దృష్ట్యా రిజర్వు బాంకు 23-7-1974 నుంచి అమల్లోకి వచ్చే విధంగా 7 నుంచి 9 శాతానికి, 1981 జూలై 9 నుంచి 10 శాతానికి బాంకు రేటును పెంచింది. ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చిన వర్గాల విషయంలో తప్ప షెడ్యూల్డు బాంకుల అడ్వాన్సుల పైన కనిష్ఠ ఋణ రేటును 11 నుంచి 12.5 శాతానికి పెంచింది. నికర ద్రవ్యత్వ నిష్పత్తి 40 శాతం దగ్గరే ఉండగా రిజర్వు బాంకు నుంచి తీసుకొనే అప్పుల మీద విధించదగిన గరిష్ఠ రేటు 15 నుంచి 18 శాతానికి పెరిగింది. ఇది ఒక విధంగా బాంకు నుంచి అప్పు తీసుకోవడం వ్యయభారంగా తయారైంది.

## భారతదేశంలో బాంకు రేటు విధానం – సమీక్ష

భారతదేశంలో బాంకు రేటు మార్పుల పనితీరుపై భారతీయ బాంకర్ల సంస్థ 33వ సాధారణ సమావేశంలో రిజర్వు బాంకు గవర్నర్ సూచనను ఇక్కడ ఒకసారి గుర్తుచేసుకోవాలి. 'భారతదేశంలో స్వల్పకాలిక నిధుల కదలికకు, బాంకు రేటు సాధనానికి సాపేక్షికంగా స్వల్ప ప్రాధాన్యం ఉంది. దేశీయ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం విషయంలో పంచవర్ష ప్రణాళికల కింద నియమిత పెట్టుబడిలో అధిక భాగాన్ని ప్రభుత్వ రంగమే చేపడుతుందని గ్రహించాలి. బాంకు రేటులో పెరుగుదల ప్రాథమికంగా ప్రణాళికాబద్ధ వ్యూహం ద్వారా ప్రభుత్వ పెట్టుబడిని తగ్గించలేదు. ప్రభుత్వ రంగ పెట్టుబడిలో కంటే ప్రయివేటు రంగంలోని నియమిత పెట్టుబడులను ప్రభావితం చేయలేదు'. భారతీయ పరిస్థితులలో బాంకు రేటు సాధనం ప్రయోజనాన్ని గురించి కూడా ప్రస్తావించారు. బాంకు పరపతిని సరైన స్థాయిలో వినియోగించడంవల్ల ఇన్వెంటరీ సమీకరణ పైనే బాంకు రేటు ప్రభావం చెప్పుకోదగినంతగా ఉంటుందని చెప్పవచ్చు. ఈ రంగంలో బాంకు రేటు సామర్థ్యం భవిష్యత్తులోని ధరల సరళి విషయంలో సాధారణ దృక్పథం భవిష్యదవకాశాలకి ఎక్కువగా లోబడి ఉంటుంది. కేవలం బాంకు రేటు మాత్రమే ఆసక్తికర ఫలితాలను సాధిస్తుందని ఆశించకూడదు. ప్రభుత్వ రంగంలో అధిక పెట్టుబడి ప్రభుత్వానికి ప్రత్యక్ష నిబంధనల అధికారాలు ఎక్కువగా ఉన్న ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థలో బాంకు రేటు మార్పులకు సంబంధించిన సామర్థ్యం, స్వేచ్ఛ ఆర్థిక వ్యవస్థతో ఉన్న పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలో కంటే చాలా తక్కువగా ఉంటుందని స్పష్టమవుతున్నది. భారతీయ పరిస్థితులలో బాంకు రేటు పూర్తిగా అసమంజసమైందని చెప్పడం కాదు. ఇతర మార్కెట్ వడ్డీ రేట్లకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక వడ్డీరేట్లకు మార్గదర్శకంగా బాంకు రేటు ప్రాముఖ్యాన్ని విస్మరించరాదు.

### ii) ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు

కేంద్ర బాంకు తానే ద్రవ్య మార్కెట్‌లో సెక్యూరిటీలను, బిల్లులను బుద్ధి పూర్వకంగా, ప్రత్యక్షంగా కొనడం, అమ్మడం అనే వ్యవహారాలను ఓపెన్ మార్కెట్ వ్యవహారాలని అంటారు. ద్రవ్యోల్బణ సమయంలో, రిజర్వు బాంకు తన అధీనంలో ఉన్న సెక్యూరిటీలను అమ్ముతుంది. వాణిజ్య బాంకుల దగ్గర ఉన్న నగదు రిజర్వులు తగ్గిపోయి, వాటి పరపతి మంజూరు సామర్థ్యం తగ్గిపోతుంది. మాంద్య కాలంలో, రిజర్వు బాంకు సెక్యూరిటీలను కొంటుంది. వాణిజ్య బాంకుల దగ్గర నగదు రిజర్వులు పెరిగి వాటి పరపతి విస్తరణ సామర్థ్యం పెరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సెక్యూరిటీలను కొనడానికి, అమ్మడానికి రిజర్వు బాంకుకు అధికారం ఉంటుంది. కేంద్ర బోర్డుల సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన స్థానిక సంస్థల సెక్యూరిటీలను కూడా కొనే, అమ్మే అధికారం రిజర్వు బాంకుకు ఉంటుంది. బాంకు ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో ఎక్కువగానూ, రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో స్వల్ప పరిమితి మేరకు నిర్వహించడం జరుగుతున్నది. బాంకు దగ్గర సెక్యూరిటీల పరిమాణం చాలినంతగా లేకపోయినా విస్తృత, క్రియాశీల సెక్యూరిటీల మార్కెట్ లేకున్నా ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు విజయవంతం కావు. రెండో ప్రపంచ యుద్ధ కాలం నుంచి బాంకు విభాగంలో సెక్యూరిటీల రకం, పరిమాణం పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వ ఋణంలో విస్తృతమైన పెరుగుదల కారణంగా బాంకు పెద్ద ఎత్తున ఓపెన్ మార్కెట్ వ్యవహారాలను చేపట్ట కలిగింది. పంచవర్ష ప్రణాళికల కింద అభివృద్ధి కార్యక్రమాలకు ధనాన్ని సమకూర్చడం కోసం పెద్ద ఎత్తున ప్రభుత్వ ఋణానికి కూడా ఇది సహాయపడ్డది. భారతీయ ఆర్థిక మార్కెట్లను, బ్రిటన్, అమెరికా దేశాల మార్కెట్లతో తులనాత్మకంగా

BRAOU

[illegible] బాంకు [illegible] [illegible] [illegible] విస్తృతమైనా, [illegible] చెప్పుకోవచ్చు. రిజర్వు బాంకు కూడా ద్రవ్య మార్కెట్ [illegible] [illegible] కార్యకలాపాన్ని వృద్ధిచేసి, తద్వారా ప్రగతికి సహాయపడటం [illegible]. [illegible] [illegible] [illegible] చేసిన ప్రభుత్వ ఋణం, ప్రభుత్వ సెక్యూరిటీల మార్కెట్‌ను [illegible] [illegible].

[illegible] [illegible] ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు ఎప్పుడూ పరపతి విధానానికి పూర్తి [illegible] [illegible] లేదు. ఎంపికచేసిన పరపతి నియంత్రణల వంటి ఇతర ద్రవ్యపర చర్యల ద్వారానే ఎక్కువగా పరపతిని కుదించడం జరిగింది. ఓపెన్ మార్కెట్ వ్యవహారాల లక్ష్యం ఎక్కువగా కింది విషయాలలో స్తంభించి పోయింది. (i) అప్పుతీసుకొనే వ్యవహారాలలో ప్రభుత్వానికి సహాయపడటం, (ii) సెక్యూరిటీల మార్కెట్లో క్రమబద్ధమైన పరిస్థితులను నిర్వహించడం, (iii) పరపతి లభ్యత, వ్యయాలను ప్రభావితం చేయడానికి బదులుగా వాణిజ్య బాంకులు కాలిక ఒత్తిడులను అధిగమించడంలో వాటికి సహాయపడటం. అయితే బాంకు ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు ద్రవ్య విధాన మార్గంలోనే ఉన్నాయని చెప్పుకోవాలి.

రెండో ప్రపంచ యుద్ధానికి ముందు, ఓపెన్ మార్కెట్ వ్యవహారాల పరిధి చాలా తక్కువగా ఉండేది. యుద్ధం తరువాత సంవత్సరాలలో పని ఒత్తిడి కాలాల్లో ఆర్థిక సహాయాన్నందించే కార్యకలాపాలను నిర్వహించడానికి బాంకులకు అదనపు నగదు రిజర్వులను సమకూర్చే విషయంలో రిజర్వు బాంకు ఓపెన్ మార్కెట్ వ్యవహారాలను ఉపయోగించగల్గింది. ప్రత్యేకించి కొరియన్ యుద్ధం తరువాత ద్రవ్యోల్బణ పరిస్థితికి [illegible] [illegible] [illegible] కాలంలో అనుచిత రీతిన పెద్ద తరహా పరపతి విస్తరణను గమనించడం జరిగింది. అందువల్ల 1951 నవంబరులో బాంకు రేటును పెంచడంతో పాటు రిజర్వు బాంకు ఓపెన్ మార్కెట్ విధానంలో మార్పును ప్రకటించింది. ఈ మార్పు దృష్ట్యా ప్రత్యేక పరిస్థితులలో తప్ప షెడ్యూల్డ్ బాంకుల కాలిక అవసరాల నిమిత్తం ప్రభుత్వ సెక్యూరిటీలను కొనడం, సెక్యూరిటీల మీద బాంకు రేటుకు ఋణాలను, అడ్వాన్సులు ఇవ్వడానికి సిద్ధపడటం చేయదు కానీ, బాంకురేటు ప్రకారం ఈ సెక్యూరిటీల ఆధారంగా ఋణాలు, అడ్వాన్సులు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటుంది. 1951 నుంచి బాంకు వ్యవహారాలు పూర్తిగా కొనుగోలు, అమ్మకం నుంచి ప్రత్యేకించినట్లు, ఒక సెక్యూరిటీ అమ్మకం మీద మరొక సెక్యూరిటీ కొనుగోలు చేసినవిగా ఉన్నాయి. ఈ విధంగా ఫలించిన మార్పుకు అంతర్భూతంగా విచక్షణా పూర్వక స్వభావం, తాత్కాలిక స్వభావం కలిగివున్నది. గడచిన సంవత్సరాలతో పోల్చినప్పుడు బాంకు ఓపెన్ మార్కెట్ వ్యవహారాల తరహాలో ఈ విధానం చెప్పుకోదగిన క్రీణతకు కారణమైంది. 1957 మధ్య కాలం నుంచి సెక్యూరిటీల అమ్మకాలకు ప్రాముఖ్యాన్నివ్వడం జరిగింది. 1964-65 నుంచి 1968-69 వరకు ఈ విధానం ఎక్కువగా ప్రకటితమైంది. రూ. 320 కోట్ల వరకు నికర అమ్మకాలు ఈ కాలంలో జరిగినాయి. సెక్యూరిటీల కొనుగోలు, అమ్మకాలను మించి పోవడానికి దారి తీసింది. [illegible] చెప్పాలంటే సాధారణ ద్రవ్య విధానానికి సహాయకంగా రిజర్వు బాంకు ఓపెన్ మార్కెట్ విధానం 1951 నుంచి బాగా విజయవంతమైంది.

### iii) నగదు రిజర్వుల మార్పు

డిపాజిట్ దారుల ప్రయోజనాలకు కేంద్ర బాంకు సంరక్షణకర్త కాబట్టి కనిష్ఠ నగదు రిజర్వులను నిర్వహించవలసిందిగా వాణిజ్య బాంకుల మీద పట్టుబడుతుంది. వాటి ద్రవ్యత్వం, ఆర్థిక స్థోమతలు దెబ్బతినకుండా ప్రయత్నిస్తుంది. రిజర్వు అపేక్షితాలలో మార్పులు కేంద్ర బాంకులో డిపాజిట్లుగా వాణిజ్య బాంకులు ఉంచాల్సిన రిజర్వుల మొత్తాన్ని, పరపతిని మంజూరు చేయడానికి లభించే మొత్తాలను ప్రభావితం చేస్తాయి.

భారతీయ రిజర్వు బాంకు చట్టం కింద వాణిజ్య బాంకులు తమ డిమాండు, టైం లయబిలిటీలలో 3 శాతానికి తక్కువగాకుండా శాసనాత్మక నగదు రిజర్వు మొత్తాన్ని రిజర్వు బాంకు దగ్గర ఉంచాలి. ఈ శాసనాత్మక రిజర్వును 15 శాతం వరకు పెంచడం, అదనపు నగదు రిజర్వును ఉంచమని అడిగే అధికారం రిజర్వు బాంకుకు ఎల్లప్పుడూ ఉంటుంది.

BRAOU

రిజర్వు బ్యాంకు, శాసనాత్మక నగదు రిజర్వును మార్చే అధికారాన్ని 1973వ సంవత్సరంలో రెండు దశలలో వినియోగించింది. 1973 జూన్‌లో 3 నుంచి 5 శాతానికి, 1973 సెప్టెంబర్‌లో 5 నుంచి 7 శాతానికి ఈ రిజర్వును పెంచింది. సమిష్టి సప్లయ్, డిమాండ్ల మధ్య ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న అసమతౌల్యాన్ని, అప్పు తీసుకొనే శక్తులు బ్యాంకు పరపతిని అత్యధికంగా వాడడానికి దారితీసే బ్యాంకుల ద్రవ్యత్వంలో విపరీతమైన పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని పరపతి అదుపు సాధనంగా ఈ చర్యలను ప్రవేశపెట్టడం జరిగింది. శాసనాత్మక నగదు రిజర్వు డిపాజిటులో పెరిగే ప్రతి శాతం పాయింట్‌కు రూ. 100 కోట్ల మొత్తం రిజర్వు బ్యాంకు దగ్గర నిలిచిపోయి పరపతి సృష్టికి లభ్యం కాదని అంచనా వేయడం జరిగింది. 1973లో రిజర్వు డిపాజిట్‌లో పెరిగిన నాలుగు శాతం బిందువు (పాయింట్)లో రూ. 430 కోట్ల రూపాయలను పరపతి మంజూరు ప్రయోజనం నుంచి నిరోధించడం జరిగింది.

1974లో రిజర్వు బ్యాంకు శాసనాత్మక నగదు రిజర్వు నిష్పత్తిని మూడు సార్లు తగ్గించింది. జూన్ 28న 7 నుంచి 5 శాతానికి, డిసెంబర్ 14న 4.5 శాతానికి, డిసెంబర్ 28న 4 శాతానికి తగ్గించింది. పని ఒత్తిడి కాలంలో ఆవశ్యక అవసరాలను తీర్చడంలో బ్యాంకులకు సామర్థ్యాన్ని కల్పించడానికి, డిపాజిట్ల పెరుగుదల ధోరణులను, అంచనా వేసిన మొత్తం పరపతి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వు నిష్పత్తిని తగ్గించవలసిన అవసరం ఏర్పడింది. తిరిగి 1976లో పెరుగుతున్న ధరలను అదుపులో పెట్టడానికి, వాణిజ్య బ్యాంకుల పరపతి విస్తరణను క్రమబద్ధం చేయడానికి 4, సెప్టెంబర్ నుంచి 5 శాతానికి, 13, నవంబర్ నుండి 6 శాతానికి శాసనాత్మక రిజర్వును పెంచడం జరిగింది. దీన్ని దశల వారీగా 1981లో 7.75 శాతానికి పెంచడం జరిగింది. తిరిగి 1982 జూన్ 11, నుంచి 7 శాతానికి తగ్గించడం జరిగింది.

అదనపు నగదు రిజర్వులను విధించే అధికారాన్ని రిజర్వు బ్యాంకు 1960లో మొట్ట మొదట వినియోగించింది. తర్వాత జనవరి 14 నుండి ప్రతి బ్యాంకు తన అదనపు డిపాజిట్లలో 10 శాతానికి సమానమైన అదనపు శాసనాత్మక రిజర్వును ఉంచాలని బ్యాంకులను 1977లో నిర్దేశించినప్పుడు మాత్రమే ఈ అధికారాన్ని ఉపయోగించడం కన్పిస్తుంది. ఆ తర్వాత బ్యాంకులు రిజర్వు బ్యాంకు దగ్గర రూపాయలలో డిపాజిటు చేయవలసి వచ్చింది. 1978 జూన్ 1 తరువాత నాన్-రెసిడెంట్ (విదేశీ) రూపాయ ఖాతాలు, విదేశీ కరెన్సీ (నాన్-రెసిడెంట్) ఖాతాల పథకం కింద అవి నికర సమిష్టి మొత్తంలో 50 శాతాన్ని పొందాయి. విదేశాల నుంచి దేశంలోకి ప్రవహించే వనరులకు సంబంధించిన ద్రవ్య సప్లయి పైన ప్రభావాన్ని తటస్థ పరచడానికి ఈ ప్రోత్సాహానివ్వడం జరిగింది. దీన్ని 1979 జూన్‌లో వెనక్కి తీసుకోవడం జరిగింది. డిపాజిట్ల మీద చెల్లించిన వడ్డీ రేట్లను 1978 జూన్ 1, నుంచి 6.5 శాతానికి పెంచడం జరిగింది.

శాసనాత్మక రిజర్వుతో పాటు వాణిజ్య బ్యాంకులు తమ డిమాండు, టైం లయబిలిటీలలో 25 శాతానికి తక్కువగాని మొత్తాలలో ద్రవ్యత్వపు ఆస్తులను రిజర్వు బ్యాంకు దగ్గర ఉంచాలని రిజర్వు బ్యాంకు కోరవచ్చు. ఒక వైపు పరపతి మంజూరుకు బ్యాంకుల సామర్థ్యాన్ని పరిమితం చేయడానికి, మరొక వైపు బ్యాంకుల ద్రవ్యత్వపు స్థితిని మెరుగుపరచడానికి ఈ చర్య ఉద్దేశించబడింది. పరపతి నియంత్రణ సాధనంగా ఈ కనిష్ఠ ద్రవ్యత్వపు నిష్పత్తిని వరసగా దశల వారీగా పెంచడం జరిగింది. 1970లో 25 శాతం ఉండేది. 1972 నవంబరులో 30 శాతానికి, డిసెంబర్ 1973 నుంచి 32 శాతానికి దీన్ని పెంచడం జరిగింది. మళ్లీ 33 శాతానికి, తరువాత 1978లో డిసెంబర్ 1, నుంచి 34 శాతానికి పెంచడం జరిగింది. ద్రవ్యత్వపు నిష్పత్తిలో పెరుగుదల కారణంగా బ్యాంకుల పరపతి విస్తరణ సామర్థ్యం చాలా వరకు తగ్గిపోయింది.

### 25.3.2 గుణాత్మక లేదా ఎంపిక చేసిన పరపతి నియంత్రణ పద్ధతులు

పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులతో పాటు, మున్నితం, సప్లయ్ కొరతగా ఉండే కొన్ని వస్తువుల విషయంలో రిజర్వు బ్యాంకు ఎంపికచేసిన పరపతి నియంత్రణలను నిర్వహిస్తూ ఉన్నది. కావున వస్తువులను దాచి ఉంచడానికి బ్యాంకు ఆర్థిక సహాయాన్ని ఉపయోగించడాన్ని నిరుత్సాహపరచడానికి, ఆ వస్తువుల ధరలలో పెరుగుదలను అరికట్టడానికి ఈ చర్యలను అమల్లోకి తేవడం జరిగింది. రెండో పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నుంచి ధరల ధోరణుల్లో విభిన్న ధోరణులు కన్పిస్తాయి. ధరలలో పెరుగుదలకు, ఉత్పత్తి, సప్లయిలలో తరుగుదల వినియోగ విధానంలో మార్పుల కారణంగా డిమాండ్‌లో ఏర్పడిన పెరుగుదల, ద్రవ్య

BRAOU

సప్లయ్‌లో పెరుగుదల, వ్యవసాయదారులు, మధ్యవర్తులు చేసిన స్టాకుల దాచివేత వంటి ఎన్నో అంశాలకు ఆరోపణలు కన్పిస్తాయి. ప్రభుత్వ ద్రవ్య సప్లయ్, బాంకు పరపతి 1966 నుంచి ఊర్ధ్వగమనాన్ని ప్రదర్శిస్తున్నాయి. ధరలపైన త్వరితగతిన క్షీణిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రిజర్వు బాంకు ఎంపికచేసిన పరపతి నియంత్రణ చర్యలను ప్రయోగించడం ప్రారంభించింది. ప్రణాళికా సంఘం "ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థలో కేంద్ర బాంకింగ్, బాంకు పరపతి ప్రవాహానికి కొంత మేరకు వ్యతిరేక క్రమబద్ధతకు మొత్తం పరపతి సప్లయ్‌కి సంబంధించిన నిబంధనకు మాత్రమే పరిమితమై ఉంటుంది. ఇది ప్రత్యక్షమైన, క్రియాశీల పాత్రను చేపట్టాల్సి ఉంటుంది. మొదటిది, దేశం మొత్తం మీద పెట్టుబడి పెట్టే అభివృద్ధి పరమైన కార్యకలాపాలకు అవసరమైన యంత్రాంగాన్ని సృష్టించడం, సృష్టించడానికి సహాయపడడం. రెండోది లభ్యమవుతున్న విత్తాన్ని ఉద్దేశించిన మార్గాలలో ప్రవహించడాన్ని రుజూవు పరచుకోవడం" అని గమనించింది.

కింద పొందుపరచిన రిజర్వు బాంకు ఆదేశాలు కొన్నింటికి లేదా అన్నింటికి వర్తించవచ్చు.

i) అడ్వాన్సులు ఇచ్చినా, ఇవ్వకపోయినా ప్రయోజనాలు.

ii) రక్షణగల అడ్వాన్సుల విషయంలో నిర్వహించాల్సిన మార్జిన్‌లు.

iii) ఏదైనా కంపెనీకి, సంస్థకు, వ్యక్తికి ఇచ్చిన అడ్వాన్సుల గరిష్ఠ మొత్తం.

iv) ఏదైనా ఒక కంపెనీ, సంస్థ మొదలైన వాటి తరఫున బాంకింగ్ కంపెనీ గ్యారంటీల గరిష్ఠ మొత్తం.

v) అడ్వాన్సులు, ఇతర ఆర్థిక వసతుల వడ్డీరేటు నియమ నిబంధనలు.

ఆహార ధాన్యాలు, వనస్పతి, పత్తి, నూలు, పంచదార, నూనెగింజలు వంటి అత్యవసర వస్తువుల విషయంలో ఎంపికచేసిన పరపతి నియంత్రణలు ప్రస్తుతం అమల్లో ఉంది. ఎంపిక చేసిన పరపతి నియంత్రణల కార్యచట్రంలో కింది విషయాలుంటాయి. (i) నిర్దిష్ట సెక్యూరిటీల మీద అప్పు ఇచ్చే కనిష్ఠ మార్జిన్లను నిర్ణయించడం, (ii) కొన్ని రకాల అడ్వాన్సుల మీద విచక్షణాత్మక వడ్డీరేట్లను స్పష్టంగా నిర్ణయించడం, (iii) కొన్ని ప్రయోజనాల నిమిత్తం పరపతి మొత్తం మీద గరిష్ఠ పరిమితులను నిర్ణయించడం. ఈ మెళకువలన్నింటినీ మన దేశంలో అవలంబించడం జరుగుతుంది.

ఎంపికచేసిన నియంత్రణ చర్యలను 1956 నవంబర్ 17న మొదటి సారిగా ప్రవేశపెట్టారు. బియ్యం, వడ్లు వంటి వాటిమీద ఇచ్చే ఋణాల సందర్భంలో అమల్లో ఉన్న మార్జిన్లను ఆ వస్తువుల విషయంలో 10 శాతానికి తక్కువ కాకుండా పెంచడం కోసం షెడ్యూల్డు బాంకులకు రిజర్వు బాంకు నిర్దేశించడం ద్వారా ప్రవేశపెట్టారు. తరువాత అన్ని రకాల ఆహార ధాన్యాలు, పప్పులు, పంచదార, పత్తి 'ఈ చర్యల పరిధిలోకి రాగలిగాయి. 1963 మార్చిలో స్టాక్ ఎక్స్చేంజీల విజృంభణకు విరుగుడు దృష్టితో ఈక్విటీ వాటాలమీది అడ్వాన్సుల విషయములో 50 శాతం కనిష్ఠ మార్జిన్‌ను నిర్ణయించడం జరిగింది. ఎవరైనా అప్పుతీసుకొనే వ్యక్తికి బాంకులు అప్పులిచ్చే గరిష్ఠ మొత్తాల మీద పరిమితులను నిర్ణయించడం జరిగింది. 1965 నవంబర్‌లో రిజర్వు బాంకు పరపతి ఆథరైజేషన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద బాంకులు ఏదైనా ఒకే ఒక పార్టీకి కోటి రూపాయలు అంతకంటే ఎక్కువ మొత్తాన్ని అడ్వాన్సుగా మంజూరు చేసే ముందు రిజర్వు బాంకు అధికారపత్రాన్ని పొందాల్సి ఉంటుంది.

1970 జనవరి నుంచి జాతీయ బాంకులు రిజర్వు బాంకు పూర్వామోదాన్ని పొందాల్సిన అంశాల్ని కొన్నిటిని ఈ క్రింద ఇవ్వడం జరిగింది.

1. జాయింట్ స్టాక్ కంపెనీ వాటాలను, డిబెంచర్లను కొనడం, పెట్టుబడి రూ. 1 లక్ష కంటే ఎక్కువైనప్పుడు వాటి జారీకి చందాపూచీకోసం.

2. రూ. 10 లక్షలకంటే ఎక్కువైన ఋణాల విషయంలో వడ్డీరేట్లను, మార్జిన్లను తగ్గించడం.

3. విలంబిత చెల్లింపు గ్యారంటీలను మంజూరు చేయడం.

BRAOU

4. ఏదైనా ఒకే ఒక పార్టీకి రూ. 25 లక్షలకంటే ఎక్కువగా ఏ రూపంలో అయినా ఆర్థిక వసతి మంజూరు చేయడం వంటివి. అవసరమైన సందర్భాలలో పూర్వామోదాన్ని రిజర్వు బ్యాంకు నుంచి పొందాలి.

ఎంపిక చేసిన పరపతి నియంత్రణ చర్యల 'నమ్యత' (Flexibility) ఒక విలక్షణమైన లక్షణం. అత్యవసర వస్తువుల డిమాండు, సప్లయిలకనుగుణంగా ఈ నియంత్రణలను తరచూ సవరించవచ్చు, మార్చవచ్చు, ఉపసంహరించుకోనూవచ్చు. ఎంపిక చేసిన నియంత్రణ పద్ధతిని, దాని క్రమ పరిణామంలో వివిధ దశలలో నిర్దిష్టం చేయడం, సంస్కరించడం జరిగింది. ప్రారంభంలో నిర్దేశాల సంబంధం, మార్జిన్ అవసరాల నిర్ణయం, మార్పులకు మాత్రమే ఉండేది. 1957 జూన్‌లో సమిష్టి అడ్వాన్సుల స్థాయి నిబంధన ఉపయోగంలోకి వచ్చినప్పుడు ఎంపిక చేసిన నియంత్రణ క్రమ పరిణామంలో ఒక మలుపు తిరిగింది.

సంబంధిత వస్తువుల మీద అడ్వాన్సుల స్థాయిని పరిమితుల మేర ఉంచడంలో, సహేతుబద్ధమైన ఉపాంత పెరుగుదలకు అనుమతించడంలో ఎంపిక చేసిన పరపతి నియంత్రణ నిర్దేశాల ప్రభావం ఉంటుంది. ఎంపిక చేసిన పరపతి నియంత్రణల పరిధిలోకి వచ్చిన వస్తువుల మీద వాణిజ్య బ్యాంకుల అడ్వాన్సులు పతనమైనాయి. 1970లో మొత్తం బ్యాంకు పరపతి దామాషాగా ఈ అడ్వాన్సులు శాతం 11. 1973లో ఇది దాదాపు 6 నుంచి 7 శాతానికి పడిపోయింది. 1971 కాలంలో ఎంపికచేసిన పరపతి నియంత్రణలను ప్రధానంగా ఆర్థిక వ్యవస్థ మీద ప్రతి ద్రవ్యోల్బణ ప్రభావం కలిగే పద్ధతిలో నిర్వహించడం జరిగింది. ఇదే విధానాన్ని 1972లో కూడా కొనసాగించడం జరిగింది. 1972-73లో, ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యోల్బణం ఒత్తిడులను తగ్గించే దృష్టితో, అనుచితమైన పరపతి నియంత్రణల పరిధిలోకి వచ్చే వస్తువులకిచ్చే అడ్వాన్సులపై కనీసపు వడ్డీ రేటును 1974-75 కాలంలో 15 శాతానికి పెంచడం జరిగింది. దాని తరువాత సంవత్సరంలో, వివిధ వస్తువుల అడ్వాన్సుల విషయంలో కనిష్ఠ మార్జిను అవసరాలను తగ్గించడం జరిగింది. 1977లో ప్రత్యేకంగా, పంచదార, జౌళి పరిశ్రమలకు సహాయ పడడానికి పరపతి విధానాన్ని సరళంచేయడం జరిగింది. ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ద్రవ్యోల్బణ ఒత్తిడులు కొనసాగుతున్నందున 1980 వరకు హెచ్చరిక, అవరోధాల విధానం ఉంటూ వచ్చింది. 1981లో పరపతి అదుపును మరింతగా విధించడం జరిగింది. ఆహారేతర పరపతిపైన అంక్షలు ఉంచడం జరిగింది. అయితే 1982లో ఆర్థిక వ్యవస్థ ప్రధాన రంగాలకూ, ఎగుమతులకు కూడా పరపతిని లభ్యమయ్యేటట్టు చేయడం జరిగింది.

ఈ నియంత్రణల సార్థక అనువర్తింపు ధరల పరిస్థితి మీద అన్ని వేళలా అనుకూలమైన ప్రభావాన్ని కలిగించవు. దీనికి స్పష్టమైన కారణమేమంటే, కాలిక వస్తువుల వర్తకంలో ఉపయోగించిన మొత్తం ధనంలో బ్యాంకులందించిన విత్తం అల్పమైన భాగం మాత్రమే కావడం. ఈ సందర్భంలో రిజర్వు బ్యాంకునే ఉదహరించవచ్చు. 'ఎంపిక చేసిన పరపతి నియంత్రణల సామర్థ్యాన్ని ధరల మీద వాటి అనుకూల ప్రభావం రూపంలో ప్రధానంగా అంచనా వేయకూడదు. ఎందుకంటే సంబంధిత వస్తువుల లభ్యత, సప్లయి, డిమాండుల మీద ధరలు ప్రధానంగా ఆధారపడి ఉంటాయి. పరిమిత పరిధిలోనే ఈ నియంత్రణల విజయాన్ని నిర్ణయించాల్సి ఉంటుంది. అయితే వాటి నిర్వహణ కోసం బహుశా ధరల స్థితి కొంతవరకు క్షీణించి ఉండవచ్చు.'

## నైతికోద్బోధం

ఈ రకపు పరపతి నియంత్రణ పద్ధతులతో పాటు రిజర్వు బ్యాంకు, బ్యాంకుల మీద నైతికోద్బోధాన్ని కూడా అమలు చేస్తున్నది. సమావేశాలను జరపడం, సర్క్యులర్ లేఖల ద్వారా ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని అనుసరించడానికి వీలుగా అందించడం జరుగుతోంది. మందకొడి కాలాలలో బ్యాంకులకు లేఖలు పంపడం పరిపాటి. గవర్నర్ సూచించే తగ్గింపులు ప్రధానంగా కాలిక వస్తువులకు సంబంధించినవే అయి ఉంటాయి. బ్యాంకింగ్ వ్యాపారం కొన్ని సంస్థలతోనే ప్రగతిశీలకంగా కేంద్రీకృతం కావడంవల్ల ఈ విషయంలో రిజర్వు బ్యాంకు పని ఇటీవలి సంవత్సరాలలో సులభతరమైంది. ప్రభుత్వ రంగంలోని పురోగామి బ్యాంకులు ఈ చర్యను ఎక్కువ సార్థకంగా పాటించినాయనేది వాస్తవం.

---

**అవగాహన ప్రశ్న – 2:**

---

రిజర్వు బ్యాంకు ఉపయోగించే పరపతి నియంత్రణ పద్ధతులను తెల్పండి.

BRAOU

.......................................................................................................................................................

.......................................................................................................................................................

.......................................................................................................................................................

.......................................................................................................................................................

## 25.4 భారతీయ రిజర్వు బ్యాంకు ద్రవ్య విధాన మూల్యాంకనం

రిజర్వు బ్యాంకు ఉపయోగిస్తున్న వివిధ పద్ధతుల వివరణాత్మకమైన చర్చవల్ల ఈ బ్యాంకు ద్రవ్య విధానం కొత్తబలాన్ని, గతిశీలతను సాధించిందని తెలుసుకోవచ్చు. 1970-71 నుంచి ద్రవ్యోల్బణ ఒత్తిడిని అదుపులో పెట్టడమే ద్రవ్య విధానానికి సంబంధించిన ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంలో కింద పరిశీలనలను పేర్కొనవచ్చు.

i) ఆర్థిక వ్యవస్థ విస్తరణ, అభివృద్ధిలో ద్రవ్య విధానానికి అధిక ప్రాముఖ్యాన్ని ఇవ్వలేదు. భారతదేశం లాంటి దేశంలో స్వయంధారకవృద్ధి దశను సాధించడానికి ఆర్థిక వ్యవస్థను ప్రేరేపించడం కోసం ప్రభుత్వం ప్రధాన బాధ్యతను చేపట్టవలసి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ బ్యాంకు విత్తం మీద ఆధారపడిన మేరకు, చాలినన్ని నిధులు లేకపోవడం కారణంగా ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా రిజర్వు బ్యాంకు కట్టుదిట్టం చేయాలి. సరైన ప్రభుత్వ కోశ, ఆర్థిక విధానాలను ప్రభుత్వం అవలంబించకుండా ఉన్నట్లయితే ద్రవ్య విధానానికి ఎక్కువ ఉపయోగం ఉండదనీ తెలుసుకోవలసి ఉంటుంది.

ii) రిజర్వు బ్యాంకు వివిధ సాధనాలు, అధికారాలు, ద్రవ్యోల్బణం ఒత్తిడిని అరికట్టడంలో బ్యాంకు విత్తం ఫలితంగా ఏర్పడిన ఫలితం మేరకే విజయవంతమవుతాయి. ప్రభుత్వ లోటుదారీ ఆర్థిక విధానం ద్వారాగానీ, వస్తువుల కొరత కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణం పట్ల ఈ చర్యలు సార్థకంగా పనిచేయవు.

iii) దాచివేత, స్పెక్యులేషన్ ప్రయోజనాలకు నల్లధనాన్ని వాడడం వల్ల రిజర్వు బ్యాంకు ద్రవ్య విధానం ఫల్రపదం కాదు.

'విజయవంతమైన పరపతి నిబంధన సాధనాల లభ్యత మాత్రమే సమస్య కాదు. వినియోగించిన అవరోధం, అనుమతించిన సడలింపుకు సంబంధించిన సమయం, శ్రేణికి చెందిన నిర్ణయం కూడా' వివిధ పరపతి చర్యలను సరైన సమయంలో తీసుకొన్నట్లయితే అవి సత్ఫలితాలను సాధించి ఉండేవని చెప్పుకోవచ్చు.

## 25.6 సారాంశం

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతిని నియంత్రించడానికి ఆ దేశ కేంద్ర బ్యాంకు కొన్ని చర్యలను తీసుకొంటుంది. దీని కోసం కేంద్ర బ్యాంకు ఉపయోగించే విధానాన్ని ద్రవ్య విధానం అంటారు. ద్రవ్య విధానానికి కొన్ని లక్ష్యాలుంటాయి. అవి: స్థిర మారకపు రేట్లను నిర్వహించడం, ధరల స్థాయిని స్థిరంగా ఉంచడం, సంపూర్ణోద్యోగితను సాధించడం, ఆర్థికాభివృద్ధికి సహాయపడడం, మొదలైనవి. భారతీయ రిజర్వు బ్యాంకు ప్రారంభంలో సులభ ద్రవ్య విధానాన్ని ప్రవేశపెట్టింది. 1951వ సంవత్సరం నుండి ఆర్థిక వృద్ధికి చాలినంత ఆర్థిక సహాయాన్నందిస్తూ, ధరల స్థిరత్వాన్ని చేకూర్చే విధానాన్ని పాటించడం జరిగింది. ప్రస్తుతమున్న ద్రవ్యోల్బణ పరిస్థితులలో రిజర్వు బ్యాంకు పరపతి నియంత్రణ చర్యలను తీసుకొంటుంది. ఈ చర్యలను పరిమాణాత్మక చర్యలు, గుణాత్మక చర్యలు అని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. పరిమాణాత్మక పద్ధతులలో బ్యాంకు రేటు విధానం, ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు, నగదు రిజర్వుల మార్పులు చేరి ఉంటాయి. రిజర్వు బ్యాంకు, బ్యాంకు రేటును మారుస్తూ, ఓపెన్ మార్కెట్ వ్యవహారాలలో పాల్గొంటూ, నగదు రిజర్వులను మారుస్తూ పరపతి నియంత్రణ చేస్తుంది. వీటినే కాకుండా రిజర్వు బ్యాంకు కొన్ని ఎంపిక చేసిన/ గుణాత్మక పద్ధతులను కూడా ఉపయోగిస్తుంది. అవి: నిర్దిష్ట సెక్యూరిటీల మీద అప్పు ఇచ్చే కనిష్ఠ మార్జిన్లను నిర్ణయించడం, కొన్ని రకాల అడ్వాన్సుల మీద విచక్షణాత్మక వడ్డీ రేట్లను స్పష్టంగా నిర్ణయించడం, కొన్ని ప్రయోజనాల నిమిత్తం పరపతి మొత్తం మీద గరిష్ఠ పరిమితులను నిర్ణయించడం, నైతికోద్బోధం, మొదలైనవి. ఈ విధంగా కేంద్ర బ్యాంకు ద్రవ్యోల్బణ పరిస్థితిని నియంత్రించడానికి అనేక పద్ధతులను ఉపయోగిస్తుంది.

## 25.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. i) స్థిర మారకపు రేట్లను నిర్వహించడం
   ii) ధరల స్థాయిని స్థిరీకరించడం
   iii) సంపూర్ణోద్యోగితను నిర్వహించడం
   iv) చెల్లింపుల శేష సమతౌల్యాన్ని నిర్వహించడం
   v) ఆర్థికాభివృద్ధికి దోహదపడడం.

2. రిజర్వు బ్యాంకు ద్రవ్యోల్బణ పరిస్థితులను నియంత్రించడానికి వివిధ పరపతి నియంత్రణ పద్ధతులను ఉపయోగిస్తుంది.
   అవి:
   i) పరిమాణాత్మక పద్ధతులు
      ఎ) బ్యాంకు రేటు విధానం
      బి) ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు
      సి) నగదు రిజర్వుల మార్పు
   ii) గుణాత్మక పద్ధతులు
      ఎ) మార్జిన్ అవసరాలు
      బి) గరిష్ఠ పరిమితులు
      సి) విచక్షణాత్మక వడ్డీరేట్లు
      డి) నైతికోద్బోధం.

## 25.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. ద్రవ్య విధానమంటే ఏమిటి? లక్ష్యాలను వివరించండి?
2. భారత దేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో ద్రవ్య విధాన లక్ష్యాలు ఎలా ఉండాలి?
3. రిజర్వు బ్యాంకు అనుసరించే ద్రవ్య విధానాన్ని చర్చించండి?
4. రిజర్వు బ్యాంకు వినియోగించిన ద్రవ్య విధాన సాధనాలేమిటి? లక్ష్య సాధనలో అవి ఎంత వరకు విజయవంతం అయ్యాయి?
5. భారతదేశంలో ద్రవ్య సాధనంగా బ్యాంకు రేటు విధానాన్ని విశ్లేషించండి.
6. రిజర్వు బ్యాంకు ద్రవ్య విధానాన్ని విమర్శనాత్మకంగా చర్చించండి. ఈ విధానం సమర్థవంతంగా పనిచేయక పోవడానికి కారణాలను పేర్కొనండి.

### బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:

1. ద్రవ్య విధాన లక్ష్యాలను వివరించండి.
2. పరిమాణాత్మక, ఎంపిక చేసిన పరపతి నియంత్రణల మధ్య తేడాలను వివరించండి.
3. పరపతి నియంత్రణ సాధనంగా 'నైతికోద్బోధాన్ని' వివరించండి.
4. వీటిని గురించి రాయండి:
   i) తటస్థ ద్రవ్యం;
   ii) శాసనాత్మక రిజర్వు నిష్పత్తి.

BRAOU

## 25.8 సిఫారసు చేసిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. తెలుగు అకాడమి | : | కరెన్సీ, బ్యాంకింగ్, అంతర్జాతీయ వర్తకం |
| 2. Joshi N.C | : | Indian Banking |
| 3. Rseesrve Bank of India | : | Functions and Working |
| 4. Sundaram K.P.M. & Varshney P.N. | : | Banking: Theory, Law and Practice. |

## 25.9 పదకోశం

| | | |
|---|---|---|
| అనుషంగిక సెక్యూరిటీలు | : | ఋణాలను ఇచ్చేటప్పుడు ఖాతాదారుల నుండి బ్యాంకు తీసుకొనే సెక్యూరిటీలు |
| సంపూర్ణ ఉద్యోగిత | : | పనిచేయాలనుకొనే లేదా చేయగలిగే ప్రతి వారికి ఉద్యోగాన్ని లేదా వృత్తిని కల్పించే స్థితి. సంపూర్ణ ఉద్యోగిత స్థాయి ఆర్థిక వ్యవస్థలోని వనరులన్నీ ఉపయుక్తమవుతున్నట్లు సూచిస్తుంది. |
| స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం | : | వాణిజ్య పరిశ్రమలో ప్రభుత్వ జోక్యం అల్పంగా ఉండాలనే సిద్ధాంతం. |
| తటస్థ ద్రవ్యం | : | ఆర్థిక వ్యవస్థను ఆటంకపరిచే ఎలాంటి అస్థిరమైన విధులను నిర్వర్తించకుండా ఉండి; కేవలం వినిమయ మాధ్యమంగా, విలువ ప్రమాణంగా పనిచేసే ద్రవ్యం. |
| శ్వేతపత్రం | : | ప్రస్తుత ఆర్థిక లేదా సాంఘిక సమస్యలకు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన అధికారిక నివేదిక సాధారణంగా ఇలాంటి శాసనాలను చేయడానికి ఆధారంగా ఉంటుంది. |

BRAOU

# విభాగం – సి:
# బాంకింగ్ (ఆచరణ)

BRAOU

# ఖండం – VII: బ్యాంకరు – ఖాతాదారు

## భాగం – 26: బ్యాంకరు – ఖాతాదారు మధ్య సంబంధం

విషయక్రమం


26.0 ఉద్దేశాలు

26.1 పరిచయం

26.2 బ్యాంకరు - అర్థం, నిర్వచనం

26.3 ఖాతాదారు - అర్థం, నిర్వచనం

26.4 బ్యాంకరు - ఖాతాదారు మధ్య సంబంధం

- 26.4.1 ఋణదాత, ఋణగ్రస్తునిగా సంబంధం
- 26.4.2 ట్రస్టీగా బ్యాంకరు
- 26.4.3 ఏజెంట్‌గా బ్యాంకరు
- 26.4.4 కుదవ పెట్టుకొనే వ్యక్తిగా బ్యాంకరు
- 26.4.5 బెయిలీగా బ్యాంకరు

26.5 సారాంశం

26.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

26.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

26.8 [illegible]తము చేసిన పుస్తకాలు

26.9 పదకోశం


### 26.9 ఉద్దేశాలు

వివిధ సందర్భాలలో బ్యాంకరు - ఖాతాదారు మధ్య ఉండే సంబంధ స్వభావాన్ని, ఆ సంబంధాలకు సంబంధించిన శాసనాత్మక, శాసనేతర అంశాలను, ఆచార వ్యవహారాలను వివరించడమే ఈ భాగం ఉద్దేశాలు.

ఈ భాగాన్ని చదివిన తర్వాత, మీరు:

- 'బ్యాంకరు' అనే పదం అర్థాన్ని వివరించి, నిర్వచించగలగాలి;
- 'ఖాతాదారు' అనే పదం అర్థాన్ని వివరించి, నిర్వచించగలగాలి;
- ఋణగ్రస్తుడు-ఋణదాత సంబంధాన్ని వర్ణించగలగాలి;
- ఏజెంటు, ట్రస్టీ, కుదవపెట్టుకొనే వ్యక్తిగా, బెయిలీగా బ్యాంకరు సంబంధాన్ని చర్చించగలగాలి.

### 26.1 పరిచయం

బ్యాంకరు, ఖాతాదారు మధ్య గల సంబంధానికి ఎంతో ఆచరణ ప్రాముఖ్యముంది. బ్యాంకరుకూ, ఖాతాదారుకి మధ్య ఏర్పడ్డ కాంట్రాక్టు ఫలితంగా, ఇరు పక్షాలా ఉత్పన్నమయ్యే బాధ్యతల వల్లా ఆ సంబంధం తలెత్తుతుంది. ఎక్కువ వ్యవహారాల వెనుక అప్పు అనే కాంట్రాక్టు అదృశ్యంగా ఉంటుంది. బ్యాంకరుకూ, ఖాతాదారుకూ మధ్యగల సంబంధానికి స్వాయాత్మక ప్రాతిపదిక అనేక రకాలుగా ఉంటుంది. వివిధ శాసనాత్మక అపేక్షితాలు, రక్షణలు ఈ సంబంధంపైనే ప్రత్యక్షంగా ఆధారపడి ఉంటాయి.

ఈ భాగం మొదట 'బాంకరు, ఖాతాదారు' అనే పదాలను వివరించి, తర్వాత ఈ రెండింటి మధ్య సంబంధాన్ని పరిశీలిస్తుంది.

## 26.2 బాంకరు – అర్థం, నిర్వచనం

బాంకరును గురించి అర్థశాస్త్రజ్ఞులు ఎన్నో నిర్వచనాలను ఇచ్చారు. అయితే వాటిల్లో చాలాకొద్ది మాత్రమే సంతృప్తికరమైన నిర్వచనాన్ని ఇస్తున్నాయి. హేసిహార్ట్ ప్రకారం, "బాంకరు ఒక వ్యక్తి; బాంకు ఒక సంస్థ. డబ్బు స్వీకరించడం, ఖాతాదార్ల కోసం డ్రాఫ్టులు సేకరించడం, బాంకరు, బాంకు చేసే పనులు. ఖాతాదార్ల ఖాతాల్లో సొమ్ము ఉన్న మేరకు బాంకరు గానీ, బాంకుగానీ చెక్కులపై సొమ్ము చెల్లించాలి". ఒక వ్యక్తిని బాంకరుగాగానీ, ఒక సంస్థను బాంకుగాగానీ గుర్తించడానికి పైన ఇచ్చిన నిర్వచనానికి కింది అపేక్షితాలు అవసరమవుతాయి.

ఎ) డబ్బును కరెంట్ ఖాతామీద స్వీకరించడం; ఖాతాదార్లకోసం చెక్కుల్ని, డ్రాఫ్టుల్ని సేకరించడం.
బి) ఖాతాదార్లు ఇచ్చిన చెక్కులపై సొమ్ము చెల్లించడం.
సి) ఆ వ్యక్తి లేదా సంస్థ ప్రధాన వ్యాపారం బాంకింగ్ వ్యాపారమై ఉండాలి.

సర్ జాన్ పేజెట్ అభిప్రాయం ప్రకారం (i) డిపాజిట్లు స్వీకరించని, (ii) కరెంట్ ఖాతాలు తెరవని, (iii) చెక్కులు జారీచేయని, చెక్కులపై సొమ్ము చెల్లించని, (iv) ఖాతాదార్ల కోసం చెక్కులపై సొమ్ము వసూలు చేయని వ్యక్తి బాంకరు కాలేడు.

ద్రవ్యంతో, పరపతితో వ్యవహరించే వ్యక్తి బాంకరని సామాన్యులుగా చెప్పడం సంతృప్తికరమైన బాంకరు నిర్వచనం కాదు. ఎందుకంటే బాంకులు కాకుండా ద్రవ్యంతో, పరపతితో వ్యవహరించే ఆర్థిక సంస్థలు ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు, వడ్డీ వ్యాపారస్తులు ద్రవ్యంతో, పరపతితో వ్యవహారాలు జరుపుతారు. కాని వారు బాంకర్లు కారు. అదేవిధంగా బిల్డింగ్ సొసైటీలు డిపాజిట్లను స్వీకరించి, అప్పులిస్తాయి. అవి బాంకులు కావు.

## 26.2 ఖాతాదారు – అర్థం, నిర్వచనం

'ఖాతాదారు' అనే పదాన్ని న్యాయశాస్త్రం నిర్వచించలేదు. అందుచేత సిద్ధాంతకర్తల వ్యాఖ్యానాలపైన, న్యాయస్థానాల తీర్పులపైన ఆధారపడాల్సి ఉంటుంది. సర్ జాన్ పేజెట్ ఉద్దేశం ప్రకారం, 'ఒకవ్యక్తిని ఖాతాదారుగా పరిగణించాలంటే అతనికి, బాంకర్‌కూ మధ్య బాంకింగ్ వ్యవహారాలు కొంత కాలంగా సాగుతూ ఉండాలి'. అంటే ఒక వ్యక్తి బాంకు ఖాతాదారు కావడానికి రెండు షరతులున్నాయి:

(i) అతనికి బాంకర్‌తో కొంతకాలంగా సంబంధం ఉండి ఉండాలి.
(ii) ఆ వ్యక్తికి బాంకరుకూ జరిగిన వ్యవహారాలు బాంకింగ్ వ్యవహారాలై ఉండాలి.

అతని అభిప్రాయం ప్రకారం ఒకే వ్యవహారంగాని, ఏదైనా సేవచేయడం గాని ఒక వ్యక్తిని ఖాతాదారుగా మార్చలేవు. ఖాతాదారు కావడానికి ఒక వ్యక్తి బాంకును తరుచూ సందర్శిస్తూ ఉండాలి.

వ్యవహారాలు బాంకింగ్‌కు చెందినవై ఉండాలి అనే దాంట్లో వివాదమేమీ లేదు గానీ కాలానికి సంబంధించిన పేజెట్ సిద్ధాంతాన్ని చాలా మంది వ్యతిరేకించారు. ఖాతాదారునికి తప్పని సరిగా కొంత కాలంగా బాంకుతో సంబంధం ఉండాలనే అభిప్రాయాన్ని లాడ్‌బ్రోక్ v. టాడ్ అనే కేసులో 1914 లోనే కోర్టు తిరస్కరించింది. కోర్టు తీర్పు ప్రకారం ఒక వ్యక్తి మొట్టమొదటిసారిగా చెక్కును బాంకులో అమ్మకట్టి ఖాతా ఏర్పాటు చేసుకున్న మరుక్షణమే బాంకు ఖాతాదారు అవుతాడు. తర్వాత ఒకే ఒక్క వ్యవహారంవల్ల కూడా బాంకరుకూ, ఖాతాదారుకూ మధ్య సంబంధమేర్పడుతుందని కోర్టులు తీర్పులిచ్చాయి. కమీషనర్ ఆఫ్ టాక్సేషన్ v. ఇంగ్లీష్, స్కాటిష్, ఆస్ట్రేలియన్ బాంక్ లిమిటెడ్, 1920 కేసులో ఈ అంశాన్ని స్పష్టం చేయటం జరిగింది. ప్రివీ కౌన్సిల్ ఇట్లా తీర్పునిచ్చింది: 'ఖాతాదారు అనే పదం సంబంధాన్ని తెలియజేస్తుంది. అందులో కాలం ప్రసక్తిలేదు'. ఒక వ్యక్తి నుంచి బాంకు కొంత సొమ్మును స్వీకరించి ఆ సొమ్ము మేరకు అతడు ఇచ్చిన

BRAOU

చెక్కులను చెల్లించడానికి అంగీకరిస్తే, అంతకు ముందు బ్యాంకుతో అతనికి సంబంధం ఉన్నా లేకపోయినా అప్పటినుంచి ఆ వ్యక్తి బ్యాంకు ఖాతాదారు అవుతారు. దీనికి వారి మధ్య ఉన్న సంబంధాలతో ప్రమేయం లేదు అని తీర్పు ఇవ్వడం జరిగింది.

డా. హార్ట్ ఉద్దేశం ప్రకారం, 'బ్యాంకులో ఖాతాగల వ్యక్తి ఖాతాదారు. లేదా బ్యాంకరు అతని కోసం అలవాటుగా అట్లా వ్యవహరించినా, ఖాతాదారు అవుతారు'. కేరళ హైకోర్టు కూడా ఒక కేసులో ఈ నిర్వచనాన్ని ఆమోదించింది. ఒక వ్యక్తి ఖాతాను ఎంతకాలం నిర్వహించాడన్న ప్రసక్తితో నిమిత్తం లేకుండా అతను ఖాతాదారేనన్నది నిర్వివాదాంశమైంది.

బ్యాంకరుతో ఖాతాదారుకు గల వ్యవహారాల స్వభావం ఖాతాదారు హోదాను నిర్ణయిస్తుంది. బ్యాంకింగ్ యొక్క ముఖ్యమైన విధుల్ని వినియోగించుకోకుండా కేవలం బ్యాంకింగ్ సేవల్ని ఉపయోగించుకొనే వ్యక్తి ఖాతాదారు కాడు. ఉదాహరణకు, ఒక వ్యక్తి తన పేరుతో బ్యాంకు ఖాతాలేకుండా బ్యాంకు డ్రాఫ్టు ద్వారా డబ్బు పంపవచ్చు; ఇతర్ల నుంచి వచ్చిన చెక్కును నగదుగా మార్చుకోవచ్చు; బ్యాంకులో తన విలువైన వస్తువుల్ని భద్రంగా దాచుకోవచ్చు. అయినప్పటికీ అతనిని బ్యాంకు ఖాతాదారని పిలవరు. ఎందుకంటే అతని వ్యవహారాలు బ్యాంకు యొక్క ముఖ్యమైన విధులకు సంబంధించి లేవు. కాబట్టి ఖాతాదారు కావడానికి ఒక వ్యక్తి బ్యాంకులో ఖాతా తెరవాలి. సొమ్మును డిపాజిట్ చేయాలి. బ్యాంకరుతో అతని వ్యవహారాలు బ్యాంకింగ్ వ్యాపార స్వభావంతో ఉండాలి.

---

అవగాహన ప్రశ్న – 1:

---

'ఖాతాదారు' అనే పదానికి అర్థాన్ని తెల్పండి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

## 26.4 బ్యాంకరు, ఖాతాదారు మధ్య సంబంధం

ఇంతవరకు బ్యాంకరు, ఖాతాదారు అనే పదాలను వివరించాం. ఇక ఈ రెండింటి మధ్య ఉండే సంబంధాన్ని కింది శీర్షిక కింద పరిశీలిద్దాం.

### 26.4.1 ఋణగ్రస్తునిగా, ఋణదాతగా సంబంధం

బ్యాంకులో ఖాతాదారు ఖాతాను తెరవగానే, బ్యాంకరు ఋణగ్రస్తుని స్థితిలో ఉంటాడు. ఖాతాదారు బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తాన్ని బ్యాంకరు నిర్దేశం ప్రకారం వినియోగించాల్సి ఉంటుంది. అయితే తన డబ్బును డిమాండ్‌చేసి తీసుకొనే హక్కు ఖాతాదారుకు ఉంటుంది. ఖాతాదారు అడిగిన వెంటనే డబ్బు చెల్లించాల్సిన బాధ్యత బ్యాంకరుపైన ఉంటుంది.

ఖాతాదారుకు బ్యాంకులో క్రెడిట్ నిల్వ ఉన్నంత కాలమూ బ్యాంకరుకు ఋణదాతగానే ఉంటాడు. అయితే బ్యాంకరు ఆస్తులపైన అతనికి ఛార్జి ఏమీ ఉండదు. సెక్యూరిటీ లేని ఋణదాతగానే అతను ఉండిపోతాడు.

ఓవర్‌డ్రాఫ్టు ఇచ్చిన సందర్భాలలో ఖాతాదారుతో బ్యాంకరు సంబంధం మామూలు దానికన్నా భిన్నంగా ఉంటుంది. బ్యాంకరు ఋణదాత అవుతాడు. బ్యాంకరు అప్పులు, అడ్వాన్సులకు దృశ్యపూర్వకమైన ఆస్తులను తనఖా పెట్టుకొని ఇస్తాడు. కాబట్టి, బ్యాంకరు సెక్యూరిటీగల ఋణదాత అవుతాడు.

BRAOU

బాంకరుకూ, ఖాతాదారుకీ మధ్య గల సంబంధం ప్రధానంగా ఋణగ్రస్తునికీ, ఋణదాతకూ మధ్య గల సంబంధమైనప్పటికీ కింద పేర్కొన్న అంశాల్లో సాధారణ వాణిజ్య అప్పులు ఇచ్చిన సందర్భాల్లో తలెత్తే సంబంధాలకు భిన్నంగా ఉంటుంది.

(ఎ) ఋణదాత చెల్లింపును డిమాండ్ చేయాలి: వాణిజ్య అప్పుల విషయంలో ఋణగ్రస్తుడు నిర్ణీత వాయిదాల్లో చెల్లింపు చేయాలి. లేదా కాంట్రాక్టు ప్రకారం ఋణదాత అడిగినప్పుడు చెల్లించాలి. అయితే బాంకులో సొమ్ము డిపాజిట్ చేసినప్పుడు తనంతట తానుగా ఋణగ్రస్తుడు (బాంకరు) సొమ్ము తిరిగి చెల్లించడు. ఆ సొమ్మును చెల్లించవలసిందిగా ఋణదాత సముచితమైన రీతిలో డిమాండ్ చేయాలి. వ్యత్యాసానికి కారణం బాంకరు సాధారణమైన ఋణగ్రస్తుడు కాకపోవడమే.

(బి) డిమాండ్ చేయడానికి సముచితమైన ప్రదేశం, కాలం: ఋణదాత సముచితమైన ప్రదేశంలో, సముచితమైన కాలంలో చెల్లింపును డిమాండ్ చేయాలి. డిపాజిటరు ఫలానా బ్రాంచిలో సొమ్మును డిపాజిటు చేస్తాడు. ఆ ఫలానా బ్రాంచి నుంచే అతను చెల్లింపును డిమాండ్ చేయాలి. అట్లాకాకపోతే చెక్కుల మీద సొమ్మును చెల్లించాల్సిన బాధ్యత బాంకరుపైన ఉండదు. అయినప్పటికీ ఖాతాదారు ప్రత్యేకంగా అభ్యర్థిస్తే డిపాజిటు చేసిన సొమ్మును మరో బ్రాంచిలో చెల్లించడానికి బాంకరు ఏర్పాట్లు చేయవచ్చు. ఉదాహరణకు, బాంకు డ్రాఫ్టులు, ప్రయాణీకుల చెక్కులు మొదలైన వాటి విషయంలో, సొమ్ము స్వీకరించే బ్రాంచి బాంకు అదే బాంకు యొక్క మరో బ్రాంచిలో సొమ్ము తిరిగి చెల్లించడానికి ఏర్పాటు చేయవచ్చు.

(సి) సముచితమైన రీతిలో డిమాండ్ చేయాలి: డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి తీసుకోడానికి చెక్కు ద్వారాగానీ, ఆర్డరు ద్వారాగానీ డిమాండ్ చేయవలసి ఉంటుంది. దీని అర్థం కేవలం మాటల ద్వారాగానీ, టెలిఫోన్ ద్వారాగానీ సొమ్ము కోసం డిమాండ్ చేయరాదు.

(డి) కాలదోషం పట్టదు: బాంకులో ఉన్న డిపాజిట్లకు 3 సంవత్సరాల తరువాత (భారతదేశంలో), 6 సంవత్సరాల తరువాత (యునైటెడ్ కింగ్‌డమ్‌లో) కాలదోషం పడతాయి. అట్లా కాలదోషం పట్టకుండా నవీకరణ చేయించాలి.

BRAOU

### 26.4.2 ట్రస్టీగా బాంకరు

కొన్ని సందర్భాల్లో ఖాతాదారుకు ట్రస్టీగా బాంకరు వ్యవహరిస్తారు. ఉదాహరణకు, భద్రతకోసం కొన్ని విలువైన వస్తువులను ఖాతాదారు బాంకరు వద్ద డిపాజిట్ చేస్తే బాంకరు ఖాతాదారుకు ట్రస్టీగా వ్యవహరిస్తాడు. డిపాజిట్ చేసిన విలువైన వస్తువులకు ఖాతాదారు యజమానిగానే ఉంటారు.

బాంకరు పరిస్థితి ట్రస్టీగానే, ఋణగ్రస్తునిగానే ఉండటానికి ప్రతి కేసులోను ప్రత్యేక పరిస్థితులు నిర్ణయిస్తాయి. ఖాతాదారు నుంచి నిర్దిష్టమైన ఆదేశాలు లేకుండా బాంకింగ్ వ్యాపార సరళిలో వ్యవహరిస్తే బాంకరు ఋణగ్రస్తుడుగా వ్యవహరిస్తాడు. ద్రవ్యం, బిల్లులు మొదలైన వాటిని నిర్దిష్టమైన ప్రయోజనాలకోసం బాంకులో డిపాజిట్ చేసినప్పుడు ఆయా మొత్తం వాస్తవంగా ఖాతాదారు ఖాతాకు డెబిట్ చేయడమైందా, లేదా క్రెడిట్ చేయడమైందా కనుక్కోవడంతో బాంకరు పరిస్థితి నిర్ణయమవుతుంది. ఉదాహరణకు, ఒక చెక్కును వసూలు నిమిత్తం మరో బాంకుకు పంపించినప్పుడు, ఆ చెక్కు వసూలై దాని మొత్తం ఖాతాదారు ఖాతాలో క్రెడిట్ అయ్యే వరకు బాంకరు ట్రస్టీగా వ్యవహరిస్తాడు. ఒకసారి అట్లా చెక్కుపై వసూలైన మొత్తం ఖాతాదారు ఖాతాలో క్రెడిట్ అయితే ఆ మొత్తానికి బాంకరు ఋణగ్రస్తుడవుతాడు. అట్లాగాక బాంకులో డిపాజిట్ చేసిన సొమ్ముతో కొన్ని సెక్యూరిటీలను కొనమని ఖాతాదారు ఆదేశిస్తే, అట్లా కొనడంలో బాంకు విఫలమైతే ఆ మొత్తానికి బాంకరు ఋణగ్రస్తుడిగా ఉండిపోతాడు.

బాంకరు, ఖాతాదారు మధ్య ట్రస్టీ, లబ్ధిదారు సంబంధం ఖాతాదారు బాంకరుకు ఇచ్చే నిర్దిష్టమైన ఆదేశాలపై ఆధారపడి ఉంటుంది. నిర్దిష్టమైన ఆదేశాలను చెల్లింపు సమయంలోగానీ, ఆ తరువాత గానీ, అనామతు ఖాతాలో సొమ్ము ఉన్నప్పటికీ, ఖాతాదారు ఇవ్వకపోతే చెల్లించిన సొమ్ముకు బాంకరు ట్రస్టీకాడు. మరో విధంగా చెప్పాలంటే బాంకుతో వ్యవహరించే వ్యక్తి బాంకుకు డబ్బు చెల్లిస్తే ఋణదాత, ఋణగ్రస్తుడు సంబంధాన్ని సృష్టించే భావన కలుగజేయబడుతుంది. ఈ భావనను ఖండించవచ్చు. ఉదాహరణకు, (i) మరికొన్ని

సూచనలు ఇచ్చే వరకూ బ్యాంకులో చెల్లించిన సొమ్ము ఉంచమని ప్రత్యేకంగా ఆదేశించినప్పుడు, లేదా (ii) మరో వ్యక్తికి చెల్లించడానికి, ఆ వ్యక్తికి బ్యాంకులో ఖాతాలేనప్పుడు, ఆ వ్యక్తి సూచనలు ఇచ్చే వరకూ బ్యాంకులోనే సొమ్ము ఉంచమని కోరినప్పుడు, లేదా (iii) తన ఖాతాలో ఉన్న సొమ్ములో కొంత భాగాన్ని బిల్లు చెల్లించడానికి గాను మరో బ్యాంకుకు పంపించమని ఖాతాదారు ఆదేశమిస్తే, ఆదేశించిన విధంగా బ్యాంకరు సొమ్ము పంపితే, ట్రస్ట్ ఏర్పడుతుంది. డబ్బును ముందుగా చెల్లించడం వల్ల సాధారణంగా ఉత్పన్నమయ్యే ప్రమేయాన్ని ఖండించడమైంది.

### 26.4.3 ఏజెంటుగా బ్యాంకరు

బ్యాంకరు ఖాతాదారుకు ఏజెంటుగా కూడా వ్యవహరిస్తారు. తన ఖాతాదార్ల సౌకర్యం కోసం ఎన్నో ఏజెన్సీ విధులను నిర్వహిస్తారు. ఉదాహరణకు, తన ఖాతాదారు కోసం బ్యాంకరు సెక్యూరిటీలను కొనుగోలు చేస్తారు; అమ్ముతారు. ఖాతాదారు తరపున చెక్కులపై సొమ్మును వసూలు చేస్తారు; ఖాతాదారు చెల్లించాల్సిన రకరకాల బాకీలను చెల్లిస్తారు. ఈ ఏజెన్సీ విధులకు ఆధునిక బ్యాంకింగ్‌లో ఎంతో ప్రాముఖ్యం ఏర్పడుతున్నది. ఉదాహరణకు, కొన్ని బ్యాంకులు టాక్సు సర్వీస్ డిపార్ట్‌మెంట్‌లను తెరచి తన ఖాతాదార్ల టాక్సు సమస్యలను పరిశీలించడం జరుగుతున్నది.

ఖాతాదారు యొక్క ఋణదాతలకు ఖాతాదారు తరపున నియత కాలిక చెల్లింపులను బ్యాంకరు చేస్తూ ఉంటాడు. ఈ విషయంలో బ్యాంకరుకూ, ఖాతాదారుకూ మధ్య గల సంబంధం ప్రిన్సిపల్, ఏజెంట్ మధ్య గల సంబంధం లాంటిది. ఏజెంటుకు గల అన్ని హక్కులనూ బ్యాంకరు పొందుతారు. అయితే ఏజెన్సీవల్ల ఉత్పన్నమయ్యే బాధ్యతలన్నిటికీ అతను లోనవుతారు.

### 26.4.4 కుదువ పెట్టుకునే వ్యక్తిగా బ్యాంకరు

కింద పేర్కొన్న సందర్భాల్లో బ్యాంకరు, ఖాతాదరుయొక్క కుదువ పెట్టిన వ్యక్తిగా వ్యవహరిస్తారు.

BRAOU

(i) బ్యాంకులో ఖాతాదారు డబ్బు చెల్లించి తాను మళ్ళీ సూచనలిచ్చే వరకు ఆ సొమ్మును బ్యాంకులోనే ఉంచమని ఆదేశిస్తే కుదువ పెట్టుకునే హోదా వ్యక్తిలో బ్యాంకరు వ్యవహరిస్తారు.

(ii) బ్యాంకులో డబ్బు చెల్లిస్తూ ఆ డబ్బును బ్యాంకులో ఖాతాలేని మరో వ్యక్తికి చెల్లించమని ఖాతాదారు ఆదేశిస్తే, బ్యాంకు ఆ ఆదేశాన్ని అంగీకరించి ఆ మరో వ్యక్తి సూచనల కోసం సెడింగులో పెట్టినప్పుడు.

(iii) బ్యాంకరుకు ఖాతాదారు తన ఖాతాలో ఉన్న సొమ్ములో కొంత భాగాన్ని బిల్లుల చెల్లింపుకోసం మరో బ్యాంకుకు బదిలీ చేయమని ఆదేశమిస్తే, దాని ప్రకారం బ్యాంకరు సొమ్ము పంపించినప్పుడు.

(iv) అనుమంగిన సెక్యూరిటీల వాటాలు, సరుకులను ఉంచుకొన్నప్పుడు, బ్యాంకరు యొక్క హోదా కుదువ పెట్టుకునే వ్యక్తిగానే ఉంటుంది. కుదువ పెట్టుకున్న వ్యక్తిగా వాటాలను అమ్మి ఆ సొమ్మును అప్పు ఖాతాకు బ్యాంకరు వినియోగించవచ్చు.

### 26.4.5 బెయిలీగా బ్యాంకరు

బ్యాంకులో బంగారం నగలు, విలువైన వస్తువులు, బాండ్లు, డిబెంచర్లు మొదలైన వాటిని భద్రతకోసం డిపాజిట్ చేసినప్పుడు బ్యాంకరు బెయిలీ అవుతాడు. డిపాజిటర్ బెయిలర్ అవుతాడు. బ్యాంకరు, ఖాతాదారు వస్తువులను భద్రతకోసం స్వీకరించినప్పుడు అతను కేవలం సంరక్షకునిగానే వ్యవహరిస్తాడు. అతనిని ఎప్పుడూ వస్తువులను ఖీమాదారుగా పరిగణించరాదు. అతను తనపై నిర్లక్ష్యం ఉన్నప్పుడు మాత్రమే బాధ్యత వహిస్తాడు. అంతేగాని తనకింద పనిచేసే వారు దొంగిలించినా, మోసం చేసినా అతను బాధ్యుడు కాదు. అయితే ఆ విధంగా వ్యవహరిస్తున్న బ్యాంకరు ఉచిత బెయిలీయా, పారితోషికం చెల్లించబడే బెయిలీయా అని పరిశీలించాలి. అయితే బ్యాంకరు చెల్లింపు పొందిన బెయిలీయే అని కోర్టులు నిర్ణయించాయి. తన అధికారంలోగల సాధనాల చేత ఖాతాదారు వస్తువులను బ్యాంకరు కాపాడాలి. ఇందుకోసమై సాధ్యమైనంత మేరకు అత్యంత సార్థకమైన సాధనాలను బ్యాంకరు ఉపయోగించాలి.

## అవగాహన ప్రశ్న – 2:

బ్యాంకరు – ఖాతాదారు మధ్య ఉండే ఋణగ్రస్తుడు–ఋణదాత సంబంధం ఎప్పుడు భిన్నంగా ఉంటుంది?

## అవగాహన ప్రశ్న – 3:

బ్యాంకరు ఖాతాదారుని ఏజెంట్‌గా నిర్వహించే విధులను పేర్కొనండి.

BRAOU

## 26.5 సారాంశం

కేవలం ద్రవ్యంతో వ్యవహరించే వ్యక్తిని బ్యాంకరు అనడం సరైంది కాదు. బ్యాంకరు అనాలంటే, ఖాతాలమీద డిపాజిట్లను అంగీకరించాలి, ఖాతాదారులకోసం చెక్కులను, డ్రాఫ్ట్‌లను వసూలు చేయాలి, ఖాతాదార్ల చెక్కులను, ఆర్డర్లను చెల్లించాలి. బ్యాంకరు ప్రధాన వ్యాపారం బ్యాంకింగ్ వ్యాపారం అయి ఉండాలి. బ్యాంకులో ఖాతాను కల్గియుండి, తన వ్యవహారాలు బ్యాంకరు ముఖ్యమైన విధులకు సంబంధించి ఉన్నప్పుడు అతడిని ఖాతాదారు అనవచ్చును.

బ్యాంకులో ఖాతాదారు ఖాతాను తెరవగానే బ్యాంకరు ఋణగ్రస్తునిగా, ఖాతాదారు ఋణదాతగా ఉండే ఒప్పందపరమైన సంబంధం ఏర్పడుతుంది. కాని ఒకవేళ ఖాతాదారు తన ఖాతాలోని మొత్తం కంటే ఎక్కువ మొత్తాన్ని తీసుకొన్నప్పుడు ఖాతాదారు ఋణగ్రస్తునిగా, బ్యాంకరు ఋణదాతగా ఉంటారు. బ్యాంకరు-ఖాతాదారు మధ్య ఉండే ఋణగ్రస్తుడు-ఋణదాత సంబంధం సాధారణ వాణిజ్య అప్పులు ఇచ్చిన సందర్భంలో కంటే కొన్ని విషయాలలో భిన్నంగా ఉంటుంది. అవి: ఋణదాత చెల్లింపును డిమాండ్ చేయాలి, చెల్లింపును సముచితమైన ప్రదేశం, సరైన కాలంలో డిమాండ్ చేయాలి. సరైన రీతిలో డిమాండ్ చేయాలి. అంతేకాకుండా బ్యాంకరు, ఖాతాదారునితో ట్రస్టీగా, ఏజెంట్‌గా, కుదువ పెట్టుకొనే వ్యక్తిగా, బెయిలీగా సంబంధాన్ని కల్గియుంటాడు.

## 26.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. బ్యాంకులో ఖాతాను కల్గియుండి, అతని వ్యవహారాలు బ్యాంకు ముఖ్యమైన విధులతో సంబంధించినవి అయినప్పుడు ఆ వ్యక్తిని బ్యాంకు ఖాతాదారు అంటారు.

2. బ్యాంకరు - ఖాతాదారు మధ్య ఉండే ఋణగ్రస్తుడు - ఋణదాత సంబంధం, ఖాతాదారుడు తన ఖాతాలో ఉన్న మొత్తం కంటే ఎక్కువ మొత్తాన్ని వినియోగించుకొన్నప్పుడు భిన్నంగా అవుతుంది. అప్పుడు బ్యాంకరు ఋణదాత కాగా ఖాతాదారుడు ఋణగ్రస్తుడు అవుతాడు.

3. ఖాతాదారుని ఏజెంట్‌గా బ్యాంకరు కింది విధులను నిర్వహిస్తాడు:

(i) ఖాతాదారుని తరఫున సెక్యూరిటీలను అమ్మడం, కొనడం;

(ii) ఖాతాదారుని కోసం డివిడెండ్లు, చెక్కులు, డ్రాఫ్ట్‌లను వసూలు చేయడం;

(iii) ఖాతాదారుని తరఫున వివిధ చెల్లింపులు చేయడం.

## 26.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. బ్యాంకు ఖాతాదారు అంటే ఎవరు? బ్యాంకు ఖాతాదారుగా ఒక వ్యక్తిని పరిగణించాలంటే అవసరమైన షరతులేవి?
2. బ్యాంకరు, ఖాతాదారు మధ్యగల సంబంధపు సాధారణాంశాలను చర్చించండి.
3. బ్యాంకరు, ఖాతాదారు సంబంధం ఋణగ్రస్తుడు, ఋణదాత మధ్య గల సంబంధం లాంటిది. ఈ వ్యాఖ్యానాన్ని వివరించండి. బ్యాంకరును సొమ్ము చెల్లించమని డిమాండ్ చేసే ముందు ఖాతాదారు తీసుకోవలసిన జాగ్రత్తలేవి?
4. బ్యాంకరు, ఖాతాదారు సంబంధానికి గల ప్రత్యేకాంశాలేమిటి?

### బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:

1. బ్యాంకరు అంటే ఎవరు? అతనిని ఖాతాదారుని ఋణగ్రస్తునిగా ఎట్లా పరిగణించవచ్చు?
2. ఖాతాదారుకు ఏజెంటుగా, ట్రస్టీగా బ్యాంకరు ఎట్లా వ్యవహరిస్తాడు?
3. బ్యాంకరు తన ఖాతాదారునకు ఎప్పుడు చెల్లింపును తిరస్కరించవచ్చును?
4. ఖాతాదారునకు కుదువ పెట్టుకొనే వ్యక్తిగా, బెయిలీగా బ్యాంకరు ఎప్పుడు వ్యవహరిస్తాడు?

## 26.8 సిఫారసు చేసిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. తెలుగు అకాడమి | : | బ్యాంకింగ్ న్యాయశాస్త్రం, ఆచరణ |
| 2. Davar R.S. | : | Law and Practice of Banking |
| 3. Shekar K.C. | : | Banking: Theory and Practice |
| 4. Srivastava P.K. | : | Banking: Theory and Practice |
| 5. Tannan M.L. | : | Banking: Law and Practice |

## 26.9 పదకోశం

| | | |
|---|---|---|
| బెయిలి | : | వస్తువులను, డబ్బు మొత్తాలను తన అధీనంలో ఉంచుకొనే వ్యక్తి. |
| ప్లెడ్జీ | : | సెక్యూరిటీగా ఉంచిన ఆస్తిని అప్పుతీర్చే వరకు తన దగ్గరే ఉంచుకొనే వ్యక్తి. అప్పు తీర్చనిచో అతను ఆ ఆస్తిని అమ్మివేయవచ్చును. |
| ట్రస్టీ | : | యజమానుల తరఫున డబ్బునుగాని, ఆస్తులను గాని ఉంచుకొని, వారి సంక్షేమానికి కొన్ని విధులను నిర్వహించే వ్యక్తి, [illegible] |

# భాగం–27: బాంకరు హక్కులు, బాధ్యతలు

విషయక్రమం


27.0 ఉద్దేశాలు

27.1 పరిచయం

27.2 ఖాతాదారు చెక్కులపై సొమ్ము చెల్లించే బాధ్యత

27.3 గార్నిషీ ఆర్డరు – దాని వర్తింపు

27.4 చెక్కులను తప్పుడుగా అనాదరణ చేసినప్పుడు బాంకరు బాధ్యత

27.5 ఖాతాదారు ఖాతాను రహస్యంగా ఉంచాల్సిన బాధ్యత

27.5.1 చట్టం ప్రకారం వెల్లడిచేయడం

27.5.2 ఆచారాలు, ఆచరణల ప్రకారం వెల్లడిచేయడం

27.5.3 వెల్లడికి సంబంధించి ఆచరణాత్మక పరీక్షలు

27.5.4 అనుచితమైన వెల్లడివల్ల ఫలితాలు

27.6 బాంకరు హక్కులు

27.6.1 బాంకరు లీన్

27.6.2 ముదరా హక్కు

27.6.3 వడ్డీ, అనుషంగిక చార్జీలు మొదలైన వాటిని విధించటానికి హక్కు

27.7 సారాంశం

27.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

27.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

27.10 సిఫారసు చేసిన పుస్తకాలు

27.11 పదకోశం


## 27.0 ఉద్దేశాలు

తన ఖాతాదారుల పట్ల బాంకరుకున్న చట్టబద్ధమైన, స్పష్టమైన, అస్పష్టమైన బాధ్యతలను, బాంకరు ఉపయోగించే సాధారణ, ప్రత్యేక హక్కుల్ని వివరించడం ఈ భాగం ఉద్దేశాలు.

దీనిని పూర్తి చేసిన తర్వాత, మీరు:

- ఖాతాదారు చెక్కులపై సొమ్ముచెల్లించే బాంకరు బాధ్యతను వివరించగలగాలి;
- గార్నిషీ ఆర్డరు కింద బాంకరుపై ఉండే బాధ్యతను చర్చించగలగాలి;
- చెక్కులను తప్పుడుగా అనాదరణ చేసినప్పుడు బాంకరు బాధ్యతను పరిశీలించగలగాలి;
- ఖాతాదారు ఖాతాను రహస్యంగా ఉంచాల్సిన బాంకరు బాధ్యతను వివరించగలగాలి;
- ఖాతాదారు ఖాతాకు సంబంధించి వివరాలను వెల్లడిచేయడానికి సరైన సందర్భాలను పేర్కొనగలగాలి;
- బాంకరుకున్న హక్కులను వర్ణించగలగాలి.

## 27.1 పరిచయం

కిందటి భాగంలో బాంకరు - ఖాతాదారు మధ్య సంబంధాన్ని వివరించి యున్నాము. ఈ సంబంధం బాంకరు పైన ఖాతాదారునికి సంబంధించి కొన్ని బాధ్యతలను ఉంచుతుంది. అయితే బాంకరు ఉపయోగించే కొన్ని హక్కులు కూడా ఉన్నాయి. ఈ భాగం వీటిని గురించి విపులంగా చర్చిస్తుంది.

## 27.2 ఖాతాదారు చెక్కులపై సొమ్ము చెల్లించే బాధ్యత

బాంకులో ఖాతా ఉన్న ఖాతాదారు చెక్కులను గౌరవించాల్సిన విధి బాంకరుపైన ఉంది. ఇరువురు పార్టీల మధ్యగల రెండు ప్రచ్ఛన్నమైన షరతులవల్ల ఈ విధి ఉత్పన్నమవుతుంది. మొదటిది తన ఖాతాదరు నుంచి బాంకరు అప్పుగా పుచ్చుకున్న మొత్తాన్ని వాపస్ చేయాలి. రెండోది సహేతుకమైన, సముచితమైన కారణాలు ఉంటే తప్ప చెక్కులను అనాదరణ చేయడం ద్వారా ఖాతాదారు పరువు, ప్రతిష్ఠలను బాంకరు భంగపరచరాదు. మన దేశంలో నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ల చట్టం 1881 యొక్క సెక్షన్ 31 బాంకరుపై ఈ బాధ్యతను విధిస్తున్నది. సెక్షన్ 31 ఇట్లా చెప్తున్నది. 'చెక్కు డ్రాయీ, డ్రాయర్‌కు చెందిన డబ్బు తన వద్ద సరిపడినంతగా ఉండి చెక్కు చెల్లించడానికి ఆ డబ్బు ఉపయోగించడం సక్రమమైనప్పుడు, డబ్బును చెల్లించమని ఆదేశం పొందినప్పుడు చెక్కుకు డబ్బును చెల్లించాలి. అట్లా చెల్లించనప్పుడు చెక్కు జారీచేసిన వానికి చెక్కు చెల్లింపు జరగకపోవడం వల్ల వచ్చిన నష్టానికి బాంకరు పరిహారం ఇవ్వాలి'. కాబట్టి కింద పేర్కొన్న షరతులు మన్నిస్తే ఖాతాదార్ల చెక్కులపై బాంకరు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది.

(i) చెక్కులపై సొమ్ము చెల్లించడానికి ఖాతాదారుకు బాంకులో చాలినంతగా డబ్బు ఉండాలి. అంటే చెక్కుమీద గల మొత్తానికి సరిపడినంతగా బాంకులో డబ్బు ఉండాలి. అట్లా డబ్బులేకపోతే ఖాతాదారు జారీ చేసిన చెక్కులను బాంకరు అనాదరణ చేయవచ్చు. అయితే బాంకరు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని ఖాతాదారుకు కలిగించినప్పుడు, ఓవర్ డ్రాఫ్ట్ మొత్తానికి మించకుండా ఖాతాదరు చెక్కులను బాంకరు ఆదరించ వలసి ఉంటుంది.

(ii) చెక్కుమీద చెల్లింపుకు నిధులను సముచితంగా అన్వయింపచేయాలి. కరెంట్ ఖాతాలో క్రెడిట్ నిల్వగల డిపాజిటర్ బాంకరు వద్దగల ఫిక్స్‌డ్ డిపాజిట్ ఆధారంగా చెక్కు వ్రాయడానికి వీల్లేదు.

(iii) చెక్కులపై సొమ్ము చెల్లించడానికి సముచితమైన కాలాన్ని బాంకరు ఇవ్వాలి. అంటే చెక్కును సముచితమైన కాలంలో బాంకర్‌కు సమర్పించాలి. సాధారణంగా చెక్కును చెల్లింపుకు సమర్పించడానికి ఆరు మాసాల కాల వ్యవధి ఉంటుంది. 6 మాసాల తరువాత చెక్కును సమర్పిస్తే దానికి విలువ ఏమీ ఉండదు. దానిని బాంకరు అనాదరణ చేస్తాడు.

(iv) చెక్కుల చెల్లింపును నిరోధిస్తూ న్యాయపరమైన నిషేధం ఏమీ ఉండరాదు. ఉదాహరణకు ఫలానా ఖాతాలో నిధులను జప్తు చేస్తూ కోర్టు గార్నిషీ ఆర్డర్‌ను జారీచేస్తే ఆ ఖాతాకు వచ్చిన చెక్కులను విధిగా వాపస్ చేయాలి.

---

**అవగాహన ప్రశ్న 1:**

ఖాతాదార్ల చెక్కులపై సొమ్ము చెల్లించడానికి ఉన్న షరతులను పేర్కొనండి:

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

BRAOU

## 27.3 గార్నిషీ ఆర్డరు – దాని అన్వయింపు

ఇది కోర్టు ఆర్డరు. తీర్పు పొందిన ఋణగ్రస్తునికి మూడో పార్టీ నుంచి రావాల్సిన నిధుల్ని జప్తు చేస్తూ తీర్పు పొందిన ఋణదాత పొందే ఉత్తర్వు ఇది. కోర్టు నుంచి ఈ ఉత్తర్వును అందుకోగానే ఖాతాదారు చెక్కుల్ని మన్నించే బాంకరు బాధ్యత తీరిపోతుంది. దీనిని గార్నిషీ ఆర్డరు అంటారు. 1908 సివిల్ ప్రొసీజర్ కోడ్ 46వ నిబంధన కింద దీనిని జారీ చేస్తారు. ఋణదాతకు చెల్లించాల్సిన అప్పును ఋణగ్రస్తుడు చెల్లించకపోతే, ఋణగ్రస్తుని బాంకరు మీద గార్నిషీ ఆర్డరును జారీ చేయడానికి ఋణదాత కోర్టుకు దరఖాస్తు పెట్టుకోవచ్చు. అట్లాంటి ఆర్డరు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ ద్వారా సెక్యూరిటీ పొందని అప్పుల్ని మాత్రమే జప్తు చేస్తుంది. ఋణదాత అప్పుల్ని వసూలు చేయడాన్ని, ఋణగ్రస్తుడు అప్పుల్ని చెల్లించడాన్ని ఇది నిషేధిస్తుంది. దీని అర్థమేమంటే, బాంకరు దగ్గరున్న ఖాతాదారు ఖాతాను నిలిపివేయడం జరుగుతుంది. గార్నిషీ ఆర్డరు వచ్చాక ఆ ఖాతానుంచి బాంకరు చెల్లింపు లేమీ చేయడానికి వీల్లేదు. ఋణదాతను తీర్పు పొందిన ఋణదాత అంటారు; జప్తు చేయబడిన డబ్బుగల ఋణగ్రస్తుడ్ని తీర్పు పొందిన ఋణగ్రస్తుడంటారు. బాంకరును గార్నిషీ అంటారు.

గార్నిషీ ఆర్డరును రెండు భాగాలుగా జారీ చేస్తారు. మొదటగా, తీర్పు పొందిన ఋణగ్రస్తుని ఖాతానుంచి సొమ్ము చెల్లింపు చేయడాన్ని నిలుపు చేయమని బాంకరుకు ఆదేశమిస్తుంది. ఆ ఆర్డరును ఆర్డర్ నిసి (Order Nisi) అంటారు. ఫలానా ఖాతాలోని సొమ్మును తీర్పు పొందిన ఋణదాత క్లెయిమ్‌లకు ఎందుకు వినియోగించరాదని బాంకరు నుంచి సంజాయిషీని కోరడం జరుగుతుంది. బాంకు తన సంజాయిషీని దాఖలు చేసిన తర్వాత, కోర్టు తుది ఉత్తర్వును జారీ చేస్తుంది. దానిని సంపూర్ణమైన ఉత్తర్వు అంటారు. ఈ ఉత్తర్వు ప్రకారం జప్తు చేసిన ఖాతాలోని మొత్తాన్ని తీర్పు పొందిన ఋణదాతకు అప్పగించడం జరుగుతుంది. అట్లాంటి ఆర్డరును పొందగానే గార్నిషీ నిధులను తీర్పు పొందిన ఋణదాతకు చెల్లించాల్సిన బాధ్యత బాంకరుపైన ఉంటుంది. ఆ మేరకు ఖాతాదారు బాధ్యత నుంచి అతను విముక్తి పొందుతాడు. ఈ సందర్భంగా కింది అంశాలను గుర్తు పెట్టుకోవాలి:

ఎ) బాంకరు దగ్గర తీర్పు పొందిన ఋణగ్రస్తునికున్న మొత్తాన్ని, ఋణదాతకు ఋణగ్రస్తుడు ఇవ్వాల్సిన మొత్తంతో నిమిత్తం లేకుండా, జప్తు చేయవచ్చు.

బి) చెల్లించాల్సిన, లేదా చెల్లించడానికి సంచితమైన అప్పుల్ని బాంకరు చెల్లించకుండా గార్నిషీ ఆర్డరు నిషేధిస్తుంది. ఖాతాలో ఎక్కువ సొమ్మును ఖాతాదారు తీసుకొని ఉంటే, అంటే ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యముండి, ఎక్కువ 'డ్రా' చేస్తే, ఖాతాదారుకు బాంకరు ఏమీ బాకీ ఉండడు. కాబట్టి కోర్టు ఆర్డరు నిష్ఫలమవుతుంది. దీని అర్థమేమిటంటే, ఖాతాదారు ఓవర్ డ్రాఫ్ట్ అకౌంట్‌ను జప్తు చేయడానికి వీల్లేదు.

సి) గార్నిషీ ఆర్డరు అన్వయించే మొత్తం నిర్ణయమయ్యే ముందు ఖాతాదారు చెల్లించాల్సిన ఏ అప్పునైనా మరో అప్పుకు ముదరా వేసుకొనే హక్కు బాంకరుకు ఉంది.

డి) ప్రధాన ఋణగ్రస్తుని ఖాతాలో క్రెడిట్‌గా ఉన్న మొత్తాన్ని గార్నిషీ ఆర్డరు జప్తుచేస్తుంది. ఈ సందర్భంలో కింది అంశాలను గుర్తుంచుకోవాలి.

ఎ) గార్నిషీ ఆర్డరు కింది వాటికి అన్వయించదు:

i) ఖాతాదారు పంపిన చెక్కులు, డ్రాఫ్టులు, బిల్లులు మొదలైనవి ఆర్డరు వచ్చే నాటికి వసూలు కానివి.

ii) ఖాతాదారు సెక్యూరిటీల అమ్మకపు మొత్తాలు - అమ్మకపు ప్రక్రియలో ఉండి, బాంకరు చేత వసూలు చేయబడనటువంటివి (స్టాకులు, వాటాలు మొదలైనవి)

బి) వర్తమాన నిల్వలకే గార్నిషీ ఆర్డరు అన్వయిస్తుంది.

సి) ఆర్డరు తనకు రాకముందు చేసిన చెల్లింపులకు గార్నిషీ ఆర్డరు వర్తించదు. అయితే చెల్లింపుకు ఒక చెక్కును సమర్పిస్తే, దాని మీద సొమ్ము చెల్లించబడకపోతే, ఈ మధ్య కాలంలో గార్నిషీ ఆర్డరు జారీ అయితే,

ఆ చెల్లింపును బాంకరు ఆపివేయవల్సి ఉంటుంది.

డి) క్లియరింగ్ హౌస్ ద్వారా చెల్లింపు బాంకరుకు సమర్పించిన చెక్కుల విషయంలో గార్నిషీ ఆర్డరు సార్థకత అనాదరణ చెందిన చెక్కును వసూలు బాంకరుకు వాపసు చేయడానికి కాలం ఉన్నదా అయిపోయిందా అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

ఇ) బాంకరు భద్రతలో ఉన్న సెక్యూరిటీలకు, తీర్పు పొందిన ఋణగ్రస్తునికి విదేశాలలో ఉన్న డబ్బుకు గార్నిషీ ఆర్డరు వర్తించదు.

ఎఫ్) సంబంధిత బాంకు హెడ్ ఆఫీసుకు గార్నిషీ ఆర్డరును పంపవచ్చు. అన్ని బ్రాంచీలకూ దానిని సముచితమైన నోటీసుగా భావించడమవుతుంది. అయితే హెడ్ ఆఫీసు వారు బ్రాంచీలకు తెలియజేసే ముందు బ్రాంచీలు ఏమైనా చెల్లింపు చేస్తే, దానికి గార్నిషీ ఆర్డరు వర్తించదు.

కింద పేర్కొన్న ఖాతాలకు గార్నిషీ ఆర్డరు వర్తిస్తుంది:

**(i) జాయింట్ అకౌంటు**

ఇందులో ఒక ఖాతాదారు తీర్పు పొందిన ఋణగ్రస్థుడైతే, జాయింట్ అకౌంట్‌ను జప్తు చేయడానికి వీల్లేదు. ఇద్దరూ లేదా అందరూ జాయింట్‌గా తీర్పు పొందిన ఋణగ్రస్తులైతేనే జాయింట్ అకౌంట్‌ను జప్తుచేయవచ్చు.

**(ii) భాగస్వామ్య ఖాతా**

భాగస్వామ్య సంస్థలు అప్పులు తీసుకున్నప్పుడు, సంస్థ ఖాతాతో సహా భాగస్థుల వ్యక్తిగత ఖాతాలను కూడా జప్తు చేయవచ్చు.

భాగస్థుడొక్కడే తీర్పు పొందిన ఋణగ్రస్తుడైతే అతని యొక్క ఖాతాలే జప్తు చేయడమవుతుంది గానీ సంస్థ యొక్కగానీ, ఇతర భాగస్థుల ఖాతాలు గానీ జప్తు చేయడం జరగదు.

**(iii) ట్రస్ట్ ఖాతాలు**

వ్యక్తిగత హోదాలో ట్రస్టీ పేరు మీద తెరచిన ఖాతాను వ్యక్తిగత బాధ్యతల చెల్లింపుకు వినియోగించరాదు. ట్రస్ట్ ఖాతాను గురించి బాంకరు కోర్టుకు తెలియపర్చాలి. అంతేకాకుండా ఆ ఖాతానుంచి బాంకు చెల్లింపులు చేయరాదు. ట్రస్టీకి సూచనలివ్వాలి.

**(iv) ఆదాయం పన్ను అధికారులు జారీచేసిన జప్తు ఉత్తర్వు**

ఆదాయం పన్ను చట్టం 1961, సెక్షన్ 226 (3) ప్రకారం ఆదాయం పన్ను అధికార్లు ఖాతాదారు ఖాతాను పన్ను చెల్లించనందుకు జప్తు చేయవచ్చు. ఆదాయం పన్ను అధికారి ఉత్తర్వు-

ఎ) చెల్లించాల్సిన ఏ అప్పునైనా

బి) చెల్లించాల్సిన అప్పు, అయితే నోటీసు అందిన వెంటనే చెల్లించాల్సినది కాదు.

సి) తరువాత వచ్చిన ఏదైనా మొత్తం - వీటికి వర్తిస్తుంది.

ఈ సెక్షన్ కింద అవసరమైనవిధంగా చెల్లింపు చేస్తే బాంకరు తన బాధ్యత నుంచి విముక్తుడవుతాడు. లేని పక్షంలో బాంకరు అసలీలాగా బాధ్యుడవుతాడు.

B R A O U

## అవగాహన ప్రశ్న-2:

గార్నిషి ఆర్డరు అంటే నీవు ఏమని అర్థం చేసుకొన్నావు?

## 27.4. చెక్కులను తప్పుడుగా అనాదరణ చేసినప్పుడు బాంకరు బాధ్యత

చెల్లింపును తిరస్కరించడానికి సరైన కారణాలు ఉంటే తప్ప, ఖాతాదారు చెక్కుల్ని ఆదరించాల్సిన చట్టబద్ధమైన బాధ్యత బాంకరుపైన ఉంటుంది. బాంకరు బుద్ధి పూర్వకంగా గానీ, పొరపాటువల్లగానీ చెక్కుల్ని అనాదరణ చేస్తే, జరిగిన నష్టానికి ఖాతాదారుకు నష్టపరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుంది. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టం 1881 యొక్క సెక్షన్ 31 ప్రకారం సముచితమైన కారణం లేకుండా డ్రాయరు చెక్కుల్ని అనాదరణచేస్తే, అందుకు జరిగిన నష్టానికి బాంకరు పరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఖాతాదారు చెక్కుల్ని ఆదరించడంలో బాంకరు ఏదైనా పొరపాటుచేస్తే హెచ్చుగా బాధ్యత వహిస్తాడు. సెక్షన్ 31లో పేర్కొన్న 'నష్టం' లేదా 'పరపతి భంగం' అనే మాటల్లో డబ్బు నష్టం, మార్కెట్‌లో పరపతి లేదా పేరు ప్రతిష్ఠలకు భంగం కలగడం అనే అర్థం ఇమిడి ఉంది. కాబట్టి ఖాతాదారుకు డబ్బు పరంగా జరిగిన నష్టానికే కాకుండా పరపతి పరంగా జరిగిన నష్టానికి కూడా బాంకరు నష్టపరిహారాన్ని చెల్లించాలి. నష్టపరిహారంగా చెల్లించే డబ్బు కంటే మార్కెట్లో వ్యాపారస్తునికి పరువు ప్రతిష్ఠలు దెబ్బతినడం నిర్భరం. వివిధ తీర్పుల్ని విశ్లేషించిన తర్వాత కింది అంశాలను పేర్కొనడమైంది.

(i) వర్తక ఖాతాదారు విషయంలో నష్టపరిహారం హెచ్చుగా ఉంటుంది. ఆ నష్ట పరిహారాలు సాక్ష్యం లేకుండా భావితమైనవి. మామూలు ఖాతాదార్ల విషయంలో నిరూపితమైతేనే నష్ట పరిహారాన్ని విధించడమవుతుంది.

(గిబ్బన్ v. వెస్ట్ మినిస్టర్ బాంక్ లిమిటెడ్ 1939)

(ii) 'చెక్కు ఎంత చిన్నదైతే నష్ట పరిహారం అంత ఎక్కువ' అనేది సామెత. కారణమేమిటంటే, చిన్న మొత్తం గల చెక్కు 'అనాదరణ' చెందితే ఖాతాదారు పరపతి అంత ఎక్కువగా దెబ్బతింటుంది.

(iii) ఖాతాదారు ఖాతా చరిత్రను బట్టి నష్టపరిహారం మొత్తం ఆధారడి ఉంటుంది. అంతకు ముందే ఖాతాలో డబ్బులేని కారణంగా ఒకటి రెండు సార్లు ఖాతాదారు చెక్కులు అనాదరణ చెంది ఉంటే, కోర్టు నామమాత్రపు నష్టపరిహారాన్ని మాత్రమే విధిస్తుంది.

## 27.5 ఖాతాదారు ఖాతాను రహస్యంగా ఉంచాల్సిన బాధ్యత

బాంకరు, ఖాతాదారు మధ్య సంబంధం రహస్యంగా ఉండాలి. ఖాతాదారు ఆర్థిక స్థితిని బాంకరు ఎవ్వరికీ వెల్లడిచేయరాదు. ఎందుకంటే దానివల్ల ఖాతాదారు వ్యాపార పరువు ప్రతిష్ఠలు దెబ్బతినవచ్చు. హార్డీ V. వేసే (1868) అనే కేసులో దీనిని న్యాయాత్మకంగా (Legally) బాంకరుపై విధించడమైంది.

బాంకింగ్ కంపెనీల చట్టం, 1970 సెక్షన్ 13 ప్రకారం ఈ బాధ్యతను పూరించాల్సిన ఆగత్యం జాతీయం చేయబడిన బాంకరుపైన కూడా ఉంది. అయితే కింద పేర్కొన్న కేసుల్లో ఖాతాదారు ఖాతా రహస్యాన్ని కాపాడడం అనే సాధారణ నియమాన్ని తొలగించడమైంది:

1. న్యాయ శాస్త్రం ప్రకారం అట్లాంటివి వెల్లడి చేయాల్సి వచ్చినప్పుడు;

2. బాంకర్ల మధ్యగల ఆచారాలు, ఆచరణలు అట్లాంటి వెల్లడిని అనుమతించినప్పుడు.

సముచితమైన, సహేతుకమైన సందర్భాల్లో మాత్రమే ఖాతాదారు ఖాతా యొక్క సమాచారాన్ని బాంకరు వెల్లడి చేయవచ్చు. ఆ ప్రత్యేక సందర్భాలను కింద పేర్కొనడమైంది.

### 27.5.1 చట్టం ప్రకారం వెల్లడి చేయడం

న్యాయశాస్త్రం ప్రకారం బాంకరుకు చట్టబద్ధమైన బాధ్యత ఉన్నప్పుడు ఖాతాదారు ఖాతాను గురించి సమాచారాన్ని వెల్లడి చేయాల్సి ఉంటుంది. కింద పేర్కొన్న పరిస్థితుల్లో ఖాతాదారు ఖాతా సమాచారాన్ని బాంకరు వెల్లడిచేస్తాడు.

**ఎ) ఆదాయం పన్ను చట్టం, 1961 కింద**

బాంకు ఖాతాదారు ఆదాయాన్ని నిర్ధారించడానికి బాంకరు నుంచి అవసరమైన సమాచారాన్ని గ్రహించే అధికారం ఆదాయం పన్ను అధికారులకు ఉంది.

**బి) కంపెనీల చట్టం, 1956 కింద**

ఏదైనా జాయింట్ స్టాక్ కంపెనీ వ్యవహారాన్ని శోధించడానికి కేంద్ర ప్రభుత్వం ఇనస్పెక్టరును నియమిస్తే, కంపెనీని గురించి సమస్త సమాచారాన్ని వెల్లడి చేయాల్సిన చట్టబద్ధమైన బాధ్యత బాంకరుపైన ఉంటుంది.

**సి) కోర్టు ఉత్తర్వు కింద**

ఖాతాదారు ఖాతాగురించి సమాచారాన్ని ఇవ్వాలని కోర్టు ఉత్తర్వు జారీచేస్తే, బాంకరు ఆ సమాచారాన్ని వెల్లడి చేయాల్సి ఉంటుంది.

**డి) రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా చట్టం 1934 కింద**

రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 సెక్షన్ 45 B ప్రకారం ప్రతి బాంకింగ్ కంపెనీ రిజర్వు బాంకుకు పరపతి సమాచారాన్ని అందించాల్సి ఉంది. అయితే ఆ సమాచారాన్ని రహస్యంగా ఉంచడం జరుగుతుంది.

**ఇ) బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 కింద**

10 సంవత్సరాలుగా వ్యవహారాచరణలోలేని ఖాతాలను గురించి ప్రతి బాంకింగ్ కంపెనీ సాంవత్సరిక నివేదికను సమర్పించాలి. అట్లాంటి ఖాతాలో క్రెడిట్‌లో ఉన్న డిపాజిట్ వివరాలను బాంకులు తెలియజేయాలి.

**ఎఫ్) బహుమతి పన్ను చట్టం, 1958 కింద**

ఆదాయం పన్ను అధికారులవలెనే ఈ చట్టం సెక్షన్ 36 బహుమతి పన్ను అధికారులకు అధికారాన్ని ఇస్తుంది.

**జి) పోలీసు వారికి వెల్లడి**

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ యొక్క సెక్షన్ 94 (3) ప్రకారం పోలీసు అధికారులకు ఖాతా పుస్తకాలను శోధన నిమిత్తం బాంకరు దాఖలు చేయాల్సి ఉంటుంది.

**హెచ్) విదేశీ మారకపు క్రమబద్ధపు చట్టం, 1973 కింద**

విదేశీ మారకపు డీలర్లుగా కొన్ని బాంకులు వ్యవహరిస్తాయి. ఈ చట్టం సెక్షన్ 43 ప్రకారం రిజర్వు

బాంకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అట్లాంటి డీలర్ల పుస్తకాలను, పత్రాలను, ఖాతాలను తనిఖీ చేయవచ్చు.

**ఐ) భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బాంకు చట్టం, 1964 కింద**

ఈ చట్టం సెక్షన్ 24 ప్రకారం పరపతి, ఇతరత్రా సమాచారాలను జాతీయం చేసిన బాంకుల గురించి సేకరించే అధికారం భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బాంకుకు ఉంది.

### 27.5.2 ఆచారాలు, ఆచరణల ప్రకారం వెల్లడి చేయడం

కింద పేర్కొన్న పరిస్థితుల్లో కొంత సమాచారాన్ని బాంకర్ల మధ్య ఆచారాలు, ఆచరణలు అనుమతించటం జరుగుతుంది.

**ఎ) ఖాతాదారు యొక్క విస్పష్టమైన లేదా ప్రచ్ఛన్నమైన సమ్మతితో**

సమ్మతి లేఖతో ఖాతాదరు యొక్క ఖాతాకు సంబంధించిన సమాచారాన్ని బాంకరు వెల్లడిచేయడం సమంజసమే. ఖాతాదారు సమ్మతి విస్పష్టమైంది కావచ్చు; ప్రచ్ఛన్నమైంది కావచ్చు.

**బి) బాంకరు శ్రేయస్సు దృష్ట్యా వెల్లడి**

తన శ్రేయస్సు దృష్ట్యా ఖాతాదారు ఖాతా పరిస్థితిని తెలియజేయడంలో బాంకరు చర్య సమర్థనీయం. ఉదాహరణకు, ఖాతాదారు నుంచి రావల్సిన మొత్తాలను బాంకరు రాబట్టుకోవాలంటే, గ్యారంటారుకు గానీ, లాయరుకుగానీ అవసరమైన విషయాలను తెలియజేయాలి.

**సి) ప్రజల శ్రేయస్సు దృష్ట్యా వెల్లడి చేయడం**

జాతీయ విరోధియైన వ్యక్తికిగానీ, శత్రువుగా మారిన విదేశంతో లావాదేవీలు పెట్టుకున్న ఖాతాదారుకు గానీ బాంకులో ఖాతా ఉంటే ప్రజాశ్రేయస్సు దృష్ట్యా సముచితమైన అధికారులకు ఆవిషయాన్ని బాంకరు తెలియజేయాలి.

**డి) బాంకరు యొక్క అభిప్రాయం**

ప్రతిపాదిత గ్యారంటారు లేదా డిస్కౌంట్‌లో ఉన్న బిల్లు స్వీకర్తయొక్క పరపతిని గురించి సాటి బాంకర్లకు పరపతి సమాచారాన్ని బాంకరు అందించాల్సి ఉంటుంది. ఈ ఆచారం బాంకర్ల మధ్య ఉంటుంది. దీనిని 'పరస్పర సుహృద్భావం' అంటారు. ఈ విషయంలో జవాబులు ఇచ్చేటప్పుడు బాంకరు బహు జాగ్రత్తగా ఉండాలి. అతనిచ్చే అభిప్రాయం అత్యంత అనుకూలంగానూ, ప్రతికూలంగానూ ఉండరాదు.

### 27.5.3 వెల్లడికి సంబంధించి ఆచరణాత్మక పరిశీలనలు

ఖాతాదారుని వివరాలను వెల్లడి చేయడానికి సంబంధించి బాంకరు గుర్తుంచుకోవాల్సిన విషయాలను కింద వివరించడమైనది.

1. అవసరమైన సమాచారాన్నే బాంకరు అందజేయాలి.

2. బాంకరు అజాగ్రత్తగా వెల్లడి చేయరాదు. మొత్తాలను తెలియజేసేటప్పుడు ఆ విషయాలు ఇతర్లకు వినపడకుండా తెలియజేయాలి.

3. వెల్లడి చేయడం సమంజసమా, కాదా అనే సందేహం బాంకరుకు వచ్చినప్పుడు, ఖాతాదారు నుంచి స్పష్టమైన అధికారాన్ని పొందడం మంచిది.

4. సాధ్యమైనంత మేరకు సమాచారాన్ని అందజేసే ప్పుడు, సీలువేసిన కవరు ద్వారా అందజేయాలి.

6. అవసరమైన సమాచారాన్ని బాంకరు చిత్తశుద్ధితో, పక్షపాతం ఏమీలేకుండా, సత్యాలను తప్పుదోవ పట్టించకుండా అందజేయాలి.

BRAOU

7. అసలు సంఖ్యల్ని వెల్లడించకుండా ఖాతా దారు ఖాతాపరిస్థితిని వాస్తవంగా బాంకరు తెలియపర్చాలి. అయితే సాధారణ అభిప్రాయం అంత హెచ్చుగానూ, అంత తక్కువగానూ ఉండరాదు.

### 27.5.4 అనుచితమైన వెల్లడివల్ల ఫలితాలు

1. ఖాతాదారుని పట్ల బాధ్యత: అధికంగా వెల్లడి చేసినా, సముచితమైన అధికారం లేకుండా వెల్లడి చేసినా కాంట్రాక్టు భంగానికి బాంకరుపై ఖాతాదారు దావా వేయవచ్చు.

2. ఇతర వ్యక్తుల పట్ల బాధ్యత: బాంకరు మోసంచేసే ఉద్దేశంతో అభిప్రాయాన్ని ఇచ్చినప్పుడు, తత్ఫలితంగా మూడో వ్యక్తి నష్టపోయినప్పుడు ఈ బాధ్యత ఉత్పన్నమవుతుంది.

## 27.6 బాంకరు హక్కులు

బాంకరుకున్న హక్కులను కింది శీర్షికల కింద వివరించడమైంది.

### 27.6.1 బాంకరులీన్

ఋణగ్రస్తునికి చెందిన ఆస్తిని, అప్పు మొత్తాన్ని చెల్లించే వరకూ ఉంచుకొనే హక్కును లీన్ అంటారు. లీన్ అనేది ఆస్తిని ఉంచుకొనే హక్కు. ఆస్తి స్వాధీనత అయిపోగానే ఆ హక్కు తీరిపోతుంది. లీన్ హక్కు ప్రత్యేకమైంది కావచ్చు;సాధారణమైంది కావచ్చు. ప్రత్యేకమైన లీన్ ప్రత్యేక వ్యవహారానికి సంబంధించి ఉంటుంది. సాధారణమైన లీన్ సాధారణ వ్యవహారాల వల్ల ఉత్పన్నమవుతుంది. లీన్ హక్కువల్ల ఋణదాతకు వస్తువుల్ని ఉంచుకునే అధికారం ఏర్పడుతుందిగానీ, వస్తువుల్ని అమ్మే అధికారం ఉండదు.

దర్జీలు, స్వర్ణకారులు, వృత్తివిద్యల్లో నిపుణులకు ప్రత్యేకమైన లీన్ హక్కు ఉంటుంది. ఉదాహరణకు, స్వర్ణకారుడు తనకు మజూరీ చార్జీలు చెల్లింపబడే వరకూ బంగారు నగను తన దగ్గరే ఉంచుకోవచ్చు. ఋణగ్రస్తుని వద్ద నుంచి ఋణదాతకు రావాల్సిన అన్ని మొత్తాలకూ సాధారణ లీన్ వర్తిస్తుంది. అయితే ప్రత్యేక లీన్ విషయంలో ప్రత్యేకమైన అప్పుకే ఆ హక్కు పరిమితమై ఉంటుంది. ఇండియన్ కాంట్రాక్టు చట్టం 1881, సెక్షన్ 171 ప్రకారం కాంట్రాక్టుకు భిన్నంగా లేని పక్షంలో బాంకరుకు తన వద్ద నున్న సరుకులు, సెక్యూరిటీలపైన సాధారణమైన లీన్ హక్కు ఉంటుంది.

B R A O U

#### బాంకరు లీన్ యొక్క ప్రత్యేకాంశాలు

i) తనకు అప్పగించిన సరుకులు, సెక్యూరిటీలపైన బాంకరుకు సాధారణమైన లీన్ ఉంటుంది. అయితే కింద పేర్కొన్న సందర్భాలలో బాంకరు సాధారణ లీన్ హక్కును వినియోగించలేడు.

ఎ) బాంకరుకు వస్తువుల్ని ట్రస్టీగాగానీ, ఏజెంట్‌గా గానీ అప్పగించినట్లయితే

బి) సరుకులు, సెక్యూరిటీలను నిర్దిష్టమైన ప్రయోజనం కోసం అప్పగిస్తే, ఆ మేరకు కాంట్రాక్టు ఉంటే, వాటిపై బాంకరుకు లీన్ హక్కు ఉండదు.

ii) బాంకరుయొక్క లీన్ ప్రచ్ఛన్నమైన కుదువకు సరిసమానమవుతుంది.

లీన్‌యొక్క మామూలు హక్కు అప్పు చెల్లించబడేవరకూ వస్తువుల్ని స్వాధీనంలో ఉంచుకోవడం, ఋణదాతపై ఈ హక్కు వస్తువుల్ని అమ్మడానికి అనుమతించదు. కుదువ విషయంలో ఋణదాతకు అమ్మే హక్కు ఉంటుంది. బాంకరు విషయంలో పరిస్థితి ఈకింది విధంగా ఉంటుంది.

i) సాధారణ లీన్ కంటే బాంకరు లీన్ అధికమైంది. ఖాతాదారు చెల్లింపు చేయకపోతే సరుకులు, సెక్యూరిటీలు అమ్మే అధికారం బాంకరుకు ఆ లీన్ హక్కు కట్టబెడుతుంది. ఈ లీన్ హక్కు కుదువను పోలి ఉంటుంది. కాబట్టి దానిని 'ప్రచ్ఛన్నమైన కుదువ' అంటారు.

ii) ఈ లీన్ హక్కు బాంకరుకు ఇండియన్ కాంట్రాక్టు చట్టంద్వారా సంక్రమిస్తుంది. ఈ లీన్

హక్కును అప్పుదారు వస్తువులపైనే వినియోగించవచ్చు. జాయింట్‌గా తీసుకున్న అప్పులకు ఇది వర్తించదు.

iii) తన స్వాధీనంలో ఉన్న వస్తువులపైన బ్యాంకరు లీన్ హక్కును ఉపయోగించగలడు.

iv) అప్పుదారు పేరు మీదగల నరుకులు, సెక్యూరిటీలపైనే లీన్ హక్కును వినియోగించవచ్చుగానీ, జాయింట్ పేరు మీద ఉన్న నరుకులు, సెక్యూరిటీలపైన కాదు.

**లీన్ హక్కును వినియోగించడానికి షరతులు**

లీన్ హక్కును బ్యాంకరు వినియోగించే ముందు కింది షరతుల్ని మన్నించాలి:

i) బ్యాంకరుగా అతని హోదాలో ఆస్తి అతని స్వాధీనంలో ఉండాలి.

ii) నరుకుల్నిగానీ, సెక్యూరిటీలనుగానీ నిర్దిష్టమైన ప్రయోజనం కోసం అప్పగించి ఉండరాదు.

iii) వస్తువుల స్వాధీనత న్యాయ సమ్మతంగా ఉండాలి.

iv) లీన్ హక్కుకు భిన్నంగా అగ్రిమెంట్ ఉండరాదు.

v) నరుకులు, సెక్యూరిటీల మీదనే లీన్ హక్కును వినియోగించవచ్చు. ఫిక్సెడ్ డిపాజిట్ల మీద లీన్ హక్కు ఉండదు.

**లీన్ హక్కుకు మినహాయింపులు**

కింద పేర్కొన్న పరిస్థితుల్లో బ్యాంకరు లీన్ హక్కును వినియోగించలేడు:

i) భద్రతకోసం బ్యాంకులో డిపాజిట్ చేసిన నగలు, సెక్యూరిటీలు, పత్రాలు మొదలైన వాటిపైన.

ii) నిర్దిష్ట ప్రయోజనాలకోసం డిపాజిట్ చేసిన పత్రాలపైన.

iii) నిర్దిష్టమైన ప్రయోజనాలకోసం డిపాజిట్ చేసిన డబ్బుపైన.

iv) బ్యాంకరు వద్ద నిర్లక్ష్యంగా విడిచిపెట్టిన సెక్యూరిటీలపైన.

v) బ్యాంకరు వద్ద ఋణంకోసం కుదువపెట్టిన సెక్యూరిటీలపైన (ఆ ఋణం వాస్తవంగా మంజూరు కాకముందు).

vi) వ్యక్తిగత ఋణం విషయంలో బ్యాంకరు వద్ద ట్రస్టీగా సెక్యూరిటీలను ఉంచినప్పుడు.

vii) డిపాజిట్ చేసిన డబ్బుపై బ్యాంకరుకు ముదరా హక్కు (Right of set-off) ఉంటుందిగానీ, లీన్ హక్కు ఉండదు.

**27.8.2 ముదరా హక్కు (Right of Set-off)**

ఋణదాతకు చెల్లించాల్సిన మొత్తాలలో నుంచి తనకు ఋణదాత ఇవ్వాల్సిన మొత్తాన్ని ముదరాగా తగ్గించుకొనే హక్కు ఋణగ్రస్తునికి ఉంటుంది. ఉదాహరణకు, B అనే ఋణగ్రస్తుడు A అనే ఋణదాతకు రూ. 4,000 ఇవ్వాలనుకొంది A, B కి రూ. 1,000 ఇవ్వాలనుకొంది. అప్పుడు B రూ. 3,000లు చెల్లిస్తే సరిపోతుంది. ఈ హక్కు బ్యాంకరుకు కూడా అందుబాటులో ఉంటుంది. ఈ హక్కును వినియోగించుకోక ముందు బ్యాంకరు తగిన నోటీసును ఇస్తాడు.

కింద పేర్కొన్న షరతుల్ని సంతృప్తి పరిస్తేనే ముదరా లేదా సర్దుబాటు హక్కును వినియోగించడానికి వీలుంటుంది.

1. అప్పులు ఖచ్చితంగా ఉండాలి; ఆ తేదీకి చెల్లింపదగినవిగా ఉండాలి.

2. సొంత వ్యాపారి విషయంలో వ్యక్తి పేరుతో ఉన్న ఖాతా, సంస్థ పేరుతో ఉన్న ఖాతా రెండు ఒకటే. కాబట్టి బ్యాంకరు ముదరా హక్కును ఏ ఖాతాలోనైనా వినియోగించవచ్చు.

3. సంరక్షకునిగా ఉన్న వ్యక్తి ఖాతా, అతని సొంత ఖాతా ఒకటి కాదు.

4. ట్రస్ట్ ఖాతాలో ఉన్న నిధులకు వేర్వేరు హక్కులు ఉంటాయి. అట్లాంటి ఖాతాను నిశ్చయమైన ప్రయోజనం కోసం ఖాతాదారు తెరిస్తే, ఆ విషయాన్ని బాంకరుకు చెబితే, దానిపై ముదరా హక్కును బాంకరు వినియోగించలేదు.

5. ఈ హక్కును రావాల్సిన బాకీలపైనే గానీ, భవిష్యత్తులో చెల్లించాల్సిన బాకీలపై వినియోగించరాదు. ఉదాహరణకు, గడువు తీరిన బిల్లుపై ఉన్న మొత్తాన్ని బాంకరు సర్దుబాటు చేసుకోవచ్చుగానీ, భవిష్యత్తులో గడువుగల బిల్లు మీద మొత్తాన్ని సర్దుబాటు చేసుకోవడానికి వీల్లేదు.

6. భిన్నంగా ఏదైనా కాంట్రాక్టు లేకపోతే ఈ హక్కును వినియోగించవచ్చు. ఈ హక్కుకు వ్యతిరేకంగా స్పష్టంగా, ప్రచ్ఛన్నంగా ఏదైనా కాంట్రాక్టు ఉంటే ఈ హక్కును వినియోగించడానికి వీల్లేదు.

7. ఈ హక్కును బాంకరు తన విచక్షణ జ్ఞానాన్ని ఉపయోగించి వినియోగించవచ్చు. ఈ హక్కు నిమిత్తం బ్రాంచీలను కూడా ఒకే సంస్థగా పరిగణించడం జరుగుతుంది. ఈ హక్కును వినియోగించమని ఖాతాదారు తన బాంకర్ను నిర్బంధించడానికి వీల్లేదు.

8. గార్నిషీ ఆర్డరును అమలుపర్చక ముందు బాంకరు ఈ హక్కును వినియోగించవచ్చు. ఈ హక్కును వినియోగించిన తర్వాత, గార్నిషీ ఆర్డరు కింద తీర్పు పొందిన ఋణదాతకు మిగిలిన మొత్తాన్ని బాంకరు అందుబాటులో పెట్టవచ్చు.

### 27.6.3 వడ్డీ, అనుషంగిక చార్జీలు మొదలైన వాటిని విధించడానికి హక్కు

ఖాతాదారు కిచ్చిన అడ్వాన్సుల మీద వడ్డీని విధించే ప్రచ్ఛన్నమైన హక్కు బాంకరుకు ఉంది. ఈ వడ్డీని విధించే హక్కు అగ్రిమెంట్ ద్వారాగానీ, బాంకింగ్ ఆచారం వల్లగానీ సంక్రమించవచ్చు. ఈ హక్కు ఖాతాదారు మరణించడంతో గానీ, దివాలా తీయడంతో గానీ తీరిపోతుంది. భిన్నంగా అగ్రిమెంట్ లేకపోతే ఖాతాదారు ప్రతి మూడు మాసాలకూ ఒకసారి వడ్డీని చెల్లించాలి. దానిని సొమ్ము రూపంలో చెల్లించకపోతే అసలుకు కలుపుతారు; చక్రవడ్డీ అవుతుంది. కొనకళ్ల వెంకట సూర్యనారాయణ V. భారతీయ స్టేట్ బాంకు 1975 అనే కేసులో అగ్రిమెంట్ ప్రకారం నెలసరి వడ్డీని విధిస్తూ చక్రవడ్డీని విధించవచ్చుననే తీర్పును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సమర్థించింది.

ఓవర్ డ్రాఫ్టులు, క్యాష్ క్రెడిట్లు, కరెంట్ ఖాతాల విషయంలో బాంకు చార్జీలు ఉండవు. సేవింగ్స్ ఖాతాల్లో ఉంటాయి.

---

**అవగాహన ప్రశ్న –3:**

---

లీన్ హక్కుకు ఉన్న ముఖ్యమైన మినహాయింపులను తెల్పండి.

------------------------------------------------------------

------------------------------------------------------------

------------------------------------------------------------

------------------------------------------------------------

------------------------------------------------------------

------------------------------------------------------------

------------------------------------------------------------

BRAOU

## 27.7 సారాంశం

ఖాతాదారు చెక్కును ఆదరించడానికి/చెక్కుపై సొమ్ము చెల్లించడానికి బాంకరు చట్టబద్ధమైన బాధ్యతను కల్గియున్నాడు. అయితే, ఈ బాధ్యతకు కొన్ని షరతులుకూడా ఉన్నవి. అవి: ఖాతాలో చాలినంతగా డబ్బు ఉండాలి, చెక్కును సముచితమైన కాలంలో బాంకరుకు సమర్పించాలి, చెక్కుల చెల్లింపును నిరోధిస్తూ న్యాయపరమైన నిషేధం ఉండరాదు. ఒక వేళ కోర్టు ఖాతా నుండి చెల్లింపులను ఆపివేయవలసిందిగా బాంకరును ఆదేశిస్తే, చెల్లింపు చేసే బాధ్యత నుండి బాంకరు విముక్తి పొందుతాడు. దీనినే 'గార్నిషీ ఆర్డరు' అని అంటారు. దీనిని రెండు రకాలుగా జారీచేస్తారు. మొదటిది చెల్లింపు ఆపడానికి ఆదేశం (Order Nisi) కాగా, రెండవది తీర్పు పొందిన ఋణదాతకు జప్తుచేసిన మొత్తాన్ని అప్పగించడానికి ఆదేశం (Order Absolute), ఈ ఆర్డరు జాయింట్ అకౌంట్, భాగస్వామ్య ఖాతా, ట్రస్ట్ ఖాతాలకు వర్తిస్తుంది.

ఒక వేళ బాంకరు ఖాతాదారు చెక్కుల్ని ఆదరించడంలో ఏదైనా పొరపాటు చేస్తే, దానివల్ల ఖాతాదారుకు జరిగే నష్టానికి బాంకరు నష్ట పరిహారాన్ని చెల్లించవల్సి ఉంటుంది. దీనిలో ద్రవ్యపరంగా నష్టం, పరపతి నష్టం అనేవి రెండూ చేరి ఉంటాయి. ఖాతాదారుల ఖాతాను రహస్యంగా ఉంచాల్సిన బాధ్యత బాంకరుపై ఉంది. అయినప్పటికీ, చట్టం ప్రకారం వెల్లడి చేయవలసి వచ్చినప్పుడు, బాంకర్ల ఆచారాలు, ఆచరణలు వెల్లడిని అనుమతించినప్పుడు బాంకరు ఖాతా వివరాలను వెల్లడిచేయవచ్చును. అయితే బాంకరు అనుచితంగా వివరాలను వెల్లడి చేసినప్పుడు ఖాతాదారు బాంకరుపై దావా వేయవచ్చును.

బాంకర్ లీన్, ముదరా హక్కు, వడ్డీ; అనుషంగిక చార్జీలు మొదలైన వాటిని విధించే హక్కులను బాంకరు కల్గియున్నాడు. ఋణగ్రస్తునికి చెందిన ఆస్తిని అప్పు మొత్తాన్ని చెల్లించే వరకు ఉంచుకొనే హక్కును లీన్ అంటారు. ఈ హక్కు ప్రత్యేకమైంది కావచ్చు లేదా సాధారణమైంది కావచ్చు. కాంట్రాక్టుకు భిన్నంగా లేని పక్షంలో బాంకరుకుతన దగ్గర ఉన్న సరుకులు, సెక్యూరిటీలపైన సాధారణ లీన్ హక్కు ఉంటుంది. అయితే ప్రత్యేకమైన లీన్ ప్రత్యేకమైన అప్పులకే పరిమితమై ఉంటుంది. బాంకరు తన లీన్ హక్కును ఉపయోగించుకొనే ముందు కొన్ని షరతులను తృప్తిపరచాల్సి ఉంటుంది. బాంకరు ఖాతాదారు ఖాతాలోని డెబిట్ నిల్వను, అతని ఖాతాలోని క్రెడిట్ నిల్వతో సర్దుబాటు చేసుకొనే హక్కును కూడా కల్గియుంటాడు. ఖాతాదారుకు అందించే వివిధ సేవలకు గాను కమిషన్, వడ్డీ లేదా ఇతర చార్జీలను విధించే హక్కు బాంకరుకు ఉంది.

## 27.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. i) ఖాతాదారు ఖాతాలో చాలినంత డబ్బు ఉండాలి.
   ii) చెక్కుమీద చెల్లింపుకు నిధులను సముచితంగా అన్వయింపచేసే విధంగా ఉండాలి.
   iii) చెక్కు అన్ని విషయాలలో సరిగా ఉండి, చెల్లింపుకు సముచితమైన కాలంలో సమర్పించి ఉండాలి.
   iv) చెక్కుల చెల్లింపును ఆపివేస్తూ న్యాయపరమైన ఆదేశం ఏమీ ఉండరాదు.
2. ఖాతాదారుని ఖాతానుండి చెల్లింపులను నిషేధిస్తూ బాంకరుకు కోర్టు జారీచేసే ఆర్డరు. దీనిని రెండు భాగాలుగా జారీ చేస్తారు. మొదటిది ఖాతానుండి చెల్లింపులను 'ఆపి వేయాల్సిందిగా ఆదేశించడం (Order Nisi), రెండవది, తీర్పు పొందిన ఋణదాతకు ఆపిన నిల్వను చెల్లించడానికి ఆర్డరు.
3. i) భద్రతకోసం డిపాజిట్ చేసిన నగదు, సెక్యూరిటీలు, మొదలైనవి.
   ii) నిర్దిష్ట ప్రయోజనాల కోసం చేసిన డిపాజిట్లు
   iii) బాంకరు వద్ద నిర్లక్ష్యంగా విడిచిపెట్టిన సెక్యూరిటీలు
   iv) బాంకరు వద్ద మంజూరు కాని ఋణం కోసం కుదువ పెట్టిన సెక్యూరిటీ లు.

## 27.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. గార్నిషీ అర్డరంటే ఏమిటి? గార్నిషీ అర్డర్ కింద బాంకరుపై విధించిన బాధ్యతలు ఏమిటి? దాని పరిమితులేమిటి?
2. ఖాతాదారు యొక్క చెక్కులను తప్పుదుగా అనాదరణ చేసినప్పుడు బాంకరు బాధ్యతను విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. ఖాతాదారు ఖాతాల రహస్యాన్ని పోషించడంలో బాంకరు బాధ్యతల్ని వ్యాఖ్యానించండి.
4. ఒక ఖాతాదారు పరపతి పరిస్థితిని గురించి అభిప్రాయాన్ని అడిగినప్పుడు బాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్త లేమిటి?
5. ఖాతాదారు ఖాతా పరిస్థితిని వెల్లడి చేయడంలో ఏయే సందర్భాల్లో బాంకరు చర్య సమర్థనీయం?
6. బాంకరు యొక్క సాధారణ లీన్ అంటే ఏమిటి? బాంకరు లీన్ హక్కుకు మినహాయింపుల్ని వివరించండి.
7. బాంకరుకున్న ముదరా హక్కును వివరించండి.

### బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి :

1. వడ్డీ, ఇతర అనుషంగిక చార్జీలను విధించడానికి బాంకరుకున్న హక్కును వివరించండి.
2. లీన్ హక్కును ఉపయోగించు కోవడానికి ఉన్న షరతులను పేర్కొనండి.
3. ఖాతాదారు ఖాతా వివరాలను అనుచితంగా వెల్లడించినప్పుడు ఉత్పన్నమయ్యే ఫలితాలేవి?
4. గార్నిషీ అర్డరుని వివరించండి.
5. ఖాతాదారు చెక్కులను ఆదరించడానికి బాంకరు బాధ్యతను చర్చించండి.
6. వీటిని గురించి రాయండి:
   i) ప్రత్యేకలీన్, ii) గార్నిషీ అర్డర్, iii) ముదరా హక్కు.

BRAOU

## 27.10 సిఫారసు చేసిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. తెలుగు అకాడమి | : | బాంకింగ్ న్యాయశాస్త్రం, ఆచరణ |
| 2. Davar R.S | : | Law and practice of Banking |
| 3. Srivastava P.K. | : | Banking Theory and Practice |
| 4. Sandaram K.P.M & Varsheney P.N | : | Banking Law and Practice. |
| 5. Tannan M.L. | : | Banking Law and Practice. |

## 27.11 పదకోశం

| | | |
|---|---|---|
| గార్నిషీ అర్డర్ | : | తీర్పు పొందిన ఋణగ్రస్తునికి మూడో పార్టీ నుంచి రావల్సి ఉంటే, వాటిని జప్తుచేస్తూ తీర్పు పొందిన ఋణదాత కోర్టు నుంచి పొందిన అర్డర్ ఇది. |

తీర్పు పొందిన ఋణగ్రస్తుడు : బాంకులో ఉన్న ఎవరి డబ్బును జప్తు చేస్తూ గార్నిషీ ఆర్డర్‌ను జారీ చేయడమవుతుందో ఆ ఖాతాదారును తీర్పు పొందిన ఋణగ్రస్తుడు అంటారు.

తీర్పు పొందిన ఋణదాత : ఫలానా ఖాతాదారు ఖాతా నుంచి డబ్బు చెల్లించమని గానీ, చెల్లించకూడదనిగానీ బాంకరుకు సూచన ఇస్తూ ఎవరి అభ్యర్థనపై కోర్టు గార్నిషీ ఆర్డరును జారీ చేస్తుందో ఆ వ్యక్తిని తీర్పు పొందిన ఋణదాత అంటారు.

లీన్ హక్కు : ఋణగ్రస్తునికి చెందిన ఆస్తుల్ని తనకు రావాల్సిన బాకీ తీరే వరకూ ఆస్తుల్ని ఉంచుకొనే హక్కు.

ఆర్డర్ నిసి : తీర్పు పొందిన ఋణగ్రస్తుని ఖాతానుంచి చెల్లింపును నిలిపివేయమని బాంకరును ఆదేశిస్తూ కోర్టు జారీ చేసే ఉత్తర్వు. ఇది గార్నిషీ ఆర్డర్‌లో ఒక భాగం.

ముదరా హక్కు : ఋణదాతకు చెల్లించాల్సిన మొత్తాల నుంచి తనకు ఋణదాత చెల్లించాల్సిన మొత్తాన్ని సర్దుబాటు చేసుకోవడానికి ఋణగ్రస్తునికి గల చట్టబద్ధమైన హక్కు.

ట్రస్ట్ : మరో వ్యక్తి, సమూహం లేదా సంస్థ యొక్క తరఫున ఒక విడివ్యక్తిగానీ, వ్యక్తుల సమూహంగాని, బాంకుగాని, సంస్థగాని డబ్బునుగాని, ఆస్తుల్నిగాని ఉంచుకొంటే దానిని ట్రస్టు అంటారు. ట్రస్టు పరిపాలకుల్ని ట్రస్టీలంటారు.

BRAOU

# ఖండం – VIII : ఖాతాలు – ఖాతాదార్లలో రకాలు

## భాగం – 28 : ఖాతాలలో రకాలు

విషయక్రమం

28.0 ఉద్దేశాలు
28.1 పరిచయం
28.2 ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతాలు
28.3 సేవింగ్స్ బాంకు ఖాతాలు
28.4 రికరింగ్ లేదా క్యుములేటివ్ ఖాతాలు
28.5 కరెంట్ ఖాతాలు
28.6 కరెంట్, సేవింగ్స్ ఖాతాలను తెరవడం
28.7 ఖాతాలను నిర్వహించడం
28.8 బాంకు ఖాతాను మూసివేయడం
28.9 సారాంశం
28.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
28.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు
28.12 సిఫారసు చేసిన పుస్తకాలు
28.13 పదకోశం

### 28.0 ఉద్దేశాలు

ఈ భాగం ఉద్దేశం వివిధ రకాల ఖాతాలను, వాటి ప్రత్యేకాంశాలను వివరించడం. దీనిని పూర్తిగా చదివిన తర్వాత, మీరు:

- ఫిక్సెడ్ డిపాజిట్, సేవింగ్స్ బాంకు ఖాతాలకు సంబంధించి వివిధ అంశాలను వివరించగలగాలి;
- రికరింగ్ డిపాజిట్ ఖాతాలను వర్ణించగలగాలి;
- కరెంట్, సేవింగ్స్, ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతాల లక్షణాలను గుర్తించగలగాలి;
- ఖాతాను తెరిచేటప్పుడు బాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పేర్కొనగలగాలి;
- పాస్ బుక్‌లో పద్దులు వేసేటప్పుడు తప్పులు చేస్తే బాంకరు న్యాయాత్మక స్థితిని వర్ణించగలగాలి;
- బాంకు ఖాతాను మూసివేయడాన్ని గురించి వివరించగలగాలి.

### 18.1 పరిచయం

ఖాతా తెరవడంతో బాంకరు, ఖాతాదారు మధ్య సంబంధం ఉత్పన్నమవుతుంది. వివిధ రకాల వ్యక్తుల నుంచి, సంస్థల నుంచి బాంకులు డిపాజిట్లను స్వీకరిస్తూ ఉంటాయి. రకరకాల సదుపాయాలతో, హక్కులతో బాంకులు రకరకాల ఖాతాలను తెరుస్తూ ఉంటాయి. ఉదాహరణకు, ఫిక్సెడ్ డిపాజిట్లు, సేవింగ్స్ డిపాజిట్లు, కరెంట్ డిపాజిట్లు. ఇటీవల కాలంలో కొన్ని కొత్త రకాల ఖాతాలను - రికరింగ్ డిపాజిట్లు, బహుళార్థ సాధక డిపాజిట్ పథకాలు, సూపర్ సేవింగ్స్ పథకాలు, జనతా డిపాజిట్ పథకాలు, ఇన్సూరెన్స్‌తో సంబంధమున్న సేవింగ్స్ డిపాజిట్లు, పిగ్మీ డిపాజిట్ పథకాలు మొదలైన వాటిని కూడా ప్రవేశపెట్టడం జరిగింది.

BRAOU

వివిధ రకాల ఖాతాలను తెరవడం, వాటిని నిర్వహించడానికి సంబంధించి బ్యాంకర్ల ఆచరణలను ఈ భాగం వివరిస్తుంది.

## 28.2 ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలు

నిర్ణీతమైన కాలానికి ఈ డిపాజిట్లను బ్యాంకులో వేస్తారు. వీటిని టరమ్ డిపాజిట్లు అని కూడా అంటారు. నిర్ణీతమైన కాలం, అయిదు లేదా పది సంవత్సరాలు ముగియగానే ఈ డిపాజిట్లపై సొమ్మును తిరిగి తెల్లిస్తారు. ఈ డిపాజిట్లపై హెచ్చు వడ్డీని చెల్లిస్తారు. ఎందుకంటే ఇందులోని మొత్తాలను బ్యాంకు లాభదాయకంగా ఉపయోగించుకోవచ్చు.

### i) ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాను తెరవడం

ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాను తెరవడానికి దరఖాస్తు ఫారాన్ని నింపాలి. బ్యాంకులో వేసే మొత్తాన్ని, ఎంత కాలానికి డిపాజిట్ వేసేదీ ఆ దరఖాస్తులో నింపాలి. అతని నమూనా సంతకం కూడా కావాలి. డిపాజిటర్‌కు ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదు ఇస్తారు.

### ii) వడ్డీ చెల్లింపు

డిపాజిట్ కాలం ముగిసిన తర్వాత మామూలుగా వడ్డీ ఇస్తారు. అయితే డిపాజిటర్ కోరితే, వడ్డీని మూడు మాసాలకు గానీ, ఆరు మాసాలకు గానీ చెల్లించవచ్చు. అయితే ఆ మొత్తాలను సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాకు క్రెడిట్ చేస్తే, చెక్కుల ద్వారా తీసుకోవచ్చు.

### iii) కాలం చెల్లిన డిపాజిట్ల మీద వడ్డీ

నిర్ణీత కాలం తీరిన తర్వాత డిపాజిట్ల మీద వడ్డీ సంచితం కాదు. అయితే, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం బ్యాంకులు కింది నిబంధనలకు లోబడి కాలం చెల్లిన డిపాజిట్ల మీద వడ్డీని చెల్లించవచ్చు; (ఎ) కాల పరిపక్వత తర్వాత డిపాజిట్‌ను నవీకరణ చేస్తే, (బి) వడ్డీ రేటు పెరగకుండా ఉంటే.

### iv) గడువు తేదీకి ముందు చెల్లింపు

ఖాతాదారు కోరుకుంటే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లోని మొత్తాన్ని గడువు తేదీకి ముందే వాపసు తీసుకోవచ్చు. అయితే రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం డిపాజిట్ మొత్తాన్ని నిర్దేశించిన కాలానికి ముందు తీసుకున్నట్లయితే, వడ్డీని కింది విధంగా లెక్కిస్తారు:

(ఎ) ఎంతకాలం డిపాజిట్ మొత్తం బ్యాంకులో ఉంటే ఆ కాలానికి వడ్డీ రేటును నిర్ణయిస్తారు.

(బి) ఆ రేటుకు 2 శాతం తగ్గించడం జరుగుతుంది.

### v) ఫిక్స్‌డ్ డిపాజిట్ మీద అడ్వాన్సు

ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదును సెక్యూరిటీగా ఉంచుకొని బ్యాంకు నుంచి డిపాజిటర్ అప్పుగా సొమ్మును పుచ్చుకోవచ్చు. అట్లాంటి అప్పు మీద వడ్డీ కనీసం డిపాజిట్ మీద కంటే 2 శాతం హెచ్చుగా ఉండాలి.

### vi) జాయింట్ పేర్ల మీద ఫిక్స్‌డ్ డిపాజిట్లు

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది జాయింట్ పేర్లతో ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలను తెరవవచ్చు. అప్పుడది జాయింటు ఖాతా అవుతుంది. అయితే జాయింట్ పేర్లతో ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాల్ని తెరచినప్పుడు బ్యాంకరు కొన్ని సమస్యల్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది.

BRAOU

డిపాజిటర్లలో ఎవరైనా డిమాండ్ చేస్తే, మిగతా డిపాజిటర్ల సమ్మతితో బాంకరు సొమ్మును చెల్లించాల్సి ఉంటుంది. ఇతర్ల సమ్మతి లేకుండా ఒక డిపాజిటర్ సొమ్మును వాపసు తీసుకోవడానికి వీల్లేదు.

ఫిక్సెడ్ డిపాజిట్ రసీదు పోతే, నకలు రసీదును జారీ చేయమని అడిగితే, దరఖాస్తు ఫారం మీద అందరు డిపాజిటర్లు సంతకం చేయాలని బాంకరు అడగాలి. అంతే కాకుండా బాంకరు కింది చర్యల్ని తీసుకోవాలి:

ఎ) రసీదు పోయిందనీ, కొత్త రసీదును జారీ చేయవల్సిందిగా డిపాజిటర్లందరూ అభ్యర్థన చేస్తూ సంతకాలు చేసి దరఖాస్తును దాఖలు చేయాలి.

బి) బాంకు శ్రేయస్సు దృష్ట్యా డిపాజిటర్లందరి దగ్గర్నుంచి స్టాంపు వేసిన ఇండెమ్నిటీని గాని, లేఖను గాని తీసుకోవాలి.

సి) భవిష్యత్తులో మార్గ దర్శకానికి గాను ఫిక్సెడ్ డిపాజిట్ ఆవర్జాలో ఒక నోట్‌ను రాసిపెట్టాలి.

రసీదులో పేరు మార్చడానికి గానీ, చేర్చడానికి గానీ, తొలగించడానికి గానీ డిపాజిటర్లు చేసే అభ్యర్థనలో బాంకరు తగిన శ్రద్ధ తీసుకోవాలి.

### vii) ఫిక్సెడ్ డిపాజిట్లపై తిరిగి చెల్లించే పద్ధతి

ఫిక్సెడ్ డిపాజిట్లపై సొమ్మును నిర్ణీత కాలం తీరిపోగానే చెల్లిస్తారు. డిపాజిటును తిరిగి చెల్లించేటప్పుడు రసీదును బాంకుకు సమర్పించాలి.

కేంద్ర ప్రభుత్వం బాంకులు, కంపెనీల వద్ద గల బినామీ డిపాజిట్లను పన్నుల పరిధిలోకి తీసుకురావడానికి గాను 1981, జులైలో ఆదాయం పన్ను (సవరణ) ఆర్డినెన్స్‌ను ప్రవేశపెట్టింది. దాని ప్రకారం వడ్డీతో పాటు డిపాజిట్ల మీద చెల్లించాల్సిన మొత్తాలు రూ. 10,000లకు మించితే ఆ మొత్తాలను అకౌంటు పేయీ చెక్కుల ద్వారా కానీ, అకౌంటు పేయీ బాంకు డ్రాఫ్టుల ద్వారా గానీ చెల్లించాల్సి ఉంటుంది.

## 28.3 సేవింగ్స్ బాంకు ఖాతాలు

వ్యాపారేతర ఖాతాదార్ల కోసం సేవింగ్స్ ఖాతాలు నిర్దేశించబడినవి. అట్లాంటి ఖాతాలను స్వల్ప మధ్య తరగతి ఆదాయాలు గల నెలసరి జీతం తెచ్చుకొనేవాళ్ళు, చిల్లర వ్యాపారస్తులు, వ్యవసాయదార్లు ముఖ్యంగా ఆ ఖాతాలను తెరుస్తారు. గత దశాబ్ద కాలంలో బాంకింగ్ సదుపాయాలు చెప్పుకోదగినంతగా పెరగడం వల్లనూ, ప్రజల్లో బాంకింగ్ అలవాటు అభివృద్ధి చెందడం వల్లనూ, షెడ్యూల్డ్ వాణిజ్య బాంకుల సేవింగ్స్ డిపాజిట్లు విపరీతంగా పెరిగాయి.

### (i) సేవింగ్స్ ఖాతాలు తెరిచే వ్యక్తులు

సేవింగ్ ఖాతాలను కింది వారు తెరవవచ్చు:

ఎ) ఒక వ్యక్తి తన సొంత పేరు మీద

బి) ఒకరికంటె ఎక్కువ మంది వ్యక్తులు

సి) మైనరు తరఫున గార్డియన్

డి) జన్మ దినాన్ని గురించి సంతృప్తికరమైన సాక్ష్యాన్ని చూపిన తర్వాత, సముచితమైన మొత్తాలకు మైనరు తనంతటతాను.

ఇ) మరో వ్యక్తి తరఫున ఒక వ్యక్తి-మరో వ్యక్తి మైనారిటీ రావడం వల్లగానీ, పెళ్ళి చేసుకోవడం వల్లగానీ, నిర్ణీత సమయంలో గానీ డిపాజిట్లు తిరిగి తీసుకోవడమవుతుందనే షరతు మీద.

ఎఫ్) పాఠశాలలు, క్లబ్బులు, ఆస్పత్రులు, ధర్మాదాయ దేవాదాయ సంస్థలు, మొదలైన వ్యాపారేతర సంస్థల సెక్రటరీలు, ట్రెజరర్లు, మేనేజర్లు లేదా ఇతరత్రా అధికారులు.

B R A O U

గడువు తేదీకి ముందే డిపాజిటర్ ఖాతాను ముగించవచ్చు. అయితే వడ్డీని తక్కువ రేటులో ఇస్తారు. ఈ ఖాతాలను ఛార్జీ లేకుండా ఒక బ్రాంచి నుంచి మరో బ్రాంచికి మార్చుకోవచ్చు. అంతే కాకుండా ఖాతాను ఒక వ్యక్తిగాని, కొంత మంది వ్యక్తులు గాని, మైనరు పేరు మీద గార్డియన్ గానీ, మైనరుగాని తెరవవచ్చు. వడ్డీతోపాటు, సంకుచితమైన మొత్తాన్ని చివరి వాయిదా మొత్తం చెల్లించిన ఒక నెల రోజుల లోపల చెల్లిస్తారు.

## 28.5 కరెంట్ ఖాతాలు

మొత్తాలు చెల్లిస్తూ, తీసుకొంటూ వుండే అవిచ్ఛిన్నమైన ఖాతాను కరెంట్ ఖాతా అంటారు. బ్యాంకరు ఆ ఖాతా మీద డిమాండ్లను ఆదరిస్తూ ఉండాలి. అందుచేత వాటిని డిమాండ్ డిపాజిట్లు అని గానీ, డిమాండ్ బాధ్యతలు అని గానీ అంటారు. ఈ ఖాతాల్ని సాధారణంగా వ్యాపారస్తులు, జాయింట్ స్టాక్ కంపెనీలు, ప్రభుత్వ సంస్థలు మొదలైనవి తెరుస్తాయి. ఆ ఖాతాల్లో బ్యాంకింగ్ వ్యవహారాలు ఎక్కువగా, తరచుగా ఉంటాయి. కరెంట్ ఖాతాల ప్రత్యేకాంశాలు కొన్నింటిని కింద చర్చించడమైంది.

ఎ) ఖాతాదార్ల సౌకర్యాలకు కరెంట్ ఖాతాలు ఎంతో తోడ్పడతాయి. హెచ్చు మొత్తాలను భౌతికంగా తీసుకెళ్ళి ఇవ్వనక్కరలేదు. అందులో ఉన్న రిస్క్ నుంచి తప్పించుకోవచ్చు.

బి) ఈ ఖాతాల్లోని డిపాజిట్లను డిమాండ్ మీద వెంటనే చెల్లించాలి కాబట్టి, బ్యాంకులు హెచ్చు నగదు రిజర్వులను ఉంచుకోవాలి.

సి) ఈ ఖాతా నిర్వహణ వ్యయం హెచ్చుగా ఉంటుంది. బ్యాంకరు ఎక్కువసార్లు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఖాతాదారు చెక్కులపై, బిల్లులపై, డ్రాఫ్టులపై సొమ్ము వసూలు చేయాల్సి ఉంటుంది. అందుచేతనే కరెంటు ఖాతాల్లో ఉన్న క్రెడిట్ నిల్వలపై బ్యాంకర్లు వడ్డీని చెల్లించరు.

డి) కరెంట్ ఖాతాను విడి వ్యక్తులు గానీ, సంస్థలకు గాని, బ్యాంకుకు తెల్సిన వారికి, లేదా బ్యాంకు ఖాతాదార్లకు తెల్సిన వారికి ఛార్జీ లేకుండా తెరవవచ్చు. ఖాతాను తెరవడానికి కనీసపు నిల్వ రూ. 100. దానిని ఎల్లప్పుడూ పోషిస్తూ ఉండాలి.

ఇ) బ్యాంకుతో ప్రత్యేకమైన ఏర్పాటు చేసుకొని ఖాతాలో ఓవర్‌డ్రాఫ్టు తీసుకోవచ్చు. అట్లాంటి ప్రత్యేక ఏర్పాటు లేకుండా చెక్కులు వ్రాస్తే, వాటిని బ్యాంకరు అనాదరణ చేస్తాడు.

## 28.6 కరెంట్, సేవింగ్స్ ఖాతాలను తెరవడం

బ్యాంకులో ఖాతాను తెరిస్తే, బ్యాంకరు-ఖాతాదారు మధ్య సంబంధం ఏర్పడుతుంది. ఈ సంబంధం వల్ల బ్యాంకరు మీద ఎన్నో బాధ్యతలు ఏర్పడతాయి. కాబట్టి ఖాతాదారు పేరు మీద ఖాతా తెరిచేటప్పుడు అతను ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. కింద పేర్కొన్న జాగ్రత్తలను బ్యాంకరు తీసుకోవాలి:

ఎ) బ్యాంకు నిర్ణయించిన ఫారం మీద ఖాతాదారు ఖాతాను తెరవడానికి తన అభ్యర్థన పెట్టాడా, లేదా అని బ్యాంకరు చూసుకోవాలి. దరఖాస్తుదారు ఆ ఫారంలో తన పేరు, చిరునామా, వృత్తి, నమూనా సంతకం, రిఫర్ చేసిన వారి సంతకాలు నింపాలి. బ్యాంకు విధించే నియమనిబంధనలకు తాను బద్ధుడై ఉంటానని దరఖాస్తుదారు ప్రమాణం చేయాలి.

బి) ఖాతా తెరిచే ముందు ఖాతాదారు వాస్తవ స్థితిని బ్యాంకరు సరిచూడాలి. ఖాతా తెరిచే ఖాతాదారును బ్యాంకు యొక్క మరో ఖాతాదారు పరిచయం చేయాలి. పరిచయం చేసే ఖాతాదారు గౌరవనీయుడైన వ్యక్తి అయి ఉండాలి. ఈ విషయంలో బ్యాంకరు జాగ్రత్తలు తీసుకోవాలి.

సి) బ్యాంకు రికార్డు కోసం ఖాతా తెరిచే వ్యక్తి తన నమూనా సంతకాన్ని నిర్ణీత ఫారంపై ఇవ్వాలి. ఈ సంతకం చేసిన కార్డును బ్యాంకరు భద్రపర్చి ఖాతాదారు చెక్కును జారీ చేసినప్పుడు, చెల్లింపునకు ముందు సరిచూడాలి. ఈ పద్ధతి వల్ల పొరపాటుకి తావు ఉండదు.

BRAOU

జి) భాగస్వామ్య సంస్థలు, జాయింట్ స్టాక్ కంపెనీలు మొదలైనవి కూడా ప్రావిడెంటు ఫండ్ వంటి ప్రత్యేక నిధుల్ని ఉంచడానికి సేవింగ్స్ ఖాతాల్ని తెరవ వచ్చు. అయితే అవి వ్యాపారాన్ని కొనసాగించడానికి సేవింగ్స్ బాంకు ఖాతాలు తెరవరాదు.

**(ii) విత్‌డ్రాయల్స్ మీద ఆంక్షలు**

నిర్ణీత సమయంలో ఖాతాదారు సొమ్ము తీసుకొనే సమయాలపైన ఆంక్షలు విధించడం జరిగింది. విత్ డ్రాయల్స్ సంఖ్య పరిమితికి మించితే సర్వీస్ ఛార్జీలను విధించడం జరుగుతుంది.

**(iii) డిపాజిట్లపై ఆంక్షలు**

సేవింగ్స్ ఖాతాను ఎంత మొత్తానికైనా తెరవవచ్చు. అయితే కనీసపు మొత్తం రూ. 5. ఈ కనీసపు మొత్తాన్ని తప్పకుండా ఖాతాలో ఉంచాలి. ఆరు మాసాలు, అంతకు పైగా కనీసం మొత్తం ఖాతాలో లేకపోతే, దానిని ముగింపు చేయడం జరుగుతుంది. చెక్కు సౌకర్యాన్ని కలగజేస్తే కొన్ని బాంకులు కనీసపు మొత్తం రూ. 100 ఉండాలనే ఆంక్షను విధిస్తాయి.

**(iv) వడ్డీ చెల్లింపు**

సేవింగ్స్ ఖాతల మొత్తాలపై 5 శాతం వడ్డీని ఇస్తారు. మూడు మాసాలకొకసారి గానీ, ఇంకా ఎక్కువ కాల వ్యవధికి గానీ వడ్డీని లెక్కిస్తారు. రూ. 25 కోట్లకు తక్కువ డిపాజిట్లు గల షెడ్యూల్డ్ వాణిజ్య బాంకులు తమ విచక్షణను ఉపయోగించి 1/4 శాతం అదనపు వడ్డీని ఇవ్వవచ్చు. గ్రామీణ బాంకులు అదనంగా 1/2 శాతం వడ్డీని ఇవ్వవచ్చు.

**(v) డిపాజిటర్ మరణం**

డిపాజిటర్ మరణంతో ఖాతాలో ఉన్న మొత్తాన్ని వారసత్వపు సర్టిఫికెట్ చూపిన మీదట న్యాయాత్మకమైన వారసులకు చెల్లించడం జరుగుతుంది.

---

అవగాహన ప్రశ్న – 1:

---

ఖాతాదార్ల రకం, వడ్డీ రేటు, డబ్బు తీసుకోవడం **(withdrawal)** విషయాలలో సేవింగ్స్ బాంకు, కరెంటు ఖాతాల మధ్య తేడాలను తెల్పండి.

---

---

---

---

---

---

## 28.4 రికరింగ్ లేదా క్యుములేటివ్ ఖాతాలు

ఈ ఖాతాను ఇటీవలనే బాంకులు ప్రవేశపెట్టాయి. ఇది సేవింగ్స్ ఖాతా మీద వచ్చిన మార్పు. ఈ ఖాతా వెనుక వున్న ఉద్దేశం ప్రజల్లో పొదుపు ప్రవృత్తిని హెచ్చు వడ్డీ ఇవ్వడం ద్వారా పెంపొందించడం. నిర్ణీత కాలం వరకూ డిపాజిట్లను రూ. 5 లేదా రూ. 10 మల్టిపుల్స్‌తో చేయవచ్చు. రికరింగ్ డిపాజిట్ కాల వ్యవధి బాంకు బాంకుకూ మారుతూ ఉంటుంది.

BRAOU

## 28.7 ఖాతాలను నిర్వహించడం

బ్యాంకరుతో ఖాతా తెరవగానే, ఖాతాదారుతో వ్యవహారాలు జరుపుతారు. అంటే ఖాతాదారు బ్యాంకులో డబ్బునుగానీ, చెక్కుల్ని గానీ, బిల్లుల్ని గానీ డిపాజిటు చేస్తారు. బ్యాంకు నుంచి చెక్కుల ద్వారా సొమ్మును 'విత్‌డ్రా' చేస్తారు. ఖాతా నిర్వహణలోని వివిధాంశాలను కింద చర్చించడమైంది.

బ్యాంకింగ్ వ్యాపారం ముఖ్యాంశమేమిటంటే ప్రతి వ్యవహారానికి మద్దతుగా ప్రత్యేకమైన స్లిప్ గానీ, పత్రంగానీ ఉండాలి. చెక్కుల్ని, డ్రాఫ్టుల్ని, బిల్లుల్ని బ్యాంకులో డిపాజిటు చేసేటప్పుడు ఖాతాదారు చెల్లింపు చీటీ (Pay-in-Slip) పూర్తి చేయాలి. దానినీ, దాని కౌంటర్ ఫాయిల్‌నీ ఖాతాదారు పూర్తి చేసి కాషియర్‌కు ఇస్తే, దాని కౌంటర్ ఫాయిల్ మీద సంతకం చేసి, బ్యాంకు ముద్రవేసి ఖాతాదారుకు కాషియర్ ఇస్తారు. చెల్లింపు చీటీ ఆధారంగా బ్యాంకు క్లర్క్ తగిన క్రెడిట్ పద్దుల్ని ఖాతాదారు ఖాతాలో వేస్తారు.

చెక్కు పుస్తకంలో ఉన్న చెక్కు పత్రాలను ఉపయోగించి ఖాతాదారు డబ్బును బ్యాంకు నుంచి విత్‌డ్రా చేస్తారు. సేవింగ్స్ బ్యాంకు విషయంలో కనీసపు మొత్తం రూ. 100/- బ్యాంకులో ఉంచే ఖాతాదార్లకే చెక్కు పుస్తకాన్ని జారీ చేయడం జరుగుతుంది. అట్లా కాని వారు 'విత్ డ్రాయల్ ఫారం' ద్వారా బ్యాంకు నుంచి సొమ్ము తీసుకోవాల్సి ఉంటుంది. అయితే దానితో పాటు ఖాతాదారు 'పాస్ బుక్'ను అందివ్వాలి.

బ్యాంకరుకూ, ఖాతాదారుకూ మధ్య జరిగే వ్యవహారాలన్నీ 'పాస్ బుక్'లో రికార్డు చేయడం జరుగుతుంది. అప్పుడప్పుడూ ఖాతాదారు 'పాస్ బుక్'ను బ్యాంకరుకు సమర్పించి, అందులో పద్దులు తాజాగా ఉండేటట్లు చూసుకోవాలి. ఖాతాదారుకు పాస్ బుక్ ఎంతో ముఖ్యమైంది.

ఖాతాదారు ఖాతాకు పాస్ బుక్ వాస్తవమైన ప్రతిరూపమైనప్పటికీ, పాస్ బుక్‌లోని పద్దుల ఖచ్చితత్వాన్ని గురించి అభిప్రాయ భేదాలున్నాయి. పాస్ బుక్‌లో పద్దులు వేసేటప్పుడు బ్యాంకరు కొన్ని తప్పులు చేయవచ్చు. కాబట్టి ఖాతాదారు ఖాతాకు పాస్ బుక్ నిశ్చాయక సాక్ష్యం అవుతుందా, కాదా అనేది వివాదాంశం. పాస్ బుక్ యొక్క న్యాయాత్మక స్థితిని గురించి కింద చర్చించడమైంది.

(i) ఖాతాదారుకు అనుకూలంగా ఉన్న పద్దుల ప్రభావం

డెబిట్ వైపున గానీ క్రెడిట్ వైపునగానీ తప్పుడు పద్దులు ఉండటం వల్ల ఒక్కొక్కప్పుడు ఖాతాదారు ఖాతా ఎక్కువ క్రెడిట్ నిల్వ చూపెట్టవచ్చు. అప్పుడు న్యాయాత్మక స్థితి ఇట్లా ఉంటుంది.

పాస్ బుక్‌ను బ్యాంకరు తయారు చేస్తారు. అది బ్యాంకరుకు సాక్ష్యంగా పరిణమిస్తుంది. అందులో ఉన్న పద్దుల్ని విశ్వసించి వాటి ప్రకారం ఖాతాదారు వ్యవహరించడంలో తప్పులేదు. పాస్ బుక్ హెచ్చు మొత్తాన్ని చూపితే, దాని ప్రకారం ఖాతాదారు సొమ్ము 'డ్రా' చేస్తే, ఖర్చు పెడితే, ఆ ఎక్కువ మొత్తాన్ని ఖాతాదారు నుంచి బ్యాంకరు వసూలు చేయలేడు.

పైన పేర్కొన్న ఎస్టోపెల్ సూత్రానికి కొన్ని మినహాయింపులున్నాయి. ఖాతాదారు తన ఖాతా పుస్తకాల్ని క్రమం తప్పకుండా వ్రాస్తూ వుంటే, బ్యాంకుకు క్రమం తప్పకుండా పాస్ బుక్ పంపుతూ ఉంటే, ఖాతాదారు, పై భావనతో వ్యవహరించడానికి వీల్లేదు. పాస్ బుక్‌ను తనిఖీ చేయాల్సిన బాధ్యత ఖాతాదారుపై లేకపోయినప్పటికీ, ఖాతాదారు అమాయకత్వాన్ని స్థాపించడం కష్టం. ఖాతా పుస్తకాల్ని అతను క్రమబద్ధంగా మెయింటెయిన్ చేస్తాడు కాబట్టి పాస్ బుక్‌లో తప్పుడు పద్దులు పడితే అతనికి తెలిసి ఉండాలి.

ఇప్పుడు బ్యాంకులు నియతకాలికంగా ఖాతాదార్లకు ధ్రువీకరణ చీటీలను జారీ చేస్తున్నవి. వాటిల్లో, ఫలానా తేదీనగల నిల్వను తెలియజేయడం జరుగుతుంది. ఆ ధ్రువీకరణ చీటీ మీద సంతకం పెట్టడం ద్వారా ఖాతాదారు ఆ నిల్వను ఒప్పుకుంటాడు. ధ్రువీకరణ చీటీ మీద ఖాతాదారు సంతకం చేయడం ద్వారా ఖాతాలోని డెబిట్లకు ఖాతాదారు బద్ధుడవుతాడని ఎస్ప్రాఇస్మల్ V. ఇండియన్ బ్యాంకు లిమిటెడ్ (1963) అనే కేసులో కేరళ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

BRAOU

**ii) బాంకరుకు అనుకూలంగా తప్పుడు పద్దుల ప్రభావం**

ఒక్కొక్కప్పుడు పాస్ బుక్‌లో పడిన తప్పు పద్దు బాంకరుకు అనుకూలంగా మారవచ్చు. ఈ విషయంలో న్యాయాత్మక స్థితి ఇట్లా ఉంటుంది.

ఎ) తప్పును కనిపెట్టగానే దానిని సత్వరమే ఖాతాదారు సవరింపజేయవచ్చు. తప్పుగా డెబిట్ చేసిన లేదా క్రెడిట్ చేయడానికి మర్చిపోయిన మొత్తాన్ని తిరిగి రాబట్టుకొనే హక్కు ఖాతాదారుకు ఉంటుంది.

బి) అయితే తప్పును సవరింపజేసే ఖాతాదారు హక్కుకు ఒక పరిమితి ఉంది. ఖాతాదారు ప్రవర్తన వల్ల పాస్ బుక్‌లో పద్దుల ఖాతా పరిష్కారమైతే, ఆ విషయంలో ఖాతాదారు నిర్లక్ష్యం రుజువైతే, తత్ఫలితంగా బాంకరు పరిస్థితి ప్రతికూలంగా ఏర్పడితే, పాస్ బుక్‌లోని పద్దుల్ని గురించి ఖాతాదారు తగాదా పెట్టుకోవడానికి వీల్లేదు.

---

**28.8 బాంకు ఖాతాను మూసివేయడం**

---

బాంకరు, ఖాతాదారు మధ్య సంబంధం కాంట్రాక్టు ఫలితంగా ఏర్పడినటువంటిది. కాబట్టి ఆ సంబంధాన్ని ఒకరికి మరొకరు నోటీసు ఇవ్వడం ద్వారా తెంచుకోవచ్చు. అయితే, న్యాయశాస్త్రరీత్యా ఒక్కొక్కప్పుడు బాంకరు ఖాతాను ముగింపు చేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో బాంకరు యొక్క హక్కులు, బాధ్యతల్ని కింద పేర్కొనడమైంది.

ఎ) తన ఖాతాను ముగించవల్సిందిగా ఖాతాదారు బాంకర్ను కోరితే, ఆ విధంగా బాంకరు అతని ఖాతాను ముగింపు చేయాలి.

బి) దీర్ఘకాలంగా ఖాతా అమలులో లేకపోతే, ఆ ఖాతాను ముగింపు చేసి, అందులో మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోమని ఖాతాదార్ను బాంకరు కోరవచ్చు. లేదా ఆ మొత్తాన్ని బాంకరు 'క్లెయిం చేయని డిపాజిట్ ఖాతా'కు బదిలీ చేయవచ్చు.

సి) ఖాతాదారు అవాంఛనీయమైన వ్యక్తి అయితే, చెక్కులు, బిల్లులు ఫోర్జరీ చేసే అలవాటు గలవాడైతే, సొమ్ము లేకుండా చెక్కులు జారీ చేసే వ్యక్తి అయితే, ఓవర్ డ్రాఫ్టులు, ఋణాలపైన చెల్లింపులు చేయకుండా ఉంటే-అతని ఖాతాను బాంకరు ముగింపు చేయవచ్చు.

డి) ఖాతాదారు మరణించినట్లు తెలుసుకోగానే, అతని ఖాతాను బాంకరు ముగింపు చేయాలి.

ఇ) ఖాతాదారుకు పిచ్చెక్కిందని బాంకరుకు నోటీసు వస్తే, అతని ఖాతా నుంచి చెల్లింపుల్ని నిలుపుదల చేయాలి.

ఎఫ్) ఖాతాదారు దివాలా తీసినా, బాంకరు, ఖాతాదారు మధ్య సంబంధాలు సడలిపోతాయి. ఖాతాదారు ఖాతాలోని క్రెడిటు నిల్వను దివాలా తీసిన ఖాతాదారు అఫీషియల్ రిసీవర్ ఖాతాకు బదిలీ చేయడమవుతుంది.

జి) కోర్టు నుంచి గార్నిషీ ఆర్డరు రాగానే, ఖాతాదారు ఖాతా నుంచి చెల్లింపుల్ని చేయడాన్ని బాంకరు నిలుపుదల చేయాలి.

హెచ్) మూడో పార్టీకి ఫలానా మొత్తాన్ని అసైన్ చేస్తూ బాంకరుకు నోటీసు వస్తే, ఆ పార్టీకి ఆ మొత్తాన్ని చెల్లించాల్సిన బాధ్యత బాంకరుపైన ఉంటుంది.

---

అవగాహన ప్రశ్న–2:

---

బాంకరు తన ఖాతాదారు ఖాతాను ముగింపు చేసే సందర్భాలను పేర్కొనండి.

----------------------------------------------------------------------

----------------------------------------------------------------------

B R A O U

## 28.9 సారాంశం

వివిధ రకాల ప్రజల అవసరాలకు అనుగుణంగా బాంకులు అనేక రకాల ఖాతాలను రూపొందించాయి. వాటిలో ముఖ్యమైనవి, ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలు, సేవింగ్స్ బాంకు ఖాతాలు, రికరింగ్ డిపాజిట్ ఖాతాలు, కరెంట్ ఖాతాలు. ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలలో నిర్ణీతమైన కాలానికి డబ్బు డిపాజిట్ చేస్తారు. ఆ కాలం ముగిసాకనే డిపాజిట్లను తిరిగి చెల్లిస్తారు. ఈ డిపాజిట్ల మీద హెచ్చు వడ్డీని చెల్లిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ల మీద బాంకు నుండి అప్పు కూడా పొందవచ్చును. ఒకవేళ డిపాజిటర్ కావాలనుకుంటే గడువు తేదీ కంటే ముందే డిపాజిట్‌లోని మొత్తాన్ని వాపసు తీసుకోవచ్చు. అయితే డిపాజిటర్‌కు చెల్లించవలసిన వడ్డీని కొంత తగ్గించడం జరుగుతుంది. సేవింగ్స్ బాంకు ఖాతాలు వ్యాపారేతర ఖాతాదార్ల కోసం ఉద్దేశించబడినవి. వీటిలో ఖాతాదారు వారి చిన్న చిన్న పొదుపు మొత్తాలను డిపాజిట్ చేస్తారు. అయితే నిర్ణీత సమయంలో ఖాతాదారు సొమ్ము తీసుకొనే సమయాలపై కొన్ని ఆంక్షలు విధించడం జరుగుతుంది. రికరింగ్ ఖాతాల ఉద్దేశమేమిటంటే ప్రజలకు హెచ్చు వడ్డీనిచ్చి పొదుపు ప్రవృత్తిని ప్రోత్సహించడం. సేవింగ్స్ బాంకు ఖాతాలో కంటె దీనిలో ఎక్కువ వడ్డీ లభిస్తుంది. బాంకింగ్ వ్యవహారాలు ఎక్కువగా, తరచుగా ఉండే వ్యాపారులు వంటివారు కరెంట్ ఖాతాలను తెరుస్తారు. ఈ ఖాతాలో ఖాతాదారు తన ఇష్టం వచ్చినప్పుడు డబ్బు డిపాజిట్ చేయవచ్చు, తీసుకోవచ్చు. సాధారణంగా ఈ ఖాతాలలో వడ్డీని అనుమతించరు.

నిర్ణయించిన ఫారంలో ఖాతాను తెరవడానికి బాంకరుకు అభ్యర్థన పెట్టుకొన్నప్పుడు బాంకు ఖాతా తెరవబడుతుంది. ఖాతా తెరిచే వ్యక్తిని బాంకులోని ఖాతాదారు బాంకుకు పరిచయం చేయాల్సి ఉంటుంది. ఖాతాను తెరచిన తర్వాత చెల్లింపు చీటీల ద్వారా డబ్బు డిపాజిట్ చేయడం, 'విత్ డ్రాయల్ ఫారం' లేదా చెక్కు ద్వారా డబ్బు తీసుకోవడం జరుగుతుంది. బాంకరు-ఖాతాదారు మధ్యని వ్యవహారాలను పాస్ బుక్‌లో నమోదు చేస్తారు. వీటన్నింటిని బాంకరే చేయడం జరుగుతుంది. ఈ పద్ధులను రాసేటప్పుడు ఏమైనా తప్పులు దొర్లినట్లయితే అవి ఖాతాదారునికో లేదా బాంకరుకో అనుకూలంగా ఉండవచ్చు. కొన్ని సందర్భాలలో బాంకరు తన ఖాతాదారు ఖాతాను ముగింపు చేయవచ్చును. అవి: దీర్ఘకాలంగా ఖాతా అమలులో లేకపోతే, ఖాతాదారు మరణించినట్లయితే, ఖాతాదారు పిచ్చివాడైతే, మొదలైనవి.

## 28.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1\. i) వారి చిన్న చిన్న పొదుపు మొత్తాలను డిపాజిట్ చేయగోరే వ్యాపారేతర వ్యక్తులు సేవింగ్స్ బాంకు ఖాతాలను తెరుస్తారు. కాని కరెంట్ ఖాతాలను ఎక్కువగా, తరచుగా బాంకు వ్యవహారాలుండే వ్యాపారస్థులు తెరుస్తారు.

ii) సేవింగ్స్ బాంకు ఖాతాలలోని డిపాజిట్లపై వడ్డీ చెల్లించగా, కరెంట్ ఖాతాలలోని జమ నిల్వలపై ఎలాంటి వడ్డీ చెల్లించరు.

iii) సేవింగ్స్ బాంకు ఖాతాల విషయంలో ఒక నిర్ణీత సమయంలో ఖాతాదారు సొమ్ము తీసుకొనే సమయాలపైన ఆంక్షలు విధించడం జరిగింది. అయితే కరెంట్ ఖాతాల విషయంలో అలాంటి ఆంక్షలేమీ ఉండవు.

2\) i) ఖాతాదారు తన ఖాతాను ముగించవల్సిందిగా బాంకరును కోరినప్పుడు

ii) దీర్ఘకాలంగా ఖాతా అమలులో లేనప్పుడు

iii) ఖాతాదారు అవాంఛనీయ వ్యక్తి అయినప్పుడు

iv) బాంకరు ఖాతాదారు మరణించినట్లు తెలుసుకొన్నప్పుడు

BRAOU

v) ఖాతాదారు దివాలా తీసినప్పుడు

## 28.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. కరెంట్, సేవింగ్స్ బ్యాంకు, ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతాల మధ్య వ్యత్యాసాలను తెల్పండి.
2. ఖాతాదారు ఖాతాను ఏయే పరిస్థితుల్లో బ్యాంకరు ముగింపు చేయాలో వివరించండి.
3. పాస్ బుక్‌లో చేసిన తప్పులు పద్దుల ప్రభావాన్ని వివరించండి.
4. ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతాలకు సంబంధించి వివిధ అంశాలను వర్ణించండి.

### బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి:

1. ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతాకు, కరెంట్ ఖాతాకు ముఖ్య తేడా ఏమిటి?
2. జాయింట్ పేర్లతో ఫిక్సెడ్ ఖాతాను తెరిస్తే బ్యాంకరు పరిస్థితిని వివరించండి.
3. ఫిక్సెడ్ డిపాజిట్ల మీద సొమ్ము చెల్లించే పద్ధతిని వివరించండి.
4. ఖాతాలను తెరచేటప్పుడు బ్యాంకరు తీసుకోవల్సిన జాగ్రత్తలేమిటి?
5. సేవింగ్ బ్యాంకు ఖాతాలంటే ఏమిటి? వాటిని ఎవరు తెరవవచ్చు?
6. వీటిని వివరించండి:
   i) రికరింగ్ డిపాజిట్ ఖాతాలు;
   ii) ఫిక్సెడ్ డిపాజిట్ రసీదు;
   iii) సేవింగ్స్ ఖాతాలు.

B R A O U

## 28.12 సిఫారసు చేసిన పుస్తకాలు


| | | |
|---|---|---|
| 1. తెలుగు అకాడమి | : | బ్యాంకింగ్ సిద్ధాంతం, ఆచరణ |
| 2. Davar R.S. | : | Law and Practice of Banking |
| 3. Srivastava P.K | .: | Banking Theory and Practice |
| 4. Sundaram K.P.M. & Varshney P.M. | : | Banking Law and Pratice |
| 5. Tannan M.L. | : | Banking Law and Practice |


## 28.13 పదకోశం

| | | |
|---|---|---|
| చెక్కు పుస్తకం | : | బ్యాంకు నుంచి సొమ్మును తిరిగి తీసుకోడానికి ఉపయోగపడే ఖాళీ చెక్కు పత్రాలు ఇందులో ఉంటాయి. |
| కరెంటు అకౌంటు | : | ఇది ఎప్పుడూ కొనసాగే ఖాతా. ఇందులో అవిచ్ఛిన్నంగా సొమ్మును చెల్లించడం, తిరిగి తీసుకోవడం జరుగుతుంటుంది. |
| ఫిక్సెడ్ డిపాజిట్ | : | నిర్దిష్ట కాల వ్యవధికి బ్యాంకరు వద్ద డిపాజిట్ చేసిన మొత్తం |
| ఫిక్సెడ్ డిపాజిట్ రశీదు | : | బ్యాంకరు తాను ఖాతాదారు నుంచి ఫిక్సెడ్ డిపాజిట్‌ను స్వీకరించినప్పుడు ఆ మొత్తాన్ని చెల్లిస్తానని ఇచ్చే హామీ పత్రం. |

జాయింటు ఖాతా : ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులతో బాంకరు వద్ద జాయింటుగా తెరచిన ఖాతా.

అఫీషియల్ రిసీవర్ : దివాలా తీసిన వ్యక్తుల ఆస్తుల్ని నిర్వహించడానికి నియమితుడైన వ్యక్తి.

పాస్ బుక్ : ఖాతాదారుకు బాంకరు జారీ చేసే చిన్న పుస్తకమిది. వారిద్దరి మధ్య జరిగే వ్యవహారాలను ఇందులో రాస్తారు. బాంకరు దగ్గర గల ఖాతాదారు ఖాతాకు ఇది నకలు.

చెల్లింపు చీటీ పుస్తకం : నగదు, చెక్కులు, డ్రాఫ్టులు, బిల్లులు మొదలైనవి డిపాజిట్ చేసేటప్పుడు ఈ చీటీలను ఖాతాదారులు నింపుతారు. ఈ పుస్తకంలో బిల్లులు గల కౌంటరు ఫాయిలు చీటీలు ఉంటాయి.

BRAOU

# భాగం–29: ప్రత్యేక రకమైన ఖాతాదార్లు

విషయక్రమం

29.0 ఉద్దేశాలు
29.1 పరిచయం
29.2 మైనర్లు
29.3 వివాహిత స్త్రీ
29.4 పరదా స్త్రీలు
29.5 పిచ్చివాళ్ళు
29.6 తాగుబోతులు
29.7 జాయింట్ ఖాతాదార్లు
29.8 భాగస్వామ్య సంస్థలు
29.9 ఎగ్జిక్యూటర్లు, అడ్మినిస్ట్రేటర్లు
29.10 ట్రస్టీలు
29.11 జాయింట్ స్టాక్ కంపెనీలు
29.12 స్థానిక సంస్థలు
29.13 క్లబ్బులు, పాఠశాలలు, కమిటీలు, సొసైటీలు మొదలైనవి
29.14 సమిష్టి హిందూ కుటుంబాలు
29.15 సారాంశం
29.16 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
29.17 మాదిరి పరీక్షా ప్రశ్నలు
29.18 సిఫారసు చేసిన పుస్తకాలు
29.19 పదకోశం

## 29.0 ఉద్దేశాలు

ఈ భాగంలో బాంకరు తన ప్రత్యేకమైన ఖాతాదార్లతో ఎలా వ్యవహరిస్తాడో తెలుసుకొందాం.

ప్రత్యేక తరహాలకు చెందిన బాంకు ఖాతాదార్లను, వారితో వ్యవహరించేటప్పుడు బాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చర్చించడం ఈ భాగం ఉద్దేశాలు.

ఈ భాగాన్ని చదివిన తర్వాత, మీరు:

- మైనర్లు, వివాహిత స్త్రీల ఖాతాలు తెరవడానికి, ఆ ఖాతాలను నిర్వహించడానికి బాంకరు తీసుకోవల్సిన జాగ్రత్తలను తెల్పగలగాలి;
- పరదా స్త్రీలు, పిచ్చివాళ్ళు, తాగుబోదులతో బాంకరు ఎలా వ్యవహరిస్తాడో వివరించగలగాలి;
- జాయింట్ ఖాతాలను తెరవడంలో బాంకరు తీసుకోవాల్సిన చర్యలను పేర్కొనగలగాలి;
- భాగస్వామ్య సంస్థలు, ఎగ్జిక్యూటర్లు, అడ్మినిస్ట్రేటర్లతో బాంకరు ఎట్లా వ్యవహరిస్తాడో వర్ణించగలగాలి;
- ట్రస్టీలు, స్థానిక సంస్థలు, సమిష్టి హిందూ కుటుంబాలు, క్లబ్బులు, కమిటీలు, సొసైటీల ఖాతాలను తెరవడంలో బాంకరు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను పేర్కొనగలగాలి.

## 29.1 పరిచయం

బ్యాంకు ఖాతాదార్లను స్థూలంగా మూడు తరగతులుగా విభజించవచ్చు; (ఎ) వ్యాపారస్తులు కాని విడి వ్యక్తులు, (బి) వ్యాపారం చేసే, చేయని విడి వ్యక్తులు, సంస్థలు, (సి) జాయింట్ స్టాక్ కంపెనీలు. వ్యక్తుల విషయంలో ఇద్దరూ లేదా అంతకంటె ఎక్కువ మందితో ఖాతాను తెరవవచ్చు. అట్లాంటి ఖాతాను జాయింట్ ఖాతా అంటారు. అయితే విడి వ్యక్తులందరూ ఒకేరకంగా ఉండరు. వారు ఖాతాదారు పరిధిలో కొంత వరకే ఖాతాదార్లుగా పరిగణించబడతారు. ఎందుకంటే వారిలో ఏదో ఒక విధంగా న్యాయాత్మక లోపం ఉండవచ్చు. వాళ్ళకి మెజారిటీ వెళ్ళిన వయస్సు రాకపోవచ్చు; మానసిక ఆరోగ్యం లేకపోవచ్చు; జాయింట్ ఖాతాదార్లు కావచ్చు; లేదా చట్టం కల్పించిన వ్యక్తులు కావచ్చు. ఈ అశక్తత గల ఖాతా దార్లకు ఖాతా తెరవడానికి అనుమతి లభించవచ్చు. అయితే అడ్వాన్సులు ఇచ్చేటప్పుడు రకరకాల సాంకేతిక ఇబ్బందులు ఉత్పన్నం కావచ్చు. కాబట్టి బ్యాంకరు తన శ్రేయస్సు కోసం అవసరమైన జాగ్రత్తలను బ్యాంకరు తీసుకోవాలి. ఈ ప్రత్యేక రకమైన ఖాతాదార్లతో బ్యాంకరు సంబంధం, వారితో వ్యవహరించేటప్పుడు బ్యాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ భాగం చర్చిస్తుంది.

## 29.2 మైనర్లు

ఇండియన్ మెజారిటీ చట్టం 1875, ఎక్షను 3 ప్రకారం 18 ఏళ్ళ వయసుకు లోపుగల వారందరిని మైనర్లు అంటారు. అయితే ఈ వ్యక్తులకు కోర్టు వారు సంరక్షకుని నియమిస్తే వాళ్ళ మైనారిటీ 21 సంవత్సరముల వరకు పొడిగించడం జరుగుతుంది. ఇండియన్ కాంట్రాక్టు చట్టం, 1872 ప్రకారం మైనరుకు కాంట్రాక్టులో ప్రవేశించే అర్హత లేదు. మైనరుతో చేసికొన్న ఎగ్రిమెంట్లు ఏవీ చెల్లవు. కాబట్టి తాను అప్పుగా తీసుకొన్న సొమ్మును తిరిగి చెల్లించాల్సిన బాధ్యత మైనరుకు ఉండదు. అంతేకాకుండా అప్పు తీసికోడానికి ఏమైనా సెక్యూరిటీలను కుదువ పెట్టితే వాటిని రాబట్టుకోవచ్చు. మైనరు ఎల్లప్పుడు తన బాల్యాన్ని అడ్డుగా పెట్టుకొని వాదించవచ్చు. తాను మేజరునని అబద్ధమాడి అప్పు తీసికొన్నా, కాంట్రాక్టులో ప్రవేశించినా మైనరునని వాదించడానికి ఎవరు అడ్డగించడానికి వీలులేదు.

ఏమైనప్పటికీ మైనరు ఖాతాను తెరవటానికి అభ్యంతరమేమి ఉండదు. అయితే మైనరుకు న్యాయాత్మకమైన అశక్తత ఉంది. కాబట్టి, అతనితో వ్యవహరించేటప్పుడు క్రింద పేర్కొన్న జాగ్రత్తలను బ్యాంకరు తీసికోవాలి.

i) మామూలుగా మైనరు ఖాతాలను మైనరు, అతని సహజమైన గార్డియను జాయింటు పేర్ల మీద తెరుస్తారు. అయితే కేవలం మైనరు పేరుమీదే ఖాతాను తెరువడంలో ఇబ్బంది ఏమీ లేదు. అతని ఖాతా మాత్రం క్రెడిట్ నిల్వలో ఉంచాలి.

ii) సాధారణంగా మైనరుకు ఋణాలను మంజూరు చేయరాదు. ఓవరుడ్రాఫ్టు సౌకర్యాన్ని కల్పించరాదు. ఎందుకంటే మైనరును వ్యక్తిగతంగా బాధ్యుణ్ణి చేయడానికి వీలు లేదు. మూడవ వ్యక్తి గ్యారంటీ ఇచ్చినప్పటికీ అది చెల్లదు.

iii) అప్పు తెచ్చుకోడానికి ఏమైనా సెక్యూరిటీలను కదువపెడ్తే వాటిని మైనరు రాబట్టుకోవచ్చు. కాబట్టి ఈ విషయంలో సెక్యూరిటీలు ఉన్నా లేకపోయినా బ్యాంకరు పరిస్థితి ఒకే రకంగా ఉంటుంది.

iv) మైనరు చెక్కును గాని, బిల్లును గాని వ్రాయవచ్చు. ఎండార్సు చేయవచ్చు: బదిలీ చేయవచ్చు. వాటిని పుచ్చుకొన్న వ్యక్తికి మంచి హక్కు మూలము లభిస్తుంది. అట్లాంటి చెక్కు మీద గాని, బిల్లు మీద గాని మైనరుపై దావా వేయడానికి వీలులేదు.

v) సాధారణంగా మైనరు ఖాతాలో చెక్కులపై సొమ్ము వసూలు చేయరాదు. అతని పేరు మీద కరెంటు ఖాతాను తెరవరాదు.

BRAOU

**అవగాహన ప్రశ్న –1:**

మైనరు అంటే ఎవరు? మైనరుతో వ్యవహరించడంలో బాంకరు ఎందుకు జాగ్రత్త వహించాలి?

## 29.3 వివాహిత స్త్రీలు

ప్రస్తుతం అమలులో ఉన్న న్యాయశాస్త్రం ప్రకారం వివాహిత స్త్రీకి బాంకింగ్ వ్యవహారాలలో అశక్తత ఏమీ లేదు. ఒక స్త్రీ తన పేరు మీదనే బాంకులో ఖాతాను తెరవవచ్చు. ఖాతాను నిర్వహించవచ్చు. చెక్కులు వ్రాయవచ్చు. అయితే ఓవర్‌డ్రాఫ్టు సౌకర్యాన్ని కల్పించేటప్పుడు ఆమె తన సెక్యూరిటీలను బ్యాంకరు జాగ్రత్తగా పరిశీలించాలి. ఎందుకంటె ఆమె చేసిన అప్పులకు ఆమె ఆస్తులను సెక్యూరిటీగా పెట్టవచ్చు గాని భర్తకు గల ఆస్తులతో సంబంధం లేదు. అయితే క్రింది సందర్భాలలో భర్త బాధ్యుడవుతాడు.

i) భర్త అనుమతితో, అధికారంతో అప్పుచేసినప్పుడు.

ii) కుటుంబం గడవడానికి భర్త తగిన వనరులను సమకూర్చనప్పుడు, ఆ భార్య వాటి నిమిత్తం అప్పులు చేసినప్పుడు.

పైన పేర్కొన్న రెండు సందర్భాలలో మాత్రమే తన భర్త యొక్క పరపతిని కదుపపెట్టే వచ్చిన్న అధికారం ఆమెకుంటుంది. మిగతా సందర్భాలలో వివాహిత స్త్రీ యొక్క వ్యక్తిగత ఆస్తుల నుంచి మాత్రమే అప్పు మీద సొమ్మును వసూలు చేసుకోవలసి ఉంటుంది. వివాహిత స్త్రీ ఖాతాను భర్త ఖాతాతో జాయింటుగా తెరిచినప్పుడు బాంకరుకు శ్రేయస్కరంగా ఉంటుంది.

B R A O U

## 29.4 పరదా స్త్రీలు

పరదా స్త్రీ అంటే తన కుటుంబ సభ్యులకు తప్ప మిగతా వారికి కనబడకుండా ముసుగులో ఉండే స్త్రీ. అట్లాంటి స్త్రీని గుర్తు పట్టడం చాలా కష్టం. ఆమె సమ్మతిని అనుచిత ప్రభావం ద్వారా పొందినట్లుగా ఎవరైనా భావించవచ్చును. ఆమె సమ్మతిని స్వేచ్ఛగా పొందినట్లు ఋజువు చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టు చేసికొనే పార్టీపైనే ఉంటుంది. కాబట్టి సామాన్యంగా పరదా స్త్రీ పేరు మీద బాంకరు ఖాతాను తెరవడం మంచిది కాదు.

## 29.5 పిచ్చివాళ్లు

అవగాహనాశక్తి, హేతుబద్ధమైన విచక్షణాజ్ఞానం లోపించి తన చర్యలు ఎట్లాంటి ప్రభావాన్ని కలిగిస్తాయో గ్రహించలేని వ్యక్తిని పిచ్చివాడు అంటారు. ఇండియన్ కాంట్రాక్టు చట్టం, 1872 సెక్షన్ 12 ప్రకారం మానసిక వైకల్యం వల్ల పిచ్చివాళ్ళు కాంట్రాక్టులో ప్రవేశించడానికి అర్హులు కారు. అయితే పిచ్చిదనమనేది కొందరిలో తాత్కాలికం కావచ్చు. ఒక వ్యక్తి పిచ్చివాడు అయినప్పటికీ, మానసిక స్థితి సరిగ్గా ఉన్నప్పుడు అతను కాంట్రాక్టులో ప్రవేశించవచ్చు.

ఖాతాదారు యొక్క పిచ్చిదనానికి సంబంధించి బ్యాంకరుకు నోటీసు వస్తే, అతని ఖాతా వ్యవహారాల్ని నిలుపుదల చేయాలి. అయితే అతను పిచ్చిదనాన్నుంచి కోలుకున్నట్టు కోర్టు నుంచి ఉత్తర్వు వచ్చినా, మరేదైనా సాక్ష్యం లభించినా ఖాతా వ్యవహారాల్ని కొనసాగించవచ్చు.

ఖాతాదారుకు పిచ్చి ఎక్కిందని పుకార్లు నమ్మి ఖాతాదారు ఖాతా వ్యవహారాల్ని నిలుపుదల చేస్తే బ్యాంకరు పరిస్థితి సురక్షితం కాదు. చర్యలు తీసుకొనే ముందు ఆ సమాచారాన్ని రూఢి పర్చుకోవాలి.

ఒక వ్యక్తికి పిచ్చి ఎక్కితే, అతని ఆస్తుల్ని చూడటానికి కోర్టు రిసీవరును నియమిస్తుంది. అట్లాంటప్పుడు రిసీవరు జారీ చేసిన చెక్కుల్ని బ్యాంకరు ఆదరిస్తాడు. కోర్టు అధికారం కింద వ్యవహరించే రిసీవరు సూచనల ప్రకారం ఖాతాదారు నిధుల్ని వినియోగించాలి.

## 29.6 తాగుబోతులు

మద్యం తాగి మత్తు ఎక్కిన వ్యక్తికి సాధారణంగా మానసిక స్థితి బాగానే వుంటుంది. తాను ప్రవేశించే కాంట్రాక్టులో చిక్కుల్ని అతను అర్థం చేసుకుంటాడు. అతను తాగి వున్న సమయంలో అవగాహన శక్తిని, విచక్షణా జ్ఞానాన్ని కోల్పోవచ్చు. ఆ పరిస్థితిని ఇతర్లు ప్రయోజనంగా మార్చుకోరాదు.

ఇంగ్లీసు న్యాయశాస్త్రం ప్రకారం తాగుబోతుతో చేసుకున్న కాంట్రాక్టు చెల్లకూడనిది. దానిని అతను మామూలు స్థితిలో వున్నప్పుడు ధృవీకరించవచ్చు. అయితే మన న్యాయశాస్త్రం ప్రకారం తాగుబోతుతో చేసుకున్న కాంట్రాక్టు చెల్లనిది. దానిని ధృవీకరించడానికి వీల్లేదు. కాంట్రాక్టు చేసుకొనే సమయంలో తాగుబోతు మంచి స్థితిలో వున్నాడని నిరూపించే బాధ్యత అవతలి పార్టీ పైన ఉంటుంది.

తాగుబోతు పరిస్థితి ఒకరకంగా పిచ్చివాడి స్థితిలాగానే వుంటుంది. కాంట్రాక్టు స్వభావాన్ని, పరిస్థితిని అవగాహన చేసుకోలేనంత ఎక్కువగా ఒక వ్యక్తి తాగి వుండీ, లేనిదీ తెలుసుకోవడం బహు కష్టం. అట్లాంటి పరిస్థితుల్లో, ఒక ఖాతాదారు తాగి వుండి, తన చెక్కును కౌంటర్‌లో ఇచ్చి డబ్బు చెల్లించమని డిమాండ్ చేస్తే, దానిమీద ఒక సాక్షి సమక్షంలోనే బ్యాంకరు డబ్బు చెల్లించాల్సి ఉంటుంది

## 29.7 జాయింట్ ఖాతాదార్లు

ఇద్దరూ లేదా అంతకంటె ఎక్కువ మంది వ్యక్తుల పేర్ల మీదుగా తెరిచే ఖాతాను జాయింట్ ఖాతా అంటారు. చెక్కుల మీద ఖాతాలో పేర్లు వున్న వాళ్ళందరూ సంతకాలు చేయాలి. ఒక్కొక్కప్పుడు జాయింట్ ఖాతాదార్లలో ఎవరో ఒకరు చెక్కులపై సంతకాలు చేయవచ్చుననే అగ్రిమెంట్ చేసుకోవచ్చు.

జాగ్రత్తలు

జాయింట్ ఖాతాలకు సంబంధించి బ్యాంకర్లు కింద పేర్కొన్న జాగ్రత్తల్ని తీసుకోవాలి:

i) జాయింట్ ఖాతా తెరవడానికి పెట్టే దరఖాస్తు మీద పార్టీలందరూ సంతకాలు చేయాలి.

ii) ఖాతాను ఎట్లా నిర్వహించాలో బ్యాంకరుకు స్పష్టమైన, లిఖితపూర్వకమైన సూచనలు ఉండాలి. ఎవరు చెక్కులు వ్రాసి, సంతకాలు చేస్తారో స్పష్టంగా తెలియపరచాలి. స్పష్టమైన సూచనలు లేకపోతే, జాయింటు ఖాతాదార్లందరూ చెక్కుల మీద సంతకాలు చేయాలి.

iii) జాయింట్ ఖాతాదార్లలో ఎవరైనా మరణిస్తే, ఖాతాలో నిల్వ మొత్తాన్ని ఎవరికి చెల్లించాలో కూడా స్పష్టంగా ఉండాలి. న్యాయ పరంగా చెప్పాలంటే ఆ నిల్వ వారసులకు చెందుతుంది. అయినప్పటికీ పార్టీల అభీష్టాలను తెలియజేసే దాఖలా ఉండటం ఎందుకైనా మంచిది.

iv) పార్టీలకు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యమున్నట్లయితే, అందుకు తగిన అనుమతిని అందరి వద్ద నుంచి బ్యాంకరు పొందాల్సిన ఆవశ్యకత ఉంది. జాయింట్ ప్రామిసరీ నోట్‌పైన అందరి సంతకాలు తీసుకోవాలి.

v) జాయింట్ ఖాతాదార్లలో ఎవరైనా మరణించినా, దివాలా తీసినా వెంటనే ఖాతా వ్యవహారాలను బాంకరు నిలుపుదల చేయాలి.

---

అవగాహన ప్రశ్న –2:

---

జాయింటు ఖాతాలకు సంబంధించి బాంకరు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను పేర్కొనండి.

---

---

---

---

## 29.8 భాగస్వామ్య సంస్థలు

వ్యక్తుల మధ్య కాంట్రాక్టువల్ల భాగస్వామ్యం ఏర్పడుతుంది. ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది భాగస్థులు దరఖాస్తు మీద సంతకం చేయనిదే బాంకరు భాగస్వామ్య సంస్థ పేరు మీద ఖాతాను తెరువరాదు. ఖాతాను తెరిచే ముందు కింది వివరాలతో భాగస్థుల నుంచి స్పష్టమైన ఆదేశం ఉండాలి:

i) చెక్కులను వ్రాసే అధికారంగల భాగస్థుల పేర్లు

ii) సంస్థ తరవున అప్పు తెచ్చుకొనే అధికారం గల భాగస్థుల పేర్లు

iii) సంస్థ తరవున ఖాతాను ఓవర్ డ్రా చేయడానికి, బిల్లులను, ప్రామిసరీ నోట్లను వ్రాయడానికి, ఎండార్స్ చేయడానికి, స్వీకృతి తెలపడానికి అధికారం గల భాగస్థుల పేర్లు.

iv) సంస్థకు చెందిన ఆస్తిని అమ్మడానికి లేదా తాకట్టు పెట్టడానికి అధికారం గల భాగస్థుల పేర్లు.

భాగస్థులు జారీ చేసిన చెక్కులపై చెల్లింపు నిలుపుదల చేయమని ఏ భాగస్థుడైనా ఆదేశించనంతవరకు, చెక్కులను ఆదరించవచ్చు. ఏమైనప్పటికీ అటువంటి చెక్కుల చెల్లింపును ఏ భాగస్థుడైనా రద్దు చేయవచ్చు.

ఒప్పందంలో ఏమీ లేకపోయినట్లయితే సంస్థకు చెందిన ఎటువంటి స్థిరాస్తినైనా అమ్మడంగానీ, తాకట్టు పెట్టడంగానీ ఏ భాగస్థుడైనా చేయరాదు. కాని, నిర్వహణ భాగస్థుడు సంస్థ చరాస్థులను తాకట్టు పెట్టవచ్చు. ఈ ఇబ్బందులను అధిగమించడానికి బాంకరు ముందుగానే అధికారిక ఆదేశాన్ని పొందడం మంచిది.

సంస్థ దివాలా తీసినట్లు నోటీసు అందిన వెంటనే బాంకరు సంస్థకు సంబంధించిన వ్యవహారాలన్నింటిని నిలుపుదల చేయాలి. ఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వను అఫిషియల్ రిసీవరుకు మాత్రమే అందచేయాలి. ఖాతాలో డెబిట్ నిల్వ ఉన్నట్లయితే, ఆ అప్పును ఋజువు చేసినట్లయితే రిసీవరు నుంచి డివిడెండు వస్తుంది.

ఏదైనా ఒక భాగస్థుడు దివాలా తీస్తే భాగస్వామ్య సంస్థ రద్దవుతుంది. వెంటనే ఖాతాను ముగించవలసి ఉంటుంది. ఖాతాలో డెబిట్ నిల్వ ఉన్నట్లయితే వెంటనే అప్పును రిసీవరు ముందు ధ్రువపరచవలసి ఉంటుంది. ఖాతాలో క్రెడిట్ నిల్వ ఉన్నట్లయితే, మిగతా భాగస్థులు ఖాతాను నిర్వహించవచ్చు. కాని దాని కోసం బాంకు తిరిగి కొత్త అధికారిక ఆదేశాన్ని పొందాలి. అంతకు ముందుగా దివాలా తీసిన భాగస్థుడు జారీ చేసిన చెక్కులపై చెల్లింపు ఇతర భాగస్థుల సమ్మతితో చేయవచ్చు.

ఒక భాగస్థుడు మరణిస్తే, ఖాతా క్రెడిట్ నిల్వ చూపుతున్నట్లయితే తిరిగి కొత్త అధికారిక ఆదేశాన్ని పొందిన పిమ్మట మిగతా భాగస్థులు ఖాతాను కొనసాగించవచ్చు. కాని ఖాతా డెబిట్ నిల్వ చూపుతున్నట్లయితే చనిపోయిన భాగస్థుని అప్పును నిర్ధారణ చేయడానికిగాను ఖాతాను నిలుపుదల చేయవలసి ఉంటుంది.

## 29.9 ఎగ్జిక్యూటర్లు-అడ్మినిస్ట్రేటర్లు

విల్లు వ్రాసిన వ్యక్తి చనిపోయిన తరువాత, ఆ విల్లులో ఉన్న ప్రకారం అప్పులను తీర్చి ఆస్తులను పంచిపెట్టడానికి నియమించిన వ్యక్తిని ఎగ్జిక్యూటరు అంటారు. చనిపోయిన వ్యక్తి విల్లు వ్రాయకపోతే అతని ఆస్తిని వారసులకు పంచిపెట్టే నిమిత్తం కోర్టు నియమించిన వ్యక్తిని అడ్మినిస్ట్రేటర్ అంటారు. ఎగ్జిక్యూటరు, అడ్మినిస్ట్రేటర్ల యొక్క హక్కులు, బాధ్యతలు ఒకే విధంగా ఉంటాయి. అయితే వారి నియామకంలో తేడా ఉంది. విల్లులో ప్రత్యేకంగా పేర్కొన్నట్లయితే తప్ప సాధారణంగా ఎగ్జిక్యూటర్లు, అడ్మినిస్ట్రేటర్ల యొక్క ముఖ్యమయిన విధి చనిపోయిన వ్యక్తి యొక్క ఆస్తి నుంచి అప్పులు తీర్చి మిగిలిన దానిని వారసులకు పంచడమే. ఇటువంటి ఖాతాల విషయంలో బాంకరు కింది జాగ్రత్తలు తీసుకోవాలి.

i) ఎగ్జిక్యూటర్లు లేదా అడ్మినిస్ట్రేటర్లుగా నియమించడానికి సంబంధించి వీలునామా ధ్రువపత్రాన్ని, అడ్మినిస్ట్రేషన్ మొదలగునవి బాంకర్లు తనిఖీ చేయాలి. అప్పుడు వీలునామా ధ్రువపత్రాన్ని పరిశీలించి చనిపోయిన వ్యక్తి ఆస్తి పంపకం గురించి విల్లులో వ్రాసిన ముఖ్యమైన సూచనలను ఒక ప్రత్యేక రిజిష్టరులో వ్రాయవలసి ఉంటుంది.

ii) వీలునామా ధ్రువపత్రాన్ని సమర్పించిన తరువాత మాత్రమే ఎగ్జిక్యూటరును గాని, అడ్మినిస్ట్రేటరును గాని చనిపోయిన వ్యక్తి యొక్క ఖాతాను ముగించి మిగిలిన నిల్వను ఎగ్జిక్యూటర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ల పేర్లపై బదిలీకి అనుమతి ఇవ్వాలి.

iii) ఒకర్ని కంటే ఎక్కువ మంది ఎగ్జిక్యూటర్లుగా నియమించబడినప్పుడు ఖాతాను ఎవరు నిర్వహించాలో చెక్కులపై ఎవరు సంతకం చేయాలో అనే విషయాలపై బాంకరు విధిగా ఎగ్జిక్యూటర్ల నుంచి అధికారిక ఆదేశాన్ని పొందవలసి ఉంటుంది.

iv) ఎగ్జిక్యూటర్లు వ్యక్తిగతంగానే బాంకు నుంచి ఋణాన్ని పొందవలసి ఉంటుంది. అంతకుముందుగా అనుమతి పొందితే తప్ప చనిపోయిన వ్యక్తి యొక్క ఆస్తులు ఆ ఋణాలకు బాధ్యతగా చేయరాదు. అదేవిధంగా డబ్బును దుర్వినియోగపరిస్తే ఎగ్జిక్యూటర్లు పొందిన ఋణం తిరిగి చెల్లించలేక పోయినట్లయితే విల్లులో పేర్కొన్నప్పుడు మినహాయించి, చనిపోయిన వ్యక్తి యొక్క ఆస్తి నుంచి ఏ విధమైన చెల్లింపును కోరరాదు.

v) ఎగ్జిక్యూటర్లలో ఒకరు మరణించినా లేదా రాజీనామా చేసినా, దివాలా తీసినా మిగిలిన వారు ఖాతాను కొనసాగించడానికి బాంకరు అనుమతి ఇవ్వాలి. దివాలా తీసిన ఎగ్జిక్యూటరు సొంత బాధ్యతపై ఓవరు డ్రాఫ్టు పొందినట్లయితే, ఆ వ్యక్తి బాధ్యతను నిర్ణయించడానికి ఆ ఖాతాను ముగింపు చేయాలి.

vi) విల్లులో ప్రత్యేకంగా తెలియపర్చక పోయినట్లయితే లేదా విల్లులేని పక్షంలో చనిపోయిన వ్యక్తి యొక్క వ్యాపారాన్ని మూసివేయడానికి కావలసిన సమయం కంటే ఎక్కువ కాలం కొనసాగనీయరాదు. నిర్ణీత సమయం మించి వ్యాపారాన్ని కొనసాగనిస్తే ఎగ్జిక్యూటర్లు విశ్వాసభంగానికి పాల్పడినట్లు అవుతుంది. బాంకరు కూడా దానికి భాగస్తుడవుతాడు.

vii) వ్యవహార నిర్వహణకు అంటే అప్పులు తీర్చి ఆస్తులను అమ్మడానికి గాను అవసరమైతే ఎగ్జిక్యూటర్లు అప్పులు చేయవచ్చు. అట్లాంటి సందర్భాలలో చనిపోయిన వ్యక్తి ఆస్తిని బాధ్యత చేయడానికి హక్కు ఉన్నప్పటికీ సాధారణంగా తన సొంత బాధ్యతపై మాత్రమే అప్పులు చేయాల్సి వుంటుంది. ఆ అప్పు నిమిత్తం చనిపోయిన వ్యక్తి యొక్క నిర్దిష్ట ఆస్తిని గాని లేదా ఎగ్జిక్యూటర్ల సొంత ఆస్తిని గాని హామీగా బాంకరు కోరవచ్చు.

## 29.10 ట్రస్టీలు

చనిపోయిన వ్యక్తి యొక్క ఆస్తి సంరక్షణ నిమిత్తం నియమితులైన వ్యక్తులను ట్రస్టీలంటారు. ఎవరి కోసం ట్రస్టీలు ఆస్తి నిర్వహణ చేస్తారో వారిని బెనిఫిషరీ అంటారు. సాధారణంగా ట్రస్టు దస్తావేజు ద్వారా

BRAOU

ట్రస్టీని ఏర్పాటు చేస్తారు. ట్రస్టీల పేరుతో బాంకు ఖాతాను తెరవబోయేటప్పుడు బాంకరు కింది జాగ్రత్తలు తీసుకోవాలి.

i) ట్రస్టు ఖాతాల నిర్వహణ విషయంలో విశ్వాస భంగం కలిగినట్లయితే బాంకరు అందుకు భాగస్వామి కాకూడదు. ట్రస్టీ ఖాతానుంచి ట్రస్ట్ ఖాతాకు ఏ వ్యవహారాన్ని బాంకరు బదిలీ చేయరాదు.

ii)ట్రస్టీలకు సొంత అధికారాలు ఏమీ ఉండవు. అందరూ కలిసి నిర్వహించాలి. చెక్కులపై సంతకం చేయడానికి ఎవరికో ఒకరికి ప్రత్యేక హక్కు ఇస్తే తప్పితే ట్రస్టీలందరూ కలిసి చెక్కులపై సంతకం చేయవలసి వుంటుంది. అయినప్పటికీ ఎవరికయినా చెక్కుపై సంతకం చేయడానికి అధికారం ఇచ్చినా దానిని రద్దుచేయమని ఏ ట్రస్టీ అయినా కోరవచ్చు.

iii) సాధారణంగా ట్రస్టీలు దస్తావేజులో పేర్కొంటే తప్ప అప్పు పొందగూడదు. కాబట్టి బాంకరు ఋణ సహాయం చేసేటప్పుడు విధిగా ట్రస్టీలకు ఉన్న అధికారాన్ని తనిఖీ చేయాలి.

iv) ట్రస్టీలలో ఎవరైనా ఒకరు మరణించినా, రాజీనామా చేసినా, దివాలా తీసినా ట్రస్టు కొనసాగించవలెనా లేదా అపుచేయవలెనా అనేది ట్రస్టు దస్తావేజును బట్టి ఉంటుంది. ట్రస్ట్ దస్తావేజులో ఏమీ తెలియజేయక పోతే వెంటనే బాంకరు బాంకు వ్యవహారాలను నిలుపుదల చేయాలి.

## 29.11 జాయింట్ స్టాక్ కంపెనీలు

ప్రస్తుత కాలంలో జాయింట్ స్టాక్ కంపెనీలు భారీ వ్యాపారం చేయడం పరిపాటి. 1956, కంపెనీ చట్టం ప్రకారం జాయింట్ స్టాక్ కంపెనీ ఒక కృత్రిమమైన వ్యక్తి. ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఉండడం వల్ల జాయింట్ స్టాక్ కంపెనీ తన సొంత పేరుతో సక్రమమైన కాంట్రాక్టు ఏర్పాటు చేసుకోవచ్చు. జాయింట్ స్టాక్ కంపెనీ బాంకు ఖాతాను తెరవబోయేటప్పుడు కింది జాగ్రత్తలు తీసుకోవాలి.

### i) పత్రాల పరిశీలన

బాంకరు జాయింట్ స్టాక్ కంపెనీకి సంబంధించిన ముఖ్యపత్రాలైన వ్యాపార ప్రారంభ ధ్రువ పత్రం, సంస్థాపన పత్రం, కంపెనీ నియమావళి, నమోదు పత్రం మొదలైనవవి పరిశీలించాలి. కంపెనీ నిర్వహణ సంబంధమైన అంశాలు, హక్కులు మొదలైనవి ఈ పత్రాల ద్వారా తెలుస్తుంది.

### ii) బోర్డు తీర్మానం

బాంకు ఖాతాను తెరిచేటప్పుడు దరఖాస్తుతో పాటు బోర్డు తీర్మానాన్ని కూడా బాంకరు తీసుకోవాలి. ఆ తీర్మానంలో (ఎ) బాంకు పత్రాలతో వ్యవహరించే వ్యక్తి (బి) ఖాతా వ్యవహారాలను చూసే పద్ధతి: అంటే బిల్లులు, చెక్కులు మొదలైన వాటిపై సంతకాలు చేయడం (సి) ఈక్విటబుల్ తాకట్టు విషయంలో హక్కు మూల పత్రాలను డిపాజిట్ చేస్తే ఎవరి పక్షంలో కంపెనీ అధికార ముద్రను వేసే వ్యక్తులపేర్లు స్పష్టంగా ఉండాలి.

### iii) అప్పు తెచ్చుకునే అధికారాలు

సంస్థాపన పత్రం అనుమతిస్తే గాని కంపెనీ అప్పు చేయరాదు. అయితే సంస్థాపన పత్రంలో లేకపోయినప్పటికీ వ్యాపార సంస్థ, బాంకింగ్ కంపెనీ అయినట్లయితే ప్రచ్ఛన్న అధికారముంటుంది. కంపెనీ డైరెక్టర్ల సమావేశంలో తీర్మానం ద్వారా అప్పు చేయవచ్చు. కొన్ని సందర్భాలలో డైరెక్టర్ల బోర్డు ఆ హక్కును డైరెక్టర్ల కమిటీకి గానీ, మేనేజింగ్ డైరెక్టరుకు గానీ, సెక్రటరీకి గానీ, ట్రెజరరుకు గానీ సంక్రమింప జేయవచ్చు. కంపెనీ చట్టం సెక్షన్ 293 (i) (డి) లో పేర్కొన్నట్లు కంపెనీ డైరెక్టర్లు అప్పు చేయాలంటే ఆ అప్పు చెల్లించిన మూలధనం, రిజర్వులు కంటే ఎక్కువ ఉన్నట్లయితే అందుకు సాధారణ సమావేశంలో మాత్రమే అనుమతి పొందాలి. తాత్కాలిక ఋణం అంటే తీసుకున్న తేదీ నుండి ఆరు నెలలోగా చెల్లించేవిగా ఉండాలి. అంటే స్వల్పకాలిక క్రెడిట్‌లు, హుండీ డిస్కౌంట్లు, ఇతర స్వల్పకాలిక ఋణాలు. అంతేగాని

పెట్టుబడి ఖర్చు నిమిత్తం పొందిన ఋణాలు మాత్రం కావు. ఆ విధంగా బాంకరు కంపెనీలకు ఋణాలు మంజూరు చేసేటప్పుడు తగిన విధంగా పత్రాల పరిశీలన చేసి కింద పేర్కొన్న జాగ్రత్తలు కూడా తీసుకోవాలి.

i) కంపెనీ సంస్థాపన పత్రంలో పేర్కొన్న ప్రయోజనం కోసమే అప్పు తీసు కోవాలి.

ii) డైరెక్టర్ల బోర్డు సమావేశంపై డిబెంచర్ల ద్వారా కాక మరో పద్ధతిన అప్పు చేయడానికి తీర్మానించినప్పుడు ఉండే తీర్మానం.

iii) డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించిన తీర్మానం కంపెనీ చట్టంలో పేర్కొన్న పరిమితులకు వాటాదారుల సమావేశంలో నిర్ణయించిన పరిమితులకు లోబడి ఉండాలి.

### IV) ఛార్జీల రిజిస్ట్రేషన్

తనఖా ద్వారా స్థిరాస్తి హక్కును ఋణానికి హామీగా బదిలీ చేయడం జరుగుతుంది. స్థిరాస్తిలోని హక్కును కాకుండా స్థిరాస్తిని మరొక వ్యక్తికి ఋణానికి హామీగా ఉంచినట్లయితే దానిని ఛార్జి అంటారు. సెక్షను 125 ప్రకారం కంపెనీ ఏర్పాటు చేసిన తనఖాలు లేదా ఛార్జీలు కంపెనీ పరిసమాప్తమయ్యే టప్పుడు వాటిని హామీగా పొందిన ఋణాలుగా పరిగణించడానికి వీలుగా వాటిని ఏర్పాటు చేసిన 21 రోజులలోగా రిజిష్టరు చేయవలసి ఉంటుంది.

ఎ) డిబెంచర్లు జారీ చెయడం కోసం ఏర్పాటు చేసిన తనఖా లేదా ఛార్జి
బి) కంపెనీ పిలవని మూలధనం కోసం ఏర్పాటుచేసిన తనఖా లేదా ఛార్జి
సి) స్థిరాస్థిపై ఏర్పాటు చేసిన తనఖా లేదా చార్జి
డి) కంపెనీ ఖాతాలపై ఏర్పాటు చేసిన ఛార్జి
ఇ) కుదువపెట్టని స్థిరాస్థిపై ఏర్పాటు చేసిన తనఖా లేదా ఛార్జి
ఎఫ్) కంపెనీపై గాని వ్యాపారపు సరుకుతో కలిపి ఆస్తిపైగాని ఏర్పాటు చేసిన తనఖా లేదా ఛార్జి
జి) కంపెనీ కోరిన సొమ్ములో బకాయిలపై చార్జి
హెచ్) ఓడపై గానీ లేదా ఓడలో కొంతభాగంపైగాని ఛార్జి
ఐ) కంపెనీ గుడ్‌విల్, పేటెంట్ హక్కు లేదా పేటెంటుకింద లైసెన్సు, ట్రేడ్‌మార్క్ లేదా కాపీరైట్ పై లైసెన్సులపై చార్జి

పైన పేర్కొన్న తనఖాలు గానీ, చార్జీలు గాని రిజిష్టరు కానట్లయితే కంపెనీ పరిసమాప్తి సమయంలో లిక్విడేటరు ఇతర ఋణదాతలకు అవి చెల్లవు గాన వాటిపై హామీ ఉంచిన సైకాన్ని వెంటనే చెల్లించాలి. వాటిని హామి లేని ఋణాలుగా పరిగణిస్తారు. అందుచేత వాటిని ఏర్పాటు చేసిన తర్వాత నిర్ణీత గడువులోగా రిజిష్టరు చేయబడ్డాయో లేదోనని బాంకరు తరచుగా గమనిస్తూ ఉండాలి. లేకపోతే వాటిని హామీలేని ఋణాలుగా పరిగణించవలసి ఉంటుంది.

### v) డైరెక్టర్ల వ్యక్తిగత ఖాతాలు

ఇతర ఖాతాదార్ల వలె కాకుండా, కంపెనీతో వ్యవహరించేటప్పుడు బాంకరు చాలా జాగ్రత్తగా ఉండాలి. కంపెనీ డైరెక్టర్లకు వ్యక్తిగత ఖాతాలున్నట్లయితే కంపెనీకి సంబంధించిన అప్పులు, నగదు, కంపెనీ ఖాతాలోనే జమచేసేటట్లుండాలి. డైరెక్టర్లకు అదే బాంకులో వ్యక్తి గత ఖాతాలున్నట్లయితే కంపెనీకి సంబంధించిన నిధులు, వ్యక్తిగత ఖాతాలో కాకుండా కంపెనీ ఖాతాలోనే జమ అవుతున్నాయని నిర్ధారణ చేసుకోవాలి. ఈ విషయంలో బాంకరు ఎటువంటి అశ్రద్ధ చేసినప్పటికీ వాటిని తిరిగి కంపెనీకి చెల్లించవలసిన బాధ్యత బాంకరుదే. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టంలో సెక్షను 131 క్రింద బాంకరుకు ఎటువంటి శాసనాత్మక రక్షణ ఉండదు.

BRAOU

## 29.12 స్థానిక సంస్థలు

స్థానిక సంస్థల ఖాతా తెరవడానికి బాంకు అత్యంత జాగ్రత్త వహించాలి. బాంకర్లు ఆ సంస్థలు ఏర్పాటయిన విధానాన్ని సవిస్తరంగా తెలుసుకోవాలి. అంతే కాకుండా కింది జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది.

i) స్థానిక సంస్థల నిర్మాణాన్ని పరిశీలించాలి. వాటికి సాధారణంగా ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్లతో కూడిన మేనేజింగ్ కమిటీ ఉంటుంది.

ii) బాంకు ఖాతాను ప్రారంభించడానికి వాటికి అధికారం ఉందో లేదో నిర్ధారణ చేసుకోవాలి. కొన్ని సంస్థలు ప్రైవేటు బాంకులో ఖాతాను ప్రారంభించడానికి సమ్మతించవు. ఒకవేళ బాంకు ఖాతాను ప్రారంభించడానికి సమ్మతించినా కొద్ది మంది వ్యక్తులకు మాత్రమే ఖాతాను ప్రారంభించడానికి అనుమతిస్తారు. అందుచేత బాంకరు ట్రెజరరు యొక్క హక్కులను సవివరంగా పరిశీలించాలి. ట్రెజరరు వ్యక్తిగత ఖాతా కాకుండా సంస్థ పేరుతో మాత్రమే ఖాతాను తెరవాలి.

iii) బాంకరు సంస్థయొక్క అప్పు తెచ్చే అధికారాలను పరిశీలించాలి. సంస్థ ఋణం మంజూరు చేయడంలో చట్టంలోని వివిధాంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

## 29.13 క్లబ్బులు, విద్యా సంస్థలు, కమిటీలు, సొసైటీలు మొదలైనవి

వ్యాపారేతర సంస్థలైన క్లబ్బులు, విద్యా సంస్థలు, లైబ్రరీలు, సొసైటీలు గూడా బాంకులో ఖాతాలు నిర్వహిస్తాయి. వాటి విషయంలో బాంకరు క్రింద పేర్కొన్న ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

i) ఖాతాను ప్రారంభించ బోయేటప్పుడు అవి రిజిష్టరు అయినవా, లేదా అని బాంకరు పరిశీలించాలి. అవి రిజిష్టరు అయినవైతే వాటి రాజ్యాంగము, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలి. ఆ బాంకరును ఎన్నుకొన్నట్లు కార్యనిర్వాహక వర్గం తీర్మానం ప్రతిని పొందాలి. అందులో తనకు ఇచ్చిన ఆదేశానుసారం బాంకు వ్యవహరించాలి.

ii) బాంకు ఖాతాను ఎవరు నిర్వహిస్తారో, ఎవరు హుండీలు అంగీకరించడం గానీ, బదలాయింపు చేయడం గానీ, వ్రాయడం గానీ చేస్తారో వారి నమూనా సంతకాలు మొదలైన విషయాలు తెలియజేస్తూ ఉన్న అధికారిక ఆదేశాన్ని బాంకరు విధిగా పొందాలి.

iii) అసోసియేషన్లు రిజిష్టరు కానట్లయితే, తనకు ప్రమాదం లేకుండా ఉండడం కోసం బాంకరు జాగ్రత్తగా వ్యవహరించాలి. మేనేజింగ్ కమిటీ మంది ఖాతాల నిర్వహణ విషయంలో నిర్దిష్టమైన అధికారిక ఆదేశాన్ని పొందాలి.

iv) ఓవర్‌డ్రాఫ్టు మంజూరుచేసినట్లయితే ఆ క్లబ్బులు, అసోసియేషన్లు, విద్యా సంస్థల నుంచి దానిని తిరిగి చెల్లిస్తామని ఎవరో ఒకరి వ్యక్తిగత హామీ పొందాలి. లేనట్లయితే బాంకరు ఆ ఋణాన్ని మేనేజింగ్ కమిటీ నుంచి తిరిగి పొందలేడు.

## 29.14 సమిష్టి హిందూ కుటుంబాలు

కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మగవారు ఉండి, వంశ పారంపర్యంగా వస్తున్న ఆస్తి ఉండి, ఉమ్మడి వ్యాపారం చేస్తున్నట్లయితే ఆ కుటుంబాన్ని సమిష్టి హిందూ కుటుంబం అంటారు. సాధారణంగా కుటుంబ పెద్ద, కర్తగా ఉండి, నిర్వహణ భారం వహిస్తాడు. ఇతర కుటుంబ సభ్యులను 'కో పార్సనర్స్' అంటారు. కుటుంబ భారం వహించడానికి కర్త అప్పులు చేయడానికి గాని, ఆస్తిని తాకట్టు పెట్టడానికి గాని అధికారం ఉంటుంది. అతని ఋణ బాధ్యత అపరిమితం కాని 'కోపార్సనర్స్' ఋణ బాధ్యత మాత్రం కుటుంబంలో వారి వాటాల వరకు పరిమితం. సమిష్టి హిందూ కుటుంబం ఖాతాను తెరిచేటప్పుడు బాంకరు కింద పేర్కొన్న ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

i) ఖాతాను తెరవమని కోరే దరఖాస్తుపై కుటుంబ సభ్యులందరూ సంతకాలు చేయాలి. ఖాతా కర్త పేరు మీద గాని లేదా సంస్థ పేరిట గాని తెరవవచ్చును.

ii) ఎవరు చెక్కులను జారీ చేస్తారో తెలియజేస్తూ ఉన్న అధికారిక ఆదేశాన్ని బాంకరు పొందాలి.

iii) కర్తకు అప్పు చేయడానికి హక్కు ఉన్నప్పటికీ, బాంకరు ప్రామిసరీ నోటుపై కుటుంబంలో ఉన్న వయోజనులందరి చేత సంతకాలు పొందాలి.

iv) అప్పు తీసుకునే ప్రయోజనాన్ని బాంకరు సరిచూడాలి. ఇది ఎందు వల్లనంటే కర్త కొత్త వ్యాపారం ప్రారంభించినట్లయితే 'కోపార్సనర్ల' యొక్క ఋణ బాధ్యత రద్దు అవుతుంది. కాని సమిష్టి హిందూ కుటుంబంలో తండ్రి, కుమారులు కలిసి ఉన్నట్లయితే తండ్రి చేసిన ఋణానికి కుమారులందరూ సమిష్టిగా కుటుంబ ఆస్తిలో వారి వాటాల మేరకు ఋణ బాధ్యత వహిస్తారు.

## 29.15 సారాంశం

మైనరుకు కాంట్రాక్టులో ప్రవేశించే అర్హతలేదు. అందువల్ల మైనరుకు అప్పు ఇచ్చినట్లయితే బాంకరు ఆ అప్పును తిరిగి రాబట్టు కోలేడు. అంతేకాకుండా అప్పు తీసుకోవడానికి అతనుఏమైనా సెక్యూరిటీలను కుదువపెట్టినట్లయితే వాటిని కూడా తిరిగి ఇవ్వవలసి వస్తుంది. అందువల్ల మైనర్లతో వ్యవహరించేటప్పుడు బాంకరు జాగ్రత్తగా ఉండాలి. వివాహిత స్త్రీలతో వ్యవహరించేటప్పుడు కూడా ఆమె ఇచ్చే సెక్యూరిటీలను బాంకరు జాగ్రత్తగా పరిశీలించాలి. ఎందుకంటే ఆమె తన వ్యక్తిగత వస్తువులను మాత్రమే సెక్యూరిటీగా పెట్టగలదు. సామాన్యంగా పరదాస్త్రీ పేరుమీద ఖాతా తెరవడం మంచిది కాదు. ఖాతాదారు పిచ్చితనానికి సంబంధించి బాంకరుకు నోటీసు వస్తే బాంకు అతని ఖాతా వ్యవహారాల్ని నిలుపుదల చేస్తుంది. ఖాతాదారు తాగి ఉండి చెల్లింపును డిమాండ్ చేస్తే ఒక సాక్షి సమక్షంలోనే బాంకరు చెల్లింపు చేయాలి.

జాయింట్ ఖాతాల విషయంలో ఖాతా తెరవడానికి పెట్టే దరఖాస్తు మీద పార్టీలందరూ సంతకాలు చేసేటట్లు చూడాలి. అంతేకాకుండా ఖాతాను ఎట్లా నిర్వహించాలో, చెక్కుల మీద ఎవరు సంతకాలు చేస్తారో స్పష్టంగా, లిఖిత పూర్వకంగా పార్టీల నుండి సూచనలు పొందాలి. భాగస్వామ్య ఖాతాల విషయంలో కూడా బాంకరు చెక్కులను రాసే అధికారం గల భాగస్తుల పేర్లను, సంస్థ తరఫున అప్పు చేసే అధికారం గల భాగస్తుల పేర్లను కూడా పొందాలి. బాంకరు ఎగ్జిక్యూటర్లు/అడ్మినిస్ట్రేటర్లు చనిపోయిన వ్యక్తి ఖాతాను ముగించి మిగిలిన నిల్వలను ఎగ్జిక్యూటర్లు/అడ్మినిస్ట్రేటర్ల పేర్లపై బదిలీకి అనుమతించాలి. అయితే వారు సొంతబాధ్యతపైనే అప్పులు చేయాల్సి ఉంటుంది కావున బాంకరు జాగ్రత్తగా ఉండాలి. ట్రస్టు ఖాతాల విషయంలో కూడా బాంకరు జాగ్రత్తగా ఉండాలి. ట్రస్టు ఖాతాల నుండి ట్రస్టీల ప్రయివేట్ ఖాతాలకు బదిలీలను అనుమతించ రాదు.

జాయింట్ స్టాక్ కంపెనీల ఖాతాలను తెరిచేటప్పుడు బాంకరు కొన్ని అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. అవి: కంపెనీ పత్రాలు, బోర్డు తీర్మానం, అప్పు తీసుకునే అధికారాలు మొదలైనవి. స్థానిక సంస్థల ఖాతాల విషయంలో కూడా బాంకరు వాటి నిర్మాణం, అప్పు తీసుకునే అధికారాలు, మొదలైన వాటిని పరిశీలించాలి. క్లబ్బులు, సొసైటీలు మొదలైన వాటి విషయంలో బాంకరు వాటి రిజిస్ట్రేషన్, మేనేజింగ్ కమిటీల తీర్మానం మొదలైన వాటిని జాగ్రత్తగా చూడాలి. సమిష్టి హిందూ కుటుంబం ఖాతాను తెరిచేటప్పుడు బాంకరు ఖాతాను తెరవమని కోరే దరఖాస్తుపై కుటుంబ సభ్యులందరూ సంతకాలు చేసేటట్లు చూడాలి. చెక్కులను ఎవరు జారీ చేస్తారో తెలియజేస్తూ ఉన్న అధికారిక ఆదేశాన్ని కూడా బాంకరు పొందాల్సి. ఈ విధంగా బాంకరు తన ప్రత్యేకరకమైన ఖాతాదార్లతో వ్యవహరించే టప్పుడు ఎన్నో జాగ్రత్తలను తీసుకొంటాడు.

## 29.16 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. 18 ఏళ్ల వయసుకు లోపుగలవారిని మైనర్లు అంటారు. వీరికి కాంట్రాక్టులో ప్రవేశించే అర్హత ఉండదు కావున వీరితో వ్యవహరించేటప్పుడు బాంకరు జాగ్రత్తగా ఉండాలి. మైనర్లకు బాంకరు అప్పు ఇచ్చినట్లయితే తిరిగి రాబట్టు కోలేడు. అంతేకాకుండా అప్పు తీసుకోవడానికి మైనరు ఏమైనా సెక్యూరిటీలను కుదువపెట్టితే వాటిని కూడా తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది.

BRAOU

2. i) జాయింట్ ఖాతా తెరవడానికి పెట్టే దరఖాస్తు మీద పార్టీలందరూ సంతకాలు చేసేటట్లు చూడాలి.

ii) చెక్కులను ఎవరు జారీ చేస్తారో స్పష్టంగా, లిఖిత పూర్వకంగా సూచనలు పొందాలి.

iii) జాయింట్ ఖాతాదార్లలో ఎవరయినా మరణిస్తే, ఖాతాలో నిల్వ మొత్తాన్ని ఎవరికి చెల్లించాలో కూడా స్పష్టంగా పొందాలి.

iv) పార్టీలకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యమున్నట్లయితే, అందుకు తగిన అనుమతిని అందరి నుండి పొందాలి.

v) ఖాతాదార్లలో ఎవరైనా మరణించినా, దివాలాతీసినా వెంటనే ఖాతా వ్యవహారాలను బాంకరు నిలిపి వేయాలి.

## 29.17 మాదిరి పరీక్షా ప్రశ్నలు

ఎ) వ్యాసప్రశ్నలు

కింది వాటికి ఒకొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. మైనరు, వివాహిత స్త్రీల ఖాతాలను తెరవడానికి, నిర్వహించడానికి బాంకరు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను వివరించండి.
2. జాయింట్ ఖాతా అంటే ఏమిటి? జాయింట్ ఖాతాలను తెరిచేటప్పుడు బాంకరు తీసుకోవాల్సిన చర్యలేమిటి?
3. జాయింట్ స్టాక్ కంపెనీ పేరు మీద ఖాతాను తెరిచేటప్పుడు బాంకరు అనుసరించవలసిన విధానాన్ని గురించి చర్చించండి.
4. కింది వారు ఖాతాలను తెరిచేటప్పుడు బాంకరు తీసుకోవాల్సిన ముందుజాగ్రత్తలేవి?
   i) భాగస్వామ్య సంస్థ
   ii) సమిష్టి హిందూ కుటుంబం
   iii) జాయింట్ స్టాక్ కంపెనీ
   iv) క్లబ్బు లేదా సొసైటీ

బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:

1. బాంకు ఖాతాను తెరిచేటప్పుడు మైనరు న్యాయాత్మక స్థితిని వివరించండి.
2. కర్త పేరిట ఖాతాను తెరిచేటప్పుడు బాంకరు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలేవి?
3. పరదా స్త్రీలు, పిచ్చివాళ్లు, తాగుబోతులతో బాంకురు ఎట్లా వ్యవహరిస్తారు?
4. ఎగ్జిక్యూటర్లు/అడ్మినిస్ట్రేటర్లతో బాంకరు ఎట్లా వ్యవహరిస్తారు?

## 29.18 సిఫారసు చేసిన పుస్తకాలు


1. తెలుగు అకాడమి : బాంకింగ్ న్యాయశాస్త్రం, ఆచరణ
2. Davar R.S : Law and practice of Banking
3. Srivastava P.K. : Banking Theory and Practice
4. Sundaram K.P.M : Banking Theory, Law and Practice
5. Tannan M.L : Banking Law and Practice.


B R A O U

## 29.19 పదకోశం

| | | |
|---|---|---|
| అడ్మినిస్ట్రేటరు | : | మరణించిన వ్యక్తి యొక్క వీలునామాను అమలు జరపడానికి కోర్టు చేత నియమించబడిన వ్యక్తి. |
| ఎగ్జిక్యూటర్ | : | వీలునామాలో ఉదహరించబడిన వ్యక్తి మరణించిన వ్యక్తి యొక్క వీలునామాను ఇతను అమలు జరుపుతాడు. |
| జాయింట్ ఖాతా | : | ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తులతో బ్యాంకరు తెరిచిన ఖాతా. |
| సమిష్టి హిందూ కుటుంబం | : | ఒక మగవాని కంటే ఎక్కువ సభ్యులుండి, ఆస్తిని కలిగి ఉండి, కుటుంబ వ్యాపారాన్ని కొనసాగించే సంస్థ. |
| అఫీషియల్ రిసీవర్ | : | దివాలాతీసిన వ్యక్తుల ఆస్తుల్ని నిర్వహించడానికి నియమితుడైన వ్యక్తి. |
| పరదా స్త్రీ | : | తన సొంత కుటుంబ సభ్యులు కాక మిగతావారికి కనబడకుండా పరదాను ధరించే స్త్రీ. |
| ట్రస్ట్ | : | మరోవ్యక్తి యొక్క గాని, వ్యక్తుల సమూహం యొక్క గాని, సంస్థ యొక్క గాని తరుపున కొంత మొత్తం సొమ్ము గానీ ఆస్తులు గాని ఒక విడి వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం లేదా బ్యాంకు లేదా ఇతర ట్రస్టు సంస్థ ఆధీనంలో ఉంచుకోవడం. ట్రస్టును నిర్వహించే వారిని ట్రస్టీలంటారు. |

BRAOU

# ఖండం-IX: నెగోషియబుల్ పత్రాలు

## భాగం-30:నెగోషియబుల్ పత్రాలు-రకాలు: ముఖ్యాంశాలు

ముఖ్యాంశాలు


30.0 ఉద్దేశాలు

30.1 పరిచయం

30.2 నెగోషియబుల్ పత్రాల అర్థం, నిర్వచనం

30.3 నెగోషియబుల్ పత్రాల ముఖ్యాంశాలు

30.4 నెగోషియబుల్ పత్రాల భావనలు

30.5 ప్రామిసరీ నోటు, బిల్లు, చెక్కు

30.6 ప్రామిసరీ నోటు, బిల్లు, చెక్కులను పోల్చడం

30.7 హోల్డరు, కాలక్రమ హోల్డరు

30.8 కాలక్రమ చెల్లింపు

30.9 సారాంశం

30.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

30.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

30.12 సిఫారసు చేసిన పుస్తకాలు

30.13 పదకోశం


### 30.0 ఉద్దేశాలు

నెగోషియబుల్ పత్రాలలోని రకాలను, వాటి ముఖ్యాంశాలను, వాటి పార్టీల కుండే హక్కుల్ని, బాధ్యతల్ని వివరించడం ఈ భాగం ఉద్దేశాలు

దీనిని చదివిన తర్వాత, మీరు:

- నెగోషియబుల్ పదాన్ని నిర్వచించి, వాటి ముఖ్యాంశాలను వర్ణించగలగాలి;
- ప్రామిసరీ నోటును నిర్వచించి, దాని లక్షణాలను తెల్పగలగాలి;
- బిల్లును వర్ణించగలగాలి;
- చెక్కు అర్థాన్ని తెల్పి, దాని ఆవశ్యకతను వివరించగలగాలి;
- ప్రామిసరీ నోటు, బిల్లు, చెక్కులను పోల్చగలగాలి;
- హోల్డరు, కాలక్రమేణా హోల్డరు మధ్య గల భేదాన్ని తెల్పగలగాలి.

### 30.1 పరిచయం

ఆధునిక వ్యాపార వ్యవహారాల్లో నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్లు ఎంతో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. వాస్తవంగా వ్యాపారాభివృద్ధికి నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల ఉపయోగత ఎంతైనా వుంది. వ్యాపార చెల్లింపులకూ, బాధ్యతల్ని నెరవేర్చడానికి ఈ పత్రాలు గణనీయమైన పాత్ర వహించాయి. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ బదిలీ చేయదగిన పత్రం. అది కొన్ని వరతుల్ని మన్నిస్తుంది.

B R A O U

నెగోషియబుల్ పత్రాలలో ప్రామిసరీ నోట్లు, బిల్లులు, చెక్కులు ముఖ్యమైనవి. తన బాధ్యతా విముక్తికి వర్తకుడు వాటిల్లో దేన్నైనా జారీచేయవచ్చు. మన దేశంలోని నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్లకు సంబంధించిన న్యాయ సూత్రాలు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల చట్టం, 1881 లో ఉన్నాయి.

ఈ భాగం మొదట నెగోషియబుల్ పత్రాలు అర్థాన్ని, వాటి ముఖ్యాంశాలను వివరించి, తర్వాత వివిధ రకాల నెగోషియబుల్ పత్రాలను, వాటి పార్టీలను గురించి వర్ణిస్తుంది.

## 30.2 నెగోషియబుల్ పత్రాల అర్థం, నిర్వచనం

నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్‌ను గురించి నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల చట్టంలో నిర్వచనం లేదు. అయితే చట్టం యొక్క సెక్షన్ 13(1) ఇట్లా పేర్కొన్నది. "నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ అంటే ఆర్డర్ మీద గాని, బేరర్‌కు గాని చెల్లించదగిన ప్రామిసరీ నోటు, బిల్లు లేదా చెక్కు". కాని ఈ సెక్షన్ నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్‌కు ఉండాల్సిన లక్షణాలను సూచించలేదు. ప్రామిసరీ నోటు, బిల్లు, చెక్కు, అనేవి నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్లని తెలియ జేస్తుంది. అయితే వ్యవహారాచరణలో వ్యాపార సంప్రదాయాల వల్ల ఎన్నో పత్రాలను నెగోషియబుల్ పత్రాల కింద వ్యాపార వ్యవహారాల్లో పరిగణించడం జరుగుతూన్నది. బదలాయింపు యోగ్యతా లక్షణాలు గల కింద పేర్కొన్న పరపతి పత్రాలు ముఖ్యమైనవి.

i) ప్రామిసరీ నోట్లు
ii) బిల్లులు
iii) చెక్కులు
iv) గవర్నమెంటు సెక్యూరిటీలు
v) డివిడెండ్ వారంట్లు
vi) హుండీలు
vii) బాంకునోట్లు
viii) వాటా వారంట్లు
iX) సర్క్యులర్ నోట్లు
X) బేరర్ డిబెంచర్లు
Xi) వినిమయ బిల్లులు

కింద పేర్కొన్నవి సులభంగా బదిలీ యోగ్యత కలిగినప్పటికీ నెగోషియబుల్ పత్రాలు కావు.

i) లేడింగ్ బిల్లులు
ii) పోస్ట్ ఆఫీస్ ఆర్డర్లు
iii) వాటా ధ్రువపత్రాలు
vi) 'నేనునీకు బాకీ ఉన్నాను' (I owe you) పత్రాలు

## 30.3 నెగోషియబుల్ పత్రాల ముఖ్యాంశాలు

నెగోషియబుల్ పత్రాల ముఖ్యాంశాలను కింద పేర్కొనడమైంది:

**i) బదిలీ యోగ్యత**

నెగోషియబుల్ పత్రాల ముఖ్యాంశం ఏమిటంటే అవి ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సులభంగా బదిలీ చేయవచ్చు. పత్రంలో వున్న యాజమాన్యం బేరర్ పత్రాలలో కేవలం డెలివరి ద్వారా బదిలీ అవుతుంది, ఆర్డర్ పత్రాలలో 'ఎండార్స్‌మెంట్, డెలివరీ' ద్వారా బదిలీ అవుతుంది.

BRAOU

**ii) బదిలీ పొందిన వానికి సంపూర్ణమైన, మంచి హక్కు మూలం**

సదుద్దేశంతో స్వీకరించే బదిలీ పొందే వ్యక్తికి నెగోషియబుల్ పత్రం సంపూర్ణమైన, మంచి హక్కు మూలాన్ని ప్రతిఫలానికి, బదిలీ దారుకు లోపభూయిష్టమైన హక్కు మూలమున్నదనే దానితో నిమిత్తం లేకుండా కట్టబెడుతుంది. నెగోషియబుల్ పత్రం బదిలీ పొందే వ్యక్తిని కాల్రకమ పత్రందారు అంటారు. ఈ లక్షణం ప్రాముఖ్యమేమిటంటే పత్రంలో బదిలీ దారుకు గానీ, అంతకు ముందు వారికి గానీ ఏదైనా లోపం వుంటే దానివల్ల సదుద్దేశ పూర్వకమైన బదిలీ పొందే వ్యక్తి ఏవిధం గానూ ప్రభావితుడు కాడు.

**iii) చర్యతీసుకునే హక్కు**

కాల్రకమ పత్రందారు తన పేరు మీదగానే దావా వేయవచ్చు. నెగోషియబుల్ పత్రం వున్న వ్యక్తి దానిమీద చెల్లింపు చేయాల్సిన వ్యక్తి నుంచి సొమ్మును వసూలు చేసుకోవచ్చు.

**vi) ఋణగ్రస్తునికి నోటీసు ఏమీ ఇవ్వనక్కర్లేదు**

బదిలీ పొందిన వ్యక్తికే సొమ్ము చెల్లించాలనే నోటీసును బదిలీ సందర్భంలో ఋణగ్రస్తునికి ఇవ్వాల్సిన అవసరమేమీ లేదు.

---

అవగాహన ప్రశ్న-1

---

నెగోషియబుల్ సూత్రాల ముఖ్యాంశాలను పేర్కొనండి.

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

## 30.4 నెగోషియబుల్ పత్రాల భావనలు

నెగోషియబుల్ పత్రాలకు సంబంధించి కొన్ని భావనలున్నాయి. సెక్షన్లు 118, 119, 120 లలో ఉన్న భావనలను కింద పేర్కొనడం జరిగింది.

ఎ) ప్రతి నెగోషియబుల్ పత్రాన్ని ప్రతిఫలంతోనే తయారు చేయడమవు తుంది.

బి) ప్రతి నెగోషియబుల్ పత్రాన్ని దానిమీద గల తేదీనే తయారు చేయడమవుతుంది.

సి) ప్రతి బిల్లుకూ సముచిత కాలంలోనే, దానిని వ్రాసిన తర్వాతనే పరిపక్వ గడువుకు ముందే స్వీకృతి తెలియచేయడం జరుగుతుంది.

డి) ప్రతి నెగోషియబుల్ పత్రాన్ని దాని గడువు తేదీకి ముందే బదిలీ చేయడమవుతుంది.

ఇ) నెగోషియబుల్ పత్రం మీద వున్న ఎండార్స్‌మెంట్లు క్రమ సంఖ్యలోనే ఉంటాయి.

ఎఫ్) పోయిన ప్రామిసరీ నోటుగానీ, బిల్లు గాని తగిన స్టాంపులతో ఉన్నటువంటిదే.

జి) నెగోషియబుల్ పత్రం కలిగివున్న వ్యక్తి ఆ పత్రం యొక్క కాల్రకమ పత్రందారే. అయితే ఆ పత్రాన్ని న్యాయబద్ధమైన యజమాని నుంచి పొందడం జరిగిందనీ, అక్రమంగానూ, మోసంచేసి గాని,

బలవంతంగాని పొందలేదని, న్యాయమైన ప్రతిఫలంతోనే పొందినట్లుగా నిరూపించు కోవాల్సిన బాధ్యత కాల్యకమ పత్రందారుపైనే ఉంటుంది.

హెచ్) అనాదరణ పొందిన పత్రం విషయంలో, ఆక్షేపణ నిరూపణ మీద కోర్టు అనాదరణ పొందిందని భావిస్తుంది.

ఐ) ప్రామిసరీ నోటు వ్రాసిన వ్యక్తి గాని, బిల్లు వ్రాసినవ్యక్తి గాని, చెక్కు వ్రాసిన వ్యక్తి గాని ఆ పత్రం సక్రమత్వాన్ని కాదనడానికి వీల్లేదు.

జె) ప్రామిసరి నోటు వ్రాసిన వ్యక్తి గాని, బిల్లుకు స్వీకృతి తెలిపిన వ్యక్తి గాని ఆర్డర్‌కు చెల్లింపు చేయాల్సి వచ్చినప్పుడు చెల్లింపుదారు సామర్థ్యాన్ని కాదనడానికి వీల్లేదు.

కె) తరువాత పత్రందార్లు దావా వేసినప్పుడు నెగోషియబుల్ పత్రపు ఎండార్సర్ ఎవరూ అంతకు ముందు పార్టీ సంతకాన్ని, కాంట్రాక్టులో ప్రవేశించే అర్హతను కాదనడానికి వీల్లేదు.

## 30.5 ప్రామిసరీ నోటు, బిల్లు, చెక్కు

### I) ప్రామిసరీనోటు

ప్రామిసరీ నోటును సెక్షన్ 4 ఇట్లా నిర్వచిస్తుంది: "ప్రామిసరీ నోటు అంటే ఒక నిర్దిష్టమైన మొత్తాన్ని ఒక నిర్దిష్ట వ్యక్తికి గాని, అతని ఉత్తర్వు పొందిన మరో వ్యక్తికి గాని లేదా పత్రాన్ని తెచ్చిన వానికి గాని చెల్లిస్తానని షేరతుగా వాగ్దానం చేస్తూ, వాగ్దానం చేసే వ్యక్తి సంతకం చేసి ఇచ్చిన వ్రాతపూర్వకమైన పత్రం (బాంకు నోటు గాని, కరెన్సీ నోటు కానిది).

**ఉదాహరణ**

"కృష్ణకు గాని అతని ఆర్డరు పొందిన వారికి గాని రూపాయలు వెయ్యి చెల్లిస్తానని వాగ్దానం చేస్తున్నాను:" అంటూ గోపాల్ పత్రం మీద సంతకం చేస్తాడు.

ప్రామిసరీ నోటును ఋణగ్రస్తుడు వ్రాసి సంతకం చేస్తాడు. నిర్దిష్ట మొత్తాన్ని చెల్లిస్తానని ఋణదాతకు అతను వాగ్దానం చేస్తాడు. ఇందులో గమనించాల్సిన ముఖ్యాంశం ఏమిటంటే ఉపయోగించిన పదాలు చెల్లిస్తాననే వాగ్దానాన్ని స్పష్టంగా తెలియజేయాలి.

ప్రామిసరీ నోటు నమూనాను కింద ఇవ్వడం జరిగింది:

> రూ. 10,000/-      హైదరాబాద్<br>జూలై 15,1990
>
> నారాయణకాని, అతని ఆర్డరు పొందిన వారికిగాని, నాకు ముట్టిన ప్రతి ఫలానికి పదివేల రూపాయలు, మూడు మాసాల తర్వాత చెల్లించగల వాడనని ఇందు మూలంగా వాగ్దానం చేయుచున్నాను.
>
> శ్రీ కె. నారాయణ<br>రాంనగర్,<br>హైదరాబాద్.
>
> స్టాంపు<br>సం.<br>రామారావు

### ప్రామిసరీ నోటు యొక్క ముఖ్యాంశాలు

ప్రామిసరీ నోటు యొక్క ముఖ్యాంశాలను కింద పే ్కనడం జరిగింది.

i) అది లిఖిత పూర్వకంగా ఉండాలి.

ii) అందులో చెల్లిస్తాననే వాగ్దానం స్పష్టంగా ఉండాలి. అప్పు ఒప్పుకోవడం ప్రామిసరీ నోటు కిందకు రాదు. ఉదాహరణకు 'నేను నీకు రూ. 500/- బాకీ ఉన్నాను' అనేది అప్పు ఒప్పుకోవడం; ప్రామిసరీ నోటు కాదు. అదే విధంగా డబ్బును స్వీకరించడం అనేది, అందులో తిరిగి చెల్లించాల్సిన షరతులు ఉన్నప్పటికీ ప్రామిసరీ నోటు కిందకు రాదు.

'నేను రాముని దగ్గర నుంచి రెండు వేల రూపాయలు తీసుకొన్నాను. దానికి రెండు సంవత్సరాల తర్వాత సంవత్సరానికి 10 శాతం వడ్డీ రేటు చొప్పున తిరిగి చెల్లించాల్సింది' అనే పత్రం కూడా ప్రామిసరీ నోటు కిందకు రాదు. దీని అర్థం ఏమిటంటే డబ్బు చెల్లిస్తాననే వాగ్దానం అత్యంత స్పష్టంగా ఉండాలి.

iii) చెల్లిస్తాననే వాగ్దానం బేషరతుగా ఉండాలి. షరతుతో కూడుకొన్న వాగ్దానం ప్రామిసరీ నోటు కాదు. "ఉదాహరణకు Aకు నేను Bతో పెళ్లి అయిన వెంటనే రూపాయలు రెండు వేలు చెల్లిస్తానని వాగ్దానం చేస్తున్నాను" అనేది ప్రామిసరీ నోటు కాదు.

iv) ప్రామిసరీ నోటులో మొత్తాన్ని సొమ్ము రూపంలో చెల్లిస్తాననే వాగ్దానం ఉండాలి. సొమ్ముతో పాటు మరి ఇంకేదో చెల్లిస్తానని వాగ్దానంతో కూడుకొన్న పత్రం ప్రామిసరీ నోటు కిందకు రాదు. అంతేకాకుండా చెల్లించాల్సిన మొత్తం నిర్దిష్టంగా ఉండాలి.

v) ప్రామిసరీ నోటు యొక్క ఋణగ్రస్తుడు, ఋణగ్రహీత నిర్దిష్టమైన వ్యక్తులై ఉండాలి. అంటే పత్రంలో ఉన్న వ్యక్తుల పేర్లను స్పష్టంగా తెలియపర్చాలి. ప్రామిసరీ నోటు ఋణగ్రస్తుడు తయారు చేసినప్పటికీ దానిపై అతని సంతకం తప్పకుండా ఉండాలి. అతను నిరక్షరాస్యుడైతే నోటుపై అతని వేలిముద్ర ఉండాలి.

BRAOU

### ii) బిల్లు

బిల్లును సెక్షన్ 5 ఇట్లా నిర్వచిస్తున్నది. 'నిర్దిష్ట వ్యక్తికిగాని, అతని అనుమతి పొందిన మరో వ్యక్తికిగానీ లేదా బేరరుకుగానీ, నిర్దిష్టమైన మొత్తాన్ని చెల్లించాల్సిందని బేషరతుగా ఆదేశిస్తూ, ఆదేశించే వ్యక్తి సంతకం చేసి ఇచ్చిన వ్రాత పూర్వకమైన ఉత్తర్వు పత్రమే బిల్లు.' బిల్లు అనేది అప్పుకు లిఖిత పూర్వకమైన కృతజ్ఞతా పత్రం. దానిని ఋణదాత వ్రాస్తాడు. ఋణగ్రస్తుడు స్వీకృతి తెలుపుతాడు.

బిల్లు యొక్క నమూనాను కింద ఇవ్వడమైనది:

| | |
|---|---|
| రూ. 5000/- | హైదరాబాద్<br>జూలై 15, 1990 |
| మిస్టర్ x కు గాని, అతని ఆర్డరు పొందిన వారికి గాని రెండు మాసాల తర్వాత అయిదు వేల రూపాయలు చెల్లించండి. విలువ ముట్టినది. | |
| y<br>ఏవిడ్స్<br>హైదరాబాదు | స్టాంపు<br>సం. |

### బిల్లుకు పార్టీలు

బిల్లుకు ముగ్గురు పార్టీలుంటారు.

i) డ్రాయర్: పత్రం వ్రాస్తే వ్యక్తిని డ్రాయర్ అంటారు. బిల్లుపై డ్రాయరు సంతకం చేయాలి. డ్రాయరు సంతకం చేయకపోతే బిల్లు అసంపూర్తిగా మిగిలిపోతుంది. దానిని జారీ చేయడానికి వీలులేదు.

ii) డ్రాయీ: ఎవరిమీద బిల్లు వ్రాయడం జరిగిందో అతనిని డ్రాయీ అంటారు. ఆ బిల్లుకు అతను 'అంగీకరించినాను' అని బిల్లు మీద వ్రాసి తేదీ వేసి, సంతకం చేసి స్వీకృతి తెలిపితే అతను స్వీకర్త అవుతాడు.

iii) పేయీ: ఎవరికైతే చెల్లింపు చేయాలని పత్రంలో పేర్కొంటారో అతనిని పేయీ అంటారు. డ్రాయరు బిల్లులోని మొత్తాన్ని తనకే చెల్లించాలని గాని, వేరొక వ్యక్తికి చెల్లించాలనిగాని పేర్కొనవచ్చు.

## బిల్లు ముఖ్యాంశాలు

బిల్లు యొక్క ముఖ్యాంశాలను కింద పేర్కొనడం జరిగింది.

i) అది వ్రాతపూర్వకంగా ఉండాలి.

ii) డబ్బు చెల్లించాలనే ఉత్తర్వు స్పష్టంగా ఉండాలి.

iii) దాని మీద డ్రాయరు సంతకం చేయాలి.

iv) అది బేషరతు ఉత్తర్వు అయి ఉండాలి.

v) బిల్లు యొక్క పార్టీలు అంటే డ్రాయరు, డ్రాయీ, పేయీ-స్పష్టంగా పేర్కొనబడి ఉండాలి.

vi) చెల్లించే మొత్తం, సొమ్ము రూపంలో ఉండాలి.

vii) డిమాండు మీదగాని, నిర్దిష్టమైన కాల వ్యవధి తర్వాతగాని సొమ్ము చెల్లించేదిగా ఉండాలి.

## బిల్లులలో రకాలు

బిల్లులను క్రింది రకాలుగా విభజించవచ్చు.

ఎ) దేశీయ, విదేశీయ బిల్లులు.

బి) డిమాండు, టైము బిల్లులు.

సి) వర్తకపు, సర్దుబాటు బిల్లులు.

## ఎ) దేశీయ, విదేశీయ బిల్లులు

సెక్షన్ 11 ప్రకారం కింది షరతులు ఉన్నట్లైతే, అది దేశీయ బిల్లు అవుతుంది.

ఎ) దానిని భారతదేశంలో వ్రాసి, భారత దేశంలోనే చెల్లింపు అయినప్పుడు, లేదా

బి) భారతదేశంలోనే వ్రాయబడి, భారతదేశంలోనే నివసించే ఎవరైనా వ్యక్తిపై వ్రాసినప్పుడు.

సెక్షన్ 11లో పేర్కొన్న రెండు షరతులను సంతృప్తి పరచకపోతే, అది విదేశీయ బిల్లు అవుతుంది. మరో విధంగా చెప్పాలంటే విదేశీ బిల్లు అనేది ఒక దేశంలో వ్రాయబడి మరో దేశంలో చెల్లింపు అయ్యేది, లేదా మరో దేశంలో ఉన్న వ్యక్తిపై వ్రాసినటువంటిది. విదేశీ బిల్లులకు కొన్ని ఉదాహరణలు కింద ఇవ్వడమైనది.

ఎ) భారతదేశం వెలుపల నివసించే వ్యక్తిపై వ్రాయబడి, భారతదేశం వెలుపలనే చెల్లింపు జరిగే బిల్లులు.

బి) భారతదేశం వెలుపల వ్రాయబడి; భారతదేశం లోపలగాని వెలుపలగాని చెల్లింపు జరిగే బిల్లులు.

సి) భారతదేశంలో నివసించే వ్యక్తులపై, ఇతరత్రా దేశాలలో వ్రాయబడే బిల్లులు.

డి) భారతదేశం వెలుపల వ్రాయబడి, భారదేశం వెలుపలనే చెల్లింపు జరిగే బిల్లులు.

## బిల్లుల ప్రతులు (Bills in Sets)

విదేశీ బిల్లులను సాధారణంగా 2 లేదా 3 సెట్లుగా తయారు చేస్తారు. ప్రతి సెట్టుకు సంఖ్య ఇస్తారు. ఇతర సెట్లకు నిర్దేశం ఉంటుంది. సెట్లుగా బిల్లుల్ని తయారు చేయడం ఉద్దేశ్యమేమిటంటే వాటిని

వివిధ పోస్టులలో గానీ, మార్గాలద్వారా గానీ పంపితే. కనీసం ఒక సెట్టు అయినా గమ్యస్థానానికి చేరుతుంది. సెట్టుగా తయారుచేసే బిల్లులకు సంబంధించిన నిబంధనలను నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల చట్టం యొక్క సెక్షన్ 132, 133లో పొందుపర్చడం జరిగింది.

i) బిల్లులను విడిభాగాలుగా వ్రాయవచ్చు. ప్రతి భాగానికి సంఖ్య ఇస్తారు. ఇతర బిల్లులను చెల్లించినప్పుడే ఆ బిల్లుమీద సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. విడిభాగాలన్నీ కలిసి సెట్టుగా తయారవుతాయి. మొత్తం సెట్టు అంతా ఒకే బిల్లుగా పరిగణించ బడుతుంది.

ii) బిల్లు కర్త అన్ని భాగాలమీద సంతకం చేసి డెలివరీ చేయాలి. అయితే స్వీకృతిగాని ఎండార్సుమెంటుగాని ఒక భాగం మీద మాత్రమే చేయాలి. ఒక వ్యక్తి బిల్లు యొక్క వివిధ భాగాలపై స్వీకృతి తెలిపినా, ఎండార్సు చేసినా, అతను ప్రతి భాగం యొక్క ఎండార్సరు ప్రత్యేక బిల్లులలాగా వివిధ వ్యక్తులకు బాధ్యులై ఉంటారు.

iii) ఒకే సెట్టు యొక్క వివిధ భాగాల హోల్డర్ల మధ్య ఎవరైతే తన భాగానికి ముందుగా హక్కు మూలాన్ని పొందుతారో ఇతర భాగాలపైన కూడా అతనికి అధికారం ఉంటుంది.

సెట్టుగా తయారుచేసే బిల్లులకు నమూనాలు కింద ఇవ్వడమైంది:

మొదటిది ఇట్లా ఉంటుంది:

వాషింగ్‌టన్<br>15, జూలై 1990

బిల్లులో మొదటిదైన ఈ బిల్లు దర్శన తేదీ నుంచి అరవై రోజుల తర్వాత (ఇదే కాలపరిమితి, తేదీగల రెండు మూడు నంబర్ల బిల్లులను చెల్లించలేదు) జాన్ బర్డర్ అండ్ కో, బెంగుళూరు వారికి గాని, వారి ఆర్డరు పొందిన వారికి గాని రెండు వేల రూపాయలు చెల్లించాలి.

రూ. 2000/-

మెస్సర్స్ ఏ. వెంకట్          మా. కాంప్‌బెల్ అండ్ కో

బెంగుళూరు.

రెండోది ఇట్లా ఉంటుంది:

వాషింగ్‌టన్<br>15, జూలై, 1990

బిల్లులో రెండోదైన ఈ బిల్లు దర్శన తేదీ నుంచి అరవై రోజుల తర్వాత (ఇదే కాలపరిమితి, తేదీగల మొదటి, మూడు నంబర్ల బిల్లులను చెల్లించలేదు) జాన్ బర్డర్ అండ్ కో, బెంగుళూరు వారికి గాని, వారి ఆర్డరు పొందిన వారికి గాని రెండు వేల రూపాయలు చెల్లించాలి.

రూ. 2000/-

మెస్సర్స్ ఏ. వెంకట్          మా. కాంప్‌బెల్ అండ్ కో

బెంగుళూరు.

మూడోది ఇట్లా ఉంటుంది:

> వాషింగ్టన్
> 15, జూలై, 1990
>
> బిల్లులో మూడోదైన ఈ బిల్లు దర్శన తేదీ నుంచి అరవై రోజుల తర్వాత (ఇదే కాలపరిమితి, తేదీగల మొదటి, రెండు నంబర్ల బిల్లులను చెల్లించలేదు) జాన్ బర్డర్ అండ్ కో, బెంగుళూరు వారికి గాని, వారి ఆర్డరు పొందిన వారికి గాని రెండు వేల రూపాయలు చెల్లించాలి.
>
> రూ. 2000/-
>
> మెస్సర్స్ వి. వెంకట్ — సం. కాంప్‌బెల్ అండ్ కో
>
> బెంగుళూరు.

బి) డిమాండు, టైం బిల్లులు

బిల్లు చూపెట్టగానే లేదా సమర్పించగానే సొమ్ము చెల్లించాల్సిన బిల్లును డిమాండు బిల్లు అంటారు. డిమాండు బిల్లులను దర్శన బిల్లులు అని కూడా అంటారు. వీటికి స్వీకృతి అక్కరలేదు. చెక్కులను కూడా డిమాండు బిల్లులగానే పరిగణిస్తారు. ఎందుకంటే వాటిపై డిమాండు చేయగానే సొమ్మును చెల్లించాలి.

నిర్ణీతమైన తేదీ తర్వాతగానీ, కాల వ్యవధి తర్వాతగానీ చెల్లించాల్సిన బిల్లును టైం బిల్లు అంటారు. దీనిని నిర్ణీత తేదీ తర్వాతగానీ, పరిపక్వత చెందిన తర్వాతగానీ చెల్లించవచ్చు.

సి) వర్తకపు, సర్దుబాటు బిల్లులు

ప్రతిఫలంతో వ్రాసిన స్వీకృతి తెలిపిన ఎండార్సు చేసినటువంటి బిల్లును వర్తకపు బిల్లు అంటారు. వర్తకపు బిల్లు వర్తకపు వ్యవహారం ద్వారా ఏర్పడుతుంది.

ఉదాహరణ: x అనే వ్యక్తి అరువుమీద y కు సరుకును అమ్ముతాడు. ఈ వ్యవహారంలో x ఋణదాత, y ఋణగ్రస్తుడు. y మీద x బిల్లు వ్రాస్తే అది వర్తకపు బిల్లు అవుతుంది. ఈ బిల్లులో y, x కు సప్లై చేసిన సరుకుల విలువ ప్రతిఫలమవుతుంది.

ప్రతిఫలం లేకుండా వ్రాసిన స్వీకృతి తెలిపిన, ఎండార్సు చేసిన బిల్లును సర్దుబాటు బిల్లు అంటారు. సర్దుబాటు బిల్లు వ్రాయడంలో, దానికి స్వీకృతి తెలపడంలో ముఖ్యోద్దేశం పరస్పరం డబ్బు సర్దుబాటు చేసికోడానికి.

ఉదాహరణ: x అనే వ్యక్తికి వ్యాపారంలో సొమ్ము కావలసి ఉంది. అతను y మీద ఒక బిల్లు వ్రాస్తాడు. ప్రతిఫలం లేకుండా దానికి y స్వీకృతి తెలుపుతాడు. దీనిని సర్దుబాటు బిల్లు అంటారు. ఇందులో x, బాంకరు వద్ద బిల్లును డిస్కౌంటు చేసి వెంటనే సొమ్ము పొందవచ్చు. గడువు తీరిన బిల్లుమీద సొమ్ము చెల్లించడానికి వీలుగా x ఆ సొమ్మును y కు చెల్లిస్తాడు.

సెక్షను 43 ఇట్లా చెప్తున్నది. 'ప్రతిఫలం లేకుండా గాని అంగీకరించిన ప్రతి ఫలాన్ని ఇవ్వకుండా గాని ఒక నెగోషియబుల్ పత్రాన్ని తయారు చేసినా, వ్రాసినా, అంగీకరించినా, ఎండార్సు చేసినా లేదా ఆ వ్యాపార వ్యవహారానికి సంబంధించిన పార్టీల మధ్య డబ్బు చెల్లించాల్సిన విధి ఏర్పడదు. అయితే అట్లాంటి పార్టీ ఆ పత్రాన్ని ప్రతిఫలానికి ఎవరికైనా బదిలీ చేస్తే ఆ పత్రం ఉన్న వారు బదిలీదారు నుంచి సొమ్మును రాబట్టుకోవచ్చు.' సెక్షన్ 43కు రెండు మినహాయింపులున్నాయి. అవి:

i) ఎవరి సర్దుబాటు కోసమైతే బిల్లును వ్రాయడం, స్వీకృతి తెల్పడం, ఎండార్సుచేయడం జరిగిందో అతను ఆ మొత్తాన్ని చెల్లించినప్పుడు ఆ మొత్తాన్ని ఇతరుల వద్ద నుంచి రాబట్టడానికి వీలులేదు.

ii) పత్రాన్ని వ్రాయడానికి స్వీకృతి తెలపడానికి ఎండార్సు చేయడానికి లేదా బదిలీ చేయడానికి మరో పార్టీని ఎవరైతే ప్రేరేపిస్తారో అతను తిరిగి సొమ్ము చెల్లించడంలో విఫలమైతే అసలు చెల్లించిన దానికంటే ఎక్కువ మొత్తాన్ని అతని దగ్గరనుంచి రాబట్టడానికి వీలులేదు.

సెక్షన్ 59 ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తి సర్దుబాటు బిల్లును గడువు తేదీ తర్వాత ప్రతిఫలం ఇచ్చి మంచి నమ్మకంతో పుచ్చుకొంటే అతడు ఆ పత్రానికి సంబంధించిన డబ్బును అతనికి పూర్వము బిల్లుతో సంబంధమున్న వ్యక్తుల దగ్గర నుంచి రాబట్టుకోవచ్చు.

**iii)** చెక్కు

సెక్షను 6 ప్రకారం చెక్కును ఇట్లా నిర్వచించడం జరిగింది. 'అడిగినప్పుడు మాత్రమే డబ్బు చెల్లించవలసిందిగా నిర్దిష్టమైన బాంకరుకు ఉత్తర్వు జారీచేసే బిల్లు.' మరో విధంగా చెప్పాలంటే చెక్కు అనేది బాంకరును ఉద్దేశిస్తూ డిమాండు మీద తనకుగాని, నిర్దష్టమైన వ్యక్తికిగాని, బేరరుకు గాని చెల్లించమని లిఖిత పూర్వకముగా ఖాతాదారు వ్రాసే పత్రం. చెక్కును ఎల్లప్పుడు నిర్దిష్టమైన బాంకరుపైన వ్రాస్తారు. చెక్కు విషయంలో బాంకరు డ్రాయీ అవుతాడు. చెక్కుల్ని ఎప్పుడూ డిమాండు మీదనే చెల్లించాల్సి ఉంటుంది. వాస్తవంగా చెక్కులన్నీ బిల్లులే. అయితే బిల్లులన్నీ చెక్కులు మాత్రం కావు.

చెక్కుకు పార్టీలు

చెక్కుకు ముగ్గురు పార్టీలుంటారు:

i) డ్రాయరు: చెక్కును వ్రాసే వ్యక్తి

ii) డ్రాయీ బాంకరు: ఏ బాంకరుపైన చెక్కును వ్రాస్తారో అతనిని డ్రాయీ బాంకరు లేదా చెల్లింపు బాంకరు అంటారు.

iii) పేయీ: వ్రాసిన చెక్కుమీద సొమ్మును ఎవరికైతే చెల్లిస్తారో అతనిని పేయీ అంటారు.

అయితే స్వంతంగా చెల్లింపు అయ్యే చెక్కులకు డ్రాయరు, పేయీ ఒకరే ఉంటారు. చెక్కు నమూనాను కింద ఇవ్వడమైంది:

BRAOU

కోడ్ నెం: 51

స్టేటు బాంక్ ఆఫ్ హైదరాబాద్

నం: SB/A1: 340257

.................................................. గాని, లేదా బేరర్‌కు చెల్లించండి.

రూపాయలు ..................................................

రూ. ....................

స్టేట్ బాంక్
ఆఫ్ హైదరాబాద్ అవర్గా నెం. SB A/C నెం:

**చెక్కు ముఖ్యాంశాలు**

i) చెక్కు లిఖితపూర్వకమైన పత్రం. దానిని మామూలు పెన్సిలుతో కాకుండా సిరాతోనే వ్రాయాలి. లేనట్లయితే దాన్ని తేలికగా మార్పు చేయడానికి వీలవుతుంది.

ii) చెక్కులోని ఆదేశం బేషరతుగా ఉండాలి. బాంకరు నుద్దేశించి ఇచ్చే ఆదేశంలో 'చెల్లించండి' అనే పదం ఉండాలి. ఇందులో గుర్తుంచు కొనవల్సిన ముఖ్యమైన విషయమేమిటంటే చెక్కును డబ్బుగా మార్చుకొనడానికి కాలపరిమితి ఉంటుంది. చెక్కు కింది భాగాన 'ఈ చెక్కు జారీచేసిన తేదీలగాయతు 6 నెలల వరకు చెల్లుతుంది' అని వ్రాయడం సాధారణంగా చూస్తుంటాం. అయినప్పటికీ ఇట్లాంటి నిబంధన షరతు పూర్వకమైంది. డ్రాయీ బాంకరుకు సంబంధించినంత వరకు కాలపరిమితి తర్వాత ఆ చెక్కు పనికి రానిదవుతుంది. పేయీ దానిని కాలపరిమితి లోపల మార్చుకొనక పోయినట్లయితే, పేయీ దానిని మార్చుకోవచ్చు.

iii) చెక్కు నిర్దిష్టమైన బాంకరుపై వ్రాయాలి. బాంకరు కానటువంటి ఏ ఇతర వ్యక్తిపై వ్రాయకూడదు.

iv) చెక్కుపై ఖచ్చితమైన సొమ్మును చెల్లించవలసినదని ఆదేశించాలి. మరో మాటలో చెప్పాలంటే చెక్కు నిర్దిష్టమైన సొమ్మును చెల్లించమని ఆదేశమై ఉండాలి.

v) చెక్కు అడిగిన తక్షణం నిర్దిష్టమైన పైకం చెల్లించమని ఆదేశం అయి ఉంటాలి. (సెక్షన్ 19).

చెక్కు వ్రాసిన నాటి తేదీకంటే వెనుకటి తేదీ వేస్తే దానిని వెనుక తేదీ వేసిన (anti-dated) చెక్కు అంటారు. రాబోయే తేదీ వేస్తే దాన్ని ముందు తేదీ వేసిన (post-dated) చెక్కు అంటారు. ముందు తేదీ వేసిన చెక్కు, చెక్కుపై వ్రాసిన తేదీలోగా చెల్లింపబడదు. కాని చెక్కుపై వ్రాసిన తేదీనగాని ఆ తర్వాతగాని దానిని బాంకుకు సమర్పిస్తే అది ముందు తేదీ వేసిన చెక్కు అనే మిషతో బాంకరు చెల్లింపు నిరాకరించరాదు.

ముందు తేదీ వేసిన చెక్కు అడిగిన వెంటనే డబ్బు చెల్లించండి అని ఆదేశించే చెక్కువలే నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంటు మాత్రమే. ఎవరి పేరిట ఆ చెక్కు ఎండార్సు చేయబడిందో ఆ వ్యక్తి కాలక్రమేణా వహించేవాడు కాదు అని తిరస్కరించరాదు. (హాజీజ్ మహమ్మదు హనీఫ్ సాహెబ్ కంపెనీ Vs అబ్దుల్ బుచ్చర్ అండ్ అదర్స్ 1956). అందుచేత చెక్కు వ్రాసే వ్యక్తి చెక్కు వ్రాసిన తేదీ మాత్రమే చెక్కుపై వేయనక్కరలేదు. వ్రాసిన తేదీకి ముందుగాని తరువాత తేదీగాని వెయ్యవచ్చు. కాబట్టి చెక్కు వెనుక తేదీ అని, ముందు తేదీ అనే కారణంపై చెల్లనిది కాదు. కింది సందర్భాలలో బాంకరు చెక్కులను ఆదరించవచ్చు.

ఎ) అది సక్రమంగా వ్రాయబడి ఉండాలి.

బి) ఖాతాదారుకు బాంకులో తగుమొత్తం నిల్వవుండి ఉండాలి.

సి) చెక్కుపై ఖాతాదారుని సంతకం, నమూనా సంతకంతో సరిపోవాలి. తేడా రాకూడదు.

డి) చెక్కుదారు యొక్క నిజాయితీని గురించి అనుమానం రాకూడదు.

---

**అవగాహన ప్రశ్న–2**

---

**ప్రామిసరీ నోటు ముఖ్య లక్షణాన్ని తెల్పండి.**

---

---

---

---

## అవగాహన ప్రశ్న – 3

బిల్లు, చెక్కుల పార్టీలను పేర్కొనండి.

BRAOU

## 30.6 ప్రామిసరీ నోటు, బిల్లు, చెక్కులను పోల్చడం

కింద ఇచ్చిన పట్టీ ప్రకారం ప్రామిసరీ నోటుకు, బిల్లుకు, చెక్కుకు గల వ్యత్యాసాలు, పోలికలు తెలుసుకోవచ్చు.

| వివరాలు | ప్రామిసరీ నోటు | బిల్లు | చెక్కు |
|---|---|---|---|
| 1. పత్రానికి సంబంధించిన పార్టీలు | ఇద్దరు i) వ్రాసే వ్యక్తి, ii) పేయీ | ముగ్గురు: i) డ్రాయరు ii) డ్రాయీ iii) పేయీ | ముగ్గురు: i) డ్రాయరు ii) డ్రాయీ iii) పేయీ |
| 2. ఎవరిచే వ్రాయబడిందో | ఒక వ్యక్తి | ఎవరైనా | బాంకు ఖాతాదారుడు మాత్రమే |
| 3. ఎవరిపై వ్రాయబడిందో | ఎవరిపైనా గాదు | ఎవరిపైనను | బాంకుపై |
| 4. పత్రం స్వభావం | బేషరతుగా చెల్లిస్తానని వాగ్దానం | చెల్లించమని బేషరతు ఆదేశం | చెల్లించమని బేషరతు ఆదేశం |
| 5. చెల్లించడానికి కాల పరిమితి | అడిగిన వెంటనే కాని లేదా కొంత కాలమైన తర్వాతగాని | అడిగిన వెంటనే గాని లేదా కొంతకాల మైన తర్వాతగాని | అడిగిన వెంటనే |
| 6. అంగీకారం | అవసరం లేదు | అవసరం | అవసరంలేదు |
| 7. క్రాసింగ్ | క్రాస్ చెయ్యకూడదు | క్రాస్ చెయ్యకూడదు | క్రాస్ చెయ్యవచ్చు |
| 8. అనుగ్రహ దినాలు | కాలపరిమితి కాగా 3 రోజులు | కాలపరిమితి కాగానే 3 రోజులు | లేవు. అడిగిన వెంటనే చెల్లించాలి. |
| 9. అదరార్థ స్వీకృతి, అవసరమైన డ్రాయీ మొదలయిన అంశాలు | వర్తించవు | వర్తిస్తాయి | వర్తించవు |
| 10. చెల్లింపు రద్దు చేయడం | వర్తించదు | ఒకసారి అంగీకరించిన తర్వాత రద్దు చేయరాదు | డబ్బు చెల్లించేలోగా ఏ క్షణమైనా రద్దు చేయవచ్చు. |
| 11. సెట్లుగా వ్రాయుట | సెట్లుగా వ్రాయకూడదు | సెట్లుగా వ్రాయవచ్చు | సెట్లుగా వ్రాయకూడదు. |
| 12. పార్టీలను బాధ్యులుగా చేయడానికి సమర్పించకపోవడం | సమర్పించకపోతే ఎండార్సర్లను విముక్తి చేస్తుంది. డ్రాయరును బాధ్యునిగా చేయడానికి సమరర్పించ నక్కర లేదు. అయితే ఫలానా చోట చెల్లించాలంటే దానిని సమర్పించాలి. | అవసరమైనచోట్ల సమర్పించకపోతే డ్రాయరు, ఎండార్సర్లకు విముక్తి కల్గిస్తుంది. | ఆలస్యంవల్ల నష్టం సంభవిస్తే తప్ప సమర్పణలో ఆలస్యంవల్ల డ్రాయరుకు విముక్తి కలిగించదు. |

## 30.7 హోల్డరు, కాల్రకమ హోల్డరు

హోల్డరు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ల చట్టం యొక్క సెక్షన్ 8 ప్రకారం హోల్డర్ అంటే 'పత్రాన్ని తన పేరుమీదనే స్వాధీనంలో ఉంచుకోవడానికి హక్కు కలిగి, దానికింద రావాల్సిన సొమ్మును పార్టీల నుంచి పొందడానికిగాని, రాబట్టుకోడానికి గాని హక్కు గల వ్యక్తి'.

ఒక వ్యక్తి హోల్డరుగా పరిగణింప బడాలంటే క్రింద పేర్కొన్న షరతులు వర్తిస్తాయి:

i) హోల్డరు తన పేరుమీద న్యాయాత్మకంగా పత్రాన్ని కలిగిఉండే హక్కు ఉండాలి. అందుచేత ఎవరైతే చెక్కునుగాని, బిల్లుని గాని దొంగతనం చేతగాని, మోసంచేతగాని ఫోర్జరీ ఎండార్సుమెంటు చేతగాని పొందితే వారికి ఆ చెక్కుపై న్యాయాత్మక హక్కు ఉండదు, కాబట్టి వారిని హోల్డరు అనడానికి వీలులేదు.

ii) పార్టీల నుంచి తీసుకోవడానికి గాని, వసూలు చేయడానికి గాని హోల్డరుకు హక్కు ఉండాలి. అవసరమైతే కోర్టులో ఆ పార్టీలపై దావావేసి అయినా వసూలుచేసే హక్కు కలిగి ఉండాలి.

### కాల్రకమ హోల్డర్

సెక్షన్ 9 ప్రకారం కాల్రకమ పత్రం దారు అంటే 'ఏ వ్యక్తి నుంచి తాను పత్రం ద్వారా హక్కులు సంపాదిస్తాడో అటువంటి వ్యక్తి తాలూకు హక్కులు లోపభూయిష్టమైనవని అనుకోవడానికి సహేతుకమైన నమ్మకం లేని సందర్భంలో, ప్రతిఫలం ఇచ్చి, బేరరు పత్రం అయితే దానిని స్వాధీనం చేసుకున్నా, ఆర్డరు పత్రమైనే దానిలో సొమ్ము చెల్లించాల్సిన తేదీకి ముందుగానే పత్రంలోని హక్కును పొందినా, అట్లాంటి వ్యక్తిని కాల్రకమ హోల్డర్' అంటారు.

ఒక వ్యక్తిని కాల్రకమ హోల్డర్గా పరిగణించడానికి కింది షరతుల్ని సంతృప్తి పరచాలి:

i) కాల్రకమ హోల్డర్కు పత్రం ఉండాలి. ఆర్డరు పత్రం అయినట్లయితే అతను పేయీ గాని లేదా ఎండార్సీగాని అయివుండాలి. అంటే అతని పేరు ఆ పత్రంపైన ఉండాలి.

ii) ఆ పత్రం సక్రమంగా వ్రాయబడి ఉండాలి.

iii) ప్రతిఫలం రూపేణా అది పొందబడి ఉండాలి.

iv) ఆ పత్రంలో సూచించిన సొమ్ము చెల్లించబడే ముందుగా ఆ పత్రాన్ని పొంది ఉండాలి. అయితే ఇది చెక్కుకు వర్తించదు.

v) కాల్రకమ హోల్డర్కు ఆ చెక్కు సక్రమంగానే వచ్చి ఉండాలి. బదిలీదారు బదిలీలో హక్కు మూలదోషమున్నట్లు తెలియరాదు.

### హోల్డరుకు, కాల్రకమ హోల్డరుకు మధ్య గల వ్యత్యాసాలు

హోల్డరుకు, కాల్రకమ హోల్డరుకు మధ్యగల ముఖ్యమైన వ్యత్యాసాలను కింద తెలియజేయడ మైంది:

i) కాల్రకమణా హోల్డరు విషయంలో ప్రతిఫలం తప్పకుండా ఉండాలి. హోల్డరు విషయంలో ప్రతిఫలం అవశ్యకత లేదు.

ii) కాల్రకమ హోల్డరు విషయంలో చెల్లింపు సమయానికి ముందే పత్రం అతని స్వాధీనంలో ఉండాలి. హోల్డరు విషయంలో పత్రం అతని స్వాధీనంలో వాస్తవంగా ఉండనక్కరలేదు. ఫలానా కాలపరిమితిలో ఆ పత్రం అతని దగ్గర ఉండాలనే ఆంక్షలేదు.

iii) కాల్రకమ హోల్డరు విషయంలో బదిలీదారు చేసిన బదిలీ పత్రంలో హక్కు మూలదోష మున్నట్లు తెలియకుండా స్వాధీనంలోకి తెచ్చుకొని ఉండాలి. హోల్డరు విషయంలో ఈ షరతు వర్తించదు.

### హోల్డరు హక్కులు

నెగోషియబుల్ పత్రం యొక్క హోల్డరు హక్కులను కింద పేర్కొనడం జరిగింది.

i) అతను ఖాళీ ఎండార్సుమెంటును పూర్తి ఎండార్సుమెంటుగా మార్పిడి చేయవచ్చును.

ii) 'నాట్ నెగోషియబుల్' మాటలతో గాని, మాటలు లేకుండాగాని అతను చెక్కును సాధారణంగా లేదా ప్రత్యేకంగా క్రాస్ చేయవచ్చును.

iii) పత్రం తాలూకు సొమ్మును అతను క్లైము చేయవచ్చును. లేదా దానిని రాబట్టుకోడానికి స్వంత పేరుతో దావా వేయవచ్చును.

iv) పోయిన చెక్కుకు నకలు కాపీని అతను పొందవచ్చును.

### కాలక్రమ హోల్డరు హక్కులు

ఇతనికి పైన పేర్కొన్న హోల్డరు హక్కులే కాకుండా కింద పేర్కొన్న అదనపు ప్రత్యేక హక్కులు ఉంటాయి.

i) తాను పత్రం పొందిన వ్యక్తికి మంచి హక్కు మూలం ఉన్నా లేకపోయినా అతను పొందిన పత్రానికి మంచి హక్కులు ఉంటాయి.

ii) పత్రం మీద పరతులు పూర్తిగా సంతృప్తి అయ్యేవరకు ఆ పత్రానికి ముందున్న ప్రతి పార్టీ కాలక్రమ హోల్డరుకు బాధ్యులవుతారు. దీని అర్థమేమిటంటే ఆ పత్రం మీద అంతకు ముందున్న పార్టీల దగ్గర నుంచి అతను సొమ్మును రాబట్టుకోవచ్చు.

iii) అసలు పత్రం అసంపూర్ణమైనదైనప్పటికీ కాలక్రమ హోల్డరు హక్కులు ఏ మాత్రం ప్రభావితం కావు.

iv) ఒక డ్రాయరు కృత్రిమమైన పేరుతో బిల్లు వ్రాసి ఆర్డరు పొందిన వారికి సొమ్ము చెల్లించాలని సూచించి, చతితోనే పత్రం వెనుక పక్కనే ఎండార్సుచేసి ఇంకొకనికిస్తే, స్వీకర్త ఆ బిల్లుకు స్వీకృతి చేసినప్పుడు ఆ బిల్లు యొక్క కాలక్రమ హోల్డరుకు ఆ బిల్లు కృత్రిమమైన పేరుతో వ్రాయడం జరిగిందని స్వీకర్త ప్రతివాదన చేయడానికి వీలులేదు.

v) నెగోషియబుల్ పత్రం మీద చెల్లింపు బాధ్యతగల వ్యక్తి ఆ పత్రం పోయిందని దానిని మోసం చేత స్వాధీనం చేసికోవడం జరిగిందని దానికి గల ప్రతిఫలం అన్యాయమైందని కాలక్రమ హోల్డరుకు వ్యతిరేకంగా వాదించడానికి వీలులేదు.

vi) కాలక్రమ హోల్డరు పత్రంలోని సొమ్ము వసూలుకు వేసిన దావాలో ప్రామిసరీ నోటు కర్తగానీ, బిల్లులు, చెక్కులు వ్రాసిన వ్యక్తులుగానీ, స్వీకరించిన స్వీకర్త లేదా ఆదరార్థ స్వీకర్తగాని ఆ పత్రం మొదట వ్రాసినప్పుడే సక్రమమైంది కాదని వాదించరాదు.

vii) కాలక్రమ హోల్డరు దావా వేసినప్పుడు ప్రామిసరీ నోటు కర్తగానీ, బిల్లు స్వీకర్తగానీ నోటు లేదా బిల్లు వ్రాసిన తేదీన పేయీ సామర్థ్యాన్ని కాదనడానికి వీలులేదు.

viii) తరువాత హోల్డరు దావావేసినప్పుడు నెగోషియబుల్ పత్రం తాలూకు ఎండార్సర్ ఎవరు అంతకు ముందు పార్టీల సంతకాన్ని గాని, కాంట్రాక్టులో ప్రవేశించే అర్హతను గాని కాదనడానికి వీలులేదు.

## 30.8 కాలక్రమ చెల్లింపు

సెక్షను 10 ప్రకారం పత్రంలో ఉదాహరించిన సొమ్ము పత్రంలో నిర్దేశించినట్లు ఆ పత్రం అధీనంలో ఉన్న వానికి అతడు ఆ సొమ్మును పుచ్చుకోవడానికి ఎటువంటి ప్రతిబంధకం లేదా నిమ్నాపి అయిన హక్కుగల వానిగా సర్వాత్మన అప్రమత్తతో నమ్మి చెల్లింపుచేస్తే అట్లాంటి చెల్లింపును కాలక్రమ చెల్లింపు అంటారు.

పైన పేర్కొన్న దాని నుంచి కాల్రక్రమ చెల్లింపుకు ముఖ్యమైన అవశ్యకతలను కింద పేర్కొనడం జరిగింది.

i) పత్రంలోని పార్టీల నిజమైన అభీష్టాల ప్రకారం చెల్లింపు జరగాలి.

ii) బాంకరు ఆ చెల్లింపును నిర్లక్ష్యం లేకుండా సదుద్దేశంతో చేయాలి.

iii) పత్రం గల వ్యక్తి యొక్క హక్కు మూలం పట్ల అనుమానం కలగని పరిస్థితులలో చెల్లింపు జరగాలి.

## 30.9 సారాంశం

నెగోషియబుల్ పత్రాన్ని ఒక వ్యక్తి నుంచి మరొకరికి డెలివరీ ద్వారా, లేదా ఎండార్స్‌మెంటు, డెలివరీ ద్వారా సులభంగా బదిలీ చేయవచ్చు. బదిలీ పొందే వ్యక్తికి ఆ పత్రానికి సంబంధించిన సంపూర్ణమైన, మంచి హక్కును పొందుతాడు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టంలో ఈ పత్రాలకు సంబంధించి కొన్ని భావనలను పేర్కొనడం జరిగింది. అవి: ప్రతి నెగోషియబుల్ పత్రాన్ని ప్రతిఫలం కోసం తయారు చేస్తారు, దానిమీద గల తేదీననే దానిని తయారు చేస్తారు. దాని గడువు తేదీకి ముందే బదిలీ చేయడం జరుగుతుంది. నెగోషియబుల్ పత్రాలలో ముఖ్యంగా మూడు రకాలున్నాయి. అవి: ప్రామిసరీ నోటు, బిల్లు, చెక్కు. ఇవి కొన్ని లక్షణాలను కల్గియుంటాయి. ప్రామిసరీ నోటు ముఖ్య లక్షణాలు: లిఖిత పూర్వకంగా ఉండాలి. చెల్లిస్తాననే వాగ్దానం బేషరతుగా ఉండాలి, డ్రాయర్ తప్పకుండా సంతకం చేయాలి. బిల్లుకూడా కొన్ని ముఖ్య లక్షణాలను కల్గియుంటుంది. అవి: డబ్బు చెల్లించాలనే ఉత్తర్వు బేషరతుతో కూడియుండాలి, డ్రాయర్ సంతకం చేసియుండాలి. డ్రాయర్, డ్రాయీ, పేయీ అని బిల్లుకు ముగ్గురు పార్టీలుంటారు. బిల్లులలో కూడా అనేక రకాలున్నాయి. బాంకరును ఉద్దేశిస్తూ డిమాండ్ మీద నిర్దిష్టమైన మొత్తాన్ని చెల్లించమని ఖాతాదారురాసే పత్రాన్ని చెక్కు అంటారు. చెక్కుకు కూడా డ్రాయర్, డ్రాయీ, పేయీ అని ముగ్గురు పార్టీలుంటారు.

నెగోషియబుల్ పత్రాన్ని తన పేరు మీద ఉంచుకోవడానికి హక్కు కల్గియుండి, దాని కింద రావాల్సిన సొమ్మును పార్టీల నుండి పొందడానికి గాని లేదా రాబట్టుకోవడానికిగాని హక్కుగల వ్యక్తిని హోల్డరు అంటారు. కాల్రక్రమ హోల్డరు అంటే నెగోషియబుల్ పత్రాన్ని ఉంచుకొని, దాని మొత్తానికి హక్కు కల్గియుండి, దానిని గడువు తేదీకంటే ముందేపొంది యున్న వాడు. కాల్రక్రమ హోల్డరు, హోల్డరు కుండే హక్కులే కాకుండా, కొన్ని ప్రత్యేక హక్కుల్ని కల్గియుంటాడు. నెగోషియబుల్ పత్రంమీద షరతులు పూర్తిగా సంతృప్తి అయ్యేవరకు ఆ పత్రానికి ముందున్న ప్రతి పార్టీ కాల్రక్రమ హోల్డరుకు బాధ్యులవుతారు.

## 30.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1) i) సులభ బదిలీ యోగ్యత

ii) బదిలీ పొందిన వ్యక్తికి సంపూర్ణమైన, మంచి హక్కు

iii) హోల్డరుకు చర్యతీసుకొనే హక్కు

iv) ఋణగ్రస్తునికి నోటీసు ఇవ్వనక్కరలేదు

2) ప్రామిసరీ నోటుచెల్లిస్తాననే స్పష్టమైన వాగ్దానాన్ని కల్గియుండాలి. అంతేకాకుండా ఆ వాగ్దానం బేషరతుగా ఉండాలి.

3) బిల్లుకు పార్టీలు: i) డ్రాయర్, డ్రాయీ, పేయీ

చెక్కుకు పార్టీలు: i) డ్రాయర్, డ్రాయీ బాంకరు, పేయీ.

BRAOU

## 30.11 మాదిరి పరీక్ష ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి:

1. నెగోషియబుల్ పత్రాన్ని నిర్వచించి దాని ముఖ్యాంశాలను వివరించండి.
2. బిల్లును నిర్వచించండి, దానికి ప్రామిసరీ నోటుకు, చెక్కుకు గల వ్యత్యాసాల్ని పేర్కొనండి.
3. వివిధ రకాల బిల్లులను గురించి చర్చించండి.
4. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల చట్టం గుర్తించిన నెగోషియబుల్ పత్రాలకు సంబంధించి ముఖ్యమైన భావనలేమిటి?
5. చెక్కును నిర్వచించి దాని ముఖ్య లక్షణాలను పేర్కొనండి.
6. హోల్డరుకు, కాలక్రమ హోల్డరుకు గల వ్యత్యాసాలను తెలియజేయండి. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల చట్టం కింద కాలక్రమ హోల్డరుకు మంజూరు చేసిన ప్రత్యేకమైన హక్కుల్ని వివరించండి.

### బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి:

1. హోల్డరు అంటే ఎవరు? అతని హక్కులను తెల్పండి.
2. కాలక్రమ చెల్లింపు లక్షణాలను పేర్కొనండి.
3. వీటిని వివరించండి: i) వెనుక తేదీ వేసిన చెక్కు, ii) ముందు తేదీ వేసిన చెక్కు.
4. వర్తక, సర్దుబాటు బిల్లులను వివరించండి.
5. ప్రామిసరీ నోటు అంటే ఏమిటి? దాని లక్షణాలను పేర్కొనండి.
6. కింది వానిని గురించి రాయండి:
   i) చెక్కు; ii) హోల్డరు; iii) డ్రాయరు; iv) పేయీ.

## 30.12 అధ్యయనము చేసిన పుస్తకాలు


1. తెలుగు అకాడమి : బాంకింగ్ న్యాయశాస్త్రం, ఆచరణ.
2. Avetar Singh : Negotiable Instruments
3. Davar R.S.
   Ramachandra Rao. B : Banking Theory and Practice.
4. Tannan M.L. : Banking Law and Practice in India.


## 30.13 పదకోశం

| | | |
|---|---|---|
| వెనుక తేదీ వేసిన చెక్కు | : | చెక్కు వ్రాసే తేదీ కంటే వెనుక తేదీ వేస్తే దానిని వెనుక తేదీ వేసిన చెక్కు అంటారు. |
| చెక్కు | : | నిర్దిష్టమైన బాంకరుమీద, డిమాండు మీద చెల్లించే విధంగా వ్రాసిన బిల్లు. |
| ఎండార్స్‌మెంటు | : | బదిలీయోగ్యత కోసం చెక్కు వ్రాసే వ్యక్తిగాని, దాని హోల్డరుగాని చెక్కు వెనుక సంతకం చేయడం. |
| హోల్డరు | : | ప్రామిసరీ నోటుగాని, బిల్లునుగాని, చెక్కును గాని తన పేరుమీద ఉంచుకొని ఆయా పత్రాల |

BRAOU

పార్టీ నుంచి సొమ్మును స్వీకరించడానికి గానీ, రాబట్టుకోవడానికి హక్కు గల వ్యక్తి.

కాలక్రమ హోల్డరు : బదిలీదారు లోపభూయిష్టమైన హక్కుతో నిమిత్తంలేకుండా ఏదైనా ప్రతిఫలానికి ప్రామిసరీ నోటునుగాని, బిల్లునుగాని, చెక్కునుగాని స్వీకరించే వ్యక్తి.

నెగోషియబుల్ పత్రం : ఈ పత్రాన్ని ఒక వ్యక్తినుంచి మరొక వ్యక్తికి బదిలీచేయవచ్చు. ఉదా: ప్రామిసరీ నోటు, బిల్లు, చెక్కు.

కాలక్రమ చెల్లింపు : పత్రం మీద కనబడే మొత్తం ప్రకారం సదుద్దేశంతో అశ్రద్ధలేకుండా బ్యాంకరు చేసే చెల్లింపు.

ముందు తేదీ వేసిన చెక్కు : చెక్కు వ్రాసే తేదీ కంటే ముందు తేదీ వేస్తే దానిని ముందు తేదీ వేసిన చెక్కు అంటారు.

# భాగం-31 : చెక్కుల క్రాసింగ్, ఎండార్స్‌మెంట్

విషయక్రమం


31.0 ఉద్దేశాలు

31.1 పరిచయం

31.2 ఎండార్స్‌మెంట్

31.2.1 ఎండార్స్‌మెంట్లలో రకాలు

31.2.2 ఎండార్స్‌మెంట్‌కు సంబంధించి న్యాయాత్మక అంశాలు

31.2.3 క్రమమైన ఎండార్స్‌మెంట్‌కు అపేక్షితాలు

31.3 చెక్కుల క్రాసింగ్

31.3.1 క్రాసింగ్‌లలో రకాలు

31.3.2 చెక్కులను క్రాస్ చేసే వ్యక్తులు

31.3.3 క్రాస్ చేసిన చెక్కులపై చెల్లింపు బ్యాంకరు బాధ్యత

31.3.4 కొన్ని గుర్తుల ప్రాముఖ్యం

31.4 సారాంశం

31.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

31.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

31.7 సిఫారసు చేసిన పుస్తకాలు

31.8 పదకోశం


## 31.0 ఉద్దేశాలు

ఎండార్స్‌మెంట్‌లలో రకాలను, వాటి న్యాయాత్మక ప్రభావాలను, క్రాసింగ్‌లో ఉండే చిక్కులను చర్చించడం ఈ భాగం ఉద్దేశాలు.

ఈ భాగాన్ని చదివిన తర్వాత, మీరు:

- ఎండార్స్‌మెంట్ అనే పదాన్ని నిర్వచించగలగాలి;
- ఎండార్స్‌మెంట్లలో రకాలను వివరించగలగాలి;
- ఎండార్స్‌మెంట్‌కు సంబంధించి న్యాయాత్మక అంశాలను వివరించగలగాలి;
- క్రమమైన ఎండార్స్‌మెంట్‌కు ఉండాల్సిన అవశ్యకాలను పేర్కొనగలగాలి;
- క్రాసింగ్‌లలో రకాలను వర్ణించగలగాలి;
- క్రాస్ చేసిన చెక్కులను చెల్లింపు చేసే బ్యాంకరు బాధ్యతను చర్చించగలగాలి;
- చెక్కులపై ఉండే గుర్తుల ప్రాముఖ్యాన్ని వివరించగలగాలి.

## 31.1 పరిచయం

బదిలీ యోగ్యతను కలిగి ఉండటం నెగోషియబుల్ పత్రం ముఖ్యలక్షణం. అంటే దానిని ఒకరి నుంచి ఇంకొకరికి సులభంగా బదిలీ చేయవచ్చును. చెక్కు అనేది నెగోషియబుల్ పత్రం. దాని ద్వారా ఎన్నో బ్యాంకు వ్యవహారాలు జరుగుతున్నాయి. సాధారణంగా, సరైన వ్యక్తులకు చెల్లింపు జరగాలనే ఉద్దేశంతో చెక్కులను

BRAOU

క్రాస్ చేస్తారు. ఈ భాగం చెక్కుల ఎండార్స్‌మెంట్‌ను, క్రాసింగ్‌ను వివరించి, వాటికి సంబంధించిన వివిధ విషయాలను చర్చిస్తుంది.

## 31.2 ఎండార్స్‌మెంట్

నెగోషియబుల్ పత్రాన్ని రెండు విధాలుగా, బదిలీ చేయవచ్చును. అవి (i) డెలివరీ ద్వారా, (ii) ఎండార్స్‌మెంట్, డెలివరీ ద్వారా, 'బేరర్' నెగోషియబుల్ పత్రాన్ని కేవలం డెలివరీ ద్వారా బదలాయింపు చేయవచ్చును. ఆ డెలివరీ నిజమైనదిగా వచ్చు లేదా సంభావితమైనది గావచ్చు. అయితే 'ఆర్డరు' మీద చెల్లించదగిన పత్రాన్ని (అంటే ఒక నిర్ణీతమైన వ్యక్తికి చెల్లించదగినది) ఎండార్స్‌మెంట్, డెలివరీ ద్వారా బదలాయింపు చేయవచ్చును ఆర్డరు మీద చెల్లించదగిన పత్రాన్ని బదలాయింపు చేయాలంటే ఈ రెండు చర్యలూ అవసరమే.

### ఎండార్స్‌మెంట్ నిర్వచనం

సెక్షన్ 15 ఎండార్స్‌మెంటును ఈ కింది విధంగా నిర్వచిస్తున్నది. "నెగోషియబుల్ పత్రం ఉన్న వ్యక్తి గాని, డ్రాయరు హోదాలో కాకుండా ఇతరులకు బదిలీ చేసే నిమిత్తం ఆ పత్రం మీద గానీ, వెనుక గానీ దానికిఅంటించిన వేరే కాగితం మీద గానీ సంతకం చేస్తే అది ప్రయోజనం కోసం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటుగా పూర్తి చేసే నిమిత్తం స్టాంపు కాగితం మీద సంతకం చేస్తే, దానిని అతడు ఎండార్సు చేశాడని అంటారు. అట్లా చేసిన వ్యక్తిని ఎండార్సర్ (endorser) అంటారు."

పై నిర్వచనాన్ని బట్టి చూస్తే నెగోషియబుల్ పత్రం వ్రాసిన వ్యక్తి గాని, అది ఉన్న వ్యక్తి గాని సంతకం చేయడం ద్వారా ఎండార్స్‌మెంట్ అవుతుంది. నెగోషియబుల్ పత్రాన్ని బదిలీ చేయాలి అనే ఉద్దేశం అన్నింటికంటే ముఖ్యం. లేనట్లయితే అది ఎండార్స్‌మెంట్ అనబడదు. ఎండార్స్ చేయాలి అనే ఉద్దేశంతో ఎవరైతే పత్రంపై సంతకం చేస్తారో వారిని ఎండార్సర్ (endorser) అంటారు. అది ఎవరి పేర అయితే ఎండార్సు కాబడిందో వారిని ఎండార్సీ (Endorsement) అంటారు. ఎండార్సర్ ఎండార్సు చేసేటప్పుడు ఆ పత్రంపైన గానీ, వెనుకవైపు గానీ సంతకం చేయవచ్చును. కాని సాధారణంగా వాడుకలో ఉన్న పద్ధతి ఏమిటంటే పత్రంపై వెనుకవైపున సంతకం చేస్తూ ఎండార్సు చేస్తారు. సంతకం చేయడానికి తగినంత ఖాళీ లేనట్లయితే పత్రానికి ఒక కాగితం అతికించి, ఆ కాగితం మీద ఎండార్స్ మెంట్ చేయవచ్చు. అట్లాంటి కాగితాన్ని అనుబంధ చీటీ (allonge) అంటారు.

### 31.2.1 ఎండార్స్‌మెంట్లలో రకాలు

నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల చట్టం ప్రకారం ఎండార్సుమెంట్‌లో రకాలు కిందివిధంగా ఉంటాయి.

#### i) ఖాళీ ఎండార్సుమెంటు (Blank Endorsement)

ఎండార్సర్ ఎవరికైతే ఎండార్సు చేస్తున్నాడో అతని పేరు వ్రాయకుండా సంతకం మాత్రం చేసినట్లయితే దానిని ఖాళీ ఎండార్సుమెంటు అంటారు. ఒక్క సంతకం చేతనే ఆర్డరు పత్రం బేరరు పత్రంగా మారిపోతుంది. దానిని మరొకసారి ఎండార్సుమెంటు అవసరం లేకుండానే డెలివరీ ద్వారా బదలాయింపు చేయవచ్చు. ఉదాహరణకు, ఆర్డరుపై Xకు చెల్లించ వలసిన చెక్కును, X దాని వెనుక సంతకం చేసినట్లయితే అటువంటి ఎండార్సుమెంటును ఖాళీ ఎండార్సుమెంటు అంటారు.

#### ii) పూర్తి ఎండార్సుమెంట్ (Endorsement in full)

ఎండార్సర్ తన సంతకంతోపాటు ఆ పత్రం తాలూకు సొమ్ము ఫలానా వ్యక్తికి గాని లేదా అతని ఆర్డరు పొందిన వారికి గాని ఇవ్వాలని ఎండార్సర్ ఆదేశిస్తే దానిని పూర్తి ఎండార్సుమెంట్ అంటారు. దాని ప్రభావం ఏమిటంటే దానిని ఎండార్సీ మాత్రమే తిరిగి మరొకరికి ఎండార్సు చేయవచ్చు. పై ఉదాహరణలో X తన సంతకంతో పాటు Yకు చెల్లించండి లేదా Yకు గాని అతని ఆర్డరు పొందిన వారికి గాని చెల్లించండి

B R A O U

అని వ్రాసినట్లయితే అసంపూర్తి ఎండార్సుమెంట్ అవుతుంది. అటువంటప్పుడు ఆ పత్రంపై సొమ్ము Y కు గాని అతని ఆర్డరు పొందిన వారికి గాని మాత్రమే చెల్లించాలి. దానిని తిరిగి ఎండార్సుమెంటు చేస్తే అది Y మాత్రమే దానిని ఎండార్సు చేయాలి.

### iii) షరతులతో కూడిన ఎండార్సుమెంట్ (Conditional Endorsement)

ఒకానొక సంఘటన జరిగినప్పుడు మాత్రమే సొమ్ము చెల్లించండి అనే షరతుతో కూడినట్లయితే అది షరతుతో కూడిన ఎండార్సుమెంటు అవుతుంది. సెక్షన్ 52 ప్రకారం "నెగోషియబుల్ పత్రానికి సంబంధించిన ఎండార్సర్, ఎండార్సుమెంటులో ఏదైనా ప్రత్యేకమైన సంఘటన జరిగినప్పుడు మాత్రమే తన చెల్లింపు బాధ్యతను గానీ లేదా ఎండార్సీ సొమ్ము తీసుకొనడానికి నిబంధన ఉన్నట్లయితే అటువంటి సంఘటన అంతకు ముందు ఎప్పుడూ జరగక పోయినట్లయితే దానిని షరతులతో కూడిన ఎండార్స్‌మెంట్ అంటారు. "ఉదాహరణకు X ఢిల్లీ నుంచి తిరిగివస్తే చెల్లించండి" అని ఉన్నట్లయితే, ఆ సంఘటన జరిగిన తర్వాత మాత్రమే ఆ సొమ్ము తీసుకొనడానికి X అర్హుడవుతాడు. అంటే అతను ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత మాత్రమే ఆ సొమ్ము తీసుకొనడానికి అర్హుడు.

### iv) పరిమిత ఎండార్సుమెంటు (Restrictive Endorsement)

ఎండార్సుమెంట్ చేసేటప్పుడు దానిని మాటలతో పరిమితం చేస్తే లేదా తిరిగి ఎండార్సు చేసే హక్కు లేకుండా చేస్తే దానిలో పేర్కొనబడిన సొమ్మును ఎండార్సీకు గానీ లేదా మరొకరి ఉపయోగ నిమిత్తం తీసుకొనడం కోసం ఎండార్సు చేస్తే అది పరిమిత ఎండార్సుమెంటు అవుతుంది. ఉదాహరణకు, X కింద పేర్కొన్న ఏదో ఒక పద్ధతిలో వ్రాసి Yకు ఎండార్సు చేస్తే Y దానిని తిరిగి ఎండార్సు చేసే హక్కు కోల్పోవాల్సి ఉంటుంది.

ఎ) Yకు మాత్రమే చెల్లించండి.
బి) పేర్కొన్న మొత్తాన్ని Y కు మాత్రమే చెల్లించండి.
సి) నా ఉపయోగ నిమిత్తం మాత్రమే Y కు చెల్లించండి.
డి) X నిమిత్తం Yకు చెల్లించండి.

### v) పూచీలేని ఎండార్సుమెంటు (Endorsement sans recourse)

సాన్స్ రికోర్స్ అంటే పూచీలేకుండా ఉండడం. ఒక నెగోషియబుల్ పత్రాన్ని ఎండార్సు చేసేటప్పుడు ఎండార్సరు అనంతరం పట్ల తనకు పూచీ లేకుండా చేసుకునే ఎండార్సుమెంటును పూచీలేని ఎండార్సుమెంటు అంటారు. ఉదాహరణకు, Y ఒక చెక్కును కింది విధంగా ఎండార్సు చేయవచ్చును.

ఎ) X కు గాని అతని ఆర్డరు పొందిన వారికి గాని అతని సొంతపూచీ పైన చెల్లించండి.
బి) X కు చెల్లించండి. నా పూచీ లేదు.

ఇక్కడ చెక్కును బ్యాంకు అనాదరణ చేస్తే X కు గానీ అతని తర్వాత ఎండార్సీలకు గాని Y బాధ్యుడు కాదు.

### vi) ఐచ్ఛిక ఎండార్సుమెంట్ (Facultative Endorsement)

ఎండార్సుమెంటులో ఎండార్సరు తనకు ఉన్న హక్కులను ఐచ్ఛికంగా వదులుకున్నట్లయితే దానిని ఐచ్ఛిక ఎండార్సుమెంటు అంటారు. ఉదాహరణకు చెక్కు అనాదరణ జరిగితే ఎండార్సరుకు నోటీసు ఇవ్వడానికి ఎండార్సీకి బాధ్యత ఉంటుంది. సాధారణంగా నోటీసు ఇవ్వక పోయినట్లయితే అనంతరం కాలాకు బాధ్యత ఎండార్సరుకు ఉంటుంది. కానీ ఎండార్సరు పత్రాన్ని తయారు చేసేటప్పుడు "Xకు గాని అతని ఆర్డరు పొందిన వారికి గాని చెల్లించండి. అనాదరణ నోటీసు వదులుకొనబడినది" అని వ్రాయాలి. అటువంటి ఎండార్సు

మెంటు వలన ఆ చెక్కుపై డబ్బు చెల్లింపబడకపోతే అనాదరణ నోటీసును వదులుకున్నట్లు వ్రాతపూర్వకంగా ఉన్నది, కనుక ఎండార్సరుకు ఆ పత్రం తాలూకు బాధ్యత ఉంటుంది.

### 31.2.2 ఎండార్సుమెంటుకు సంబంధించిన న్యాయాత్మక అంశాలు

నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టంలో ఎండార్సుమెంటుకు సంబంధించిన న్యాయాత్మక అంశాలు కింది విధంగా ఉన్నాయి.

#### i) ఎండార్సుమెంటు ప్రభావం (Effect of endorsement)

బిల్లుకు బదలాయింపు కలిగించడమే ఎండార్సుమెంటు ప్రభావం. సెక్షన్ 50 ప్రకారం "నెగోషియబుల్ పత్రాన్ని ఎండార్సు చేసి డెలివరీ ద్వారా ఎండార్సీకి బదిలీ చేస్తే అందులోని ఆస్తి బదిలీ అవుతుంది. అయితే దాన్ని పరిమితం చేయడం అనేది ఎండార్సర్, ఎండార్సీల ఇష్టానిష్టాలపై ఆధారపడి ఉంటుంది.

#### ii) ఎండార్సర్ (Endorser)

ఎండార్స్‌మెంటు ఎల్లప్పుడు పత్రాన్ని వ్రాసే వ్యక్తి గాని లేదా పత్రం ఉన్న వ్యక్తి గాని మాత్రమే చేయాలి. మరెవరూ చేయరాదు. ఆర్డరుపై చెల్లించవలసిన బిల్లు, చెక్కు విషయంలో పత్రం ఉన్న వ్యక్తి పేయీ గాని లేదా ఎండార్సీ గాని దానిని తిరిగి ఎండార్సు చేయవచ్చు. కాని బిల్లుపై ఇద్దరికి గానీ అంతకంటే ఎక్కువ మందికి గాని చెల్లించమని ఆర్డరు ఉన్నట్లయితే వారు భాగస్తులు కాకపోయినప్పటికినీ ఒకరు మాత్రమే ఎండార్సు చేయాలని అధికారం ఉంటే తప్ప అందరూ కలిసి దానిని ఎండార్సు చేయాలి. దానితో సంబంధం లేని వ్యక్తి ఎట్టి పరిస్థితులలోనూ నెగోషియబుల్ పత్రాన్ని ఎండార్స్ చేయ కూడదు. లేదా సంతకం చేసినంత మాత్రాన ఎండార్సర్ లాగా బాధ్యత ఉండదు.

#### iii) గడువు (Time)

సెక్షను 60 ప్రకారము, ఒక నెగోషియబుల్ పత్రం అది బాంకరుచే గాని, డ్రాయి చేత గానీ, అంగీకరించిన వానిచేత గానీ, చెల్లింపు జరిగే లోపలగాని లేదా గడువు తేదీనగానీ ఎండార్సు చేయవచ్చు. కాని ఆ తర్వాత మాత్రం దానిని ఎండార్సు చేయరాదు.

#### iv) కొంతభాగాన్ని మాత్రమే ఎండార్సు చేయడం (Endorsement for a Part of the Amount)

ఎండార్సుమెంటు వల్ల నెగోషియబుల్ పత్రంలో ఉన్న సొమ్మునంతా పూర్తిగా బదిలీ చేయాలి. అంతేగాని అందులో సగభాగం గానీ కొంతగానీ బదిలీ చెయ్యడానికి వీలుపడదు. సెక్షన్ 56 ప్రకారం 'నెగోషియబుల్ పత్రం మీద ఉన్న సొమ్ము విలువలో కొంత భాగాన్ని ఎండార్సు చేయ్యాలని వ్రాస్తే వ్రాత మూలకం వలన కొంత భాగం మాత్రమే చెల్లించవలసి ఉన్నదని అర్థం వస్తే అది చెల్లదు." కాబట్టి పత్రంలో వున్న సొమ్మునంతా కాకుండా కొద్ది మొత్తాన్ని ఎండార్సు చేస్తే అది చెల్లదు. కాని ఒక పత్రంపై కొంత భాగం ఇంతకు ముందే చెల్లించి ఉన్నట్లయితే దానికి సంబంధించిన విషయం పత్రంపైన వ్రాస్తే మిగిలిన మొత్తాన్ని ఎండార్సు చేయవచ్చు.

#### v) చనిపోయినపుడు (In case of Death)

చనిపోయిన వ్యక్తి యొక్క న్యాయాత్మక ప్రతినిధి ప్రామిసరి నోటునుగాని, బిల్లును గాని, చెక్కునుగాని చనిపోయిన వ్యక్తి ఎండార్సు చేసి వుంటే డెలివరీ ద్వారా బదలాయింపు చేయజాలడు.

BRAOU

vi) క్రమం (Chronology)

వ్యతిరేకంగా నిరూపితం కాకపోతే, సెక్షన్ 118 ప్రకారం నెగోషియబుల్ పత్రం పైన ఉన్న క్రమం ప్రకారం ఎండార్సు చేయబడ్డాయి అంటే ఒక పత్రం పైన ఉన్న మొదటి ఎండార్సుమెంటు రెండవ దానికంటే ముందుగా చేయబడుతుందని భావించాలి.

సక్రమమైన ఎండార్సుమెంటుకు అవసరాలు

I) సంతకం (Signature)

ఎండార్సుమెంటు కోసం చేసిన సంతకం ఎండార్సర్ కాని లేదా అతని తరుపున సంతకం చేయడానికి అనుమతి పొందిన వ్యక్తి కాని అయి వుండాలి. వారి స్వదస్తూరీతో సంతకం చేయాలి. ఎండార్సరు పేరిట ముద్రించి సంతకం చేసినట్లయితే లేదా అతని ఇనిషియల్స్ మాత్రమే వ్రాసినట్లయితే, అది సక్రమమైన ఎండార్సుమెంటు కాదు.

II) వర్ణక్రమం (Spelling)

ఎండార్సర్ లేదా అతని అనుమతి పొందిన వ్యక్తి ఎండార్సు చేసేటప్పుడు పత్రం పైన ఉన్న విధంగానే పేరి సంతకం చేయాలి. పత్రంపైన అతని పేరులో ఉన్న అక్షరాలు సరిగా లేకపోయినా, అతని పేరు సక్రమంగా వ్రాయకపోయినా, పత్రంలో ఉన్న విధంగానే సంతకం చేయాలి. చెక్కులో ఉన్న విధంగా కాకుండా పేయీ గాని, ఎండార్సీ పేరును గాని మార్పు చేయరాదు.

III) పేరులో ఏమీ చేర్చరాదు, తొలగించరాదు

చెక్కులో ఉన్న పేయీ, ఎండార్సీల పేరులో ఏమీచేర్చరాదు, తొలగించరాదు.

IV) ముందు చివర ఏమీ చేర్చరాదు (Prefixes and Sufixes to be excluded)

ఎండార్సుమెంటులో ఎండార్సీ యొక్క లేదా పేయీ యొక్క పేరు చివర గాని ముందుగాని ఏ అక్షరములు చేర్చరాదు. ఉదాహరణకు 'Mr' అని గాని 'Mrs.' అని గాని లేదా శ్రీ అని గాని శ్రీమతి అని గాని, ఆఫీసర్, మేజర్, డాక్టర్ మొదలగునవి ఎండార్సరు, ఎండార్సీ పేరుకు చేర్చరాదు.

---

అవగాహన ప్రశ్న – 1

---

నెగోషియబుల్ పత్రాన్ని ఏవిధంగా బదలాయింపు చేయవచ్చును?

................................................................................

................................................................................

................................................................................

................................................................................

................................................................................

---

అవగాహన ప్రశ్న – 2

---

వివిధరకాల ఎండార్స్‌మెంట్లను పేర్కొనండి.

................................................................................

BRAOU

## 31.3 చెక్కుల క్రాసింగ్ (Crossing of Cheques)

అడిగినప్పుడు మాత్రమే డబ్బు చెల్లించవలసిందిగా నిర్దిష్టమైన ఒక బాంకరుకు ఉత్తర్వు జారీ చేసే పత్రాన్ని చెక్కు అంటారు. ఓపెన్ చెక్కులను బాంక్ కౌంటరులో దాఖలు చేసి సొమ్ము తీసుకోవచ్చు కాని ఈ పద్ధతి వలన ఒక్కొక్కప్పుడు ఫోర్జరీ చేసి దురుద్దేశంతో మోసగాళ్ళు డబ్బు కాజేయడానికి అవకాశముంది. దానివలన బాంకుకు, ఖాతాదార్లకు నష్టమేర్పడుతుంది. అటువంటి ప్రమాదాలు లేకుండా చేయడానికి కనీసం తప్పు చెల్లింపు జరిగినప్పటికీ అది ఎవరికి చెల్లించబడిందో తెలిసే కొనటానికి, డ్రాయరు బాంకరు నుద్దేశించి చెక్కుపై కొన్ని మాటలను వ్రాసినట్లయితే దానిని క్రాసు చెయ్యడమంటారు. అంటే డ్రాయరు బాంకరు నుద్దేశించి చెల్లింపు బాంకు ద్వారా మాత్రమే జరగాలని కౌంటరు వద్ద నేరుగా దాఖలు చేసిన వ్యక్తులకు చెల్లించరాదని ఆదేశించడం అన్నమాట. అట్లాంటి సూచన ఉన్న చెక్కును క్రాసు చేసిన చెక్కు అంటారు. ఆ విధంగా సూచన లేని చెక్కులను ఓపెన్ చెక్కులు (క్రాసు చెయ్యని చెక్కులు) అంటారు. వాటిని కౌంటరు వద్దనే నగదుగా మార్చుకోవచ్చు. క్రాసింగ్ చెయ్యడంలో ముఖ్యోద్దేశం ఏమిటంటే న్యాయమైన ఖాతాదారునికి నగదు చెల్లించడం.

### 31.3.1 క్రాసింగ్ లలో రకాలు

క్రాసు చెయ్యడం సాధారణంగా రెండు విధాలుగా జరుగుతుంది. సాధారణ క్రాసింగ్, ప్రత్యేక క్రాసింగ్. ఇవి నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల చట్టం యొక్క 123, 131 సెక్షన్ల పరిధిలోకి వస్తాయి.

### సాధారణ క్రాసింగ్ (General Crossing)

సెక్షన్ 123 సాధారణ క్రాసింగ్‌ను ఇట్లా సూచిస్తున్నది. "చెక్కు మీద" నాట్ నెగోషియబుల్ అనే మాటలతో కలిపిన లేదా కలిపి ఉండని రెండు నిలువు సమాంతరమైన గీతల మధ్య 'అండ్ కంపెనీ' అనే మాటలు కాని, 'అండ్ కో' అని గాని వ్రాసినా లేదా రెండు నిలువ సమాంతర రేఖలు మాత్రం ఉన్నట్లయితే ఆ గీతలను చేర్పునా-క్రాసింగ్‌గాను, ఆ చెక్కును సాధారణ క్రాసింగ్ జరిపిన చెక్కుగాను పరిగణించాలి."

పైన చెప్పిన నిర్వచనాన్ని బట్టి చెక్కు మీద రెండు సమానాంతర గీతలు వ్రాసినట్లయితే అది సాధారణ క్రాసింగ్ అవుతుంది. ఆ గీతలు i) చెక్కు మీదనే ఉండాలి (ii) అవి ఒకదానికొకటి ఎదురెదురుగా ఉండాలి. (iii) క్రాసు ఏటవాలుగా ఉండాలి. (అంటే కుడివైపు ఏటవాలుగా ఉండాలి). దానిలో అండ్ కంపెనీ అనే మాటలను చేర్చడం ఐచ్ఛికం. అది విధిగా ఉండవలెనని నిబంధన లేదు. దానికి ప్రత్యేకమైన సందర్భం లేదు. సాధారణ క్రాసింగ్‌కు ఉదాహరణలు కింద ఇవ్వడమైంది.




BRAOU

[illegible] ప్రాతినిధ్యం [illegible] చెక్కును [illegible] ఏదైనా [illegible] ఇతర బ్యాంకరు ద్వారా మాత్రమే దాఖలు చేయాలి. మామూలు బ్యాంకరు ఖాతాదారుని ఖాతాకు గాని లేదా [illegible] ఖాతాకు గాని చెక్కు మొత్తాన్ని జమచేయాలి. తర్వాత పేయీ తన ఖాతాలో ఉన్న సొమ్మును బ్యాంకు నుండి తీసుకోవచ్చు.

## [illegible] క్రాసింగ్ (Special Crossing)

సెక్షన్ 124 ఇట్లా సూచిస్తుంది.

"చెక్కు మీదనాట్ నెగోషియబుల్ అనేమాటతో కలిపి గాని, లేకుండా గాని ఏదైనా బ్యాంకు పేరు చేర్చినట్లయితే, ఆ చెక్కును స్పెషల్ క్రాసింగ్ గాను, ఆ చెక్కును స్పెషల్ క్రాసింగ్ ఉన్న చెక్కుగాను పరిగణిస్తారు. ఆ చెక్కు ఆ బ్యాంకరుకు క్రాస్ చేయబడిందన్న మాట"

చెక్కు మీద ఏదో బ్యాంకరు పేరు ఉంటేదాన్ని ప్రత్యేక క్రాసింగ్ అంటారు. ప్రత్యేక క్రాసింగ్‌లో [illegible] గీతలుండాలనే నిబంధన లేదు. ఉండి ఉండవచ్చు. కాని ప్రత్యేక క్రాసింగుకు సాధారణ క్రాసింగ్‌కు వ్యత్యాసమున్నది. ప్రత్యేక క్రాసింగ్‌లో బ్యాంకరు పేరు చేర్చవలసిన నిబంధన ఉన్నది. [illegible] సాధారణ క్రాసింగ్‌లో రెండు సమాంతర గీతలు చేర్చడం తప్పనిసరి. అంతేకాక ఈ రెండు పద్ధతులలో ఈ కలిపి [illegible] లేదా ఇతరమైన మాటలు చేర్చవచ్చు. ఉదాహరణకు ప్రత్యేక క్రాసింగ్‌లో రెండుసమాంతర గీతల మధ్య బ్యాంకు పేరు వ్రాయవచ్చు లేదా 'అండ్‌కంపెనీ' లేదా 'ఎకౌంట్ పేయి' లేదా 'నాట్‌నెగోషియబుల్' మొదలగునవి వ్రాయవచ్చును. ఈ మాటలను చేర్చడం ఐచ్ఛికం అయినది. ప్రత్యేక క్రాసింగ్‌కు ఉదాహరణలను క్రింద చూడవచ్చు.



చెక్కు మీద ప్రత్యేకక్రాసింగ్‌అంటే చెల్లింపు బ్యాంకరు [illegible] ఏ ఇతర బ్యాంకు ద్వారా కాకుండా క్రాసింగ్‌లో పేర్కొన్న బ్యాంకు ద్వారా మాత్రమే దాఖలు చేయాలి అని ఆదేశించడమే. సాధారణ క్రాసింగ్ కంటే ప్రత్యేక క్రాసింగ్ చెయ్యడం మంచిది.

## [illegible] క్రాసింగ్ చేసే వ్యక్తులు

క్రాసింగ్ అనేది చెల్లింపు బ్యాంకర్‌కు ఇచ్చే సూచన లేదా ఆదేశం. మామూలుగా చెక్కు వ్రాయువారు సాధారణ క్రాసింగ్ [illegible] గాని లేదా ప్రత్యేక క్రాసింగ్‌చెయ్యడానికి గాని అర్హుడు. ఏమైనప్పటికీ సెక్షన్ [illegible] క్రింద చెప్పబడిన వ్యక్తులు కూడా చెక్కులను క్రాస్ చెయ్యడానికి అర్హులని చెప్పుతుంది.

i) చెక్కుదారు అది క్రాస్ చెయ్యనిదైతే సాధారణ క్రాసింగ్‌గాని ప్రత్యేక క్రాసింగ్‌గాని చెయ్యవచ్చు లేదా అది సాధారణ క్రాసింగ్ చేయబడియున్నట్లయితే ప్రత్యేక క్రాసింగ్ చేయవచ్చు లేదా 'నాట్‌నెగోషియబుల్' అని రెండు రకాల క్రాసింగ్‌చేసిన చెక్కులపైన వ్రాయవచ్చు.

ii) ఏ బ్యాంకరు వద్దకెంపి ప్రత్యేక క్రాసింగ్ చెయ్యడం అయింది ఆ బ్యాంకరు వసూలు కోసం మరల ప్రత్యేక క్రాసింగ్ చెయ్యవచ్చు.

చెక్కుదారు చెక్కుపై చెల్లింపు భద్రంగా చెయ్యడం కోసం బ్యాంకు పేరు చేర్చడం ద్వారా సాధారణ క్రాసింగ్‌ను ప్రత్యేక క్రాసింగ్‌గా మార్చవచ్చును. కాని ప్రత్యేక క్రాసింగ్‌ను సాధారణ క్రాసింగ్‌గా మార్చడానికి

వీలుబడదు. ఎందువల్లనంటే [illegible] మార్పు [illegible] [illegible] [illegible] దానికోసం డ్రాయరు అనుమతిపొందాలి.

### 31.3.3 క్రాసు చేసిన చెక్కులపై చెల్లింపు బాంకరు బాధ్యత

సెక్షను 126 ప్రకారం "ఒక చెక్కును సాధారణంగా క్రాస్‌చేసినప్పుడు, ఆ చెక్కును [illegible] బాంకరు చెక్కు మీద ఇవ్వవలసిన డబ్బును మరొక బాంకరు లేదా ఆ బాంకరు ఏజంటుకు తప్పితే [illegible] చెల్లించకూడదు. చెక్కును ప్రత్యేకంగా క్రాస్ చేసినప్పుడు ఆ చెక్కు చెల్లింపవలసిన బాంకరు, చెక్కుపై ఇవ్వవలసిన డబ్బును క్రాసింగ్‌లో ఉదహరించిన పేరుగల బాంకరుకు గానీ లేదా దాని తరుపున చెక్కును వసూలు చేసే ఏజంటుకు తప్పితే, మరెవరికీ చెల్లించగూడదు."

#### i) చెక్కు యొక్క సొంత యజమానికి బాధ్యత (Liability to the true owner of the cheque)

సాధారణంగా, చెల్లింపు బాంకరు పేయీకి గాని చెక్కు హోల్డరుకు గాని ఇద్దరి మధ్య ఒప్పందం లేని కారణాన బాధ్యుడు కాడు. అయితే చెల్లింపు బాంకరు క్రాసు చేసిన చెక్కుపై బాంకరు [illegible] విరుద్ధంగా డబ్బు చెల్లించినట్లయితే చెక్కు సొంత యజమానికి చెల్లింపు బాంకరు బాధ్యత కలిగి ఉంటాడు. క్రాసు చేసిన చెక్కు సొంత యజమాని పోగొట్టుకొంటే, అది దొరికిన వ్యక్తి [illegible] బాంకరు కొంటరుపై దాని మీదడబ్బు పుచ్చుకుంటే ఆ మొత్తాన్ని చెక్కుదారుడు ఆప్రకాన్ని [illegible] పుచ్చుకొన్న వ్యక్తి నుండి వసూలు చేయవచ్చు అందుచేత చెక్కు సొంత హక్కుదారుడు ఏమైనా నష్టపోయినట్లయితే ఆ నష్టానికి సరిపడ డబ్బు లేదా దాని సంబంధిత ఖర్చులు తిరిగి బాంకరు నుండి పొందుటకు అర్హుడు.

#### ii) డ్రాయరు బాధ్యత (liability to the drawer)

సెక్షన్ 126 ప్రకారం బాంకరు క్రాసు చేసిన చెక్కుపై డబ్బు చెల్లించక పోతే, ఆ చెల్లింపు ఖాతాదారుని ఆదేశం ప్రకారం చేసినట్లు కాదు. తప్పు చెల్లింపు జరిపినప్పుడు ఆచెక్కు మొత్తానికి సరిపడ విలువకు ఖాతాదారుని ఖాతాను డెబిట్ చేయరాదు. అంతేకాక ఆ చెల్లింపు సక్రమమైంది కాబట్టి సెక్షన్ 128 ప్రకారం చెల్లింపు బాంకరు చట్టపరమైన రక్షణ పొగొట్టు కొంటాడు.

### 31.3.1 కొన్ని గుర్తుల ప్రాముఖ్యత

చెక్కులపై గల గుర్తుల ప్రాముఖ్యాన్ని తెలుసుకుందాం.

#### i) నాట్ నెగోషియబుల్ (Not Negotiable)

ఒక్కొక్కప్పుడు నాట్‌నెగోషియబుల్ అని సాధారణ లేదా ప్రత్యేక క్రాసింగులలో చేర్చవచ్చు. సెక్షను 130 ప్రకారం ఈ మాటల ప్రభావం బదిలీ పొందిన వ్యక్తికి బదిలీ చేసిన వ్యక్తికి ఉన్న హక్కు కంటే మంచి హక్కు ఏర్పడదు. బదిలీ సక్రమమైన హక్కు మూలం లేనట్లయితే బదిలీ పొందిన వ్యక్తికి ఉన్న హక్కు కంటే మించి హక్కు ఏర్పడదు. అంటే 'నాట్‌నెగోషియబుల్' మాటలు [illegible] పత్రం యొక్క ఎండార్సుమెంటుకు అంకె ఉంది. కాని మార్పిడికి ఎటువంటి అభ్యంతరమూ ఉండదు. అంటే బదిలీ పొందిన ప్రతి వ్యక్తికి తనకు సంక్రమించిన బదిలీ చేసిన వ్యక్తికి ఉన్నహక్కు కంటే మంచిది కాజాలదని ఆ మాటలు హెచ్చరిస్తాయి. చెక్కును క్రాస్ చేసేటప్పుడు 'నాట్ నెగోషియబుల్' అని చేర్చకపోతే, ఒక వ్యక్తి ఆ చెక్కును నమ్మకంతో ప్రతిఫలం రూపేణా సక్రమంగా తీసుకొంటే ఆ చెక్కును తీసుకొన్న వ్యక్తికి బదిలీ చేసిన వ్యక్తికి ఉన్న హక్కులో లోపమున్నప్పటికీ బదిలీ పొందిన వ్యక్తికి మంచి హక్కు ఉంటుంది.

B R A O U

ii) అకౌంట్ పేయీ (Account Payee)

చెక్కును క్రాస్ చేసేటప్పుడు అదనంగా 'అకౌంట్ పేయీ', ఎక్కౌంట్ పేయీ మాత్రమే, లేదా [illegible] అంటే 'పేయీ యొక్క ఖాతాను X.Y.ల ఖాతాను మొదలగుమాటలు అర్థం వసూలు [illegible] ఖాతాకు జమ చేయుమని నగదు రూపంలో చెల్లించవద్దని ఆదేశిస్తున్నట్లు అని భావించాలి

డబుల్ క్రాసింగ్ (Double Crossing)

ఒక చెక్కును రెండుసార్లు ప్రత్యేక క్రాసింగ్ చేసినట్లయితే దానిని డబుల్ క్రాసింగ్ అంటారు. అంటే రెండు బ్యాంకులపేర్లు రెండు వైపు గీతలమధ్య గాని లేదా విడిగా గాని తెలియ చేయాలి. అటువంటి చెక్కు అన్ని చెల్లింపు ఒకే సందర్భంలో మినహాయింపు కలిగి ఉంటుంది. సెక్షన్ 197 ఇలా చెప్తున్నది. "ఒక చెక్కును ఒక బ్యాంకరు కంటే ఎక్కువ బ్యాంకర్లకు ప్రత్యేక క్రాసింగ్ చేసినట్లయితే వసూలు నిమిత్తం [illegible] క్రాస్ చేసినప్పుడు మినహాయింపు [illegible] వ్రాయబడింది ఆ బ్యాంకరు దాని చెల్లింపు [illegible] ఈ విధంగా చెక్కుపై డబ్బు చెల్లించే ముందు మొదటి బ్యాంకు రెండవ బ్యాంకుకు ఏజంటు అయితే మినహాయింపు రెండు సార్లు ప్రత్యేక క్రాసింగ్ జరగలేదని నిర్ధారణ చేసుకోవాలి.

క్రాసింగ్ ఓపెనింగ్ (Opening of Crossing)

ఒక చెక్కుపై క్రాసింగ్‌ను రద్దు చేయడాన్ని క్రాసింగ్ ఓపెనింగ్ అంటారు. అటువంటప్పుడు ఆ చెక్కు ఓపెన్ చెక్కు అవుతుంది. అట్లా చేయడానికి 'డబ్బు చెల్లించండి', చెక్కుపై క్రాసింగ్‌ను రద్దు [illegible] చెల్లించడానికి వ్రాయవలసి ఉంటుంది.

చెల్లింపు బ్యాంకరు డ్రాయరు యొక్క సంతకం సరియైనదని చెక్కుపై క్రాసింగ్‌రద్దు చేసేటప్పుడు [illegible] చేసుకోవాలి. చెక్కుపై డ్రాయరు సంతకం క్రాసింగ్‌ను రద్దు చేసి కౌంటరు వద్ద డబ్బు పొందే నిమిత్తం హోల్డరుచే ఫోర్జరీ చేయబడినట్లయితే చెక్కు అసలు హక్కుదారునికి బ్యాంకరు బాధ్యత వహించాలి.

అవగాహన ప్రశ్న–3

చెక్కును క్రాసింగ్‌చేయడం అంటే ఏమిటి? దానిని ఎలా చేస్తారు.

అవగాహన ప్రశ్న 4

ప్రత్యేక క్రాసింగ్, సాధారణ క్రాసింగ్‌కు ఏవిధంగా భిన్నంగా ఉంటుంది?

BRAOU

## 31.4 సారాంశం

నెగోషియబుల్ పత్రాన్ని డెలివరీ ద్వారాగాని (బేరర్ పత్రం విషయంలో) లేదా ఎండార్స్‌మెంటు, డెలివరీ ద్వారా (ఆర్డరు మీద చెల్లించదగిన పత్రం విషయంలో) గాని బదలాయింపు చేయవచ్చును. నెగోషియబుల్ పత్రాన్ని రాసిన వ్యక్తి గాని దానిని కలిగియున్న వ్యక్తి గాని బదిలీ చేసే ఉద్దేశంతో సంతకం చేయడం ద్వారా ఎండార్స్‌మెంటు చేస్తారు. దానిపై ఈ ఉద్దేశంతో సంతకం చేసే వ్యక్తిని 'ఎండార్సర్' అని, అది ఎవరి పేర అయితే ఎండార్స్ కాబడుతుందో వారిని 'ఎండార్సీ' అని అంటారు. ఎండార్స్‌మెంట్లలో అనేక రకాలు ఉన్నాయి. అవి: ఖాళీ ఎండార్స్‌మెంటు, పూర్తి ఎండార్స్‌మెంటు, షరతుతో కూడిన ఎండార్స్‌మెంటు, పరిమిత ఎండార్స్‌మెంటు, మొదలైనవి. ఎండార్స్‌మెంటుకు సంబంధించి నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టంలో కొన్ని అంశాలున్నాయి. క్రమమైన ఎండార్స్‌మెంటు కోసం ఎండార్సరు గాని లేదా అతని అధికారం పొందిన వ్యక్తిగాని ఎండార్స్ చేసేటప్పుడు ఆ పత్రంపై ఉన్న విధంగానే సంతకం చేయాల్సి ఉంటుంది.

సరియైన వ్యక్తికి చెల్లింపు చేసే ఉద్దేశంతో చెక్కులను క్రాస్ చేస్తారు. చెక్కులను సాధారణంగా గాని లేదా ప్రత్యేకంగా గాని క్రాస్ చేయవచ్చును. చెక్కు మీద రెండు సమాంతర గీతలు రాసినట్లయితే అది సాధారణ క్రాసింగ్ అవుతుంది. చెక్కు మీద ఏదో ఒక బ్యాంకరు పేరు చేర్చడాన్ని ప్రత్యేక క్రాసింగ్ అంటారు. చెక్కు డ్రాయరు ఆదేశానికి విరుద్ధంగా చెల్లింపు చేసినట్లయితే చెక్కు సొంతదారునికి బ్యాంకరు బాధ్యుడవుతాడు. క్రాస్ చేసిన చెక్కుపై తప్పు చెల్లింపు జరిపినప్పుడు ఆ మొత్తానికి బ్యాంకరు ఖాతాదారుని ఖాతాను డెబిట్ చేయరాదు. చెక్కుపై ఏమైనా గుర్తులు చేసినప్పుడు చెల్లింపు బ్యాంకర్లు తగిన జాగ్రత్త తీసుకోవాలి.

## 31.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. నెగోషియబుల్ పత్రాన్ని రెండు విధాలుగా బదలాయింపు చేయవచ్చు. అవి: (i) డెలివరీ ద్వారా: బేరర్‌కు చెల్లించదగిన నెగోషియబుల్ పత్రాన్ని కేవలం డెలివరీ ద్వారా బదలాయింపు చేయవచ్చు. (ii) ఎండార్స్‌మెంటు, డెలివరీ ద్వారా: ఆర్డరు మీద చెల్లించదగిన పత్రాన్ని ఎండార్స్‌మెంటు, డెలివరీ ద్వారా బదలాయింపు చేయవచ్చును.
2. i) ఖాళీ ఎండార్స్‌మెంటు, ii) పూర్తి ఎండార్స్‌మెంటు, iii) షరతుతో కూడిన ఎండార్స్‌మెంటు, iv) పరిమిత ఎండార్స్‌మెంటు, v) హామీలేని ఎండార్స్‌మెంటు, vi) ఐచ్ఛిక ఎండార్స్‌మెంటు.
3. డ్రాయరు బ్యాంకరునుద్దేశించి చెల్లింపు బ్యాంకు ద్వారానే జరగాలని, కౌంటరు వద్ద నేరుగా దావిధి దాఖలు చేసే వ్యక్తులకు చెల్లించరాదని ఆదేశించడాన్ని చెక్కు క్రాసింగ్ అనవచ్చు. చెక్కు మీద రెండు నిలువు సమాంతర గీతలు పెట్టడం ద్వారా క్రాసింగ్ చేస్తారు. అది సాధారణ క్రాసింగ్ అయి ఉండవచ్చు లేదా ప్రత్యేక క్రాసింగ్ అయి ఉండవచ్చు.
4. సాధారణ క్రాసింగ్ విషయంలో చెక్కుపై రెండు నిలువు సమాంతర గీతలు పెట్టాలి. అయితే ప్రత్యేక క్రాసింగ్ విషయంలో చెక్కు మీద 'నాట్ నెగోషియబుల్' అనే మాటతో గాని లేదా ఆ మాట లేకుండాగాని ఏదైనా బ్యాంకరు పేరును చేర్చాలి.

BRAOU

## [illegible] మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 30 వంక్తులలో జవాబు రాయండి.

1. ఎండార్సుమెంటు అంటే ఏమిటి? సక్రమమైన ఎండార్సుమెంటుకు ఉండాల్సిన అపేక్షితాలను వర్ణించండి.
2. వివిధ రకాల ఎండార్సుమెంట్లను ఉదాహరణంగా తెలియజేయండి.
3. క్రాసింగ్‌లలో రకాలేవి? ప్రతి క్రాసింగ్ యొక్క ప్రాముఖ్యాన్ని వివరించండి.

### బి) స్వల్ప ప్రశ్నలు

కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 15 వంక్తులలో జవాబు రాయండి.

1. సాధారణ క్రాసింగ్, ప్రత్యేక క్రాసింగ్‌ల మధ్య తేడాను తెల్పండి.
2. 'నాట్ నెగోషియబుల్' క్రాసింగ్ అంటే ఏమిటి?
3. చెక్కును క్రాసింగ్ చేయడం అంటే ఏమిటి? చెక్కులను ఎవరు క్రాస్ చేయగలరు?
4. క్రాస్ చేసిన చెక్కుల విషయంలో చెల్లింపు బ్యాంకరు బాధ్యతను వివరించండి.
5. కింది వాటిని వివరించండి.
   (i) డబుల్ క్రాసింగ్, (ii) క్రాసింగ్ ఓపెనింగ్, (iii) ఐచ్ఛిక ఎండార్సుమెంటు.
6. పూర్తి లేని ఎండార్సుమెంటు, ఐచ్ఛిక ఎండార్సుమెంటును వివరించండి.

## [illegible] ఆధారము చేసిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. తెలుగు అకాడమి | : | బ్యాంకింగ్ సిద్ధాంతం, ఆచరణ |
| 2. Avetar Sing | : | Negotiable Instruments |
| 3. [illegible] P.K. | : | Banking Theory and Practice |
| 4. [illegible] Varsney P.N. | : | Banking Theory, Law and Practice |
| 5. Tannan M.L. | : | Banking Law and Practice in India. |

## [illegible] పదకోశం

| | |
|---|---|
| క్రాసింగ్ | ఇది చెల్లింపు బ్యాంకరుకిచ్చే [illegible] కౌంటరులో సమర్పించిన వ్యక్తికి ప్రత్యక్షంగా కాక బ్యాంకరు ద్వారా చెక్కు మీద సొమ్మును చెల్లించాలని సూచన. |
| ఎండార్సుమెంటు | బదిలీ యోగ్యత కోసం చెక్కు రాసే వ్యక్తిగాని, దాని హోల్డరుగాని చెక్కు వెనుక సంతకం చేయడం. |

# భాగం—32 : చెక్కుల చెల్లింపు

విషయక్రమం

32.0 ఉద్దేశాలు
32.1 పరిచయం
32.2 చెల్లింపు బాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు
32.3 చెల్లింపు బాంకరుకు చట్టబద్ధమైన రక్షణ
32.4 చెల్లింపు నిరాకరించే పరిస్థితులు
32.5 బాంకరు, అనాదరణ చెక్కులు
32.6 సారాంశం
32.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
32.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
32.9 సిఫారసు చేసిన పుస్తకాలు
32.10 పదకోశం

## 32.0 ఉద్దేశాలు

చెక్కుల చెల్లింపులో బాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అతనికి గల చట్టబద్ధమైన రక్షణ, అతని బాధ్యతల్ని గురించి చర్చించడం ఈ భాగం ఉద్దేశాలు.

దీనిని పూర్తి చేసిన తర్వాత, మీరు:

- చెల్లింపు బాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించగలగాలి;
- చెల్లింపు బాంకరుకు గల చట్టబద్ధమైన రక్షణను వర్ణించగలగాలి;
- బాంకరు చెల్లింపు నిరాకరించే పరిస్థితులను వివరించగలగాలి.

BRAOU

## 32.1 పరిచయం

ఖాతాదారు జారీ చేసిన చెక్కుల్ని ఆదరించాల్సిన చట్టబద్ధమైన బాధ్యత బాంకరుపైన ఉంటుంది. బాంకరు యొక్క ఈ బాధ్యతకు కీలకమైన ప్రాముఖ్యముంది. చెక్కు అనేది నెగోషియబుల్ పత్రం. ఖాతాదారుని అజ్ఞ. తాను డిపాజిట్ చేసిన సొమ్మును వాపసు చేయమనే లిఖితపూర్వకమైన ఉత్తర్వు. ఈ డబ్బు పొందేది ఖాతాదారుకు కావచ్చు, మూడో పార్టీకి కావచ్చు. మూడో వ్యక్తులకు తిరిగి చెల్లించేటప్పుడు కొన్ని న్యాయాత్మక సమస్యలు తలెత్తవచ్చు. చెక్కుల్ని నిర్లక్ష్యంగా డ్రాయరు అజ్ఞలకు భిన్నంగా అదరిస్తే బాంకరు హెచ్చు బాధ్యతల్ని స్వీకరించాల్సి వస్తుంది. చెల్లించిన డబ్బు పోవడమే కాకుండా, బాంకరు నష్ట పరిహారాల్ని చెల్లించుకోవాల్సి వస్తుంది. అంతేకాకుండా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల చట్టం సెక్షన్ 31 కింద తగినంత నిధులు వున్నప్పటికీ ఖాతాదార్ల చెక్కులను అనాదరణ చేసినందుకు ఖాతాదార్లకు కలిగిన నష్టానికి బాంకరు నష్ట పరిహారాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుంది. కాబట్టి చెల్లింపు బాంకరు తన బాధ్యతల నిర్వహణలో ఎంతో జాగ్రత్తను తీసుకోవాలి.

చెక్కుల చెల్లింపు విషయంలో బాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చెల్లింపు బాంకరుకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం అందించిన రక్షణ ఇతర సంబంధిత విషయాలను ఈ భాగం వివరిస్తుంది.

## [illegible] నిర్దిష్టమైన రూపం

[illegible] పరక్రామ్య సాధనాల చట్టం చెక్కు అంటే ఏమిటో నిర్వచించింది గానీ, అది ఏ రూపంలో ఉండాలో [illegible]లేదు. ప్రతి బాంకూ చెక్కును రూపొందించి, అచ్చు వేసి సరఫరా చేస్తుంది. అందువల్ల [illegible] చేసిన చెక్కు పత్రాలను ఖాతాదారు ఉపయోగించాలి. మిగతా రూపాల్లో ఖాతాదారు వ్రాసిన చెక్కుల్ని బాంకరు తన విచక్షణతో ఒప్పుకోవచ్చు.

బాంకరు జారీ చేసిన అచ్చువేసిన చెక్కు పత్రాలను నింపడం ఖాతాదరుకు సౌకర్యంగా ఉంటుంది. చెక్కుల యొక్క కౌంటరు ఫాయిళ్ళ వల్ల ఎవరికి చెల్లింపు చేసింది, ఎప్పుడు చేసింది తెలుస్తుంది.

[illegible] చెక్కుపై చెల్లింపును నిలుపుదల చేయడం కూడా ఖాతాదారుకు సౌకర్యంగా ఉంటుంది. ఎందుకంటే [illegible] క్రమ సంఖ్యను తెలుపుతూ సూచనల్ని ఖాతాదారు జారీ చేయవచ్చు.

అచ్చు అయిన, చెక్కు పత్రాలను వ్రాయడం వల్ల, వాటి క్రమ సంఖ్యల్ని బాంకరు నోట్ చేసుకుంటారు. [illegible] ఫోర్జరీ జరగకుండా చాలావరకు అరికట్టవచ్చు.

### మరొకళ్ళకు జారీ చేసిన చెక్కును వ్రాయడం

బాంకరు మరొక వ్యక్తికి జారీ చేసిన చెక్కు పత్రాన్ని ఉపయోగిస్తే, దానిపై బాంకరు చెల్లింపును [illegible] తీసుకోవాల్సిన జాగ్రత్త ఏమిటంటే, దానిపై ఫోర్జరీ సంతకం లేదని, దానిని [illegible] చెల్లించవచ్చునని, దాని వాస్తు మూలదోషాన్ని గుర్తించేటట్లు ఏమీ లేదని బాంకరు పరిశీలించాలి.

## [illegible] తేదీ

చెక్కుమీద వేసిన తేదీకి ఎంతో ప్రాముఖ్యముంది. ఆ తేదీ నుంచే బాంకరుకు ఖాతాదారు ఇచ్చిన ఆజ్ఞ అమలులోకి వస్తుంది. చెక్కు జారీ చేసే ముందు వ్రాయరు దానిపై తేదీ వేస్తారు. అట్లా తేదీ వేయకపోయినా చెక్కు యొక్క ప్రామాణికత పోదు. చెక్కు [illegible] దాని మీద తేదీని పూరించవచ్చు. అయితే [illegible] బాంకరు చెల్లింపు చేయరాదు. ఏమైనప్పటికీ [illegible] మీద సంవత్సరం, నెల, రోజు వేయాలి.

### పాత చెక్కు (Stale Cheque)

పాత చెక్కు అంటే కాలం గడిచిన చెక్కు, అంటే చెక్కు జారీ చేసిన తర్వాత చాలా కాలానికి [illegible] చేసిన చెక్కు [illegible]. సాధారణంగా బాంకులు అనుసరిస్తున్న పద్ధతి ఏమిటంటే జారీ చేసిన [illegible] ఆ చెక్కు పాత చెక్కు అవుతుంది. [illegible] చెక్కు చెల్లింపుకు దాఖలయితే బాంకరు వెంటనే "[illegible]" అని రిమార్కు చెక్కుపైన వ్రాసి [illegible]. అయినప్పటికీ చెల్లింపుకు ఒత్తిడి చేస్తే వ్రాయరు [illegible]. కాని మన దేశంలో చెక్కు జారీ చేసిన తేదీ లగాయతు ఆరు నెలల [illegible] చెక్కు జారీ [illegible] చెల్లించే పద్ధతి అనుసరించడం లేదు.

### ముందు తేదీ చెక్కులు (Post-dated Cheques)

వ్రాయరు (లేదా హోల్డరు) చెక్కు జారీ చేసిన తర్వాత తేదీని చెక్కుపై వేసినట్లయితే అట్లాంటి దానిని ముందు తేదీ చెక్కు అంటారు. ఆ చెక్కుపై వేసిన తేదీ నుంచి చెక్కు అమలులోకి వస్తుంది. అందువల్ల చెక్కులో వేసిన తేదీకంటే ముందుగా చెల్లింపుకు దాఖలయినట్లయితే అట్లాంటి చెక్కులపై సొమ్ము చెల్లించరాదు. చేసినట్లయితే కింద విధంగా బాంకరు బాధ్యత వహిస్తాడు.

[illegible] చెక్కులో వేసిన తేదీ కంటే ముందుగా దాఖలయినా దానిపై చెల్లింపు జరపరాదని బాంకరుకు [illegible]. బాంకరు ఖాతాదారుని ఖాతాను అంత మేరకు డెబిట్ వేయరాదు. అట్లాంటి అధికారం

రావడానికి ముందుగానే బ్యాంకు చెక్కును అనుమతిస్తే ఆ మొత్తాన్ని [illegible] చెల్లించినట్లవుతుంది.

బి) ముందు తేదీ వేసిన చెక్కులపై బ్యాంకరు చెల్లింపు జరిపినట్లయితే, ఆ తర్వాత ఏదైనా చెక్కు జారీ అయితే బ్యాంకులో తగినంత నిల్వలేని కారణాన చెక్కును అనాదరించితే, ఖాతాదారుడు అట్లాంటి అనాదరణకు బ్యాంకరుపై కోర్టు ద్వారా నష్టపరిహారం పొందే హక్కు కలిగి ఉంటాడు.

సి) ఖాతాదారు చనిపోయినట్లయితే, దివాలా తీసినా లేక మతి స్థిమితం తప్పినప్పుడు చెక్కుపై వేసిన తేదీకి ముందుగా బ్యాంకరు చెల్లింపు జరిపినట్లయితే, ఆ మొత్తానికి బ్యాంకరు ఖాతాదారుని ఖాతాకు డెబిట్ చేయరాదు. ఎందుచేతనంటే పైన చెప్పిన ఏ కారణం చేతనైనా అంతకు ముందు ఖాతాదారుడు ఇచ్చిన ఆదేశం చెల్లనిదవుతుంది.

డి) చెక్కులో వేసిన తేదీకంటే ముందుగా చెల్లించినట్లయితే అది సక్రమమైన చెల్లింపు కానేరదు. కనుక, సెక్షను 85 ప్రకారం చట్టపరమైన రక్షణను బ్యాంకరు కోల్పోతాడు.

### iii) చెక్కు మొత్తం (Amount of the Cheque)

చెక్కుపై వ్రాసిన మొత్తం ఒక నిర్ధిష్ట మొత్తం అయి వివరంగా వ్రాసి ఉండాలి. అది అంకెలలోను, అక్షరాలలోను వ్రాసి ఉండాలి. అంకెలకు, అక్షరాలకు తేడా వచ్చినట్లయితే, సెక్షను 18 ప్రకారం అక్షరాలలో ఉన్న మొత్తాన్ని ఆదేశిస్తున్నట్లు భావించాలి. కాబట్టి బ్యాంకరు అట్లాంటి మొత్తాన్ని చెల్లించినప్పటికీ చెల్లింపు బాధ్యత ఉండదు. ఏమైనప్పటికీ, అట్లాంటి చెక్కులు చెల్లింపుకు దాఖలయితే బ్యాంకరు ఆ చెక్కులపై 'చెక్కులో అక్షరాలకు అంకెకు వ్యత్యాసమున్నది' అని వ్రాయాలి. చెక్కుపై మొత్తాన్ని అక్షరాలలో మాత్రమే తెలియజేసినట్లయితే బ్యాంకరు ఆ చెక్కుపై సొమ్ము చెల్లించవచ్చు. కాని చెక్కుపై మొత్తాన్ని అంకెలలో మాత్రమే వేసినట్లయితే, అట్లాంటి చెక్కును బ్యాంకరు తిరిగి ఖాతాదారునకు సరియైన మొత్తం వ్రాయుటం కోసం పంపాలి.

#### సరిపోయినంత మొత్తాలు

ఖాతాదారుని ఖాతాలో సరియైన నిల్వ ఉన్నప్పుడు మాత్రమే చెక్కుపై చెల్లింపు జరిపే ప్రశ్న ఏర్పడుతుంది. ఖాతాలో ఉన్న నిల్వకంటే ఎక్కువ తీసుకొనడానికి ముందుగానే అనుమతి పొందిన తప్ప ఖాతాలో నిల్వ సరిపోనప్పుడు బ్యాంకరు ఆ చెక్కులపై చెల్లింపు జరపాలని నిబంధన లేదు. ఖాతాదారుడు చెక్కుపై వ్రాసిన మొత్తాన్ని చెల్లించాలిగాని కొంత భాగాన్ని మాత్రమే చెల్లించరాదు. కరెంటు ఖాతాకు గాని, సేవింగ్సు ఖాతాకు గాని కనీస నిల్వను కూడా చెక్కుపై చెల్లింపు జరపడానికి కావలసిన మొత్తంగా భావించవచ్చు.

### iv) చెల్లింపు జరపడానికి పద్ధతి క్రమం (Chronological Order of Payment)

ఒకే రోజు చాలా చెక్కులు చెల్లింపుకు దాఖలయితే, బ్యాంకరు సాధారణంగా వాటి చెల్లింపుకు దాఖలయిన వరుసక్రమాన్ని పాటించాలి.

ఒకేసారి ఎక్కువ చెక్కులు చెల్లింపుకు దాఖలయినట్లయితే లేదా ఒకేసారి పోస్టులో వచ్చినట్లయితే లేదా ఒకే క్లియరింగులో వచ్చినట్లయితే, వాటి అన్నింటి చెల్లింపుకు సరిపడా నిల్వ ఖాతాదారుని ఖాతాలో లేనప్పుడు బ్యాంకరు సందిగ్ధంలో పడతాడు. అటువంటి పరిస్థితులలో రెండు రకాలుగా వ్యవహరించవచ్చు. అన్ని చెక్కులు ఒకేసారి చెల్లించమని ఆదేశంగా భావించి సరిపోయినంత నిల్వలు లేని కారణాన వాటి చెల్లింపు నిరాకరించవచ్చు. కొన్నింటినైనా ఆదరించడానికి నిల్వ సరిపోతుంది కాబట్టి అన్నింటిపై చెల్లింపు నిరాకరించడం ఖాతాదారుని పరపతికి భంగం కలుగుతుంది. కాబట్టి, అది భావ్యంకాదు. అందుచేత ఖాతాలో నిల్వ సరిపోయినంత వరకు కొన్నింటినైనా ఆదరించడం మంచిది. ఆచరణలో ఉన్న పద్ధతి ఏమిటంటే చెక్కు మొత్తం స్వల్పమయినట్లయితే అది ప్రభుత్వానికి పన్ను చెల్లించడానికి జారీ అయితే తప్ప మిగతా సందర్భాలలో మాత్రం పెద్ద మొత్తానికి చెక్కులను ముందుగా చెల్లించాలి.

BRAOU

**v) చిరిగిపోయిన చెక్కులు (Mutilated Cheques)**

ఏదైనా ఒక చెక్కు ముక్కలు ముక్కలుగా చిరిగి పోయినట్లయితే దానిని జిగురు సహాయంతో తిరిగి అతికించినట్లయితే అట్లాంటి చెక్కును చిరిగిపోయిన చెక్కు అంటారు. ఆ చెక్కులపై చెల్లింపు జరపవలెనా లేదా అ నేది ఆ చెక్కుపై కన్పించే అక్షరాలను, అందుబాటులో ఉన్న సాక్ష్యాధారము అప్పటి పరిస్థితులను బట్టి ఉంటుంది. పేయీ చెక్కును బాంకుకు దాఖలు చేయడానికి ముందుగా అనుకోకుండా పేయీ చేతిలో ఆ చెక్కు చిరిగి పోయినట్లయితే, డ్రాయరు యొక్క సమ్మతి తీసుకొని గాని లేదా వసూలు బాంకు గ్యారంటీ తీసికొని గాని చెల్లింపు జరపవచ్చు. డ్రాయరు చెక్కు వ్రాసిన తర్వాత దానిని రద్దు చేయడం కోసం ముక్కలుగా చింపివేసినట్లు తగిన సాక్ష్యాధారమున్నట్లయితే, బాంకరు దానిని త్రిప్పి పంపడం తప్ప వేరే మార్గం లేదు.

**vi) చెక్కులో ప్రధానమైన మార్పులు (Material Alterations)**

సాధారణంగా చెక్కు అంటే ఒక నిర్ణీతమైన మొత్తాన్ని ఫలానా వ్యక్తికిగాని లేదా ఆ పత్రం అందజేసిన వారికిగాని చెల్లింపు చేయమని ఖాతాదారు బాంకరుకిచ్చిన ఆదేశమే. దానిలో ఏమైనా మార్పులున్నట్లయితే అవి చెల్లుబాటు కావడానికి వాటిని అంగీకరిస్తూ డ్రాయరు తన సంతకం చేయాలి. చెల్లింపు బాంకరు ముఖ్యమైన మార్పులు చేయబడ్డ చెక్కులపై డ్రాయరు అనుమతి తీసుకోకుండా చెల్లింపు జరపరాదు.

పత్రంలోని అసలు భావ మారిపోయి మరో భావ ఏర్పడి, తద్వారా వ్యాపారంపై ప్రభావాన్ని కలిగించేవి ప్రధానమైన మార్పులు. అట్లాంటి మార్పు పత్రపు న్యాయాత్మక గుర్తింపును గాని, లక్షణాలను గాని, షరతులను గాని, పార్టీల మధ్య న్యాయాత్మక సంబంధాన్ని మార్చివేస్తుంది.

కింద పేర్కొన్న మార్పులను ముఖ్యమైన మార్పులుగా చెప్పవచ్చు.

ఎ) చెక్కు తేది

బి) చెల్లింపు ప్రదేశం

సి) చెక్కు మొత్తం

డి) పార్టీల పేర్లు లేదా వారి మధ్య గల సంబంధం లేదా వారి న్యాయాత్మక స్థితిలో మార్పు.

ఇ) చట్టం దృష్టిలో పత్ర స్వభావం (చెక్కులో ఆర్డరుకు బదులుగా బేరరు పేరు)

చెక్కులో ముఖ్యమైన మార్పు జరిగినట్లయితే దానిలో పేర్కొన్న ఉత్తర్వులో విశేషమైన మార్పు కలుగుతుంది. చెక్కులో అదనంగా మాట చేర్చినా లేదా విషయం మార్చినా డ్రాయరు ఇచ్చిన ఉత్తర్వు ఎట్టి మార్పు లేనట్లయితే లేదా పార్టీల స్థితిలో మార్పు లేనట్లయితే ఆ మార్పు ముఖ్యమైన మార్పు కాదు.

సెక్షను 87 ప్రకారం "నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ యొక్క ప్రధాన విషయాలను ఎవరైనా మార్పు చేస్తే ఆ పత్రం చెల్లదు. మార్పు జరిగే సమయానికి పత్రంతో సంబంధం ఉండి మార్పును అంగీకరించని ఏ వ్యక్తిపై గూడ మార్పు చేసిన పత్రం మీద ఆధారపడి చర్య తీసుకొనేందుకు వీలులేదు. అయితే పత్రానికి సంబంధించిన మూల వ్యక్తుల ఉద్దేశాన్ని నెరవేర్చటందుకు మాత్రమే ఈ మార్పును చేసి ఉంటే ఈ సూత్రం వర్తించదు. అట్లాంటి మార్పు ఎండార్సీ చేత చేయబడినట్లు అయితే, అతని పట్ల ఎండార్సర్‌కు గల ఋణబాధ్యత పూర్తిగా తొలగిపోతుంది." ఏమైనప్పటికీ, మార్పు ప్రధానమైనది అయినట్లయితే, కింది సందర్భాలలో దానిని మార్పు చేసినట్లయితే అది చెల్లని పత్రంకాదు

ఎ) పత్రాన్ని జారీ చేయకముందే జరిగితే,

బి) ఒక తప్పును సవరణ చేయడానికి మాత్రమే మార్పు జరిగితే లేదా అది అసలు వ్రాయదల్చు కొన్న విధంగా వ్రాయడానికి మార్పు చేయడం జరిగితే, లేదా

సి) పత్రం యొక్క అన్ని పార్టీల సమ్మతితో మార్పు జరిగితే, మార్పు జరగటానికి ముందుగానీ, తర్వాతగానీ ఆ సమ్మతి స్పష్టమైన లేదా ప్రచ్ఛన్నమైనది అయి ఉండినట్లయితే.

### రుజువుచేసే భారం (Burden of Proof)

పై సందర్భాలలో మాత్రమే ప్రధాన మార్పు జరిగిందని ఆ పత్రం చెల్లనిది కాదు, అనేది అట్లా కోరే పార్టీని బట్టి ఉంటుంది. మార్పులు జారీ చేసేటప్పుడు జరగలేదని పత్రాన్ని జారీ చేసిన తర్వాత మాత్రమే జరిగాయని కోర్టు వారిని సంతృప్తిపరచడం కోసం వాది సాక్ష్య నిరూపణ చేయవచ్చు. ఎవరైతే పత్రాన్ని అమలు జరపాలని కోరతారో వారు తాము అశ్రద్ధ చేయలేదని ఋజువు చేసికోవాలి.

### ప్రధాన మార్పుల సందర్భంగా బాంకుల స్థితి (Banker's Position in Material Alterations)

డ్రాయరు, పత్రాన్ని దాఖలు చేసి వారి మధ్య ప్రధాన మార్పులు జరిగితే ఆ విషయంలో బాంకరు స్థితిని కింది విధంగా పరిశీలించాలి.

ఎ) మార్పు కంటికి కనిపిస్తున్నప్పుడు

ప్రధాన మార్పులు జరిగిన ఒక చెక్కుపై బాంకరు డ్రాయరు అనుమతి లేకుండానే చెల్లింపు చేసినట్లయితే అట్లా చేయడానికి ఖాతాదారు నుంచి ముందుగా అంగీకారం తీసికొన్నట్లయితే తప్ప బాంకరు సొంత బాధ్యత మీదనే చెల్లింపు చేయాలి. అందుచేత ప్రధానమైన మార్పు కంటికి కన్పించినప్పుడు చెల్లింపు బాంకరు అందుకు డ్రాయరు నుంచి తగిన ప్రమాణీకరణం పొందాలి.

నియమానుసారంగా బాంకరుకు డ్రాయరు యొక్క చిన్న సంతకంతో పరిచయం లేదు. కాబట్టి అది ఫోర్జరీ చేయడానికి అవకాశమున్నది. అందుచేత బాంకరు డ్రాయరు యొక్క పూర్తి సంతకం పొందాలి.

బి) మార్పు కంటికి కనిపించనప్పుడు (Where Alteration is Not Apparent)

పత్రంలో జరిగిన మార్పు కంటికి కన్పించనప్పుడు ఆ పత్రం మీద డబ్బు చెల్లించవలసిన వ్యక్తి పత్రం ఉద్దేశ ప్రకారం క్రమపద్ధతిలో డబ్బు చెల్లిస్తే అతనికి పత్రం మీద గల బాధ్యత నుంచి సంపూర్ణమైన విముక్తి కలుగుతుంది (సెక్షన్ 89). ఆ రక్షణకు అనుమతి ఇవ్వడానికి షరతులు కింద ఇవ్వడమైనది.

ఎ) చెక్కు మీద మార్పులు జరిగినట్లు కంటికి ఏమీ కన్పించరాదు. ఆ మార్పు జరిగినట్లు గుర్తు పట్టడానికి వీలులేని విధంగా అతి నేర్పుగా చేసి ఉండాలి.

బి) చెల్లింపు సక్రమంగా క్రమేణా జరిగి ఉండాలి.

ఒకసారి ఈ రెండు షరతులు సంతృప్తి అయినట్లయితే, ప్రధాన మార్పులు మోసం చేసే ఉద్దేశంతో చేసినప్పటికీ, చెల్లింపు బాంకరు డ్రాయరు ఖాతాకు డెబిట్ చేసి బాధ్యత నుంచి విముక్తుడు అవుతాడు.

### vii) డ్రాయరు సంతకం ఫోర్జరీ (Forgery of Drawer's Signature)

చెక్కు చెల్లింపుకు దాఖలయిన వెంటనే దానిపై ఉన్న డ్రాయరు సంతకాన్ని నమూనా సంతకాలతో జాగ్రత్తగా పోల్చి చూడాలి. చెక్కుపై ఉన్న సంతకం, నమూనా సంతకానికి వ్యత్యాసమున్నట్లయితే దానిని ఫోర్జరీ చెక్కు అంటారు. అటువంటి చెక్కులపై చెల్లింపును బాంకరు తిరస్కరించాలి. ఎందువల్లనంటే ఫోర్జరీ చెక్కు డబ్బు చెల్లించమని బాంకరుకు ఆదేశం ఇచ్చినట్లు గాదు. ఖాతాదారుని అనుమతి లేకుండా సొమ్ము చెల్లించినట్లయితే బాంకరుకు ఖాతాదారుల మధ్య ప్రచున్న ఒప్పందానికి భంగం కలిగినట్లు అవుతుంది. చెల్లింపు బాంకరు చట్టం నుంచి ఎటువంటి రక్షణ పొందలేడు. కాబట్టి ఫోర్జరీ చెక్కుపై ఉన్న మొత్తానికి ఖాతాదారుని ఖాతాను డెబిట్ చేయరాదు. చెల్లింపు జరిపినట్లయితే దానికి బాంకరు బాధ్యత వహించాలి. డ్రాయరు సంతకం ఎంతో జాగ్రత్తగా పరిశీలించితేతప్ప కనుక్కోవడానికి వీలుకాని పద్ధతిలో అతి జాగ్రత్తగా ఫోర్జరీ చేసినప్పటికీ దానికి బాంకరు మాత్రమే బాధ్యత వహించాలి. బాంకు నియమాల ప్రకారం ఖాతాదారుడు చెక్కు పుస్తకాన్ని జాగ్రత్తగా భద్రపరచాల్సి ఉన్నప్పటికీ, ఖాతాదారుని అశ్రద్ధ వల్ల చెక్కు ఫోర్జరీ చెయ్యబడినప్పటికీ బాంకరు తన బాధ్యత నుంచి విముక్తి పొందలేడు.

BRAOU

అయితే ఖాతాదారు కూడా ఈ విషయంలో బాంకరుకు కొంత బాధ్యత కలిగి ఉంటాడు. అతని అజాగ్రత్తవల్ల బాంకరుకు కలిగే నష్టాన్నుంచి తగు జాగ్రత్తలు తీసికోవాలి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే చెక్కును జారీ చేయడం, దానిపై నగదు పొందడం, ఖాతాదారుని అశ్రద్ధ అనే ఈ మూడింటికి ఒకదానికొకటి సంబంధమున్నది, కాబట్టి నష్టానికి కారణాలవుతాయి.

ఎ) చెక్కుపై సంతకం విషయంలో బాంకరుకు ఏమైనా సందేహమున్నట్లయితే వెంటనే డ్రాయరును సంప్రదించాలి. ఖాతాదారు వ్రాతపూర్వకంగా అది తన సంతకమేనని తెలియజేయాలి. తర్వాత, చెక్కుపై సంతకం తనది కాదని ఖాతాదారు బుకాయించడానికి వీలుండదు. అదే విధంగా ఖాతాదారుని సంతకం నమూనా సంతకంతో సరిపోనప్పుడు, ఖాతాదారు చెక్కుతో పాటు తన సంతకంలో మార్పు ఉన్నట్లు లెటరు ద్వారా తెలియజేస్తే అది ఖాతాదరుని సమ్మతిని తీసికొన్నట్లవుతుంది.

బి) తన ఖాతాపై ఫోర్జరీ చెక్కు దాఖలవుతుందని ఖాతాదారునికి తెలిసినా, లేదా అనుమానం వచ్చినా బాంకరుకు కలగబోయే నష్టాన్ని నివారించడానికి ఆ విషయం వెంటనే బాంకుకు తెలియపర్చాలి. అట్లాంటి సందర్భంలో ఖాతాదారుని చెక్కుపై సంతకం నాది కాదనే వాదనకు బలం చేకూరుతుంది.

సి) కొన్ని సందర్భాలలో ఖాతాదారు మౌనంగా ఉన్నట్లయితే ఆ మౌనాన్ని బట్టి అనుమానానికి కారణమవుతాడు. అంటే తన సంతకం ఫోర్జరీ చెయ్యబడినదని బాంకరుకు ఖాతాదారు తెలియజేయకపోతే తన ప్రవర్తన వల్ల చెక్కు మీది సంతకం తనదేనన్న అభిప్రాయం బాంకుకు కలగజేస్తే, తర్వాత ఆ సంతకం తనది కాదని వాదించడానికి హక్కు పోగొట్టుకొంటాడు.

జాయింట్ ఖాతాల విషయంలో చెక్కుపై ఉన్న సంతకాలన్ని నిజమైనవిగా ఉండాలి. అందులో ఒక సంతకం ఫోర్జరీ చెయ్యబడినట్లయితే బాంకరు చెల్లింపు చేయరాదు. కాని జాయింటు ఖాతాదారుల విషయంలో ఒక ఖాతాదారు మరొక ఖాతాదారుని సంతకం తీసికోవడం మర్చిపోయినట్లయితే, బాంకరు ఆ చెక్కుపై చెల్లింపు చేసినట్లయితే, అతను రెండవ ఖాతాదారునకు బాధ్యత వహించాలి.

**viii) బాంకు పని చేసే సమయంలో చెక్కులపై చెల్లింపు (Payment of Cheques during Banking Hours)**

సెక్షను 65 ప్రకారం చెల్లింపుకు దాఖలు అయిన చెక్కు బాంకు పనిచేసే సమయంలోనే దాఖలు చేయాలి. బాంకు పని చేసే సమయం అంటే బాంకు ప్రజలతో వ్యవహారాలు జరిపే సమయం అని అర్థం. అట్లాంటి సమయం ముందుగానే నిర్ధారించబడి బాంకు ద్వారం వద్ద నోటీసు బోర్డుపై తెలియజేయాలి. బాంకరు గూడ చెల్లింపుకు దాఖలయిన చెక్కులపై బాంకు పని వేళలలోనే చెల్లింపు చేయాలి.

బాంకు పనివేళల తర్వాత దాఖలు అయిన చెక్కుపై బాంకరు చెల్లింపు చేసినట్లయితే బాంకరు ఇబ్బందులలో పడతాడు. నిజంగా చెప్పాలంటే మర్నాడు బాంకు తెరిచేటంత వరకు ఖాతాదారుని ఖాతాను డెబిట్ చేయరాదు. చెక్కును జారీ చేసిన తర్వాత అది చెల్లింపుకు దాఖలయ్యే లోపల ఖాతాదారు దానిని రద్దు చేయవచ్చు. అట్లాంటప్పుడు బాంకరు ఖాతాదారు ఖాతాను డెబిట్ చేయరాదు. అదే విధంగా కోర్టువారు ఖాతాలో ఉన్న నిల్వ నుంచి చెల్లింపులు జరపరాదని బాంకరుకు గార్నిషీ ఆర్డరు ఇచ్చినట్లయితే ఆ ఖాతాపై చెల్లింపులు చేయరాదు.

---

**అవగాహన ప్రశ్న–1**

---

పాత చెక్కు అంటే ఏమిటి? దాని మీద చెల్లింపు జరుగుతుందా?

---

---

---

BRAOU

అవగాహన ప్రశ్న –2

వివిధ ప్రధాన మార్పులను పేర్కొనండి.

## 32.3 చెల్లింపు బాంకరుకు చట్టబద్ధమైన రక్షణ

చెల్లింపు బాంకరు ఎల్లప్పుడు తాను ఖాతాదారు అనుమతితో మాత్రమే నిజమైన వ్యక్తికి చెల్లింపు చేస్తున్నానని నమ్మకంతో ఉండాలి. సొమ్ము పొరపాటున ఫోర్జరీ ద్వారాగాని, ఎండార్సుమెంటు ద్వారా గాని మరొక వ్యక్తికి చెల్లించినట్లయితే అది విధి భంగం చేసినట్లవుతుంది. అందుచేత ఖాతాదారునకు నష్ట పరిహారం చెల్లించాలి. సాధారణంగా బాంకులు అనుసరిస్తున్న పద్ధతి ఏమిటంటే ఎండార్సుమెంట్ల విషయాలలో తగినంతగా పరిశీలన జరగటం లేదు. ఎందువల్లనంటే ప్రతి చెక్కు విషయంలో గూడ అది సరైన వ్యక్తిచేత దాఖలు చేయబడిందా లేదా అని విచారణ మొదలుపెట్టినట్లయితే అది కాలహరణ, ఖర్చుతో కూడుకొన్న పని అవుతుంది. అంతేగాక అడిగిన వెంటనే చెల్లించాలి అనే పదానికి అర్థం ఉండదు. అందుచేత బాంకరుకు రక్షణ కల్గించే నిమిత్తం చట్టం కొంత వెసులుబాటు కల్గించింది. అంటే చెల్లింపు బాంకరు నమ్మకంతో తగు విధంగా క్రమ పద్ధతిలో డబ్బు చెల్లిస్తే అటువంటి బాంకరుకు ఋణ బాధ్యత నుంచి విముక్తి కల్గుతుంది. ఈ న్యాయాత్మకమైన అంశాలను గూర్చి దిగువన తెలుసుకొందాం.

BRAOU

### i) ఆర్డరు చెక్కుల సందర్భంలో రక్షణ (protection In Case of Order Cheques)

సెక్షను 85 (2) ప్రకారం ఆర్డరు చెక్కు విషయంలో చెల్లింపు బాంకరుకు కింది విధంగా చట్టం రక్షణ కల్గించింది. "ఒక నిర్దిష్ట వ్యక్తికి డబ్బు చెల్లించ వలసిందని ఆర్డరు చెక్కుమీద పేయీ గాని, అతని తరఫున ఎవరైనా గాని, ఎండార్సుమెంటు చేసినట్లయితే పత్రం మీద ఉన్నప్పుడు డ్రాయీ, అంటే బాంకరు క్రమ పద్ధతిలో చెల్లిస్తే, అటువంటి బాంకరుకు ఋణ బాధ్యత నుంచి విముక్తి కల్గుతుంది. ఈ సెక్షను ఫోర్జరీ ఎండార్సుమెంట్ల విషయంలో రక్షణ కల్పిస్తున్నది. సెక్షను 16 (2) ఇతర ఎండార్సుమెంట్ల మీద గూడ రక్షణ కల్పిస్తున్నది. ఎందువల్లనంటే ప్రతి ఎండార్సరు సంతకాన్ని పరిశీలించే సమయం బాంకరుకు ఉండదు. బాంకరుకు చెల్లింపుపై రక్షణ కల్గించాలంటే రెండు షరతులు అంగీకరించాలి.

#### ఎ) ఎండార్సుమెంటు సక్రమంగా ఉండాలి (Endorsement must be Regular)

ఎండార్సుమెంట్లు క్రమబద్ధంగా ఉండాలి. అవి సక్రమంగా, చెల్లుబడి అయ్యేవిగా ఉండాలి. ఎండార్సుమెంట్లు క్రమబద్ధానికి, సక్రమత్వానికి తేడా వుంది. ఒక వ్యక్తికి చెల్లించాల్సిన చెక్కు ఒకే వర్ణ క్రమంలో, ఒకే పేరు గల సంతకంతో పేయీగా గాని, ఎండార్సీగా గాని, సంతకంతో ఉంటే, ఎండార్సుమెంటు క్రమబద్ధంగా ఉన్నట్లవుతుంది. చెక్కు యొక్క అసలు యజమాని గానీ, పేయీ తరఫున సంతకం చేయడానికి

అధికారం గల వ్యక్తిగాని సంతకం చేస్తే అది స్వీకమైన ఎండార్స్‌మెంటు అవుతుంది. బాంకరు చట్టబద్ధమైన రక్షణ పొందటానికి, ఎండార్స్‌మెంటు క్రమబద్ధంగా ఉండాలి. దాని స్వీకమత్వాన్ని అతను పరిశీలించనక్కర్లేదు.

### ii) సరైన కాలంలో చెల్లింపు (Payment in Dues Course)

సెక్షను 10 ప్రకారం "పత్రం మీద కనిపించే కాల పరిమితి ప్రకారం, అత్యంత విశ్వాసంతో, వివరాల సేకరణలో శ్రద్ధాలోపమేమీ చేయకుండా పత్రం ఉన్న వ్యక్తికి, పత్రంలో ఉదహరించిన మొత్తాన్ని పొందటానికి అతనికి హక్కు లేదని భావించడానికి తగిన ఆధారాలు ఏమీ కనిపించనప్పుడు, పైకం చెల్లిస్తే అట్లాంటి చెల్లింపును కాలక్రమ చెల్లింపు అంటారు". కాబట్టి బాంకరు అత్యంత విశ్వాసంతో శ్రద్ధాసక్తులతో చెల్లింపు చేయాలి. లేనట్లయితే చట్టపరమైన రక్షణ బాంకరుకు లభించదు.

### చట్టపరమైన రక్షణ ప్రభావం (Effect of Statutory Protection)

ఎండార్స్‌డు ఫోర్జరీ చెక్కులలో బాంకరుకు చట్టపరమైన రక్షణ ఉంటుంది గాని డ్రాయరు సంతకం ఫోర్జరీ అయితే బాంకరుకు రక్షణ లభించదు. ఎప్పుడైతే చట్టపరమైన రక్షణ కల్గింపబడిందో చెల్లింపు బాంకరే కాకుండా డ్రాయరు గూడ ఋణ బాధ్యత నుంచి విముక్తుడవుతాడు.

### II) బేరరు చెక్కుల విషయంలో రక్షణ (Protection in case of Bearer Cheques)

సెక్షను 85 (2) చెల్లింపు బాంకరుకు బేరరు చెక్కు విషయంలో రక్షణ కింది విధంగా ఉంటుంది.

"చెక్కు నిజంగానే బేరరుకు చెల్లించాలని వ్రాసినట్లయితే, అది ఖాళీ ఎండార్స్‌మెంటు లేక పూర్తి ఎండార్స్‌మెంటు అయినప్పటికీ లేదా తర్వాత ఎండార్స్‌మెంటు నిషేధం అయినప్పటికీ చెక్కు మీద డబ్బును బేరరుకు క్రమపద్ధతిలో చెల్లిస్తే, బాంకరు బాధ్యత తీరుతుంది".

ఈ సెక్షను ప్రకారం బేరరు కిచ్చిన చెక్కు అది ఎండార్స్‌మెంటు అయినప్పటికీ, లేదా తర్వాత ఎండార్స్‌మెంటు నిషేధించినప్పటికీ దాని బేరరు లక్షణం ఉంటుంది. అందుచేత బేరరు చెక్కుల విషయంలో ఎండార్స్‌మెంట్లు స్వక్రమంగా ఉన్నాయా లేదా అని బాంకరు పరిశీలించనవసరం లేదు. బేరరు చెక్కు దొంగిలించబడినట్లయితే అది దొంగిలించబడిందని తెలియకుండా చెల్లింపు చేసినట్లయితే, బాంకరు సెక్షను 85 (2) ప్రకారం ఋణ బాధ్యత నుంచి విముక్తుడవుతాడు.

### III) క్రాస్ చేసిన చెక్కులపై బాంకరుకిచ్చే రక్షణ (Protection in case of Crossed Cheques)

క్రాస్ చేయడం ఉద్దేశమేమిటంటే దానిలో తెలియజేసిన పేయీ తప్ప వేరెవరికి చెల్లింపు జరపరాదు. చెల్లింపు బాంకరు సాధారణ క్రాసింగ్‌లో తప్ప మరొక బాంకరుకు చెల్లించరాదు. ప్రత్యేక క్రాసింగ్ అయినట్లయితే దానిలో పేర్కొన్న బాంకరుకు మాత్రమే చెల్లించాలి. బాంకరు చెల్లింపు చేసేటప్పుడు క్రాసింగ్‌లో ఇచ్చిన సూచనలను పాటించకపోతే, ఆ చెల్లింపు మొత్తానికి ఖాతాదారుల ఖాతాను డెబిట్ చేయరాదు. ఆ మొత్తానికి డ్రాయరుకు నష్ట పరిహారం చెల్లించాలి. కాని క్రాసింగ్‌లో చూపిన సూచనల ప్రకారం బాంకరు చెల్లించినట్లయితే బాంకరుకు రక్షణ ఉంటుంది. సెక్షను 128 ప్రకారం "క్రాస్ అయిన చెక్కు, బాంకరు మీద జారీ అయినప్పుడు, ఆ చెక్కు మొత్తాన్ని చెక్కు అసలు యజమానికి చెల్లిస్తే, ఆ బాంకరుకు చెక్కు డ్రాయర్‌కు (చెక్కు పేయీ చేతులలోకి రావడం జరిగితే) ఏయే హక్కులు లభించి వారు ఏయే స్థితులలో ఉంటారో అన్ని విషయాలకూ సంబంధించి అవే హక్కులు, అవే స్థితులు, క్రాసింగ్ చెక్కుకు క్రమబద్ధమైన చెల్లింపు బాంకరు చేసినప్పుడు కూడా వారికి లభిస్తాయి".

సెక్షను 128 ప్రకారం బాంకరుకు రక్షణ కల్గాలంటే కింద పేర్కొన్న షరతులు అంగీకరించాలి.

ఎ) చెల్లింపు స్వక్రమంగా జరగాలి. అంటే అత్యంత విశ్వాసంతో ఏమాత్రం అలక్ష్యం లేకుండా ఉండాలి.

BRAOU

బి) సెక్షను 126 ప్రకారం, క్రాసింగ్ నియమాలు ప్రకారం చెల్లించి యుండాలి. (అంటే సాధారణ క్రాసింగ్‌లో, లేదా ప్రత్యేక క్రాసింగ్‌లో నిర్దిష్టమైన బాంకు) ఈ విషయంలో కింద పేర్కొన్న విషయాలు గమనించాలి.

i) క్రాస్ చేసిన చెక్కు అనాదరణ పొందినప్పుడు, ఆ అనాదరణ వలన క్రాసింగ్ రద్దయినట్లు గాదు. ఆ చెక్కును తిరిగి చెల్లింపుకు దాఖలయితే, చెల్లింపు బాంకరు దానిని తిరస్కరించరాదు.

ii) ఒక చెక్కు ఒకటికంటే ఎక్కువ బాంకులపై ప్రత్యేక క్రాసింగ్ చేయబడినట్లయితే, ఏ బాంకరుకు అయితే చెల్లింపుకు దాఖలు కాబడిందో ఆ బాంకరు చెల్లింపును క్రాసింగ్‌కు ఏజంటుకు వసూలు నిమిత్తం చేస్తే తప్ప నిరాకరించవచ్చు. కాబట్టి క్రాస్ చెయ్యబడ్డ చెక్కు ఏదో ఒక విధంగా మార్పు చెయ్యబడితే ఏమాత్రం రక్షణ లభించదు.

## 32.4 చెల్లింపును నిరాకరించే పరిస్థితులు

కింద పేర్కొన్న సందర్భాలలో బాంకరు చెల్లింపును నిరాకరించినా చట్టపరమైన రక్షణ ఉంటుంది.

i) చెల్లింపు రద్దు చేయవచ్చు

ఖాతాదారుడు చెల్లింపు నిలుపుదల చేయడాన్ని రద్దు చేయడం అంటారు. అది తాను స్వంతంగా ఉపసంహరించు కోవడం. ఆ చెక్కు బాంకులో దాఖలయ్యేలోగా ఖాతాదారు తాను ఇచ్చిన చెక్కును ఉపసంహరించుకోవచ్చు. ఆ విధంగా రద్దు చేయడానికి అవసరం ఏమిటంటే ఆ చెక్కు దొంగిలించబడినా, పోగొట్టుకొన్నా, లేదా జారీ చేసిన తర్వాత పార్టీల మధ్య కొంత వివాదమేర్పడినా దానిని రద్దు చేయవచ్చు. ఒకసారి రద్దు నోటీసును బాంకరుకు తెలియజేయగానే అది బాంకరుకు తెలిస్తే, ఆ చెక్కుపై చెల్లింపుజేయరాదు. సక్రమమైన రద్దు తర్వాత, బాంకరు చెల్లింపు చేస్తే, తద్వారా కల్గిన నష్టానికి బాంకరు బాధ్యత వహించాలి. చెల్లింపు బాంకరు గుర్తుంచుకోవలసిన విషయాలు దిగువన తెలియజేయడమైనది.

i) ఉపసంహరణ విషయం బాంకరుకు తెలిసిన క్షణం నుంచి అమలులోనికి వస్తుంది. బాంకరు దానికి వెంటనే చర్య తీసుకొని చెల్లింపును నిలుపు చేయాలి.

ii) చెల్లింపు నిలుపుదల చేయమని వచ్చిన ఆదేశాన్ని పాటించకపోతే బాంకరు ఆ నష్ట పరిహారాన్ని చెల్లించాలి.

iii) ఏ విధంగానైనా రద్దు విషయం బాంకరుకు తెలియజేయవచ్చు. అంటే మాట పూర్వకంగాగాని, టెలిగ్రాం ద్వారాగాని బాంకరుకు ఆదేశం వచ్చినట్లయితే చెల్లింపు నిరాకరించడం ప్రమాదకరం. అంటే టెలిఫోను ద్వారా గాని, టెలిగ్రాం ద్వారా గాని తెలియజేసినట్లయితే వెంటనే లెటరు ద్వారా కూడా తెలియపర్చాలి.

iv) ఆ ఉపసంహరణ వ్రాతపూర్వకంగా ఉండి, ఉపసంహరించబడిన చెక్కు నంబరు, తేదీ, చెక్కు సొమ్ము, పేయీ మొదలైన వివరాలు నిర్వివాదంగా తెలియజేయాలి. బాంకరుకు ఏమైనా అనుమానం వస్తే మరల డ్రాయరును వివరణ కోరవచ్చు.

v) ఉపసంహరణ సందేశం ఖాతాదారునికి ఖాతా ఉన్న బ్రాంచికే పంపాలి. ఎందువల్లనంటే చెక్కుపై సత్వరము చెల్లింపు జరిగేది ఆ బాంకులోనే. ఒక బాంకు బ్రాంచికి నోటీసు ఇచ్చినంత మాత్రాన ఇతర బ్రాంచీలకు నోటీసు ఇచ్చినట్లు కాదు. కాని ఉపసంహరణ నోటీసు పొరపాటున మరొక బ్రాంచికి అందితే దానిని సరియైన బ్రాంచికి పంపేటట్లు ఆ బాంకు చూడాలి. ఉపసంహరణ నోటీసు ఇచ్చిన చెక్కుపై చెల్లింపు చేయడం జరిగితే, ఖాతాదారుని ఖాతాను మామూలుగా తిరిగి క్రెడిట్ చేయాలి. బాంకరు ఈ బాధ్యత నుండి తప్పించుకోజాలడు.

vi) ఇద్దరుగాని అంతకంటె ఎక్కువ వ్యక్తులు సంతకం చేయడానికి హక్కు కలిగినట్లయితే, ఉమ్మడిగా గాని, విడివిడిగాగాని జాయింట్ ఖాతాదార్ల హోదాలో బాధ్యత కలిగి యున్నట్లయితే, ఒకరి నుండి ఉపసంహరణ ఆదేశం వచ్చినా మిగతావారి సంతకం లేకపోయినా బాంకరు చెల్లింపు నిలుపుదల చేయాలి.

BRAOU

vii) ఉపసంహరణ ఆదేశం ఒకసారి ఇచ్చిన తర్వాత డ్రాయరుచేత మరల అది రద్దు కావచ్చు. కాని ఎవరైతే ఉపసంహరణ నోటీసు ఇచ్చారో మరల వారి చేతనే రద్దు లెటరు వ్రాసి ఇవ్వమని బాంకరు కోరాలి. జాయింటు ఖాతాదార్ల విషయంలో ఇది ముఖ్యం.

### ii) డ్రాయరు చనిపోయినపుడు (Death of Drawer)

ఖాతాదారుడు చనిపోయాడని, నమ్మదగ్గ సమాచారము తెలిసిన వెంటనే, బాంకరు ఆ ఖాతాదారుడు వ్రాసిన చెక్కులపై చెల్లింపు నిలుపుదల చేయాలి. ఎందుకంటే ఖాతాదారుడు చనిపోయినట్లయితే, చెక్కుపై డబ్బు చెల్లించమని బాంకరునుద్దేశించి వ్రాసిన ఆర్డరు రద్దు అవుతుంది. కింద గమనికలు పాటించాలి.

i) ఖాతాదారుడు చనిపోయిన సమయం కాకుండా, ఖాతాదారుడు చనిపోయినట్లు అతనికి వచ్చిన సమాచారం ముఖ్యం. ఖాతాదారుడు చనిపోయిన తర్వాత, ఆ చనిపోయినట్లు వచ్చే సమాచారం అందేలోగా చెల్లింపు జరిగినట్లయితే ఆ మొత్తానికి ఖాతాదారుని ఖాతాకు డెబిట్ చేయవచ్చు.

ii) బాంకరు కల్పిత విషయాలను నమ్మరాదు. ఖాతాదారుని నిజమైన మరణ సమాచారము పొందాలి.

iii) యజమాని తరపున ఏజంటు సంతకం చేస్తే, అతను మరణిస్తే, ఖాతాదారుడు మరణించలేదు గనుక ఆ చెక్కుపై చెల్లింపు నిలుపు చేయరాదు. అదే విధంగా అఫీసరు హోదాలో అనగా ఒక కాలేజీ ప్రిన్సిపాలు హోదాలోగాని, ఒక సంస్థ డైరక్టర్ హోదాలో గాని, ఒకక్లబ్బు సెక్రటరీ హోదాలోగాని కాలేజీ, క్లబ్బు సంస్థల ఎకౌంటు విషయంలో సంతకం చేస్తే, ఆ తర్వాత వారు మరణిస్తే ఆ చెక్కులపై చెల్లింపు నిరాకరించగూడదు.

iv) చనిపోయిన ఖాతాదారుని ఖాతా చట్టపరంగా వారసుని నిర్ధారణ చేసేటంత వరకు ఖాతాను నిర్వహించరాదు. వారసుని నిర్ధారణ పత్రంలో ఖాతాలో ఉన్న నిల్వ పేర్కొనబడాలి. తరువాత వారసుని నిర్ధారణ పత్రం లేనిదే చెల్లింపు చేయరాదు.

### iii) డ్రాయరు దివాలా తీస్తే (Insolvency of the Drawer)

ఖాతాదారుడు దివాలా తీసినట్లయితే ఖాతాధారుని ఆదేశంపై సూచన పార్టీకి డబ్బు చెల్లించడం జరుగరాదు. ఒక ఖాతాదారుడు దివాలా తీసినట్లు నిర్ధారణ జరిగితే, ఆ క్షణం నుంచి చట్టం అమలులోనికి వస్తుంది. అతని ఆస్తులన్నింటిని ఋణదాత రక్షణ నిమిత్తం అఫీషియల్ రిసీవరు అధీనంలోనికి వస్తాయి. సాధరణంగా దివాలా తీసినట్లు ఖాతాదారుడు దరఖాస్తు పెట్టిన వెంటనే ఖాతాదారుడు ఇచ్చిన చెక్కులపై చెల్లింపు నిలుపుదల చేయాలి. ఖాతాదారుడు దివాలా తీసినట్లు నోటీసు అందేలోగా అతను వ్రాసిన చెక్కులపై చెల్లింపు జరిగితే అవి సక్రమంగానే జరిగినట్లుగా భావించాలి. అదే విధంగా కంపెనీ ఖాతాదారుడయితే, అఫీషియల్ రిసీవరును నియమించేటంత వరకు చెల్లింపు నిలుపు చేయాలి.

### iv) ఖాతాదారుని మతిభ్రమణ (Insanity of Customer)

ఖాతాదారునికి మతి భ్రమణ జరిగిందని నోటీసు అందేటంత వరకు అతను ఇచ్చిన చెక్కులపై బాంకరు చెల్లింపు జరపాలి. ఖాతాదారుడు మామూలుగా వ్యవహరిస్తున్నంతకాలం, స్వంతంగా ఖాతాను నిర్వహించుకొంటే అతని చెక్కులను తిరస్కరించరాదు. చెల్లింపు నిరాకరించబోయే ముందు అతని మతిభ్రమణ గూర్చి నిజమైన సమాచారం పొందాలి.

### v) ఖాతాదారుని ఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వ మార్పిడి (Notice of Assignment of Credit Balance)

ఖాతాదారుని ఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వను మరొకరికి మార్చవచ్చును. ఆస్తుల మార్పిడి చట్టం 1882 సెక్షను 130 ప్రకారం దానిని మార్పిడి చేయవచ్చును. ఎస్సైన్‌మెంటు నోటీసు అందిన వెంటనే బాంకరు ఖాతాదారుడు (ఎస్సైనార్) వ్రాసిన చెక్కులపై చెల్లింపు నిలుపుదల చేయాలి. ఎందుకంటే ఆ నిధులపై ఖాతాదారుడు తనకున్న అధికారాన్ని వదులుకున్నాడు.

BRAOU

vi) గార్నిషీ ఆర్డరు (Garnishee Order)

కోర్టువారు ఖాతాదారుని ఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వనుంచి చెల్లింపు జరపరాదని ఆదేశం ఇచ్చినట్లయితే దానిని గార్నిషీ ఆర్డరు అంటారు. గార్నిషీ ఆర్డరు వచ్చిన వెంటనే బాంకరు ఖాతాదారుడు వ్రాసి ఇచ్చిన చెక్కులపై చెల్లింపు నిలుపుదల చేయాలి.

vii) నమ్మక ద్రోహం (Breach of Trust)

ట్రస్టు ఖాతాల నిర్వహణ చేస్తున్న ట్రస్టీయే నిధులు దుర్వినియోగం చేస్తున్నట్లు బాంకరుకు తెలిస్తే వెంటనే ఆ ట్రస్టీ ఇచ్చిన చెక్కులపై చెల్లింపు నిలుదల చేయాలి.

viii) పార్టీ న్యక్రమంగాని టైటిల్ కలిగి ఉండటం (Defectice Title of the Party)

న్యక్రమంగా టైటిలు హక్కు లేని వ్యక్తి ఎవరైనా చెక్కును దాఖలు చేసినట్లయితే బాంకరుకు ఆ విషయం తెలిస్తే వెంటనే బాంకరు ఆ చెక్కును తిరస్కరించవచ్చు. అటువంటి చెక్కులపై చెల్లింపు చేసినట్లయితే దానిని అత్యంత విశ్వాసంతో చెల్లించినట్లుగా గాక, న్యక్రమమైన చెల్లింపుగా కూడ పరిగణించరాదు.

ix) కింద పేర్కొన్న పరిస్థితులలో బాంకు చెల్లింపు నిరాకరించవచ్చు

ఎ) ఆ చెక్కు ముందు తేదీ వేసిన చెక్కు అయినట్లయితే

బి) ఆ చెక్కు అదే బాంకు మరొక బ్రాంచిపై వ్రాయబడినదైతే

సి) చెక్కుపై ప్రధాన మార్పులు జరిగినట్లయితే

డి) డ్రాయరు సంతకం ఫోర్జరీ చేసినట్లయితే నమూనా సంతకంతో సరిపోకపోతే

ఇ) ఖాతాదారుని ఖాతాలో ఉన్న నిల్వ సరిపోనప్పుడు

---

అవగాహన ప్రశ్న–3

---

చెక్కుల చెల్లింపుకు బాంకరు నిరాకరించే పరిస్థితులను తెల్పండి.

---

---

---

---

---

## 32.5 బాంకరు - అనాదరణ చెక్కులు (Banker - Dishonoured Cheques)

బాంకరు ఒక చెక్కును అనాదరణ చేస్తే దానికి బాంకరు సరియైన కారణాలను సూచించాలి. అన్ని బాంకులు వివిధ కారణాలను ముందుగానే ముద్రించి ముద్రిత ఫారాలు వాడాలి. తగిన కారణాన్ని టిక్కు మార్కు ద్వారా సూచించి చెక్కుపై ఒక చిన్న కాగితాన్ని జత పర్చాలి. ఆ జత చీటీని 'రిటర్న్‌మెమో' అంటారు.

ఈ మెమోను జారీ చేయడానికి గల కారణాలకు కింద కొన్ని ఉదాహరణలు ఇవ్వడమైనది.

BRAOU

**i) డ్రాయరును రిఫర్ చేయండి (Refer to Drawer)**

డ్రాయరు ఖాతాలో నిధులు చాలకపోతే బ్యాంకరు డ్రాయరును రిఫరు చేయండి అని వ్రాస్తారు.

**ii) నాట్ అరేంజ్డ్ ఫర్ (Not Arranged For)**

ముందుగా ఓవర్‌డ్రాఫ్ట్ అనుమతి పొందకపోయినట్లయితే, చెల్లింపు చేస్తే ఓవర్ డ్రాఫ్ట్ అయ్యేటట్లుంటే బ్యాంకరు 'నాట్ ఎరేంజుడ్ ఫర్' అని వ్రాయాలి.

**iii) ఎక్సీడ్స్ ఎరేంజిమెంట్ (Exceeds Arrangements)**

బ్యాంకరు అనుమతించిన ఓవర్‌డ్రాఫ్టును మించి చెల్లింపు జరిగేటట్లుంటే 'ఎక్సీడ్స్ ఎరేంజిమెంట్' అని వ్రాయాలి.

**iv) ఎఫెక్ట్స్ నాట్ క్లియర్డ్, ప్లీజ్ ప్రజెంట్ ఎగైన్ (Effect not Cleared Pleas Present Again)**

డ్రాయరు చెక్కులను/డ్రాఫ్టులను వసూలు నిమిత్తం పంపినట్లయితే ఆ చెక్కుల సొమ్ము ఇంకా వసూలు కాకపోతే డ్రాయరు ఖాతాలోవున్న నిల్వ సరిపోకపోతే ఈ మాట వ్రాయాలి.

**v) ఫుల్ కవర్ నాట్ రిసీవ్డ్ (Full Cover not Received)**

ఖాతాదారుడు చెక్కును జారీ చేసిన తర్వాత తన ఖాతాలో సరియైన జమచేయనప్పుడు లేదా సరైన హామీ ఓవర్‌డ్రాఫ్టు నిమిత్తం చూపలేకపోతే బ్యాంకరు ఈ మాట వ్రాయాలి.

**vi) ఇర్రెగ్యులర్లీ డ్రాన్, రిక్వైర్ కన్‌ఫర్మేషన్ (Irregularly Drawn, Require Confirmation)**

చెక్కులు మామూలు పద్ధతిలో జారీ చేయనట్లయితే అనుమానం వచ్చే విధంగా ఉన్నట్లయితే, అవి దొంగినట్లు గుర్తు ఉంటే ఈ రిమార్కు వ్రాయాలి.

జవాబు సరిగా లేకుంటే బ్యాంకరు బాధ్యత

బ్యాంకరు అనాదరించిన చెక్కుపై సరైన సమాధానం వివరంగా వ్రాయాలి. కేసును బట్టి సమాధానం సరిగా ఉండాలి. బ్యాంకరు సూచించిన కారణం సరియైనది కాకపోతే, డ్రాయరు పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లినట్లయితే, డ్రాయరు బ్యాంకరు నుండి నష్ట పరిహారం పొందవచ్చు.

---

**అవగాహన ప్రశ్న–4**

---

బ్యాంకరు చెక్కు అనాదరణకు కింది జవాబులను ఎప్పుడు ఇస్తాడు?

i) డ్రాయరును రిఫర్ చేయండి, ii) ఎక్సీడ్స్ ఎరేంజిమెంట్.

BRAOU

## 32.6 సారాంశం

ఖాతాదారుని ఖాతాలో సరిపోయే డబ్బు ఉంటే, అతడు జారీ చేసిన చెక్కులను బాంకరు ఆదరించాల్సి ఉంటుంది. అయితే చెక్కుల చెల్లింపు అనేది ఎంతో రిస్క్‌తో కూడుకొని యుంటుంది. అందువల్ల బాంకరు తన చెక్కులపై చెల్లింపు చేసేటప్పుడు ఎంతో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. సక్రమమైన చెక్కులను జారీ చేసేటట్లు, చెక్కు మీద సరిగా తేదీ వేసేటట్లు, చెక్కు మొత్తాన్ని అక్షరాలలోను, అంకెలలోను రాసేటట్లు బాంకరు జాగ్రత్తపడాలి. అంతేకాకుండా చెక్కుపై ఏమైనా ప్రధాన మార్పులు ఉన్నట్లయితే డ్రాయరు అనుమతి తీసికోకుండా చెల్లింపు చేయరాదు. బాంకరు పని చేసే సమయంలోనే చెక్కులపై చెల్లింపు జరపాలి. చెల్లింపు బాంకరుకు చట్టబద్ధమైన రక్షణ ఉంటుంది. ఈ రక్షణ ఆర్డరు చెక్కుల విషయంలోను, బేరరు చెక్కుల విషయంలోనూ ఉంటుంది. కొన్ని సందర్భాలలో బాంకరు చెల్లింపును నిరాకరించవచ్చును. అవి: ఖాతాదారుడు చెల్లింపును రద్దు చేసినప్పుడు, గార్నిషీ ఆర్డరు స్వీకరించినప్పుడు, డ్రాయరు దివాలా తీసినప్పుడు మొదలైనవి. బాంకరు చెక్కులను అనాదరణ చేసినట్లయితే, దానికి సరియైన కారణాలను సూచించాల్సి ఉంటుంది.

## 32.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. పాత చెక్కు అంటే కాలం గడిచిన చెక్కు. సాధారణంగా జారీ చేసిన తర్వాత ఆరు నెలలకు ఆ చెక్కు పాతది అవుతుంది. అటువంటి చెక్కు మీద బాంకరు చెల్లింపు చేయడు. దాని మీద 'అవుట ఆఫ్ డేట్' అని రిమార్కు రాస్తాడు.
2. (i) తేదీ మార్పు, (ii) చెల్లింపు ప్రదేశం మార్పు, (iii) చెక్కు మొత్తం మార్పు, (iv) ఆర్డరుకు బదులుగా బేరరు రాయడం, (v) క్రాసింగ్ మార్పు
3. i) ఖాతాదారు చెల్లింపును రద్దు చేసినప్పుడు
   ii) ఖాతాదారు మరణించినప్పుడు
   iii) డ్రాయరు దివాలా తీసినప్పుడు
   iv) ఖాతాదారుని మతి భ్రమించినప్పుడు
   v) గార్నిషీ ఆర్డరు వచ్చినప్పుడు
   vi) పార్టీ సక్రమం గాని టైటిల్‌ను కలిగి ఉండటం
   vii) చెక్కు పాతదైనప్పుడు, ప్రధాన మార్పులకు డ్రాయరు అనుమతి లేనప్పుడు మొదలైన సందర్భాలు
4. i) డ్రాయరు ఖాతాలో చెక్కు చెల్లించడానికి సరిపోయే నిధులు లేకపోతే.
   ii) బాంకరు అనుమతించిన ఓవర్ డ్రాఫ్ట్‌ను మించి చెక్కు చెల్లింపు జరుగాల్సి ఉంటే.

## 32.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### ఎ) వ్యాస ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. చెక్కును చెల్లించేటప్పుడు బాంకరు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి?
2. చెల్లింపు బాంకరు అనే పదానికి అర్థమేమిటి? చెక్కును ఆదరించడంలో అతని విధులు, బాధ్యతల్ని క్లుప్తంగా పేర్కొనండి.
3. చెక్కులలో 'ప్రధానమైన మార్పు' అంటే ఏమిటి? అట్లాంటి మార్పులకు ఉదాహరణలు ఇవ్వండి.
4. చెక్కుల చెల్లింపును తిరస్కరించడంలో బాంకరును ఎప్పుడు సమర్థించవచ్చు?
5. చెల్లింపు బాంకరుకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స చట్టం, 1881 ఇచ్చే రక్షణను పేర్కొని, వివరించండి.



BRAOU

### బి) చిన్న ప్రశ్నలు

కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. క్రాస్డ్ సంతకం గల చెక్కు మీద చెల్లింపు జరిగినప్పుడు ఏర్పడే ఫలితాల్ని చర్చించండి.
2. ముందు తేదీ వేసిన చెక్కును చెల్లించినప్పుడు బ్యాంకరుకు గల రిస్కులేవి?
3. కింది పదాలను వివరించండి.
   i) పాత చెక్కు, ii) చెడిపోయిన చెక్కు, iii) ప్రధాన మార్పు
4. ప్రధాన మార్పుల విషయంలో బ్యాంకరు పరిస్థితిని వివరించండి.
5. 'రిటర్న్ మెమో' అంటే ఏమిటి? చెక్కుల అనాదరణకు బ్యాంకరు ఇచ్చే కొన్ని సమాధానాలను పేర్కొనండి.

## 32.9 సిఫారసు చేసిన పుస్తకాలు

1. తెలుగు అకాడమి : బ్యాంకింగ్ సిద్ధాంతం – ఆచరణ
2. Avetar Singh : Negotiable Instruments
3. Davar R.S. & Ramachandra Rao B : Law and Practice of Banking
4. Sundaram K.P.M. & Varsney P.N. : Banking Theory, Law and Practice
5. Tannan M.L. : Banking Law and Practice in India.

## 32.10 పదకోశం

ముఖ్యమైన మార్పు : చెక్కు మీద పేరు, తేదీ, మొత్తము మొదలైన వాటిలోని మార్పు. అందువల్ల చెక్కులో తీవ్రమైన మార్పు కలుగుతుంది.

చెడిపోయిన చెక్కు : రెండుగాని అంతకంటే ఎక్కువగాని ముక్కలుగా చినిగిపోయిన చెక్కు.

పాత చెక్కు : ఆరు మాసాలలోపుగా చెక్కును చెల్లింపుకు సమర్పించనట్లయితే అది పాత చెక్కు అవుతుంది.

BRAOU

# భాగం – 33: చెక్కుల వసూలు

విషయక్రమం


33.0 ఉద్దేశాలు

33.1 పరిచయం

33.2 వసూలు బాంకరు పరిస్థితి

33.3 వసూలు బాంకరుకు చట్టబద్ధమైన సంరక్షణ

33.4 వసూలు బాంకరు విధులు

33.5 సారాంశం

33.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

33.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

33.8 సిఫారసు చేసిన పుస్తకాలు

33.9 పదకోశం.


## 33.0 ఉద్దేశాలు

బాంకరు చెక్కులపై సొమ్మును వసూలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అతనికున్న చట్టబద్ధమైన రక్షణ, అతని బాధ్యతలను వివరించడం ఈ భాగం ఉద్దేశాలు.

దీనిని పూర్తి చేసిన తర్వాత, మీరు:

- వసూలు బాంకరు పరిస్థితిని వివరించగలగాలి;
- వసూలు బాంకరుకు కల్పించిన చట్టబద్ధ రక్షణను వర్ణించగలగాలి;
- ఖాతాదారుని విషయంలో వసూలు బాంకరుకున్న విధులను చర్చించగలగాలి.

## 33.1 పరిచయం

చెక్కులపై, బిల్లులపై, ఇతర పత్రాలపై ఖాతాదారు తరపున బాంకరు సొమ్ము వసూలు చేస్తాడు. ఏదైనా బాంకు మీద వ్రాసిన చెక్కు ఖాతాదారుకు వస్తే అతను వ్యక్తిగతంగా దానిమీద సొమ్ము తీసుకోవచ్చు. లేదా డ్రాయీ బాంకు నుంచి ఏజంట్ ద్వారా తీసుకోవచ్చు; లేదా సొమ్ము వసూలు కోసం తన బాంకరుకు పంపవచ్చు. చెక్కు మీద సొమ్ము వసూలు చేసే పనిని బాంకరుకు అప్పగించడం జరుగుతుంది కాబట్టి, అతనిని వసూలు బాంకరు అంటారు. సొమ్ము వసూలు కాగానే ఖాతాదారు ఖాతాను ఆ మొత్తంతో బాంకరు క్రెడిట్ చేస్తాడు.

ఖాతాదారు చెక్కులపై సొమ్ము వసూలు చేయాల్సిన బాధ్యత వాస్తవంగా బాంకరుకు లేకపోయినప్పటికీ, ఇటీవల అది బాంకరు యొక్క ముఖ్యమైన విధిగా మారింది.

అయితే వసూలు బాంకరు పరిస్థితిని, అతనికి కల్పించిన చట్టబద్ధమైన రక్షణను, అతని విధులను ఈ భాగం విపులంగా చర్చిస్తుంది.

## 33.2 వసూలు బాంకరు పరిస్థితి

ఖాతాదారు చెక్కులపై సొమ్ము వసూలు చేసేటప్పుడు వసూలు బాంకరు విలువ నిమిత్తం హక్కు పొందిన వానిగా, ఖాతాదారు ఏజెంట్‌గా వ్యవహరిస్తాడు. కాబట్టి వసూలు బాంకరు యొక్క న్యాయాత్మక స్థితి తాను చెక్కులపై సొమ్ము వసూలు చేసే హోదాపై ఆధారపడి ఉంటుంది. ఖాతాదారు యొక్క ఏజంట్‌గా

బ్యాంకర్లు వ్యవహరించేటప్పుడు చట్టబద్ధమైన రక్షణ లభిస్తుంది గానీ, విలువ నిమిత్తం స్వత్వం పొందిన వానిగా వ్యవహరిస్తున్నప్పుడు లభించదు.

### i) విలువ నిమిత్తం స్వత్వం పొందిన వానిగా

విలువ నిమిత్తం స్వత్వం పొందినవాడంటే హోల్డరే కాకుండా మరెవరైనా విలువను చెల్లించిన వ్యక్తి అని అర్థం. బ్యాంకింగ్ వ్యాపారం సందర్భంగా చెక్కు యొక్క సొమ్మును బ్యాంకరు వసూలు చేసేటప్పుడు తాను విలువనిచ్చిన వానిగా పరిగణించడం జరుగుతుంది. బ్యాంకరు చెక్కు సొమ్మును క్రెడిట్ చేసి ఖాతాదారుని తిరిగి తీసికొమ్మన్నప్పుడు ఇది సంభవిస్తుంది. ఒక్కొక్కప్పుడు చెక్కు మీద వాస్తవంగా సొమ్ము వసూలు కానప్పటికీ ఆ మొత్తాన్ని ఖాతాదారు తీసుకొనే సౌకర్యాన్ని గూడ బ్యాంకరు కల్పిస్తాడు. ఎందుకంటే చెక్కు సమర్పణకు దాని మీద సొమ్ము వసూలుకు మధ్య కొంత కాల వ్యవధి పట్టవచ్చు.

క్రింద పేర్కొన్న మార్గాల ద్వారా వసూలు బ్యాంకరు విలువ నిమిత్తం స్వత్వం పొందిన వాడవుతాడు.

ఎ) చెక్కు ఆధారంగా మరికొంత సొమ్మును అప్పుగా ఇచ్చినప్పుడు.

బి) చెక్కుమీద సొమ్ము వసూలు కాకుండానే చెక్కు మొత్తాన్ని చెల్లించినప్పుడు లేదా కొంత సొమ్మును నగదులోను మరికొంత సొమ్మును ఖాతాలోను క్రెడిట్ చేసినప్పుడు.

సి) చెక్కు మీద సొమ్ము వసూలు కాక ముందు అప్పుడుగాని తర్వాత గాని ఖాతాదారు సొమ్మును తీసుకోవచ్చునని ఒప్పుకొన్నప్పుడు.

డి) అమలులో ఉన్న ఓవర్‌డ్రాఫ్ట్ మొత్తాన్ని తగ్గించుకోడానికి చెక్కును స్వీకరించినప్పుడు.

ఇ) చెక్కును వసూలు కోసం డిపాజిట్ చేసినప్పుడు దాని సొమ్మును వెంటనే కౌంటరులోనే ఇచ్చినప్పుడు.

ఇక్కడ బ్యాంకరు పరిస్థితి ఏదైనా నెగోషియబుల్ స్వత్వం పొందిన వాని వలెనే ఉంటుంది. అతను కాల్రక్రమేణా హోల్డరు అవుతాడు. చెక్కుకు గల పార్టీల మీద బ్యాంకరు సొంత పేరు మీదుగానే దావా వేయవచ్చు. అదే విధంగా అతను ఋణబాధ్యుడు కూడా అవుతాడు. అంతేగాక అంతకు ముందు ఎండార్స్‌మెంటు ఫోర్జరీతో కూడి కొన్నదయితే చెక్కు యొక్క అసలు యజమానికి బ్యాంకరు బాధ్యుడవుతాడు. అయితే, చివరి ఎండార్సరు అంటే తన ఖాతాదారు నుంచి సొమ్మును రాబట్టుకొనే హక్కు అతనికి ఉంటుంది. ఖాతాదారు సొమ్ము చెల్లించలేకపోతే ఆ నష్టాన్ని బ్యాంకరే భరించాలి.

### ii) ఏజంటుగా

డ్రాయీ బ్యాంకరు నుంచి చెక్కు మీద సొమ్ము వాస్తవంగా వసూలయినప్పుడు మాత్రమే బ్యాంకరు ఖాతాదారు ఖాతాను క్రెడిట్ చేస్తే వసూలు బ్యాంకరు ఏజంటుగా వ్యవహరించినట్లవుతుంది. అప్పుడు తన ఖాతా నుంచి మాత్రమే ఖాతాదారు సొమ్మును తీసుకోవాల్సి ఉంటుంది. ఏజంటుగా వ్యవహరించినందుకు ఖాతాదారు నుంచి బ్యాంకరు కొంత కమీషన్‌ను వసూలు చేస్తారు. ఏజంటుగా వ్యవహరించే వసూలు బ్యాంకరుకు ఖాతాదారుకంటే చెక్కు మీద ఎక్కువ హక్కు మూలం ఉండదు.

### వసూలు బ్యాంకరు మార్పిడి చేయడం

ఖాతాదారుకు హక్కుమూలం లేని, లోపభూయిష్టమైన హక్కు మూలం గల చెక్కులను తప్పుడుగా బ్యాంకరు మార్పిడి చేయడం జరుగుతుంది. మార్పిడి అంటే యజమాని స్వాధీనపు హక్కుతో నిమిత్తం లేకుండా మరోవ్యక్తి యొక్క ఆస్తిలో అన్యాయంగా తప్పుడు జోక్యాన్ని కల్గించుకోవడం. ఈ ఆస్తిలో నెగోషియబుల్ స్వత్వాలు గూడ చేరతాయి. కాబట్టి హక్కు మూలంలేని లేదా లోపభూయిష్టమైన హక్కు మూలం గల ఖాతాదారు స్వత్వాలపై బ్యాంకరు సొమ్ము వసూలు చేస్తే అతనిపై అట్లాంటి ఆరోపణ చేయడం జరుగుతుంది. నిజమైన హక్కు గల యజమాని తన మొత్తాన్ని ఎవరి దగ్గర నుంచైనా రాబట్టుకోవచ్చు. ఖాతాదారుకు చెక్కులపై సొమ్ము వసూలు చేయడానికి ఏజంటుగా వ్యవహరించినప్పుడు బ్యాంకరు ఈ ఋణబాధ్యత నుంచి తప్పించుకోలేడు.

BRAOU

**వసూలు నిమిత్తం తాను నియమించిన ఏజెంట్‌కు సంబంధించి వసూలు బ్యాంకరు బాధ్యత**

సాధారణంగా వసూలు బ్యాంకరు చెక్కు/హుండీ చెల్లించవలసిన బ్యాంకు ప్రదేశంలో గల తన బ్రాంచి నుంచి వసూలు చేయడం జరుగుతుంది. అయితే ఒక్కొక్కప్పుడు చెల్లింపు బ్యాంకరు స్థలంలో సొంత ఆఫీసు బ్రాంచి వసూలు బ్యాంకరుకు లేకపోవచ్చు. అట్లాంటప్పుడు వసూలు బ్యాంకరు అదే స్థలంలో బ్రాంచి గల మరో బ్యాంకుకు వసూలు కోసం ఏజెంటుగా నియమించడం జరుగుతుంది. అట్లాంటి ఏజెంటు బ్యాంకరు సబ్ ఏజెంటుగా పరిగణింపబడతాడు. ఈ విషయంలో వసూలు బ్యాంకరు బాధ్యతను నేషనల్ బ్యాంక్ లిమిటెడ్ Vs. ... కేసులో బొంబాయి హైకోర్టు నిర్ణయించింది.

బొంబాయి హైకోర్టు ఇలా తెలియజేసింది. "సముచితంగా నియమించబడిన సబ్ ఏజెంటు విషయంలో సబ్ ఏజెంటు తీసుకొన్న చర్యలకు ప్రిన్సిపల్ ఏజెంటు బాధ్యుడవుతాడు. కాని ప్రతిస్థాపిత ఏజెంటు విషయంలో (Substituted Agent) అంటే స్పష్టమైన ప్రచ్ఛన్నమైన అధికారాలు గల ఏజెంటు చేత నియమించబడిన వ్యక్తి ప్రిన్సిపాల్‌కి బాధ్యుడవుతాడు.

---

**అవగాహన ప్రశ్న –1**

---

**వసూలు బ్యాంకరు అంటే ఎవరు? అతడు ఎట్లా వ్యవహరిస్తాడు.**

---

---

---

**అవగాహన ప్రశ్న –2**

---

**మార్పిడి విషయంలో వసూలు బ్యాంకరు బాధ్యతను తెల్పండి.**

---

---

---

---

---

**వసూలు బ్యాంకరుకు చట్టబద్ధమైన రక్షణ**

మార్పిడి నష్ట భయం లేకుండా వసూలు బ్యాంకరు తగిన జాగ్రత్తలను తీసుకోవాలి. వసూలు సమయంలో బ్యాంకరు ఎన్నో చెక్కులపై సొమ్మును వసూలు చేయాల్సి ఉంటుంది. అట్లాంటప్పుడు ప్రతి చెక్కుపై ఖాతాదారుకు హక్కు ఉన్నదా లేదా అని ఆలోచించడం ఎంతో కష్టంతో కూడుకొన్న పని. సొమ్ములను వసూలు చేసేటప్పుడు అంతర్గతంగా ఏర్పడే మార్పిడి నష్ట భయం నుంచి వసూలు బ్యాంకరుకు రక్షణ కల్పించే అంశం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టంలో ఉంది. ఈ రక్షణ ఏమిటంటే: బ్యాంకరు చాలా వస్తువులతో

[illegible] [illegible] (క్రాస్) ప్రత్యేకం [illegible], సాధారణంగా లేదా ప్రత్యేకంగా క్రాస్ చేసిన చెక్కుల్లో ఉదహరించిన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తగిన ఆధారాన్ని ఎప్పి కనిపించనప్పుడు చెక్కుకు [illegible] బాంకరు చెల్లించి ఉండాలి. [illegible] బాంకర్లకు చట్టబద్ధమైన రక్షణ ఏర్పడాలంటే కొన్ని [illegible] [illegible] ఉంటుంది.

### i) [illegible] క్రాస్ చేసిన చెక్కు అయి ఉండాలి

క్రాస్ చేసిన చెక్కుల విషయంలోనే వసూలు బాంకర్లకు కొంత రక్షణ కల్గుతుంది. ఆ చెక్కులు [illegible] [illegible] [illegible] సాధారణంగానైనా ప్రత్యేకంగానైనా క్రాస్ చేయబడి ఉండాలి. ఒక చెక్కు చెల్లింపు [illegible] [illegible] [illegible] [illegible] చెల్లింపు జరిగిన తర్వాత క్రాస్ అయితే దానివల్ల బాంకరుకు రక్షణ ఉండదు.

### ii) చెల్లింపు సొమ్మును ఖాతాదారు కోసమే వసూలుచేయాలి

ఖాతాదారు తరవున మాత్రమే చెక్కుపై సొమ్మును వసూలు చేసినప్పుడే బాంకరుకు రక్షణ ఏర్పడుతుంది. ఖాతాదారు కాని వ్యక్తికి బాంకరు సొమ్ము వసూలు చేస్తే రక్షణ లభించదు. అంతేకాకుండా విలువ [illegible] హోల్డరుగా కాకుండా [illegible] [illegible] [illegible] సొమ్ము వసూలు చేసినప్పుడు బాంకరుకు రక్షణ కల్గుతుంది.

### iii) [illegible] [illegible] [illegible] చెల్లింపులు [illegible]

బాంకరు సదుద్దేశంతోను నిర్లక్ష్యం లేకుండాను వ్యవహరించినప్పుడే రక్షణ లభిస్తుంది. వసూలు విషయంలో బాంకరు తగిన జాగ్రత్త తీసుకోకపోతే సెక్షను 131 కింద ఉన్న ప్రయోజనం పొందలేడు. తగిన [illegible] విషయానికి [illegible] [illegible] [illegible] [illegible] అంశాల దృష్టిలోను వివిధ పరిస్థితులను బట్టి నిర్ణయించాలి. సాధారణంగా ఒక మామూలు మనిషి తనను ఇతరులను మోసం నుంచి రక్షణ పొందేందుకు తీసుకొనే సముచితమైన జాగ్రత్తలను బాంకరు తీసుకోవాలి.

ఈ సందర్భంలో కొన్ని ఉదాహరణల ఆధారంగా నిర్లక్ష్యం అంటే ఏమిటో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎ) మూడో పార్టీలకు చెందిన చెక్కులను వసూలు చేయడం.

బాంకర్లు ఏజెంట్లకు ఇతర్రా మూడవ పార్టీలకు చెక్కులపై సొమ్ము వసూలు చేసి ఆ మొత్తాన్ని [illegible] లేదా అధికారం లేకుండాను చెల్లిస్తే తత్ఫలితంగా ఏర్పడిన నష్టానికి లేదా నష్ట పరిహారాలకు బాంకరు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇట్లాంటి కేసులు ఒక సంస్థ యొక్క ఉద్యోగి ఆ సంస్థ తాలూకు చెక్కుల్ని స్వంత ఖాతా కింద జమ కట్టినప్పుడు, బాంకు సొమ్మును క్రెడిట్ చేసినప్పుడు, [illegible] అసోసియేషన్లు, [illegible] [illegible], ఆఫీసు బేరర్లకు అనుకూలంగా ఉన్న చెక్కులను వసూలు చేసేటప్పుడు బాంకులు కడు జాగ్రత్తతో [illegible] [illegible] [illegible] [illegible].

### బి) నాట్ నెగోషియబుల్ క్రాసింగ్ పట్ల శ్రద్ధ చూపకపోవడం

నాట్ నెగోషియబుల్ క్రాసింగ్ వల్ల బదిలీకి ఆటంకము లేకపోయినను బదిలీ యోగ్యతను కొంతవరకు పరిమితం చేస్తుంది. ఈ చెక్కుల విషయంలో బదిలీదారు తనకు గల హక్కు మూలం కంటే మంచి హక్కు మూలాన్ని ఇవ్వజాలడు. కాబట్టి అట్లాంటి క్రాసింగ్ గల చెక్కు వచ్చినప్పుడు అంతకు ముందున్న పార్టీల హక్కు మూలాన్ని పరిశీలించాలి. లేకపోతే డబ్బు మార్పిడి ఆరోపణకు అతడు గురి అవుతాడు. తాను అశ్రద్ధ చేస్తున్నాడనే లేక బుద్ధి ఉంటే తప్ప వసూలు బాంకరు తనకు లభించే రక్షణను కోల్పోడు.

B R A O U

సి) ఎకౌంటు పేయీ క్రాసింగ్ విషయంలో అశ్రద్ధ

ఈ క్రాసింగ్ ఉన్నప్పుడు చెక్కులపై సొమ్ము వసూలు చేయడానికి ముందు పేయీని గురించి సంతృప్తికరమైన జాగ్రత్తతో కూడిన విచారణను చేయాల్సిన బాధ్యత బ్యాంకరుపైన ఉంది. ఈ జాగ్రత్తను బ్యాంకరు తీసుకోకపోతే బ్యాంకరుకు చట్టబద్ధమైన రక్షణ లభించదు.

డి) సముచితమైన విచారణలు లేకపోవడం

ఎక్కువ సందర్భాలలో చెక్కుమీద గానీ, చెక్కు వెనకగానీ చూడడం ద్వారా జరిగిన వ్యవహారపు అక్రమత్వాన్ని వసూలు బ్యాంకరు గ్రహించలేడు. తనను తాను నిర్లక్ష్యం నుంచి రక్షించుకోడానికి ఆ చెక్కును గురించి, ఆ చెక్కు వెనక జరిగిన వ్యవహారం గురించి బ్యాంకరు విచారణను జరపాలి. ఎలాంటి విచారణ జరపాలి, ఏది సముచితమైన విచారణ అనేది కేసు యొక్క వాస్తవాంశాలపై ఆధారపడి ఉంటుంది. బ్యాంకరు కింది విషయాలను మనస్సులో ఉంచుకోవాలి.

i) చెక్కు మొత్తం

ii) చెక్కు చెల్లించబడిన ఖాతా చరిత్ర

iii) ఖాతాదారు పూర్వాపరాలు

iv) డ్రాయరుకు లేదా పేయీకి, ఖాతాదారుకు మధ్య గల సంబంధం

ఇ) అక్రమం కాని ఎండార్సుమెంట్లను కనుక్కోవడంలో లోపం

ఎండార్సుమెంటుకు సంబంధించి తగిన విచారణను కూడా బ్యాంకరు జరపాలి. చెక్కుల మీద గల ఎండార్సుమెంట్ల క్రమబద్ధాన్ని పరిశీలించడంలో బ్యాంకరు నిర్లక్ష్యం చూపితే సెక్షను 131 కింద లభించే రక్షణ అతనికి లభించదు. ఎండార్సుమెంటుకు సంబంధించిన సాధారణ దోషాలు ఏమిటంటే:

i) పత్రంమీద గల పేయీ, ఎండార్సీ పేర్ల వరుస క్రమంలో ఎండార్సుమెంటు సంతకం చేశారా లేదా అని బ్యాంకరు చూడకపోవడం.

ii) సంతకం చేసే వ్యక్తి యొక్క అధికారాన్ని సరిచూడటంలో బ్యాంకరు విఫలం కావడం.

iii) ఒకే దస్తూరీతో పత్రం మీద రెండు లేదా అంతకంటే ఎక్కువ ఎండార్సుమెంట్ల సంతకాల్ని సరిచూడటంలో బ్యాంకరు విఫలం కావడం.

యఫ్) ఖాతాలను తెరవడం

ఖాతాలను తెరిచేటప్పుడు కొత్త ఖాతాదారుకు సముచితమైన పరిచయ పత్రాన్ని పొందడంలోను ఖాతాదారు ఇచ్చిన రిఫరెన్సును విచారించడంలోను బ్యాంకరు నిర్లక్ష్యం చూపెడితే అతనికి రక్షణ లభించదు.

---

అవగాహన ప్రశ్న–3

---

చట్టబద్ధమైన రక్షణ కోసం వసూలు బ్యాంకరు తృప్తి పరచాల్సిన షరతులను పేర్కొనండి.

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

BRAOU

BRAOU

BRAOU

BRAOU

BRAOU

BRAOU

డా।। బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు ద్వితీయ సంవత్సరం

# కామర్సు

## కోర్సు: ద్రవ్యం, బ్యాంకింగ్

### అసైన్‌మెంట్-II

గమనిక

1. జవాబును నేరుగా ఎలాంటి పుస్తకాల నుండి చూసి రాయకండి.
2. సాధ్యమైనంత వరకు ప్రశ్నలకు మీ సొంత మాటలలో జవాబు రాయండి.
3. ఏదైనా మూలాన్ని రాయాలనుకొంటే, ఆ మూలాన్ని ఖచ్చితంగా పేర్కొనండి.
4. అసైన్‌మెంట్‌ను రాయడానికి మీ సొంత పూర్తి కాగితాలను ఉపయోగించండి.
5. పరీక్షకుని అభిప్రాయాలను రాయడానికి పేపరుకు తగిన మార్జిన్‌ను వదలండి.
6. మామూలుగా ఈ అసైన్‌మెంట్ రాయడానికి రెండు గంటలకంటె ఎక్కువ సమయం పట్టదు.

### భాగం-ఎ: వ్యాస ప్రశ్నలు

కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. భారతీయ ద్రవ్య మార్కెట్ లోపాలను పరిశీలించండి. భారతీయ ద్రవ్య మార్కెట్‌ను అభివృద్ధి చెందిన దానిగా మార్చడానికి మీరు సూచించే చర్యలేమిటి?
2. భారతదేశంలో జాతీయాకరణ తర్వాత వాణిజ్య బ్యాంకులు సాధించిన ప్రగతిని వివరించండి.
3. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ధ్యేయాలు, విధులేవి?

### భాగం-బి: చిన్న ప్రశ్నలు

కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. నోట్ల జారీ సూత్రాలను వివరించండి.
2. అభివృద్ధి చెందని ద్రవ్య మార్కెట్‌లో కేంద్ర బ్యాంకు పాత్రను వర్ణించండి.
3. 'లీడ్ బ్యాంకు స్కీము'ను వివరించండి.

BRAOU

BRAOU

# డా|| బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు ద్వితీయ సంవత్సరం

## కామర్సు

## కోర్సు: ద్రవ్యం, బ్యాంకింగ్

### అసైన్‌మెంట్-III

గమనిక

1. జవాబును నేరుగా ఎలాంటి పుస్తకాల నుండి చూసి రాయకండి.
2. సాధ్యమైనంత వరకు ప్రశ్నలకు మీ సొంత మాటలలో జవాబు రాయండి.
3. ఏదైనా మూలాన్ని రాయాలనుకుంటే, ఆ మూలాన్ని ఖచ్చితంగా పేర్కొనండి.
4. అసైన్‌మెంట్‌ను రాయడానికి మీ సొంత పుల్‌స్కేప్ కాగితాన్ని ఉపయోగించండి.
5. పరీక్షకుని అభిప్రాయాలు రాయడానికి పేపరుకు తగిన మార్జిన్‌ను వదలండి.
6. మామూలుగా ఈ అసైన్‌మెంట్‌ను రాయడానికి రెండు గంటలకంటే ఎక్కువ సమయం పట్టదు.

### భాగం-ఎ: వ్యాస ప్రశ్నలు

కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. భారతీయ రిజర్వు బ్యాంకు నిర్వహించే వివిధ విధులేవి?
2. బ్యాంకరు, ఖాతాదారు మధ్య గల సంబంధం యొక్క సాధారణాంశాలను చర్చించండి.
3. బిల్లును నిర్వచించి, దానికి, ప్రామిసరీ నోటుకు, చెక్కుకు గల వ్యత్యాసాలను పేర్కొనండి.

### బాగం-బి: చిన్న ప్రశ్నలు

కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. ప్రామిసరీ నోటు ముఖ్య లక్షణాలను వివరించండి.
2. ప్రత్యేక క్రాసింగ్‌కు, సాధారణ క్రాసింగ్‌కు మధ్య గల తేడాలను తెల్పండి.
3. బ్యాంకరు తన ఖాతాదారునకు చెల్లింపును ఎప్పుడు తిరస్కరించవచ్చును?

BRAOU

BRAOU

# కామర్సు ఫ్యాకల్టీ

బి.కాం. ద్వితీయ సంవత్సరం (3 సం.రాల డిగ్రీ కోర్సు) పరీక్ష

మాదిరి పరీక్షా ప్రశ్నపత్రం

# ద్రవ్యం, బ్యాంకింగ్

(గ్రూప్-సి: పేపర్-II

సమయం: 3 గంటలు.

గరిష్ఠ మార్కులు: 100
కనిష్ఠ మార్కులు: 35

## భాగం-ఎ: వ్యాస ప్రశ్నలు

(మార్కులు 4 x 15 = 60)

క్రింది వాటిలో ఏవేని 4 ప్రశ్నలకు జవాబులివ్వండి.

ప్రతి ప్రశ్నకు 15 మార్కులు

ఈ ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు ఇవ్వండి.

1. ద్రవ్యం విధులను వివరించండి.
2. ద్రవ్యోల్బణం వల్ల కల్గే పరిణామాలేవి? ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించండి.
3. వాణిజ్య బ్యాంకుల విధులను వివరించండి.
4. కేంద్ర బ్యాంకు పరపతి నియంత్రణలో పాటించే వివిధ పద్ధతులను క్లుప్తంగా వర్ణించండి.
5. జాతీయీకరణ తర్వాత వాణిజ్య బ్యాంకులు సాధించిన ప్రగతిని వర్ణించండి.
6. ఖాతాదారు చెక్కులను తప్పుడుగా అనాదరణ చేసినప్పుడు బ్యాంకరు యొక్క బాధ్యతను వివరించండి.
7. కరెంట్, సేవింగ్స్, ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతాల మధ్య వ్యత్యాసాన్ని తెల్పండి.
8. నెగోషియబుల్ పత్రాన్ని నిర్వచించి, దాని ముఖ్యాంశాలను వర్ణించండి.

## భాగం-బి: చిన్న ప్రశ్నలు

(మార్కులు 5x8 = 40)

క్రింది వాటిలో ఏవేని 5 ప్రశ్నలకు జవాబులివ్వండి.

ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

ఈ ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబు ఇవ్వండి.



B R A O U

9. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య చక్రీయ ప్రవాహాన్ని వివరించండి.

10. ద్రవ్యం స్పెక్యులేటివ్ డిమాండ్‌ను ద్రవ్యత్వ రేఖ సహాయంతో వివరించండి.

11. వాణిజ్య బాంకుల పెట్టుబడి విధానాన్ని ప్రభావితం చేసే సూత్రాలను వివరించండి.

12. కింది వాటిని గూర్చి రాయండి.

    i) నోట్ల జారీలో గుత్తాధిపత్యం

    ii) బాంకులకు బాంకు

13. భారతీయ ద్రవ్య మార్కెట్ లక్షణాలను పేర్కొనండి.

14. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతుల మధ్య గల తేడాలను తెల్పండి.

15. భారతీయ రిజర్వు బాంకు నోట్ల జారీలో అనుసరిస్తున్న విధానాన్ని వివరించండి.

16. బాంకరు తన ఖాతాదారునకు చెల్లింపును ఎప్పుడు తిరస్కరించవచ్చును?

17. బాంకు ఖాతాను తెరిచేటప్పుడు మైనరు యొక్క న్యాయాత్మక స్థితిని వివరించండి.

18. ప్రత్యేక క్రాసింగ్‌కు, సాధారణ క్రాసింగ్‌కు మధ్య గల తేడాలను తెల్పండి.

B R A O U